# MALA DASARULA JEEVANA CHITRANA SAHITYA SAMSKRUTIKA ADHYANAM

## (Ubhaya Godavari Jillalaku Pratyekam)

A Dissertation submitted to the University of Hyderabad in partial fulfillment of the degree of

**DOCTOR OF PHILOSOPHY**
**IN**
**TELUGU**


**KONKE GOWRESWARA RAO**

**DEPARTMENT OF TELUGU**
**SCHOOL OF HUMANITIES**


**JUNE-2012**


**UNIVERSITY OF HYDERABAD**
**(P.O) CENTRAL UNIVERSITY**
**GATCHIBOWLI, HYDERABAD – 500 046**
**ANDHRA PRADESH, INDIA**

# మాల దాసరుల జీవన చిత్రణ

## సాహిత్య - సాంస్కృతిక అధ్యయనం

(ఉభయ గోదావరి జిల్లాలకు ప్రత్యేకం)


పరిశోధకుడు

కొంకే గౌరీశ్వరరావు

పర్యవేక్షణ

ఆచార్య ఆర్.వి.ఆర్. కృష్ణశాస్త్రి



హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు పిహెచ్.డి. పట్టం కోసం

సమర్పించిన సిద్ధాంత గ్రంథం

# కృతజ్ఞతలు

నా అభిరుచి గమనించి పల్లెనుండి పట్టణానికి పంపించి ఉన్నత చదువులు చదివించిన అమ్మా నాన్నాలకు.

నాకు విద్యను బోధించిన గురువులకు శ్రేయోభిలాషులకు హైదారాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుకొనే అవకాశం లభించినందుకు వివిధ సంస్కృతులకు నిలయమైన ఈ చదువుల బడికి కైమోడ్పులు.

నా పరిశోధనకు అవకాశం కల్పించిన అప్పటి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు, తెలుగు శాఖాధ్యక్షులుగా కొనసాగిన లఘు సిద్ధాంత వ్యాసానికి పర్యవేక్షకులుగా వ్యవహరించిన ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు గారు నా సిద్ధాంత గ్రంథ సమర్పణకు అనుమతిచ్చిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య శరత్ జ్యోత్స్నరాణి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను..

ప్రధానంగా నా సిద్ధాంత వ్యాస రచనకు సలహాలు సూచనలు చేస్తూ నన్ను ఎంతగానో ఆదరించి ప్రోత్సహించిన మార్గదర్శకులు నా పరిశోధనకు పర్యవేక్షకునిగా ఉన్న ఆచార్య రేమిల్ల వెంకట రామకృష్ణ శాస్త్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఆచార్య పరిమి రామ నరసింహం (పూర్వ శాఖాధ్యక్షులు) ఆచార్య తుమ్మల రామకృష్ణగారికి, ఆచార్య జి. అరుణ కుమారిగారికి, డా॥ పిల్లలమర్రి రాములుగారికి, డా॥దార్ల వెంకటేశ్వరరావుగారికి, డా॥ పమ్మి పవన్‌కుమార్ గారికి, డా॥ డి. విజయలక్ష్మిగారికి, డా॥ బి. భుజంగరెడ్డి గారికి, డా॥ విజయకుమారిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

తెలుగుశాఖ బోధనేతర సిబ్బంది భవానీ శంకరం, రాంబాబు, కిషన్‌జీలకు కృతజ్ఞతలు.

నా బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పించిన మా తాతగారు కీ.శే. కొంకే సూర్యనారాయణమూర్తి గారికి పాఠశాల దశ నుండి నన్ను ప్రోత్సహించే మా తెలుగు మాస్టర్ ఆకెళ్ళ భాస్కర శాస్త్రిగారికి, కళాశాల దశలో సాహిత్యాభిలాషను పెంపొందించిన మాస్టర్ డా॥ ద్వానా శాస్త్రిగారికి కృతజ్ఞతలు.

నా అభివృద్ధి కాంక్షించే నా తల్లిదండ్రులు అమ్మ కొంకే అనసూయ నాన్న (లేటు) కొంకే నారాయణమూర్తి గారికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

అలాగే నిరంతరం నా బాధ్యతలను గుర్తుచేస్తూ నాకు చేదోడు వాదోడుగా ఉంటూ నాకు సహకరించిన నా జీవిత భాగస్వామి 'మేరినా'కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా నా కుటుంబ సభ్యులు అన్నయ్యలు మధు, చక్రవర్తులకు, వదినమ్మలు పద్మావతి, భవానీలకు, వారి పిల్లలకు, అక్క సుగుణకు బావ నరసింహమూర్తి గారికి, మా మేనల్లుళ్ళకు, క్షేత్రపర్యటనలో నాకు సహాయం చేసిన నా బావమరిది చిట్టిబాబుకు ఎల్లప్పుడు అమూల్యమైన ఆధ్యాత్మిక సందేశాలు ఇస్తూ నన్ను తన బిడ్డలా ఆదరించే పితృ సమానులు సత్యాల జాన్ మావయ్యగారికి, నన్ను ప్రోత్సహించే

శ్రేయోభిలాషులు రామమూర్తి, అరుణ కుమార్ మావయ్యలకు, శ్రీనివాస్ బాబాయ్‌కి, సన్నిహితుడు జె.కె.డి. ప్రసాద్‌కు, ఆత్మీయ బాల్యమిత్రుడు పిల్లి ఆనందబాబ్జీకి (ఇండియన్ ఆర్మీ) హైదరాబాద్‌లో నన్ను ఎంతో అనురాగంతో ఆదరించిన అమ్మా నాన్నలకు (భాస్కర్, ఫాస్కలీనా) నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నా పరిశోధనకు సహకారాలు అందించిన రాజమండ్రి గౌతమి గ్రంథాలయ సిబ్బందికి, తిరుపతి శ్వేత భవన గ్రంథాలయ సిబ్బందికి, హిందూ ప్రచార సమితి నిర్వహించిన దళిత పురోహిత శిక్షణ శిబిర నిర్వాహకులకు, కాకినాడ, ఏలూరు కేంద్ర గ్రంథాలయ సిబ్బందికి, హైదరాబాద్ ఐ.జి.యం. లైబ్రరీ సిబ్బందికి, ఒరియంటల్ మేన్ స్క్రిప్ట్ లైబ్రరీ తార్నాక, హైదరాబాద్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఉభయగోదావరి జిల్లాలలో మాలదాసర్లు వివరణలను అందించిన గడ్డం చంద్రమౌళిదాసు, పోలుకొండ నమ్మాళ్‌స్వామి, గుజ్జు రంగదాసు, బొండాడ ఏడుకొండలు, కారెం జనార్ధనరావు, గనుమల జ్ఞానేశ్వర్, డా. మురళీ మనోహర్‌కు ఉప్పులూరు చెన్నకేశవ దేవాలయం అర్చక కుటుంబాలకు కృతజ్ఞతలు.

నా అభివృద్ధిని కాంక్షించే నా తరగతి మిత్రులకు నన్ను ఎప్పుడూ విసుగిస్తూ నా శ్రేయోభిలాషకోరే మిత్రుడు కొండావత్ భాను నాయక్, నాకు సహకారం అందించిన కురపాటి సురేష్‌కు, చాగం కొండారెడ్డికి నా కృతజ్ఞతలు.

**– కె. గౌరీశ్వరరావు**

# ముందుమాట

**ఉపక్రమం:** ఒకజాతిని అధ్యయనం చేస్తున్నప్పుడు ఆ జాతి యొక్క సామాజిక సాంస్కృతిక సంబంధాలను మానవ స్వభావాలను అవగాహన చేసుకోక తప్పదనే విషయం క్షేత్రపర్యటన ద్వారా అవగతమౌతుంది. ఈ పరిశోధన 'మాలదాసరుల జీవనచిత్రణ – సాహిత్య సాంస్కృతిక అధ్యయనం' అనే అంశాన్ని ఉభయగోదావరి జిల్లాలకు పరిమితం చేయడమైనది. ఈ సిద్ధాంత వ్యాసాన్ని మొత్తం ఎనిమిది అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

జానపద విజ్ఞానం శాస్త్రీయమైన అధ్యయనం విషయంగా ప్రారంభమై సాంప్రదాయక విజ్ఞానం మీద ఎన్నో ఆసక్తికరమైన పరిశోధనలు 18వ శతాబ్ది చివరిలో జరిగాయి. జానపద విజ్ఞానం ప్రయోజనం సంస్కృతి పరిరక్షణ. సంస్కృతిలో ఒక భాగమైన జానపద విజ్ఞానం సంస్కృతీ సంప్రదాయాలు కాలగర్భంలో కలసిపోకుండా కాపాడటమే జానపద ప్రక్రియల ముఖ్యప్రయోజనమని విద్వాంసులు గుర్తించారు.

ఈ ప్రగతి ప్రస్థానంలో ప్రాధాన్యం వహించే అంశాలను సోదాహరణంగా వివరించడమే ఈ సిద్ధాంత వ్యాస లక్ష్యం.

ఆంధ్రుల జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు తక్కిన భారతీయులకంటే భిన్నంగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాలలో 61 ఉపకులాలు ఉన్నట్లు 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. 61 ఉపకులాలలో 'మాలదాసరి/దాసు' ఒక ఉపకులం. మాలదాసరులకు ఒక ప్రత్యేకమైన సంస్కృతి జీవనవిధానం కలిగి ఉన్నారు. శ్రీకృష్ణదేవరాయలు (క్రీ.శ. 1428–1528) రచించిన ఆముక్తమాల్యద కావ్యంలో మాలదాసరి కథకు ఒక విశిష్టత ఉంది. చారిత్రకంగా పరిశీలిస్తే పల్నాటియుద్ధంలో బ్రహ్మనాయుడుకి మాలకన్నామదాసు కుడిభుజంగా నిల్చి సహపంక్తి భోజనాలు పెట్టి సంఘ సంస్కరణకు కృషి చేసినట్లు స్పష్టమౌతుంది.

ఈ సాంఘికోద్యమంలో భాగంగా మాలకన్నమదాసు దళితులను వైష్ణమత ప్రభావితులను చేసినట్లు పల్నాటి వీర చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ సిద్ధాంత వ్యాసంలో ఈ చారిత్రకాంశాలను సోదాహరణంగా చర్చించాను.

మాలదాసరుల హైందవ దళిత చైతన్యానికి చిరకాల కీర్తికి ప్రతీక పశ్చిమ గోదావరి జిల్లా ఉప్పులూరు చెన్నకేశవ స్వామి ఆలయం. ఇక్కడ దళితులు వంశపారంపర్యంగా అర్చకత్వం ఏడు శతాబ్దాలుగా కొనసాగుతున్నారు. జాతి, కుల, వివక్షత లేని ఉప్పులూరు చెన్నకేశవ స్వామి ఆలయం భవిష్యత్తు తరాల వారికి కనువిప్పు. అంటరానితనం ఎదుర్కొంటున్న దాసరులు సమాజం బయట, లోపట పరిస్థితుల వైవిధ్యాన్ని ఈ సిద్ధాంత వ్యాసంలో పూర్వరంగంగా చర్చించాను.

జానపద విజ్ఞానం అతివిశాలమైన క్షేత్రం. 19వ శతాబ్దంలో ఆంగ్లేయుల రాకతో మన దేశంలో జానపద విజ్ఞానం పై పరిశోధనలు ప్రారంభమైయ్యాయి.

తెలుగులో జానపద సాహిత్యంపై ఆసక్తి పెంపొందించిన వారు సి.పి. బ్రౌను, కల్నల్ మెకంజీ చార్లస్, ఇ. గోవర్. జె. ఏబోమ్‌ల్, కెప్టెన్ ఎం.డబ్ల్యూ కార్ మొదలైనవారు చిరస్మరణీయులు. W.J. Thoms Popular anliquities అనే పదానికి బదులుగా 1846 లో Folklore అన్న పదాన్ని ప్రయోగించిన తరువాత జానపద విజ్ఞానం శాస్త్రీయంగా అధ్యయనం చేయడానికి దోహదం చేసింది. "The word was conined by W.J. Thoms in 1846 to denote the tradition customs and superstitions of the Uncultured classes in civilized nations" (ప్రవేశిక : 1958 : పుట : 6 తెలుగులో జానపద గేయ సాహిత్యం)

జ్ఞానపద విజ్ఞానాన్ని RICHARD M. DORSON స్థూలంగా నాలుగు విభాగాలుగా విభజించారు. 1) మౌఖిక జానపద విజ్ఞానం (oral literature) 2) వస్తు సంస్కృతి (Materal culture) 3) సాంఘిక జానపద విజ్ఞానం (Social Folk custom) 4) జానపద కళలు (Performing folk arts) ఈ విభజనతో జానపద విజ్ఞానం (Foklore) పై ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు ప్రారంభమైయ్యాయి.

తెలుగులో మొట్టమొదట జానపద సాహిత్యాన్ని వివరణాత్మకంగా పరిచయం చేసిన గ్రంథ: శ్రీ హరి ఆది శేషన్నగారి జానపద గేయ వాఙ్మయ పరిచయం జానపద సాహిత్యోద్ధారకులు నేదునూరి గంగాధరం తన జీవితాన్ని జానపద విజ్ఞాన సేకరణకు అంకితం చేశారు. నందిరాజు చలపతిరావు టేకుమళ్ళ అచ్యుతరామ. పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి చిలుకూరి నారాయణరావు మల్లంపల్లి సోమశేఖరశర్మ, చింతా దీక్షితులు మొదలైనవారు స్వాతంత్ర్యానికి పూర్వమే జానపద సాహిత్యరంగంలో కృషిచేసిన మహనీయులు. డా. బిరుదురాజు రామరాజు తెలుగు జానపద గేయ సాహిత్య పరిశోధనతో మన తెలుగు జానపద విజ్ఞానం క్షేత్రం కొత్తమలుపు తిరిగింది. జి.ఎన్. మోహన్ (జానపద విజ్ఞానాధ్యాయం : 2010 : పుట : 348) పేర్కొన్నారు.

శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, (కృష్ణశ్రీ) ఆచార్య తూమాటి దొణప్ప, గొడవర్తి భాస్కరరావు (ఎల్లోరా) ఆచార్య నామాని కృష్ణకూరి, డా. ఎస్ గంగప్ప, డా. ఎస్.వి. జోగారావు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి వంటి ప్రముఖులు ఒక్కొక్క జానపద విజ్ఞానంలో కృషి చేసేవారు.

జానపద విజ్ఞానం ప్రత్యేక శాఖగా పట విశ్వ విద్యాలయాలో స్థాపించబడి శాస్త్రీయమైన పరిశోధనలు కొనసాగుతున్నాయి నేడు జానపద విజ్ఞానం ప్రపంచ వ్యాప్తిగా విరాజిల్లుతుంది.

నేను 2007 పి.హెచ్.డిలో ప్రవేశించిన తరువాత నిఘంటు నిర్మాణం పై పరిశోధన చేయాలని ఆసక్తి ఉండేది. అయితే పి.హెచ్.డి. చేసేంతటి సిద్ధాంత అంశం లేదని అన్వేషణలో తెలిసింది. ఈ అంశంపై మా పర్యవేక్షకులలో ఆర్.వి.ఆర్ కృష్ణశాస్త్రి కూడా చాలా సందర్భాలలో చర్చించారు.

నాకు జానపద విజ్ఞానం పై దృష్టి మరలింది. దీనికి ప్రధాన కారణం మా నాన్న గ్రామంలో వివిధ కులాల వారి సమస్యలను పరిష్కరించేవారు. అదే విధంగా మా గ్రామంలో ఉండే మాలదాసరుల సమస్యలు కూడా పరిష్కరించేవారు. మాలదాసరులది మాలల కంటే భిన్నమైన సంస్కృతి ఉండేది. మా గ్రామంలో ఐదు కుటుంబాలవారు నివసించేవారు.

మాలలకు వివాహాది శుభకార్యములు చేయుటకు దాసరులు ఆ ఊరు పెద్దలు నిర్ణయించి విధంగా ఊళ్ళు పంచుకునేవారు. ఆ గ్రామంలో ఏ కార్యక్రమం వచ్చినా మేమే పూరోహిత్యం చేయడానికి సర్వహక్కులు

మావే అని తిర్మానించుకుని అంగీకార పత్రములు మా నాన్న వద్ద రాయించుకునేవారు. అటువంటి వారిలో కీ.శ. పమ్మి కృష్ణామాచార్యులు, కీ.శే. పమ్మి నాథమునీ చార్యులు, కీ.శే. గుమ్మడి వెంకమ్మ భర్త చనిపోగా భార్య కూడా రక్త సంబంధికులకు ఊర్లు పాలుభాగం వర్తిస్తాయి. ఆ ఊరు మీద వచ్చిన సొమ్ము ఆమెకు వర్తిస్తుంది. ఈ విధమైన సంప్రదాయాలు నేను స్వయంగా చూశాను.

కుల విజ్ఞానం పై పరిశోధనలు చేయాలని ఆనాడు తోచలేదు. జానపద సాహిత్యం ఒక అధ్యయనంగా చదివినప్పుడు అర్థమైంది. మాలకంటే భిన్నమైన సంస్కృతీ సంప్రదాయాలు కల్గి ఉన్న మాలదాసరుల పై పరిశోధన చేయుటకు నిర్ణయించుకున్నప్పుడు.

మా పర్యక్షకులు ఈ అంశాన్ని అంగీకరించడంతో చాలా సంతోషించాను. అయితే కొందరు నీవు ఎంచుకున్న అంశం కులపరమైనది. కనుక నీపై కులపరమైన ముద్ర పడుతుంది. ఒకసారి ఆలోచించు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాకైతే థరస్ట్ వంటి వాళ్ళు అలా అనుకుంటే కొన్ని వందల జాతుల చరిత్ర మనకు దక్కేది కాదన్పించింది.

ఆధునిక ప్రపంచంలో కొన్ని వేల జాతుల సంస్కృతి సంప్రదాయాలు మౌఖిక సాహిత్యం కనుమరుగవుతున్న నేపద్యంలో మాలదాసర్ల సంస్కృతి సంప్రదాయాలను వెలికితీసి బయట ప్రపంచానాకి తెలియజేసినోణ్ణి అవుతా అనే దృఢ సంకల్పంతో పరిశోధన ప్రారంభించాను.

ఈ పరిశోధన ప్రారంభించిన తరువాత ఎన్నో ఆటుపోట్లు ఎదురైనాయి. నీదే కులం, మాకులంపై ఎందుకు పరిశోధనలు చేయాలని క్షేత్ర పర్యటనలో మాలదాసరులనుండి ఎదురు ప్రశ్నలు వచ్చాయి. అయినా వ్యూహాలతో వారి వద్ద నుండి సమాచార సేకరణ చేసాను. 'మాలదాసరి కథ' తప్ప మాలదాసరి ప్రత్యేక కులం ఉందన్న విషయం కూడా బయట నాగరిక ప్రపంచానికి తెలియదు.

2007 లో ప్రారంభించిన పరిశోధన 2012 నాటికి పూర్తి అయ్యింది. దీనికి ప్రధాన కారణం క్షేత్రపర్యటన వలన జాప్యం జరిగింది. ఏది ఏమైనా ఒక జాతి సంస్కృతిని భవిష్యత్ తరాలవారికి అందించాను అనే తృప్తి మిగిలింది.

## పరిశోధన ఉద్దేశాలు

- ఆంధ్రప్రదేశ్‌లో మాలదాసరుల పుట్టుపూర్వోత్తరాలను సోదహారణంగా చర్చించడం.
- మాలదాసరుల విజ్ఞానం, సంస్కృతి సంప్రదాయాలను అధ్యయనం చేయడం.
- మాలదాసరుల మౌఖిక లిఖిత సాహిత్యాంశాలను అధ్యయనం చేయడం.
- మాలదాసరుల వైష్ణవ మత సంస్కరణ – దళిత చైతన్యం విశ్లేషణ.
- ఆధునిక వ్యవస్థలో మాల దాసరుల సాంఘిక మార్పులను గుర్తించి అధ్యయనం చేయడం.

పూర్వ పరిశోధనలు :

మాలదాసరుల పై పరిశోధనల నా అవగాహన మేరకు సమగ్రమైన పరిశోధనలు రాలేదని చెప్పాలి "జానపద విజ్ఞానంలో దాసరులు" అనే పరిశోధన అంశంపై బూర్లుగ కేశవులు 1993 సం॥ ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ సిద్ధాంత వ్యాసంలో వివిధ కులాలలో ఉన్నటువంటి 14 రకాల దాసరులను గుర్తించి వారి జీవన చిత్రణ – విజ్ఞానాన్ని అందించారు. దాంట్లో 'మాలదాసరి' ఒక దాసరి కులంగా గుర్తించి వాళ్ళ విజ్ఞానం అందించే ప్రయత్నం చేశారు.

"కృష్ణా జిల్లా మాలదాసరుల జీవన విధానం" అనే శీర్షికతో పి. సుధీర్‌మన్ లఘు సిద్ధాంత వ్యాసాన్ని నాగార్జున విశ్వవిద్యాలయానికి 2008 సం॥లో సమర్పించారు. ఈ లఘువ్యాసంలో కృష్ణా జిల్లా మాలదాసరుల సంస్కృతి సంప్రదాయాలు వివరించబడ్డాయి.

## 1.1. మొదటి అధ్యాయం:

ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం తూర్పు పశ్చిమ గోదావరి భౌగోళిక పరిస్థితులను వివరించి యిందు పుణ్యక్షేత్రాలు పర్యాటక స్థలాలు, తొలితరం కవులు, రచయితలు, సాహిత్య పరిషత్తులు, సంస్థాన పోషకులను పేర్కొని ఈ అధ్యాయంలో ముఖ్యాంశాలు రేఖామాత్రంగా వివరించాను. ఈ సిద్ధాంత వ్యాసానికి ఒక పరిధిని పరిమితిని ఈ అధ్యాయం తెల్పుతుంది.

## 2.1. రెండవ అధ్యాయం:

మాలదాసరుల పుట్టుపూర్వోత్తరాలు – చారిత్రక నేపథ్యం అనే శీర్షికతో ఉన్నదే రెండవ అధ్యాయం. మాలదాసరుల శాసన, నామ, శబ్ద, అర్థ నిఘంటు ప్రయోగాలు వివరించబడ్డాయి. మాలదాసరుల ఉనికి ప్రమాణాలు లక్షణాలు అనుశీలించబడ్డాయి. మాల, దాసు, దాసరి, మాలదాసరి పదాలను నిఘంటువులలో ఏ ఏ అర్థాలలో ప్రయోగించారో గుర్తించి పదప్రయోగాల్ని కాలానుగుణంగా వచ్చిన మార్పులను సమన్వయపరచి దాసరి శబ్ద ప్రయోగాలను పేర్కొనడం జరిగింది.

## 3.1. మూడవ అధ్యాయం:

ఆంధ్రప్రదేశ్‌లో మతాల ఆవిర్భావం, వికాసం అనే శీర్షికతో ఉన్న మూడవ అధ్యాయంలో ఆంధ్రప్రదేశ్‌లో మతాల ఆవిర్భావం, పరిణామ క్రమాన్ని పేర్కొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన జైన, శైవ, వైష్ణవ ప్రభావాలను వివరించాను. అద్వైత మత సిద్ధాంతాలను పేర్కొని రామానుజాచార్యుల మత సంస్కరణలను వైష్ణవ మతాల వ్యాప్తిని వైష్ణవ సాహిత్య సేవను ఈ అధ్యాయంలో చర్చించాను.

## 4.1. నాలుగవ అధ్యాయం:

మాలదాసరులు – సాంఘిక సంస్కృతి – జీవన విధానం అనే పేరుతో ఉన్న ఈ అధ్యాయంలో మాలదాసరుల సంస్కృతి సంప్రదాయాలను పేర్కొనడం జరిగింది. మాలదాసరుల జీవనవిధానంలో మిగతా దళితులకంటే సాంఘికాచారాలు భిన్నంగా ఉంటాయి. మనిషి జీవిత ప్రయాణంలో ప్రధానమైన కొన్ని సందర్భాలుంటాయి. అవి పుట్టుక, పెళ్ళి, మరణం, మనిషి సాంఘికంగా అనుసరించే ఆచార సంప్రదాయాలు పుట్టుకతోనే ప్రారంభించబడతాయి. కనుక పుట్టుక, సమర్త, పెళ్ళి, ఇల్లు నిర్మాణం, ఆహారపు అలవాట్లు, చేతిపనులు, వస్త్రధారణ, ఆభరణాలు, నమ్మకాలు కులంకట్టుబాట్లు వంటి సాంఘికాచారాలను ఈ అధ్యాయంలో పేర్కొన్నాను.

దాసర్లు మంత్ర తంత్రాలు, ఆరాధన దైవం, జాతరలు, చెన్నకేశవస్వామి దేవాలయ అర్చకులుగా మాలదాసరులు నిర్వహించే పాత్రను సమన్వయించి బయట, లోపల సమాజంలో దాసరుల స్థితిగతులను పేర్కొన్నాను.

దాసరులు చేసే మూలికా జంతు వైద్య విధానం పరిశీలించి ఆ వైద్యవిధానం ప్రయోజనాలను వివరించడమైనది.

## 5.5. ఐదవ అధ్యాయం:

కళాకారులుగా మాలదాసరులు అనే శీర్షికతో ఉన్న ఈ అధ్యాయంలో మాలదాసరులచే పోషించబడుతున్న కళలును ప్రదర్శనరీతులను, కళలు జీవనాధారంగాకల కళాబృందాలను వివరించడం ఈ అధ్యాయం ప్రధానోద్దేశం. వృత్తిరీత్యా మాలదాసరులు భిక్షాటనం చేసుకుని జీవించే వైష్ణవ సంప్రదాయకులు హరిదాసులుగా నగర సంకీర్తన చేయడం సంక్రాంతి నెల (ధనుర్మాసం)లో హరిదాసులుగా తిరగడం వీరి ప్రత్యేకత. దాసరులు నాటక సమాజాలను ఏర్పరచుకొని నాటకాలను ప్రదర్శించిన ప్రముఖ రంగస్థల సేవలను ఈ అధ్యాయంలో వివరించాను. ఆనాడు కళలకు విశేషమైన ఆదరణ లభించడంతో దాసరులు తమ బ్రతుకుదెరువుగా ఎంచుకుని జీవితం గడిపే తీరును కళలతో వారికి ఉన్న సంబంధాన్ని పేర్కొన్నాను.

## 6.6. ఆరవ అధ్యాయం:

కళలతో వారికి ఉన్న సంబంధాన్ని పేర్కొనడం జరిగింది. మాలదాసరుల భాష మౌఖిక, లిఖిత సాహిత్యాంశాలు అనే శీర్షికతో ఉన్న ఈ ఆరవ అధ్యాయంలో దాసరుల భాష–మౌఖిక– లిఖిత సాహిత్యాంశాలు చర్చించబడ్డాయి. మౌఖిక సాహిత్యాంశాలలో లభించిన గేయాలు గేయ గాథలు తంబూర పాటలు, శృంగారపాటలు, ఊయలపాటలు, పనిపాటలు, దాసరుల సామూహిక జీవితాలనుంచి పుట్టిన మౌఖిక సాహిత్యాన్ని వారి జీవనశైలిని తెలియపరుస్తున్నాయి. వాటిని దాసర్ల జీవితాలకు సమన్వయించి చర్చించాను.

## 7.7. ఏడవ అధ్యాయం:

ఇది రెండు భాగాలుగా ఉంది.

1. తెలుగు ప్రాచీన, ఆధునిక సాహిత్యంలో మాలదాసరుల ప్రస్తావన ఉన్న అంశాలను గ్రహించి పరిశీలించాను. క్రీఢాభిరామం, పలనాటి వీరచరిత్ర, ఆముక్తమాల్యదలలో వాడిన సందర్భాలను పేర్కొనడం జరిగింది.

ఆధునిక సాహిత్యంలో ఉన్నవ 'మాలపల్లి' నవల, వేలూరి శివరామశాస్త్రి 'మాలదాసరికథ' మంగిపూడి వెంకటశర్మ 'నిరుద్ధ భారతం', కుసుమ ధర్మన్న 'మాకొద్దీ నల్ల దొరతనం' వంటి రచనలలోని దళితులకు సంబంధించిన వైష్ణవ మతాంశాలను చర్చించాను.

2. ఈ భాగంలో తెలుగు సాహిత్యానికి మాలదాసరులు చేసిన సేవను పేర్కొనడం జరిగింది. నంబూరి దుర్వాసమహర్షి (కళాప్రపూర్ణ) నంబూరి పరిపూర్ణ, నంబూరి శ్రీనివాసరావు, వీధి కృష్ణమూర్తిదాసు, మంగం చక్రదాసు, భూషి కృష్ణమదాసు, భూషి రామదాసు, భూషి అన్నపూర్ణ వంటి రచయితలను, కవులను పరిచయం చేసి సాహిత్యానికి వారు చేసిన సేవలను పేర్కొనడం జరిగింది.

## 8.8 ఎనిమిదవ అధ్యాయం:

ఆధునిక వ్యవస్థలో మాలదాసరుల సాంఘిక జీవితం అనే శీర్షికతో ఉన్న ఈ అధ్యాయంలో దాసర్ల సాంఘిక, ఆర్థిక, రాజకీయ జీవితాలపైన ఆధునిక వ్యవస్థ యొక్క ప్రభావం ఏ విధంగా ఉందో వివరించాను.

మాలదాసరుల కులవృత్తులు – కళ ఆదరణ మాలపల్లెల్లో మాల దాసరుల – సత్సంబంధాలు, కుల బ్రాహ్మణలుగా వ్యవహరించిన దాసరులు పరిస్థితులను నాడు–నేడు తో పోల్చి చర్చిండమైంది. దాసర్లు క్రైస్తవ ప్రభావానికి లోను కావడానికి గల కారణాలను వివరించడమైంది. తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తున్న దళిత గోవిందం, ద్వాదశి మంగళి కౌశిక యజ్ఞం మాల దాసర్లుకు ఇస్తున్న ప్రాముఖ్యత చర్చించబడింది.

## 9.9 ఉప సంహారం:

మనిషి సాంఘికంగా అనుసరించే ఆచార సంప్రదాయాలు పుట్టుకతో మొదలై గిట్టే వరకు కొనసాగుతున్నాయి. మనిషి జీవితంలో వివాహం కూడా ప్రధాన ఘట్టం మానవుల మనగడుకు వంశాభివృద్ధికి మొదటి మెట్టుగా భావిస్తారు. వీటి పట్ల జానపదులకు అపారమైన నమ్మకాలుంటాయి. మాల దాసరుల జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలను పరిశీలిస్తే అనేక అంశాలు వ్యక్తమౌతాయి. ఈ సిద్ధాంత వ్యాసంలో ఈ విషయాలు వివిధ దృక్కోణాలలో చర్చించబడ్డాయి.

సాంఘికాచారాలు వ్యక్తిగతమైన నైపుణ్యం కంటే ఆ సామాజిక ఆశయాలను ప్రతిబింబిస్తాయి. వాస్తవానికి సంబంధించినవి అయినా అవి ప్రత్యేకమైన సంబంధాలను సూచిస్తాయి. అందుకే వాటికి విశేషమైన ప్రాధాన్యం ఇస్తుంటారు. దాసర్ల మూలికా వైద్యం కూడా సాంఘికాచారాలలో చెప్పుకోదగినవి వీరు అనుసరించే పద్ధతులు కొన్ని శాస్త్రీయతకు తీసిపోవు.

ఆధునిక కాలంలో జానపదుల జీవనవిధానం, సంస్కృతి, సంప్రదాయం కాలక్రమంలో లోపిస్తున్నా వారి మౌఖిక సాహిత్యపు విలువలు ఎన్నటికీ సడలిపోవు. దాసర్ల పై లోతుగా అధ్యయనం చేసే కొలదీ మౌలికమైన అంశాలు వెలుగు చూశాయి.

మన జాతీయ జీవనానికి అచ్చమైన ప్రతిబింబం జానపద విజ్ఞానం. మాలదాసరుల జీవనవిధానం సాహిత్య సంస్కృతి దర్శింపజేయడమే ఈ పరిశోధన లక్ష్యం.

# క్షేత్ర పర్యటనలో ఆచరించిన పద్ధతులు

1. నా పరిశోధనాంశం 'మాలదాసరుల జీవన చిత్రణ, సాహిత్య సాంస్కృతిక అధ్యయనం'

2. నా పరిశోధనాపరిధి ఉభయగోదావరి జిల్లాలు (తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు)

3. ఉభయగోదావరి జిల్లాల భౌగోళిక పరిస్థితులు గుర్తించి పటసహాయం ద్వారా వివిధ మండాలలను ప్రాంతాలను అవగాహన చేసుకున్నాను.

4. మా పరిశోధనకు సంబంధించిన కొన్ని వ్యూహాలను ఏర్పర్చుకుని మాలదాసరి సంఘ పెద్దలను కలిసాను. వాళ్ళ ద్వారా కొన్ని మండలలాను గుర్తించాను. అనంతరం ఏ ఏ గ్రామాలలో మాలదాసరులు అత్యధికులుగా నివసిస్తున్నారో ముందు కనుగొన్నాను.

5. దాసరి పెద్దలు యిచ్చిన సమాచారం ప్రకారం వాళ్ళ రక్త సంబంధీకులు ఎక్కడెక్కడ ఉంటున్నారో గ్రామాలతో సహా ఫోన్ (సంచారవాణి) సేకరించి ఒక జాబీతాను దగ్గర పెట్టుకున్నాను.

6. దాని ప్రకారం ప్రణాళికలతో ఆ మండలాన్ని అంతటిని సందర్శించాను.

7. నాకు పరిచయం అయిన వ్యక్తుల పేర్లతో సహ ఒక జాబీతాను తయారు చేశాను. ఆ కుటుంబ సభ్యులలో ఎంతవరకు ఆచార సంప్రదాయాలు పాటిస్తున్నారో గమనించేవాడిని.

8. దాసరి క్రైస్తవులు కూడా ఉన్నట్లు గుర్తించాను. వారి నుండి సమాచారం సేకరించాను.

9. ఒకటి రెండుసార్లు తిరిగి అత్యధికులుగా ఆచార సంప్రదాయకుల కుటుంబాలవారు ఉన్న ప్రాంతాలకు కేంద్ర స్థానాలుగా ఎంపిక చేసుకున్నాను. నగరం, ఉండి, అంబాజీపేట, వంటి మండలలాను సందర్శించి సమాచారం సేకరించాను.

10. ఆంధ్రప్రదేశ్‌లో ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న దాసరుల ఆచార సంప్రదాయాలను కూడా తెలుసుకున్నాను. ప్రాంతాల మధ్యసంస్కృతి సంప్రదాయాలు ఎలా ఉన్నాయి తులనాత్మక విశ్లేషణకు ఇతర ప్రాంతాల దాసరుల సమాచారం ఉపకరించింది.

11. సమాచార సేకరణ జానపద విజ్ఞా సందర్శన పద్ధతులను అధ్యయన పద్ధతులను అనుసరించి క్షేత్రపర్యటనపై అవగాహన ఏర్పరుచుకుని ప్రశ్నావళి రూపొందించాకున్నాను.

    జానపద విజ్ఞాన అధ్యయనం 2010 : పుట : 326)

12. క్షేత్రపర్యటనకు వెళ్ళినప్పుడు నాకు అవసరమైన పరికరాలు ముందే సిద్ధం చేసుకునేవాడిని, బ్యాటరి చార్జింగ్, ఉందో లేదో చెక్‌చేసుకొనేవాణ్ణి. వ్యవహర్తను ప్రశ్న అడిగేటప్పుడు జాగ్రత్తగా విసుకుపోకుండా అడిగేవాడిని.

13. 60 సంవత్సరాలు దాటిన స్త్రీ/పురుషుల వద్దనుండి సమాచారాన్ని ప్రశ్నల ద్వారా రాబట్టాను.

14. 4 సం॥లు 15 సం॥ల పిల్లల ఆటలను వాటి పద్ధతులను సేకరించాను.

15. మాలదాసరుల పండుగలు / ఉత్సవాలను సందర్శించి అచ్చట సంప్రదాయాలను చిత్రీకరించాను.

16. కొన్ని సందర్భాలలో ప్రశ్నావళి దాటి సమాచారం ఇచ్చిన వాటిని రికార్డ్ చేసి పరిశోధన విశ్లేషణకు ఉపకరించాయి.

## ఉపయోగించిన పరికరాలు

1. Ipod (Transcend) MP 850, 4GB. CEFC - R33193-2008
2. Cemera (Sony) 7.2 Megapixels, 3X optical 200m. Using Battery NP. BGI and 4 GB, Hish sensitivity ISO : 1000
3. Mobile : Nokia Modal, 2310 L. Blue IMEI 355532014216082
4. (Depart of Telugu) Computer Dask top (HCU)

# విషయ సూచిక


**1. ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల భౌగోళికం 1-36**

1.1 పర్యాటక స్థలాలు

1.2 పుణ్య క్షేత్రాలు

1.3 ప్రసిద్ధ స్థలాలు

1.4 కవులు కళాకారులు

1.5 సాహిత్య పరిషత్తులు

**2. మాల దాసరుల పుట్టుక పూర్వోత్తరాలు - చారిత్రక నేపద్యం 37-54**

2.0 పరిచయం

2.1 కులాల ఆవిర్భావం - వికాసం

2.2 మాలదాసరి - నామ ప్రయోగం

2.3 మాలదాసరి - శాసనములు

2.4 మాలదాసరి - శాబ్దార్థం

2.5 మాలదాసరి - ఉనికి ప్రమాణాలు

2.6 మాలదాసరి - ఉనికి - లక్షణాలు

2.7 ఇంటిపేర్లు - గోత్రాలు

**3. ఆంధ్రప్రదేశ్‌లో మతాల ఆవిర్భావం - వికాసం 55-77**

3.0 పరిచయం

3.1 వైష్ణవ వ్యుత్పత్తి అర్థం

3.2 వైష్ణవ మతం వేద ప్రామాణ్యం

3.3 ఆంధ్రప్రదేశ్ వైష్ణవ మత చారిత్రక నేపథ్యం

3.4 విశిష్టాద్వైత సిద్ధాంత స్వరూపం

3.5 ఆళ్వారుల భక్తితత్త్వం

3.6 వైష్ణవ మతం ఆచార్యుల తత్త్వజ్ఞానం

3.7 ఆంధ్రప్రదేశ్‌లో విశిష్టాద్వైతం

3.8 ఆగమ శాస్త్రం వైష్ణవ నామాలు

3.9 మాల దాసరుల - వైష్ణవమఠం బైరాగులపాడు

3.10 మాల దాసరుల - వైష్ణవమఠం నీలపల్లి

3.11 భారతదేశంలో వైష్ణవ భక్తి ఉద్యమం

3.12 రామానుజ మతం దళిత చైతన్యం

3.13 ఆంధ్రప్రదేశ్ మత తాత్త్వికులు

3.14 ఆంధ్ర వైష్ణవ మత వికాసం

3.15 వైష్ణవ మతం ఆరాధన పద్ధతులు

3.16 వైష్ణవ మతం శాఖలు

3.17 తెలుగు సాహిత్యంపై వైష్ణవ ప్రభావం

3.18 తెలుగు సాహిత్యంలో శైవ వైష్ణవ మత ప్రభావం

3.19 శ్రీకృష్ణదేవరాయలకాలం –వైష్ణవ మత వైభవం

**4. మాలదాసరులు – సాంఘిక సంస్కృతి, జీవన విధానం 77–127**

4.0 పరిచయం

4.1 సంస్కృతి

4.2 జననం

4.3 వృత్తిపనులు – ఇల్లు నిర్మాణం

4.4 ఆహారపు అలవాట్లు

4.5 వస్త్రధారణ / ఆభరణాలు

4.6 ఒడుగు ఆచారాలు

4.7 సమర్త (రజస్వల) ఆచారాలు

4.8 వివాహ సంప్రదాయాలు

4.9 దాసర్లు వైద్యం

4.10 ఆరాధ్య దైవం

4.11 మంత్ర తంత్రాలు / భూతవైద్యం

4.12 మాలదాసరుల అంతిమ సంస్కరణలు

4.13 మాలదాసరుల తత్త్వసారం

4.14 నమ్మకాలు

4.15 పండుగలు

4.16 కులం కట్టుబాట్లు

4.17 దాసరి స్త్రీలు

4.18 మాల – మాలదాసరుల సత్సంబంధాలు

4.19 సంస్కృతీకరణ దాసరులు

4.20 జాతరలు – ఉత్సవాలు

4.21 విద్యా సాంస్కృతిక చైతన్యం

4.22 ఉప్పుటూరు చెన్నకేశవస్వామి దేవాలయ స్థలపురాణం

4.23 దాసరి వైష్ణవ అర్చకుల మనోభావాలు

**5. కళకారులుగా మాలదాసరులు** **128–137**

5.0 పరిచయం

5.1 మాల దాసరులు వివిధ రకాలు

5.2 మాల దాసరులు పోషించే కళలు

5.3 కళలు భక్తి – ముక్తి

5.4 కళలు ప్రదర్శనరీతులు

5.5 కళా బృందాలు

5.6 నాటక – సమాజాలు

5.7 హరిదాసులు–నగర సంకీర్తనలు

**6. మాలా దాసరుల భాష మౌఖిక– లిఖిత సాహిత్యాంశాలు** **137–173**

6.0 పరిచయం

6.1 తత్త్వాలు

6.2 స్త్రీల పాటలు

6.3 పిల్లల ఆట పాటలు

6.4 హాస్యపు పాటలు

6.5 శృంగార గేయం

6.6 కన్నీటి పాటలు

6.7 లాలీ పాటలు

6.8 చెన్ను పురాణం ( మాలల జన్మ వృత్తాంతం)

6.9 మునివాహనుడు (తిరుప్పాణాళ్వారు)

6.10 మాలదాసరుల వీరగాథలు

6.11 జానపద కథలు – కథాగేయాలు

6.12 కంజరి కథ

6.13 బుఱ్ఱకథ

6.14 సామెతలు

6.15 తాళ పత్ర ప్రతులు

6.16 అరవ పదాలు

**7. తెలుగు ప్రాచీన ఆధునిక సాహిత్యంలో మాలదాసరుల ప్రస్తావన** **174–194**

7.0 మాలదాసరి కథ (ఆముక్తమాల్యద)

7.1 ఆముక్త మాల్యదలో మాలదాసరి వర్ణన

7.2 మాలదాసరి కథ – వేటూరి శీరామ శాస్త్రి (కథ)

7.3 మాలపల్లి – ఉన్నవ లక్ష్మీనారాయాణ (నవల)

7.4 మంగిపూడి వెంకటశర్మ (18–19)

7.5 కుసుమ ధర్మన్న - మా కొద్దీ నల్లదొరతనము

7.6 నంబూరి కుటుంబం : సంగీత సాహిత్యసేవ

7.7 నంబూరి దుర్వాస మహిర్షి

7.8 పోలుకొండ భద్రయ్య (1890) పోలు కొండ పెరుమాళ్ళ (1888) పోలికొండ సోదరులు

7.9 మత విశ్వాసం మాలవాంద్ర పాట (1910)

7.10 ఆది ఆంధ్ర మహాత్మ" (జాలారంగస్వామి (1885 - 1965)

7.11 మునివాహనుడు నాటకం

7.12 కీ.శే. తిరువెంగళదాసు (1910)

7.13 భూషి అన్నపూర్ణ

7.14 నంబూరి పరిపూర్ణ

7.15 దాసరి అమరేంద్ర

7.16 భూషి హేమలత

7.17 భాగవతోత్తముడుగా పేరుగాంచిన ఉన్నమట్ల

7.18 చెట్టేభక్తుల రజిత మూర్తి (10.1.1950)

7.19 భూషి రామదాసు

7.20 భూషి కృష్ణమదాసు

7.21 దాసరి శీరీష

**8. ఆధునిక వ్యవస్థలో మాలదాసరుల సాంఘిక జీవితం 195-199**

8.1 మాలదాసరులు, సాంఘిక ఆర్థిక రాజకీయం

8.2 దళిత గోవిందం

8.3 ద్వాదశి మంగళి కేశవ యజ్ఞ - మాలదాసర్లు విశిష్టత

**9. ఉప సంహారం 200-201**

**10. అనుబంధం 1**

**అనుబంధం 2**

**ఆధార గ్రంథములు**

**మొదటి అధ్యాయం**

# 1. ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం

**ఆంధ్రప్రదేశ్ వైశాల్యం :** 275068 చదరపు కి.మీటర్లు వైశాల్యంలో మనరాష్ట్రం, దేశంలో ఐదవ స్థానం ఆక్రమిస్తున్నది.

**భారతదేశ పటంలో ఆంధ్రప్రదేశ్ :** మన రాష్ట్రం భారతదేశంలో ఆగ్నేయదిక్కున $12^0$ 14' – $19^0$ 54' ఉత్తర అక్షాంశాల మధ్య, $76^0$ 50' – $84^0$ 50' తూర్పు రేఖాంశాల మధ్య వున్నది.

**పటాస్కర్ అవార్డు ప్రకారం :** మన రాష్ట్రం అవతరించిన తరువాత 1960 లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పటాస్కర్ అవార్డు ప్రకారం చిత్తూరుజిల్లాలోని తిరుత్తని తాలూకాలోని అధిక భాగాలను మద్రాసు రాష్ట్రానికి ఇచ్చివేశారు. తిరువళ్ళూరు తాలూకాలో కొన్ని గ్రామాలను మనరాష్ట్రం సంగ్రహించింది. దీని ఫలితంగా మన రాష్ట్రం 25 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని కోల్పోయింది.

మన రాష్ట్రంలోని మొత్తం జిల్లాలు 23, ఈ జిల్లాలను కోస్తా, రాయలసీమ, తెలంగాణ అనే మూడు ప్రాంతాలలో విస్తరించి వున్నాయి.

1. **కోస్తాప్రాంతం :** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనే తొమ్మిది జిల్లాలు ఉన్నాయి.
2. **రాయలసీమ :** కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు అనే నాలుగు జిల్లాలు వున్నాయి.
3. **తెలంగాణ ప్రాంతం :** హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ మొత్తం పది జిల్లాలు తెలంగాణా ప్రాంతంలో వున్నాయి.

**రాష్ట్రావతరణ తరువాత ఏర్పడిన జిల్లాలు**

ప్రకాశం (1970, ఫిబ్రవరి 2)

రంగారెడ్డి (1978 ఆగష్టు 15) విజయనగరం (1979 జూలై 1)

**రాష్ట్రంలో అతి పెద్ద జిల్లా**

అనంతపురం (19,130 చ.కి.మీ.)

హైదరాబాద్ (217) చ.కి.మీ)

**రాష్ట్రంలో రెవిన్యూ విభాగాల సంఖ్య** : 69

మండలాలు : 1091

పట్టణాలు : 252

గ్రామాలు : 29,379

**భౌగోళిక మండలాలు**

కోస్తా ప్రాంతం పొడవునా మైదానాలున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో 3.7 కి.మీల వెడల్పున నెల్లూరు జిల్లాలో దక్షిణాన 3 నుంచి 22 కి.మీ డెల్టా ప్రాంతంలో 72 కి.మీ. మేర మైదానాలు విస్తరించి ఉన్నాయి.

**తూర్పుకనుమలు**

ఇవి శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి వరకు వ్యాపించి వున్నాయి. ఇవి సముద్ర మట్టానికి 610 నుంచి 1200 మీటర్ల ఎత్తున వున్నాయి. ఇవి నైరుతిదిశలో మలుపుతిరిగి కడప శ్రేణిగా మారుతున్నది. వీటిని స్థానికంగా పాలకొండలు శేషాచలం అని వ్యవహరిస్తారు. ఇక్కడ ఉన్న సింహాచలం, డాల్ఫిన్స్ హౌస్, కొల్లేటి సరస్సు, కొండపల్లి కొండలు, పులికాట్ సరస్సు, శ్రీహరికోట (రాకెట్ ప్రయోగ కేంద్రం) ముఖ్యమైనవి. ఇకపోతే తెలంగాణ ప్రాంతము, రాయలసీమ లోని కర్నూలు, అనంతపురం జిల్లాలు పశ్చి సమతం ప్రాంతం క్రిందకు వస్తాయి. ఇక్కడ ఖనిజ సంపద అధికంగా వున్నది.

**శీతోష్ణస్థితి**

రాష్ట్రంలో శీతోష్ణస్థితి రెండు రకాలుగా వున్నది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, గుంటూరు జిల్లా (పడమటి ప్రాంతంలోను) నెల్లూరు జిల్లాలో తప్ప మిగిలిన ప్రాంతాలలో అధిక వర్షపాతం కన్పిస్తున్నది. మిగిలిన ప్రాంతాలలో అధిక ఉష్ణోగ్రత వుంటుంది.

**ఋతుపవనాలు**

నైఋతి, (జూన్ – సెప్టెంబర్) ఈశాన్య (అక్టోబర్ – డిశంబర్) ఋతుపవనాలవలన మన రాష్ట్రంలో వర్షం పడుతోంది.

**2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా :** 84.6 మిలియన్లు (8,46,65,533)

పట్టణ ప్రాంతంలోని జనాభా శాతం

**జనాభా పెరుగుదల 2001 – 2011** : 84.55 లక్షలు.

**స్త్రీ పురుష నిష్పత్తి :** 992 (1000 మంది పురుషులకు)

**జన సాంద్రత :** 308 ( ప్రతీ చ.కి.మీటరుకు)

**అక్షరాస్యత :** 67.66%

**జనాభా వార్షిక వృద్ధి రెటు :** 11.10 శాతం


అదిలాబాద్
నిజామాబాద్
కరీంనగర్
మెదక్
వరంగల్
రంగారెడ్డి
హైదరాబాద్
ఖమ్మం
నల్లగొండ
మహబూబ్‌నగర్
విజయనగరం
శ్రీకాకుళం
విశాఖపట్నం
తూర్పుగోదావరి
పశ్చిమగోదావరి
కృష్ణ
గుంటూరు
కర్నూలు
ప్రకాశం
అనంతపుర్
కడప
నెల్లూరు
చిత్తూరు

# తూర్పు గోదావరి

**చరిత్ర :** ఈ ప్రాంతాన్ని మౌర్యులు పరిపాలించారు. సముద్రగుప్తుని దండయాత్ర తరువాత దేవపుర రాజన్యులు, మరాఠి పుత్రులు, క్రీ.శ. 5వ శతాబ్దం చిట్టచివరి కాలంలో గంగ వంశపు రాజులు దీనిని పాలించారు. దీనిని కళింగ రాజ్యపు ప్రాంతంగా వ్యవహరిస్తున్నారు. క్రీ.శ. 7వ శతాబ్దంలో రెండవ పుళకేశి పిఠాపురం దుర్గాన్ని జయించాడు. క్రీ.శ. 10వ శతాబ్దిలో తూర్పు చాళుక్య రాజైన చాళుక్య భీముడు పాలించాడు. ఇతడు చాళుక్య పురమనే పట్టణాన్ని నిర్మించాడు. ద్రాక్షారామ దేవాలయాన్ని కూడా ఇతడే నిర్మించాడు. ఈ ప్రాంతం క్రీ.శ. 12 నుండి క్రీ.శ. 14వ శతాబ్దం వరకు కాకతీయుల పాలనలో ఉన్నది. 1326లో మహమ్మద్ బిన్ తుగ్లక్ దీనిని వశపరుచుకున్నాడు. 1364-1386 మధ్య రెడ్డి రాజుల రాజ్యంలో భాగంగా ఉన్నది. ఇక్కడ 1879లో రంపపితూరి 1922లో జరిగిన తిరుగుబాటు ముఖ్యమైనవి.

**సరిహద్దులు :** తూర్పు దక్షిణాలు బంగాళాఖాతం, పశ్చిమాన ఖమ్మం, పశ్చిమగోదావరి జిల్లాలు, ఉత్తరాన మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు వున్నాయి.

| | | |
|---|---|---|
| విస్తీర్ణం | : | 10,807 చ.కి.మీ. |
| జనాభా | : | 51,51,549 |
| స్త్రీ, పురుష నిష్పత్తి | : | (పు) 25,69,491, (స్త్రీ) 25,82,130 |
| అక్షరాస్యత | : | 71.35% |
| జిల్లా కేంద్రం | : | కాకినాడ |
| పట్టణాల సంఖ్య | : | 19 |
| గ్రామాల సంఖ్య | : | 1317 |
| రెవిన్యూ డివిజన్లు | : | 4 |
| మండలాలు | : | 57 |
| అసెంబ్లీ నియోజకవర్గాలు | : | 21 |
| లోక్‌సభ నియోజకవర్గాలు | : | 3 (కాకినాడ, రాజమండ్రి, అమలాపురం) |
| నదులు | : | గోదావరి |
| అడవులు | : | 3.23 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అడవులున్నాయి |
| ఖనిజ సంపద | : | బ్లాక్ క్లే, గ్రాఫైట్, బాక్సైట్, పుల్లమైట్ ఖనిజాలు లభిస్తాయి. |

ఈ జిల్లాలో అంబాజీపేటలో కొబ్బరి పరిశోధన కేంద్రం, సామర్లకోటలో వ్యవసాయ పరిశోధన కేంద్రాలు కలవు.



తూర్పుగోదావరి జిల్లా - అసెంబ్లీ నియోజకవర్గాలు
172. రంపచోడవరం(ఎస్.టి)
155. ప్రత్తిపాడు
154. తుని
171. జగ్గంపేట
నియోజకవర్గాలు
154. తుని
155. ప్రత్తిపాడు
156. పిఠాపురం
157. కాకినాడ రూరల్
158. పెద్దాపురం
159. అనపర్తి
160. కాకినాడ సిటీ
161. రామచంద్రపురం
162. ముమ్మిడివరం
163. అమలాపురం(ఎస్.సి)
164. రాజోలు(ఎస్.సి)
165. గన్నవరం(ఎస్.సి)
166. కొత్తపేట
167. మండపేట
168. రాజానగరం
169. రాజమండ్రి సిటీ
170. రాజమండ్రి రూరల్
171. జగ్గంపేట
172. రంపచోడవరం(ఎస్.టి)

# పశ్చిమ గోదావరి

**చరిత్ర :** క్రీ.శ. 1935 వరకు జిల్లాలో కొంత భాగం కృష్ణా జిల్లాలోను, మరికొంత పశ్చిమగోదావరి జిల్లాలోను వుండటం చేత దీని చరిత్ర కూడా పై జిల్లాల చరిత్రలో భాగమే. ఇది క్రీస్తు పూర్వం 3వ శతాబ్దం నుంచి 4వ శతాబ్దం వరకు శాతవాహనుల పాలనలో వుండేది. ఇక్ష్వాకులు, ఆనంద గోత్రికులు బృహత్పలాయనులు, శాలంకాయనులు దీనిని పరిపాలించారు. దీనిని తూర్పు చాళుక్యులు కొంత కాలం పరిపాలించారు. తూర్పు చాళుక్యుల తరువాత 14వ శతాబ్దం వరకు వెలనాతటి చోళులు దీనిని పరిపాలించారు. 1952 లో ఈ జిల్లా ఏర్పాటయింది.

**సరిహద్దులు :** ఉత్తరాన ఖమ్మం జిల్లా, దక్షిణ పశ్చిమాలలో కృష్ణా జిల్లా బంగాళాఖాతాలు, తూర్పున తూర్పుగోదావరి జిల్లా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| విస్తీర్ణం | : | 7,742 చ.కి.మీ. |
| జనాభా | : | 39,34,782 |
| స్త్రీ, పురుష నిష్పత్తి | : | (పు) 19,63,184, (స్త్రీ) 19,71,598 |
| అక్షరాస్యత | : | 74.32% |
| జిల్లా కేంద్రం | : | ఏలూరు |
| పట్టణాల సంఖ్య | : | 14 |
| గ్రామాల సంఖ్య | : | 839 |
| రెవిన్యూ డివిజన్లు | : | 3 |
| మండలాలు | : | 46 |
| అసెంబ్లీ నియోజకవర్గాలు | : | 16 |
| లోక్‌సభ నియోజకవర్గాలు | : | 2 (నర్సాపురం, ఏలూరు) |
| నదులు | : | గోదావరి, యర్రకాలువ, బైనేరు, గుండేరు, తమ్మిలేరు నదులు కూడా ప్రవహిస్తున్నాయి. 673 చ.కి.మీ. వైశాల్యం గల కొల్లేరు మంచినీటి సరస్సు ఇక్కడే ఉన్నది. |
| అడవులు | : | జిల్లాలో 81 వేల హెక్టార్ల మేరకు అడవులు విస్తరించి వున్నాయి |
| ఖనిజ సంపద | : | సున్నపురాయి, మైకా, క్రొమైట్, బంకమన్ను, క్వార్జ్ లభిస్తున్నాయి. అదీకాక జిల్లాలోని నర్సాపూర్‌లో నూనె సహజ వాయువు నిల్వలు కనుగొన్నారు. |
| మొత్తం సాగుచేసిన భూమి విస్తీర్ణం | : | 549 వేల హెక్టార్లు |
| నికర సేద్యపు భూమి | : | 345 వేల హెక్టార్లు |
| మొత్తం సేద్యపు పంటభూమి | : | 632 వేల హెక్టార్లు |

ఈ జిల్లాలో మార్టూరు, కొవ్వూరు, తణుకులలో వ్యవసాయ పరిశోధన కేంద్రాలున్నాయి.[1]

---

*1. ఆంధ్రప్రదేశ్ వార్షిక దర్శిని 1989 పుట : 92,93, 94.*


WEST GODAVARI
District Map
N
East Godavari
Khammam
Polavaram
Kannapuram
Jilugumilli
Errakalava
Gutala
Koyyalgudem
Chintalapudi
Gopalapuram
Borrampalem
Kovvuru
Potavaram
Chigallu
Kamavarapukota
Dwarka Tirumala
Guntupalle
Nidadavole
Tadikalapudi
Dubacherla
Bhogulu
Madhavaram
Tadepallegudem
Bhimadolu
5
Duvvu
Dharmajigudem
Tanuku
Pentapadu
Gundugolanu
Denduluru
Piphara
Eluru
Gmapavaram
Velpuru
Attili
Tammileru
Kolleru Lake
Relangi
Penugonda
Undi
Akividu
Maruteru
Viravasaram
Gummaturu
Kolleru
Bhimavaram
Palakollu
LEGEND
District Boundary
National Highway
Major Road
Railway
District Headquarter
Major Town
Other Town
River
Krishna
Narasapur
Mogalturru
BAY OF BENGAL
Map not to Scale
Copyright © 2007 Compare Infobase Limited
www.mapsofindia.com

## 1.1. పర్యాటక స్థలాలు

**తూర్పుగోదావరి జిల్లా ప్రసిద్ధ స్థలాలు**

**రాజమండ్రి :** కార్తీకమాసం మాసశివరాత్రి సందర్భంగా రాజమండ్రిలో గోదావరి గట్టు శంకరమఠం స్నానఘట్టం వద్ద లక్ష దీపాలంకరణ ప్రతీయేటా చేస్తారు. ఈ దీపాలంకరణలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొంటారు. ఆ రోజు గోదావరి తీరం మరింత శోభాయమానంగా దర్శనమిస్తుంది. కోటిలింగాల రేవు 11వ శతాబ్ది నాటి కోటిలింగేశ్వరాలయం ఉంది గోదావరిని దాటుకునేందుకు ఈ రేవు వద్దనే స్నాన ఘట్టాలున్నాయి. *(తూ.గో. 07-01-2011 ఈనాడు)*

పరమ పవిత్రమైన గోదావరి తీరాన వెలసిన మహానగరమే రాజమండ్రి ఇచ్చట ఎన్నో పురాతన మఠాలున్నాయి. గోదావరి నది ఈ ప్రాంతం నుండి ప్రవహించి గౌతమి, వాసిష్ఠ, విశామిత్ర, వామదేవి, భరద్వాజ, ఆత్రేయ, జమదగ్ని అను ఏడు పాయలుగా ప్రవహించి సాగరంలో కలుస్తాయి. ఆ గోదావరి గట్టున వెలసి ఉమాకోటిలింగేశ్వరస్వామి దేవస్థానం. పుట *: 60:2009*

**పాపికొండలు,** అందమైన గోదావరీ పరీవాహక ప్రాంతంలో మరింత అందమైన ప్రదేశం ఇది. విశాలమైన తూర్పు కనుమల్లోని పచ్చని దృశ్యాలు మనోహరమైన నీటి వరవల్లు పాపికొండల్లో కన్పిస్తాయి. రాజమండ్రి 50 కి.మీ. దూరంలో పాపికొండల అందాలను కళ్ళారా వీక్షించాలంటే లాంచి ప్రయాణం చేయవలసిందే పాపికొండలను అనుకుని అభయారణ్యం ఉంది. పాపికొండలు వెళ్ళాలంటే రాజమండ్రి పుష్కర ఘట్ నుండి స్టీమర్స్ ద్వారా సౌకర్యం కలదు. దిండి రిసార్ట్స్ మీదుగా అంతర్వేది యాత్ర కూడా ఎ.పి.టి.డి.సి. ప్యాకేజీని ప్రకటించింది. బస్సు సౌకర్యం ఉంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ గుర్తింపుపొందింది. *(తూ.గో. 22-01-2011 ఈనాడు)*

**సెంట్రల్ జైలు ఒకనాటి కోట :** రాజమండ్రి సెంటర్ జైల్ భారతదేశంలోనే పేరుగాంచింది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహనీయులు ఈ జైలు గడప తొక్కిన వారే బ్రిటిష్ ప్రభుత్వం కేంద్ర కారగారంగా గుర్తించింది. వ్యాపార నిమిత్తం వచ్చిన డచ్చివారు నివాసానికి ఒక కోట నిర్మించుకున్నారు. దీనిని బ్రిటీష్ వాళ్ళ స్వాదినపర్చుకుని 1705 సం॥ జైలుగా మార్చినట్లు తెలుస్తోంది. 1847 సం॥ కేంద్ర కారగారంగా మార్చారు. 170 ఎకరాల స్థలంలో జైలు ఉంది. 39.2 ఎకరాల స్థలంలో సంపూర్ణ భద్రతా ఏర్పాట్లు ఉన్నాయి. పరిపూర్ణ సౌకర్యాలతో ఈ జైలను ఆధునీకరించారు. ఇది చారిత్రక స్థలం.

**ధవళేశ్వరం :** ధవళేశ్వరంలో గౌతమి నదీ తీరాన సుందర ప్రకృతి దృశ్యాల నడుమ శ్రీదేవి, భూదేవి గోదాదేవి సమేత లక్ష్మీజనార్ధన స్వామి దేవస్థానానికి విశిష్ఠ చరిత్ర ఉంది. రాష్ట్రంలో జనార్ధన

క్షేత్రాల్లో ఇదే మొట్టమొదటిది. యోగి రూపంలో స్వామి దర్శనమిస్తాడు. ప్రసిద్ధ వైష్ణ దేవాలయాలు ధనుర్మాసంలో దర్శించుకుంటే జన్మజన్మలకూ తరగని పుణ్యం సంప్రాప్తిస్తుందని ప్రతీతి.

**కాపవరం :** కోరుకొండ చివారు గ్రామం పాండవుల కొండలపై బౌద్ధ చైతన్యాలు ఆరామాలను 1942 సం॥ ప్రభుత్వ పురావస్తు శాఖ గుర్తించింది. 1972 సం॥ ఐ.కె. శర్మ ఆధ్వర్యంలో మొట్టమొదటసారిగా తవ్వకాలు జరిపి పరిశోధనలు చేశారు. కీ.శ. రెండవ శతాబ్దినికి చెందిన బౌద్ధ ఆరామాలుగా గుర్తించారు. 65 ఎకరాలు విస్తీరణలలో కొండపై 35 ఎకరాలు చదునుగా చూడ ముచ్చటగా పర్యాటకులను ఆకర్శిస్తుంది.

**కొడవ :** బౌద్ధారామం శంఖవరం మండలంలో అన్నవరం రాజమండ్రి రహదారి ప్రక్కగా ఉంది. అన్నవరానికి 18 కి.మీ. దూరంలో ఉంది. బౌద్ధ స్థూపాలు సాదారణంగా రాతిలోను ఇటుకలతోను ఇనుపమట్టి కలిపి నిర్మించి ఉంటాయి. అయితే కొడవ గ్రామంలోని బౌద్ధ స్థూపం ఇసుక మట్టి సమ్మేళనంతో నిర్మించి ఉంటారు.

**మడికి :** నవజనార్ధన స్వామి ఆలయాల్లో రెండవది ఆలమూరు మండలం మడికిలో కొలువై ఉంది. ఇక్కడ శ్రీదేవి భూదేవి సహిత జనార్ధనస్వామివారు సుదర్శన రూపంలో ఉన్నారు. వైశాఖ శుద్ధ ఏకాదశినాడు కల్యాణోత్సవాలు జరుగుతాయి. *(తూ.గో.ఈనాడు 16-02-2011)*

**జొన్నాడ :** వైష్ణవాలయంలో మూడోవది. ఆలమూరు మండలం జొన్నాడలో అభయ మిచ్చే రూపంలో ఉంటారు. స్వామి పాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయి.

**ఆలమూరు :** నవ జనార్ధన ఆలయాలలో నాల్గవది ఆలమూరులో అభయముద్రలో స్వామి దర్శనమిస్తారు. భీష్మ ఏకాదశిలో కల్యాణోత్సవాలు ఘనంగా జరుగుతాయి.

**మండపేట :** కపిలేశ్వరపురం మండలం తాతపూడిలో ప్రతిష్టించిన జనార్ధనస్వామి క్షేత్రాన్ని గోదావరి వరదలు చుట్టి ముట్టడంతో మాలవీరాట్‌ను మండపేటకు తరలించారు. భోగమూర్తిగా భక్తులకు దర్శనమిస్తాడు. ఇచ్చట భీష్మ ఏకాదశినాడు రథోత్సవం జరుగుతుంది.

**కపిలేశ్వరపురం :** పవిత్ర గౌతమీ గోదావరి నదీతీరాన వెలసిన నవజనార్ధన క్షేత్రాల్లో ఆరుదైన ఆలయాలలో స్వామివారు పద్మాసనుడై శాంతి ముద్రలో దర్శనమిస్తారు. ఇచ్చట జ్యేష్ట శుద్ధ ఏకాదశి రోజున ఉత్సవాలు నిర్వహిస్తారు. (తూ.గో. ఈనాడు 16-02-2011)

**మాచవరం :** జనార్ధన క్షేత్రం మాచవరంలో కొలువై ఉంది. ఇక్కడ స్వామివారు జ్వాలా ముద్రలో దర్శనమిస్తారు. రథ చక్రాలపై ఆలయ నిర్మాణాన్ని ఆకర్షణీయంగా మలచిన తీరుకోణార్క్ దేవాలయాన్ని తలపిస్తుంది. అద్దాల మండపం ఈ దేవాలయ ప్రత్యేకత. పాల్గుణ శుద్ధ ఏకాదశి నుంచి బహుళ పాడ్యమి వరకూ స్వామివారి కల్యాణోత్సవాలు జరుగుతాయి.

**కడియపులంక :** కడియపులంక రాజమండ్రి 20 కి॥మీ. దూరంలో ఉంటుంది. కడియపులంకను ఆంధ్ర ప్రదేశ బృందవనంగా పేర్కొన్నారు. మడికి, బుర్రులంక, చోపెల్ల ప్రాంతాలలో నర్సరీలు

భారతదేశంలో ప్రఖ్యాతిగాంచాయి. కడియపులంక ద్వారా పూలు, పూలమొక్కలు, భారతదేశ మొత్తంగా వ్యాపారంగా జరుగుతుంది. ఇక్కడ దేశవ్యాప్తంగా సనిమా చిత్రీకరణ కూడా జరుగుతుంది. భారతదేశపు ఉద్యానవనశాఖ 'కడియపులంకను ఉద్యానవన పరిశోధన కేంద్రంగా రూపొందించాలని ఆలోచిస్తున్నారు.

**మడ అడవులు :** తూ॥గో॥ జిల్లా సముద్రతీర ప్రాంతాలలో ఉప్పుటేర్లు మధ్య 316 చదరపు కిలోమీటర్లు మేర 33 వేల హెక్టార్లలో మడ అడవులు ఉన్నాయి. కోరంగి, భైరవపాలెం, రిజర్వు ఫారెస్టుగా పరిగణిస్తున్నారు. ఇవి కాకుండా రాతి కాలువ, వాసాలతిప్ప, మట్లతిప్ప, బలుసుతిప్ప, కొత్తపాలెం, కందికుప్ప, కొమరగిరిపట్నం మడ అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.

**అభయారణ్యం :** కోరంగి ఒకనాటి ప్రాచీన ఓడరేవు ప్రాంతం. కోరంగి ప్రాంతం, రామన్నపాలెం, గాడిమొగ, కాకినాడ తీర ప్రాంతం భైరవపాలెం ప్రాంతాలలో విదేశీ పక్షులకు నిలయాలు. కోరంగి మడ అడవులు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. రకరకాల పక్షు జాతీతోపాటు నీటి కుక్కలు, మొసళ్ళు ఉంటాయి. (బర్డ్స్ వాచర్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఈ ప్రాంతాలను పర్యవేక్షిస్తుంది). గాడిమొగ ప్రాంతాలకు రీలయన్స్ చమురు కంపెనీలు రావడంతో పక్షిజాతీ, మత్స్య సంపద కనుమరుగు అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు వాపోతున్నారు.

**కోరంగి ఓడరేవు :** 18వ శతాబ్దంలో ప్రాముఖ్యత సంతరించుకున్న వాణిజ్యరేవుగా పేరుపొందింది. కోరంగి ప్రధాన ఓడరేవుగా 1700 సం॥ బాసిల్లింది. ఈ రేవు గుండా ఇనుము, మేకులు, తాళ్ళు, వలలు, కలప, కలకత్తా మద్రాసు, బర్మా రాజధాని రంగూన్, మలేషియ తదితర దేశాలకు వర్తక వాణిజ్యాలు జరిగాయి. 19వ శతాబ్దం ఉత్తరార్ధ భాగంలో కాలక్రమంగా క్షీణదశకు చేరుకుంది. ఓడల నిర్మాణంలో కోరంగి పనివాళ్ళు నేర్పరులు. తరువాత కాలంలో ఈ ఓడరేవుల పరిశ్రమ కాకినాడకు తరలిపోయింది.

**యానం :** ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రజా ఉత్సవాలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి కేంద్రపాలిత ప్రాంతం అయిన యానంలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. స్థానికులు మరియు రాష్ట్రేతర ప్రాంతాలనుంచి వివిధ సంప్రదాయ, జానపద, కళలు ప్రదర్శించబడతాయి. ఇక్కడ జాతీయ స్థాయిలో జరుగు భారతీయ సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఇది మీనీ గోవాగా పిలువబడుతుంది. *(తూ.గో. 07-01-2011 ఈనాడు)*

**దిండి :** కోనసీమకు కేంద్రస్థానమైన అమలాపురానికి 60 కి.మీ. దూరంలో రాజోలు తాలూకాలో వశిష్ఠ గోదావరినది ఒడ్డున దిండి రిసార్ట్స్ ఉంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ 32 గదుల్లో 25 ఎ.సి. స్టాండర్స్ సుందరంగా పర్యాటక క్షేత్రాన్ని ఏర్పాటుచేసింది. 2006లో ప్రారంభమైంది. *(తూ.గో. ఈనాడు 25-03-2010)*

**అమలాపురం :** కోనసీమ అందాలకు కేంద్ర బిందువు అమలాపురం. అమలాపురంలో కోనసీమ చిత్రకళా పరిషత్ 1990లో ప్రముఖ చిత్రకారుడు కొరసాల సీతారామస్వామి స్థాపించారు. ప్రతియేటా జనవరి నెలలో జాతీయ స్థాయిలో చిత్రకళ పోటీలు మరియు ప్రదర్శనలను నర్విహించి ప్రముఖ చిత్రకారుల పేరిట 20 మంది చిత్రకారులకు బహుమతులు అందజేస్తారు. కొబ్బరి తోటలతో సన్నటి పిల్లకాలువలు మనల్ని ఎంతగానో ఆహ్లాద పరుస్తాయి. కాకినాడ నుండి అమలాపురం 50 కి.మీ. దూరంలో ఉంటుంది. అమలాపురం సమీప గ్రామాల్లో ప్రసిద్ధ ఆలయాలున్నాయి. అయినవిల్లి విఘ్నేశ్వర ఆలయం, మురముళ్ళ వీరేశ్వరదేవాలయం. అల్లవరం బీచ్ (కొమరగిరిపట్నం) ఓ.యన్.జి.సి. చమురు శుద్ధి కర్మాగారాలు. జి.యం.సి. బాలయోగి ఘాట్ మొదలైన సందర్శనీయ స్థలాలు ఉన్నాయి. *(తూ.గో. 22-01-2011 ఈనాడు)*

**పశ్చిమగోదావరి జిల్లా పర్యాటక స్థలాలు**

**కొల్లేరు :** ఈ సరస్సు ఈ ప్రాంతానికే కాదు రాష్ట్రానికే తలమానికం కొల్లేరు పక్షులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి వహించాయి. కొల్లేరు సరస్సు ఏలూరు పట్టణానికి 15 కి.మీ. దూరంలో ఉంది. ఆసియాలో అతిపెద్దదైన కొనేరు. అక్టోబర్ – మార్చి నెలల్లో ఆస్ట్రేలియా, సబిరియా, ఈజిప్టు, ఫిలిప్పైన్స్ దేశాల నుంచి దాదాపు రెండు లక్షల పక్షులు వలస వచ్చి కొల్లేరులో కొలువుతీరుతాయి. రంగు రంగుల జాతుల పక్షులను ఇక్కడ వీక్షించవచ్చు.

**నర్సాపురం :** గోదావరి తీరంలో నెలకొన్న ఈ పట్టణంలోభక్తజన వరదుడు శ్రీ ఆదికేశవ వంబర్‌మనార్ స్వామి కొలువుతీరి వున్నాడు. ఏలూరుకు 128 కి.మీ. దూరంలో వున్న ఈ పట్టణానికి వైష్ణవ భక్తులు ఎక్కువగా వస్తుంటారు. తమిళనాడులోని ఈ శ్రీ పెరంబుదూర్ దేవాలయం శైలిలో ఈ గుడిని నిర్మించారు. ఇక్కడ హస్తకళలకు అల్లిక పనులకు ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. సుమారు 150 సంవత్సరాల క్రితం స్పిడిష్ మిషనరీలు ఇక్కడ ప్రారంభించిన అల్లిక వస్త్రాలు, వస్తువులు, టేబుల్ మ్యాట్‌లకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

**పేరుపాలెం బీచ్ :** నర్సాపురానికి 20 కి.మీ. దూరంలో వున్న పేరుపాలెం బీచ్‌లో కొత్తగా నిర్మించిన బాప్టిస్ట్ చర్చ్ చూడదగ్గ కట్టడము. ఈ పేరుపాలెం బీచ్‌కు విశేషంగా పర్యాటకులు వస్తుంటారు.

**ఏలూరు :** అందమైన రంగుల రంగుల కారర్పెట్లకు ఏలూరు పెట్టిందిపేరు. మహ్మదీయుల పాలనలో ఈ ప్రాంతానికి వలస వచ్చిన పర్షియన్లు ఈ తివాచీల పరిశ్రమను అభివృద్ధి చేశారు. ఇక్కడ తయారు చేసిన కార్పెట్లకు విదేశాల్లో ఎక్కువ గిరాకి వుంటుంది.

**పట్టిసీమ :** విశాలమైన గోదావరి నదీ నడుమ భక్తిజన కోవిదుడు వీరభద్రుడు దేవాలయం కొలువుంది. ఇది ఏలూరుకు 120 కి.మీ. దూరంలో ఉన్న పట్టిసీమ పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. గోదావరి సోయగాలు కనులారా వీక్షించవచ్చును. ఇక్కడ సినిమాలను కూడా చిత్రీకరిస్తారు.

---

*ఇందులో కొన్ని ప్రసిద్ధ స్థలాలు తూ. గోదావరి ఈనాడు దినపత్రిక నుండి సేకరించాను. చూడు పై పుటలు*

## 1.2 పుణ్య క్షేత్రాలు

**కోరుమిల్లి :** కోరుమిల్లి దేవాలయం అపురూప శిల్ప సుందరం పేదకోరుమిల్లిలో ఈ క్షేత్రం ఉంటుంది. ఏటా మాఘశుద్ధ భీష్మ ఏకాదశినాడు కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఈ పర్వదినం రోజున సాప్తాహ్నిక ఉత్సవాలు నిర్వహిస్తారు. దీనితో పాటు వాడపల్లి, ర్యాలి, అప్పనపల్లి, అంతర్వేది, శ్రీరంగధామం మహిమాన్విత పంచక్షేత్రాలుగా పేరుపొందాయి.

రాజమండ్రి ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా "పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వైష్ణవ క్షేత్రాల దర్శనార్థం భక్తులకు డిశంబరు 19 నుండి జనవరి 20 వరకు ప్రతియేటా ఆర్టీసీ బస్సులను ఏర్పాటుచేస్తారు.

**కోటిపల్లి :** కోటిపల్లి జనార్ధనాలయంలో ఒకే గర్భాలయంలో శివకేశవులుగా ప్రతిష్ఠితమై ఉండటం కోటిపల్లి జనార్ధనాలయ విశేషం. ఇచ్చట స్వామివారు సిద్ధేశ్వర ముద్రతో ఉంటారు. వైశాఖ ఏకాదశినాడు వార్షిక కల్యాణోత్సవాలు జరుపుతారు.

**నామగిరి :** దక్షిణ భారతదేశ శిల్ప కళలతో అలవారే చారిత్రక ఆలయం 10వ శతాబ్ధానికి చెందిన చాళుక్య చోళరాజుల కాలం నాటి మహోన్నత ప్రాచీనమైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం తూ॥గో॥ జిల్లా తుని మండలానికి సరిహద్దు గ్రామం నామగిరిపట్నం. 1900 శకంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు రాబర్ట్ సూయల్ ఈ దేవాలయ శిల్పకళకు అధ్యయనం చేశాడు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఆర్కియాలజీ శాఖాధిపతి మలంపల్లి సోమశేఖర శర్మగారు సోమసుందర్ పరిశోధనాలు చేసి దేవాలంపై భాష శిల్ప నైపుణ్యం శైలి వేలూరు శిలాశాసనానికి సారూప్యం ఉందని పేర్కొన్నారు. దేవాలయం గొప్ప చారిత్రక స్థలంగా ప్రకటించారు.

**ద్వారపూడి :** 1990 దశకంలో నుండి వెలుగులోకి వచ్చిన ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయం. కాకినాడకు 30 కి.మీ. దూరంలో ఉంది. శివాలయం కూడా ఉంది.

**పిఠాపురం :** కాకినాడకు 20 కి.మీ దూరంలో ఉన్న పిఠాపురం పట్నం దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి. ఇక్కడ వెలసిన అమ్మవారు "పురుహూతికాదేవి" కీ.శ. 10వ శతాబ్దిలో పలు ఆలయాల నిర్మాణం జరిగింది. కుక్కుటేశ్వర కుంతీమాధవ స్వామి ఆలయాలు ప్రసిద్ధి పొందాయి.

**మందపల్లి :** శని దోషనివారణకు ఏకైక పుణ్యక్షేత్రం (మందపల్లి)లో గల మందేశ్వర దేవాలయం. రావులపాలానికి 8 కి.మీ. మందపల్లి గ్రామంలో కోలువైయింది. మనుష్యలకు ఆవరించిన శని దోష నివారణ కోసం దేశం నలుమూలల నుండి ప్రతి శనివారం ప్రధానంగా శని త్రయోదశి రోజున స్వామిని దర్శించుకుని తైలాభిషేకం చేయించుకుని గోదావరి నదిలో స్నానం చేసి దోషం పోగొట్టుకుంటారు. ఈ శనేశ్వర దేవాలయం దేశంలో ఏకైక పుణ్యక్షేత్రం.

**ర్యాలి :** జగన్మోహినీ కేశవ స్వామి ఆలయం దక్షిణ భారతదేశంలో ఏకైక పుణ్యక్షేత్రం. జగన్మోహినీ కేశవస్వామి దివ్య సుందర రూపం భక్తులను సమ్మోహితులను చేస్తుది. మోహీణి అవతార శిల్ప కళాఖండం జీవకళ ఉట్టుపడుతుంది. చూపరులను ఆకర్షిస్తుంది. మోక్షం ప్రాప్తిస్తుంది. గౌతమీ వశిష్ట నదీపాయలు మధ్య ఉన్న ర్యాలి గ్రామం 11వ శతాబ్దం చోళ రాజుల ద్రావిడ బ్రాహ్మణ కుటుంబాలు వచ్చి స్థిరపడినట్లు అనేక కథనాలున్నాయి. రావులపాలానికి 8 కి.మీ దూరం.

**వాడపల్లి :** ఆత్రేయపురం మండలం వాడపల్లి. వాడపల్లి వైష్ణవ కుటుంబాలు ఎక్కువ. ప్రాచీన వైష్ణవ మత సంప్రదాయకులు ఒకనాడు పెట్టింది పేరు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయి. ఈ దేవాలయానికి ఒక ప్రత్యేకత ఉంది. స్వామివారు విగ్రహాన్ని ఎర్ర చందనం కొయ్యతో రూపొందించారు. ఇటువంటి విగ్రహం భారతదేశంలో మరెక్కడా లేదు.

ఈ దేవాలయానికి స్వాతంత్ర్య ఉద్యమచరిత్ర ఉంది. 1931 మార్చి 30 చైత్ర శుద్ధ ఏకాదశి పర్వదినాన రథోత్సవంలో త్రివర్ణ పతాకం ఉంచి భక్తులు దేశభక్తిని చాటుకున్నందుకు బ్రిటిష్ సైనికులు తొలిగించాలని అడ్డుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమకారులు భక్తులు సైనికులకు ఎదురు తిరగారు. ముస్కరుడు 'ముస్తాఫ్ అలీఖాన్' ఫైరింగ్ చేయమని ఆజ్ఞాపించాడు. దానితో బ్రిటీష్ తుటాలకు నలుగురు నేలకొరిగారు. ఇది చారిత్రక సంఘట ఆ వీరుల పేర్లు దేవాలయ శిలాపలకాలపై దర్శినమిస్తాయి.

**భీమేశ్వరాలయం :** సామర్లకోటలో వెలసిన చారిత్రాత్మక ప్రసిద్ధ భీమేశ్వరాలయం దక్షిణ మధ్యరైల్వే చెన్నై – కలకత్తా బ్రాడ్‌గేజ్ రైల్వే మార్గంలో సామర్లకోట రైల్వే స్టేషన్‌కు అతి సమీపంలో గోదావరి కాలువ ప్రక్కన భీమేశ్వర ఆలయం ఉంది. పిఠాపురంలో లభించిన ఒక శాసనం ప్రకారం 9వ శతాబ్ది చివరలో చాళుక్య భీముడు కుమార రామభీమేశ్వరాలయం నిర్మించినట్లుగా తెలుస్తోంది. శ్రీనాధుడు క్రీ. 14వ శతాబ్దంలో రచించిన భీమేశ్వర పురాణంలో పంచరామాల ప్రస్థావన ఉంది. ఈ దేవాలయాలు ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని పోలి ఉంటుంది. పంచారామాలలో ఇది ఒకటి. 1. అమరావతి (గుంటూరు) 2. ద్రాక్షారామం (తూ.గో) 3. పాలకొల్లు క్షీరారామం (ప॥గో॥) 4. గునుపూడి భీమవరం సోమరామం (ప॥గో॥) ప్రసిద్ధికెక్కినవి.

**ఆదుర్రు :** మామిడికుదురు మండలం 'ఆదుర్రు' బౌద్ధాల సంస్కృతికి తలమాననికం 60 మహా క్షేత్రాలలో 3 దివ్యక్షేత్రాలు. అట్టి దానిలో ఆదుర్రు బౌద్ధ స్థూపం మొదటిది. ఆదుర్రు బౌద్ధ స్థూపం 2400 సం॥రాల క్రితం నిర్మించినట్లు తెలుస్తోంది. 1955 సం॥ భారత ప్రభుత్వం పర్యాటక స్థలంగా గుర్తించింది. బౌద్ధ బిక్షువులు దివ్యక్షేత్రంగా దర్శించుకుంటారు.

**మురమళ్ళ :** భరద్వాజాంతర్భూత పావన వృద్ధ గౌతమీ నది తీరమందు ఉన్న సుప్రసిద్ధమైన ఈ క్షేత్రములో నిత్య కళ్యాణం పచ్చతోరణాలతో విరాజిల్లుతుంది. శ్రీ భద్రకాళీ సమేతంగా శ్రీ వీరేశ్వరస్వామి

ప్రత్యేక దైవంగా ప్రకాశిస్తున్నారు. కాకినాడ నుండి 60 అమలాపురం నుండి 25 కి.మీ. దూరంలో ఉంటుంది.

**ముమ్మిడివరం :** ఒకనాటి మునివరం నేటి ముమ్మిడివరంగా స్థలపురాణాలు చెబుతాయి. ఈ ఊరికి ఉత్తరాన కోటిపల్లి దక్షిణాన ముక్తేశ్వరం అంతర్వేది తూర్పున కుండలేశ్వరం, కోనసీమలో ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రాలున్నాయి. ముమ్మిడివరంలో పెద్దబాలయోగి కఠోర తపస్సుతో నిద్రాహారాలను జయించి సిద్ధిని పొందారు. 1930 దళిత కుటుంబంలో జన్మించిన బాలయోగీశ్వర్లు 40 సం॥ యోగ నిద్రలో ఉండి భక్తులకు దర్శనమిస్తూ 1985 సం॥ కాయాన్ని వదిలి వెళ్ళారు. ఆయన జీవించినంతకాలం యోగ నిద్రలో ఉన్నారు. ఆయన జ్ఞాపకార్థం ప్రతియేట శివరాత్రి రోజున ఈ సముధాల దర్శనం ఉంటుంది.

**పెద్దాపురం :** సూర్యనాయణ స్వామి ఆలయం సామర్లకోటకు 4 కి.మీ దూరం కలదు. ఇక్కడే మరిడమ్మ, మారమ్మ దేవాలయాలున్నాయి. మహిమ శక్తిగల దేవతలు తిరునాళ్ళు ఘనంగా జరుగుతాయి.

**లోవ దేవస్థానం :** తునికి దగ్గరలో ఉన్న గ్రామం. తలుపులమ్మ దేవస్థానం, 'దేవతామూర్తి' అవతారంలో తలుపులమ్మ తలంపులను తీర్చే అమ్మగా వెలుగొందింది. ఇచ్చట శాస్త్రోక్తంగా దూపదీప నైవేద్యాలులు నిత్యపూజలు జరుగుతాయి. జిల్లాలో రెండవ పెద్ద ఆలయంగా పేరుపొందింది.

**అన్నవరం :** అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం. 'సత్యమూర్తి' వ్రతం ఆచరించిన సత్యదేవుని సందర్శించిన మానవుల కష్టాలు పోయి సుఖసంతోషాలతో ఉంటారని విశ్వాసం. రాజమండ్రి నుంచి విశాఖపట్నం వెళ్ళె మార్గంలో అన్నవరం ఉంటుంది. అన్నవరం ప్రత్యేక రైల్వేస్టేషన్ ఉంటుంది. ఎప్పుడు భక్తులతో ఎప్పుడూ రద్దిగా ఉంటుంది. 12వ శతాబ్ది నుండి సత్యదేవుని ప్రసాదం కోసం భక్తులు ఆరాటపడతారు.

**గొల్లల మామిడాడ :** తూ॥గో॥ జిల్లాలో ప్రసిద్ధిపొందిన ప్రాచీన రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారామ కళ్యాణం అత్యంతవైభవంగా జరుగుతుంది. విశ్వక్సేన పూజతో ప్రారంభమై స్వామి వారి కళ్యాణం పాంచరాత్ర ఆగమం ప్రకారం విశేష పూజలు నిర్వహిస్తారు.

*(తూ.గో. ఈనాడు 25-03-2010)*

**కాకినాడ (కోకనాడ) :** కోకనాడను విదేశీయులను ఆకర్షించిన ప్రాంతం. ఈ పట్టణంలో నౌకా వ్యాపారాన్ని పోర్చుగ్రీసు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ దేశస్థులు భారీగా వ్యాపారం సాగించారు. డచ్ దేశస్థులు వందల సంవత్సరాల తరబడి కోకనాడ తీరప్రాంతంలో మకాం వేశారు. విదేశీయులు ప్రార్థనలు చేసుకోవడానికి వీలుగా 1780లో జగన్నాధపురంలో ఒక చర్చిని నిర్మించారు. ఈ చర్చిని సెయింట్ థామస్ చర్చి ఆఫ్ సౌత్ ఇండియాగా పిలుస్తారు. 188 సం॥ మ్యూజికల్ ఆర్గాన్ కోస్తా ప్రాంతంలోనే ఏర్పర్చిన మొట్టమొదటిగా పేర్కొంటుంటారు. నేటికి ఈ చర్చిలో శిథిలమై ఉంది. అత్యంత పురాతనమైన బైబుల్ గ్రంథం ఈ చర్చిలో ఉంది.

గోతిక్ అర్కిటెక్చర్ నమూనాలో రంగూన్ టేకుతో అర్బన్ నిర్మించబడింది. అనంతరం 1820 లో ఈస్ట్ ఇండియా స్వాధీన పర్చుకుంది. సర్ ఆర్థర్ కాటన్; ఆయన కుటుంబ సభ్యులు ఈ చర్చ్‌లో ప్రార్థనలో పాల్గొని కొన్ని కానుకలు సమర్పించినట్లు ఆధారాలున్నాయి. తొలితరంలో ప్రముఖులు ఆంగ్లేయులు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన క్రైస్తవ ప్రవక్తలు దర్శించి కొన్ని కానుకలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ చర్చి తరహాలో భీముని పట్టణం, కలకత్తా, పిఠాపురంలో ఇదే నమూనాలో చర్చిలు నిర్మించినట్లు తెలుస్తోంది.

1885 తరువాత వివిధ మిషనర్సీతో వచ్చిన చర్చిలో ఇచ్చట ప్రారంభించడంతో ఈ ప్రాంతానికి చర్చి స్క్వేర్ సెంటర్‌గా పేరుపొందింది.

**కాకినాడ :** కాకినాడ సూర్యారావు పేటకు చెందిన బ్రహ్మశ్రీ పాకల కామయ్యదాసు 1853 శ్రీరామ నవమి సందర్భంగా తన యింట్లో సీతారాముల విగ్రహాలకు మొదటిసారి వివాహ వేడుకలు నిర్వహించారు. నేటికి వాళ్ళ వంశీకులు బంధువులతో తొమ్మిది రోజులపాటు క్రమం తప్పకుండా సంప్రదాయబద్ధంగా రామ సుబ్రహ్మణ్యశర్మ వేడుకలు నిర్వహిస్తారు. అందరూ ఆహ్వానితులే.

**కోరుకొండ :** కోరుకొండ క్షేత్రం శ్రీరంగరాజుస్వామి దేవాలయం క్రీ.శ. 1339 సం॥లో నిర్మించినట్లు అచ్చట శిలశాసనాలను బట్టి తెలుస్తోంది. క్రీ.శ. 1353లో కోరుకొండను పాలించిన ముమ్మిడి నాయకుని పెద్ద కుమారుడు కూనారెడ్డి దక్షిణంగా శ్రీరంగరాజు స్వామిని పునఃప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రకాధారలున్నాయి. శ్రీరంగరాజుస్వామి ఆలయంలో కళ్యాణ మండపం చెక్కుచెదరకుండా అలానే ఉంది. ప్రతి సంవత్సరం పాల్గుణమాసంలో ఏకాదశి వెళ్ళిన నాల్గవ రోజున శ్రీరంగ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరుగుతుంది. మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఐదు రోజుల పాటు సంప్రదాయకంగా విశిష్టాద్వైత మత ప్రచార సభలు నిర్వహిస్తారు. ధనుర్మాసంలో భోగి పండుగ రోజున శ్రీరంగరాజస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతాయి. దేశ వ్యాప్తంగా వైష్ణవ సంప్రదాయకులు హాజరౌతారు. ఈ దేవాలయం రాజమండ్రికి 10 కి.మీ. దూరంలో ఉంటుంది.

లంకల గన్నవరం : ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పేరు గడించిన డొక్కా సీతమ్మ (1841–1909). పి. గన్నవరం (కోనసీమ) గోదావరి నదిదాటి ప్రయాణం చేసే ఉభయగోదావరి జిల్లాలు మరియు ఆంధ్రప్రదేశ్ బాటసార్లకు చీకటి పడితే డొక్కా సీతమ్మ వీధి అరుగే సత్రం. ఆమె స్వయంగా అన్నంపెట్టి ఆదరించి పంపేది. పేద ప్రజలను ఆదుకొమ్మని భర్త జోగన్నను పంపి వరదలలో చిక్కుకున్నవారికి ఆహారం అందించే మాతృమూర్తి. దళిత మహిళలకు కూడా సహకారం అందించే స్నేహశీలి. అంతర్వేది నర్సన్న దేవాలయంలోకి వెళ్ళేవారిని ఆదరించి పంపేది. ఆమె ఆదరణ గుర్తించి మద్రాసు ప్రభుత్వం తామ్రపత్రం బహుకరించి గౌరవించారు. ఆమె జ్ఞాపకార్థం పి. గన్నవరం అక్విట్‌కి డొక్కా సీతమ్మ అని పేరు పెట్టారు.

**తూ॥ గో॥ క్రికెట్ జట్టు :** ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టుకు సారధ్యం వహించింది తూ॥గో జిల్లా వాసులు 1954 సం॥ ఆంధ్ర తొలి మ్యాచ్ జట్టులో ఆడింది. సి.కె. నాయుడు, పి.ఎస్. నాయుడు గోపన్న. సి.కె. నాయుడు నాయకత్వం తొలిరాష్ట్రస్థాయి మ్యాచ్ ఆడే ఘనత వీరికి దక్కింది. ఆంధ్రా కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి జిల్లా క్రీఢాకారుడు గోపన్న. మొట్టమొదటి ఇండియా టెస్ట్ కెప్టెన్. సి.కె. నాయుడు కాకినాడ అల్లుడు కావడం ఆయన క్రికెట్ ఆడుతుంటే ఆసక్తి కలిగి 1943 కొమ్మారెడ్డి కజిన్స్‌తో జిల్లా వాసులకు క్రికెట్‌పై బాగా అభిరుచి పెరిగింది.

**పాలకొల్లు :** నర్సాపురానికి 10 కి.మీ దూరంలో క్షీర రామలింగేశ్వర స్వామి దేవాలయం వుంది. ఆంధ్రప్రదేశ్ పంచారామ క్షేత్రాలలో ఇది ఒకటి. దీన్ని 10 –11 శతాబ్దాలలో చాళుక్యులు నిర్మించారు. ఈ దేవాలయ గోపురం 9 అంతస్థులతో 125 అడుగులు ఉండడం విశేషం.

**నట్టా రామేశ్వరం:** పాలకొల్లుకు 20 కి.మీ. దూరంలో ఉన్న ఈ దేవాలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ గుడిలోని శివలింగం పూర్తిగా సముద్రతీరంలో లభించిన గవ్వలు, శంఖాలతో అపూర్వంగా మలిచారు. ఈ అపూర్వ లింగాన్ని దర్శించడానికి భక్తులు వస్తూంటారు.

**ఆచంట :** ఈ ఆచంట చూడముచ్చటైన ప్రదేశము. ఇక్కడ ప్రజల కోర్కెలను తీర్చే శ్రీ రామేశ్వర ఆలయం ఉంది. ఈ గ్రామంలో అత్యంత ప్రాచీనమైన ఆలయం ఇది.

**గునిపూడి :** గునిపూడి సోమేశ్వర దేవాలయం భీమవరానికే కీర్తి కిరీటం. పవిత్ర పంచారామాలలో ఈ దేవాలయం ఒకటి పరిగణిస్తారు. మూడో శతాబ్దంలో నిర్మించిన ఈ గుడిలోని లింగం ఒక విశిష్టతను కలిగివుంటుంది. అమావాస్య రోజున ఈ లింగం నలుపు లేక గోధుమ వర్ణంగాను, పౌర్ణమి రోజున శ్వేత వర్ణంలో కన్పిస్తుంది. మాతా అన్నపూర్ణ విగ్రహాన్ని శివాలయంపై ప్రతిష్టించారు. దేశంలోనే అతి అరుదైన దేవాలయంగా పేర్కొంటారు.

**జీలకర్ర గూడెం :** ఏలూరుకు 60 కి.మీ. దూరంలో గుంటుపల్లి అనే చిన్న పల్లెటూరుకు సమీపంలో ఈ జీలకర్ర గూడెం ఉంది. ఇక్కడగల ఒక పర్వతం పై దాదాపు 12 బౌద్ధ స్థూపాలున్నాయి. పది అడుగుల ఎత్తుతో సుమారు 30 అడుగుల వైశాల్యంలో వున్న ఈ అపురూప స్థూపాలను క్రీ.పూ. 3వ శతాబ్దంలో నిర్మించినట్లు చారిత్రకుల అంచనా. పాలరాతితో చేసిన 6 అడుగుల బుద్ధుని విగ్రహాలు ఇక్కడ పర్యాటకులను కనువిందుచేస్తాయి.

**ద్వారకా తిరుమల:** ద్వారకా తిరుమల దేవాలయమును చిన్న తిరుపతిగా పిలుస్తారు. ఈ ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువుతీరి ఉన్నాడు. ఏలూరుకు 39 కి.మీ. దూరంలో ఈ ఆలయం భక్తులు విశేషంగా వస్తూంటారు.

---

*ఇందులో కొన్ని పుణ్య క్షేత్రాలు తూ. గోదావరి ఈనాడు దినపత్రిక నుండి సేకరించాను. చూడు పై పుటలు*

# 1.3 ప్రసిద్ధ స్థలాలు

**గోపాయిలంక :** అల్లవరం మండలం గోడితిప్ప చివారు గ్రామం గోపాయిలంక, 'చెకోడి' కుటుంబ పరిశ్రమలో జీవిస్తున్నారు. 20 కుటుంబాలు 'చెకోడి'లు తయారుచేసి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలకు సరఫరా చేస్తారు. మహిళలు ఎక్కువగా తయారు చేస్తారు.

*(తూ.గో. ఈనాడు 28-02-2011)*

**చిత్రాడ :** చిత్రాడ పిఠాపురంలో చిన్న మండలం 300 వందల కుటుంబాలు ఇత్తడి సామాగ్రి తయారు చేసే పరిశ్రమలో బ్రతుకుతున్నారు. ఇత్తడి సామాగ్రి వంటపాత్రలు, దేవాలయ పూజా సామాగ్రి మొదలైనవాటిని తయారుచేయడంలో దక్షిణభారతదేశం పేరుగాంచింది.

**పిఠాపురం :** పిఠాపురం సంస్థానం ఒకనాటి సంగీత సాహిత్యాలకు నిలయం. పిఠాపురం రాజావారు వీణా తయారుచేయడానికి తర్ఫీదుకోసం గుత్తుల వాళ్ళ కుటుంబాన్ని బొబ్బిలి పంపించి తర్ఫీ యిప్పించి పిఠాపురంలో వీణలు తయారు చేయించేశాలను ఏర్పాటు చేశాడు. గుత్తుల సూర్యనారాయణ అనే వ్యక్తి వీణాలను తయారుచేశాడు. ఆయన మరణానంతరం వీణ పరిశ్రమ మూగపోయింది. వీణలకు పిఠాపురం ఒకనాడు పెట్టింది పేరు.

**రాజమండ్రి :** మధురపూడి విమానాశ్రమం ఉంది. రాజమండ్రి హైదరాబాద్‌కి కింగ్‌ఫిషర్ విమానం జెట్ ఎయిర్ వేస్ విమానం సర్వీసులు రాక పోకలు సాగిస్తున్నాయి. మన రాష్ట్రంలోనే అత్యంత పొడవైన రోడ్‌కేమ్ రైలు బ్రిడ్జి గోదావరి నదిపై రాజమండ్రి-కొవ్వూరు మధ్య ఉంది.(2.5 కి.మీ.)

**వ్యవసాయ పరిశోధనా క్షేత్రం :** వ్యవసాయ రంగంలో నూతన ఒరవడులను సృష్టించిన తద్వారా రాష్ట్ర రైతాంగానికి ఆర్థిక స్వాలంబన చేకూర్చడానికి 1955 సం॥ అంబాజీపేటలో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పింది. 1955 సం॥ కొబ్బరి పరిశోధనా క్షేత్రాన్ని ఏర్పాటుచేసింది. 1972 సం॥ జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. కోనసీమ కొబ్బరి పంటకు మరియు ఇతర పంటలకు విస్తృతంగా సేవలు అందింది. క్షేత్రాన్ని పర్యాటకులు సందర్శించువారు ఉంటారు.

**ఆయుర్వేద నిలయం :** ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో 1925 లో స్థాపించిన వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం. దేశవ్యాప్తంగా పేరుగాంచింది. వైద్యరాజ ద్విభాష్యం వేంకటేశ్వర్లు దీని వ్యవస్థాపకులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 150 బ్రాంచిలున్నాయి. భారత ప్రభుత్వం గుడ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్‌గా దృవీకరించింది. ప్రజలకు సేవలు అందిస్తుంది.

**అందమైన వస్త్రాలకు పుట్టినిల్లు :** అందరినీ ఆకట్టుకునే అందమైన వస్త్రాల్ని తూ॥గో॥ జిల్లా ఉప్పాడ. పెద్దాపురం, బండారులంక, పుల్లేటికుర్రు, విలసవిల్లి, శంకరగుప్తంలో తయారు చేస్తారు. చేనేత

వస్త్రాలకు పెట్టినది పేరు. కళానైపుణ్యాన్ని పరిశీలించినవారికి అద్భుతానందాలు కల్గుతాయి. కాకినాడకు 20 కి.మీ దూరంలో ఉన్న ఉప్పాడ నూలు చీరలకు ప్రసిద్ధి. ఉప్పాడ, పెద్దాపురం, బండారులంకలలో తయారైన వస్త్రాలకు రాష్ట్రం మొత్తం మీద మంచి గుర్తింపు ఉంది. సందర్శకులు ఈ ప్రాంతాలు మధురానుభవం పంచుతాయి.

**కోడిపందాలు :** సంక్రాతి పర్వదినాలలో కోడిపందాలు ఉభయగోదావరి జిల్లాలలో కోట్లాది రూపాయలు కోడిపందాలలో బెట్టింగ్‌లు కాస్తారు. కోళ్ళ పందాలను ప్రభుత్వం నిషేదించిన ఆటవిడుపు క్రింది మరియు సంప్రదాయకరంగా ఈ పోటీలు అమలాపురం, రాజమండ్రి, రాజోలు, గోడిలంక, ఐ. పోలవరం, కిర్లంపూడి, పెద్దాపురం, జగ్గంపేట, శంఖవరం.... జరుగుతాయి. ప॥గో॥లో తణుకు, తాడేపల్లి గూడెం, భీమవరం, జువ్వాలపాలెం, ఉంద్రాజపువరం, పాలకొల్లు.. మొదలైన ప్రాంతాలలో జరుగుతాయి. ఈ కోళ్ళ పందాలు సంక్రాంతి సమయంలో పర్యాటకులను ఆకర్షిస్తాయి.

**ప్రభల ఉత్సవాలు :** కోనసీమలో రాజరాజనరేంద్రుని కాలం నాటి నుండి శైవ, వైష్ణవ సంప్రదాయాలతో వెలసిల్లిన కోనసీమ సంక్రాంతి సంబరాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. బోగి, కనుమ, ముక్కనుమ మూడు రోజులు ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. ప్రధానంగా మూడవ రోజు కనుమ పండుగ రోజున ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. ప్రధానంగా ఈ ఉత్సవాలు అంబాజీపేట మండలం జగ్గన్న తోటలో అద్భుతంగా జరుగుతాయి. మరియు మామిడి కుదురు, రాజోలు, అమలాపురం, కొత్తపేట, ముమ్మిడివరం మొదలైన ప్రాంతాలలో ఘనంగా జరుగుతాయి. కోనసీమలో ఉన్నటువంటి వైదిక సంప్రదాయం ఈ ఉత్సవాలలో కనబడుతుంది. దేశవిదేశాలనుండి పర్యాటకులు సందర్శిస్తారు. ఈ పండుగల్లో కోనసీమ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిఫలిస్తాయి.

**క్రీఢల పోటీలు :** జనవరి నెల 14, 15, 16 తేదీలలో జాతీయ స్థాయిలో సి.ఆర్.సి. (రావులపాలెం) సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ప్రతీ యేట జనవరిలో రావులపాలెం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతాయి. సౌకర్యాలతో క్రీఢలను ప్రోత్సహించి బహుమతులు అందజేస్తారు.

**ఎడ్ల పోటీలు :** పిఠాపురంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ప్రతియేట సంక్రాంతికి పెండెం అప్పలరాజు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ పరుగు పందెం మూడు విభాగాలలో నిర్వహించి రైతులకు బహుమతులు అందజేస్తారు. ఈ ఎడ్ల పోటీలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.

**తాపేశ్వరం కాజా :** 1920 ప్రాంతంలో ఏర్పాటుచేసిన తాపేశ్వరం కాజా ఆంధ్ర రాష్ట్రంలో ఆంధ్రరాష్ట్రంలో మంచి పేరుగాంచింది. 'భిరుచి' పిండివంటల కంపేనీగా అభివృద్ధి చెందింది.

**కోటయ్య కాజా :** కోటయ్యకాజా కాకినాడలో ప్రసిద్ధి. దీనినే గొట్టం కాజా అంటారు. దక్షిణ భారత దేశంలో మంచి గిరాకి ఉంది.

**పొట్టిక్కలు :** అంబాజీపేట హైస్కూల్ ఎదురుగా ఉన్న రెండు కుటుంబాలవారు పొట్టిక్కలు అమ్మేవారు. ఇవి ఇడ్లి వలె ఉంటాయి కానీ పనస ఆకులతో వేసి చేస్తారు. కోనసీమలో ఈ హోటల్‌కి మంచి గిరాకి ఉంటుంది.

**జీడ్లు, జీళ్ళు :** కోనసీమకు చెందిన అమలాపురంలో జీళ్ళకు ప్రసిద్ధి కలదు.

**పారలు / కొడవళ్ళు :** కాట్రేనికోన మండలం గున్నెపల్లిలో నాలుగు కుటుంబాలవాళ్ళు పారలు, కొడవళ్ళు తయారు చేయటంలో మంచి గుర్తింపు పొందారు.

**నగరం :** కోనసీమలో నగరం గ్రామం అతిప్రాచీనమైనది. ఇచ్చట నవాబులు పాలనతో విడిది ఏర్పాటు చేసుకున్నారు. ప్రాచీనమైన మసీదు కలదు.

**పంచదార చిలకలు :** పంచదార చిలుకలకు మంచి గిరాకి ఉన్న ప్రాంతం 'తుని' ఉగాది రోజున 'చిలుకల' పండుగ జరుగుతుంది. పాయకరావుపేట / తుని సరిహద్దుల్లో ఈ పండగల్లో పంచదార చిలుకలు కొని దేవుని సమర్పిస్తారు.

**చిరమేను :** కోనసీమ వాసులకే పరిమితమైన చిరుకూల ఒక వంటకం. ఈశాన్య ఋతుపవనాల వాతావరణంలో సముద్రపు ఒడ్డున దొరికే అరుదైన (మత్స్య సంపద) రొయ్యిపీచు.

**పులస :** పులస చేపలు ఈశాన్య ఋతుపవనాల వాతావరణం సిజన్‌లో దొరుకుతాయి. ఇవి తీర ప్రాంతాల గోదావరిలో మాత్రంమే దొరుకుతాయి. ఈ సిజన్‌లో పులస చేపలకు మంచి గిరాకి ఉంటుంది.

**కోనసీమ కొబ్బరిపీచు:** కోనసీమలో కొబ్బరి పీచు పరిశ్రమ ఆధునికీకరణ సాంకేతిక స్థాయిలో కాయర్‌బోర్డు రిజర్వేషన్ మోడల్‌నైజేషన్ అండ్ టెక్నాలజీ ఆఫ్ గ్రేడ్‌జేషన్ (రిమోట్) పథకం ద్వారా అభివృద్ధి పర్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు రవాణా జరుగుతోంది.

**రొయ్యల వ్యాపారం :** కాకినాడ తీరప్రాంతం మరియు భీమవరం నర్సపూర్ ప్రాంతాలలో రొయ్యల పరిశ్రమకు పెట్టింది పేరు.

**పాత కొట్టాం :** కోటనందూరు మండలం పాతకొట్టాంలోని కొయ్యబొమ్మల పరిశ్రమ తూ॥గో॥ జిల్లాలోనే ఎక్కడాలేని విలక్షణమైన కుటీర పరిశ్రమ సుమారు నాలుగు వందల సం॥ల చరిత్ర కల్గిన పరిశ్రమ. కొట్టాం సంస్థానాల జమీందారు ఆదరించారు. తరువాత ఆదరణ కోల్పోయారు. అంకుడు కర్రతో కొయ్య బొమ్మలను తయారు చేయడంలో దేశవ్యాప్తంగా పేరు పొందారు. కొండపల్లి బొమ్మలను మించి సుందరంగా జీవకళ ఉట్టుపడేటట్టు

తయారుచేస్తారు. శొంఠేణం బులి వెంకయ్య మంచి నైపుణ్యంగల కళాకారుడు. 10 కుటుంబాలు కొట్టాం బొమ్మల తయారిలో పరిశ్రమలో జీవనం సాగిస్తున్నారు.

ఈనాడు 6-11-2011

**కోనసీమ పండితులు :** వేద విద్యలో కోనసీమ పండితులు ఘణపాఠలు. వైదిక ధర్మాలను తు.చ. తప్పక పాటిస్తారు. ఆధునికతనఱు అందింపుచ్చుకున్నది కోనసీమ పండితులే. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇతర దేశాలలో స్థిరపడిన ప్రవాసాంధ్రులకు సంప్రదాయ ప్రకారం పూజా కార్యక్రమాలు వెబ్ కెమెరా సాయంతో అందిస్తున్నారు. 250 మంది కోనసీమ పండితులు ఈ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నాగభట్ల రవిశర్మ, ఎన్. సుబ్రహ్మణ్యంతో పాటు మొదైనవారు ఈ సేవలు అందిస్తున్నారు.

---

*ఇందులో కొన్ని ప్రసిద్ధ స్థలాలు ఈనాడు దినపత్రిక నుండి సేకరించాను. చూడు పై పుటలు*

## 1.4 తొలితరం కవులు రచయితలు

**1. అనంతము కందుకూరి 1901–50**

పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు తాలూకా కాపవరం గ్రామంలో 1901న ఏప్రిల్ లో జన్మించారు. తెలుగుదేశపు గ్రామ జీవనమును కథావస్తుగా స్వీకరించి మొదటి కథా రచయిత 'కరుణకుమార' కలంపేరు ప్రఖ్యాతిపొందారు. డిప్యూటీ తహశీల్దారుగా పనిచేసారు. కరుణ కుమార కథలు ; బిళ్ల మొలతాడు, అనుకథా సంపుటలు ప్రచురించారు. ఆయన రచయితగా మాత్రమేగాక గొప్ప నటుడుగను పేరు ప్రతిష్టలను పొందారు.

**2. అన్నపూర్ణయ్య మద్దూరి 1898–1953**

గొప్ప దేశభక్తుడు స్వాతంత్రసమరయోధుడు, త్యాగజీవి పాత్రికేయుడు. తూర్పుగోదావరి జిల్లా పితాపురంలో కొమర గ్రామంలో జన్మించారు. 1925 కాంగ్రెసు సంపాదకత్వం వహించేను. 1927 ఆంధ్ర మహాసభకు కార్యదర్శిగా పనిచేశారు. 'వెలుగు' అనే పత్రిక నడిపేపు. అల్లూరి సీతారామరాజు వీరగాధను తొలిత గాంధీ దృష్టికి తీసుకు వెళ్ళిన అన్నపూర్ణయ్యదే. [1]

**3. అన్నపూర్ణాదేవి మాగంటి 1895–1927**

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకా చాటపర్రులో జన్మించారు. భర్త మాగంటి బాపినీడుతో పాటు సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరంలో బంగారు అబరణాలు సమర్పించిశ్రీన భారతీయ తొలి మహిళ. [2]

**4. అప్పారావు రిస్సా – 1884 –1966**

తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో జన్మించారు. భౌతిక శాస్త్రచార్యుడు, సంగీతనాట్య కళలయందు దిషణా సంపన్నుడు. రాజమండ్రి 1914 లో అనంతపురం 1927 లో 1936 మద్రాసులోను ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆచార్యుడుగా పనిచేశారు. తెలుగు భాషా సంస్కరణలకు కృషి చేశారు. [3]

**5. ఈశ్వర దత్తు కందూరి 1898–1967**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. ప్రముఖ అగ్రశ్రేణి పాత్రికేయుడు. స్వరాజ్య, పీపుల్స్‌వాయిస్, హిందూస్థాన్ టైమ్స్ వీక్ ఎండ్, న్యూ ఇండియా మొదలైన పత్రికలకు సంపాదకత్వం వహించారు. తొలితరం భారతీయ పత్రికా రంగంలో దేదీప్యమానంగా వెలుగొందారు. [4]

**6. ఈశ్వర దత్తు కందూరి 1899–1968**

ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కాకినాడ దగ్గరలో గొల్లలమామిడాడలో జన్మించారు. 'ఆంధ్రశాసన శబ్దకోశము 'ప్రాచీన ఆంధ్ర చారిత్రక భూగోళము' అను గ్రంథాలు ప్రచురించారు. శ్రీనాధ కవిత్వం అను గ్రంథం చెప్పుకోదగినది. [5]

---

*1. పుట : 27;  2. పుట : 27; 3. పుట : 24; 4. పుట : 69; 5. పుట : 70;*

**7. ఉమర్ అలీషా 1889-1945**

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురాన జన్మించెను. ఆధునికయుగపు తెలుగు రచయిత బహు భాషావేత్త 1934 సంవత్సరం అఖిలభారత శాసనసభ్యుడుగా జీవితాంతం కొనసాగెను. మణిమాల, చంద్రగుప్త, విచిత్ర బిల్హణీయం అనే నాటకాలు వ్రాసెను. ఆయన రాసిన నవలలు పారశీ భాషాలలోకి అనువాదం అయ్యాయి.[6]

**8. కన్నాంబ పసుపులేటి 1912**

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జన్మించింది. ప్రసిద్ధ గాయని ప్రముఖ రంగస్థల నటి. చిత్రసీమలో తిరుగులేని నటిగా ఆంధ్రదేశమును ఉర్రూత లూగించినది. సతీ సావిత్రి, అనసూయ చంద్రమతి, పాత్రలను అద్భుతంగా పోషించి అగ్రశ్రేణి తారగా స్థానం సంపాదించి వివిధ భారతీయ భాషా చిత్రాలలో నటించారు. గృహలక్ష్మి, అనార్కలీ, దక్షయజ్ఞం, పేదరైతు మొదలైన జానపద పౌరాణిక, చారిత్రక, సాంఘిక చిత్రాలలో నటించారు.[7]

**9. కామక్షమ్మ బత్తుల 1886-1950**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఈమె జన్మించింది. ఈమె ప్రముఖ సంఘసేవిక. జీవితాంతం నిస్వార్థంతో మహిలలో విద్యావ్యాప్తికి అత్యంత కృషి చేసింది. దాతలనుండి విరాళములను సేకరించి అనాధ స్త్రీల అభివృద్ధికి పాటుపడింది. ఆమె కృషికి, 'గృహలక్ష్మి' పత్రికా నిర్వాహకులు ఆమెకు బంగారు పతకం బహుకరించారు.

**10. కామేశ్వరరావు భమిడిపాటి 1897-1958**

ఆధునిక యుగపు ప్రముఖ రచయితల అగ్రశ్రేణి రచయిత హాస్య బ్రహ్మగా ప్రసిద్ధిని ఆర్జించారు. పశ్చిమగోదావరి జిల్లా అడికివీడులో జన్మించారు. సంగీత శాస్త్రములలో మంచి ప్రజ్ఞావంతుడు. బాగుబాగు, కచటతపలు, తమ్ముడు పెళ్ళికి తరలివెళ్ళడం మొదలైన నాటకాలు వ్రాశారు. విమానం, పరీక్షలు, డోమారాజా, అభివందనం, భూతలం మొదలగు కథలు ప్రశక్తికి ఎక్కినవి. తెలుగులో తొలితరం హాస్య రచయితలలో పేర్కొనదగినవాడు.[8]

**11. కాశీపతి, కపిల 1908-1973**

రచయిత, పాత్రికేయుడు, బహుముఖ ప్రజ్ఞాశ్శాలి, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జన్మించెను. బి.హెచ్.యు. న్యాయశాస్త్రం అభ్యసించి, పాత్రికేయనుగా కొనసాగెను. వెలక్కపాటివారి శక్తి పత్రికను నడిపారు, 'మెయిలు' ఆంగ్ల పత్రికను పాత్రికేయునుగా కొనసాగారు. ప్రజామిత్ర కూడా కొంతకాలం పనిచేశారు. ఢిల్లీలో డిప్యూటి ప్రిన్సిపాల్ ఇన్‌సరకుషన్ ఆఫీసర్‌గాను కలకత్తా ఫిలిం సెన్సార్ ఆఫీసరుగా పనిచేశారు.[9]

**12. కుమారస్వామి చెదలువాడ 1885-1955**

పీడేలు విద్వాంసుడు. పశ్చిమగోదావరి జిల్లా మారంపల్లి కళావతుల వంశంలో జన్మించడంతో 'భామాకలాపం' కళాప్రదర్శనలో ఆరితేరినవాడు.[10]

---

*6. పుట : 74; 7. పుట : 64; 8. పుట : 108; 9. పుట : 111; 10. పుట : 120;*

**13. కృష్ణమూర్తి శాస్త్రి శిష్టు 1790-1870**

బహుభాషా గ్రంథకర్త, కవి పండితుడు వ్యాకరణశాస్త్ర నిష్ణాతుడు సంగీత శాస్త్రములందు మంచి ప్రజ్ఞగలవాడు. తూర్పుగోదావరి జిల్లా గొల్లపాలెంలో జన్మించెను. 'శ్రీరామ చరిత మానస' ను, 'మానస సరోవరం' అను పేర తెలిగించెను.

వీక్షారణ్య మహాత్యము, యక్షల్లాసము, కంకణబంధం, అశ్వశాస్త్రం, మొదలైన సంస్కృత శాస్త్రములు రచించెను. తెలుగు రాజ శిష్టవ్యాకరణము ప్రచురించారు.[11]

**14. కృష్ణమూర్తి శాస్త్రి శ్రీపాద 1866-1961**

గ్రాంధిక భాషాభిమాని, కవి, సంస్కృతాంధ్ర భాషా కోవిదుడు పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లిలో జన్మించెను. సనాతన సంప్రదాయములందు విశ్వాసముగలవాడు వేదవిద్య ఘనాపాఠి. నాటకములు, కావ్యములు, అచ్చతెనుగు కావ్యములు, జీవిత చరిత్రలు మొదలైనవి రచించారు. కవిసార్వభౌమ, కవిరాజ, ఆంధ్రవ్యాస కళాపూర్ణ బిరుదులు కలవు. 1908 సం॥ వజ్రాయుధం, మానవసేవ, వందేమాతరం అను పత్రికలు స్థాపించి నడిపారు. సంస్కృతాంధ్ర భాషలలో అష్టావధానం చేసే కీర్తి శేషుడయ్యెను.[12]

**15.. కృష్ణారామనాళం : 1881-1961**

సంస్కర్త, సంఘశ్రేయస్సుకు పలురంగాలలో కృషి చేశారు. తూర్పుగోదావరి జిల్లా మండపేటలో జన్మించారు. చదువుపై శ్రద్ధ వహించక ప్రజాకార్యక్రమాలలోనే ఎక్కువ చొరవ చూపెవారు. గౌతమీ గ్రంథాలయ స్థాపనకు తనవంతు కృషి చేశారు. 1911 సం॥ "మానవసేవ" అను సచిత్ర మాసపత్రిక నడిపారు. ఇదే ఆంధ్ర చేతన తొలి సచిత్ర వారపత్రిక. గోరుముద్దలు, మీగడతరకలు మొదలగు బాలసాహిత్యానికి సంబంధించిన కథలు వ్రాసారు. ఆచార్య రాయప్రోలు సుబ్బారావు ఈయనకు మధురకవి అను బిరుదుతో సన్మానించారు.[13]

**16. గంగాధరం నేదునూరి : 1904-1970**

జానపద బ్రహ్మ జానపదసాహిత్య సంకలన కర్త రచయిత రాజమండ్రి 1904 జూలై 1 న జన్మించారు. బాల్యంలో చదువుపట్ల ఆసక్తి కలిగి ఉండేవాడు. కందుకూరి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. 1925 సం॥ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ స్వీయ రచనలు కూడా చేసెను. ప్రధాన జానపద సాహిత్యాన్ని (మౌఖిక) సేకరించి భద్రపర్చారు. 1945 కవికోకిల వస్తు విశారద, బిరుదులు ఉన్నాయి. 1960 లో జానపద వాఙ్మయోద్ధారక అను బిరుదు అయ్యదేవర కాళేశ్వరరావు ఆయనను సన్మానించారు.[14]

**17. గణపతి శాస్త్రి పలికా : 1911-1983**

తూర్పుగోదావరి జిల్లా కట్టుంగలో 24.02.1911 లో గణపతి జన్మించారు. విజయనగర సంస్కృత కళాశాలలో సాహిత్య విద్యా ప్రవీణ పట్టా పొంది రాజమండ్రి ఆంధ్రా యువతీ సంస్కృత పాఠశాలలో పనిచేశాడు. 1945 'ఆంధ్రశిల్ప దినపత్రిక' ఆంధ్ర దినపత్రిక, భారతి మాస పత్రికలకు సహాయ సంపాదకులుగా పనిచేశాడు. అనేక గేయాలు, నాటకాలు, వ్యాసాలు అనువాదాలు చేశారు.[15]

---

*11. పుట : 136; 12. పుట : 36; 13. పుట : 141; 14. పుట : 166; 15. పుట : 173;*

**18. గున్నేశ్వరరావు, సత్యవోలు , 1860-1925**

నాటక కళాపోషకుడు, ఆయన రాజమహేంద్రవరపు కరణం; మెట్రిక్యులేషను వరకు చదువుకొనెను. మంచి పలుకుబడి కల వ్యక్తి. అంతేకాదు; గొప్ప వ్యవస్థీకరణ పటిమ కలవాడు. స్వయంగా నటుడు కాకపోయినా, నాటకకళ మీద అమితమైన అభిమానం కలవాడయన. 1908 లో కృత్తివెంటి నాగేశ్వరరావుతో కలిసి రాజమహేంద్రవర హిందూ నాటక సమాజపు యాజమాన్యమును ఆయన చేపట్టెను. దానిని స్వయంసమగ్రమైన ఉత్తమ సమాజంగా రూపొందించటమే గాక ఆంధ్రదేశము మొత్తముమీద ఆ నాటక సమాజానికి వర్తకమర్యాదను తెచ్చిపెట్టడంలో ఆయన ప్రముఖపాత్ర వహించెను.[16]

**19. గోవిందాచార్యులు , ఆత్మకూరి : 1895-1973**

ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, ఆంధ్ర, సంస్కృత, ఆంగ్ల భాషా పండితుడు, రచయిత పత్రికా సంపాదకుడు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలోని గోపవరమున ఆయన 1895లో జన్మించెను. అతని తండ్రి కృష్ణమాచార్యులు. సంపన్న కుటుంబమున జన్మించి, ఆంధ్రాంగ్లభాషలను అభ్యసించి ఉన్నత విద్యాభ్యాసమునకై యునైటెడ్ స్టేట్స్‌నకు పోనున్న సమయమున గోవిందాచార్యులు గాంధీ మహాత్ముని పిలుపుచే ఆకర్షితుడై స్వాతంత్ర సమరమున 1920 లోనే దుమికెను.

గాంధీ మహాత్ముడు ప్రభోదించిన నిర్మాణ కార్యక్రమము ఆచార్యులను ఎంతగానో ఆకర్షించినది. 1921 లో ఏలూరున జాతీయ కళాశాలను స్థాపించి కొంతకాలము ఆయన నడిపెను. 1923 మొదలుగా జీవితాంతము వరకు ఆయన హరిజనుల అభివృద్ధికై పాటుపడెను.[17]

**20. చిన వెంకటరావు, కపిల : 1906-1984**

అంత ఎక్కువగా వ్రాయకపోయినా, వ్రాసికున్న ఆణిముత్యాలుగా పరిగణ తెచ్చుకున్న కథకుడు కపిల చిన వెంకటరావు. పశ్చిమగోదావరి జిల్లా మంచిలి గ్రామంలో ఆయన జన్మించెను. మూడు దశాబ్దములకుపైగా స్థానిక రెడ్‌క్రాస్ సంఘపు గౌరవకార్యదర్శి, అతని రచనలు కథలు, వ్యాసాలు, నాటికలు ఆనాటి ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడెను.[18]

**21. చివటం అమ్మ : 1910-1981**

అవధూతగ అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయిని సాధించిన ఒక మహనీయ ఆంధ్రమహిళ. పశ్చిమగోదావరి జిల్లా తణుకు సమీపమున గల చివటం అను కుగ్రామమున పండ్లు, కూరగాయలు అమ్మి జీవించు గరగ అంజయ్య భార్య అచ్చమ్మయే అవధూత చివటం అమ్మగా తరువాతి కాలమున ప్రసిద్ధి గాంచినది.[19]

**22. చెంచు సుబ్బారెడ్డి, ఆనం : 1907-1967**

రాజకీయవేత్త, పరిపాలనదక్షుడు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 1907 మార్చి 1వ తేదీన ఆయన జన్మించెను. స్వస్థలం నెల్లూరు. తండ్రి సుబ్బరామిరెడ్డి. 1938లో కాంగ్రెస్‌లో చెంచు సుబ్బారెడ్డి చేరెను. 1960లో వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొనిన ఫలితముగ ఆయనకు ఆరు నెలల జైలు శిక్షయు, రూ. 500/- ల జరిమానము విధింపబడినది.[20]

---

*16. పుట : 1826; 17. పుట : 193; 18. పుట : 208; 19. పుట : 211; 20. పుట : 212*

**23. జగ్గన్న శాస్త్రి, ముదిగంటి : 1895–1981**

ఆంధ్రదేశీయ స్వాతంత్ర్య సమర యోధులో అగ్రశ్రేణికి చెందిన వారిలో ఒకడు; పత్రికా సంపాదకుడు, రచయిత. ఆయన తూర్పుగోదావరి జిల్లా ఏనుగుల మహల్ గ్రామంలో 1895 లో జన్మించెను. ఆయన ప్రముఖ రచయిత, జర్నలిస్టు; దాదాపు 20 గ్రాంథాలు రచించెను; తణుకులో ఖాదీ ఉత్పత్తి కేంద్రమును, ఒక జాతీయ కళాశాలను నడిపెను; 'పల్లెటూరు' అనే తెలుగు వారపత్రికను 1923 లో నడిపెను; గాంధీజీ రచించిన ఆత్మకథను తెనిగించెను.

1930 ఉప్పు సత్యాగ్రహంలో 9 నెలలు కఠిన శిక్షను రాజమండ్రి కణ్ణనూరు, కడలూరు జైళ్ళలో ఆయన అనుభవించెను.[21]

**24. జనార్ధనరావు, కొంపెల్ల : 1907–1937**

ప్రసిద్ధభావకవి; నాటికా రచయిత; శ్రీశ్రీ 'మహాప్రస్థాన'కృతి భర్తగా ప్రసిద్ధుడయిన కొంపెల్ల జనార్ధనరావు కోనసీమలో 1907 లో జన్మించెను. అతని సోదరి చావలి బంగారమ్మ ప్రసిద్ధ రచయిత్రి; సోదరుడు సూర్యారావు కవేగాక సంగీతవిద్వాంసుడుగా కూడా పేరుమోసినవాడు.[22]

**25. తమ్మయ్య, బండారు : 1891–1970**

ఆధునిక యుగపు పండిత కవులలో, విమర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ఒక రచయిత. తూర్పు గోదావరి జిల్లా అమలాపురము తాలూకా గంగలకుర్తి అగ్రహారమున, వ్యవసాయిక వృత్తిచేత జీవించెడు ఒక లింగ బలిజ కుటుంబమున ఆయన 1891, సెప్టెంబరు 24న జన్మించెను. తండ్రి లింగయ్య; తల్లి చిట్టెమ్మ.

1907 న తమ్మయ్య ఇంటర్మీడియేట్ పరీక్షలో నెగ్గి, 1908 లో అమలాపురమున తాలూకాఫీసు నందు గుమాస్తాగా చేరెను. శైవ వాఙ్మయమును గురించి లెస్సగా తెలిసికొనుటకై ఆయన కన్నడ భాషను అభ్యసించి అందు పాండిత్యమును గడించెను. అంతకు పూర్వమే సంస్కృతాంధ్రము లందు ప్రజ్ఞానిధియగు పండితుడుగ పేరొందెను.

తెలుగు సారస్వతమున శైవ కవుల విశిష్ట స్థానమును విశదీకరించి చీకటిలో మరుగుపడిన విషయములను ఎన్నిటినో ఆయన వెలుగులోనికి తెచ్చెను. 'విమర్శకా గ్రేసర', 'శివచరణ', 'శైవ సాహితీ సార్వభౌమ' ఇత్యాది బిరుదములను ఇచ్చి గౌరవించినది. ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ ఆ పండిత కవికి విశిష్ట సభ్యత్వ ప్రతిపత్తిశ్రీనని కల్పించి సన్మానించినది.[23]

**26. తిమ్మకవి, కూచిమంచి : 1684–1757**

సుప్రసిద్ధులగు ప్రాచీనాంధ్ర కవులలో ఒకడు 'వాసవదత్తా పరిణయ' కర్త అగు వక్కలంక వీరభద్ర కవి, దర్మఖండ నిర్మాత అగు ఈదరపల్లి భవానీ శంకర కవి మున్నగు వారీతని సమకాలికులు. తిమ్మకవి గోదావరి మండలములోని పిఠాపురమునకు కందరాడ గ్రామ నివాసి.[24]

---

*21. పుట : 220; 22. పుట : 224; 23. పుట : 248; 24. పుట :256*

**27. తిరుపతి రాజు, నడింపల్లి : 1910–1960 పేజీ : 266**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. ఆయన 1910 లో పశ్చిమగోదావరి జిల్లా రేలంగి గ్రామములో రైతు కుటుంబములో జన్మించెను; జర్నలిస్టుగా జీవితము సాగించెను.

1930 ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని 7 నెలలు కఠిన శిక్షను రాజమండ్రి, వెల్లూరు జైళ్ళలోనూ, 1932 శాసనోల్లంఘనోద్యమములో పాల్గొని ఒక సంవత్సరము కఠిన శిక్షణు, 1941 వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని 5 మాసాల కఠినశిక్షను ఆయన అనుభవించెను.

**28. తిరుపతి రాజు, భూపతిరాజు : 1867–1951**

గ్రంథాలయోద్యమ వ్యాప్తికై కృషి చేసిన ప్రముఖ ప్రజా సేవకుడు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా కుముదపల్లిలో జన్మించెను. 1897 లో కుముదపల్లిలో శ్రీ వీరేశలింగ కవి సమాజ గ్రంథాలయాన్ని స్థాపించెను.[25]

**29. తిరుపతి వేంకట కవులు : 1872–1920; 1870–1950**

ఆధునిక యుగమున 19వ శతాబ్ది ఉత్తరార్ధమున జన్మించి జీవించిన కాలము, ఆంధ్ర సారస్వత రంగమున, మకుటములేని మహారాజులుగ విలసిల్లిన జంట కవులు. వీరిలో చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి జననము ప్రమోదూత సంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి సోమవారము (8.8.1870); తండ్రి కామయ్య, తల్లి చంద్రమ్మ; తూర్పు గోదావరి మండలి కడియము నివాసము; ఆ రామద్రావిడ శాఖీయులు; భరద్వాజ గోత్రులు. వీరిది కవి వంశము, వేంకటశాస్త్రి పిన ముత్తాత సరసకవి యామినీ పూర్ణ తిలకా విలాసము, వేంకటేశ్వర విలాసము మున్నగు ప్రబంధములు రచించెను.

దివాకర్ల తిరుపతి శాస్త్రి జననము ప్రజోత్పత్తి సంవత్సర పాల్గుణ శుద్ధ దశమీ బుధవారము (26.3.1872)న; తండ్రి వేంకటవధాని, తల్లి శేషమ్మ; పడమటి గోదావరి మండలమున జల్లిసీమలో ఎండగండి నివాసము; వెలనాటి వైదికులు; హరిత సగోత్రులు; వీరిది శిష్టాచార సంపన్నమైన పండిత వంశము. తిరుపతి శాస్త్రి తండ్రి తాతలు సాంగ వేదాధ్యేతలు.

1890 మొదలు 1903 వరకు వీరు సాధించిన దీర్ఘ సారస్వత సత్రము ఆంధ్ర సాహిత్య చరిత్రలో మరువదగని ఘట్టము.

పిమ్మట తిరుపతిశాస్త్రి కాకినాడలో పండిత ప్రభువగు పోలవరం జమీందారు చెంత 1900 సంవత్సరములో ఆస్థాన కవిగా నిలిచెను. వేంకటశాస్త్రి బందరు హిందూ హైస్కూలులో ఆంధ్రాధ్యాపకుడుగా 1902 లో ప్రవేశించెను. అప్పటికప్పుడే ఈ జంట కవులు కాశీ సహస్ర, ధాతు రత్నాకర; శృంగార శృంగాటకాష్టకములను సంస్కృత కృతులు రచించిరి; దేవీ భాగవత పురాణమాంధ్రీకరించుటే కాక శ్రవణానంద, లక్షణాపరిణయ, ఏలా మహాత్త్య, బుద్ధచరితలను కావ్యములు రచించిరి; శ్రీనివాసవిలాస చంపువు తెనిగించిరి.[26]

---

*25. పుట : 266; 26. పుట : 266*

**30. తిరుపతి శాస్త్రి, దివాకర్ల తిరుమలరావు, మొసలికంటి : 1901–1970**

ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు; పరిపాలనా దురీణుడు, ఆయన 1901 లో తూర్పుగోదావరి జిల్లా పిఠాపురములో జన్మించెను. తండ్రి శాయన్న పంతులు.

1921 లో గాంధీజీ పిలుపు మేరకు కాలేజీ చదువుకు స్వస్తి చెప్పి సహాయ నిరాకరణోద్యమంలో ఆయన పాల్గొనెను. 1926 నుండి ఆయన అఖిల భారత కాంగ్రెసు సభ్యుడుగా, తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా రెండు పర్యాయాలు ఎనిప్నికయ్యెను.[27]

**31. దక్షిణామూర్తి శాస్త్రి, పుల్య : 1930–1900**

షట్శాస్త్ర, షడ్దర్శన పండితుడు; వేగినాటి బ్రాహ్మణుడు. తండ్రి వీరేశ్వరశాస్త్రి; తల్లి సీతమ్మ. పదునైదు సంవత్సరముల వయస్సు వరకు ఆయన తూర్పుగోదావరి జిల్లా పాశర్లపూడి అను గ్రామమున పెరిగెను. రాజోలు వద్దనున్న కస్తూరివారి పాలగుమ్మి అను గ్రామమున కస్తూరి శివశంకర శాస్త్రి వద్ద ఆయన కొంత కాలము విద్యాభ్యాసము చేసెను. అక్కడ సిద్ధాంత కౌముది ముగియగనే కాశీకి వెడలి యచట యాగేశ పండిత్‌జీవద్ద భాష్యాంత వ్యాకరణ శాస్త్రమును పఠించెను.[28]

**32. దీక్షితులు, చింతా : 1891–1960**

కథా రచయితగ అత్యంత ప్రసిద్ధిని పొందిన ప్రముఖుడు; బాలగేయ వాఙ్మయ రంగమునను ఆయన పేరు ప్రతిష్టలను ఆర్జించెను. ఆయన తూర్పు గోదావరి జిల్లా దంగేడు గ్రామమున 1891 లో జన్మించెను; బి.ఏ., ఎల్. టి. పాసయి ప్రభుత్వ విద్యా శాఖలో పనిచేసెను. విదేశీయ ప్రభుత్వమున పని చేయుచునే, దేశభక్తి పూరిత రచనలను వ్రాసి ప్రచురించగలుగుట అతని స్వేచ్ఛా ప్రియత్వానికి ఒక నిదర్శనము.

1912 లో 'చిత్రరేఖ' అను అపరాధ పరిశోధక నవలను ఆయన రచించి ప్రకటించెను. జంగంపాటలను, యక్షగానములను గురించి ఆయన కొంత పరిశోధనను నిర్వహించెను; 'ఏకాదశి' అను పేరున పదకొండు కథల గ్రంథమును దీక్షితులు ప్రచురించెను.[29]

**33. దుర్గాబాయి దేశ్‌ముఖ్ : 1909–1981 పేజీ : 281**

స్వాతంత్ర్య సమర యోధుడు; మహిళా జనోద్ధరణకు తన జీవితమును అంకితము చేసిన ధన్యజీవన. ఆమె 1909, 15 జూలైన, రాజమండ్రిలో జన్మించెను. తండ్రి రామారావు; తల్లి కృష్ణవేణమ్మ. పండ్రెండేండ్ల పసి ప్రాయముశ్రీన ఆమె స్వాతంత్రోద్యమమున ప్రవేశించెను; 1921 లో గాంధీజీ ఆంధ్ర దేశపు కోస్తా జిల్లాలలో పర్యటించినపుడు ఆమె మహాత్ముని హిందీ ఉపన్యాసములను తెలుగులోనికి అనువదించి, ఆ దేశ నాయకుని మెప్పును ఆర్జించెను. 1937 లో 'బాలికా బృందావనము' అను పేర ఒక విద్యాశాలను ఆమె నెలకొల్పెను.

1946–1952 మధ్యకాలమున దుర్గాబాయి రాజ్యాంగ విధానసభలో సభ్యురాలుగను, 1952–1953లో ప్లానింగ్ కమీషన్ సభ్యురాలుగను పని చేసినది.

---

*27. పుట : 268; 28. పుట : 277; 29. పుట : 280*

**34. దేవులపల్లి సోదరకవులు : 1853-1909; 1856-1912**

ఆధునిక యుగపు ప్రసిద్ధ కవులు. దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి (క్రీ.శ. 1853-1909) వేంకటకృష్ణశాస్త్రి (క్రీ.శ. 1856-1912) అను పేరులు కలిగిన ఆ పండితులు ఇరువురును సోదరులు. వారి తండ్రి వేంకట కృష్ణశాస్త్రి, తెలగాణులు. వారి నివాసము పిఠాపురమునకు చేరువగానున్న చంద్రంపాలెము. వారి పూర్వులు పిఠాపురపు ప్రభువుల ఆస్థానమందు విద్వాంసులై గౌరవ సత్కారములను పొందుచు.[30]

**35. ధర్మాచార్యులు కిళాంబి : 1867-1927**

చతుశ్శాస్త్ర నిష్ణాతుడు, రామానుజీయ శ్రీవైష్ణవ బ్రాహ్మణుడు. ఆయనది యజుశ్శాఖ; అవస్తంబ సూత్రము, ఆత్రేయ గోత్రము. అతని పూర్వుల తొలినివాసము కాంచీపుర సమీపమున, బాహా నదీతీరమున ఉండిన 'అరశాణిపాలె' మును అగ్రహారము. విశిష్టాద్వైత సిద్ధాంతోద్ధారకులగు శ్రీరామానుజాచార్యుల భాగినేయుడును, శిష్యుడుగనగు కిడాంబి అచ్చాన్‌పండితుడీ వంశమునకు కూటస్థుడు.

ఆ విఖ్యాతాన్వయమునకు జెందిన పూర్వ పురుషుడొకడు ఆంధ్ర దేశమునకు వలసవచ్చి తూర్పు గోదావరి జిల్లా చామర్లకోటలో స్థిరపడెను.[31]

**36. నరసింహశాస్త్రి మొక్కపాటి : 1892-1973**

ప్రసిద్ధ హాస్యరచయిత, తూర్పుగోదావరిజిల్లా గ్రాంద్రేడుగ్రామమున, ఒక శ్రోత్రియ కుటుంబమున 1892లో ఆయన జన్మించెను. బాల్యమున సాంప్రదాయిక రీతిలో సంస్కృత కావ్యములను పఠించి, తరువాత ఆంగ్లభాషను పిఠాపురం బందరులలోని విద్యాశాలలో శాస్త్రి చదివెను; కళాశాలా విద్య పూర్తిచేయకనే, ఆంగ్ల దేశమనకు పోయి ఆచటి ఎడింబరో విశ్వవిద్యాలయమున మూడు సంవత్సరములు విద్యనభ్యసించెను;

బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకుడుగ నరసింహశాస్త్రి స్వల్పకాలము పనిచేసెను; తరువాత టంగుటూరి ప్రకాశం పంతులు స్థాపించి నిర్వహించుచుండిన 'స్వరాజ్య' పత్రికా కార్యాలయమునను కొంతకాలము ఉద్యోగము చేసెను; అంతట శశి, కళ అను సాహిత్య పత్రికలను వరుసగ స్థాపించి కొంతకాలము వానిని నడపెను.

నరసింహశాస్త్రి తన సాహిత్యకృషికి 1920లో శ్రీకారము చుట్టెనని చెప్పవచ్చును. ప్రముఖము 'బారిష్టరు పార్వతీశం,' అది 1924లో రచితము; నవ్యాంధ్ర సాహిత్యమున స్థిరమైన కీర్తిని అది ఆర్జించినది; హాస్య రచయితగ శాస్త్రికి పేరు ప్రతిష్టలను కలుగజేసినది.[33]

**37. రఘుపతి వెంకటరత్నం : 1862 - 1939**

సంఘ సంస్కర్త బ్రహ్మ సమాజ సిద్ధాంతాల ప్రజలలోకి తీసుకొనిపోయి ప్రచారం చేసినవారు. నోబుల్ అధ్యాపకుడు పనిచేశారు. అనంతరం కాకినాడు పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఎంతోమంది శిష్యులను సంఘసంస్కరణలవైపు నడిపించారు. ఆదర్శ వివాహాలను జరిపించారు. దేవదాసీ వ్యవస్థను నిర్మూలించటానికి కృషి చేశాడు. దళితుల విద్యార్థులను చేరదీసి వారిని ప్రోత్సహించాడు. 'మహర్షిని' అనే బిరుదు పొందారు.[34]

---

*30. పుట : 285; 31. పుట : 292; 33. పుట : 315; 34. పుట :37*

**38. గిడుగు రామమూర్తి 1863-1940 :**

వీరి పూర్వీకులది కోనసీమ పర్లాకిమిడి వలసపోయారు. ఆధునిక భాషోద్యమకారుడు గొప్ప భాషాభిమాని తెలుగు సంస్కృతం. ఆంగ్లభాషలో పండితుడు. అంతర్జాతీయ ఖ్యాతిగల భాషావేత్త. సవరభాషా వాగమశాసనుడు.[35]

**39. పానుగంటి లక్ష్మీనరసింహారావు 1865-1940 :**

పోనుగంటి రాజమండ్రి దగ్గర సీతానగరంలో జన్మించారు. తెలుగు సాహిత్యం పానుగంటి సృష్టించిన చిరస్మరణీయుడు. నాలుక కర్త పౌరాణిక నాటకాలలో ఆయనే సాటి. గయోపాఖ్యానమ్ ఆయనకు ఖ్యాతి తెచ్చిపెట్టింది. సంఘసంస్కర్త విద్యాదాత.[40]

**40. శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి 1866-196 :**

కవిరాజు, శతావధాని, శ్రీనాథ, కవి సార్వభౌమ బిరుదులు కలవు. 'గౌతమి' అనే తిపత్రిక నడిపారు. కళావతి, 'వజ్రాయుధం' మానవసేత, వంటి పత్రికలు నిర్వహించారు. 1933 సం॥ తిరుపతి వెంకటకవులు సన్మానించి వీరికాలికి గండ పెండరం తొడిగారు.[41]

**41. కస్తూరి శివశకంరశాస్త్రి :**

గోదావరిజిల్లా కోనసీమ రాజమహేంద్రవరంలో 30సం॥ సంస్కృతోపాధ్యాయులగా పనిచేశారు. 1924 సం॥ ఆంధ్ర సర్వస్వం అనే పత్రికలో స్వచరిత్రం ప్రకటించారు. సాంఖ్యం, వేద విద్యలో నిష్ణాతులు.[42]

**42. కందుకూరి వీరేశలింగ పంతులు : 1848 - 1919**

సంఘసంస్కర్త నవయుగ వైతాళికుడు కందుకూరి స్త్రీ జనోద్దరుడు బ్రహ్మసమాజం ధర్మాలను ప్రచారం చేసే సాంఘిక చైతన్యం తీసుకొచ్చారు. సాంఘిక దురాచారాలను నిరసించాడు. తెలుగు సాహిత్యంలో కొత్త కొత్త దారులు నిర్మించింది కందుకూరే. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియలేదు.[43]

**43. న్యాయిపతి సుబ్బారావు : 1857 - 1941**

సుబ్బారావుగారు మద్రాసులో 'లా' విద్యార్థి దశలోనే జాతీయోద్యమంలో పాల్గొంటూ మద్రాసులో 'హిందూ' పత్రిక వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిల్చారు. భారతీయ జాతీయ కాంగ్రెసులో కార్యదర్శిగాకొనసాగారు. అఖిలభారత దేశీయ మహాసభకు ప్రాతినిత్యం వహించిన తొలితరం తరం నాయకుడు. తెలుగు సాహిత్య వికాశానికి న్యాపతి వారి సేవలు అందించారు. రాజమండ్రి నుండి చింతమణి పత్రిక ప్రారంభించి నవల పోటీలు నిర్వహించింది సుబ్బారావుగారు.

**44. కుసుమ వీరాస్వామి : 1895 - 1964 (ఆది ఆంధ్ర నాయకమణి)**

రాజమహేంద్రవరంలో లక్ష్మివారం పేటలో జన్మించారు. ఈయన దళిత ఆది ఆంధ్ర ఉద్యమ నాయకుడు. చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు స్థాపించిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసారు. వీరు తన సోదరులతో కలిసి దళిత ఉద్యమ చైతన్యానికి పాటుపడ్డారు. ఈయన కవి, మంచి వక్త, ఆది ఆంధ్ర నాయకమణి అని బిరుదు పొందాడు.

---

*35. పుట : 39; 40. పుట : 47; 41. పుట : 49; 42. పుట : 11; 43. పుట : 16*

**45. బోయి భీమన్న : (1911-2005) :**

ఈయన కవి, రచయిత, నాటకకర్త. ఈయన నాటకాలు దళితులను చైతన్య పరచి దళితుల అభ్యున్నతికకి దోహదం చేసాయి. భీమన్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదునిచ్చి సత్కరించి బెనారస్ విశ్వవిద్యాలయం గౌరవడాక్టరేట్‌ను ప్రధానం చేసింది. భారతప్రభుత్వం పద్మశ్రీ పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఈ మహాకవి చేపట్టిన ప్రక్రియ లేదు.

**46. పాము రామమూర్తి (1905) :**

యానంలో జన్మించాడు. కవి తొలితరం దళిత ఉపాధ్యాయుడు. దళిత నాయకుడు రచయిత. ఆది ఆంధ్ర, ఆది హిందూ, ఆదిశక్తి అనే పత్రికలను నడిపాడు. ఉభయగోదావరి జిల్లాలో దళితులను సంఘటితం చేసి ఆది ఆంధ్ర ఉద్యమాన్ని నడిపించాడు. దళిత ఉద్యం నాకుల చరిత్రను రాసిన ఘనత పాము రామూర్తి గారికే దక్కింది.

**47. కుసుమ ధర్మన్నకవి 1888-1947 :**

ఆది ఆంధ్ర ఉద్యమ నాయకుడు ఆయుర్వేదవైద్యుడు, హరిజన శతకం (1921) మాకొద్ది నల్లదొరతనం, రచన చేసిన కవి. దళితులను చైతన్య పర్చడం కోసం జయభేరి పత్రిక నడిపారు.

**48. జయంతి రామయ్య పంతులు : 186-194**

జన్మస్థలం కోనసీమలో ముక్తేశ్వరం గ్రామం యుద్ధముల్లుడి విజయ శిలాసనం తొలిసారి చదివి విడమరిచి చెప్పిన ఘనకీర్తి రామయ్య పంతులు. సూర్య... నిఘంటువు ఆయన బహుముఖ ప్రజ్ఞకు తార్కాణం. ఆంధ్ర సాహిత్య పరిషత్ స్థాపించి గ్రాంధికాంద్ర సంరక్షణకు, కావ్య భాషకు కృషిచేశారు. సుమారు 1200 వరకూ ప్రాచీనాంధ్ర శాసనాలు పరిష్కరించి వ్యాఖ్యానించారు. పంతులుగా గొప్ప హోదాగల ప్రభుత్వోద్యోగులుగా చేసి పిఠాపురం పంతులుగా కూడా ఉన్నారు.[44]

---

*44. పుట : 27*

*ఆంధ్ర సారస్వతం నుండి స్వీకరించబడినవి చూడు పై పుటలు*

## 1.5 ఉభయ గోదావరి జిల్లాల సంస్థానాలు సాహిత్య పోషణ

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆధునికమైన ఎస్టేటులలో ఉండ్రాజవరం ఒకటి ఇది చాలా చిన్న మేస్టేటు పందొమ్మిదవ శతాబ్దము ఉత్తరభాగములో జమీందారులు కొన్నారు.

ఈ యెస్టేటుదారులు ముళ్ళపూడివారు. వీరు కమ్మవారు తణుక పట్టణం అందలి భూస్వాములలో గొప్పవాళ్ళు. ముళ్ళపూడి వాళ్ళ పూర్వికులు తిమ్మన్నగారు బ్రిటిష్ ప్రభుత్వం వాళ్ళ మన్నలకు పాత్రులయి ఎస్టీ గ్రామాలను ఖరీదుచేసి జమీందార్లు అయ్యారు. (ఆంధ్ర సంస్థానములు – సాహిత్యపోషణం : 62)

**సాహిత్య పోషణ :** తిమ్మరాజు తణుకు పట్టణంన నరేంద్రనాధ సాహిత్య మండలి స్థాపించారు. తిమ్మరాజు గారి కుమారుడు హరిశ్చంద్రప్రసాదు. తిమ్మరాజుగారికి ఆంధ్రాంగ్ల హిందీ భాషలనిన మిక్కిలి అభిమానం. కవి పండితులు ఉపాధ్యాయులు ఆయనకు సన్నిహితులు. కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్ రాజమండ్రి ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, రాజమండ్రి గౌతమీ గ్రంథాలయము, వేటపాలెము సారస్వత నికేతనము హైదరాబాద్ దక్షిణ భారత హిందీ ప్రచార సభ మున్నగు సంస్థలకు వీరు యావజ్జీవ పోషక సభ్యులు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, పునా భారతీయేతిహాస మండలి, చెన్నపురి దివ్యజ్ఞాన సమాజం మొదలైన సంస్థలలో తిమ్మరాజుగారు సభ్యులు ఆయన స్థాపించిన నరేంద్రనాథ్ సాహిత్య మండలి ద్వారా సుప్రసిద్ధ కవులు కళాకారులను సన్మానించారు. త్రిపురనేని సుబ్బారావు, శ్రీ వేదుల సూర్యనారాయణ శర్మ, ఏలూరిపాటి అనంతరామయ్య, రావూరి, వేదుల రామశాస్త్రి, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, తాతా సుబ్బారాయశాస్త్రి, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి దట్టపర్తి నారాయణచార్యులు, రాళ్ళపల్లి అనంత కృష్ణ వంటి మహాకవులను కళాకారులను నరేంద్రనాధ సాహిత్య మండల పక్షమున సన్మానము అందించారు. కవులు కళాకారులకు ఆర్థికంగా సహకరించారు. కవులను రచయితలను ప్రోత్సహించారు. ఈ జమీందారులు కవులను పోషించడం వలన ఈ ప్రాంతంలో సాహిత్య వికాసం అభివృద్ధిపొందింది.

### కపిలేశ్వరపురము - కేసనకుఱ్ఱు

మొదట పెద్దాపురం సంస్థానం లేకి, రాణేలంక సమూములలోని భాగం ఈ మెస్టేటులు 1818లో కపిలేశ్వరపురం ఎస్టేటు నేటి కపిలేశ్వరపురం జమీందారు పూర్వీకులు కొన్నారు. 1852 లో ఆరు గ్రామాలు కలిగిన కేసనకుఱ్ఱు ఎస్టేటును ఖరీదుచేసారు. వాటిలో అన్నంపల్లి, కేసనకుఱ్ఱు, కొండుకుదురు, గొడిలంక, తిళ్ళకుప్ప, మురుమళ్ళ 1916 లో హాసన్‌బాద్ గ్రామం చేర్చారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రికి దగ్గర ఈ సంస్థానం జబ్దతుల్ 'అక్రాన్' ఈ జమీందారుల బిరుదులను పొందారు.

**సాహిత్య పోషణ :**

ఈ సంస్థానం పాలకులు కమ్మవారు. ఇంటిపేరు బలుసు' బుచ్చయ్యగారి కుమారులగు బలుసు పెద్ద సూర్యనారాయుడు గారు మొదటి సంస్థాన స్థాపకులు. సర్వారాయుడుగారు సాహిత్య పోషకులు. చింతలపూడి మెల్లనార్యుని రాధా మాధవ ప్రబంధం విష్ణుమాయా విలాస నాటకం మొదలైన వందలాది గ్రంథాలను ముద్రించారు మరియు శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, ఓలేటి వెంకటరామ శాస్త్రి తాళప్రతులను పరిష్కరించారు.

వేటూరు ప్రభాకర శాస్త్రి పీఠికతో సుగ్రీవ విజయం (కందుకూరి రుద్రకవి) యక్షగానము ప్రకటించారు. వివిధ ప్రాంతాలను తాళప్రతులను సేకరించి సంస్థాన కూడా పుస్తకాలను సేకరించి సంస్థాన గ్రంథాలయంలో భద్రపరిచారు. కాకినాడలోని ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల, హిందూ ధర్మశాస్త్ర గ్రంథనిలయు వంటి గ్రంథ ప్రచురణ సంస్థలకు రాజపోషకులుగా ఉనన్నారు. తమ సంస్థాన పరిధిలో ప్రాంతాలలో పాఠశాలలు ఏర్పాటు చేశారు. కపిలేశ్వరపురంలో లేదా పాఠశాల ఏర్పాటు చేశారు. ఇచ్చట నేటికి హరికథా సంస్కృతం తెలుగు భాషలలో నేర్పిస్తారు. కపిలేశ్వరపురం సంగీత సాహిత్యలకు నిలయం.[1] *(పుట : 79 : 1969)*

**పిఠాపురం**

తూర్పుగోదావరి జిల్లా ముఖ్యపట్టణం కాకినాడుకు సమీపం గల సంస్థానం పిఠాపురం. రాజమండ్రి సర్కారులో కాకినాడు, ప్రోలునాడు, సెలపాక పరగణాలతో కూడిన పిఠాపుర సంస్థానము చాలా ప్రాచీనమైనది. 168 గ్రామాల ఎస్టేటు పిఠాపురం. 400 చ.మై. విస్తరించింది. గోలకొండంలో నవాబు వద్ద సర్థారులు అగు తెనుగు రాణింగారు (1612–1672) పిఠాపురానికి పాలకులైయ్యారు.[2] *(243–1969)*

మొగల్ వైశ్రాయి బ్రిటిష్ వారి అనే ఒప్పందాలు కుదుర్చుకుని 12 తరాలవారు పిఠాపుర సంస్థానం కాపాడుకుంటూ వచ్చారు. రాజారావు వెంకట మహేపతి గంగాధర రామారావు బహద్దరు (1844–1890). ఎస్టేటు ఆర్థిక రాజకీయ అచ్చున్నత స్థాయికి చేరుకుంది.

**సాహిత్య పోషణ :**

పిఠాపురం రాజావారు సాహిత్యపోషణలో చేతికి ఎముకులేకుండా దానం చేశారు. ఇంద్రగంటి విశ్వపతి శాస్త్రి, శతావధాని మాడభూషి వేంకటాచార్యులు, లక్ష్మీనారాయణ కవి, ఉప్పూటూరి భీమశంకరకవి, దేవులపల్లి రామశాస్త్రి, వక్కలంక వీరభద్రకవి మొదలైన కవులను ఆదరించారు.

హరిజన వసతిగృహాలు ఏర్పాటుచేసి హరిజనాభ్యుదయానికి కృషిచేశారు. హరిజనోద్దరక బిరుదు కూడ కలదు. విద్యా పోషకులుగా ఉన్నారు. తాళ పత్ర గ్రంథాలను సంస్థానంలో పరిష్కరింపచేశారు. సంస్థానంలో సంగీత సాహిత్య పోటీలను ఏర్పాటు చేసి సంస్థానంలో ఉత్సవాలు నిర్వహించేవారు. కళాకారులను ప్రోత్సహించి బహుమతులు అందజేసేవారు. రాజకీయ రంగాలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. కందుకూరి, చిలకమర్తి, ఆదిపూడి సోమనాధరాయకవి, పానుగంటి లక్ష్మీనరసింహకవి, వేంకట రామకృష్ణ కవులు, వేదం వెంకటరాయశాస్త్రి వావిలకొలను సుబ్బారావు, కాశీ కృష్ణాచార్యులు, కూడి నరసింహకవి మొదలైన రచనలు ముద్రనకు సహాయపడ్డారు. మద్రాసు నుండి 'తెలుగు' పత్రికను నడిపారు.[3] *(పుట :256, 1969)*

**పెద్దాపురం :**

పెద్దాపురం తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు 2 కి॥మీ దగ్గర ఉంది. పెద్దాపురం సంస్థానం పురాతనమైనది. మూడు వందల యేండ్లకు పైగా చరిత్ర గలది. 1803 నాటికే పెద్దాపురం సంస్థానం విస్తరించబడివుంది. విశాఖపట్నంలో కొన్ని మండలాలు తూర్పుగోదావరిలో కొన్ని మండలాలలో ఈ సంస్థానం

---

*ఆంధ్రా సంస్థానము సాహిత్య పోషణము (1969) 1, 2, 3 : చూడు పై పుటలు*

పరిధిలో ఉండేవి. చివరి దశలో కొట్టాం, తుని సంస్థానాలు రజోత్సవాలు వేంకట సూర్యనారాయణ జగపతిరాజు పరిధిలో వచ్చింది. ఈ సంస్థానాదీశులు క్షత్రియులు.

పెద్దాపురం సంస్థాన పాలకులు ఎక్కువవది విద్వత్ప్రభువులు సాహితీరంగము నందును సమానాసక్తి శుక్తు కలిగినవారు. అనేక అగ్రహారములిచ్చి కవులను కళాకారులును పోషించారు. పెద్దాపురం సంస్థానాదీశులపై అనేక గేయాలు గాథలు వాడుకలో ఉన్నాయి. పెద్దాపురం సంస్థానంలో వీరు నెలకొల్పిన అగ్రహారములు, అన్నాత్రములు, ఆరామాలు, ఆలయాలు, విద్యాలయాలు, వైద్యశాలలు, లలితకళలు, హస్తకళలు పెద్దాపురం ప్రభువులు పోషించినవే. విశ్వనాథకవి ఏనుగు కుటుంబకవులు, ఆణివిళ్ళ వేంకటశాస్త్రి, నలజర్ల గంగరాజు చావలి రామశాస్త్రి, హోతా వేంకటకృష్ణకవి, పరవస్తు వేంకట రంగాచార్యులు, వత్సవాయి రాయజగపతి వర్మ, వక్కలంక వీరభద్ర కవి మొదలైన కవులును సత్కరించి కవి పండితులను పోషించారు. పెద్దాపురం, తుని మొదలైన ప్రాంతాలలో పాఠశాలలు కళాశాలలు స్థాపించి ధానం చేశారు.[4] *(పుట 275:1969)*

**పోలవరం :**

తూర్పుగోదావరి జిల్లాలో 87 జమీందారు మండాలలో ఇది ఒకటి 1803న ఈ ఎస్టేటు శ్రీ రెడ్డి లక్ష్మీనారాయణదేవుడు గారు స్థాపించారు. 1814 లో కొచ్చెర్ల కోటవారి స్వాధినంలోకి వచ్చింది. ఈ సంస్థానం రాజధాని పోలవరం. ఎన్నగూడెం, రాజమండ్రి, తాలూకాలలో కొంతభాగం, గూటాల, జీలిగి మిల్లి పోలవరం సంస్థానములోని భాగాలు. గణపవరం, జంగారెడ్డి గూడెం, 183-1831 నాటికి వేంకటరాయణిగారి హయాంలో సంస్థ వృద్ధిచెందినది.

**సాహిత్య పోషణ :**

కొచ్చెర్లకోట రామచంద్ర వెంకటేకృష్ణారాయ బహద్దురు సాహిత్య అభిరుచి ఉండడంతో కవులను బాగా ఆదరించాడు. 1895లో 'ఆంధ్ర భాషోజ్జీవని' అను సంస్థను స్థాపించి భాషా పాండిత్యంగల పండితులను ప్రోత్సహించి తెలుగు సాహిత్యమును అభివృద్ధి చేశారు. 1898 లో కృష్ణారావుగారు సరస్వతి అను సాహిత్య పత్రికను నెలకొల్పి చిలకమర్తి, దివాకర్ల తిరుపతి శాస్త్రి కొత్తపల్లి సూర్యారావు మొదలైనవారి సహకారంతో ఇరు సంవత్సరాలు నడిపారు. పండితులను కాలకారులను పోషించారు. కల్హణుని తరంగిని వంటి గ్రంథాలను ఆధునికరించారు. సుప్రసిద్ధులగు తిరుపతి వెంకట కవులు పోలవరం జమీందారుల స్థాన కవులు ' బుద్ధ చరిత్ర ' తిరుపతి వెంకట కవులు రచనలకు కృతికర్తగా రాజావారు ఉన్నారు. ఆ సంస్థానము సాహిత్యంపై అనే చర్చగోష్టిలు జరిగెను. కళలను కళాకారులు ఆదరించాడు.[5] *(పుట : 278 : 1969)*

## కోలంక వీరవరం :

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం సంస్థానము నందలి గొల్లప్రోలు పరగణాలోని కొన్ని గ్రామాలతో గూడినది 'కోలంక' ఎస్టేటు. వీరవరం 1844 లో పెద్దాపురం సంస్థానం నుండి కొన్నారు.

---

*ఆంధ్రా సంస్థానము సాహిత్య పోషణము (1969) 4,5 : చూడు పై పుటలు*

**సాహిత్య పోషణ :**

వెంకట సూర్య రాయణింగారు వీరవరం 1844 – 1850 సంస్థానం స్వీకరించి గొల్లప్రోలు పరగణాలోని తొమ్మిది గ్రామాలను కోలంక సమూహంగా చేసి అభివృద్ధిపరిచెను. ధవళేశ్వరమున చర్ల బ్రహ్మయ్య శాస్త్రుల సంస్కృత పాఠశాల స్థాపించి బాలురకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కొత్తపల్లి లచ్చయ్య, కూచిమంచి సుబ్బారావు మొదలైనవారు ఆస్థానకవులుగా ఉన్నారు. పిఠాపురం సంస్థానాస్థాన విద్వతకరులు శ్రీదేవులపల్లి సుబ్బారావు శాస్త్రిగారు (1853–1909) రచించిన శ్రీ మహేంద్ర విజయము అను ఆరుశ్వాసముల కావ్యం కోలంక – వీరవరం జమీందార్లు ప్రసరించారు. ఈ సంస్థానం చిన్నగా ఉన్న కవులను, కళాకారులను ప్రోత్సహించి వివిధ గ్రంథములను పరిష్కరింపజేసి ముంద్రించారు. తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు. తొలితరంలో విద్యా సంస్థలకంటే సంస్థానాలలో పండితుల అభిరుచులతో అనేక గ్రంథాలు పరిష్కరించబడ్డా పండితులకు రాజపోషకులుగా ఉండి సాహిత్యాన్ని పోషించారు. తెలుగు సాహిత్యానికి తెలుగు ప్రజలకు ఎనలేని సేవ చేశారు.

## లక్కవరం :

పశ్చిమగోదావరి జిల్లాలో లక్కవరం బిల్లుమిల్లి ఎస్టేటు మంత్రి ప్రెగ్గడవారిది. జంగారెడ్డి గూడెం, దిప్పకాయలపాడు, బయ్యనగూడెము, వెల్ల, సరిపల్లి మొదలైన సమూహాలు లక్కవరంలోనివి. మంత్రి ప్రెగ్గడ వారు ఆఋవేల నియోగులు ఆ పస్తంబ సూత్రులు వీరి నివాస స్థానము ఏలూరు (1876–1943) రాజా భుజంగరావు గారు హయాములో సంస్థానం వృద్ధి చేసేను.

**సాహిత్య పోషణ :**

భుజంగరావు సామాన్య జమీందార్లు అయినా సాహిత్య అభిరుచి గలవారు శతాధిక గ్రంథం రాశారు. సంస్కృతాంధ్రంగ్లములలో మంచి ప్రతిభా పాండిత్యం గలవాడు. అష్టావధానంలో మహా మహా పాద్యయ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారిచే ప్రశంసలను పొందినాడు. 'మంజువాణి' ముద్రణాశాలను నెలకొల్పి సర్వ లక్షణ సారసంగ్రహము, ఆంధ్రలోకోక్తి చంద్రిక, వైజయంతీ విలాసం మొదటి గ్రంథాలు వీరి సంస్థాన సేవలో ముద్రించబడినది. శొంఠి భద్రాదిరామశాస్త్రి, కోన వెంకటరాయశర్మ, కొత్తపల్లి సుందరామయ్య, నోరి సీతాకాంతశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, తిరుపతి వెంకటకవులు, వేదము వెంకటరామశాస్త్రి మొదలైన విద్విత్కవులు లక్కవరం ఆస్థానంలో ఆదరించబడి సన్మానము పొందారు.

## 1.6 ఉభయగోదావరిలో సాహిత్య సంస్థలు

సారస్వత సంఘాలు ఏర్పడడం వలన రచయితల్లో కొంత చైతన్యం పెరుగుతుంది. సమిష్టిగా కలసి కొన్ని గ్రంథాలు ప్రచురించేందుకు కృషి జరుగుతుంది. కొత్త రచయితలను ప్రోత్సహించేందుకు, సాహిత్య ధోరణుల్ని అధ్యయనం చేసేందుకూ సాహిత్య సంప్రదాయాన్ని ఆకళింపు చేసుకునేందుకూ సాహితీ సంస్థలు దోహదం చేస్తాయి. ఉభయగోదావరి జిల్లాలోని కొన్ని ప్రధానమైన సాహీతీ సంస్థలను పరిచయం చేస్తాను. సాహిత్య సంస్థల ద్వారా సాహిత్యానికి మేలు జరుగుతుంది.

ప్రాచీనమైన ప్రశస్తమైన చరిత్రగల తూర్పుగోదావరి జిల్లా ఆర్ష సంస్కృతికి ఆటపట్టు వేద విద్యలకు కాణాచి సంఘ సంస్కరణ ఉద్యమాలకు పట్టుకొమ్మ. తూర్పుగోదావరిజిల్లాలో ప్రాచీనమైనవి, నవీనమైనవి. మరుగునపడినవి, పడుతున్నవి అన్ని కలిపి మొత్తం 59 సంస్థలు జాబీతాను గుర్తించడం జరిగింది. నేటికి ఎన్నో ఆవిర్భవించి ఉండవచ్చు పాతవి మరుగున పడవచ్చు.[1]

రాజమండ్రిలో సాహితీ సంస్థలు : 1. సాహిత్య గౌతమి 2. సాహితీ వేదిక 3. జీవన సాహితీ 4. వీరేశలింగపుర మందిరం 5. సాహిత్య నందని 6. హూసార్ క్లబ్ 7. శరన్మండలి 8. ఆంధ్రకేసరి యువజన సమితి 9. ప్రదీప్తి... మొదలైనవి 32 సాహితీ సంస్థలు పనిజేస్తున్నాయి.

**కాకినాడలో సాహితీ సంస్థలు :** 1. ఆంధ్ర సాహిత్య పరిషత్ 2. ఆంధ్ర కళాపరిషత్ 3. జాతీయ సాహిత్య పరిషత్ 4. సాహితీ సమాఖ్య 5. సాహితీ కళాపీఠము... మొదలైనవి తొమ్మిది పనిజేస్తున్నాయి. అమలాపురంలో సాహితీ సంస్థలు పద్దెనిమిదికి పైగా ఉన్నాయి. కోనసీమకు కేంద్రంగా ఉన్న అమలాపురం చుట్టు ప్రక్కల గ్రామాలకు కేంద్రస్థానంగా ఉంది. ఇక్కడ 1. సాహిత్య సమితి. 2. సమతా రచయితల సంఘం 3. జాతీయ సాహిత్య పరిషత్ 4. దీపిక 5. త్రివేణి 6. కళాకేళి 6. విజ్ఞాన సమితి 7. స్నేహసాహితి 8. స్నేహలత 9. సాహితీ స్రవంతి మొదలైనవి ఈ పరిధిలో ఉన్నాయి. సాహిత్య ప్రియులు / అభిమానులు సాహిత్య సంస్థల ఏర్పాటు చేసి కొద్దిరోజుల తరువాత మరుగున పడిపోయినవి కొన్ని ఉండగా మరికొన్ని కొత్తవి పుట్టుకొస్తు ఉంటాయి. సాహిత్య సంస్థలపై పరిశోధన చేసిన ద్వానా శాస్త్రిగారు రాజమండ్రి, కాకినాడ, కోనసీమ మండలాలుగా విభజించి ఆయా సాహిత్య సంస్థల పనితీరు వివరించే ప్రయత్నం చేశారు.[2] చూడు

**పశ్చిమగోదావరి జిల్లాలో సాహిత్య సంస్థలు :**

పశ్చిమ గోదావరి జిల్లాలో కవులు కళాకారులకు పుట్టినిల్లు ఇక్కడనుండి అనేకమంది రచయితలు, కవులు వచ్చారు. సాహిత్య కార్యక్రమాల నిర్వహణలో భీమవరమే ప్రథమస్థానం వహిస్తుంది. ఏలూరులో 'సాహితీ మండలి' కప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన సంస్థ. తణుకులోని నన్నయ భట్టారక పీఠం కూడా ప్రసిద్ధికెక్కినదే.[3] సాహితీ సంస్థల పనితీరును పరిశీలించిన సంస్థలను శాస్త్రిగారు పేర్కొన్నారు. సుమారు ఈ జిల్లాలలో 33 సంస్థలున్నాయి

---

*1. ఉభయగోదావరి సాహీతి సంస్థలు సిద్ధాంత గ్రంథం : చూడు పుట : 48,*

*2. ఉభయగోదావరి సాహీతి సంస్థలు సిద్ధాంత గ్రంథం : చూడు పుట : 50.*

*3. ఉభయగోదావరి సాహీతి సంస్థలు సిద్ధాంత గ్రంథం : చూడు పుట : 128.*

**ఏలూరు :** 1. సాహిత్య మండలి 2. తెలుగు దర్బారు 3. చైతన్య వేదిక 4. ఎంకిపాటల పండుగ

**భీమవరం :** 1. కళా సమాఖ్య 2. రస చంద్రిక 3. వసంతభారతి 4. కవితా ప్రభాస, 5. శ్రీనివాస భారతి 6. భాగవత విజ్ఞాన సమితి 7. రామరాజ భూషణ పరిషత్ మొదలైనవి

**తణుకు/ తాడేపల్లి గూడెం :** 1. తెలుగు సాహితీ సమాఖ్య 2. లలితకళా సమితి 3. నన్నయ్య భట్టారక పీఠం 4. నరేంద్రనాద సాహిత్య మండలి 6. సాహితీ సరోవరం 6. సాహితీ నికుంజం 7. విజ్ఞాపీఠ నిలయం 8.సరస భారతి మొదలైనవి సాహితీ సంస్థలు కలవు.

సాహిత్య పరంగా పరిశోధన వెసులుబాటు కోసం ఏలూరు, భీమవరం, నరసాపురం మూడు మండలాలుగా విభజించి సాహితీ సంస్థల ప్రయోజనాన్ని పరిశీలించారు (సాహిత్య సంస్థలు : 126) ఉభయగోదావరి జిల్లాలో సాహిత్య సంస్థలు, రచయితలను ప్రోత్సహించి కొత్త రచయితలను చైతన్య పరిచాయి.

రెండవ అధ్యాయం

# 2. మాల దాసరుల పుట్టు పూర్వోత్తరాలు - చారిత్రక నేపథ్యం

## 2.0 పరిచయం :

ఒక జాతిని గురించి అధ్యయనం చేస్తున్నప్పుడు ఆ జాతి యొక్క సామాజిక సాంస్కృతిక సంబంధాలను మానవ స్వభావాలను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది. మాల దాసరుల పుట్టుకను గూర్చి తెలుసుకొనే ముందు మాలదాసరుల జీవన విధానం సాహిత్య సంస్కృతుల చారిత్రక నేపథ్యాన్ని తెలసికోవలసి ఉంది. మానవ శాస్త్రవేత్త క్లక్‌హాన్ ప్రకారం "మానవ శాస్త్రం మనిషి యొక్క వర్తమాన సమాజాన్ని గురించే కాకుండా అతని గతాన్ని మానవజాతి ఆవిర్భావాన్ని అంతకు ముందున్న పరిస్థితులను గురించి కూడా అధ్యయనం" చేస్తుందని అభిప్రాయపడ్డారు.

భారతీయ సమాజం కుల దొంతరలతో నిండిపోయింది. అదే వర్ణ, కుల, అస్పృశ్యతలకు దారితీసింది. సమాజంలో ఆర్థిక అంతరాలు ఏర్పడ్డాయి. రాజకీయ, ఆర్థిక, కుల వైరుధ్యాలకు సాంఘిక పునాదే బలమైన కారణమైంది. కులం మూలాలను అర్థం చేసుకోవడంలో ఆంధ్ర ప్రాంతానికి తనదైన సాంప్రదాయక పద్ధతి వుంది. అంటరాని వాళ్ళ మూలాలకి సంబంధించి ఇరవైవ శతాబ్దారంభంలో సాంబశివరావు చక్కని స్ఫూర్తిదాయకమైన వివరణ యిచ్చారు. అది "ద్రావిడులే ఈ దేశపు అసలు మూలదాసులు. వాళ్ళే దళితులుగా పరిగణింపబడ్డారు అనే భావన ఆధారంగా ఆయన వాదన సాగుతుంది." ఆ కాలంలో లిఖిత సంప్రదాయం లేదు. ఉత్తరాది నుంచి దండెత్తి వచ్చిన ఆర్యులు ద్రావిడులపై తమ ఆధిపత్యాన్ని నెలకొల్పుకొన్నారు. "స్థానికుల గొప్పతనాన్ని ఏ మాత్రం గుర్తించలేకపోవడమే కాకుండా వారిని ఆర్యులు విద్వేషంతో తీవ్రంగా కించపరిచారని" ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ చరిత్ర సిద్ధాంత వ్యాసంలో యాగాటి చిన్నారావు పేర్కొన్నారు.

ఆర్యులు ఆది ద్రావిడుల సంస్కృతిని ధ్వంసం చేయడంతో పాటుగా వారి మీద తమ సంస్కృతిని రుద్దారు తద్వారా తమ సాంస్కృతిక ఆధిపత్యాన్ని నెలకొల్పుకున్నారు. ఆ క్రమంలో యుద్ధంలో ఓడిపోయిన వాళ్ళు విధిగా అధమస్థాయి కూలీలుగా, గ్రామ కాపలాదార్లుగా, ఇంటి నౌకర్లుగా, నీచమైన వృత్తులు చేసేవారిగా.. ఇలా రకరకాలుగా స్థిరపడవలసిన ఆగత్యం ఏర్పడింది. అలాంటి వారిలో కొందరిని ఆర్యులు తమ సొంత సామాజిక వ్యవస్థలో చేర్చుకుని మిగతా మూలదాసులనందరినీ తీవ్ర అణచివేతకు గురిచేశారు.[1]

---

1. *ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ చరిత్ర 2007, పుట : 22*

## 2.1 కులాల ఆవిర్భావం

ద్రావిడులకు ముందున్న జాతులు ఆది భారతీయులని చారిత్రక కుల దృఢ అభిప్రాయం అది భారతీయులు ద్రావిడులను ఎదుర్కొని తమను తాము రక్షించుకోగలిగారు. ద్రావిడులు, ద్రావిడులకు ముందున్న జాతులు సామాజిక సహజీవనం చేయగలిగారు. కానీ ఆర్యులు దీనికి భిన్నంగా ఆది భారతీయులను అణచివేసి వారిని 'దాసులు' 'దస్యులు' నిషాదులు అని పిలువడంతో సామాజిక అసమానతలు ప్రారంభమైనాయి. ఆ అసమానతలకు ప్రధాన కారణం జాతిపరంగా, భాషాపరంగా, సంస్కృతి పరంగా ఆర్యులకు దాసదస్య నిషాదులకు ఉన్న వైరుధ్యమే. దాన్ని ఋగ్వేదం ధృవ పరుస్తూ వుంది. డా. యస్.యస్. శ్రీ వాత్సవ యీ అంశం పై ఇలా అన్నారు.

"It seems that the nomadic Aryans coveted the wealth of their enemies accumualted in their setlements, for the possession of which there went on a regular warfar between them.[2]

'నిషాదులు' ఆర్యులు వచ్చేనాటికే నాగరికత వున్నవారు. వారిని రానురాను దారి దోపిడీగాంద్రగా చిత్రించడానికి ఆర్యులు ప్రయత్నించారు. వారిని చతుర్వార్ణాలకు భిన్నంగా అవర్ణంగా పేర్కొన్నారు. 'దాసులను' సేవకులుగా బానిసలుగా[3] ఈ విధంగా అనేక వాదాలు, బలపడ్డాయి. మరిన్ని కట్టు కథలతో దళితులను సమాజం నుండి వేరు చేశారు.

### వివిధ గ్రంథాలలో వర్ణ ప్రస్తావన :

**చాతుర్వర్ణ్యం :** మానవుల గుణ, కర్మల వ్యత్యాసాలను బట్టి నాలుగు వర్ణములుగా విభజించారు" (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర) చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగమని " భగవద్గీత చెబుతుంది. ముఖం నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులను సృష్టించినట్లు పురుషసూక్తంలో చెప్పబడింది. దీనిని బట్టి కుల విభజనకు ఎలా బీజం పడిందో స్పష్టమౌతుంది. వీరి మధ్య వివాహ సంబంధాలు లేవు ఆనాటి ఆర్యులు ఈ దేశంలో నివసిస్తున్న ఆదిమవాసులను (అన్యారులను) వేరుగా భావించి శూద్రులుగా పిలిచినట్లు తెలస్తోంది. శూద్రులను తమ పూజా విధానాలలో పాల్గోనివ్వకుండా బహిరంగంగా తిరగనివ్వకుండా ఆంక్షలు విధించినారు. బ్రహ్మణ, క్షత్రియ, వైశ్యకులాల వారికి దాసత్వం చేయించుకుని దూరంగా ఉంచేవారని కుష్యురే అభిప్రాయపడ్డారు.[4]

**వేదకాలం :** ఋగ్వేదంలో వర్ణం అనే మాట ప్రస్తావించబడింది. ఆర్య అనే మాట తెలుపు వర్ణాన్ని దృశ్య అనే మాట నీలపు వర్ణాన్ని తెలుపుతున్నాయి. అయితే వీరి మధ్య సంప్రదాయాలు భిన్నం. బ్రాహ్మణ, క్షత్రియులు, వైశ్యులు, ఆర్య వర్గం క్రిందకు వచ్చేవారు. ఆర్యేతరులు (దృశ్) 'దాస్యవర్గం' అస్పృశ్యులుగా ఉన్నట్లు ఎక్కడ కన్పించదు.

---

*2. దళితుల చరిత్ర 2008, పుట : 115*

*3. తైత్తరీయి సంహిత (11-2, 6-3)*

*4. Cast and race in India : 22*

**మలివేదకాలం :** బ్రాహ్మణులలో వేదాధ్యయనం వేదపఠనం, యజ్ఞయాగాదులు చేసేవారు ఒక వర్గంగా, వేదధ్యయనం చేయలేనివారు ఒక వర్గంగా మారారు. కాల క్రమేణా జనాభా పెరిగి తగిన వృత్తులలో వైవిధ్యాలు పెరిగి ఉపకులాలుగా విభజించబడ్డాయి.

**స్మృతుల కాలం :** మను స్మృతి కాలంలో 4 వర్ణాలు ఏర్పడి కాల క్రమేణా ధర్మశాస్త్రాలు నీతి శాస్త్రాలు ఏర్పడుతూ వచ్చాయి. ప్రతికులానికి వృత్తితో పాటు కులం ఆపాదించబడుతూ వచ్చింది. కుల బహిష్కరణ ఈ కాలంలో అమలులో ఉంది.

శో ॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్య స్తయోవర్ణాద్విజాతయః
చతుర్ధ ఏకజాతిస్తు శుద్రోనాస్తి తు పంచమః [5]

మనువు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలవారినే "ద్విజులు"ని అన్నాడు. శూద్ర జాతి తప్ప ఐదో జాతి లేదని పేర్కొన్నాడు.

**ఐతేరేయ బ్రాహ్మణం :** ఐతరేయబ్రహ్మణం ప్రకారం బ్రాహ్మణ వర్గానికి చెందినవారు గాయత్రీ మంత్రాన్ని జపించాలని క్షత్రియులు 'త్రిష్టుబ్' మంత్రాన్ని అనుష్టించాలని వీరిని ద్విజులు కాబట్టి ఈ మంత్ర అర్హత శూద్రులకు లేదు. శూద్రులకు క్రతు ఉపనయన సంస్కారాలు లేవు. వీరిని దూరం ఉంచారు. చల్లా నారాయణ శాస్త్రిగారు మహాభారతం మీమాంసలో ప్రతివర్గం కారు కొన్ని నియమ నిబంధనలు విధించికున్న 4 వర్ణాల మధ్య సంబంధ బాంధవ్యాలు విబేధాలు, వర్ణ సంకరణలు కూడా జరిగాయని పౌరాణిక గాథలే దీనిని ఉ దాహరణలుగా పేర్కొన్నారు.

1. బ్రాహ్మణ పురుషుడు + వైశ్య స్త్రీ – అంబష్టుడు (మంగలి)
2. బ్రాహ్మణ పురుషుడు + క్షత్రియ స్త్రీ – నిషాదుడు
3. క్షత్రియ పురుషుడు + శూద్ర స్త్రీ – క్రూర కర్మలు నీచులు
4. క్షత్రియ పురుషుడు + బ్రాహ్మణ స్త్రీ – సూతుడు
5. వైశ్య పురుషుడు + క్షత్రియ స్త్రీ – మాగధుడు
6. బ్రాహ్మణ స్త్రీ + వైశ్యపురుడు = వైదేహికుడు / దాసుడు [6]

ఈ వర్గ సంకరణం వల్ల ఏర్పడ్డ సంతానం బహిష్కరించబడి అంటరానివారిగా చూడబడ్డారనిపిస్తోంది. కాలక్రమంగా వీరిపై కఠినమైన ఆంక్షలు విధించబడినట్లు మన ధర్మ శాస్త్రం ద్వారా తెలుస్తుంది. **వృత్తి విభజన కుల విభజనకు ప్రాతిపదిక ఆయని ఆరుద్ర భావించాడు.** ఒక్కొక్క కళలో ప్రావీణ్యం సంపాదించిన వాళ్ళు ఒక కులంగా స్థిరపడడంతో ప్రత్యేక జాతిగా వ్యవహరించడం జరుగుతుంది. జాతిలో అర్ధచలానికి ప్రాముఖ్యం రాక పూర్వం అంగబలమే ప్రాధాన్యంగా ఉంటుంది. కులంలోని సంఘీభావమే కుల సభ్యులందరికీ రక్షణ, భద్రత కలిగించే కవచం. ప్రతి కులానికి ఒక సంస్కృతి కొన్ని విలువలూ ఉంటాయని" కులం గురించి అవగాహన – ఒక ముసాయిదా" అనే వ్యాసంలో **డా॥ ఆరుద్ర** పై విధంగా పేర్కొన్నారు. వృత్తి పరంగా ఏర్పడిన కుల వ్యవస్థలో కూడా అంతరాలు ఏర్పడ్డాయి. వృత్తి పరంగా ఆయా కులాలలో విస్తృతంగా

*5. మను ధర్మం 10వ అధ్యాయం 4వ శ్లోకం.*

*6. మనుస్మృతి – పుట : 537-544*

అంతులేని శాఖోపశాఖలు ఏర్పడ్డాయి. "వృత్తి పరంగా బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్రులు ఆ తర్వాత పంచములు వచ్చాయి. బ్రాహ్మణులలో అనేక శాఖోపశాఖలు నియోగులు, వైదికులు, ప్రథమశాఖలు, లింగాధారులు (శైవులు) రానురానూ నిలువు బొట్టు, అడ్డ బొట్టు వగైరాలుగా కొన్ని వందల శాఖోపశాఖలు వచ్చాయి.[7] అని పేర్కొన్నారు.

**పంచమ కులం ఎలా ఏర్పడి వుంటుంది :** అనే భావాన్ని ఆరుద్ర ఈ విధంగా వ్యక్తం చేశారు. చార్వాకానికి చండాల జాతీకీ గల సంబంధం. అంత్యజులు వైదిక దాస్యానికి అంగీకరించకపోవడమే వాళ్ళు వర్ణ వ్యవస్థకు వెలికావటానికి ముఖ్యకారణం. ఆది నుంచీ ఈ దేశంలోని అనార్య జాతులకు ఒక ప్రత్యేక దర్శనముంది. ఆచార వ్యవహారాలున్నాయి. ఆహార పద్ధతులున్నాయి. లోకాయిత మతం నిషాదులలోనూ, చండాల జాతులలోనూ ప్రాచుర్యం పొందడానికి ఇదే కారణం.

ఆదినుంచీ దశవిధ బ్రాహ్మణులలో చండాల బ్రాహ్మణులు కూడా ఉన్నారు. పంచ గౌడులు, పంచ – ద్రావిడులు, అనే విభజన కాక స్మృతి కర్తల లెక్కల ప్రకారం ఇంకో పది రకాల వాళ్ళు ఉన్నారు

**దశవిధ బ్రాహ్మణులు :** "దేవ మునిర్ద్విజో రాజా వైశ్య శూద్ర బిడాలక :
పశు మ్లేచ్ఛశ్చండాలో దశ విప్రాః ప్రకీర్తితాః "[8]

ఈ అంచనా ప్రకారం దశవిధ బ్రాహ్మణుల విభాగాలు ఇవి.

1. దేవ బ్రాహ్మణులు
2. ముని బ్రాహ్మణులు
3. ద్విజ బ్రాహ్మణులు
4. క్షత్రియ బ్రాహ్మణులు
5. వైశ్య బ్రాహ్మణులు
6. శూద్ర బ్రాహ్మణులు
7. బిడాలక బ్రాహ్మణులు
8. పశు బ్రాహ్మణులు
9. మ్లేచ్ఛ బ్రాహ్మణులు
10. చండాల బ్రాహ్మణులు

ఒక్కొక్క జాతివాళ్ళు వాళ్ళ వాళ్ళ కులాచారాలను బట్టి వివిధ జీవిత సంస్కారాలను చేసుకోవాలి. అవి చేయించే కుల పెద్దలనే ఆ జాతిలో బ్రాహ్మణులుగా వ్యవహరించడం బ్రాహ్మణులలో బిడాలక బ్రాహ్మణులు ఉండడం గమనించ దగ్గ విషయం హైతుకులను మనువు బిడాలవృత్తి గల వాళ్ళని పేర్కొన్నప్పుడు బిడాల బ్రాహ్మణులనే నిషాద బ్రాహ్మణులని గూడా అంటారు. చార్వాకం వీరి వలనే వ్యాపించింది.

---

*7. గోవాడ నిరీక్షణరావు గారు **భారతదేశంలో కులవ్యవస్థ** : పుట 56:1980 లో*

8. భారతదేశంలో కులవ్యవస్థ పుట : 14 : 1980

ఆనాటి నిషాదు ఈనాటి యస్.సి.యస్.టిలు. వారే దళితులు. ఆర్యులు వారిపై సాయుధ దాడులు చేయటమే కాక వారి జీవన సంస్కృతిని ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని ధృవపరుస్తూ ప్రఖ్యాత పరిశోధకుడు టి. బరో **(T. Burrow) The early Aryan's** అనే వ్యాసంలో పేర్కొన్నారని డా॥ కత్తి పద్మారావు[9] ప్రస్తావించారు. దీనిని బట్టి నిషాదులు కూడా (దళితులు) మరణించిన తరువాత అంతిమ సంస్కారాలు ఆ కాలంలో తనదైన శైలిలో జరుపుకున్నట్లు అవగతమౌతుంది. ఆనాటికే తనదైన పద్ధతిలో కర్మఖాండలను నిర్వహించుకునే దళితులను బిడాల బ్రాహ్మణులగాను నిషాద బ్రాహ్మణులగాను పేర్కొన్నట్లు స్పష్టమౌతుంది. ఆనాటి నుండి నేటి కర్మకాండలు నిర్వహించే పద్ధతులు దళితులలో ఉన్నాయి అనడానికి కులబ్రాహ్మణులు మాల దాసరుల తార్కాణం. అయితే నేటి మంత్రతంత్రాల తంతు ఆనాడు నిషాదులలో లేకపోవచ్చు తరువాత కాలంలో పరిణామంచెంది ఉండవచ్చును. ఎందుకంటే దళితులు మరణిస్తే అంతిమ సంస్కారాలు చేసేటప్పుడు 3, 12వ చివరి రోజున / పెద్ద కర్మ ఆ రోజున మరణించిన వంశస్తులు, కుటుంబీకులు సమాధి దగ్గర అతనికి ఇష్టమైన పదార్థాలు ఉంచే ఆచారం ఉంది. కల్లు, సారాయి, మాంసాహారం అన్నం సమాధి దగ్గర ఉంచి అతని ఆత్మ శాంతికోసం దాసరయ్యలు చేత తత్వాలు పాడించి సమాధి దగ్గర ఉంచిన ఆహారం ( అన్నం) ఆ వంశస్తులందరు ఒక్కొక్క ముద్ద తింటారు. ఆ ఆచారం మాలలలో యింకా కొనసాగుతూంది. తలకొరవి పెట్టిన వ్యక్తి దగ్గర కర్మకాండలు ముగించేవారు కత్తిని ధరించే పద్ధతి నేటికి కొనసాగుతూంది. సమాధి చేసే ప్రాచీన పద్ధతి మాలల సంస్కృతికి సంబంధించిన ఆచారాలు సాహిత్యపరంగా చారిత్రకంగా 11, 12 శతాబ్దం నుండి కన్పిస్తున్నాయి.

పల్నాటి ప్రజాసామ్రాజ్యంలో జైన మతం శైవ మతం సమానస్థాయిల్లో ఉండేవి. వైష్ణవం చాలా తక్కువ. జైనులలో స్వర్ణకారులు, వృత్తి కార్మికులు, గోసంగులు ఎక్కువ ఇక శైవులలో వ్యవసాయదారులు కొన్ని సంచార జాతులు బ్రాహ్మణ వర్గంలో కొంత భాగం ఉండేవి" జైనులంతా వారివారికి అనుకులాన్ని బట్టి కొందరు శైవంలోనూ మరికొందరు వైష్ణవంలోనూ చేరిపోయారు".[10] పేర్కొన్నారు.

"జైనుల్లో వలె వీరశైవ వీరవైష్ణవ మతాల్లో కూడా కులాలుండేవి. కాని, కులభేదాలను ఈ మూడు మతాలవారూ నామమాత్రంగానైనా పాటించేవారుకాదు." వీరశైవులకు నాయినార్లూ, ఆరాధ్యులూ, దేవరలూ గురువులైతే; వీరవైష్ణవులకు ఆళ్వార్లు గురువులు, ఇదే పద్ధతి ఆనాడు పల్నాడులో కూడా ఆచరించడం జరిగిందని **గుఱ్ఱం చెన్నారెడ్డి తన పరిశోధనలో** పేర్కొన్నారు.

వృత్తిని బట్టి నిర్ణయించుకున్న, కులాలేకాక, ఆనాడు పల్నాడులో మరికొన్ని కొత్త కులాలు కూడా ఆవిర్భవించాయి. దక్షిణాదిన శైవ మత వ్యాప్తికోసం ప్రచారం చేస్తూ కుల బేధాలను రూపుమాపటానికి పూనుకొన్న జంగములు ఒక ప్రత్యేక కులంగా ఏర్పాడ్డారు. అలాగే వైష్ణవ మత వ్యాప్తికోసం ప్రచారం చేస్తూ ద్రవిడ దేశం నుండి వచ్చిన 'చాత్తాతవర్' 'సాతాను'లు తామొక ప్రత్యేక కులంగా యేర్పడి, కుల బేధాలను రూపు మాపడానికి ప్రయత్నించారని శైవంలో తంబళులు అనే శివ బ్రాహ్మణుల కులం ఏర్పడినట్లు, వైష్ణవంలో

*9 దళితుల చరిత్ర – 1, 2, 3, 4 భాగాలు : పుట : 101*

*10.* పల్నాటి వీర చరిత్ర పుట :76: 1992

ఈ సాతానులు శ్రీ వైష్ణవులు లేక శిఖాయజ్ఞోపవీతం లేని విష్ణు భక్తులు కూడా ఆ రోజుల్లో ఒకలంగా ఏర్పడిన వారే. పల్నాటిలో గురిజాలనేల నలగామ రాజుగానీ, మాచెర్ల ప్రభువు మలిదేవరాజుగానీ పేరుకు మాత్రమే రాజులు. కాని పెత్తనమంతా వారి వారి ప్రధాన మంత్రులదేనని కళలూ సాహిత్యమూ భాషా పోషణ విషయాల్లో పరిపాలకులకే శ్రద్ధలేదని[11] పేర్కొన్నారు.

"బ్రహ్మనాయుడు' మాలల్లో వీర విద్యావంతులు అనే ఒక శాఖను సృష్టించి తనకు సంబంధించిన ఆనాటి కథనుగానం ఆలపించేలా నిర్ణయించాడు".

ఆనాటి పల్నాటి సామ్రాజ్యం ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులను అంచనా వేసే సాంఘిక విషయాలకే ప్రాధాన్యత ఎక్కువ కన్పిస్తోంది. మత మార్పులు జరిగాయి. వృత్తిని బట్టి కులాలు ఏర్పడిన తరువాత కొత్త కులాలు పుట్టుకొచ్చాయని అర్థమౌతూంది. క్రీ.శ. 1073 ప్రాంతంలో ఈ మార్పు సంభవించినదని తెలుస్తోంది.

"పూర్వం క్రీ.శ. 9,10 శతాబ్దాలలో ఉత్తరదేశం నుండి వచ్చినవారు. గోసంగులు. వీరు గొప్ప సంగీత విద్వాంసులు, నృత్యకళాకారులు, యుద్ధకళాప్రవీణులు. వీరిది జైనమతం వీరిలో సంగీత నృత్య కళాకారులైన తుండవ, ఆమె కుమారుడు మల్లవ, అతని కుమార్తె చల్లవ చాలా ప్రసిద్ధులు".[12]

"ఈ గోసంగులు కడప జిల్లా మాలేపాడులో స్థిరనివాస మేర్పరుచుకుని, చివరకక్కడ వారి మతమైన జైనానికి ఆదరణ లేకపోవటంతో ఎక్కువగా గోదావరి తీర ప్రాంతాలకు వలస వెళ్ళారు. ఆ వలసల ప్రవాహంలో ఒక తెగ పల్నాడు చేరి జైనమతాన్నే ఆచరిస్తూ వుండే వారు. పల్నాడులో వున్న ఆ గోసంగులను బ్రహ్మనాయుడు చేరదీసి, వారికి వైష్ణవమిచ్చాడు. వారి పూర్వ స్థావరమైన 'మాలేపాడు' ఆధారంలో నైతేనేమి, తాను మాలిమి గొన్న కారణంగా నైతేనేమి, వారిని "మాలలంటూ" ఒక కులాన్ని నిర్ణయించి తాను కూడా తన వారితో ఆ కులంలోనే కలసిపోయ్యాడు.

మళ్ళీకొంత కాలానికి, కాకతి మొదటి ప్రతాపరుద్రునికాలం క్రీ.శ. 1058–1196 లో ఈ మాలలనుండి కూడా విడిపోయి, తనకు సమీప బంధువులైన పన్నెండిండ్లవారిని కలుసుకుని, తనకుతానుగా 'పద్మనాయక వెలమలు' అనే ఒక కొత్త కులాన్ని సృష్టించుకున్నాడు బ్రహ్మనాయుడు.

దీనినిబట్టి తనతో పాటు తెచ్చుకున్న పన్నెండిండ్ల పద్మనాయక వెలమకులానికి బ్రహ్మనాయుడే ప్రారంభోత్సవకర్త. అంతేకాక ఆంధ్రదేశంలోని వెలమ కులజులందరికీ మూలపురుషులు ఈ పద్మనాయక వెలమలే (ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర – ఏటాకూరు బలరామమూర్తి పుట : 114–141) మెకంజీ దొరగారు సేకరించిన లిఖిత గ్రంథాలను విమర్శించిన విల్సన్ ఈ పల్నాటి చరిత్రను గురించి వ్రాస్తూ....

"Account of seven year's war from 1080 A.D. to 1087, which was carried on by Brahmanayudu and Twleve othe rland holders and graziers against two towns garazala and macherla in palnad Country and which originated in a dispute at a cock fight.

---

*11 పల్నాటి వీర చరిత్ర పుట : 78 ; 1992*

*12 పల్నాటి వీర చరిత్ర పుట : 78 ; 1992 )*

మాలలనుండి విడిపోయి ప్రత్యేకంగా ఒక కొత్త కులాన్ని ఏర్పరుచుకొన్న ఈ పన్నెండు మంది భూస్వాములే బ్రహ్మనాయుని పన్నెండిండ్ల పద్మనాయుడు.[13]

పూర్వమలా మాలల నుండి విడిపోయిన బ్రహ్మనాయుడు, తనకు పెమ్మసాని వల్ల కల్గిన కన్నమనీడును మాత్రం వేరుచేసి ఆదిపత్య పటుత్వం కోసమంటూ ఆ మాలల్లోనే వుంచాడు. బ్రహ్మనాయని కాలానికి స్థాయిబేధం పొడసూపి, హెచ్చు తగ్గులు పరిగణింపబడి, పూర్వపు మిశ్ర జాతి అంతా దక్షిణ దేశంలో మాలలుగా వెలమలు అనే పేరుతో వేరుపడి, ఉన్నతస్థానమాక్రమించి, మరో తెగను మాలలుగనే ఉంచి క్రింది స్థాయికి చేర్చటం ఆనాడు బ్రహ్మనాయుడి మూలంగానే జరిగింది. ఈ విధంగా ఆనాడు కొందరికి సంక్రమించిన దుర్గతిగా పల్నాటి చరిత్ర పరిశోధకులు గుజ్జ చెన్నారెడ్డి పేర్కొన్నారు.[14]

నిజానికి పల్నాటి చరిత్రలో మొదటి సైన్యాధిపతిగానున్న తిప్పలనాయుడు, బ్రహ్మనాయునితోపాటు మిశ్రాజాతివాడే కదా ! అతడు సజీవంగా ఉన్నకాలంలోనే వ్యత్యాసం, అతని మరణానంతరం అతని కుమారుడైన కన్నమనీడు సైన్యాధిపత్యమిచ్చినా గోసంగి కన్మనీ, మాలకన్నమనీ పల్నాటి వీర చరిత్రలో సంబోధించటం జరిగింది”. [15]

మాల పురుషుడు బేతాళ నాయుడు పేరుతో చేతిరెడ్డి వంశానికి ప్రతీకగా రేచెర్ల గ్రామాన్ని చెర్ల గోత్రంగా చేవిరెడ్డి పేరులోని రెడ్డి అను పదం ఆధారంగా, రెడ్డి భూమి కులమనీ, కూర్మఋషి సంతతివారగుటచే, కూర్మయ్య గురువనీ, చెన్నుని భక్తులగుటచే చెన్నయ్య దైవమనీ నిలిపి, ఈ నాల్గింటినీ కలిపి గోత్రనామాదులుగా, మొదట ప్రతాపరుద్రుడు బ్రహ్మనాయునకు స్థిర పరచటం జరిగింది. ఈ నాల్గు సూత్రాలనే రేచెర్ల గోత్రంలోని మాలలకు కూడా సంక్రమించపజేశాడు బ్రహ్మనాయుడు. ఈ పద్ధతి ఈ నాటికీ కొనసాగుతూవుంది. ఈ విషయాన్ని పండిత ఉమాకాన్త విద్యాశేఖరులవారు, పల్నాటి వీర చరిత్ర ప్రధమ భూమికలో సూచించారు

మహబూబ్‌నగర్ నుండి వనపర్తి వెళ్ళే మార్గంలో మహబూబ్ నగర్‌కు 30 కి.మీ. దూరంలో ఒక గుట్టుమీద కూర్మయ్య (కూర్మమూర్తి) గుడి వుంది. ఈ కూర్మమూర్తికి ప్రతిసంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు తిరుణాళ్ళు (జాతర) జరుపుతారు. యాత్రికులంతా, పసిపాపలు మొదలు పండు ముదుసలుల దాకా, ఎవరికి వారు మెడలో పూల మాల వేసికొని యాత్రకు వెళ్ళాలి. పౌర్ణమి రోజు ‘దాసంగం’ అనే పేరుతో ఆ యాత్రస్థలంలోనే నైవేద్యం వండి, దానిని ముందుగా మాలకు పెట్టి, వారి ఆశీర్వాదం పొందాలి. మాల ధరించటం మాలలకు నైవెద్యం పెట్టటం ఆ జాతరలో విధిగా పాటించిన వారికే ముక్తి లభిస్తుందని గట్టి నమ్మకం. అక్కడికి వెళ్ళే మాలల్లో చాలామంది మాలివీణే ‘కిన్నెర’ మీటుతూ కూర్మయ్యను గానం చేస్తూ వుంటారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లకు సమీపంలోనున్న గంగాపురంలో, మాఘశుద్ధ పాఢ్యమితో మొదలయ్యే చెన్నకేశవస్వామి తిరుణాళ్ళ సందర్భంలోనూ అదే గ్రామంలోనున్న కూర్మయ్య పండుగ రోజు కూడా అదే ఆచారాన్ని పాటిస్తారు.

“మాలవారిలో దాసులు అనే ఒక శాఖ కూడా వుంది. ఈ దాసులు అర్చకులుగా, కులగురువులుగానే కాక, కొందరు సాహిత్య సంగీత నృత్య కళల్లో ఉపాసకులుగా వ్యవహరిస్తారు. అసలు ఆంధ్రలో వీధి

*13. పల్నాటి వీర చరిత్ర – ప్రథమ భూమిక – పండిత ఉమాకాన్త విద్యాశేఖరులు పుట : 36*

*14 పల్నాటి వీరచరిత్ర పుట : 83; 1992*

*15 పల్నాటి వీరచరిత్ర పుట : 87; 1992*

నాటకాలకు ఈ మాలదాసులే ఆద్యులని చెప్పేవారు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ఈ మాలదాసులు ప్రదర్శించిన వీధి నాటకాలు రసభరితాలై చాలా కాలాలపాటు ప్రజారంజకంగా వెలుగొందాయనటంలో సందేహం లేదు. పల్నాటిలో మాచవరం పులికొండ దాసులు వీధి నాటక కళల్లో నిష్ణాతులు.

దాసరయ్య అంటే తాబేలు (కూర్మము) అని అర్థమేకాక, జ్ఞానియనీ, దాన పాత్రుడు అనే అర్థాలు కూడా వున్నాయి. పై విషయాలను పరిశీలిస్తే, మాలలు కూర్మవంశజులనటం నిజమేనని తేలుతుంది.

ఇదంతా పరిశీలన చేస్తే రేచెర్ల గోత్రంలోని వెలమలకూ, మాలలకూ ఉన్న సన్నిహిత సంబంధాన్ని గట్టిగా రుజువు చేయవచ్చు.[16]

ఈ సన్నిహిత సంబంధమే రేచెర్ల గోత్రంలోని వెలమవారి పెండ్లిండ్లలో అదే గోత్రమున్న మాలవారిని చేరదీసి వారి ఆశీర్వాదం పొందటం ఆచారంగా ఈనాటికీ చాలా ప్రాంతాల్లో ప్రస్ఫుటంగా కన్పిస్తూవుంది. తనకు 1వ ప్రతాపరుద్రుడు ద్వారా సంక్రమించిన రేచెర్ల గోత్రం రెడ్డి భూమికులం, కూర్మయ్య గురువు. చెన్నయ్య దైవం అనే వరసక్రమాన్ని మాలలకు యివ్వటమే కాక రాజ్యాంగంలో ఉన్న పదవుల్లో కొందరినీ, వైష్ణ అర్చకులుగా మరికొందరినీ, తన గొప్పను తెలియపరుస్తూ గానం చెయ్యటానికి వీర విద్యావంతులనే పేరుతో కొందరినీ నియమించి జీవన భృతి కల్పించాడు బ్రహ్మనాయుడు. పల్నాటి యుద్ధానంతరం మళ్ళీ జీవనభృతి కరువైన ఈ మాలలు రకరకాలుగా వలసపోయి వారున్న ప్రాంతాల్లో చెన్నకేశవాలయాలు నిర్మించుకుని వైష్ణవార్చకులుగా ఈనాటికీ కొనసాగుతున్నారు. అట్టివారు పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉప్పులూరు గ్రామం చేరారు. తమ పూర్వాశ్రయమైన మహబూబ్‌నగర్ జిల్లా మాధావాని పల్లె, రాయలగండి చేరినవారు, కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని మాలేపాడు చేరినవారు ముఖ్యులు.[17]

రేచెర్ల గోత్రమునకు సంబంధించి కధనం కూడా ప్రచారంలో ఉంది.[18]

పద్మనాయక చరిత్రములోని కథాంశమే నిజమనియు ఈ రేచెర్ల గోత్రం 13వ శతాబ్ది నుండి కాక 12వ శతాబ్దమే బ్రహ్మనాయని ద్వారా సంక్రమించదని చెప్పక తప్పదు.

ఈ విధంగా పల్నాడులో ఆనాడు కొన్ని కులాలతో పాటు మరికొన్ని కొత్త కులాలు కూడా పుట్టినాయనేది సత్యం. కాని కులవ్యవస్థ మాత్రం ఈనాడున్నంత కఠినంగా ఆనాడుండేదికాదు.

మాలకన్నమనీడు వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించినట్లు పల్నాటి వీర చరిత్ర, పల్నాటి వీరోత్సవాలే ఇందుకు ఆధారాలు కార్యమపూడిని శ్లాఘిస్తూ శ్రీనాధ మహాకవి ఈ పద్యం చెప్పాడు.

ఉదా : "వీరులు దివ్యలింగములు, విష్ణువునాయుడు, కల్గిపోతరా
జారయ భైరవుండు (తుహినాద్రి జయంకమ, నిర్మలాంబువై
కేరెడు గంగధారమడు గేమణి కర్మిక యన్ని భంగులం
గారెమ పూడి పట్టణము కాశి సుమీ కనుగొన్న వారికిన్.[19]

16 పల్నాటి వీరచరిత్ర పుట : 86

17 పల్నాటి వీర చరిత్ర పుట : 87

18 చూడు పల్నాటి వీర చరిత్ర పీఠిక పుట : 91

19 పల్నాటి వీరచరిత్ర పీఠిక పుట : 53 :1987

చండాలుడైన కన్నమనీడు బ్రహ్మనాయుడి పుత్రుడుగా భావించబడ్డాడు. దక్షిణ దేశమందు బ్రాహ్మణే తరులైన కొందరు ఆళ్వారులవలె ఇతడు పూజనీయుడుగా వున్నాడు. బ్రహ్మనాయుడి సైన్యంలో అన్ని జాతుల వీరులు వుండేవారు. అందులో పంచములకు గోసంగులని పేరని పండిత ఉమాకాన్త విద్యాశేఖరులు [20] పేర్కొన్నారు.

క్రీ॥శ॥ 1173 సం॥ జరిగిన పల్నాటి యుద్ధ ఆనవాళ్ళు కార్యంపూడి వీరుల గుడి గోసంగి మాలకన్నదాసు వీరభైరవ ఖండం ఇందుకు సజీవ సాక్ష్యం. పల్నాటి వీర చరిత్ర ద్విపద కావ్యంలో శ్రీనాధుడు ఈ విధంగా పేర్కొన్నాడు.

గోసంగి కన్నమ గొలచి యే తేర
ఆందోళికారుఢూడై మోద మంది... [21]
బ్రహ్మనాయుడు మేలుకొనుచు
తిరుమంత్ర పఠనంతో తిరుమణి హత్తి.... [22]
పుట్టెను బ్రహ్మన భూలోకమందు
అతని దాసుడ నౌదును నేను
మాలలకును బుట్టి మాల నై పోక...
పెంపొందు శ్రీ తులసి పెదమాల
వరమున కన్నటి వరపుణ్యసుతుడన్
కన్నమ నా పేరు కమలాక్షి వినవె [23]

**పల్నాటి వీరోత్సవాలు :**

నేటికి కార్యంపూడిలో కార్తీక పౌర్ణమి రోజు ఉదయం నుండి ఉత్నవాలు ప్రారంభమౌతాయి. కారంపూడి వీర విద్యావంతుల పీఠం దీన్నే వీరుల సేవస్థానం అని కూడా అంటారు. "అధిపతి ఉత్సవాలకు ఆహ్వానాలను ఇచ్చి నలు దిక్కులా మాలదాసులను పంపుతారు. ఈ ఉత్సవాల సంరంభం గ్రామ గ్రామానికి చేరుతుంది. అనంతరం ఈ ఉత్సవాలు పదిహేను రోజులకు ఉత్సవాలు కార్తీక అమావాస్యరోజున ప్రారంభమౌతాయి. [24]

ఆ రోజుకు వీరాచారవంతులు కారంపూడి చేరుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారు తమ దైవాలను (అలంకరించిన ఆయుధాలు / వీటినే కొణతాలు అంటారు) తెచ్చి నాగులేటిలో స్నానం చేసి, ఆయుధాలు అలంకరణచేసి ఊరేగించి వీరుల గుడిలో అంకమ్మ, చెన్నకేశవ స్వామి దేవాలయాల్లో ఉ ంచుతారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజుకు ఒక సాంకేతిక నామం ఉంది. రాచగారు, రాయభారం, మందపోరు, కోడిపోరు, కల్లిపాడు, సంఘటనల చరిత్రలను మాల పంచలు, మాలదాసులు, వీరవిద్యావంతులు రాత్రి, పగలు గానం చేస్తూ ఉంటారు. వీరగాథలతో కారంపూడి మారుమ్రోగుతుంది.

20 పల్నాటి వీరచరిత్ర పీఠికలో పుట :71 ; 1987)

21 ద్విపద 1050 : పుట : 108

22ద్విపద 1180 : పుట : 107

23 ద్విపద 390 : పుట : 258

*24 ఆదివారం ఆంధ్రజ్యోతి కవర్ స్టోరీ : 21 డిశంబర్ - 2008*

ప్రతిరోజూ కొణతాల ఊరేగింపులు కత్తి సేవలు జరుగుతూ ఉంటాయి. "గోసంగి మాల కన్నదాసు" బ్రహ్మనాయిన కొణతానికి ప్రత్యేక సేవలు చేస్తారు. కన్నమదాసు వారసులు మాలలు వీరుగుడి దగ్గరకు కత్తులు కటార్లు బయటకు తీసి పూజలుచేసి యుద్ధ ఆవాహనం చేస్తారు. కత్తి సేవలో కత్తులతో ఛాతిపై కొట్టుకోవడం వంటి దృశ్యాలుంటాయి.

వివిధ బ్రాహ్మణేతర కులాలవారికి చెందిన ఈ వీర విద్యావంతుల సంస్కృతిలో పీఠాధిపతి మాత్రం బ్రాహ్మణ కులానికి చెందినవాడు. పల్నాటి చరిత్ర వీరగాథలను 800 సం॥ గానాభినయం చేస్తుండడం విశేషం. వీరత్వానికి భూమికగా నిల్చిన యుద్ధభూమి, వీరుల గుడి, అంకాళమ్మ, చెన్నకేశవ దేవాలయం లాంటి పలు చారిత్రక, సాంస్కృతిక విశేషాలు నేటికీ సజీవ సాక్షులుగా నిలుస్తాయి.

కారంపూడి గురుపీఠంలో మాలల వారసులు వీరవిద్యావంతులు గురుపీఠానికి అధిపతులుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఈ గురుపీఠానికి "పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ" 9 సం॥ తండ్రి విజయకుమార్ (2010) సంప్రదాయ బద్ధంగా కొనసాగుతున్నారు కారంపూడిలో పిడుగు వంశం వారితో వీరాచార పీఠం ఏర్పాటుచేశారు. బ్రహ్మనాయుడు తరఫున పోరాడిన అమరులైన 66 మంది వీరనాయకులకు గుర్తుగా గుళ్ళను ఏర్పాటుచేసి ప్రతి ఏటా కార్తీక బహుళ అమావాస్య నుంచి 5 రోజులపాటు వీరుల ఉత్సవాలు నిర్వహిస్తారు.

వీర విద్యావంతులు మౌఖికంగా గానం చేసే కథే ఆధికారికమైనది. దాన్ని 30 రాత్రులు గానంచేసే విద్యావంతులు పదికులాల్లో ఉన్నారు" వీరిలో మాలదాసులది ప్రత్యేకం. మహాభారతం రామాయణం కావ్యాల తరువాత అంతటి విస్తృతి గలది ఈ వీర గాథ మాత్రమేనని ఉమాకాన్త విద్యా శేఖరులు, తంగిరాల వెంకట సుబ్బారావు వంటి పండితులు అభిప్రాయపడ్డారు.[25]

**పల్నాటి చరిత్రను అధ్యయనం చేసిన పండితులు**

17వ శతాబ్ది మధ్యభాగంలో జీవించిన వీరభద్రకవి పల్నాటి యుద్ధ చరిత్రను కావ్యంగా రాశారు. సి.పి.బ్రౌన్ వీరుల గాథను తాళపత్రరూపంలో కొంత సేకరించారు. శ్రీనాథ విరచిత పల్నాటి చరిత్రను అక్కిరాజు ఉమాకాంతం 1911 లో ప్రచురించారు. ఆ తర్వాత 1961లో పింగళి లక్ష్మీకాంతం శ్రీనాథ కావ్యమూలంగా పల్నాటి చరిత్ర ద్విపదను వెలువరించారు.

పిడుగురాళ్ళ సమీపంలోని జానపాడుకు చెందిన అలిశెట్టి గాలెయ్యతో 30 రాత్రులు పల్నాటి కథలు పాడించుకుని దాన్ని తెలుగు నుంచి ఇంగ్లీషులోకి జి.హెచ్. రొఘెయిర్ అనువాదించాడు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయ ఆచార్యుడైన వెల్చేరు నారాయణరావు ఆయనకు కొంత మేర సహకరించారు. నాగార్జునుడి నుంచి నాగార్జునసాగర్ దాకా పల్నాడుకు ఎంతో చరిత్ర ఉన్నప్పటికీ పల్నాటి యుద్ధంలోనే పల్నాటి ప్రజలు తమను తాము ఎక్కువ గుర్తించుకుంటారని రొఘెయిర్ ఆ పుస్తకంలో పేర్కొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పబ్లికేషన్స్ దాన్ని 1981 'ది ఎపిక్ ఆఫ్ పల్నాడు' అనే పేరుతో ప్రచురించింది. 1879 సం॥లోనే రాబర్ట్ సెవెల్ పల్నాటి చరిత్రను క్లుప్తంగా ఆంగ్ల అనువాదంలో పుస్తకంగా వెలువరించారు.

---

*25. చూడు సాక్షి 28-09-2010)*

పల్నాటి వీరోత్సవాలు నిర్వహణలో ప్రధాన భూమిక వహించేది మాలలు. మాలల్లో నాలుగు శాఖలు 42 మాలల అనుబంధ ఉపకులాలు పాల్గొంటాయి. భారతదేశ చరిత్ర నేపధ్యానికి పల్నాటి వీరుల చరిత్ర భక్తి కీరిటం.[26]

**బ్రహ్మ సమాజం - సంఘ సంస్కరణోద్యమం**

భారతదేశంలో అలముకున్న దురాచారాలను పోగొట్టాలని రాజారామోహనరాయ్ బ్రహ్మసమాజాన్ని స్థాపించి బ్రహ్మ సమాజ ఆశయాలను దేశమంతా ప్రచారానికి పూనుకున్నాడు. ఆయన అడుగుజాడలలో కేశవచంద్రసేన్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్‌లు యువతను చైతన్యపరచి రాజారామోహన్‌రాయ్ ఆశయాలను దేశమంతటా ప్రచారం చేశారు.

బ్రహ్మ సమాజానికి ఆకర్షితుడైన స్త్రీ జనోద్ధారకుడు కందుకూరి వీరేశలింగం పంతులు (1848–1919) యువతను జాగృతం చేసి ఈ సంస్కరణలు ఆంధ్ర దేశంలోని యువకులకు ప్రబోధించి చైతన్య పరిచారు. ప్రధానంగా కాకినాడ పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి వెంకటరత్నం నాయుడు బోధనలతో తన శిష్యులు ఎంతో మంది బ్రహ్మ సమాజోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు.

పందొమ్మిదో శతాబ్దంలో బ్రహ్మ సమాజంలాంటి సంస్కరణ ఉద్యమ ప్రభావం కవులు రచయితల పై బలమైన ముద్ర వేసింది బాల్య వివాహాల బహిష్కరణ, వితంతు వివాహాల పునరుద్దరణ, స్త్రీ విద్య, సాంఘిక దురాచారాలు మొదలైన సంస్కరణలు బెంగాల్ బ్రహ్మ సమాజం ఉద్యమం నుండి గ్రహించి వీరేశలింగం పంతులుగారు ఆంధ్రదేశం అంతటా వ్యాపింపజేశారు.

కందుకూరి, చిలకమర్తి, రఘుపతి వెంకటరత్నం వంటి వారి ప్రభావం భావకవులు కావ్యాలపై పడింది. అదే విధంగా బెంగాలీ సాహిత్యం. బకింగ్ చంద్ర చట్టర్జీ, రవీంద్రనాధ్ ఠాకూర్ రచనల ప్రభావం అద్వైత – విశిష్టాద్వైత భక్తి భావం యొక్క ప్రభావం కూడా భావకవులలో ఒక శాఖకు చెందిన కవులపై మార్మిక కవులపై చెక్కినట్లు కన్పిస్తుంది. బ్రహ్మ సమాజం క్రీ॥శ॥ 1870 నుండి 1935 వరకు ఆంధ్రదేశంలో బాగా ప్రచారంలో ఉంది. రాజమండ్రి కాకినాడ ముఖ్య కేంద్రాలుగా ఈ ఉద్యమం మంచి ప్రచార స్థాయికి చేరుకున్నాయి.

బ్రహ్మ సమాజం మత సంస్కరణోద్యమం. ఈ ఉద్యమం మతం ద్వారా వ్యాపించే అనేక దురాబారాలను సంస్కరించు కోవడానికి తీవ్ర ప్రయత్నం చేసింది.

1) మానవతావాదం, 2) వర్ణభేద నిరసనం, 3) విగ్రహారాధన ఖండన, 4) దురాచార నిర్మూలనం ఈ నాల్గింటిని లక్ష్యాలుగా చేసుకొని బ్రహ్మసమాజం ముందుకు సాగింది.

మానవునిలోని మానవత్వానికి ప్రతీక ప్రేమ. జాతి,మత, వర్గ, వర్ణ కులాతీతమైన భావనలతో తోటి మనిషిలో దైవతాన్ని గుర్తించగల్గుటకు యీ ప్రేమకు పరాకాష్టగా భావించారు.[27] అదే సమయంలో ముద్రణ యంత్రాంగాలు అందుబాటులోకి రావడంతో పత్రికల ద్వారా ప్రచారానికి పునుకొన్నారు.

*26 చూడు : ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆదివారం అనుబంధం కవర్ స్టోరీ : 21-12-2011 : బి చంద్రశేఖర్)*

*27 బ్రహ్మ సమాజ సాహిత్యం ఒక పరిశీలన : పుట ॥అ. 1988*

వీరేశలింగం పంతులుగారు క్రీ॥శ॥ 1874 సం॥ అక్టోబర్‌లో వివేకవర్ధిని పత్రిక ప్రారంభించారు. సంఘ సంస్కరణ దురాచార నిరసనం వంటి విషయాలు ఈ పత్రికల్లో చర్చించబడ్డాయి.

"సత్య సంవర్ధన", 'ఈశ్వరవాది' సత్యవాదిని, ధర్మసాధని, ధర్మజ్యోతి ప్రార్థనా సమాజంతరుపున వివిధ స్థలల్లో నుండి వెలువడిన పత్రిక 'మానవసేవ' పత్రిక ప్రార్థనా సమాజం తరపున ప్రచురింపబడక పోయినా బ్రహ్మధర్మ విషయాలను ఎక్కువ ప్రాముఖ్యతయిచ్చింది.

[28]ఆనాడు వెలువడిన ఈ పత్రికల్లో సంఘు సంస్కరణ భాగంగా వచ్చినా హిందూ ధర్మాన్ని వర్ణధర్మాన్ని సమర్థిస్తూ వచ్చిన పత్రిక లేకపోలేదు.

ఈ క్రమంలో 1917సం॥ సంఘు సంస్కరణలో భాగంగా (హరజనులకు) దళితులను చైతన్య పరుస్తూ "దీనబంధు" పత్రికను మచీలిపట్నం నుంచి వేమూరి రాంజీ పంతులుగారు (1817) సాహసం చేసి నడిపారు. వేమూరి రాంజీ పంతులు హరిజన వసతి గృహలల్లో ఉన్న విద్యార్థుల 'దీనబంధు' స్ఫూర్తినిచ్చి చైతన్యం వైపుకు నడిపించింది. భాగ్యరెడ్డి వర్మ (హైదరాబాద్) నడిపిన పత్రిక "ది పంచమ" ఆంగ్లపత్రిక (1918 డిశంబరు 31) మరియు భాగ్యనగరి 1931 జనవరి పత్రికలు తెలంగాణ ప్రాంత దళితులను చైతన్య పరిచాయి. ఉంద్రు సుబ్బారావు స్థాపించిన "హరిజన" (1933) కు సమధర్మన్న నడిపిన 'జయభేరి' (1937) వంటి పత్రికలు దళితులను సాంఘిక దురాచారాలను (కులనిర్మూలన) రూపుమాపుటకు కృషిచేశాయి.[29] సంస్కరణోద్యమం ద్వారా దళితులే స్వయంగా ఉద్యమాలు చేపట్టారు తమ జాతిని సంస్కారించుకోవడానికి ఈ ఉద్యమాలు దిశానిర్దేశం చేశాయి.

## 2.3 మాలదాసరి - నామ కరణం :

**మాలదాసరి పుట్టుక :** 'దాస' శబ్దం సేవక వృత్తిని తెలుపుతుంది. దాసుడు, కింకరుడు సమానార్థక పదాలు. దాసత్వం, కైంకర్యం సేవను తెలిపే మాటలు. దేవుని ఎదుట మానవులందరూ సేవకులే. అన్న భావంతో దాసు, 'దాస' అనే మాటలేర్పడ్డాయి. దాసుడు తత్సమం. 'దాసు' దాని సంక్షిప్తరూపం మతుబర్థంలో 'అరి' ప్రత్యమం చేరిన రూపం 'దాసరి' (పూజారిలాగా) కులాన్ని సూచించే విధంగా మాలదాసరి అనేపద బంధం ఏర్పడింది. గడగా దాసరులు, పూసదాసరులు, చెంచు దాసరులు మొదలైన పేర్లతో చాలా కులాలలో (జానపద విజ్ఞానం పుట: 2004) ఉన్నారు. భగవంతునికి మాలా కైంకర్యం పూమాలలను కట్టం) చేసినందున 'మాలలయ్యారన్నది మరొక వాదం' 'దాసరి' అన్నమాట విష్ణు సేవకుణ్ణి (లేదా) విష్ణు భక్తుణ్ణి (వైష్ణవుని) సూచించేదిగా రూఢికెక్కింది.

## 2.4 మాలదాసరి శాసన ప్రయోగం :

దాసు : Dasu masc. nom. Sg. (A112.12:972) సేవకుడు మొదలైనవి. A man belonging to a class of vaisnava mendicants a var. of the classical form dasari and is traceable to skt. dasah slave; servant.[30]

*28. బ్రహ్మసమాజ సాహిత్యం –ఒక పరిశీలన :పుట:19:1988)*

*29* చూడు: దళిత పత్రికలు పరిశీలన: పుట 70

*30 ప్రాచీనాంధ్ర శాసనాలు క్రీ.శ. 1100 వరకు పుట : 345).*

అయ్యవారు : గౌరవార్థకాలుగా - లు, - రు - వారు - అయ్యవారుగారు - గారలు మొదలైనవి ఈ యుగంలో కన్పిస్తాయి. ఉదా : గురువు-లు (నెల్లూరు N12 13,12,1613

దాసరినాయని-వారు ( S117 557.4-5, 1636)

శ్రీరంగ రాజయదేవ మహారాజులయ్యవారి (S117 564.4,1667)

మొదలైన రూపాలు శాసన భాషలో కన్పిస్తున్నాయి.

**నంబివారు :** జియ్యరువారు : పూజ్యార్థంలో కూడా బహువచన ప్రత్యయం కన్పిస్తోంది - గారు.

**ఉదా :** నంబిగారు, భానుపద్రాయనిగారు, జియ్యరువారు, జక్కిరెడ్డివారు మొదలైన రూపాలు

రు-లు గౌరవార్థంలో బహువచన ప్రత్యయాలు ప్రయోగించారు. శాసనభాషా పరిణామంలో దాసుడు, నంబిగారు, జియ్యరుగారు మొదలైన శాసన భాషా రూపాలు కన్పిస్తున్నాయి. కీ.శ. 1600-1899 మధ్య ప్రయోగించిన శాసనభాషలోని పేర్లను పరిశీలిస్తే వైష్ణవ మతపరమైన భాషా పదాలు కన్పిస్తాయి. క్రీ.శ. 1100 కాలంలోనే దాసర్ల అయ్యవార్ల, జియ్యర్ల సంస్కృతి ఉన్నట్లు శాసన భాష ద్వారా తెలుస్తోంది.[31]

మాల దాసరి, మాలదాసు, హరిదాసులు, నిత్యవైష్ణవులు, శ్రీవైష్ణవులు, మిథల్ అయ్యవార్లు. అనే పేర్లతో మాలదాసర్లను ఆంధ్రదేశంలో పిలిస్తే హోలియదాసరి, నంబిదాసరి, నంబిగారు, జియ్యంగార్లు పేర్లతో వైష్ణవ (దళితులను) దాసులను కర్నాటక, తమిళ ప్రాంతాలలో పిలిచే సంప్రదాయం లేకపోలేదు. శాసనభాషలో ఉన్న భాషా పదాలు మాలదాసరులకు ఆపాదించడం ముఖ్య ఉద్దేశ్యం కాదు కానీ ఆనాటికే వైష్ణవ సంబంధమైన పేర్లతో నంబిగారు, జియ్యంగారు, అయ్యవార్లు మొదలగు పదాలు శాసనాలలో వాడరని చెప్పడం నా భావన. మాలదాసరుల సంప్రదాయానికి తమిళ వైష్ణవ సంప్రదాయానికి పోలికలున్నాయి. నెల్లూరు ప్రాంతవాసులు మాలదాసులను అయ్యవార్లుగాను, గోదావరి ఖని ప్రాంతంలో ఉన్న మాలదాసర్లను మిథల అయ్యార్లు, జియ్యంర్లు గాను, కోస్తా ప్రాంతంలో దాసు/దాసరి అని పిలిచే సంప్రదాయం నేటికీ ఉంది. దళిత నంబిదాసర్లు తమిళ దేవాలయంలో పూలమాలలు కట్టుతారు. ఈ సంప్రదాయం నేటికీ ఉంది.[32] అని సదస్సులో వెంకటయ్య పేర్కొన్నారు.

## 2.5 మాల దాసరి - శాబ్దార్థం :

నిఘంటువులో ఇచ్చిన అర్థాలు ఇలా ఉన్నాయి.

మాల : ఉభ. వై.వి. చండాలుడు. సం.ఆ. స్త్రీ 1. పూదండ 2. పిక్క అ.పుం.మాల. చండాల జాతి విశేషము పుం.న. దిబ్బ.

మాలండు : వై.వి. మాలనాడు, చండాలుడు మాలనిరాక

మాలకరి : మాలాకారుడు

మాలిక : సం. వి. ఆ. స్త్రీ 1. పూమాలే 2. మెడcబెట్టుకొనుదురీత

మాలికుండు: సం. వి. అ. పుం. మాలాకారుడు, మాలెత ధ్వవి మాల + ఎత మాలది చండాలస్త్రీ విజ్ఞా [33]

'దాశర్థుండు: సం.వి. అ.పుం. హరి, వెన్నుండు దాసరయ్య వై.వి. (దాసరి + అయ్య) తాంబేలు.

---

*31 శాసనభాషా పరిణామం (క్రీ.శ. 1600-1899 పు. 185)*

32 oct. 27-28-2011 History of Mala Dasari)

*33 శబ్దరత్నాకరము : పుట : 460, 461, 729)*

'దాసరి : వై.వి. విష్ణుసేవకుడైన శూద్రుఁడు

దాసరిగాడు : ద్వ.వి. (దాసరి + కాఁడు) తాఁబేలు

దాసుఁడు : సం.వి. అ. పు 1. వెలకుఁగొన్న పనివాడు 2. శూద్రుడు, 3. జ్ఞాని చేపలఁబట్టువాడు ఈ యుద్ధ మునునికి శకారోపథమగు

దాసేయుడు : పనివాడు వీణ దాసికి పుట్టినవాడు

దాస్యము : పనిసేవ

దాహరి : వై.వి. దాసరి యొక్క రూపాంతరము.[34]

## 2.6 మాల దాసరి - ఉనికి ప్రమాణాలు

మనిషి గురించి అతని అనుభవంలోని సమస్త వస్తు విషయ జాలాన్ని గురించి తెలియజేసేదే సంస్కృతి. ఆ సంస్కృతిని అధ్యయనం చేసేముందు ఆ జాతి యొక్క ఉనికి ప్రమాణాలను గుర్తించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉంది.

మాల దాసరుల సాంఘిక ఆచారాలను జీవన విధానాన్ని పరిశీలిస్తే ఆ జాతి యొక్క విజ్ఞానం బయలు పడుతుంది. మన దేశంలో భిన్న మతాలు, కులాలు వివిధ సంస్కృతులకు చెందినవారు నివశిస్తున్నారు. (A.P Status of the Caste in 1931 census As Depressed clasess in eight Districts including East Godavari& West Godavari District" (Enc of S.C. in India Vol - 1 page No. 445). ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1931 సం॥లో మాలదాసరులను షెడ్యూల్డ్ కులాల (పీడిత కులాల) జాబితాలో గుర్తించింది. ప్రస్తుతం 61 షెడ్యూల్డుకులాలలో ఒక ఉపకులం మాలదాసరి / మాల దాసులు, మిథల్ అయ్యవార్లు హరిదాసులు, నిత్య వైష్ణవులు, శ్రీవైష్ణవులు, జియ్యర్లుగా దాసర్ల ప్రభుత్వ జాబితాలో లేదు. అని ఆంధ్రదేశాన ప్రభుత్వ షెడ్యూల్డ్ గుర్తించింది. తమిళనాడు, కర్ణాటకలో కూడా మాలదాసర్లు ఉన్నారు. తమిళనాడులో నంబిదాసరికి, కర్ణాటకలో హోల దాసరికి కొంత సరూప్యత ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని చోట్ల పిలుస్తారు. ఈ మాలదాసరులల్లో వైష్ణవ సంప్రదాయం ఉండడంతో ఈ పేర్లు వ్యవహారంలో రూఢి అయినాయి.

## Ethnic Identity and Origin

The Mala Dasaris and Mal Sasus are not much a ware about their origing Hassam (1920) records them as an Endogamous division of the Mala Caste According to thurston (1909) the section of those Malas who lead their Lives by religious mendicancy are known as Dasari and Dasu. These names Seem to have their derivation from the services rendered by them to god. There would be one Dasari or a Nambi for every three or four villages. The Dasaris are said to have been endowed, with badges of office by the god chennudu on the conquest of vijaya nagar.

This happened when there was great rivalry between savites and vaishnavites sometime during the 8th and 11th centuries A man called Kurumayya was able with the help of god chennudu to suppress the saivites. Because of his personal achievement. Kurumayya became the guru of Malas.[35]

---

*34 శబ్దరత్నాకరం : పుటలు*

*35 (Encyclopaedi of scheduled castes in India Page No. 446)*

### Synongms, surnames Titels, etc Record

Mala Dasari and Mala Dasu are the Regional names in Andhra pradesh while the name mala Dasari is perualent in Telagama districts. its counter part found in the Audhra region is referred to as mala Dasu the Mala Dasari are also called mala Ayyorlu meaning "guru" or spiritual guide of the malas Dasari and Dasu are used as titles by the caste people.

1961 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మాలదాసరి / మాలదాసు జాబితా

| కులం | మొత్తం | | | గ్రామీణం | | పట్టణం | |
|---|---|---|---|---|---|---|---|
| | వ్యక్తులు | పురుషులు | స్త్రీలు | పురుషులు | స్త్రీలు | పురుషులు | స్త్రీలు |
| | (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. మాలాదాసు.. | 26,834 | 13,241 | 13,593 | 11,947 | 11,820 | 1,294 | 1,773 |
| 2. మాలదాసరి.. | 7,493 | 3,849 | 3,644 | 3,353 | 3,202 | 496 | 442 |
| మొత్తం | 34,327 | 17,090 | 17,237 | 15,300 | 15,022 | 1,790 | 2,215 |

| జిల్లాలవారిగా: | | | | | వ్యక్తులు | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|---|---|---|---|
| తూర్పుగోదావరి | .... | .... | .... | ...... | 1,777 | 839 | 938 |
| పశ్చిమగోదావరి | .... | .... | .... | .... | 2,732 | 1,285 | 1,447 [36] |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన షెడ్యూల్డు కులాల జాబితా ప్రకారం substituted with effect from 27-07-1977 through G.O. M/s No. 838 G.A. Services - D, Department Dated 15.12.1977 scheduled Castes Detinition 28 of Rule 2. As for the constitution Scheduled caste orders (Second Amendment) Act 2002 Act No. 61 of 2002. 61 కులాల జాబితాలో ఒక ఉపకులానికి చెందినవారు మాలదాసరి / మాలదాసు. నెం. 36,37లు రెండు కులాలుగా నమోదు అయిన వీరి సంస్కృతి సంప్రదాయం ఒకటే మాలదాసు / దాసరి భాష ఉచ్ఛారణలో బేధాలుగా గుర్తించాలి.

List of Scheduled Caste - Schedule - I

| | | | |
|---|---|---|---|
| 27 Holeya Dasri | – | కో. తె. రా / క | కోస్తా |
| 35 Mala, MalaAyawaru | – | కో. / త | తెలంగాణ |
| 36 Mala Dasari | – | కో. తె. రా / క. త. మ. | రాయలసీమ |
| 37 Mal Dasu | – | కో. తె. రా / క.త.మ. | కర్నాటక |
| 49 Mita Ayyalvar | – | కో. తె. రా / క.త.మ. [37] | తమిళనాడు |

పైన పేర్కొనబడిన ఐదు ఉపకులాలవారు వైష్ణవ సంప్రదాయకులు, వీరు ఒకే కొవ (శాఖ)కు చెందినవారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలో జీవనం సాగిస్తున్నారు. పలు ప్రాంతాలలో పలు పేరులతో పిలుస్తారు. వీరంతా మాలకుల ఆశ్రయ / అనుబంధ కులాలు. వీరంతా మాలపల్లెలోనే ఉంటూ మాలలకు కుల బ్రాహ్మణులుగా వ్యవహరిస్తూ ఉంటారు.

---

*36. Censes of India 1961, Vol. II A.P, Part V-B(10)]*

*37 APPSC సమాచార సంచిక పు.:32 2008)*

## 2.7 మాల దాసరులు లక్షణాలు

మాలదాసరులు తిరుమంత్రోపాసన చేస్తారు. తిరునామాన్ని ధరిస్తారు. గురువును ఆశ్రయిస్తారు. గురువు వారి భుజాల మీద విష్ణు చిహ్నాలైన శంఖ చంక్రాల గుర్తులను ముద్రిస్తారు. వీరిది వైష్ణవాచారం. ధనుర్మాస క్రమాన్ని నిర్వహిస్తారు. బ్రాహ్మీ ముహూర్తంలో లేచి, నిత్యానుష్ఠానం నిర్వహించి, అక్షయపాత్రను తల మీద ధరించి, రాగతాళయుక్తంగా విష్ణు సంకీర్తనచేస్తూ భిక్షాన్ని స్వీకరిస్తారు. మిగిలిన నెలలలో గురలడకంబాన్ని చేత పట్టుకొని సాయం సమయాలలో సంకీర్తన చేస్తూ మంగళాలను బుష్ట శక్తులను నశింపజేస్తారు.

ధనుర్మాసంలో ప్రతి ఉదయం 'ఆండాళ్–రచించిన' తిరుప్పావు అనే దివ్య ప్రబంధాన్ని గానం చేస్తారు. చెన్నకేశ సుప్రభాతం చదువుతారు. పసుపు రంగు వస్త్రాలను ధరిస్తారు.

స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, తులసి దళాలతో పూజిస్తారు. ధనుర్మాసవ్రతాన్ని నిర్వహించే సమయంలో మాలదాసరులను 'హరిదాసులని' కూడా పిలుస్తారు. మాలదాసరులు మాలలకు తమ కులస్థులందరికీ పురోహితులుగా పనిచేస్తారు. శిశువు పుట్టినప్పుడు చేయవలసిన జాతకర్మ, నామకరణం, వివాహం మరణం మొదలైనవి అన్ని సందర్భాలలోను సంప్రదాయబద్ధంగా శాస్త్ర విధిననుసరించి ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తారు. పంచాంగం ప్రకారం ముహూర్తాలను కూడా నిర్ణయిస్తారు. ఈ విధంగా కూడా మాలదాసరులు పౌరోహిత్యం చేస్తారు.

## 2.8 ఇంటి పేర్లు :

మాలదాసరుల ఇంటి పేర్లులను పరిశీలిస్తే వైష్ణవ మత సంప్రదాయాన్ని సూచిస్తాయి. స్త్రీల పురుషుల పేర్లుకూడా వైష్ణవ మత సంప్రదాయానికి అద్దంపడతాయి. తమిళ వైష్ణవ సాహిత్య (లేదా) ఆళ్వారుల చారిత్రక అంశాలను పరిశీలిస్తే తమిళ ఆళ్వారుల ఆచార సంప్రదాయాలలో దాసర్ల పేరులు మనకు దర్శన మిస్తాయి. దాసర్ల జీవన విధానం చారిత్రక మూలాలలోకి వెళ్ళితే తమిళ దేశం నుండి వలస వచ్చినట్లుగా తెలుస్తోంది. "మా పూర్వీకుల సంప్రదాయం అచ్చమైన వైష్ణ ఆచారంతో ఉండేవారని తమిళ నుండి వలస వచ్చిన వారే అని 'నంబూరి పరిపూర్ణ' అభిప్రాయపడ్డారు. మాలదాసర్ల ఇంటి పేర్లలను పరిశీలిస్తే తమిళ సాంప్రదాయికంగా ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| తిరువీధుల | కారెంపూడి | దాసోహం | వీధి |
| వైరాగ్యం | గంటా | పరాంకుశ | అభిమళ్ళ |
| పొలుకొండ | బూతూరి | ఈద | భట్టు |
| నందమూరి | ఉర్ల | జట్టి | బెల్లపు |
| ఏలూరి | కోరం | దాస్యం | పమ్మి |
| గోసంగి | చంద్రు | తాళ్ళూరి | గుజ్జు |
| వీరణాల | మంగం | బొంతు | గెడ్డం |
| ఉన్నమట్ల | బండారు | తిరునగరి | పర్మాబత్తుల |
| భూషి | శెట్టే భక్తుల | దాసరి | గుమ్మడి |

| | | | |
|---|---|---|---|
| దేశాబత్తుల | పూతూరి | నంబూరి | పచ్చా |
| పాలంకి | చిరుమావిళ్ళ | గుజ్జు | దేవ |
| తోట | వేముల | కోక్కిరి | శ్రీకాళహస్తి |
| దొండపాటి | కేశపట్టుపు | నైనాల | కౌణతం |
| అర్థాల | యడ్ల | మొట్టాడి | గొట్లపల్లి |
| | | | తిరుక్కోళ్ళూరు |
| | | | వకుళాభరణం |

ఈ ఇంటి పేర్ల ఉభయ గోదావరి జిల్లాలో మాలదాసర్లకు ఉన్నాయి. ఈ ఇంటిపేర్లతో మాలదాసర్లు ఆంధ్రదేశ మంతా కన్పిస్తున్నారు.

చంద్రు, ఘట్టు, జట్టి, కారెంపూడి, గోసంగి, వీరణాల, కోరం, గుజ్జు, కోటూరి, నైనాల దేశాబత్తుల, కౌణతం మొదలైన ఇంటి పేర్లను బట్టి కారెంపూడి యుద్ధక్షేత్రంలో యుద్ధంలో పాల్గొన్న కుటుంబాల పేర్లుగా దర్శనమిస్తాయి.

తిరువీధుల, వీధి, పమ్మి, అభిమాళ్ళ, దాస్యం, దాసోహం, వైరాగ్యం, పరాంకుశ, దాసరి, తిరుక్కోళ్ళూరు. తిరునగరి మొదలైన యింటి పేర్లు వైష్ణవ సంప్రదాయాన్ని తెలియపరుస్తాయి. వ్యక్తుల పేర్లు కూడా దాసరుల వైష్ణవ సంప్రదాయాన్ని తెలియపరుస్తాయి.

**పురుషుల పేర్లు:**

యతిరాజులు, రామానుజాచార్యులు, రంగదాసు, కృష్ణదాసు, ఉడయవర్లు, కేశవదాసు, దేవదాసు, రామదాసు, విష్ణుదాసు రోహిణిదాసు, నరసింహదాసు, పెరుమాళ్ళదాసు, కృష్ణామాచార్యులు, శేషాచలం, చక్రదాసు, మొదలైన పేర్లు కల్గి ఉంటారు.

**స్త్రీల పేర్లు:**

రామానుజమ్మ, అండాల్, మంగాయామ్మ, వెంకటలక్ష్మీ, వేంకటనర్సమ్మ, మొదలైన పేర్లుంటాయి. స్త్రీ పురుషుల పేర్లుకూడా వైష్ణవ మత సంబంధంగా ఉంటాయి. ఈ సంప్రదాయం దాసర్లలో నేటికీ కొనసాగుతుంది. వందవాసి, తిరుక్కోళ్ళూరు. శ్రీ పెరుంబూదూర్, నంబూరి, తిరునగరి, పచ్చా, బిరుమావిళ్ళ మొదలైన యింటి పేర్లు తమిళ దేశ ఊళ్ళు పేరును సూచిస్తాయి. తమిళ పేర్లు కొన్ని రూపాంతరం చెంది తెలుగు ఊళ్ళో పేర్లువలె స్థిరపడి నట్లు కనిస్తోంది. మాలదాసరులు మాలకులస్తులకి అనుబంధ ఆశ్రయకులంగా మొదటి నుండి వస్తూనే ఉన్నారు. మాలపల్లెల్లోనే ఉంటూ మాలలకు పౌరోహిత్యం నిర్వహిస్తారు. మొదటి నుండి దాసర్లుకు మాలలతోనే అనుబంధం. మాలదాసరులకు అకస్మాతుగా వైష్ణవ సంప్రదాయం వచ్చింది కాదు. సంఘ సంస్కరణలో భాగంగా వచ్చి ఉంటుంది. మాలదాసర్లు వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించినా సమాజానికి దూరంగా నెట్టివేయబడ్డారు.

వైష్ణవంను పల్నాటి సామ్రాజ్య అధిపతి బ్రహ్మనాయుడు మరియు సర్వసైన్యాధికారి మాలకన్నమనీడు వైష్ణవ సంప్రదాయన్ని విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. వీరంతా తమిళ ప్రాంతం నుండి వచ్చి స్థిరపడినట్లు చరిత్రకారాలు అభిప్రాయ పడ్డారు. తమిళ ప్రాంతం నుండి వచ్చిన మాలలంతా పల్నాటి యుద్దంలో పాల్గొని విజయం

సాధించిన ఆనంతరం వైష్ణవాన్ని మాలలకు యిచ్చి మాలదాసులగా నియమించినట్లు గంథం నాగేశ్వరరావు పేర్కొన్నారు.[38] ఆ కుటుంబాలు మాలపల్లెలో దేవాలయ పూజార్లుగా ఉన్నారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటికి చిన్నకేశవదేవాలయంలో పూజార్లుగా ఉన్నారు. తమిళ ప్రాంతం నుండి వచ్చి స్థిరపడిన మాలల్లో ఒక శాఖ ఆరెమాల/(అరవము) కూడా కన్పిస్తోంది.

**జన్మతః వైష్ణవ భక్తులు :**

మాలదాసర్లు ఎనిమిది వందల యేండ్లుగా వైష్ణవ సేవలో తరిస్తున్నారు. ప్రధాన జీవన స్రవంతిలో గుర్తింపులభించకపోవడం దురదృష్టకరం. వైదిక ఛాందసపు వలలో చిక్కుకుని మానవ సంబంధాలు తుంగలోత్రొక్కి స్వార్థచింతనతో వ్యవహారించడం ఆధునిక ప్రపంచలోనూ దర్శనం ఇస్తుంది. హిందువులు అంటే ఎవరు? (దళిత) హిందువులకు ప్రధాన స్రప్రవంతి దేవాలయలల్లో ఎటువంటి ప్రధాన్యత ఇస్తున్నారు? అనే సందేహాలు రాక మానవు.

దళితులు హిందువే అయినా ఛాందసవాదులు దళితులను హిందువులుగా గుర్తించకపోవడం దురదృష్టకరం మాలదాసరులు వైష్ణవ సాంప్రదాయికులు అయినా అస్పృశ్యులుగా చూడబడుతున్నారు.

చిరతనూరు దేవాలయ ప్రవేశ సంఘటన దక్షిణభారత దేశంలో సంచలనం సృష్టించింది. 17-11-1925 (చూడ: ఆంధ్ర పత్రిక) సం॥ చిరతనూరు దేవాలయంలో యతి రాజు దాసు (పంచముదు/ మాలదాసు) తమిళనాడులో 'నంబిదాసరి' అంటారు అతడు దేవాలయంలో ప్రవేశించినందుకు దేవాలయం అపవిత్రం అయిందని ఆరోపించి కేసు పెట్టి శిక్ష విందాచారు యతిరాజు దాసు కేసును మద్రాసు హైకోర్టులో చక్రవర్తుల రంగ చార్యులు యతిరాజు పక్షాన వాదించి విజయం సాధించి యతిరాజులభక్తి భావం ప్రపంచానికి చాటి భక్తి భావనలో దురాచారాన్ని అంటకట్టిన ఛాందసవాదులకు ఆత్మ పరిశీలన చేసుకొనేలా చేశారు. ఇటువంటి ఎన్నో సాంఘిక దురాచారాలను ఆంగ్లేయులు చాలా విచారకరంగా (వింతగా) పరిగణించేవారు. భారతీయ హిందూ సమాజంలో ఎదుర్కొంటున్న అంటరానితనాన్ని చూసి ఆంగ్లేయులు దళితులను దగ్గరకు చేర్చుకున్నారు. మనవత్వం, సోదరభావం, సహాయతత్వాలతో దళితులపట్ల ప్రేమ ఆప్యాయతలుచూపి క్రైస్తవ మతంలోకి ఆహ్వానించారు. అందువల్లనే చాలామంది దళితులు క్రైస్తవులుగా జీవిస్తున్నారు.

*38 భీమవరంలో ముఖాముఖి 25-5-2010*

మూడవ అధ్యాయం

# 3. ఆంధ్రప్రదేశ్ మతాల ఆవిర్భావం - వికాశం

## పరిచయం

భారతదేశంలో సామాన్యంగా దక్షిణ భారతాన విశేషంగా బ్రహ్మవాదాలు కొన్ని భాసిల్లినవి. ఈ బ్రహ్మవాదాలను అళ్వారులు తమ దివ్య ప్రంబంధాలలో ప్రస్తావించుటే గాక భాగవద్గుణానుభవ స్ఫోరకములగు స్తోత్రముల శ్రీననేకములకు అత్యంత మనోహరమైన శైలిలో గానం చేసి మనదేశంలో విష్ణు భక్తితత్త్వం నశించిపోకుండా నిలబెట్టిన పన్నెండుగురు మహాత్ములు కారణజన్ములు. ఈ "పన్నిద్దరు ఆళ్వారుల"ను "ద్వాదశ సూరులు" అని కూడా వ్యవహరిస్తారు. 'సూరి' అనగా మోక్ష స్థానమైన విష్ణులోకంలో నిలచివుండే విష్ణుదేవుని నిత్యమూ దర్శించే భగవంతుని పరివారంలోని వారని అర్థం.

శ్లో॥ "తద్విష్ణోః పరమంపదం సదా పశ్యంతి సూరయః" (విష్ణు సూక్తం)

అనగా నిత్యమూ (సదా) విష్ణు లోకంలో (పరం-పదం) భగవంతుడిని (విష్ణోః) దర్శించుతూ (పశ్యంతి) ఉండేవారే ఈ దివ్య సూరులు అని భూమిపై కారణ జన్ములుగా అవతరించిన పన్నెండుగురు ఆళ్వారులచే పరంపరంగా విష్ణు భక్తిని తెలిపే భాగవత ధర్మము అన్న వైష్ణవ సిద్ధాంతాన్ని ప్రబోధించబడింది.

దీనినే భగవద్రామానుజులు ప్రపంచానికి ఉపదేశించారు. కాబట్టి, రామానుజుల ఉపదేశమును గ్రహించాలంటే ఆళ్వారుల భక్తి తత్త్వ పరంపర గురించి తెలుసుకోవలసి ఉంది.

### 3.1 వైష్ణవ వ్యుత్పత్తి అర్థము :

"వైష్ణవ మతం అను వాక్యము రెండు అర్థములతో కూడి యున్నది. మొదటిది; 'వైష్ణవ' అను పదము 'మతము' అను పదము. ఇందు 'వైష్ణవ' అను పదము 'తస్యేదం' అను పాణినీయ సూత్రము (అష్ట 4-3-120) ననుసరించి విష్ణోరిదం వైష్ణవమ్' అను వ్యుత్పత్తిచే, అది విష్ణువునకు సంబంధించిన మతమని స్పష్టమగుచున్నది. ఈ విష్ణు శబ్దము సువర్ణ, సుధాకరాది శబ్ధములవలె, స్వార్ధమందలి మహత్వమును, సర్వ వ్యాపకత్వాకారమును ప్రబోధించుచు, సర్వేశ్వరునియందు రూఢమై యొ ప్పుచున్నది."

### 3.2 వైష్ణవ మతం - వేద ప్రామాణ్యం :

భారతదేశంలో ప్రమాణాలలో ప్రధమ ప్రమాణంగాను ప్రధానంగాను ప్రకాశించుచున్నది వేదం. వేదములన్నింటిలోను విష్ణు శబ్దం ఇతర పర్యాయ పదములవలె కాక అధిక ప్రచారం పొంది విరాజిల్లుతున్నది.

ఋగ్వేదములో ఐతరేయ బ్రాహ్మణ ప్రారంభమున

"అగ్ని ర్వై దేవనా మవమః, విష్ణుః పరమః
త దంతరేణ సర్వ అన్యాదేవతాః" ఉన్నది. [1]

దేవతలలో అగ్ని దేవత తక్కువ వాడనియు, విష్ణువు – దేవతలు అందరికంటే గొప్పవాడనీ వారి ఇరువురి మధ్యలో పరబ్రహ్మ రుద్రేందాది దేవతల అందరును నిలిచియున్నారని ఈ మంత్రభావం. ఇదేవిధంగా పంచమకాండ పంచమ ప్రశ్నలో

"అగ్ని రవమో దేవతానాం విష్ణు పరమః"

దేవతలలో అగ్ని – అవముఁడు, విష్ణువు పరముఁడు అని యున్నది. ఇదే విధముగా వేదములలో పలుచోట్లు విష్ణు వైశిష్ట్యం విశదీకరించబడినది

## 3.3 ఆంధ్రదేశం - వైష్ణవ మత చారిత్రక నేపద్యం

**వైష్ణవం :** పురాణేతిహసాదులు : పురాణాలు, ఇతిహాసాలు మొదలైన ఆఖ్యానాల మూలమున కూడా విష్ణు పరత్వమునే ప్రబోధిస్తున్నాయి.

Any History of Srivaishnavism naturally begins with the Vedas (Abiding Grace - Sechagri R.K P:34) వేదాలతోనే శ్రీ వైష్ణవ చరిత్ర ప్రారంభమైందని, వేదకాలం నుండి, అంతకంటే ముందు నుండి కూడా ఈ మతం వ్యాప్తిలో ఉందని చారిత్రక ఆధారాలను బట్టి పేర్కొనవచ్చును. వేదకాల నిర్ణయంను ఖచ్చితంగా ధృవీకరించలేం అదే విధంగా వైష్ణవ మత ప్రారంభకాలమును కూడా ధృవీకరిచడం కష్టం. "విష్ణువును త్రివిక్రమ, నారాయణ, వాసుదేవ, కృష్ణ మున్నగు నామాలతో వ్యవహరిండం తరువాత కాలం జరిగినది వైష్ణవ మతంను క్రీస్తు పూర్వం భాగవత మతమని, స్వాతంత్ర మతమనియు పిలచుచుండేడివారు."[2]

పూర్వకాలంలో ప్రధాన మతములు మూడు వేదములచే విశ్లేషించబడిన విష్ణువు, పరత్త్వముగ భావింపబడిన నారాయణుడు చారిత్రక దైవమగు వాసుదేవుడు అను మత భావము ఒక దానితో ఒకటి కలసి తరువాత కాలంలో వైష్ణవ తత్త్వముగ పరిణామం చెందినది అని ఆర్.జి. బండార్కరు అభిప్రాయపడ్డారు.

క్రీ.పూర్వం 4వ శతాబ్దంలో మధుర ప్రాంతమున ప్రారంభమైన భాగవత మతం క్రీ.పూ. 2వ శతాబ్దినాటికి మధురను దాటి భారతదేశములో ఇతర ప్రాంతములతోపాటు ఆంధ్రదేశమునకు కూడ వ్యాపించినట్లు తెలుస్తోంది.

రామానుజాచార్యుల మత సంస్కరణలకు ముందే వైష్ణవం ఆంధ్రదేశంలో విస్తరించి ఉంది. ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు కృషి చేసి తొట్టతొలి రాజవంశం శాతవాహన వంశం. వీరు తెనుగు దేశమున క్రీ.పూ. 275 సంII నుంచి క్రీ.శ. 275 వ సంవత్సరము వరకు దాదాపు 500 సంIIరాలు పరిపాలించినట్లు తెలుస్తోంది. శాతవాహనులలో మొదటివాడు శ్రీముఖుడు ఇతని తమ్ముని పేరు కృష్ణుడు. దీనిని బట్టి అప్పటికే వైష్ణవ

---

*1 శ్రీరామానుజకీర్తి కౌముది పుట – 63*

*2 ఆముక్తమాల్యద వైష్ణవతత్త్వం : పుట 37*

ప్రభావం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నట్లు గ్రహించవచ్చును. వారికి ఉన్నటువంటి పేర్లు విష్ణు భగవాన్‌కు సంబంధించినవి కూడా ఊరుపేరులు, వ్యక్తుల నామములు, కులగోత్రములు మొదలైనవాటి బట్టి శాతవాహనులు రాజ్యమునకు వచ్చు కాలం నాటికి ఆంధ్ర వైష్ణవ మతం వ్యాపించి ఉందని చెప్పవచ్చును.[3]

శాత వాహన రాజులు బౌద్ధ మతావలంబులయినా ఈ శ్రీముఖ శబ్దం విష్ణు సంబంధమైనదే.

ఆంధ్రదేశాన విజయ వాటికకు దగ్గరలో ఉన్న శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణు స్థానమై విలసిల్లినది. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి "శ్రీకృష్ణదేవరాయలకు తాను కళింగంను జయించి విజయ వాటిలో కొన్ని నాళ్ళ ఉండి, శ్రీకాకుళ నికేతనుండగు ఆంధ్ర మధుమధనుని సేవింపబోయి హరివాసరోప వాసంబు నచటగావించిన రాత్రి చతుర్థ యామంబున శ్రీకాకుళాంధ్ర మహా విష్ణువు స్వప్నంబున లక్ష్మీ సమేతుడై సాక్షాత్కరించి ఆముక్త మాల్యదా ప్రబంధమును రచింపుమని ఆనతిచ్చి నటుల తత్ప్రబంధ పీఠిక యిందు శ్రీకృష్ణదేవరాయలు నిబంధించెను. ఈ విధంగా ఆంధ్ర మహా విష్ణువు ప్రముఖాంధ్ర శైవమత ప్రబంధావతరణమునకు కారకుడయ్యెను.[4]

తమిళదేశ సాంఘిక సాహిత్యంను పరిశీలిస్తే క్రీ.పూర్వం 300 సం॥ వెలువడిన ఐదు ఉత్తమ కావ్యములలో మొదటిది 'ఇళంగో' రచించిన 'శిలప్పదికారమ్' దీనిలో ఆనాటి ప్రసిద్ధ మతాలను వర్ణించునప్పుడు 'తిరుమల ధర్మం' (శ్రీ సంప్రదాయము)ను గొప్పగా ప్రశంసించటం తెలుస్తోంది. ఇటువంటిదే రెండవ ఉత్తమకావ్యం అయిన "మణిమేఘలై" గ్రంథకర్త 'శీలలైచాత్తనార్' ప్రధానముగా బౌద్ధ ధర్మమును నిరూపించినప్పటికి వైష్ణవ ధర్మ మహత్వంను, కృష్ణలీలను కూడా ప్రస్తావించాడు. దీన్ని బట్టి ఆనాటి సంఘములో క్రీ. పూ. 500 సం॥ల తమిళ దేశంలో శ్రీవైష్ణవ ధర్మం వ్యాపించి ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ కాలములోనే 'తిరువరంగమ్' (శ్రీరంగము) తిరువేఙ్గడమ్ (తిరుమల) తిరుపతి, తిరుమాలిరుంశోలై, తిరుక్కురుగూరు, తిరుక్కురంగుడి, తిరుక్కణ్ణపురమ్ మొదలైన దివ్యక్షేత్రములలో తిరుమూలమూర్తులు వెలసి నిత్యపూజలచే విరాజిల్లుచుండినట్లు 'శిలప్పదికామ్' ద్వారా తెలుస్తోంది. 'ఆయా చోట్లగల తిరుమాల విగ్రహాల రూపాలు సైతం శిలప్పదికారమ్ ద్వారా వర్ణింపబడినది. వైష్ణవ సంప్రదాయంలలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. తిరుమాలకోవెల (విష్ణ్వాలయం)లో పాంచ రాత్రగమము అనుసరిస్తే మరికొన్ని చోట్ల వైఖానసాగమము ననుసరించి అర్చనలు జరిగేవి. ఈ విష్ణ్వాలయంలో గుడికి ఎదురుగ నున్న ధ్వజస్తంభం నందు 'వెఱియ తిరువడి' గరుడాళ్వారు వేంచేసినట్లు తెలుస్తోంది.

The Silappadikaram, which was composed at this time describes him as the rechining deity in Srirangam and tall god in Tirupathi.[5]

తమిళ ప్రాచీన గ్రంథం శిలప్పదికారం క్రీ.శ. 2వ శతాబ్ద కాలములో వచ్చినట్లు చరిత్రకారులు గుర్తించారు. అందులో 'తిరుపతి' ఉన్న శ్రీ వెంకటేశ్వరుని గూర్చి వర్ణించినట్లు తెలుస్తోంది. వైష్ణవ సంప్రదాయం ఆంధ్ర దేశంలో విస్తరించినట్లు స్పష్టమౌతూంది. క్రీ.శ. 3వ శతాబ్ది నాటికి తెలుగు ప్రజానికం పై రామాయణ

---

*3 వైష్ణవాంధ్ర వాఙ్మయం పుట :60*

4 శ్రీకృష్ణదేవరాయలు – ఆముక్తమాల్యద – పీఠిక 11,12.

*5 Abiding Grace-Seshadri R.K. P.44*

ప్రభావం ఉన్నట్లు అమరావతి శిల్పాలు ద్వారా తెలియవస్తుంది. నాగనీక నానేఘాట్ గుహాశాసనమున సంకర్షణ, వాసుదేవులను స్తుతించుట శాతవాహనులు వేయించిన శాసనములలో విష్ణుస్తోత్రం కన్పిస్తున్నాయి. దీనిని బట్టి పరిశీలిస్తే ఆంధ్రదేశంలో వైష్ణవం ప్రారంభదశ నుంచి భాగవత సంప్రదాయం ఉందని పేర్కొనవచ్చును.

శాతవాహనుల తరువాత ఆంధ్రదేశాన్ని ఇక్ష్వాకులు అర్ధ శతాబ్ది కాలం పరిపాలించారు. ఈ వంశస్థాపకుడు వసిష్ఠపుత్ర శాంతమూలుడు. విష్ణువర్ధన గోత్రానికి సంబంధించినవాడు. శాంతమూలుడు వైదికమత సాంప్రదాయకుడు. శ్రీ పర్వతం మీది విజయపురి వీరి రాజధాని. తదనంతరం ఆంధ్రదేశాన్ని పల్లవులు పరిపాలించారు. వీళ్ళు కాంచీపురంను రాష్ట్ర రాజధాని చేసుకుని క్రీ.శ. 3వ శాతాబ్దం నుండి క్రీ.శ. 9వ శతాబ్దం వరకు ఆంధ్రదేశాన్ని దాదాపుగా ఆరువందల యేండ్లు పరిపాలించారు. వీళ్ళు పరమ భాగవతులు. వీరి కాలంలో దక్షిణా పదం వైష్ణవమునకు గొప్ప స్థానం లభించింది. వైష్ణవం ప్రభుత్వమతంగా ఆదరించబడింది. విష్ణువును పూజించు విషయంలోను వీరు తమ శాసనాలలో ప్రకటించారు.[6]

విష్ణుస్తుతి ప్రారంభ దశ వీరి శాసనాల ద్వారా పరిశీలించవచ్చును. పల్లవుల వంశోత్పత్తి విష్ణువుతో ప్రారంభమైనట్లు నరసింహవర్మ వేయించిన వాయటూరి శాసనము ద్వారా స్పష్టమౌతుంది.

"దాళూరు శాసనము ద్వారా క్రీ.శ. 4వ శతాబద్దం నాటికే గుంటూరు, నెల్లూరు మండలంలో రాజ్యపాలన చేసిన పల్లవ రాజుల కాలంలో విష్ణ్వాలయములు ఉన్నాయి. కందుకూరులో ఒక సేనాపతి నిర్మించిన విష్ణ్వాలయంనకు పల్ల వంశీయులలో ఒకరు ఉరుపల్లి గ్రామాన కొంత దానం చేసినట్లు తెలుస్తోంది.

"క్రీ.శ. 4,5 శతాబ్దములలో కృష్ణా, గోదావరి నదుల మధ్యగల తెలుగు దేశమును పరిపాలించిన శాలంకాయనులు వైష్ణవ సంప్రదాయులుగనే కన్పిస్తున్నారు. వీరు పరమ భాగవతులు వీరి ఆరాధ్యదైవము సూర్యుడు. వైదిక సంప్రదాయానుసారం ఆదిత్యుని అంతరాత్మ విష్ణువు. శాలంకాయన వంశీకుడగు నందివర్మ విష్ణ గ్రహస్వామి వేరు వేరు గ్రామాలలో కొంత భూమిని" దానం చేసెను.[7]

**వేంగి :** ఇప్పటి ఏలూరు *దగ్గరున్న* పెదవేంగి వేంగి సామ్రాజ్యాన్ని పరిపాలించిన విష్ణుకుండినులు వైదిక సంప్రదాయులు. వీరు క్రీ.శ. 5,6 శతాబ్దములలో ఆంధ్రదేశమును పరిపాలించారు. వైష్ణవాభిమానులైన వీరు వేంగిలో చిత్త రథస్వామి ఆలయమును, పాటూరునందు విష్ణు గ్రహస్వామి ఆలయమును నిర్మించారు. వీళ్ళ కాలంలోనే శిల్ప సౌందర్యంలో త్రిమూర్తి సంప్రదాయం కనిపిస్తుంది.[8]

**కళింగ దేశం:** గోదావరి నుండి మహానది వరకు వ్యాపించి ఉన్న రాజ్యాన్ని కళింగ దేశంను గంగ వంశీయులు ఎక్కువ కాలం పరిపాలన చేశారు. వీరు క్రీ.శ. 6వ శతాబ్దంనకు చెందినవవారు. ఈ వంశంలో భాగవతులు అధికం. వీరి కాలంలో భాగవతరుతంగా కళింగాంధ్రంలో వ్యాప్తి చెందింది. కళింగంలో గంగ వంశజులలో

---

*6 వైష్ణవాంధ్ర వాఙ్మయము పు. 63*

*7 ఆముక్తమాల్యద - వైష్ణవతత్మయి పు. 39*

*8 ఆముక్త మాల్యద - వైష్ణవతత్త్వము పు. 39*

హస్తివర్మ, నారాయణునికి బలి చరుసత్ర ప్రవర్తనం ఖండస్ఫుటిత సంస్కారము నిమిత్తం 'రోహణకి' గ్రామమునందు ఆఱుహలాల భూమిని దానం చేసినట్లు కలదు. ఇతనికాలం ఆఱవ శతాబ్ది కళింగం నందలి మొట్టమొదటి విష్ణ్వాలయం. ఈ హిస్తివర్మకు తొమ్మిదేండ్లు తర్వాత ఇంద్రవర్మ మరొక గంగవంశపు రాజు హరిభట గ్రామములో రామేశ్వరస్వామికి బలిచరు సత్ర ప్రవర్తనము మరియు ఖండస్ఫుటిత సంస్కారం కోసం రెండు నాగళ్ళ భూమిని దేవాగ్రహరము చెసెను. దీనిని బట్టి కృష్ణా గోదావరులకు దక్షినమున నున్నట్లే. ఉత్తరమున కూడా క్రీ.శ. 7వ శతాబ్ది ఆరంభంన విష్ణు దేవాలయాలు ఉన్నట్లు చారిత్రకాధారాల ద్వారా తెలుస్తోంది. 'మల్లంపల్లి సోమశేఖర శర్మ' "వైష్ణవం" [9]

వీరికాలంలోనే నిర్మించిన శ్రీముఖలింగం, శ్రీ కూర్మము, పూరీజగన్నాధాలయం, కోణార్కంలోని సూర్యదేవాలయాలు ప్రధానమైనవి. వైష్ణవ మత వ్యాప్తికి వీరెంతగానో పాటుపడ్డారు. కళింగాంధ్రదేశంలో క్రీ.శ. 7వ శతాబ్దంనకు పూర్వమే భాగవతమతంగా బహు ప్రచారంలోకి వచ్చింది.

తూర్పు చాళుక్యులు ఆంధ్ర దేశాన్ని క్రీ.శ. 7వ శతాబ్దం నుండి 11వ శతాబ్దం వరకు చాళుక్యులు పరిపాలించారు. ఈ సామ్రాజ్య వ్యవస్థాపకుడు విష్ణు వర్ధనుడు. వైష్ణవ మతానికి మరింత ప్రాధాన్యం ఇచ్చి ఆదరించారు. తరువాత కాలంలో వచ్చిన రాజులు కూడా వైష్ణమతమును వ్యాప్తిలోకి తీసుకురావడానికి తోడ్పడ్డారు.

ప్రాచీనంలో భాగవతమతం అనిపిలువబడిన వైష్ణవ మతం ఆంధ్రదేశంలో క్రీ.శ. 3వ శతాబ్ది నుండి ఉన్నదై క్రీ.శ. 7వ శతాబ్దం నాటికి ప్రధాన మతంగా వ్యాప్తిలోకి వచ్చింది. వైష్ణవ మతం ప్రధాన స్రవంతిలోకి వచ్చి ఆంధ్రదేశమంతట ఆదరించబడింది.

వివిధ రాచరిక పాలనలోకి పోయినప్పటికీ ఆంధ్ర ప్రాంతాలలో వైష్ణ సంప్రదాయం కొనసాగుతూ వచ్చింది. జైన, బౌద్ధ, శైవ-వైష్ణవ సంక్లిష్ట సంస్కృతులు ఆంధ్ర దేశంలో ఆచరణలో ఉన్నప్పటికీ వైష్ణవ సంప్రదాయం తమ ఉనికిని కోల్పోలేదు.

వేద ప్రామాణ్యంను అలంబన చేసుకుని తమిళదేశంలో ఆళ్వారులు ఉద్భవించి (ఆవిర్భవించి) భక్తి ప్రధానమైన వైష్ణవంను వ్యాప్తిలోకి తీసుకువచ్చారు. వీరి ప్రభావం ఆంధ్రదేశంనకు చొచ్చుకువచ్చింది. 'ఆళ్వారులలో ఒకరు 'తిరుమంగైయాళ్వారు' అను పరకాలుడు కూడ తొమ్మిదవ శతాబ్దిలో అహోబిలము వచ్చి మంగళాశాసన పద్యములు రచించారు". అహోబిలం వైష్ణవ మత ప్రచార మఠములలో ప్రధానమైనదిగా నేటికి భావిస్తారు. [10]

### 3.4 విశిష్టాద్వైత సిద్ధాంత స్వరూపం :

విశిష్టాద్వైతానికి కూడా ఇతర వేదాంతాల వలె ప్రస్థానత్రయమే ప్రమాణము. (ఉపనిషత్తులు వేదాంత సూత్రాలు, గీతాశాస్త్రం). ఈ సిద్ధాంతంనకు తొలి ప్రవర్తకుడు రామానుజులు తన వేదాంత సంగ్రహంనకు

---

*9 తెలుగు విజ్ఞాన సర్వస్వం 3వ సంపుటి 562 పుట*

*10 సిల్వర్ జూబ్లి సావనీర్ టి.టిడి. పి. 19*

శ్రీ భాష్యం (వేదాంత సూత్ర వ్యాఖ్య) అని పేరు. తన సిద్ధాంతంనకు ఆధారం ప్రాచీన గురువు– బోధాయన వృత్తి, అంతకు ముందున్న ద్రవిడ టంక గుహదేవ నమ్మాల్వారు బోధనలు ఆధారాలు. శ్రీ వైష్ణవ ఉత్తమభక్తుడు క్రీ.శ. 824 నాథముని తమిళ ఆళ్వారుల దివ్యగీతాలను వేదాంత ఉన్నతికి చేర్చి ఉభయ వేదాంతం అను పేర వ్యాప్తికి తెచ్చాడు. నాథముని మనమడు అల్వాందార్ పాంచరాత్రంనకు వేదాంతమునకు కీర్తి తీసుకొచ్చాడు. తరువాత రామానుజుల క్రీ.శ. 1017 ఆల్వందారు వేదాంతనకు అనుయాయి. విశిష్టాద్వైత నిర్మాణంనకు అనుత్తమ వివరణ కర్త శంకరులు, బౌద్ధ నిర్వాణమును పునర్నిర్వచించి అద్వైత సత్యంను నిరూపించెను. అనంతరం భాస్కరుడు, శంకరుని మాయా వాదాన్ని తిరస్కరించి తన ఉపాధులు బేదాబేధాలు నిరూపించాడు.

రామానుజులు తన ప్రేమతత్త్వమును గూర్చి ఆ తత్త్వ శాఖకు నూతనాధ్యాయంను నవ్యతను చేకూర్చి సత్యనును నిర్ణయించారు.[11]

"విశిష్టాద్వైత సిద్ధాంతం వేద వేదాంత మహర్షిగణ ప్రాపకమై విరాజిల్లుతున్నది. విశిష్ట + అద్వైతం = విశిష్టాద్వైతం. రెండు వస్తువులు విశేషణంగా కల్గిన వస్తువు ప్రపంచంలో శాశ్వతంగా ఉండటమే విశిష్టాద్వైతం.[12]

చిదచిద్విశిష్టుడగు జీవునితోడను కూడియున్న శ్రీమన్నారాయణుడే తత్త్వం సూక్ష్మ చిదచిద్వి శిష్టమగు జగత్కారణము. స్థూల చిదచిద్విశిష్టమగు ఆ పరబ్రహ్మమే కార్యం. విశిష్ట కార్య కారణాలు రెండును అభిన్నాలు. జీవులకు ఆ నారాయణుడే ప్రాప్యం (పొందవలసిన వాడు) ప్రాపకం (పొందించువాడు) అను విశిష్టతత్త్వములను బోధించుటచే ఈ దర్శనంనకు విశిష్టాద్వైత మని శ్రీ రామానుజ కీర్తకౌముది ఒకటవ సంపుటంలో ధనకు ధరం వరదాచార్య పేర్కొన్నారు.

ఈ సిద్ధాంతంలో ప్రధానాంశాలు

శ్రీమల్లక్ష్మణ యోగినస్తు భువనం సత్యం తదీశః శ్రియః
కాంతో బ్రహ్మ స ఏవ సోఽ ఖిల తనుః భిన్నాస్తతశ్చేతనాః
సత్యా సంసృతి రీశ నిగ్రహకృతా ముక్తిస్తు భక్త్యాదినా
తత్పాపీ పరమేపదే తదను భూత్యఖేతి సంచక్షతే

వివరణ : * ప్రపపంచం వాస్తవమైనది మిధ్యకాదు

* లక్ష్మీపతియగు శ్రీమన్నారాయణుడే ఈశ్వరుడు అతడే పరబ్రహ్మ

* ఆయన చేతనా చేతనాలైన వస్తువులన్నింటిని తన శరీరంగా కలిగి ఉన్నాడు

* చేతనులందరూ స్వతః ఈశ్వరునికంటే వేరైనవారే వారికి స్వరూపైక్యం లేదు

జీవుడు భక్తి ప్రపతి అనే రెండు ఉపాయములలో ఏదో ఒక దానిని సాధన చేసుకుని ఆయన అనుగ్రహంతో పరమ పదమనబడే శ్రీ వైకుంఠానికి పోయి అక్కడ శాశ్వతంగా బ్రహ్మానుభవంచే

*11 ప్రకృశ్చి తత్త్వశాస్త్ర చరిత్ర ప్ర॥సం॥ 1961: పుట : 319)*

*12 పరమయోగి విలాసం విశిష్టాద్వైత తత్త్వం : 210 : పుట : 16*

నిరతిశయానంద భరితుడుగా ఉండటమే మోక్షంగా "పరమయోగి విలాసం విశిష్టా ద్వైతత్త్వం లఘు సిద్ధాంత వ్యాసంలో డా॥ లక్షణ చక్రవర్తి విశ్లేషించారు.

### 3.5 ఆళ్వారుల భక్తి తత్త్వం :

ఆళ్వారు అనగా తోతుకు పోయినవాడు. తోతునెరిగినవాడు అని భావం. భగవద్భక్తి ఫలితంగా పరమానంద సముంద్రం తోతును ఎరిగినవాడు ఆళ్వారులు అను వివరణ. భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు. ఇతరములు అశాశ్వతం బిదచిద్వస్తుద్వయం బ్రహ్మ శరీర భూతం అగ్గి యాద్యంలు తదపృథక్ సిద్ధవి విశేషణాలు. ప్రపంచం, ప్రాపంచక జీవితం సత్యాలే. కాని అశాశ్వతాలు, భగవద్భక్తి ప్రవత్తులే మోక్షదాయకాలు అగ్గి అచ్యారులు– సంసారార్థిత మగు మానవాళికి చాటచెప్పిరి.

శ్రీవైష్ణవునకు జీవితం సత్యమే. విహిత ధర్మంను భగదర్పితముగ ఆచరించుటయే అతని కర్తవ్యం. నిజమైన వైష్ణవుడు మాధవుని దర్శించి, మానవోద్ధరణంనకై ప్రయత్నంచును, శ్రీవైష్ణవ తత్త్వశాస్త్ర ముక్తాఫలాలు పన్నిద్దరాళ్వారులచే, భక్తి ప్రబోధమునకైన తమ దివ్య ప్రబంధంలో ప్రకటీకరించబడినది. ఆళ్వారులు వర్ణాశ్రమాతీతులుగ కన్పింతురు. లింగబేధము కూడ వారి యెడ వర్తింపదు. భగవత్సృష్టిలో అందరును సమానులే అని వారి అభిప్రాయం.

ఆళ్వారులు భగవత్ప్రేమానుభవ రసజ్ఞులు. వారి మధుర కవిత భగవద్గుణానుభవ పరిపుష్టం. నవ విధ భక్తి విశేష విశిష్టం. వారు భగవద్భక్తి ప్రేరితులు. వారి మత విషయక కవిత్వం దక్షిణ భారత దేశమనందలి వివిధ భాషలలోనికి అనువదించబడింది. నాలాయిర దివ్య ప్రబంధమునందుగల తత్త్వశాస్త్ర గంభీరత, మత విషయక భక్తితత్త్వం భగవత్సాన్నిధ్య ప్రాప్తికి నిజమైన మార్గాలు. ఆళ్వారుల కవిత్వంలో భగవద్భక్తి–విశేషముగ గోచరించును. నమ్మళ్వారుల కవితలో దివ్య ప్రేమ, భగవద్భక్తి మోహావేశాలు మిక్కుటముగ కన్పించును. ప్రాపంచిక బాధలను మాన్పుమని నమ్మాళ్వారులో భగవంతుని ప్రార్థించిరి. నమ్మళ్వారులకు పీడిత జనులయెడ కరుణ మెండు. భగవంతుఁడు అంతర్యామియు నియంతము– మార్గ దర్శకుడు అగు 'శేషి' యిని నమ్మళ్వారులు నమ్రభావంతో జనులకు ఉద్బోధించిరి. .

ఇదియే అళ్వారుల సిద్ధాంతము వారు అజరామరులు, సంఘంనకు మార్గదర్శకులు.[13]
మన భారతదేశం వివిధ జాతులకు విభిన్న మత సంస్కృతులకు నిలయంగా పూర్వకాలం నుండి భాసిల్లుతోంది

### 3.6 వైష్ణవ మతం - ఆచార్యుల తత్త్వ జ్ఞానం

భారతీయ తత్త్వ జ్ఞానం ఖండాంతర ఖ్యాతి చెందాడానికి ప్రధాన కారణం వేదములు. వేదములను ప్రమాణంగా చేసుకొని అద్వైతం, ద్వైతం, విశిష్టాద్వైతం అను సిద్ధాంతాలను మతత్రయాచార్యులు ఆవిష్కరించారు. ఈ సిద్ధాంతాలను గౌరవిస్తూ హైందవ మతాభిమానులు ఈ ధర్మాలను పాటించారు. ఆనాటి సాంఘిక పరిస్థితులను బట్టి శ్రీ శంకరాచార్యులు, శ్రీ మధ్వచార్యులు, శ్రీ రామానుజాచార్యులు

---

*13 శ్రీరామానుజకీర్తివేయిది : పుట 120*

సాంఘిక దూరాచారాలను కూడ వీరు ఆవిష్కరించిన సిద్ధాంతాల ద్వారా ఖండించారు. భారతీయ తత్త్వజ్ఞానాన్ని అభివృద్ధిపర్చడానికి దోహదపడ్డారు. కులమత బేధాలు లేకుండా జాతీ సమైక్యతకు పాటుపడ్డారు. దేశమంతటా భారతీయ సాంస్కృతికోద్యమాన్ని తీసుకొచ్చారు. ఈ నేపద్యంలో ఆనాడు సంఘ బహిష్కరణకు గురైన పంచములను కూడా వైష్ణవ మతంలోకి ఆహ్వానించారు. భాగవంతుని దృష్టిలో మానవులంతా సమానులే మానవులు మధ్య బేధాలులేవు. విష్ణువు సర్వంతర్యామి అని ప్రబోధించారు. ఈ వైష్ణవ సిద్ధాంతాలు సమాన ధర్మాలు ఎంతోకాలము కొనసాగలేదు. ఈ క్రమంలో వైష్ణ మతస్తులు ఉపశాఖలుగా విడిపోయారు.

బ్రాహ్మణులలో కొన్ని వైష్ణవ శాఖలను శ్రీ వైష్ణవులని, జీయర్లని, అయ్యంగార్లు అని పిలవబడుతున్నారు. వీరు అత్యంతమైన నియమనిష్టలతో హరిసేవ చేస్తున్నారు. బ్రాహ్మణేతరులు కూడా ఏకాంగిలు, చత్తాదముదలిలు వేట్టర పానీలు అంటూ పిలువబడుతూ చాలామంది సన్యాసాశ్రమ తీసుకుని హరిసేవ చేసుకుంటూ వైష్ణవ ప్రచారం చేస్తున్నారు" (చూడు : హరిదాసులు పుట :120) పంచములు వైష్ణవ గురువుల వద్ద స్వయంగా వైష్ణవం స్వీకరించి మత ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. దేశమంతటా కొన్ని వందల మఠాలు ఆశ్రమాలు స్థాపించబడ్డాయి. వీటిద్వారా శూద్రులు, పంచములకు వైష్ణవం మతం చేరువైయింది. వైష్ణవ మతం స్వీకరించిన వారు 'దాసులుగా' ఉన్నారు. వైష్ణవ తత్త్వాన్ని ప్రబోధిస్తూ గ్రామగ్రామానికి సంచారం చేస్తూ శంఖు చక్రాలు ముద్రించి దీక్ష ఇచ్చినట్లు తెలుస్తోంది. అటువంటి వారిలో గొల్లదాసర్లు, మాలదాసర్లు, మాదిగదాసులు, బుట్టదాసర్లు, దాసర్లు/దాసులు, మొదలైనవారు ఉన్నారు.

భగవత్ స్వరూపులు పిలువబడే మతాచార్యుల సంస్కరణలు వైదిక ధర్మాలను ప్రచారం చేసి సాంఘిక దూరాచారులను ఖండించారు. కానీ సాంఘిక అంతరాలు అలాగే ఉండిపోయి వర్ణ వ్యవస్థతో జీర్ణించుకుపోయిన భారతీయ సంస్కృతీ వైష్ణవ ప్రవక్తలు చేసిన సంస్కరణలు జాతి సమైక్యతకు దోహదపడలేదు. వర్ణ వ్యవస్థలో మార్పులు రాలేదని చెప్పాలి. శూద్రులు పంచములు బ్రాహ్మణుల నుండి వేరుగానే చూడబడ్డారు. బ్రాహ్మణ వైష్ణవ సంప్రదాయాలు, శూద్రులు మరియు పంచముల వైష్ణవ సంప్రదాయకులుగా కొన్ని ఉపశాఖలుగా విడిపోయారు అయితే ఈ రెండింటి మధ్య విభజన బేధక రేకలున్నాయి. దీనికి ప్రధాన కారణం వర్ణాశ్రమ ధర్మం (కులవ్యవస్థ). మత సంస్కరణలు జరిగినా జాతి సమైక్యతకు త్రోవలేదు. ఇప్పటికీ అంటరాని వాళ్ళుగా ఉంటూ దాసులు, దాసర్లు, చాత్తాదలు, శ్రీ వైష్ణవులు, నిత్య వైష్ణవులు సాతానులు మాలదాసర్లు, మాదిగదాసర్లు మొదలైన పంచమ కులముల వాళ్ళు వైష్ణవులుగా ఉన్నారు.

మాలదాసరులు నిత్య వైష్ణవులుగా వైష్ణవ సంప్రదాయాలతో జీవిస్తున్నారు. మాలదాసర్లు కుల బ్రాహ్మణులుగా కొనసాగుతూ ఉన్నారు. బ్రహ్మణ వైష్ణవ సంప్రదాయకులు దేవాలయాలలో పూజారులుగా (ఆచార్యులు) ఉంటూ సంఘంలో గౌరవించబడుతున్నారు.

అదే వైష్ణవ భక్తులు సంప్రదాయకులు పంచములు (మాలదాసర్లు) సమాజం నుండి బహిష్కరించబడ్డారు. అంటరానివాళ్ళుగా జీవనం సాగిస్తున్నారు. శుచి శుభ్రత పాటిస్తూ దళిత అర్చకత్వ నిర్వహిస్తూ వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తున్నారు. అయినా ఆయా సామాజిక వర్గాలకే పరిమితం కాబడ్డారు. "వైష్ణవ బ్రాహ్మణులు అగ్రకులంగా చలామణి అవుతూ పీఠాధిపతులుగా వుంటూ మిగిలిన కులాల వారిచే

అగ్రతాంబూలం అందుకుంటూ సామాన్య ప్రజానీకానికి హిత బోధనలు చేస్తూ హరితత్త్వాన్ని అందిస్తూ ఆచార్యులు ఆదరింపబడుతున్నారు."[14]

### 3.7 ఆంధ్రదేశము - విశిష్టాద్వైతము

ఆంధ్రదేశంలో విభిన్న జాతులు, సంస్కృతులు మతాలవారు జీవన సాగిస్తున్న దేశం. ఈ వైష్ణవ సంప్రదాయం ఆంధ్రదేశంలో ఏ విధంగా వ్యాప్తి చెందిందో చారిత్రకంగా పరిశీలస్తే అనేక మత సంబంధమైన ఆధారాలు లభిస్తున్నాయి.

ఆంధ్రదేశంలో విభిన్న కులాలవారు వివిధ మతాచారాలతో కన్పిస్తున్నా ఆంధ్రుల ఆచార వ్యవహారములలో వైష్ణవ ధర్మం, ఆంధ్రుల పేరుల్లో విష్ణు సంబంధమైన పేర్లు స్పష్టంగా కన్పిస్తాయి.

జనన, మరణాలు, సుఖదుఃఖాలు. సృష్టికర్త భగవంతుడే అని నమ్మిన రోజునుండే మానవుడు ప్రకృతితోపాటు ఒక అద్భుతమైన శక్తి మనల్ని నడిపిస్తుందని విశ్వసించాడు. ఆనాటి నుండి మానవుడికి భగవంతుణిపై నమ్మకం కనపర్చాడు. ఆనాటి నుండి నేటికి వివిధ భక్తి మార్గాలలో వివిధ రూపాలలో భగంతుణ్ణి ఆరాధించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. మనుషుల మధ్య అంతరాలు ఏర్పాడ్డాయి. వివిధ నాగరికతలు వెలశాయి. ప్రాచీనత నుండి ఆధునికత ఏర్పడింది. నివాసయోగ్యతలు మారిపోయాయి. కొండ కోనలనుండి మైదాన ప్రాంతాలకు వచ్చారు. ఈ ప్రయాణంలో తెలివైన మానవ గుంపులు ఆధిపత్యం చెలాయించారు. కొందరు అణచివేయబడ్డారు. దూరంగా సంఘ బహిష్కరణకు గురైయ్యారు. అయినా ఎవరి నమ్మకాలు వారివి ఎవరి దేవుళ్ళు, దేవతలు వారివి. మానవుడు భగవంతుడి ఆరాధన మాత్రం మానలేదు. ఈ క్రమంలో సంఘ సంస్కరణకు ఎందరో మహనీయులు జన్మించి మానవులకు ఆయా కాల పరిస్థితులను బట్టి మత నియమావళిని ప్రబోధించారు. వారిలో రామానుజులవారు ఒకరు. సమాజ శ్రేయస్సు కాంక్షించే దిశగా తమ విశిష్టాద్వైతమును ప్రజలకు ప్రబోధించారు. ఈ నేపద్యంలో అంతకు ముందే వైష్ణవ ప్రభావం ఉన్న రామానుజ కాలంలో మరింత విస్తృతంగా ఆయన బోధనలు ప్రభావితం చేశాయి.

### 3.8 ఆగమ శాస్త్రం - వైష్ణవ నామాలు

వైష్ణవులు కొన్ని ప్రధాన శాఖలుగాను ఉపశాఖలుగాను గోత్రాల పేర్లతో విడిపోయారు. అయినా వీరు సంప్రదాయ పద్ధతులలో అంతగా మార్పులు కన్పించవు. కులాల సంప్రదాయాలు వేరుగా కన్పిస్తాయి.

వైష్ణవులను శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రంను అనుసరించి వైష్ణవులకు ఇతర నామాలతో పిలువడం జరుగుంతుంది. ఆయా సంప్రదాయాలను వృతుల్లను కొనసాగించడం ద్వారా ఈ పేర్లతో పిలవబడుతున్నారని తెలుస్తుంది. 1) సూరి 2) సుహృత్ 3) భాగవత 4) సాత్త్వత 5) పంచకాల విదః 6) ఏకాన్తికః 7) తన్మయ 8) పాంచరాత్రికః 9) భట్టారకః 10) భగవత్ వంశ్యః 11) మంత్రీ 12) కారీ 13) దేశితః 14) ఏకాయనః 15) వాసుదేవకః 16) భగవన్మయాః 17) రహస్యామ్నాయా నిష్టాః 18) త్రవ్యాంతి జ్ఞాన సంపన్నాః 19)

*14 హరిదాసులు : 2007 : పుట :122*

ద్వాదశాక్షర తత్వజ్ఞాః 20) చతురవ్యూహ విచక్షణః (విభాగదః) 21) అచ్ఛిద్ర పంచకాలజ్ఞః ఈ పేర్లను బట్టి మీరు వైష్ణవులుగా గుర్తించడం జరుగుతుంది ! [15]

ఆధునిక కాలంలో పేర్లు గోత్రాలను బట్టి గుర్తించడం కష్టం దాసులు, దాసు ఆచారి ఆచార్యులు మొదలైనవి పేర్లు మతం, కుల సంబంధం లేకుండా కొంతమంది భక్తికొలది వైష్ణ పేరు పెట్టుకున్నవారు లేకపోలేదు. అన్ని కులాలవారు వైష్ణవం స్వీకరించారు. వైష్ణవులు పేరు చివర ముందు శాస్త్ర ప్రకారం పేర్లు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

### 3.9 మాలదాసరుల వైష్ణవ మఠం : బైరాగుల పాడు

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం దగ్గరలో కస్వ పెంటపాడు (లేదా) బైరాగుల పాడు అనే గ్రామంలో మాలదాసరుల మఠం ఉన్నట్లు గెడ్డం చంద్రముఖి దాసుగారు పేర్కొన్నారు. వేణుగోపాలస్వామి దేవాలయం దగ్గరలో ఉంది. ఇచ్చట మాలలు మరియు మాలదాసులు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలుస్తోంది. బైరాగుల పెంటపాడుగా నామకరణం జరిగింది. ఇటువంటి మఠాలపైన అధ్యయనం జరగవలసి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. [16]

### 3.10 వైష్ణవ మఠం నీలపల్లి

తూర్పుగోదావరి జిల్లా యానం దగ్గర నీలపల్లి గ్రామంలో పెంటా కొండయ్యగారు మహావైష్ణవ భక్తుడు 1934 ప్రాంతంలో వైష్ణవ గురువుగా మారిన "మాలదాసరి" ఆయన వివిధ పుణ్యక్షేత్రాలు సందర్శించి వైష్ణవాచారాన్ని ప్రజలకు ప్రబోధించేవారు. ఆయన నీలపల్లి దగ్గర వైష్ణవ మఠం ఏర్పర్చి వైష్ణవ మత సంబంధమైన చర్చగోష్టులను నిర్వహించేవారు. ఆయనతో పాటు కర్నాటక, తమిళనాడు నుండి వైష్ణవ గురువులు వచ్చి వైష్ణవ బోధన చేసినట్లు తెలుస్తుంది. ఆయన గుఱ్ఱంపైన ఎప్పుడూ లోక సంచారం చేస్తూ ఉండేవాడు. ఈ వైష్ణవ యోగికి అన్ని కులాల భక్తులు ఆదరించేవారు. ఆయనను వైశ్యులు ఎక్కువగా ఆదరించేవారు. ఆయన వెంట ఎప్పుడూ శిష్యులు ఉండేవారని ఉర్ల వెంకట రత్నం పేర్కొన్నారు. పెంటా కొండయ్య యోగికి సంబంధించిన ఫోటోస్ ఉర్ల వెంకటరత్నంగారి వద్ద ఉన్నాయి. [17]

### 3.11 భారతీయ వైష్ణవం - భక్తి ఉద్యమం

భారతదేశ చరిత్రలో భక్తి ఉద్యమం కీలకమైన పాత్ర వహించింది. సనాతన సంప్రదాయాలను మూఢ నమ్మకాలు ఖండించి సంస్కరణలు చేశారు. భారతీయతను నైతిక విలువలను ప్రబోధించారు. మానవ వాదంను బలపర్చారు.

భారతదేశంలో భక్తి ఉద్యమం కీలకమైన భూమిక వహించింది. భారతీయ సనాతన సంప్రదాయాలను మూఢనమ్మకాలను, సాంఘికాచారులను తీవ్రంగా భక్తి ఉద్యమకారులు వ్యతిరేకించారు. విశ్వమానవతా

---

15 దాసులు : పుట :199

16 ముఖాముఖి : గెడ్డం చంద్రమౌళిదాసు రాజమండ్రి 23.11.2010

17 ముఖాముఖి : ఉర్ల వెంకటరత్నం 76; రాజమండ్రి 18.11.2010

వాదాన్ని ప్రబోధించారు. భారతీయ చరిత్రలో ప్రత్యేకతను కల్గిన భక్తి వేదాంత తత్త్వ ప్రవక్తలుగా ఆళ్వారులు, ఆచార్యులు తదనంతరం శ్రీ చైతన్యుడు, వల్లభచార్యులు సూరదాసు, తులసీదాసు, సమర్థ రామదాసు భక్త కబీర్, మొదలైనవారు. భారతదేశం నలుమూలలా పర్యటించి వైష్ణవ సంప్రదాయాన్ని ప్రకటించారు. చైతన్య ప్రభు శ్రీ వల్లభచార్యులవారు, శిష్యులతో వైష్ణవ వ్యాప్తికి తీవ్రంగా కృషిచేశారు. పశ్చిమబెంగాల్‌లో జన్మించిన చైతన్యప్రభు వందల మంది శిష్య పరంతో మతవ్యాప్తికి తోడ్పడ్డాడు. శ్రీ వల్లభచార్యులువారు శుద్ధా చైతన్యమే సరైన మార్గంగా అభివర్ణించి ప్రబోధించారు. 16వ శాతాబ్దంలో మహారాష్ట్ర నుండి సమర్ధ రామదాసు అదించిన 'దాసబోధ' అనే గ్రంథాన్ని వైష్ణవ దాసులకు అందించాడు. ఉత్తర పథాన 15 వ శతాబ్దాలలో సూరదాసు, తులసీదాసు వైష్ణవులకు రామాయణాన్ని, భాగవతాన్ని అందించిన భక్తులు.

భారతదేశ భాషలో కథలన్నింటిని భాగవతంలో పొందుపరచిన పరమ వైష్ణవ భక్త కవులు అందరు దాసులే తెలుగులో పోతన, తమిళంలో భాగవతకర్త "అరియప్పపులవల్" క్రీ.శ. 17 వ కన్నడ భాగవత కర్త విఠలనాథుడు క్రీ.శ 15వ మహారాష్ట్రలో భాగవతకర్త ఏకనాథుడు క్రీ.శ.15వ ఒరియాలో భాగవతం రాసినవాడు జగన్నాధదాసు, క్రీ.శ. 15వ మళయాళ భాగవత కర్త ఎజుతచ్చన్ క్రీ.శ. 15వ. వంగ భాగవతం రాసినవాడు మాలాధరదాసు (క్రీ.శ. 16 వ) అస్సాం భాషలో శంకర దేవుడు భాగవతాన్ని రాయగా 14-15 భారతదేశంలో వైష్ణవ మత ప్రచారం విస్తృతంగా జరిగింది. [18]

అనేకమంది శిష్య పరంపరలో భక్తి తత్త్వంతో ప్రజలలోకి వైష్ణవ మత సంప్రదాయం వ్యాపించింది. దీనికి ప్రధాన కారణం దాదాపు ఒకే కాలంలో అన్ని భారతీయ ప్రాంతీయ భాషలలో వైష్ణవ సంబంధమైన కథనాలతో సాహిత్యం వెలువడడంతో వైష్ణవ మతం ప్రచారం జరిగింది. అప్పటికే సమాజంలో ఉన్న వైష్ణవ మౌఖిక సాహిత్యం ద్వారా ప్రజలలోకి వెళ్ళింది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం భగవంతుని దృష్టిలో అందరూ సమానులే అంటూ నాలుగు వర్ణాలవారిని ఆహ్వానించారు వైష్ణవులు. వర్ణవ్యవస్థ నుండి కులవ్యవస్థ ఏర్పడిన తరువాత కూడ పంచములను వైష్ణవ స్వీకరించడానికి అవకాశం కల్పించారు. 11వ శతాబ్దంలో రామానుజాచార్యులు ప్రభావంతో విస్తృతంగా పంచములకు వైష్ణం యిచ్చినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. 15, 16 వ శతబ్దాలలో భక్తి ఉద్యమ ప్రభావంతో మధ్యకాలంలో సన్నగిల్లడంతో బౌద్ధ, క్రీస్తు మతాల ప్రభావాలనుండి హైందవ మత సంప్రదాయాన్ని కాపాడేందుకు బ్రహ్మణులు హైందవ మతాభిమానులు వైష్ణవ, శైవ, మతాలలోకి పంచములను శూద్రకులాల వారిని ఆహ్వానించారు. మత తత్త్వంతో పాటు మానవతా వాదం బయలుదేరింది. ఈ పరంపరలో ఆంధ్రదేశంలో కూడా మత తాత్త్వికులు కులరహిత సిద్ధాంతాలను ఆవిష్కరించారు.

### 3.12 రామానుజ మతం దళిత చైతన్యం

శ్రీ రామనుజుని జన్మస్థానం శ్రీ పెరుంబూరు. ఇదినేటి చెంగల్ పట్టు జిల్లాలో మద్రాసు నగరానికి నలభై మైళ్ళ దూరంలో ఉంది. రామానుజుడు క్రీ.శ. 1017 లో జన్మించి 1137 సం॥ వరకు అవతారం సాగించిన వైష్ణవ బ్రహ్మణుడు. [19]

18 *హరిదాసులు పుట : 119.*

*19 ఆళ్వారుల దివ్య వైభవం పుట 115:1980*

విశిష్టాద్వైతం సిద్ధాంతాన్ని ప్రతిపాదించి మత సంస్కరణలకు పూనుకున్నాడు. వైష్ణవ సాంప్రదాయంలో మోక్షసాధనకు భక్తిని మించింది మరొకటి లేదు. భక్తికి అనుబంధంగా ప్రపత్తి, శరణాగతి వుంటాయి. 'ప్రపద్' అంటే భగవంతుడే రక్షకుడని విశ్వసించడమని ప్రపతి శరణాగతి సిద్ధాంతాన్ని ప్రోత్సహించాడు.[20]

రామానుజుడు స్త్రీ, పురుష, పండిత పామర, కుల, జాతి వయోభేదాలకు అతీతంగా భక్తిమార్గాన్ని, ప్రపత్తి మార్గాన్ని ప్రబోధించి వలసివచ్చింది. ఆయన కృషి కారణంగా యజ్ఞయాగాలు, కర్మకాండ, జ్ఞానకాండ మొదలైన వాటితో ప్రమేయం లేకుండా భక్తిమార్గం భారతదేశమంతటా సర్వజనులకు అవలంబనీయమైంది.[21]

భారతదేశం అంతా పర్యటించి విశిష్టాద్వైతాన్ని ప్రచారం చేసి శూద్రులను, దళితులను మతదీక్షయిచ్చాడు. తరువాత కాలంలో తెంగల్, వడగల్ శాఖల వీడిపోయి ఆంధ్రదేశంలో వైష్ణవమతం క్రీ.శ. 11వ శతాబ్దం ముందునుండి వైష్ణవ మతాలు ఉన్నట్లు చరిత్ర ఆధారాల బట్టి తెలుస్తోంది. రామానుజాచార్యుల ప్రచారంతో మరింత బలపడింది.

### 3.13 ఆంధ్రప్రదేశ్ - మత తాత్వికులు

**1. వీరబ్రహ్మేంద్రస్వామి.:** 17వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో జన్మించిన ఆధ్యాత్మిక మహాత్ముడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి. ఈయన కంసాలి కులంలో జన్మించారు. ఆధ్యాత్మిక జ్ఞానంతో అవతారమూర్తిగా వెలుగొందారు. బ్రహ్మంగారి పంచములైన దూదేకుల సిద్ధయ్య, మాదిగ కక్కడు ప్రధాన శిష్యులుగా చేసుకుని తత్త్వ ప్రబోధాలను చేశారు. కులాలు మనుషులు మధ్య అంతరాలను సృష్టిస్తాయి. లోకంలో అంతా మిధ్య అని బ్రహ్మంగారు భావించారు. భవిష్యత్తును కూడా తన తత్త్వాల ద్వారా ఆనాటి ప్రజల్లో ప్రచారం చేశారు.

బ్రాహ్మణులు శూద్రులు, వైశ్యులితరులు కలసి మధుపాన మత్తులైపోయేరు,
వేదములు అంత్యజుల పాలయిపోయేను.

॥హరి గోవింద గోవింద ॥

బ్రహ్మణులకు పీతలు మాలలకు మంచాలు
మహిలో వేసే దినము లోచ్చేనయా ! .... అంటూ – భవిష్యవాణితో

బ్రహ్మంగారు సాంఘిక విప్లవాన్ని తీసుకొొచ్చిన యుగపురుషుడు. అన్ని మతాలు ఒకటే దేవుడు ఒకడే ఏ మతం వారు పూజించినా ఆ దేవుడినే. దేవుడిని ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుతో పిలుస్తారు. ఒక్కొక్క విధంగా ఆరాధిస్తారు అనే తాత్త్విక చింతనను ప్రబోధించారు.

ఏ కులం నీదంటే లోకులం నవ్వింది !
.... అనే తత్త్వం పాడి సిద్ధయ్య
ప్రజలల్లో చైతన్యాన్ని తీసుకోచ్చాడు

---

20 భారతీయ దర్శనం. పుట: 244

21 విశ్వదర్శనం పుట:356–1997

**2. వేమన** : 17వ శతాబ్దానికి చెందిన యోగి వేమన తెలుగు నేలపై కులవ్యవస్థ తీవ్రంగా నిరసించిన శూద్రకవి. తాత్త్వికంగా విశాద్వైతి అని అత్యధికులు అభిప్రాయపడుతున్నారు. హేతువాది అని, చార్వాకుడని ఆరుద్ర రాశారు. ఆయన రెడ్డి అని, కాపు అని వాదాలు ఉన్నాయి... వేమన రెడ్డా ? కాపా ? రాయలసీమలో రెండూ ఒకటేనా ? అనే చర్చ అనవసరం.” అని డా॥ ఎన్. గోపి తన పరిశోధనాత్మక గ్రంథం వేమన్నవాదంలో రాశారు. సాంఘిక విప్లవ చరయితలు” గ్రంథంలో వేమన జంగం కులంలో పుట్టాడన్న తన అభిప్రాయపడ్డాడు. ఏది ఏమైనా వేమన కులవ్యవస్థపై అగ్రహం వ్యక్తంచేశాడు.

కులము గలుగువారు గోత్రంబు గలవారు
విద్యచేత విఱ్ఱవీగువారు
పసిడి గల్లువాని బానిస కొడుకులు
విశ్వదాభిరామ వినురవేమ..

కులం గోత్రం విద్య డబ్బు ఉందని విర్రవీగే వాళ్లంతా ధనమున్నవాడి బానిసలని వేమన ఈసడించుకున్నాడు.

మాల వాని నేల మరి మరి నిందింప
ఒడలనున్న మాంస మొకటిగాదె
వానిలోని వెలుగు వాని కులంబేది
విశ్వదాభిరామ వినురవేమ...

మాలను నిందించాల్సిన పనేమిటి మనుషులందరి ఒంట్లో ఉండే మాంసం ఒకటే కదా! మాలవాడిలో కూడా దైవం వెలుగుతూ ఉంటాడు. ఆ వెలిగే దైవానిది ఏం కులము?

మాలవాని నంటి మరి నీళ్ళ మునిగేరు
మాల కర్మచేత మాలడయ్యె
ఏల తెలియలేరో ఈ నర పశువులు .....

మాలవాడిని అంటుకుని నీళ్ళలో మునుగుతారు అలా చేయడమే వేమన దృష్టిలో మాలకర్మ తాము చేసింది మాలకర్మ అనని ఎందుకు తెలుసుకోరు అని ప్రశ్నిస్తాడు. తొలిసారి బ్రహ్మణవాదం తాత్త్విక విమర్శ చేసింది. వేమన మనుషులందరూ ఒకటే అనే భావాన్ని సాంఘిక విప్లవ చైతన్యం తీసుకువచ్చింది వేమనే.

పరమాత్మ దృష్టిలోనే బేధాలు మనుషుల మధ్య ఎందుకు అని ప్రశ్నించాడు. దేవర శైవ తరహాలో కులమత బేధాలను వదిలివేయాలని ప్రభోదించాడు.[22]

**3. అన్నమాచార్యులు :** ఆది వాగ్గేయకారుడు, సంకీర్తనాచార్యుడూ పదకవి పితామహుడూ తాళ్ళపాక అన్నమాచార్యులు క్రీ.శ. 1442–1530 కడపజిల్లా తాళ్ళపాక గ్రామంలో ఆయన జన్మించాడు. తెలుగులో తొలిసారిగా వాడుక భాషలో తెలుగు నుడికారంతో జానపద బాణీలలో పాటలు రాసినవాడు అన్నమయ్య. శ్రీ వేంకటేశ్వరుడి భక్తుడు. భక్తి యోగి, భక్తి శతకాలను కూడా రచించాడు. “అన్నమాచార్యుడు (32,000)

---

*22 విజయవిహారం : 38 :2005*

ముప్పై రెండువేల కీర్తనలు రచించిన మాట నిజమేకావచ్చు గాని కీర్తనలో 1500 దాకా రేకులలో కనబడుతున్నాయి." [23]

భక్తియోగి అన్నమాచార్యులు రాజాస్థానాలకు దూరంగా ఉండి వైష్ణవ భక్తి తత్త్వాన్ని ప్రచారం చేసి సర్వసమానత్వాన్ని ప్రభోదించాడు. విశ్వమంతటా పరబ్రహ్మ వ్యాపించి ఉందని కులబేధాలు, ఉచ్చనీచ భేదాలు లేవని అన్నమాచార్య లోక ప్రచారం చేశాడు.

కీర్తన : తందనాన ఆహి తందనానపురే

తందనాన భళా – తందనాన
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొకటే పర
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొకటే ॥తందనాన॥
కందువగు హీనకము లిందులేవు
అందలీ శ్రీహరే – అంతరాత్మ
ఇందులో జంతుకులమంతా నొకటే
అందరికి శ్రీ హరే అంతరాత్మ ॥తందనాన॥

నిండార రాజు నిద్రించు నిద్రయునొకటే
అండనే బంటు నిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు – మెట్టుభూమి యొకటే
చండాలుడుండేటి సరి భూమియొక్కటే ॥తందనాన॥

అనుగు దేవతలకును – అలకామ సుఖమొకటే
ఘనకీట పశువులకు కామ సుఖమొకటే
దిన మహూరాత్రములు తెగి ధనాఢ్యున కొకటే
నొనర నిరుపేదకును ఒకటే అవియు ॥తందనాన॥
.........................................
కడు బుణ్యులను బాపకర్మలను సరిగాన
జడియు శ్రీ వేంకటేశ్వరుని నామమొక్కటే ॥తందనాన॥

బ్రహ్మంతతో నిండిన ఈ లోకం బేధాలు లేవు వేటినీ వేరుచేసి చూడకూడదు. ఇందులో హెచ్చు తగ్గులులేవు. ప్రాణలంతా ఒకటే అందలి శ్రీహరి అంతరాత్మ రాజు నిద్రా, బంటు నిద్రా ఒకటే. తనకే జ్ఞానం ఉందనుకునే

*23 ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్రము – రెండవభాగం : 153:2001*

బ్రాహ్మణుడు, చెప్పులుకుట్టే చండాలుడు మెట్టే తిరిగేనేల ఒకటే, దేవతలకైనా, పశుపక్ష్యాదులకైనా కామసుఖం ఒకటే, పగలూ, రాత్రి ధనవంతుడికీ ఒకటే రకరకాల రుచులతో భోజనం చేసేవాడి ఆకలీ దొరికింది తినేవాడి ఆకలి ఒకటే, దుర్వాసనకు మోసేగాలి, సువాసనను మోసే గాలీ ఒకటే. ఏనుగు మీద కాసే ఎండా, కుక్క మీద కాసే ఎండా ఒకటే. పుణ్యాత్ముల్నీ, పాపాత్ముల్ని సమానంగా కాపాడే శ్రీ వేంకటేశ్వర (పరమాత్ముడు) నామమొకటనే ప్రచారం చేశాడు.

అన్నమాచార్యులు జానపద పక్కిలో సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో పదాలు అల్లి ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా అన్నమాచార్య కాలం నాటి సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవచ్చును. భక్తితత్త్వం ద్వారా సామాజిక చైతన్యానికి పూనుకున్న తొలి వాగ్గేయకారుడు అన్నమాచార్య.

## 3.14 ఆంధ్రప్రదేశ్ వైష్ణవమతం : వికాసం

భారతదేశంలో వివిధ మతములవారు విభిన్న కులములవారు వివిధ సంస్కృతులవారు మరి ఇతర దేశంలో లేదంటే అతిశయోక్తికాదు. ప్రాచీన కాలమునుండి భారతదేశంలో నేటికి ఎందరో మహనీయులు (ప్రవక్తలు) జన్మించి వివిధ మత సిద్ధాంతాలను స్థాపించారు. ఈ క్రమంలో అనేక మతాలు భారతదేశంలో ఉద్భవించాయి. అవి శాఖోపశాఖలుగా విస్తరించాయి. వీటన్నింటిని భారతీయులు తమ అభిష్టం మేరకు తమ జీవన శైలిలో మత ధర్మాలను అనుసరించి వాటిని జీర్ణించుకున్నారు. దేశంలో ఎన్ని మతములు ఆవిర్భవించినను 'వేదభూమి' గా పేరపొందిన భారతదేశమున వైదికమతములకున్న వ్యాప్తి, ఆదరణ ఇతర ఏ మతాలకు లేదని పేర్కొన్నవచ్చును. ఇటువంటి వైదిక మతములలో శ్రీ వైష్ణవ సంప్రదాయం లోకమంతా ప్రాచుర్యం పొందింది.

## 3.15 వైష్ణవ మతం - ఆరాధన పద్ధతులు

వైష్ణవులు భగవంతుని ఆరాధించే పద్ధతుల్లో స్వల్ప బేధాలున్నప్పిటికీ ఇంచుమించుగా అందరూ అనుసరించే పద్ధతుల్లో ఏకరూపత కన్పిస్తుంది. 'శ్రీహరికి' దాసులుగా ఉండి భగవంతునికి సేవ చేస్తూ మోక్ష మార్గం పొందడమే వైష్ణవుల కర్తవ్యం. శ్రీ హరిని సుప్రభాతంలో మేలుకొల్పి రాత్రి స్వామిని నిద్రపుచ్చేంతవరకూ సేవ చేయడం కూడా మహా భాగ్యంగా వైష్ణవులు భావిస్తారు. వైష్ణవులు స్వామిని ఆరాధించే సంప్రదాయం ప్రకారం బంగారంతోగాని, రాగితోగాని, వెండితోగాని శాస్త్ర ప్రకారం శంఖు చక్ర ముద్రలు వేసుకోవాలి. వుండ్రాన్ని మంత్ర పఠనం, ధ్యానం నామస్మరణ, సంకీర్తనం, వందనం, తీర్ధసేవనం, ప్రసాదం, భక్తి సేవనం, ద్వయాను సంధానం, తులసీరోషణం, తులసీదళ భక్షణం. ఈ విధమైన పంచ సంస్కారాలు ఆచరించనివాడే వైష్ణవుడని వీరి విశ్వాసం. పంచ సంస్కారాలు ఆచరించిన వైష్ణవుడు ఏ కులానికి, ఏ జాతికి సంబంధించినా కూడా పుణ్యపురుషుడేయని పురాణాలు చెబుతున్నాయి.[24]

---

*24 చూడు : హరిదాసులు, పుట:15)*

### 3.16 వైష్ణవ మత శాఖలు

| వడైకల్ (వడ-కలై) (వటకలాయి)<br>(ఉత్తర భారతశాఖ)<br>ఉత్తరభారతదేశ వైష్ణవ సంప్రదాయకులు. | తనళ (తెంగళై) (తెంకలాయి)<br>(దక్షిణ భారతశాఖ)<br>దక్షిణభారతదేశ వైష్ణవ సంప్రదాయాలు |
|---|---|
| 1. పరకాల మఠం (మైసూర్) | 1. ఈ శాఖ దక్షిణాదిన చాత్తాద, వైష్ణవులుగా శ్రీ వైష్ణవులుగా ఉన్నారు. |
| 2. ఆహోబిల మఠం (అహోబిలం) | 2. ఈ శాఖ తమిళ వేదాలకు మాత్రమే ప్రాధాన్యత యిస్తారు. |
| 3. అండమాన్ మఠం | 3. శ్రీ పిళ్ళైలోకాచార్యులు ఈ శాఖకు మూలం |
| 4. మునిత్రయ సంప్రదాయం | 4. వీరి అనంతరం శ్రీమణవాల మహామునులు, ఈ శాఖలో ప్రధాన వైష్ణవ ప్రచార సంస్థలుగా ఉన్నాయి. |
| | 5. భాగవద్రామానుజులు శ్రీ వైష్ణవ సిద్ధాంత వ్యాప్తి కోసం74 సింహాసనాధిపతులను నియమించారు. |
| | 6. మనవాళ మహాములు ఈ శాఖ వ్యాప్తికోసం తర్వాత అష్టదిగ్గజముల అనుపేర 8 మంది పండితులను నియమించారు. |
| | 7. వానమామలై జీయర్ |
| | 8. తిరుమలై ఎంజెరుమాన్ జీయర్ |
| | 9. భట్టర్ పిరాన్ జీయర్ |
| | 10. కోయల్ కన్ధాడై యాణ్ణన్ |
| | 11. ఎఱు మ్బియప్పా |
| | 12. అప్పిళ్ళార్ |
| | 13. ప్రతివాది భయింకర్ అణ్ణావీరందారు. ఈ ప్రచారకులు.[25] |

విశిష్టాద్వైత సిద్ధాంతం ప్రకారం మానవులంతా భగవంతుని దృష్టిలో సమానులే. రామానుజం అన్ని కులాలను వైష్ణవంలోనికి ఆహ్వానించారు. కాని కాలక్రమంగా ఛాందస వాదం బలపడడంతో వైష్ణవం శాఖలుగా విడిపోయి కులం పట్టింపులకు దారితీసినట్లు అవగతమవుతూంది.

25 చూడు : హరిదాసులు పుట :120

## 3.14 ఆంధ్రప్రదేశ్ తెలుగు సాహిత్యం విశిష్టాద్వైతం

క్రీ.శ. 11వ శతాబ్దంలో తూర్పు చాళుక్యులు మొదటి రాజధాని వేంగీ తదనంతరకాలమున రాజమహేంద్రవరంను రాజధానిగ చేసుకుని పరిపాలించారు. రాజరాజనరేంద్రుడు కాలం నుండి తెలుగు సాహిత్యం లభించింది. మనకు దొరికిన మొదటి కావ్యము ఆంధ్ర మహాభారతం. భారతాంధ్రీకరణంతో 'శ్రీ వాణి.. పద్యం వైష్ణవ సంబంధమగు శబ్దంతో ఆంధ్రీకరించడం విశేషం. సాహిత్యంతో పాటు మత సంస్కృతీ ప్రభావం భాషలపై కూడా ఉందనడానికి నిదర్శనం.

తమిళ దేశంలో మిక్కిలి ప్రచారంలోకి వచ్చిన భక్తి సాహిత్యం ప్రధానంగా వైష్ణవం ఆంధ్రదేశాన దక్షిణాపథంలో ప్రవేశించి వ్యాప్తిలోకి వచ్చింది. "క్రీ.శ. 11వ శతాబ్దము నుండి దేవాలయములలో ప్రధాన దేవతలే కాక పరివార దేవతలు కూడా ప్రతిష్ఠింపచేశారు. దేవాలయ నిర్మాణమునందు మార్పులు చోటుచేసుకున్నాయి. ద్రావిడ దేశము నందలి వైష్ణవ మత ప్రాబల్యం వలన 'తిరువాయ్‌మొళి' అను స్తోత్ర గ్రంథం క్రీ.శ. 11వ శతాబ్ది నుండి ప్రసిద్ధ విష్ణ్వాలయములందు గానం చేయబడుచు వచ్చినది. ఇందుకొరకై ఆయా దేవాలయములందు కొన్ని నిబంధనలు కూడా చేయబడినవి. దేవాలయ నిర్మాణం మందును పెంపు కల్గినది. నిత్య సూరులయిన పన్నిద్దరు వైష్ణవాళ్వారులను కూడా విగ్రహ రూపమున క్రీ.శ. 12 శతాబ్దం నుండి ప్రసిద్ధ దేవాలయములందు ప్రతిష్ఠించుట జరిగినది. కళ్యాణ మండపము, నాట్య మండపము మున్నగు వానిచే దేవాలయములు కళాపోషక సంస్థలుగా మారినవి. అవి ప్రాచీన సంప్రదాయాలను నేర్ప సంస్థలయినవి.[26]

"ఈ మతాల విజృంభణ ఆనాటి సాంఘిక ఆచార వ్యవహారాలో, సంగీతంలో, నృత్యంలో, సాహిత్యంలో దేవాలయ వాస్తు, శిల్ప నిర్మాణంలో మార్పులు సంభవించాయి. [27]

"క్రీ.శ. 1017 సం॥లో భగవద్రామానుజులు ఆవతరించి ఆళ్వారులు ప్రవచించిన పాశురములకు వేద ప్రామాణ్యమును కల్పించారు. విశిష్టాద్వైత సిద్ధాంత స్థాపన చేసి భారతదేశమంతట వ్యాపింపజేసిరి. వీరి ప్రభావం తెలుగు దేశమున కూడ ప్రాకినది. రామానుజాచార్యులు భారతదేశ యాత్ర చేసి విశిష్టాద్వైత ప్రచారం కావించి శైవులచే ఆక్రమింపబడిన తిరుమల, సింహాచలము, శ్రీకూర్మము వంటి ఆంధ్రదేశపు ప్రబల క్షేత్రములను వైష్ణవ క్షేత్రములుగా నిర్ణయించి స్థిరపరిచినారు" [28]

ఇదే కాలంలో ఆంధ్రదేశంలో అనేక చోట్ల వైష్ణవాలాయాలు వెలసినవి. ఇదే కాలంలో కొన్ని కుటుంబాలు వారు తమిళనాడు నుండి వైష్ణవ సంప్రదాయంగల కుటుంబాలవారు వలస వచ్చినట్లు తెలుస్తోంది. తూ.గో. ఆత్రేయపురం మండలంలో కొన్ని వైష్ణవ ఆచారాలను బట్టి తెలస్తోంది. అచ్చట జగన్మోహిని

---

*26 డా. చక్రవర్తుల రామానూజాచార్యులు పుట. 49*

*27 జానపద కళారూపాలు : 1992: 2*

*28 అముక్త మాల్యద– వైష్ణవతత్త్వము పుట. 41*

చెన్నకేశవ దేవాలయం ర్యాలి ప్రాంతంలో కొలువై ఉంది. కాకినాడ దగ్గర సర్పవరం భావనారాయణ స్వామి దేవాలయం, విశాఖపట్టణంలో వెలసిన సింహాచలం, బాపట్ల భావన నారాయణస్వామి దేవాలయం మొదలైన ప్రాంతాలలో ప్రధాన వైష్ణవ ఆలయాలు వెలసినవి. తమిళ వైష్ణవ భక్తి సంప్రదాయం ప్రకారం తమిళ భక్తి గ్రంథం 'తిరువాయిమొళి' పారాయణము చేయుట ప్రారంభమైనది. పన్నిద్దరాళ్వారులు దేవాలయ ప్రాంగణములలో విగ్రహరూపంన స్థిరపరచబడిరి వీరిని కూడా భక్తి ప్రవక్తలు దేవాంశ సంభూతులు అని కొలవడం ప్రారంభించారు. తరువాత స్థాపించబడ్డ దేవాలయాలలో పన్నిద్దరాళ్వారులను ప్రతిష్టించే సంప్రదాయం మొదలైయ్యింది. తెలుగులో వైష్ణవ మత వ్యాప్తికోసం రంగనాధ రామాయణం వ్రాయబడింది. ఈ కాలంలో మతగ్రంథాలలో కథనాలను ఆధారంగా చేసుకొని ఉపఖ్యానముఖలతో వైష్ణవ సాహిత్యం వెలువడింది.

ఓరుగల్లు రాజధానిగా కాకతీయుల పాలనలో 11వ 14వ శతాబ్దంలో ఓరుగల్లు ప్రాంతంలో వైష్ణవ సంప్రదాయాలకు మంచి ఆదరణ లభించింది. బ్రహ్మనాయుడు కూడా ఈ కాలంలో మత సంస్కరణలకు కృషి చేశాడు. క్రీ.శ. 13వ శతాబ్దంలో ఒక నూతన మతమావిర్భానికి శ్రీకారం చూట్టారు. అది 'హరిహరాద్వైతం' దీనిని నెల్లూరు పాలించు మనుమసిద్ధి ఆస్థాన కవి 'తిక్కన్న' స్థిరపరిచాడు. తాను ఆంధ్రీకరించిన భారతాన్ని హరిహరనాధునకు అంకితమిచ్చెను. తిక్కన్నచే వ్రాయబడిన నిర్వచనోత్తర రామాయణము వైష్ణవ గ్రంథమే తిక్కన కాలంలో కొందరు కవులు హరిహరాద్వైత సంప్రదాయమును పాటించారు. అయితే తరువాత వచ్చిన కవులు ఏదో ఒక సంప్రదాయాన్ని మాత్రమే అనుసరించడంతో ఈ సిద్ధాంతం పూర్తిగా మరుగునపడింది. దీనిని బట్టి ఈ కాలంలో కూడా మత పరమైన వివాదాలు చోటు చేసుకున్నట్లు స్పష్టమౌతుంది.

కాకతీయుల కాలంలో వైష్ణవ కావ్యములు వచ్చాయి. తెలుగులో భాస్కర రామాయణం, మార్కండేయ పురాణం, సంస్కృతమయిన నిరోష్ఠ్య రామాయణం ఉదార రాఘవం మొదలైనవి వచ్చినవి. ఇదే కాలంలో సూర్యదేవాలయం, రామప్పగుడి నిర్మించబడింది ఆంధ్రుల చరిత్ర 3వ భాగం ద్వారా తెలుస్తుంది.[29]

తమిళదేశం నుండి వైష్ణవాచార్యులు ఆంధ్రదేశమునకు వచ్చి రాజాశ్రయంలను పొంది వైష్ణవ మతంను ప్రజలకు బోధించినట్లు కవులు వైష్ణవ సంబంధ గ్రంథాల ద్వారా స్పష్టమౌతూంది.

వైష్ణవమత ప్రచారకులలో ఆంధ్రదేశంలో వైష్ణవ సంప్రదాయాన్ని ప్రబోధించినవారు "వేదాంతదేశికులు" వీరు విశిష్టాద్వైత సిద్ధాంత వ్యాప్తికి కృషిచేశారు. వైష్ణవము 'తెంగలై' 'వడగలై' యని (దక్షిణాది, ఉత్తరాది) రెండు శాఖలుగ విడిపోవుటకు వీరే కారకులని పేర్కొనవచ్చును. వీరి కుమారులు వరదాచార్యులు రాచకొండ సంస్థానమునకు వెళ్ళి అచ్చుట రాజ్యపాలన చేస్తున్న సర్వజ్ఞ సింగభూ పాలునకు వైష్ణవ మతం ఇచ్చినట్లు తెలుస్తోంది.

"శ్రీరంగక్షేత్రము వైష్ణవ పండితుడు పరాశర భట్టరు ఆంధ్రదేశమునకు వచ్చి గోదావరి మండలమున వైష్ణవ మత ప్రచారమునకు పాటుపడెను. కోరుకొండ పరిపాలకుడగు మమ్మాడి రెడ్డి నాయకుని శిష్యునిగా చేసుకొనెను." [30]

---

*29 వీర భద్రరావు చిలుకూరి పుట –24*

*30 ఆంధ్రుల సాంఘిక చరిత్ర పుట. 78*

రాజమండ్రికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోరుకొండ లక్ష్మీనారాయణసింహ స్వామి " కళ్యాణోత్సవం నేటికి జరుగుతాయి. ఇచ్చట ప్రతి ఏటా జాతీయ స్థాయి వైష్ణవమత సంప్రదాయగోష్టులు జరుగుతాయి.

అహోబిల మఠం తిరుపతి వైష్ణవ మఠాలు వైష్ణవ మతవ్యాప్తికి దోహదపడినవి. "రాజమహేంద్ర పరిపాలకులగు కుమారగిరెడ్డి, ఇతని తరువాత వచ్చిన వేమారెడ్డి వైష్ణవంను స్వీకరించారు". [31]

విజయనగర సామ్రాజ్యాధీశులలో తొట్టతొలి వైష్ణవంను స్వీకరించినవాడు విరూపాక్షరాయలు. ఇతని అనంతరం విజయనగర సింహాసనము అధిష్టించిన రాజులందరు వైష్ణవమతాన్ని స్వీకరించారు.

క్రీ.శ. 14వ శతాబ్దమున కొండవీడును పరిపాలించిన ప్రోలయ వేమారెడ్డి వైష్ణవ మతాభిమాని ఇతని ఆస్థాన పండితుడును ఎఱ్ఱన వ్రాసిన భారత భాగం, నృసింహపురాణం, హరివంశం అన్నియు వైష్ణవ గ్రంథములే. [32]

నాచన సోమన వ్రాసిన ఉత్తర హరివంశం ఈ కాలంలో వెలసిన వైష్ణవ కావ్యం ఎఱ్ఱన తరువాతవాడు పోతన రచించిన ఆంధ్రభాగవతము తెలుగునాట భక్తి మార్గమునకు రాచబాట వేసింది. వైష్ణవ భక్తి తత్త్వమునకు తెలుగు సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకుని తెలుగు ప్రజలను ఉర్రూతలూగించాడు. వైష్ణవ సంప్రదాయికుల (భక్తులు)కు వెలుగును ప్రసాదించాడు. వైష్ణవ మతాభిమానులకు భాగవతం పారయణ గ్రంథమైంది.

వైష్ణవ భక్తుడైన మడికి సింగన వైష్ణవ పురాణమగు పద్మ పురాణము. వసిష్ట రామాయణం రచించెను. నంది మల్లన్న సింగన్నలు జంట కవులు 'వరహపురాణం' అందించారు. అనంతమాచ్యుడు రచించిన భోజరాజీయం వైష్ణవ గ్రంథంగా పేర్కొనవచ్చును. భైరవకవి వ్రాసిన శ్రీరంగ మహాత్మ్యము వైష్ణవ కావ్యములు అందించారు. అనేకమంది కవులు వైష్ణవ భక్తితత్త్వ ప్రధానంగా కావ్యాలు రచించారు. కావ్యాలు రచించడమే కాక ప్రజలలో ప్రచారంలోకి తీసుకువచ్చారు. వైష్ణవ సంప్రదాయ సంస్కృతులు మతపరమైన ఆచారాలు ప్రజల ఆచరణలోకి తీసుకొనిపోయారు.

అనేకమంది వాగ్గేయకారుల వైష్ణవ సంకీర్తనలు ప్రజల హృదయాలలోకి చొచ్చుకుపోయాయి. సంకీర్తనాచార్యులు అన్నమాచార్యులు 32,000 వేల వైష్ణవ సంకీర్తనలను రాయడమేకాక జానపద బాణీలలో పాడి పండిత పామరులను సహితం చైతన్యవంతులను చేశారు. బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే పేదరాజు అంతారములు ప్రబోధించి వైష్ణవ మతవ్యాప్తికి కృషి చేశారు.

ఈ శతాబ్దిలోనే తాతాచార్యులు భట్టరు, చికాచార్యులు, శఠగోపయతి వంటి వైష్ణవచార్యులు తమిళ దేశం నుండి ఆంధ్రాకు వచ్చి వైష్ణవ మతం ప్రచారం చేసినట్లు తెలుస్తోంది. [33]

రాజమహేంద్ర పరిపాలకులగు కుమారగిరి రెడ్డి మరియు కాటయ వేమారెడ్డి వైష్ణవం స్వీకరించారు. విజయనగరాధీశుల మొదటి వైష్ణవం స్వీకరించినవారు విరూపాక్షారాయలు. తిరుపతిలో స్థిరపడిన ఆళ్వారుల సాంప్రదాయికులు తెలుగునాట మిగిలిన ప్రాంతంలో పర్యటించి వైష్ణవ మతమును ప్రచారం చేశారు.

*31 ఆంధ్రుల సాంఘిక చరిత్ర పుట. 78*

*32 ఆముక్త మాల్యద వైష్ణవ తత్త్వం పుట. 43*

*33 ఆముక్త మాల్యద వైష్ణతత్త్వం : 43*

తెలుగు కవులు అనేక సాహిత్య ప్రక్రియలలో వైష్ణవ సాహిత్యం వెలువరించారు. ఈ కాలక్రమంలో అనేక మార్పులు సమాజంలో చోటు చేసుకున్నాయి. వైష్ణవం సాంఘిక సమైక్యతకు దోహదం చేసింది. పండితుల నుండి పామరుల వరకు విష్ణు భక్తితత్త్వము చొచ్చుకుపోయింది.

### 3.17 తెలుగు సాహిత్యంపై -వైష్ణవ ప్రభావము

"సాహిత్యం వాఙ్మయ సారస్వత పదముల కంటేను కొంత పరిమితమైనది. "హితేన సహితం సాహిత్యమ్" అనుటచే సాహిత్యము మేలు కూర్చినట్టిది. ప్రీతిదాయకమైనది. నీతినిబోధించునది ధర్మ ప్రతిపాదనము చేయినది." (తెలుగు సాహిత్య సమీక్ష-1 పుట 3) మానవుని హృదయ వేదన కువశము కల్గించునదియే మతము. అట్టి మత స్వరూపమును బహిర్గతము చేయునట్టి సాధనమే వాఙ్మయిము. ఈ వాఙ్మయిమే ఒకొక విశిష్టార్థమునందు సాహిత్యముగా సిర్ధపడినది. మత వాఙ్మయిములు రెండును తెలుగునాట అన్యోన్యాశ్రయములై ప్రకాశించినవి.[34]

వేదమును ప్రమాణంగా చేసుకున్న భాగవత మతం, శ్రీ వైష్ణవ మతం, అను పేర్లుతో ఒకే వైష్ణ సంప్రదాయి తత్త్వమును నింపుకున్న విశిష్టాద్వైత సిద్ధం తావతరణముచే పరిపుష్టి పొందింది.

విశిష్టాద్వైతమున గల విష్ణు సంకీర్తనం,వైష్ణవలీలలు, విష్ణుగాథా కథనములు, భాగవత భక్తి మొదలై అంశాలు తెలుగు సాహిత్యంలో గ్రంథస్థమైనాయి. 11వ శతాబ్ద ప్రారంభంలోనే నన్నయ్య భారతమున ఆది శ్లోకం (పద్యం) శ్రీవాణీ...శ్రీకారం చుట్టాడు. భారతములో అనేక ఘట్టాలు కృష్ణ పరతత్త్వమునే బోధించుటం నగ్న సత్యం. రంగనాథ రామయణం

రా-- నిర్వచనోత్తర --- భాస్కర రామాయణాలు --- రామాభ్యుదయం, భాగవతం మొదలైన గ్రంథాల ఇతి వృత్తాంతం వైష్ణవ ధర్మబోధకంటే 13వ శతాబ్దికి చెందినవాడు ఆంధ్ర రచన వాఙ్మయి ప్రథమాచార్యుడైన కృష్ణమాచార్యుడు, తిరువామ్ మెళి'ని మొట్టమొదటి వచన బృంగ్రంగా రచించాడని కాకతీయరాజుల కాలంలో ప్రతీపరుద్రునికి సమాకాలిడైన తెలియచున్నది. ద్రావిడ కేదములకు అనువాదాలగా పేర్కొన్నబడుచున్న రచనలను సింహగిరి నరహరి వచనములు అని డా॥ యమ్. కులశేఖర రావుగారు ప్రచురించారు. ఈ గ్రంథం.

విశిష్టాద్వైత సంప్రదాయలకు ప్రామాణ్యంగాను "తిరువామ్ మొళి" కి వచన రూపంగా భావించారు.

తెలుగు సాహిత్యంలో మణి దీపం భాగవతం. పలికెడిది భాగవతమట, పలికించెడి వాడు రామచంద్రుడటనేఁ భగవదంకితం చేసి విశిష్టాద్వైతము అందలి పరతత్త్వమును ప్రబోధించాడు. తంజావూరు తెలుగుకవులు పై ఆళ్వారుల సంప్రదాయ ప్రభావం వలన వైష్ణవ సంబంధమైన కావ్యాలు వచ్చాయి. నాయక రాజల కాలములో తంజావూరు రాజ్యంలో వీర వైష్ణవం మహోన్నత స్థితికి చేరుకుంది. ఇచ్చటరాజులు కూడా వీర వైష్ణవులు వీరి ప్రోత్సహంతో వీరవైష్ణవం బాగా ప్రచారంలోకి వచ్చింది.

" విజయ రాఘవుని మతావేశము అంతా వ్రాయించిన విజయ రాఘవ నాయకుడు తండ్రిని మించిన వీర వైష్ణవుడు తంజావూరు రాజుల ప్రభావం అచ్చట కవుల, రచయితలు పై పడింది." ఇతర

---

*34 తెలుగులో తిరువామ్వెళి పుట : 51*

మతముల నిరసించి యిలన వెలయ వైష్ణవ మతం---నిలిపె శాశ్వతము గాఁగ అని రంగాజమ్మ మన్నారు దాస విలాసము నందు నుడివిన మాటలు సత్యం. నాయిక రాజుల కాలము నందు తంజావూరు రాజ్యంలో వీర వైష్ణవం మహోన్నత స్థితికి చేరుకుంది. వీరంతా వీర వైష్ణవులు కావడంతో వైష్ణవ సంప్రదాయాన్ని బాగా ప్రోత్సహించి వీర వైష్ణవ మత సంప్రదాయాని బాగా ప్రచారంలోకి తీసుకువచ్చారు.

### 3.18 శైవ - వైష్ణవ మత ప్రభావం

భారతీయులకు వేదములు ప్రమాణములు. ఉపనిషత్తులు ఆరణ్యకములు వాటి అనుబంధములు. హైందవ మత సాంప్రదాయములు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అధిష్టాన దైవములు వేదాలలో వారికి ప్రధానమనైన స్థానం ఉంది. ఇది దేవ వాఙ్మయము. భారతీయులు త్రిమూర్తులను ఈ కాలంలో స్తుతించి పూజించేవారు. వేదములలో తర్కవాదములు (అర్థవాదములు) ఉన్నాయి. అవి కథలు, వీటితో మానవ జీవిత చరిత్రలకు అనువర్తింపజేసి నూతన విషయాలు చేర్చి ధర్మ ప్రబోధకంగా ఉండేటట్లు ప్రజా ప్రయోజనం (కొరకు) కోసం వ్యాస మహాముని పురాణములను రూపొందించాడు. అవే నేటి వేదసారములు. అవి పద్దెనిమిది పురాణములు. వీటి ఉప పురాణములు పద్దెనిమిది. ఈ పురాణములలో

* "శివుడు ప్రధానుడుగా చెప్పబడిన పురాణములు శైవములు:

* విష్ణువు ప్రధానుడుగా చెప్పబడిన పురాణములు వైష్ణవములు. ఇది పురాణ వాఙ్మయం యొక్క సంక్షిప్త వివరణ.

హైందవ మత సాంప్రదాయాలను అనుసరిస్తూ యజ్ఞ యాగాదులు చేయడం జైనులు బౌద్ధులు వీటిని తిరస్కరించారు. ఇదే కాలంలో మత విప్లవాలు బయలుదేరాయి. ఉత్తర; దక్షిణ భారతదేశంలో చార్వక మతవాదలు విస్తృతంగా ప్రచారం సాగించారు. మత విబేధాలు చోటు చేసుకున్నాయి. ఇదే సందర్భంలో మాతాభిమానుల మధ్య అంతరాళను సమతుల్యం చేయడానికి ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో భారతదేశంలో ఎన్న మత సిద్ధాంతాలు వెలశాయి కొన్నివందల సంవత్సరాలు గడిచాయి. వేద సాంప్రదాయములకు విఘాతం కలిగిని (వీటి) తమ ఉనికిని నిలబెట్టుకుని దైదీప్యమానంగా వెలుగొందింది. దీనికి ప్రధాన కారణం ద్రావిడ దేశంలో (పౌరాణిక మతాలు) వైదిక సాంప్రదాయాలకు మక్కువ కనపరుస్తూ హైందవ ధర్మాల పట్ల సుముఖత చూపారు.

ఈ నేపద్యంలో నాయనారులను శివభుక్తులు శైవమతంను ప్రచారము చేశారు. ఆళ్వారులను విష్ణు భక్తులు వైష్ణవ మతంను ప్రచారము చేశారు. ఈ విధంగా వేద సంప్రదాయంతో కూడిన మతాలు భిన్న రూపాలుగా ప్రవర్తిల్లినవి. క్రీ.శ. 7వ శతాబ్దము నాటికి శైవ, వైష్ణవ మత ప్రాబల్యం పెరిగిపోయిందని చరిత్రకారుల అభిప్రాయం. 8వ శతాబ్దంలో శంకరుడు పూర్వ మీమాంసను ఖండించి అద్వైత మతంను స్థాపించాడు. వ్యాసుని బ్రహ్మ సుత్రాలకు భాష్యమును రచించి దానికి ఉత్తర మీమాంస అని పేరు పెట్టారు. జ్ఞానం వలన మోక్షం లభించునని శంకరుని అభిమతం. "మరణానంతరం జ్ఞానియైనవాని జీవాత్మ ఆవరణ భంగంచే పరమాత్మ యందు ఐక్యము నొందునని ఆయన సిద్ధాంతం."[35]

---

*35 తంజావూరు తెలుగు కవులు పుట : 375*

శంకరుడు జగద్గురువుగా విఖ్యాతి పొందారు. వివిధ ప్రాంతాలలో మఠాలను పీఠాలను నెలకొల్పాడు. జైన, బౌద్ధాది మతాలవారిలో వాగ్వాదంలో వోడించి వేదమత సంప్రదాయాలను ఉద్ధరించాడు.

11వ శాతాబ్దంలో రామానుజుడు ముందు కాలంలో ఆళ్వారులుచే పౌరాణిక మతంగా వర్ధిల్లుతున్న వైష్ణవమతంను దేవ మతంగా రూపొందించారు. దానికి విశిష్టాద్వైతమతమని పేరు. రామానుజుడు కాలంలో అనేక మత సంస్కరణలు జరిగాయి. విశిష్టాద్వైతమునకు శ్రీ వైష్ణవమని (లేదా) వీరవైష్ణవమని ప్రఖ్యాతిగాంచింది. 7వ శతాబ్దంలో శైవ వైష్ణవ మతాలకు కులబేధాలు లేవు. తక్కువ కులమువారు సైతము భక్తులై అగ్రకులాలవారి పూజలను అందుకుని గౌరవము పొందారు. వైరాగ్యం శైవులకు ప్రధానమైతే భక్తి వైష్ణవులకు ముఖ్యం. స్కాంధాది పురాణాలు శైవులకు ప్రమాణాలు అయితే భాగవతాది పురాణాలు వైష్ణవులకు ప్రమాణములుగా భాసిల్లినవి. శ్రీరంగంలో విష్ణుతత్త్వాన్ని ప్రచారంచేశారు. ఆళ్వారులు తమిళదేశంలో వైష్ణవ వాఙ్మయం ఉ ద్భవించింది. తమిళభాషలో సుతులు ప్రబంధాలు వచ్చాయి. మహాపండితులైన శఠకోపుడు, నాథముని, శ్రీరామమిశ్రుడు, యామునాచార్యులు మొదలైనవారు వైష్ణవ సాంప్రదాయాలను విస్తృతమైన ప్రజావ్యాప్తిలోకి తీసుకువచ్చారు.

కుమారిలభట్టు సకల శాస్త్రాలలో నిష్ణాతుడు ఆంధ్రుడు జైన, బౌద్ధమత పండితులలో వాగ్వాదాలకు దిగి వారినోడించి వేదకర్మల ప్రామణ్యం ప్రతిష్టింపచేసి జైమిని సూత్రములకు మహాభాష్యం రాశారు. దీనికే పూర్వ మీమాంస అని పేరు. ఆయన ప్రతిష్టింపచేసిన మతమునకు భాట్ట మతం (లేదా) కర్మమతమని పేరు పెట్టాడు. శ్రీరామానూజాచార్యులవారు ద్రావిడ దేశంలో ప్రబంధాలన్ని సేకరించి కొన్ని మత సంస్కరణలు చేసి వైష్ణవ మతమును విస్తృతమైన ప్రచారంలో తీసుకొచ్చారు. కొన్ని భారతదేశమంతా ప్రచారంలో తీసుకొచ్చాడు. రామానుజుల కాలంలో కన్నడరాజ్యంతో పాటు ఇతర ప్రాంతాల వారు  వివిధ కులాలవారు వైష్ణవం స్వీకరించారు. దళితులుకూడా శంఖు చక్రాలు ముద్రించి వైష్ణవులగా మార్చారు.

ఆంధ్రదేశములో వైష్ణవ మతం సన్నగిల్లి శైవ మతం ప్రాబల్యంలో వచ్చింది 12వ శతాబ్దంలో మల్లికార్జున పండితారాధ్యులు శ్రీశైలంలో ఘోరమగు తపస్సుచేసి వీరశైవ మతమునకు బీజము వేశాడు.

"కళ్యాణ పురాధీశుండగు బిజ్జలుని మంత్రి బసవేశ్వరుడు బసవేశ్వరుడు నందీశ్వరుని యవ తారమని లోకంనందు ప్రతీతి. బసవేశ్వరుడు వీరవైవ మతంను మిక్కిలి వ్యాప్తిలోకి తెచ్చాడు" ఈ కాలంలో ఆంధ్రదేశంలో మత సంస్కరణ జరిగినట్లు తెలుస్తోంది.

కుల బేధాలు లేకుండా అందరును సమానంగా ఆదరించడంతో పాటు పంచములను కూడా శైవ మతంను యిచ్చి మత ప్రబోధ చేశారు. నేటి అన్ని కులాలలోను శైవ భక్తులు ఉన్నారు.  నేటికి దళితులలో 'మాలజంగాలు' శైవ సంబంధమైన ఆచార సంప్రదాయాలతో జీవనం సాగిస్తున్నారు. వీరి మాలలు పరిశీలిస్తే ఆనాడు జరిగిన మత సంస్కరణ కారణం కావచ్చని తెలుస్తోంది. వైష్ణవులు  మాలదాసరులగాను శైవులు మాల జంగాలు ఉన్నారు.

వీర శైవ మతం వ్యాప్తిలోకి రావడంలో ఆంధ్రదేశంలో శైవ సాహిత్యం విస్తృతం ప్రచారంలోకి వచ్చింది. నన్నిచోడుడు కుమార సంభవంకావ్యం. పాల్కురికి సోమనాధుని– పండితా రాధ చరిత్ర, బసవ పురాణం (ద్విపదకావ్యం) శివలింగలీలలు చిన్న బసవ పురాణాలు వెలశాయి.

శ్రీనాధుని–భీమఖండం, కాశీఖండం, హరవిలాసం మొదలైన గ్రంధాలు వీరశైవ మత ప్రచారం కొరకు వ్రాయిబడినది. ఈ కావ్యాలలో వీర శైవ మతం మరియు మతాచార వ్యవహార సంప్రదాయాలు విస్తరించినట్లుగా స్పష్టమౌతున్నాయి. 15వ శబ్దం చివరకు దాదాపుగా శైవ వైష్ణవ సంబంధమైన రచనలు వచ్చాయి.

### 3.19 శ్రీ కృష్ణ దేవరాయలు కాలం - శ్రీ వైష్ణవ మత వైభవం :

16వ శతాబ్దం నాటికి రాయల ఆస్థానం అష్టదిగ్గజ కవుల సాహిత్యం రచనలతో శోభిల్లుతుంది. రాయల నాటి కొలువు ప్రబంధ యుగంగా పేర్కొన్నారు. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో వెలుగునాట వైష్ణవ సంప్రదాయం ఉన్నతమైన శిఖరాలకు చేరుకుంది. రాయులు వైష్ణవుడు అవడం వలన వైష్ణవ ఆచార్య సంప్రదాయలు ఆయన బాల్యం నుండి జీర్ణించుకున్నాడు. ఆముక్త మాల్యద వైష్ణవ కార్యమును రచించి వైష్ణవ భక్తితత్త్వమును చాటుకున్నాడు. శ్రీకృష్ణ దేవరాయల 'తిరుమల' సింహాచలంతో పాటు వివిధ వైష్ణవ దేవాలయలకు పంచ లోహ విగ్రహలను మరియు అభరణలను దానము చేసి ఆయన కాలంలో  వైష్ణవ దేవలయం అభివృద్ధికి తోడ్పాడు కలాంతరాలు (కులబేధాలు) రాకుండా సమానత్వము కోరుకున్నాడు. ప్రబోధించడానికి భక్తి ప్రధానంకానీ, కుల ప్రధానం కాదని ఆముక్తమల్యదలో మాలదాసరి ద్వారా నిరూపించాడు. పెద్దన మను చరిత్ర, తిమ్మన పారిజాపహరణము. ఎల్లనార్యుడు రాధామాధము. తెనాలి రామకృస్ణ, పాండురంగ మహాత్మ్యం, భటుముక్తి వసుచరిత్ర, సింగసూరన్న– కళా పూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమన్నం, రాఘవ పాండవీయం, మొదలైన ప్రబంధాలు వీరి కాలంలో వెలసినవి. సంకుసాల నృంహకవి కవికర్ణ రసాయనం, హరిభట్టు అనువదించిన నారసింహపురాణం, వరహపురాణం, మత్స్యపురాణం, వెన్నెల కంటి – విష్ణుపురాణం, కందుకూరి రుద్రకవి సుగ్రీవ విజయము (యక్షగానం) మొదలైన సాహిత్య ప్రక్రియ ఈయన కాలంలో వెలసినవి. సంబంధిత చిహ్నాలతో  "విజయనగర సామ్రాజ్యలో నాణెములపై వైష్ణవ లాంచనములను వేయించి వైష్ణవ మతవ్యాప్తికి మిక్కిలి కృషి చేసిరి. వారి నాణెములపై హనుమంతుడు, గరుడు, వెంకటేశ్వరుడు, బాలకృష్ణుడు, లక్ష్మి రాముడు, శంఖచక్రాలు, లాంఛనాలుగా ముద్రింపబడెను.[36]

శ్రీ కృష్ణ దేవరాయలకాలంలో ఆంధ్రదేశమందు అంతట వైభవంగా వైష్ణవ మత సంప్రదాయం దేదీప్యమానంగా వెలుగొందింది.

.

*36 ఆంధ్రుల చరిత్ర పుట –190*

నాలగవ అధ్యాయం

# మాలదాసరులు - సాంఘిక సంస్కృతి - జీవన విధానం

## 4.0 పరిచయం

మాలదాసరుల జీవన విధానంలో సాంఘికాచారాలు భిన్నంగా ఉంటాయి. సాంఘికాచారాలు అనేవి మానవుని సామూహిక జీవనానికి సంబంధించినవి. తరతరాల ఆచారాలుగా వీటిని భావించవచ్చును. సాంఘిక జీవితంలో మానవునికి ఒక తరం నుండి మరో తరానికి సంక్రమిస్తూ ఉంటాయి. ఆచార సంప్రదాయాలు ఎన్నో విధాలుగా ఉంటాయి. కొన్ని కాలక్రమంలో కలసిపోయి ఆచరణ కోల్పోతూంటాయి. సాంఘికాచారాలు వ్యక్తిగతమైన నైపుణ్యం కంటే ఆయా సామాజిక ఆశయాలను ప్రతిబింబిస్తాయి.

మనిషి జీవిత ప్రయాణంలో ప్రధానమైన కొన్ని సందర్భాలుంటాయి. అవి పుట్టుక, పెళ్ళి, మరణం. మనిషి సాంఘికంగా అనుసరించే ఆచార సంప్రదాయాలు పుట్టుకతోనే ప్రారంభించబడతాయి. తరువాత చెప్పుకోదగిన సంఘటన మరణం. మరణానికి సంబంధించిన కర్మకాండలు ఆచార సంప్రదాయాలు ఉంటాయి. మనిషి జీవితంలో వివాహం కూడా ముఖ్యమైన ఘట్టం. మనిషి మనుగడకు వంశాభివృద్ధికి వివాహం మొదటి మెట్టు. యుక్త వయస్సు వచ్చిన పిల్లలకు (ఈడు వచ్చిన పిల్లలకు) కుటుంబపరంగా కొన్ని ఆచారాలు చేస్తారు. వీటితోపాటు కొన్ని ఆంక్షలు విధిస్తారు. ఆడపిల్లల్లో రజస్వల వేడుకలు చేసే సందర్భాలున్నాయి. ఇవి వాస్తవానికి నమ్మకాలకు సంబంధించినవి అయినా అవి ప్రత్యేకమైన సంబంధాలను చూచిస్తాయి. అందుకే సంఘంలో విశేషమైన ప్రాధాన్యత ఇస్తున్నారనపిస్తుంది. మానవుని నుండి నమ్మకాలను విడదీయలేనంత అనుబంధం పెనవేసుకుపోయింది. నమ్మకాలు తాతలనాటి నుండి ఆయా సమాజాల నుండి సంక్రమించినవే. నమ్మకాలు (విశ్వాసాలు) వలన వాళ్ళు ఆచరించే పద్ధతుల వలన వారికి తృప్తి విశ్వాసం ఉంటుంది. వీటివలన అంత ఇబ్బంది ఉండకపోవచ్చు. అయితే మూఢ నమ్మకాలను బట్టి ఏర్పడినవై ఉంటాయి. ఇటువంటి నమ్మకాలు మాలదాసరులలో కూడా మనం చూడవచ్చును. మాలదాసరులు వైష్ణవ మతచారం పాటిస్తూ బ్రాహ్మణ సంస్కృతిని అనుసరించారు. దాసర్లు చిన్నపిల్లలకు 3వ నెల, 9వ నెల బాలలకు బాలగ్రహ పట్టిందని విబూది మంత్రించి (తాయిత్తులు) యిస్తూ ఉంటారు. గాలి, దయ్యం పట్టిందని మంత్రతంత్రాలు వేసి తాళ్ళు, రక్షరేకులు (తాయిత్తులు) యిస్తూ ఉంటారు. గ్రామీణులలో నమ్మకం కల్గిస్తాయి. జానపదులకు వీటిపైన అపారమైన నమ్మకం ఉంటుంది.

మాలదాసరులు మాలలకు వివాహాది శుభకార్యములు కర్మకాండలు చేస్తారు. మాలలకు బ్రాహ్మణులుగా వ్యవహరిస్తారు. చెన్నకేశవస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామిని ఆరాధ్య దైవాలుగా భావిస్తారు.

విశిష్టాద్వైత మతానన్ని అనుసరిస్తారు. శ్రీమాన్ రామానుజాచార్యుల వారిని మత గురువుగా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం భిక్షాటనం చేయడం ప్రధాన వృత్తి వీరిది.

పండగలు, జాతరలు (ఉత్సవాలు) గృహసంబంధమైన ఆచారాల్లో అందరు కలిసి పాల్గొంటారు. వినోదాలు, ఆటలు, పాటలు, కోలాటం, నాటకాలు, గేయ గాధలలో ధనుర్మాసంలో అందరు ఒకచోట కలసి వేడుకలు జరుపుకుంటారు. మాలదాసరులలో జీవన విధానంలో నేటికి కొనసాగుతున్న మూలికా వైద్యం జానపద వైద్యం కూడా సాంఘికాచారాలలో ఒకటిగా పేర్కొనవచ్చును. దాసరుల వైద్యంలో మూలికా, మంత్రతంత్ర వైద్యాలు కూడా ఉన్నాయి. వీరు అనుసరించే వైద్య పద్ధతులపై పరిశోధన చేయవలసి వుంది.

### 4.1 సంస్కృతి :

సంస్కృతి అనే పదాన్ని నిర్వచించడం చాలా కష్టం. పండితులకే సాధ్యంకాక పలు విధాలుగా నిర్వచించారు. అందుకు కారణం. ఇది అనేక విషయాల సమాహారరూపం కావడమే.

సాధారణంగా మంచి పద్ధతులు, మంచి ఆలోచనలు మంచి అభిరుచులు, మంచి నడవడి, మంచి ప్రవర్తన వుంటే అటువంటి వ్యక్తిని సంస్కారి అని అంటారు. Cultured person అటువంటి వ్యక్తుల కుటుంబాన్ని Cultured family అని అంటారు. అంటే మంచి రుణాల సముదాయాన్ని సంస్కృతి అని అంటారు. సంస్కృతి అనగా సంస్కరించబడింది. సంస్కృతి అనే పదం కేవలం వ్యక్తులకే గాక ఈ పదం ఒక (వ్యవస్థకు) జన సముదాయానికి కూడా వర్తిస్తుంది. ఒక జాతి ప్రజలు తాము మంచి పద్ధతులు అని అనుకున్నవాటిని ఆచరిస్తారు. వారు ఆచరించిన పద్ధతులు కాలక్రమణ ఆ జాతి యొక్క ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలుగా కొనసాగుతాయి. ఆ సాంప్రదాయాలను కూడా సంస్కృతి అంటారని డా. ముప్పాళ హనుమంతరావు అభిప్రాయపడ్డారు.

**సంస్కృతి స్వభావం – పరిణామం :** సంస్కృతి స్వభావసిద్ధమైనది కాదు. అది కాలమాన పరిస్థితుల ప్రకారం మారుతూ ఉంటుంది. సంస్కృతి విద్యవలన, విద్యావంతుల వలన వస్తుందని కొందరు, జన్మతః వస్తుందని మరికొందరు అంటారు. కాని అది వాస్తవం కాదు. ఒక జాతి కొన్ని మౌళిక విలువలను ఏర్పాటు చేసుకొని జీవించే విధానం సంస్కృతి. అది ఒక వ్యక్తికి సంబంధించినదికాదు. సమాజపు జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాక ఒక జాతి ప్రజల ఆచార వ్యవహారాలు, మత పద్ధతులు, జీవన విధానం వేషభాషలు, ఆహార విహారాల సంస్కృతి ఈ సంస్కృతి ఒక తరం నుండి మరియొక తరానికి వారసత్వంగా సంక్రమిస్తుంది. అది వ్యక్తి నిర్మాణం కాదు. జాతి నిర్మాణం.

అట్లే మానవ సంస్కృతి ఒకనాడు అవతరించిందికాదు. తరతరాల అభివృద్ధి. మానవుడు భూమి మీద జన్మించిన నాటి నుండి అనేక దశలుగా సంస్కృతిని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నాడు. ఇందుకు విద్య ఉపకరిస్తుంది. అందువలన సంస్కృతి అనేక మార్పులకు, చేర్పులకు లోనై నేటి దశకు చేరుకున్నది. అయితే ఈ పరిణామం శాశ్వితం కాదు. కాలానుగుణంగా మారుతూనే వుంటుంది.[1]

**సంస్కృతి నిర్వచనాలు :** సంస్కృతి ఇంతటి విస్తృతమైనది కనుక దానిని పలువురు పండితులు పలు విధాలుగా నిర్వచించారు. మానవ సముదాయాలు గాని జాతులు గాని, వ్యక్తులుగాని మానసికంగా

---

*1 చూడు ఎ.పి.పియస్.సి. ఉద్యోగసమాచార పత్రిక డిశంబరు సంస్కృతినాగరికత – వారసత్వం వ్యాసం నుండి : 2007*

భౌతికంగా వున్నత దశను అందుకోటానికి చేసే నిరంతర కృషే సంస్కృతి అని ఖండవల్లి లక్ష్మీరంజనం వ్యాఖ్యానించాడు.

ఒక తరం నుండి మరియొక తరానికి సంక్రమించే విలువల సముదాయమే సంస్కృతి అని గ్రంపల్లాన్ అనునతడు అన్నాడు. పరిసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకుంటూ తన జీవన విధానాన్ని మెరుగు పరచుకోటానికి మానవుడు చేసే ప్రయత్నమే సంస్కృతి అని కోనిగ్ అను పండితుడు వివరించాడు.

**వారసత్వ సంస్కృతి :** ప్రతి సమాజం తమ పూర్వీకుల నుండి అనేక ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు, భావ సంపద, ఒక తరం నుండి మరొక తరం వరకు పరంపరగా వస్తూ వుంటుంది. ఆ విధంగా పరంపరగా వచ్చే విజ్ఞానం నైపుణ్యాన్ని సాంస్కృతిక వారసత్వం అంటారు. ఈ తరం సంపాదించే విజ్ఞానం ఆస్తులు తరువాత తరం వారికి వారసత్వం అవుతాయి. భారతీయులకు ఉన్నత లక్షణాలు కలిగిన సాంస్కృతిక వారసత్వం పరంపరంగా వుస్తున్నదే. అటువంటిదే ఈ మాలదాసరుల సంస్కృతి జీవన విధానం.

## 4.2 జననం

మనిషి జీవితంలో ప్రధానమైనది పుట్టుక. పుట్టుకకు సంబంధించిన ఆచారాలు ప్రతి సమాజంలోను కన్పిస్తాయి. పుట్టుకకు సంబంధించిన సంస్కారాలకు సంబంధించిన ఆచారాలు మన ప్రాచీన కావ్యాల్లో పురాణ ఇతిహాసాలలో కన్పిస్తాయి. ఈ ఆచారాలు సాంఘిక జీవితంలో చోటుచేసుకున్నాయి. స్త్రీకి 'మాతృత్వం' అనేది చాలా ప్రాముఖ్యమైనది. సంతానం కోసం పూజలు, వ్రతాలు చేయడం మన జానపద కథలలో దర్శనమిస్తాయి. ఇటువంటి విశ్వాసాలు మాలదాసరుల్లో కూడా ఉంది. రావిచెట్టుకు, వేపచెట్టుకు పెళ్ళి చేస్తే సంతానం కల్గుతుందని రావి చెట్టుకు పూజచేసి ఆ చెట్టును కౌగిలించుకుంటే సంతానం కల్గుతుందని నమ్మకం. ఇటువంటి నమ్మకాలు దాసరుల్లో కూడా ఉన్నాయి.

దాసరుల స్త్రీలలో గర్భందాల్చినప్పటి నుండి ప్రసవించే వరకు అనుసరించే ఆచారాలు దాసర్లు కొనసాగిస్తున్నారు. గర్భవతిని 6వ నెలలో పుట్టింటికి తీసుకెళ్ళే ఆచారం ఉంది. గర్భవతి పుట్టింటికి వెళ్ళిన తరువాత అబ్బాయి తాలుకా (అత్తవారింటివాళ్ళు) బంధువులు పిండి వంటలు, తినుబండారాలు, గానుగనూనె మొదలైనవి 'సారి'గా తీసుకెళ్తారు. సీమంతం అనే ఆచారం వీరిలో చాలా అరుదుగా కన్పిస్తుంది. దాసర గర్భవతులు కొన్ని నమ్మకాలను పాటిస్తారు. 1. గర్భవతులు భోజనం చేసి పగలు నిద్రపోకూడదు. 2. రాత్రులు తలకు స్నానం చేయకూడదు, 3. సాయంత్రం అనగా పక్షులు గూటికి వెళ్ళె సమయంలో ఆరుబయట తిరగకూడదు, 4. బాలింత ముఖం శూలింత చూడకూడదు, 5. 'తితవ' అనే పక్షి కూస్తే దిష్టి తీయాలి, ఈ పక్షి శబ్దం వింటే అపశకునంగా భావిస్తారు. ఇందులో కొన్ని ఆరోగ్య సూత్రాలతో ముడిపడినవి కూడా ఉన్నాయి.

ఈ నమ్మకాలు దాసరులు పాటిస్తారు. వాటిని విశ్వసిస్తారు. ప్రసవించిన తరువాత బిడ్డకు ఏడవ రోజున లేదా తొమ్మిదవ రోజున స్నానం చేయిస్తారు. పురిటినీళ్ళ స్నానం చేయిస్తున్నట్లు బంధువులకు ముందుగానే తెలియజేస్తారు. అత్తంటివారు బిడ్డకు బట్టలు, గనుగనూనె, పాత బెల్లం మొదలైన వస్తువులు తీసుకొస్తారు. చంటిబిడ్డ పుట్టిన వెంటనే గడియలు, తిథి, నక్షత్రం చూసి పేరు నిర్ణయిస్తారు. పంచాంగం దాసరులే స్వయంగా చూస్తారు. కాబట్టి బ్రాహ్మణుల దగ్గరకు వెళ్ళరు. ప్రధానంగా చంటిబిడ్డ పుట్టిన గడియలలో

దోషాలుంటే శాంతులు చేస్తారు. మేనమామకు, భర్తకు దోషాలుంటే వాటికి వారే శాంతులు నిర్వహించి శాంతులను పోగొడతారు.

**బాలింత స్నానం :** బాలింత స్నానానికి మాలపల్లెలో అన్ని కుటుంబాల వారు గోరువెచ్చని నీళ్ళు బిందులతో తీసుకొని వెళ్తారు. బాలింతకు స్నానం చేయించే ముందు బాలింత అరుగుమీద పసుపు ఉంచుతారు. వచ్చిన మహిళలు ఆ పసుపు ముఖానికి కాళ్ళకు చేతులకు పూసుకుంటారు. బాలింతను నులకమంచం మీద కూర్చోబెట్టి స్నానం చేయిస్తారు. 21 బిందులతో పసుపు కలుపుతారు. బాలింతకు ముత్తయిదువులచేత పసుపు రాయించి ముందు తొమ్మిది బిందులు నీళ్ళు వేస్తారు. తరువాత ఎన్ని బిందుల నీళ్ళు వస్తే అన్ని బిందులు నీళ్ళతో స్నానం చేయిస్తారు. స్నానం అయిన తరువాత తలకు సాంబ్రాణి/గుగ్గిలం లేదా పసుపుతో కురులకు పొగ బెట్టిన తరువాత బిడ్డకు కూడా స్నానం చేయించి (ఇద్దరును) తల్లి బిడ్డను కూర్చోబెట్టి ఆశీర్వదించి మంగళహారతులు యిస్తూ పాటలు పాడుతారు.

**మంగళహారతి పాట...**

మంగళము హరి ముద్దు గుమ్మకును
బంగారు బొమ్మకా కొమ్మ సుగుణమ్ములకును
ఇమ్ముగా సకల లోకములేడి త్రిభా
వమ్ముగల చూడి కుడ తమ్మకిపుదు ॥ జయ॥ నిత్య॥ మంగళం

ఇమ్ముగల్గిన నూపురమ్ములకు మట్టిలర
వమ్ములకు ఘన పావడమ్ములకును
కమ్మలకు కర కరిణమ్ములకు చంద్రహా
రమ్ములకు రవికుల పదమ్ములకును[2] ॥ జయ॥ నిత్య॥ మంగళం

బాలింతకు ఆ రోజు భోజనం నెయ్యి, కారపుపొడి, ధనియాలపొడి, శొంఠిపొడితో అన్నం పెడతారు. బాలింతకు వీటితో పాటు "ములగాకు తెలగపిండి" కూర కూడా వడ్డిస్తారు. బాలింతకు భోజనం పెట్టేముందు కుక్కకు పూజచేసి పసుపు రాసి బొట్టు పెట్టి మూడు ముద్దలు దానికి పెట్టిన తరువాత అందరు భోజనం చేస్తారు.

**చంటిబిడ్డకు చురకలు వేయడం :** బిడ్డ పుట్టిన రెండు వారాలకు దీపం వెలుగున సూదె కాల్చి ఆముదంలో ముంచి చంటిబిడ్డ బొడ్డుపైన ఎడమ ప్రక్కన మూడు, కుడిప్రక్కన మూడు మధ్యబాగంలో మూడు మొత్తం తొమ్మిది చురకలు వేస్తారు. ఈ పద్ధతి 1980వ దశకం వరకు కొనసాగించారు. ఇలా చురకలు వేస్తే బొడ్డు, పొట్టకు సంబంధించిన జబ్బులు రావని వీరి నమ్మకం. చంటి బిడ్డలకు చురకలు వేసే క్రమంలో కొన్నిసార్లు వికటించి బిడ్డలు మరణించిన సందర్భాలున్నాయి. 90వ దశకంలో వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో వైద్యులు, చదువుకున్నవారు అవగాహన కల్పించడంతో చురకలు వేసే పద్ధతిని పూర్తిగా మానుకున్నారు.

---

*2 పాట సేకరణ : మంగళ హారతులు పాడుతున్న మహిళలు తూ.గో. నగరం*

**బిడ్డకు మీది పళ్ళు ముట్టించడం / తినిపించడం :** చంటి పిల్లలకు సహజంగా 6 నెలలు తరువాత పాలపళ్ళు వస్తాయి. అవి క్రింద రావచ్చు, పైన రావచ్చు. అయితే పాలపళ్ళు పైన వచ్చినప్పుడు మేనమామలకు దోషంగా భావిస్తారు. దానికి దాసరులే శాంతులు నిర్వహిస్తారు. ఇటువంటి సంప్రదాయాలు మాలలు కూడా పాటిస్తారు. మంచి మూహూర్తాన మేనమామలను పిలిపించి బిడ్డ స్నానం చేయించి మేనమామలు తీసుకొచ్చిన కొత్త బట్టలు బిడ్డకు వేస్తారు. చంటి బిడ్డకు మేనమామలకు మధ్య తెరగా పంచె పట్టుకుని ఒక పళ్ళెంలో నూనె పోస్తారు. చంటి బిడ్డ ముఖాన్ని నూనెలో చూసి కనిపించిన బిడ్డ ప్రతిమను కాలు బ్రొటనవేలుతో తాకుతారు. తరువాత తెరను తొలగిస్తారు. దాసరి గురువు పురోహితుడుగా వ్యవహరించి శాంతి మంత్రాలను పట్టిస్తాడు. ఈ విధంగా మేనమామలకు బిడ్డనుండి కీడు పోతుందని వీరి విశ్వాసం.

### 4.3 వృత్తిపనులు - ఇల్లు నిర్మాణం

దాసరులు తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను పాటిస్తూ జీవనం సాగిస్తున్నారు. పూర్వీకుల నుండి జీవనోపాధి దిశగా పయనించే క్రమంలో ఏదో ఒక వృత్తి పనిలో నిపుణిత ప్రదర్శించి వివిధ రకాల వస్తువులు తయారు చేయడం ప్రారంభించారు. ఆ విధంగా మనిషి అవసరతలు గుర్తించి వస్తువులను తయారు చేయడం ప్రారంభించారు. అలా వస్తువులను తయారు చేయడంలో దాసర్లు తమ సృజన ప్రదర్శించి ఉంటారు.

దాసర్లు ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఏదోక (ఆడ/మగ) చేతి పనులు చేస్తూ ఉంటారు. ప్రధానంగా తాటాకుతో రకరకాల వస్తువులను తయారుచేస్తారు. చిన్నపిల్లలకు ఆట వస్తువులు పిట్టలు, గిలిగిచ్చికాయలు, గాలిగిరులు, చేపల అల్లికలు మొదలైన వస్తువులు తయారుచేస్తారు. తాటాకు ఇసునకర్రలు, గొడుగులు, చేపలు పట్టడానికి ఊతలు, బుట్టలు, తాటాకు పెట్టెలు, తాటాకు తలదిండులు, నీళ్ళు చేదలు, చిన్న చిన్న చాపలు మొదలైనవి తయారు చేస్తారు. ఇవి బయట సంతల్లో అమ్ముతారు. రంగు కాగితాలతో ఆటవస్తువులను కూడా తయారుచేస్తారు. కాలక్రమంగా తాటాకు ఆట వస్తువులు మరుగౌతున్నాయి. చిన్నపిల్లల ఆటవస్తువులు ఎవరు కొనకపోవడంతో తాటాకు బొమ్మలు చేసేవాళ్ళు మానుకున్నారు.[3]

దాసరులు తాటాకు కొబ్బరాకులతో ఇల్లు నిర్మించుకుంటారు. దాసరులు మాలపల్లెలోనే నివసిస్తుంటారు. మాలలతో సన్నిహిత సంబంధాలు కలిగివుంటారు. మాలపల్లెలో ఏదో ఒక ప్రక్కన వరస క్రమంగా ఇల్లు నిర్మించుకుని జీవిస్తూ ఉంటారు. మాలలు కుల బ్రాహ్మణులుగా వీరిని గౌరవిస్తారు. ఇల్లు అందంగా అలికి, ముగ్గులు పెట్టుకుంటారు. వాకిలి కూడా విశాలంగా ఉంటుంది. ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకుంటారు. కొందరు పక్కా ఇల్లు నిర్మించుకుంటారు.

### ఇసున కర్రలు కట్టడం

మాలదాసరులు ప్రధానంగా కుల వృత్తి పౌరోహిత్యం చేయడం వైష్ణవ సంప్రదాయాలు ప్రకారం యాయవారం (అచ్చుపత్రి) చేసుకోవడం కళలను ఆచరించడం. దాసరులు ఇంటి దగ్గర కుటుంబ పరిశ్రమగా ఇసునకర్రలు తయారుచేస్తారు. మగవాళ్ళు తాటి ఆకులు తీసుకువస్తే ఇంటి దగ్గర మహిళలు ఇసునకర్రలు

---

*3 ముఖాముఖి : గంటా సూర్యానారాయణ,ఇసుకపూడి; 2010*

కడతారు. పెద్దవి, చిన్నవి తయారు చేస్తారు. వీటికి వేసవికాలంలో మంచి గిరాకి ఉంటుంది. కట్టిన ఇసునకర్రలను వారం వారం సంతల్లో అమ్ముతారు లేదా కూడలిలో అమ్ముతారు. అవసరమైనవాళ్ళు ఇంటికి వచ్చి ముందుగా చెప్పి వివిధ రకాలుగా తయారుచేయమని తీసుకెళ్తారు. ఇసునకర్రను బట్టి ధర ఉంటుంది. 5 రూపాయిల నుంచి 500 రూపాయిల వరకు ధర ఉంటుంది. ఎక్కువ ధర ఉన్న ఇసునకర్ర నెమలీకలతో మెరుపు కాగితాలతో అలంకరించి ఉంటుంటాయి. స్వామిజీ ఆశ్రమాలకు దేవాలయాల్లో స్వామివారి సేవలకు వీరు కట్టిన ఇసునకర్రలను ఉపయోగిస్తారు. దాసరులు తప్ప ఉభయగోదావరి జిల్లాల్లో ఏ ఇతర కులాలవారు ఇసునకర్రలు కట్టరు.

దాసరులు ఇసునకర్రలు తయారుచేయడంలో సిద్ధహస్తులు. ఎవరి ఇంట్లో పెళ్ళిళ్ళు అయినా ఇసునకర్రలు ముందు తయారికి వస్తాయి. పూర్వకాలంలో మా తాతలనాడు మేం కట్టిన ఇసునకర్రలు స్వామివారి సేవలకు దేవాలయంలో అర్చకులు వాడేవారు. జమీందార్లు సంస్థానాలలోను తరువాతి కాలంలో దివాణాలలో మా తాతలు తయారుచేసి ఇసునకర్రలు తీసుకెళ్ళి ఇచ్చేవారని మా వాళ్ళు చెబుతూ ఉంటారు. దేవాలయంలో కట్టిన ఇసునకర్రలు స్వామివారి సేవకు కట్టే ఇసునకర్రలు వేరుగా ఉంటాయి.[4]

ఇసునకర్రలు తయారుచేయడంలో కొన్ని ఊర్లు ప్రఖ్యాతిగాంచాయి. ఇసునకర్రలు తయారుచేయడంలో మంచి సిద్ధహస్తులు, తణుకు, వక్కలంక, ఇసుకపూడి, తుని, వానపల్లి ఓడలరేవు మొదలైన ప్రాంత దాసరులు సిద్ధహస్తులు. తాటాకు ఇసునకర్రల స్థానంలో ప్లాస్టిక్ ఇసునకర్రలు, కరెంట్ పంకాలు రావడంతో ఇవి కాలక్రమంగా మరుగౌతున్నాయి.

## మాల దాసరులు తాటాకు గొడుగులు కట్టడం

మాలదాసరుల ప్రధాన వృత్తి పౌరోహిత్యం అయినప్పటికి (జీవనోపాధి కొరకు) బ్రతుకుదెరువు కొరకు ఇసునకర్రలు కట్టడం జోతిష్యం చెప్పడం, పంచాంగం చూడడం, మూలికా వైద్యం చేయడం మొదలైన వాటి ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటారు. మాలదాసరులు గొడుగులు కట్టడంలో మంచి నేర్పులు. తూర్పుగోదావరి జిల్లా కంటే పశ్చిమ గోదావరి జిల్లాలో గొడుగులు కట్టడంలో నేర్పరులు ఉన్నారు. తాటాకు గొడుకు కట్టడం చాలా నైపుణ్యంతో కూడిన పని చాలా జాగ్రత్తగా గొడుగులు కట్టాలి. తాటి ఆకు యొక్క నాణ్యం తెలిసి మరి గొడుగు కడతారు. గొడుకు కట్టడంలో వివిధ రకాల నైపుణ్యాల్ని ప్రదర్శిస్తారు. వర్షాకాలంలో ఈ తాటాకు గొడుగులకి డిమాండ్ ఉంటుంది. పూర్వం తాటాకు గొడుగులను పెళ్ళిళ్ళలో పెళ్ళికొడుకు కాశీ వెళ్ళివచ్చు సన్నివేశానికి, పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు ఊరేగినప్పుడు ఈ తాటాకు గొడుగులు ఉపయోగించినట్లు తెలుస్తుంది. దేవాలయాలలో స్వామివారి కళ్యాణ మహోత్సవాలకు తాటాకు గుబ్బ గొడుగులను పూలతో అలంకరించి వాడినట్లు తెలుస్తోంది. కాలక్రమంగా తాటాకు గొడుగుల స్థానంలో ప్రత్యామ్నాయంగా గుడ్డ, గుబ్బ గొడుగులు వాడకంలోకి రావడంతో తాటాకు గొడుగు ప్రధాన్యత తగ్గిపోయింది. ఈ గొడుగులు కట్టే కుటుంబాలవారు ప్రస్తుతం మాల దాసరుల కుటుంబాలలో తాటాకు గొడుగులు

---

*4 ముఖాముఖి: గంటా అనసూయ, వయస్సు 63; గంటా సూర్యానారాయణ, వయస్సు:65 తూ.గో. ఇసుకపూడి / ఉన్నమట్ల జగన్నాధస్వామి, వయస్సు 75; 2011 ప.గో. పాలగూడెం.*

కట్టేవారు పశ్చిమగోదావరి జిల్లా ఖండవల్లి, ముక్కామల, గ్రామవాసులు గొడుగులు తయారుచేస్తున్నారు. కారెం జగన్నాధదాసు, దాసోహం జనార్ధనదాసు కుటుంబాలవారు కడతారు. శనివారపుపేట (పశ్చిమగోదావరి జిల్లా) చిరుమావుళ్ళ చెన్నకేశవులు కుటుంబాలవారు గొడుగులు కడతారు. జీలిగిమెల్లి దాసులు కూడా గొడుగులు కడతారు. గొడుగులు కట్టే సంప్రదాయం దాసరుల్లో ఇప్పటికి ఉంది.[5]

ప్రస్తుత కాలంలో నైయిలాన్ గొడుగులు రావడంతో తాటాకు గొడుగుల గిరాకి తగ్గిపోయింది. ఇప్పటికి సంప్రదాయకంగా రాజుల వివాహాలకు తాటాకు గొడుగులు వాడతారు. (పశ్చిమగోదావరి జిల్లా) వాటిని దాసర్లు అందంగా తయారుచేసి అలంకరించి యిస్తారు. తాటాకు గొడుగుల అవసరం తగ్గిపోయింది. అప్పటి సంప్రదాయాలు భిన్నంగా మారిపోవడంతో తాటాకు గొడుగుల ఆదరణ తగ్గిపోయింది.[6]

### 4.4 ఆహారపు అలవాట్లు

జానపదులలో ప్రాదేశిక బేధాలతో సాంప్రదాయకంగా వస్తున్న గృహ సంబంధమైన వంట విధానమే ఉంటుంది. దాసరులు ఆహార పద్ధతులు, ఆహార పదార్థాలు వాటి స్వరూపం వారు తయారుచేసే పద్ధతులను బట్టి నిలువచేసే విధానం బట్టి తెలుస్తోంది. సామాజికంగా వాళ్ళు వాడే వంట పాత్రలు కూడా పరిశీలించదగినవి.

దాసరుల ఆహార పద్ధతులను పరిశీలిస్తే వారు సంస్కృతిలో చాలా విషయాలు తెలుసుకోవచ్చును. దాసరులు వంటలు సామాన్యంగానే ఉన్న ఇతరుల వంటలకు భిన్నంగా ఉంటాయి. తెలుగువారి పిండి వంటలు ప్రాధాన్యత కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు కవి శ్రీనాథుడు. “కప్పర భోగి వంటకము కమ్మని గోధుమ పిండి వంటయున్... రూకకున్” (క్రీడాభిరామం) ఖండశర్కర జున్నుకండ చెక్కెరలు దోసెలు వడ్.. రుక్మాంగదుండు” (భీకుశ్వర పురాణం) నాటి నుండి నేటికి పాకాశాస్త్రం చాలా అభివృద్ధిచెందింది.

దాసరులు వంట పాత్రలు కుండలు, (లేదా) సత్తు గుండుగులు వాడతారు. నిలువ చేసుకోవాలంటే కుండలు (లేదా) బాణీలలోనే నిలువ చేసుకుంటారు. కూరదాకలు మట్టివివాడతారు లేదా సత్తువి వాడతారు. అన్నానికే ప్రాధాన్యత ఇస్తారు. దాసరులు మత్స్య, మాంసాలు తింటారు. పౌరోహిత్యం నిత్యకర్మలు చేసేవారు వైష్ణవమత మత గురువులు దాసులు మత్స్యమాంసాలు ముట్టరు. ధనుర్మాసంలో దాసరులంతా శాఖాహారాన్నే పాటిస్తారు. పచ్చి ఎండు చేపలను ఆహారంగా తీసుకుంటారు. ఎక్కువగా ప్రాచీన పద్ధతులనే పాటిస్తారు. పల్లెల్లో ఇంట్లో వస్తువులను పరిశీలిస్తే కుండలు, బాణలు, ముంతలు వాడుతున్నారు. కుండల్లో అవకాయ పెడతారు. కుండలోనే “లక్ష్మీచారు” కాస్తారు. గెంజి వంచడానికి గెంజారుదాక, తెడ్డి, అరుపుకట్టు, పొయ్యికు చేర్చి ఉండే దాపుకుండ. పొయ్యి కాలుతుంటే నీళ్ళు కాగుతుంటాయి. ఆధునిక పద్ధతుల ద్వారా ఆహార నియమాల్లో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. “దాసరులు వివాహానికి కులపంక్తి భోజనాలకు పందిమాంసం వాడేవారు. మాలపల్లెలో మాలలు కూడా కుల పంక్తి భోజనాలకు పందిమాంసం వాడేవారు దాసరుల వివాహాలకు అన్ని వర్గాలవారు రావడంతో పందిమాంసం పూర్తిగా మానేసారు. 1970 దశకం వరకు ఈ

*5 ముఖాముఖి : దాసోహం నాగభూషణం, వయస్సు:63 ప.గో.ఖండవల్లి*

*6. ముఖాముఖి సంభాషణ : కారెం జగన్నాధదాసు, 82 సం॥; దాసోహం భూషణం 73 సం॥; చిరుమావుళ్ళ చెన్నకేశవులు 49 సం॥ ప.గో.జిల్లా*

విధానం కొనసాగింది. దాసరులు పిండి వంటలను ఎక్కువ ఇష్టపడతారు. వరి పిండితో చేసిన కుడుములు, వాయికుడుములు, పిట్టి, వరి పిండిని ఉక్కబెట్టి బెల్లంతో చేస్తారు. పిండి ఉక్కబెట్టి బెల్లం కొబ్బరి కలిపి బెల్లం తాళికలు చేస్తారు. గుమ్మడికాయ దప్పలం, కందకూర, లక్ష్మీచారన్న ఎక్కువగా ఇష్టపడతారు.

**ఆకు కూరలు :** దాసరులు కాడ తూటుకూర, చిలకతోటకూర, చెంచులకూర, ములగకూర, తెలగపిండి కూర, పొనగంటి కూర మరియు ఉచ్చింత కూర (పచ్చడి) చింత చిగురు (పచ్చడి) సీకూర (పచ్చడి) చాలా ఇష్టంగా తింటారు.

**పిండి వంటలు :** పండగలకు అరెసెలు, పోకుండలు, (తోప ఉండలు) పొంగడాలు మొదలైనవి సంక్రాంతికి తయారు చేసుకుంటారు.

దాసరులు శుభకార్యములు, కర్మకాండలు చేసినచోట భోజనం చేయరు వాళ్ళు ఇచ్చే బియ్యం కూరగాయలు, గురు దక్షిణం తీసుకుని ఇంటికి వచ్చి వంట చేసుకుని తింటారు. ఈ పద్ధతిని 'స్వయం పాకం' చేసిన పదార్థాలను విష్ణువుకు సమర్పించిన తరువాత భోజనం చేస్తారు. అంత వరకు భోజనం చేయరు. దాసర్లు పూర్వీకులనుంచి వస్తున్న ఆచారం.[7]

## 4.5 దాసరుల వస్త్రధారణ - ఆభరణాలు

మనిషికి గూడు, తిండి, బట్ట, గాలి, నీరు అవసరం. వేషం, భాష కూడా మనిషి యొక్క తీరును ఆచార సంప్రదాయాలను సూచిస్తాయి. వస్త్రధారణ బట్టి వాళ్ళ యొక్క సంస్కృతి స్వరూపాన్ని తెలుసుకోవచ్చును. సాంప్రదాయక వస్త్రాలంకరణ తార్కిక ప్రయోజనాలకు సంబంధమైనది.

మత, కుల, ప్రాంతీయ జాతీయమైన వస్త్రధారణ విధానంలో వైవిధ్యం కన్పిస్తోంది. వయస్సుకు సంబంధించిన వస్త్రధారణ పండగలకు వివాహాది శుభకార్యాలకు సంబంధించిన వస్త్రధారణలో వైవిధ్యం కన్పిస్తోంటుంది. వాతావరణ ప్రభావం వలన ఉష్ణో, శీతలాలకు తగిన విధంగా వస్త్రధారణ ఉంటుంది. ధరించే వస్త్రాలను బట్టి వాళ్ళు ఆ స్థితిని అంతస్తును తెలియజేస్తాయి. స్త్రీలు నిలువబొట్టు వేస్తారు. ఎడమ పవిట వేస్తారు. ఆడవారి బొటు మగవారి బొట్టు

పూర్వికుల నుండి వైష్ణవ సంప్రదాయాలకు సంబంధించి వస్త్రధారణ వస్తూ వుంటుంది. ఆధునికాలానుగుణం వీళ్ళు వస్త్రధారణలో మార్పులు సంభవించాయి. వైష్ణవ ఆచారాలు సంప్రదాయాలు పాటించే కొద్ది మందిలో మాత్రమే కన్పిస్తున్నాయి. దాసరులు వేషాధారణ అచ్చంగా ఇలా ఉంటుంది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం భిక్షాటనం చేసుకోవడం వాళ్ళ సంప్రదాయం. దాసర్లు వేషంలో ఊరు తిరుగుతారు. నిండు తలపాగ, తిరునామం కర్ణాభరణాలు (లేదా) చెవులకు కుండాలాలు, మెడలో తులసీ దండలు, కుడి చేతిలో దీపు స్థంభం, ఎడమ చేతిలో బాకా, ఉంటుంది. ఇద్దరు వెళ్ళితే కుడిచేతిలో గంట, ఎడమచేతిలో శంఖం ఉంటుంది. ఒంటిపైన ఉత్తరీయం కుడిభుజాన జోలు ఉంటుంది. మెడలో శంఖ చక్రాలు ముద్రించిన రాగి బిల్ల ఉంటుంది. మణికట్టుకు కాశీతాళ్ళు (లేదా) ముంజేతి కడియాలు ఉంటాయి. వర్షాకాలం,

---

*7 ముఖాముఖి :పమ్మి చలమయ్య, వయస్సు 75, కోరం అమ్మాజీ, వయస్సు 65)*

ఎండాకాలంలో తాటాకు గొడుగు ధరిస్తారు. ఊరు బయటకు యాయావరానికి వెళ్ళినప్పుడు ఈ విధంగా వెళతారు. భిక్షాటనాన్ని యాయావరం అని దాసరుల భాషలో అచ్చుపత్తి అని అంటారు.

దాసరులు తెల్లవారుఝామున నగర సంకీర్తనలో విష్ణు సంబంధమైన పాటలు పాడుతూ దేవాలయానికి వెళ్ళి స్వామిని దర్శించుకుంటారు. చెన్నకేశవ, శ్రీ రామాలయం, దేవాలయాలు లేకపోయినా ఊరు తిరుగుతూ యింటికి వెళ్ళిపోతారు. ధనుర్మాసం నెలంతా తప్పనిసరిగా క్రమం తప్పకుండా దేవాలయానికి వెళ్ళి పూజలు చేస్తారు.

**సంకీర్తన :**

పల్లవి : జయ జయ నారాయణ 2
జయ కరుణాభరణ, శుభచరణ

చ॥ యుగ యుగంబున జనమునొంది 2
పదుగురు చేర్చే భక్తుల నోచే
శిక్షరక్షణయే కర్తవ్యంగా .. ఆ.... ఆ... 2
పాలన చేసేడి ప్రభువున్నాతుడా ! ॥జయ జయ॥

నారాయణ... ఆ... దేవా.... ఆ.... జయ జయ
నారాయన..... 2 [8]

దేవాలయానికి వెళ్ళినప్పుడు / ఊరు తిరుగునప్పుడు దాసరి వేషధారణ : తలపాగ తిరునామం మెడలో తులసిమాలలు, కుడిచేతిలో దీప స్థంభం, ఎడమ చేతిలో తాంబూర మీటుకుంటూ పాటలు పాడతారు. కొన్ని సందర్భాల్లో తాంబూర కుడిచేతిలోను చిడతలు / అందెలు ఎడమ చేతిలో ఉంటాయి. బృందంలో తాళాలు వాయిస్తూ పాటలు పాడుతూ వెళతారు. ఈ సంప్రదాయం ఉప్పుటూరులో ఉంది.

## దాసర స్త్రీల అలంకరణ

దాసర స్త్రీలు కొన్ని సందర్భాలలో అచ్చుపత్రికి భర్త వెంట వెళ్తారు. దాసర స్త్రీలు వస్త్రధారణ ఈ విధంగా ఉంటుంది. నిలువబొట్టు, లేదా చుక్కబొట్టు ధరిస్తారు. కొంతమంది నుదుటన పచ్చబొట్టు కూడా ఉంటుంది. చెవులకు కమ్మలు ముక్కుకు కొక్కెర, అడ్డపూస, నత్తి వంటి వస్తువులు ధరిస్తారు. కళ్ళకు కాటుక పెడ్తారు. జుట్టు ముడులు / జడలు వేసుకుంటారు. మెడలో తులసీ దండ, బంగారు చిట్టికాసులు ధరిస్తారు. దీనినే కట్టకాసులపేరు అంటారు. చేతులకు మట్టిగాజు వేసుకుంటారు. ఎడమచేతికి వెండిగాజు ధరిస్తారు. మణికట్టుకు కాశీతాళ్ళు కట్టుతారు. రవిక; చీర ధరిస్తారు. ఎడమ పైట వేస్తారు. కాళ్ళకు వెన్డండి కడియాలు, కాళ్ళ వేళ్ళకు పెళ్ళి అయినవాళ్ళు చట్లు ధరిస్తారు. ఉదయాన్నే తులసికోటకు ప్రదర్శనచేసి తులసీ తీర్థం తీసుకుంటారు. భర్తలు కచ్చపోసి పనిచేస్తారు. పనుల్లో దాసర మహిళలు శ్రావ్యంగా పాడతారు.

*8 సేకరణ : మంగం సత్యనారాయణ, 61 సం॥ తూ.గో. నగరం*

**పాట :** ఓ కొడుకా నీకెమీ కావాలి

ఓ కొడుకా నీకెమీ కావాలి
అమ్మా నాకు వేలాడిది పెట్టే
అమ్మా నాకు వేలాడిది పెట్టే
మువ్వల గజ్జెలా కాదే వేలాడిది పెట్టే
పలకల కడియాలా కాదే వేలాడిది పెట్టే
ఓ కొడుకా నీకెమీ కావాలి
అమ్మా నాకు వేలాడిది పెట్టే

స్త్రీలు ఆభరణాలు అలంకరణలను జానపదులు జానపద గేయాలలో పాడుకోవడం కన్పిస్తోంది.[9]

బంగారు చిన్నదాన బాజా బందూలదాన
బజాబందుల మీద మనసేల లేదే ఓ చిన్నదానా

గుంటూరు చిన్నదాన గుళ్ళా లేరూల దాన
గూళ్ళ పేరూల మీద కళ్ళూ పోలేదే ॥ఓ॥

కాకినాడ చిన్నదాన కాసూల్ కంటేల దాన
కాసూల్ కంటేల మీద మనసేల లేదే[10] ॥ఓ॥

చంద్రగిరి చీరలు, కాకినాడ గాజులు, రాజమండ్రి రవికలు కావాలని అడిగే స్త్రీలు జానపద గేయ కవిత్వంలో కన్పిస్తోంది.

నన్నయ కాలంనుండి ఆంధ్రుల వేషధారణలను గుర్తించి కావ్యాలలో చాలా చోట్ల ఉదహరించారు. స్త్రీల మట్టెల ధరించే ఆచారం తెలుగువారిలో ఉంది. మట్టియ లొండొంటి బిట్టు దాకగనేల నందందముని గాళ్ళ నప్పశించుచు.[11]

మట్టియ లుజ్జులు మణిమూపురంబులు
మెలనూలు వస్త్రముల్ ముత్తియములు...
కాటుక తిలకంబు కమ్మపువ్వు
తెలుగు సీమంతిని రూపంలో ఉంటుందో కేతన
దశకుమార చరిత్ర ద్వారా తెలుస్తోంది.

విజయనగర కాలంనాటి సాంఘికాచారాలు రెడ్డిరాజుల కాలంలో వేషధారణ ఎలా ఉంటుందో శ్రీనాధుడు కావ్యాలలో వర్ణించాడు. గొల్కొండ వ్యాపారులు... దోవతలు ఎలా ఉండేవో వర్ణించాడు. వేషధారణ అనేది మనిషి కాలానుగుణంగా స్త్రీ పురుష సౌలభ్యం కొరకు కూడా వేషధారణ మార్చుకున్నారు.

---

*9 సేకరణ : కోరం అమ్మాజీ 65 సం॥; కొంతమూరు, రాజమండ్రి 21.9.2011*

*10 ఆంధ్రుల జానపద విజ్ఞానం : 204-384*

*11 ఆంధ్ర జాన పద విజ్ఞానం పుట : విరాట 2-250*

### 4.6 దాసరుల ఒడుగు (వటువు) ఆచారాలు

మాలదాసరులు కొన్ని బ్రాహ్మణ సంప్రదాయాలను పాటిస్తారు. మగపిల్లలకు ఒడుగు, స్నాతకం వంటి కార్యక్రమాలు చేస్తారు. మాలదాసరులు కుటుంబంలో సంప్రదాయ పద్ధతుల ప్రకారమే ఇటువంటి కార్యక్రమాలను చేస్తారు. సామాన్యంగా మాలదాసరులు ప్రతి ఒక్కరికి ఒడుగు / స్నాతకం చేయరు. అయితే మాలదాసరుల్లో పౌరోహిత్యం చేస్తున్న కుటుంబాల వారు తప్పనిసరిగా ఒడుగు / స్నాతకం చేస్తారు. పౌరోహిత్యం స్వీకరిస్తున్న యువకులకు జంధ్యం వేస్తారు. పంచాంగం ప్రకారం మంచిరోజు నిర్ణయించి అదే రోజు సుమూహూర్త కుటుంబీకులు సమక్షంలో వైష్ణవ గురువులు (మాల దాసరులు) పంచాక్షరి మంత్రాన్ని చెవిలో ఉపదేశిస్తారు. గాయిత్రి మంత్రాన్ని విష్ణు సహస్రనామాన్ని ప్రభోదిస్తారు.

కొన్ని గ్రామాలలో సామాన్య స్థితిలో ఉన్న దాసరులు గురు ముఖంగా మంత్రోపదేశం చేసి జంధ్యం వేస్తారు. కొందరు జంధ్యాల పౌర్ణమి రోజున వైష్ణవ గురువు సమక్షంలో దాసర్లు జంధ్యాలు ధరిస్తారు. జంధ్యం ధరించినవారికి పౌరోహిత్యం అర్హత లభిస్తుంది. ఉప్పుటూరు దాసరులు శాస్త్ర యుక్తంగా సంప్రదాయ పద్ధతులను పాటించి యుజ్ఞోపవేతం ధరిస్తారు. ఈ జంధ్యాలు ధరించి బ్రాహ్మణ పద్ధతులు ఈ కులంలోకి ఎలా వచ్చాయి అని ప్రశ్నిస్తే తమ పూర్వికుల నుండి తమకి ఈ ఆచారం ఉందని చెబుతారు. "నా అభిప్రాయం ప్రకారం మాలదాసరులపై 11 వ శతాబ్దంలో తీవ్రమైన మత ప్రభావం పడి వుంటుంది. రామానుజాచార్యుల విశిష్టాద్వైత మత ప్రబోధం వల్ల వైష్ణవ సంప్రదాయానికి ఆకర్షించబడి ఉంటారు. కులవ్యవస్థను వ్యతిరేకించి విస్తృతమైన ప్రచారం చేసారు.[12]

### 4.7 రజస్వల / పెద్దమనిషి ఆచారాలు

మగవాళ్ళకు నూనుగు మీసాలు రావడంతో పెద్దవాళ్ళు అయినట్లు గుర్తిస్తాం. అయితే స్త్రీల విషయానికి వస్తే అమ్మాయి పెద్దమనిషి అయిందంటే కొన్ని ఆచారాలు ఉంటాయి. ఈ ఆచారాలు అన్ని సమాజాలలోనూ ఉంటాయి. మాలదాసర్ల కుటుంబాలలోను జననం నుండి మరణం వరకు జరిగే సందర్భాలలో ఆచారాలు తప్పక పాటిస్తారు. వీరు భిన్నమైన ఆచారాలు అనుసరిస్తారు.

మాలదాసరుల ఇంట్లో అమ్మాయి రజస్వల అయిన రోజున మంగళస్నానం చేయించే ఆచారం వీళ్ళలో ఉంది. రజస్వల అయిన అమ్మాయి నామ నక్షత్రాన్ని బట్టి పంచాంగం చూసి ముహూర్తం ప్రకారం చాపపై కూర్చుండపెడ్తారు. కుటుంబ సభ్యులను ప్రధానంగా మేనత్తలకు కబురుపంపి ముహూర్తం నిర్ణయించి సమయానికి మేనమామ లేదా బావ వరస అయిన బంధువుల చేత కొబ్బరాకు చాప అల్లించి దానిపై కూర్చోబెట్టి ముందుగా తల్లి అత్తలు చేత అమ్మాయి తలపైన కొబ్బరి నూనెవేసి పసుపు చెంపలకు రాసి ఆశీర్వదించి మంగళహారతి పాటలు పాడుతారు.

వచ్చిన ఇల్లాలు అందరికి అమ్మాయి తల్లి "నానబ్రాలు పంచుతుంది. పచ్చికొబ్బరి + పాతబెల్లం, పచ్చిబియ్యం కలిపి చేస్తారు. వీటిని నానబ్రాలు అంటారు. (నీటిలో నానిన బియ్యం) 9వ రోజున లేదా 11వ

---

*12 ముఖాముఖి సంభాషణ : కొణతం కృష్ణమూర్తిదాసు 72 సంII; వీధి ఉదయవర్లు 79 సంII; తోట కేశవ 39 సంII; వీధి కేశవదాసు 52 సంII; తోట అరుణకుమార్ 36 స oII; ప.గో. జిల్లా 25.5.2010 ఉప్పులూరు.*

రోజున అమ్మాయికి మంగళస్నానం చేయిస్తారు. బంధువులు, మేనమామలు, మేనత్తలు తప్పనిసరిగా హాజరౌతారు. రజస్వల అయిన అమ్మాయికి స్నానం చేయించే ముందు అందరు బిందులతో నీళ్ళు తీసుకొస్తారు. అరుగమీద ఉంచిన పసుపు కుంకుమ ఆడవాళ్ళు పూసుకుని అమ్మాయికి మంగళహారతి ఇచ్చి అమ్మాయిని లేవదీసి స్నానం చేయిస్తారు. ఈ సందర్భంలో వదిన, మరదళ్ళు పసుపు రాసుకుని వేళాకోళాలు ఆడుతూ ఒకరినొకరు ఆటపట్టించుకుంటారు. అమ్మాయి స్నానం అయిన తరువాత తల్లిదండ్రులు ఆశీర్వదించిన తరువాత ప్రధానంగా అమ్మాయికి "మేనమామ" పైట వేస్తాడు (లేదా) ఓణి అమ్మాయికి కప్పుతాడు అనంతరం అందరూ ఆశీర్వదిస్తారు. అప్పటి నుంచి అమ్మాయికి పెద్ద తరహా హోదా వస్తుంది. తల్లి మరియు మేనత్తలు కొన్ని సలహాలు సూచనలు చేస్తారు. దాని ప్రకారంగా అమ్మాయి నడుచుకుంటుంది. రజస్వల అయిన అమ్మాయికి ఆహార నియమాలలో కొన్ని నిబంధనలు విధిస్తారు. 6 నెలల వరకు పత్యం కూరలు పెడతారు. అమ్మాయికి ఉదయాన్నే గిద్దె నూనె పట్టిస్తారు. వరిపిండిని ఉక్కబెట్టి దాంట్లో పాత బెల్లం నువ్వులునూనె కలిపి యిస్తారు. దీని 'పిట్టి' అంటారు. దీని ఆరునెలలు వరకు ఈ ఆహారాన్ని అందిస్తారు. ఈ ఆహార నియమాలు పాటించడం వలన మనిషి బలంగా తయారౌతారు. పిట్టి, చిమ్మిలి, నువ్వులనూనె యివ్వడంతో అమ్మాయికి నడుం బిగుస్తుంది. మనిషి బలంగా పెరుగుతారని భావిస్తారు. స్త్రీ/పురుషుల్లో కొన్ని మార్పులు రావడం ప్రకృతి సహజం. స్త్రీ రజస్వల అయి వైవాహిక జీవితానికి సామర్థ్యాన్ని సంపాదించుకునే స్థితికి చేరుకుని రజస్వల అవుతుంది. రజస్వల అయిన పడుచుకు మాలదాసరుల్లో ఆచారాలు ఈ విధంగా పాటిస్తారు.[13]

### 4.8 వివాహ సంప్రదాయాలు

జననం మరణం ప్రతి ప్రాణికి సహజమైనవి యుక్త వయస్సులో వివాహం మానవాళి మనుగడకు సంబంధించినది. వివాహం ఆచార సంప్రదాయాలతో ముడిపడి ఉంది. వివాహ సంబంధాలకు ఒక సాంస్కృతిక వ్యవస్థ ప్రతి సమాజంలో కన్పిస్తుంది. వంశపారంపర్యంగా వస్తున్న ఆచారాలు మన పూర్వీకులు ఒక కుటుంబ వ్యవస్థగా ఏర్పర్చడం వలన వివాహమనే కార్యం సాంస్కృతికంగా ఏర్పడింది. కొన్ని ఆదిమ తెగలలో వివాహ వ్యవస్థ లేనేలేదు. వివాహాలు కాలక్రమంగా పెద్ద ఖర్చుతోకూడి వేడుకగా తయారు అయింది. వివాహ సంప్రదాయాలు ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క విధంగా ఆచారాలుంటాయి. కులాలను బట్టి పెళ్ళి తతంగాలు మారుతూ ఉంటాయి. వివాహాలకు సంబంధించిన ఆచారాలు  జానపద కథలలోనూ తెలుగు సాంస్కృత సాహిత్యంలోనూ కన్పిస్తోంది. (ఉద్యోగపర్వం 1–2).

మాలదాసరుల పెళ్ళి ఆచారాలు ఒక పద్ధతి ప్రకారం జరుగుతాయి. పెళ్ళి సంబంధాలు పెద్దలు చూచిన (లేదా) కుదిర్చిన సంబంధాలే తల్లిదండ్రులు పిల్లలకు వివాహాలు చేస్తారు. ముఖ్యంగా ఇంటి పేర్లు, గోత్రం తెలుసుకొని కుటుంబ మర్యాదలను బట్టి వివాహాలను వధువు / వరుడు అంగీకారంతో వివాహాలు నిశ్చయించుకుంటున్నారు. ఒకే ఇంటిపేరు ఉంటే వివాహాలు చేసుకోరు, మేనరికం, అక్కకూతుళ్ళను వివాహం చేసుకుంటారు. బహుభార్య పద్ధతి వీరిలో లేదు.

---

*13 ముఖాముఖి సంభాషణ : పమ్మి భానుమతి 58 సం॥; తణుకు ప.గో. జిల్లా; కోరం అమ్మాజీ 65 సం॥ కొంతమూరు తూ.గో. జిల్లా; గంటా అనసూయ 70 సం॥ ఇసుకపూడి తూ.గో. జిల్లా; మంగం నూర్జహాన్ 49 సం॥ నగరం తూ.గో. జిల్లా, గంటా రత్నమ్మ 60సం॥ మడిపల్లి, తూ.గో.జిల్లా 22.9.2011*

అబ్బాయి అమ్మాయి అంగీకారంతోనే పెళ్ళిళ్ళు చేస్తారు. పెళ్ళికొడుకుకు కట్నకానుకలు యిచ్చే ఆచారం ఉంది. మొదట అబ్బాయి యింటి దగ్గర భోజనాలు చేసిన తరువాత అమ్మాయి ఇంటికి వచ్చి 'గాజులు' వేయడానికి నిశ్చయించుకుంటారు. ఈ ఆచారాన్ని 'గాజుమట్టి' ఎంగెజ్‌మెంట్ అంటారు. పెద్దలు తీసుకువచ్చిన సాంప్రదాయికంగా యిచ్చి అమ్మాయిని కూర్చుండబెట్ట ముత్తయిదువుల చేత గాజులు వేయిస్తారు. మొదటిసారిగా గాజు అమ్మాయి ఆడపడుచు చేత వేయిస్తారు. అదే సమయంలో ఐదువుగు ముత్తయిదువుల చేత పసుపుతాళి వేయిస్తానెరు. ఈ ఆచారాన్ని 'బొందు వేయడం' అంటారు. అందుకు ఆమెకు బొట్టు పెట్టి ఆశీర్వదించి మంగళహారతులు ఇస్తారు.

అటంకాలు తొలిగిపోవాలని అందరికి మంచి జరగాలని ఆది గణపతిని సరస్వతిని స్తుతించి పెళ్ళి పనులు ప్రారంభిస్తారు.

పాట : "విఘ్నము రాకుండా విఘ్నేశ్వరులకు
మీకు దండములు చేసేను దేవ
ధవళ హారమ్మున ధవళ వస్త్రమున
ధవళ గంధమ్మున ధవళ పుష్పమున
ధవళాక్షి సరస్వతి తానుప్రియ భక్తి
మనసున వాక్కున స్తుతియించరమ్మ."

మంగళహారతి ఇచ్చి పెళ్ళికూతుర్ని లేవదిస్తారు. అనంతరం భోజనాలు చేసి పెళ్ళి ముహూర్తం నిర్ణయించుకుంటారు. వచ్చిన పెద్దలకు ఆడవాళ్ళకు తాంబూలం ఇచ్చి పంపిస్తారు. మగవాళ్ళకు నిలువు బొట్టు వేసి పంపిస్తారు. పెళ్ళి ముహూర్తాలకు బ్రాహ్మణుల వద్దకు వెళ్ళడం చేయరు. స్వయంగా వారే పంచాంగం చూసి సుమూహూర్తం నిర్ణయిస్తారు. దాని ప్రకారం వివాహ వేదుక జరిపిస్తారు.[14]

**వివాహ వేడుక :**

వధూవరులకు నలుగుపెట్టి స్నానం చేయించే సందర్భంలో పాటలు పాడుతారు. వాటిని నలుగుపాటలంటారు. వధూవరులకు స్వయంగా మాలదాసరులే పురోహితులుగా వ్యవహరిస్తారు. ఈ పెళ్ళి ఐదు రోజులు పాటు జరుగుతాయి. వివాహం అబ్బాయి యింటి దగ్గరే జరుగుతుంది. వరుడికి పంచె, వధువుకు పసుపు చీరతో వివాహం చేస్తారు. పెళ్ళి రోజునే కులపంక్తి భోజనాలుంటాయి. కులపంక్తి భోజనాలు కుల పెద్ద దాసరయ్య సమక్షంలోనే జరుగుతాయి. దాసరుల పెళ్ళిళ్ళలో 1930 సం॥ వరకు పందిమాంసం విందుగా పెట్టేవారు. ప్రస్తుతం కోడిమాంసం పెళ్ళి విందుగా ఉంటుంది. పెళ్ళి అయిన రెండవ రోజున పానుపు వేస్తారు. పందిరి మంచం వేసి ఎదురెదురుగా దంపతులను కూర్చోబెట్టి మగ, ఆడ పెళ్ళివారికి కానుకలు చదివిస్తారు. అవిరెడులు (కుండలు) ఆరు కుండలు వుంచి వాటికి దారం కట్టి పందిరి మద్యలో కడతారు. అవిరెడ్లుల్లో నీళ్ళు ఉంచి దాంట్లో బంగారం, వెండి ఉంచి వాటి నూతన వధూవరులన చేతితో వెతికి పట్టుకోమంటారు. బంగారం మొదట దొరికితే సంపదలు వస్తాయి. అవి వారి నమ్మకం, ఈ

---

*14 వీధి వివేకానంద 58 సం॥; ఉప్పులూరు; కోరం రంగాచారి 64 సం॥ రాజావారలు; తాళ్ళూరి వెంకటచలం; బెల్లపు నర్సయ్య*

తతంగాలు కుల పెద్ద దాసరయ్య ఆడపడుచు, పెరంటాళ్ళు నడిపిస్తారు. ఐదవరోజున పందిట్లో నాగలి భుజానవేయించి దంపతులిద్దరిని పందిరి చుట్టూ మూడుసార్లు తిప్పించి ఈశాన్యమూలనున్న రాట దగ్గర నవధాన్యాలు మట్టిలో కప్పుతారు. నాగలికాడి పందిరిపైన వేస్తారు. దాసరుల పెళ్ళి ఆచారాలే మాలల్లో కూడా కన్పిస్తాయి. వాళ్ళ పెళ్ళిళ్ళు దాసరులే జరిపిస్తారు. కాబట్టి అదే విధమైన ఆచారాలు ఉండవచ్చును. చివరిరోజున అప్పగింతలు చెప్పి అమ్మాయిని అత్తవారింటికి పంపిస్తారు.[15]

**పాట :**

సెలవిచ్చి మాయమ్మ సెలవిచ్చినాము – చెలగి మీ అత్తింట్ల బుద్ధిగలిగుండు
ఎవ్వరేమన్న ఎదురాడకమ్మ – వీధిలో నిలుచుండి కురులిప్పకమ్మా
పలుమారు పలుదెరచి నవ్వబోకమ్మా – పరమాత్మతో గూడి వెలుగు మాయమ్మ
ఆకలివుంటేను అడుగబోకమ్మా – అత్తగారితో పోరు చేయబోకమ్మా.....

జానపద గేయాలలో వివాహ వర్ణన వధూవరుల వర్ణన వివాహ మండపం (పెళ్ళిపీటలు) వర్ణన మొదలైనవి కన్పిస్తాయి. మాలదాసరులలో కూడా ఇటువంటి వర్ణలలో కూడిన గేయాలు కన్పిస్తాయి. వధూవరులకు నలుగు పెట్టేటప్పుడు నలుగు సంప్రదాయాన్ని తెలియజేసే పాటలున్నాయి.[16]

శ్రీ మంగళామని పాడరమ్మా
శ్రీదేవి కొలువున్నా సిరులున్నా యింటా
వేగమే రారామ్మా ధవళ పద్మాక్షి
కలువ కన్నులూ కెంపు రత్నాలు
ముఖము ముత్యపు ఛాయ మేను పసుపు ఛాయ
నలుగిడిదరావే మగని గోవమ్మ
సుగుణ సుందరి సిగ్గెదుకమ్మ ॥శ్రీ॥

నలుగిడ రారే నలినాక్షులారా
నలిన నాభునకు నవమోహనాంగునకు
నలుగుకురారా నవనీత చోరా
వేగమేరారా దేవగోపాలా ॥శ్రీ॥

భావలారా దంపతులకు బాగుగా నలుగిడరే [17]

లక్ష్మీ, చెన్నకేశవ స్వామికి పూజచేసి అనంతరం అవిరేడి పూజ పెరంటాలు చేశారు. వివాహ కార్యక్రమం మొదట గణపతి పూజ జరుపుతారు. (లేదా) చెన్నకేశవస్వామి ఆలయంలో వధూవరుల పేర్లు గోత్రాలు చదివి శుభకార్యానికి ఆటంకాలు కూడదని స్వామి ప్రార్థించి పూజలు జరుపుతారు.

---

*15 ముఖాముఖి : పమ్మి రంగదాసు, వయస్సు : 77, భూషిరామదాసు, వయస్సు 89*

16 ముఖాముఖి : గంటా అనసూయ, వయస్సు : 65, ఇసుకపూడి కోరం అమ్మాజీ, వయస్సు : 70, రాజవోలు

17 *ముఖాముఖి: కోరపు అమ్మాజీ, వయస్సు : 65*

తరువాత రోజు ఉదయం స్నానం చేయించేటప్పుడు నలుగు పాటలు పాడుతూ స్నానాలు చేయిస్తారు. అనంతరం ముహూర్తం ప్రకారం చెన్నకేశవ ఆలయంలో స్నాతక వ్రతం ఆచరించి యజ్ఞోపవితధారణ చేస్తారు. జంధ్యం ధరించుట, ఇదొక పద్ధతి. ముహూర్తంలో భాగంగా మహా సంకల్పం అయిన తరువాత కన్యాదానం; తలపైన జిలకర్ర బెల్లం పెట్టడం వలన సంయోగం జరుగుతుందని వీరి నమ్మకం. నాతిచారమి, మాంగల్యధారణ, బ్రహ్మముళ్ళు వేయడం తలంబ్రాల తంతు జరుగుతుంది. దాసర్లు ప్రధానం మాంగల్యధారణ తలంబ్రాలు ముఖ్యమైనవిగా భావిస్తారు. హోమం చేసే ఆచారం వీరిలో లేదు. పెళ్ళి రోజున వధూవరులకు పెరుగు అన్నం లేదా పాలు అన్నం తినిపిస్తారు. వివాహనంతరం చెన్నకేశవస్వామికి మ్రొక్కుతారు. పూర్వం వివాహనంతరం కన్నమదాసు స్మృతిగా వీర ఖడ్గానికి మ్రొక్కినట్లు తెలుస్తుంది. ఈ ఆచారం కాలక్రమంగా మరుగైయింది. ఇటువంటి ఆచారం మాలలో కూడా కనిపిస్తోంది. వివాహనంతరం వధూవరులు గుఱ్ఱంపై ఊరేగే ఆచారం, వరుడు పెళ్ళి సమయానికి రాలేకపోతే కత్తికి / వీర ఖడ్గానికి కంకణం కట్టించి అమ్మాయికి పెళ్ళి జరిపించే సంప్రదాయం మాల, మాలదాసరల్లో పాతకాలంలో ఉన్నట్లు తెలుస్తుంది.

## 4.9 దాసరుల వైద్యం

మానవుడు తన జీవనోపాధి కొరకు నిరంతరం శ్రమపడుతూ మనుగడను సాగిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రకృతిలో సంభవించిన మార్పులు, మానవునిలో సంభవించు శారీరక వ్యవస్థలో మార్పులకు మనిషి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం లేకపోలేదు. మానవుడు తన ఆరోగ్యం కాపాడుకునే దిశలో ప్రకృతిలో అన్వేషణ మొదలుపెట్టాడు. అన్వేషణ ఫలితంగా ఆవిర్భవించిందే ప్రకృతి / వనమూలిక వైద్యం. జానపదులనుండి తరతరాలుగా ఒకరు నుంచి వేరొకరికి సంక్రమించినదే వైద్యం.

జానపదులు మూలికా వైద్యంను నాటువైద్యంను చేసేవారు. వివిధ కులాల్లో మతాల్లో లేకపోలేదు. కొన్ని కులాల్లో వనమూలికా వైద్యాన్ని వృత్తిగా చేసుకున్నవారున్నారు. అలాంటి వారు "మాల దాసరులు" ఒకరు.

మాలదాసరులు వనమూలిక వైద్యం వృత్తిగా చేస్తున్నారు. ప్రకృతిలో దొరుకే ప్రతిమొక్క ప్రతి చెట్టు ఏదో విధంగా మానవునికి ఉపయోగపడేవే జానపద వైద్యంలో ఎక్కువగా ఉపయోగపడేవే జానపద వైద్యంలో ఎక్కువగా వృక్ష సంపదకు సంబంధించిన వాటినే వాడతారు. తరువాత చాలా వరకు మంత్రతంత్రాలకు నమ్మకాలకు సంబంధించినవి. కొన్ని జంతువులకు సంబంధించినవి. కొన్ని జంతువులకు సంబంధించినవి ఉంటాయి.

దాసరులలో ఒక సామెత వాడుకలో ఉంది.

"మాట్లే మంత్రాలు – చెట్లే క్రియలు"

మంత్ర తంత్రాలతోను వనమూలిక వైద్యంను మేళవించి వైద్యం చేస్తారు.

ఉదా : పాము కాటువేస్తే మంత్రం వేస్తూ ఉంటారు. ఒక ప్రక్క వేపాకు నమిలిస్తారు. రాత్రంతా నిద్రపోనివ్వరు.

సప్పె : చర్మవ్యాధికి మంత్రం వేస్తారు. మంత్రంతోపాటు పుల్లరేగు వేరు బియ్యం కడుగులో రంగరించి రాయమంటారు. మంత్రంతో పాటు మూలికా వైద్యం చేయడం ద్వారా వ్యాధి తగ్గవచ్చును.

దాసరులు వైద్యం చేసే ముందు రోగి యొక్క లక్షణాలను గమనిస్తారు. సమస్యలను అడిగి తెలుసుకుని రోగ నిర్ధారణ చేస్తారు. దానిని బట్టి రోగికి వైద్యం చేస్తారు. ఆహార నియమాలను అడిగి తెలుసుకుంటారు. గతంలో వ్యాధి ఉందోలేదో తెలుసుకుంటారు. రోగికి మందు ఇచ్చే ముందు దాసరులు వ్యక్తి యొక్క నాడి చూస్తారు. దాసరులకు నాడీ పరిజ్ఞానం అనుభవం కూడా ఉంది. శరీరంలో ఉష్ణోగ్రతను బట్టి వేడి/చలువ శరీరాలను బట్టి వనమూలిక / ఖనిజ సంబంధమైన వైద్య చేస్తారు. చావు కొస్తే సంధి మాత్రలు అనే సామెత లోక వ్యవహారంలో ఉంది.

జానపదుల వైద్యం నమ్మకంపై ఆధారపడి ఉంటుంది. మానసికంగా మనం తరతరాలుగా మూఢ నమ్మకాలతో ఉంటున్నాం. మనిషికున్న గట్టి నమ్మకంతోనే వ్యాధి తగ్గిపోవచ్చును. అయినా కొన్ని వ్యాధులకు వనమూలికలు కూడా నయం చేయవచ్చును.

**దాసరుల వైద్యం - వివిధ రకాల పద్ధతులు**

**1. వనమూలికా వైద్యం 2. జంతువైద్యం 3. మంత్ర వైద్యం 4. ఖనిజ వైద్యం**

**1. వనమూలిక :** దాసర్లు వివిధ వనమూలికలను వివిధ సందర్భాలను బట్టి వివిధ రకాల పద్ధతులను (అవలంభిస్తారు) ఉపయోగిస్తారు. చెల్లు ఆకులు, చెట్ల బెరుడు / తొక్క చెట్లు వేళ్లు, మొక్క వేళ్ళు, చెట్టు కాయలు. వీటిని సేకరించి ఒక్కో వస్తువును ఒక్కో వైద్యానికి ఉపయోగిస్తారు. ఉదా : ఆకును ఒక వ్యాధికి ఉపయోగిస్తే, బెరడు వేరొక వ్యాధికి ఉపయోగిస్తారు.

వేపాకు చిగుళ్ళు ఉదయాన్నే తింటే పొట్టలో నులి పురుగులు తగ్గుతాయి.

వేప చెట్టు బెరడు తీసి 100 గ్రా॥లు లీటరు నీళ్ళలో మరిగించి రెండు పూటల త్రాగితే విషజ్వరం తగ్గుతుంది.

**జంతువైద్యం :** జానపద వైద్యంతో జంతువుల రక్తం, మాంసం, చర్మం, మొదలైన వాటితో వైద్యం చేస్తారు. వ్యాధి లక్షణాలను బట్టి వివిధ రకాలుగా ఉపయోగిస్తారు. దాసరులు జంతువైద్యం చేస్తారు. వ్యాధి లక్షణాలను గుర్తించి వైద్యం చేస్తారు.

ఉదా : పక్షవాతంతో బాధపడే రోగులకు పావురాయి పిట్ట రక్తం తీసి వంటికి పట్టించి మాంసం తింటే పక్షవాతం నయమవుతుంది.

**మచ్చులసోబు :** సోబు చర్మవ్యాధి శరీరంపై వ్యాపిస్తుంది. ఊరపిచ్చుకల రక్తం తీసి ఒంటికి పట్టించినట్లయితే నయమౌతుంది.

వ్యక్తి విషజ్వరంతో బాధపడుతుంటే (లేదా) వివిధ రకాల జబ్బులతో బాధపడుతుంటే (వంద రోగాలకు) ఒక్కటే మందు తాబేలు / ఉడుం గుండె ప్రక్కన చేదుకట్టు ఉంటుంది. దాని తీసి పసుపులో ముంచి 5 రోజులు ఎండలో ఆరకట్టి తరుటవాత నీళ్ళతో మాత్రలాగ మ్రింగాలి. రోగాలు పటాపంచెలవుతాయని విశ్వాసం. ఈ వైద్యం చాలా అరుదైంది.

**అరికాళ్ళ నొప్పులు :** అరికాళ్ళు నొప్పులు మరియు మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారికి మేక కాళ్ళ వైద్యం ఉంది. మేకకాళ్ళు తెచ్చి కాల్చి కాళ్ళు పులుసుగా పెట్టడాన్ని "సోర్వ" అంటారు. దీన్ని తాగితే కాళ్ళు నొప్పులు నయమౌతాయని వీరి విశ్వాసం.

**ఖనిజ వైద్యం :** దాసర్లు కొన్ని లేహాలతోనూ, ఖనిజాలతో మందులు తయారుచేస్తారు. 'పుట్టం" వేసి కొన్ని మందులు తయారుచేస్తారు.

**గజ్జలలో బిల్లలు / అడ్డకర్రలు :** సీమ దొండాకు రసం (లేదా) నల్ల ఉమ్మెత్తాకు ఆకు రసం (లేదా) ఓంటాకు దీనినే వాలింటాకు అంటారు. బాగా నలిపి రసం తీసి బుట్టన ఒడగట్టి చెవిలో మూడు చుక్కలు వేస్తే వారం రోజులలో జవాబు వస్తుంది.

ఆనపకాయ ఆముదంలో వెచ్చని చేసి బిల్లలకు అద్ది కడితే బిల్లలు అణిగిపోతాయి. ముండ్లు తోటకూర, గొబ్బు ఆకు ఆముదంలో వెచ్చని చేసి గజ్జలలో అద్ది కడితే తగ్గిపోతాయి. గుంటగలకరాకు రసం బుట్టలో వేసి చెవిలో మూడు చుక్కలు వేస్తే అడ్డకర్రలు అణిగిపోతాయి.

**అతిమూత్ర విసర్జన :** వేడి నీటిలో పుసుపు వేసి ఆవిరి ముఖానికి పట్టితే అతిమూత్రం తగ్గుతుంది. కసివింద విత్తుల చూర్ణమును తెనెలో సమపాళ్ళ కలిపి ఇస్తే తగ్గిపోతుంది. తంగేటి పబ్బ పువ్వులను తెలగపిండి కూరలో వేసి వండి తింటే నాలుగు వారాలలో నయమౌతుంది. ఆవు మజ్జిగలో నిమ్మరసం తగినంత మోతాదులో కలిపి ఉదయం తాగితే మంచి ఫలితం యిస్తుంది. (లేదా) మేకపాలు / ఆవుపాలు కాచి తగినంత పటిక బెల్లం /కలకాండ కలిపి ఉదయాన్నే ఒక గ్లాసు తీసుకుంటే అతిమూత్రం తగ్గుతుంది.

**అరికాళ్ళ మంటలు :** నల్లేరుకాడలు తెచ్చి వేడిచేసి బట్టలో తీసి అరికాళ్ళకు మర్దనా చేస్తే మంటలు తగ్గిపోతాయి.

**అరుచి / సొలి ఊరుట :** అల్లం రసంలో తెనెకలిపి సమపాళ్ళలో తీసుకుంటే కఫంతో కూడిన అరుచి తగ్గుతుంది. సమపాళ్ళలో తీసుకుంటే ఆవాలు నూరి రాత్రి పట్టువేస్తే అరుచి తగ్గుతుంది. అల్లం కాల్చి చల్లారిన తరువాత ఉప్పు అద్ది నమిళి ఊట మ్రింగుతుంటే క్రమేపి తగ్గుతుంది.

**అరిచేతులలో మచ్చలు / తిమ్మిర్లు :** చిత్రమూలం, కరక్కాయ బెరడు ఈ రెండింటిని నిమ్మరసంలో ఒక రోజు నానవేసి ఈ ఎరెండింటిని కలిపి నూరి జాగ్రత్త పరచుకుని ప్రతిరోజూ రాస్తే దురదలు మచ్చలు మాయమౌతాయి.

**అజీర్ణం :** అల్లం రసం తతతేనె రెండు చెంచాలు సమపాళ్ళలో కలిపి లోనికి తీసుకుంటే అజీర్ణం పోతుంది. కడుపు ఉబ్బరంగా ఉండి ఊపిరి బయటకు పోనప్పుడు వాము ఉప్పు కలిపి పరకడుపున నములుతూ ఊట మ్రింగితే అజీర్ణం తగ్గి పొట్ట చప్పగా అణిగిపోతుంది. పిల్లలకు అయితే ములగాకు రసం రెండు చెంచాలు తీసుకుని తగినంత ఉప్పుకలిపి ఒక చెంచా చొప్పున యిస్తే అజీర్ణం తగ్గి ఆరోగ్యంగా ఉంటారు.

**ఇంద్రియ నష్టం / శుక్లం / తెలుపు :** మర్రిపాలు తీసి అరటిపండు మధ్య భాగంలో రంధ్రం చేసి దాంట్లో మర్రిపాలు పోసి లోనికి తీసుకుంటే వారం రోజులలో ఫలితం కనపడుతుంది. గుంటగలకరాకు

బాగా నలిపి ఒక బట్టలో వేసి రసం తీసి నాలుగు చెంచాలు రసంలో అరలీటర్ పాలు కలపి ఉదయాన్నే తీసుకుంటే విర్యాభివృద్ధి జరుగుతుంది. గొబ్బి గింజలను చూర్ణం చేసి ఒక చెంచాకి తక్కువగా తీసుకుని అరలీటర్ పాలలో కలిపి త్రాగితే వీర్యనష్టస్త్రం అరికట్టవచ్చును. వీర్యాభివృద్ధి జరుగుతుంది.

**ఉబ్బుకామెరులు కనుగొనుట :** పెద్ద దూలగుండ వేరు మూలకింద వేస్తే ఆమాల బొడ్డి క్రిందకు సాగుతుంది. దానిని బట్టి ఉబ్బు కామెరులని నిర్ధారన చేయవచ్చు. కసివింద వేరును నూరి చిటికెడు తేనెలో కలిపి తీసుకుంటే మంచిది.

**ఊపిరి కట్టు నొప్పి :** గాలిని బాగా పీల్చి నెమ్మదిగా వదిలి వ్యాయామం చేయించి ఆముదంతో తోముతారు ఊపిరి నొప్పి తగ్గుతుంది. శొంఠి పొడి లేదా పాలపొడి పాలలో సమపాళ్ళలో కలిపి తాగితే ఊపిరి నొప్పి తగ్గుతుంది.

**కన్ను :** కంటిలో నలుసు పడితే నాలుక సహాయంతో కంటిలో తిప్పి నలుసు తిస్తారు. మొదట చనబాలు పిండి నాలుక సహాయంతో నలుసు తీస్తారు.

**పొట్ట జబ్బులు :** మూడు స్పూన్లు అల్లం రసంలో తగినంత చక్కెర కలిపి ఒక గ్లాసు నీళ్ళు త్రాగితే పొట్ట జబ్బులు తగ్గుతాయి.

**కాలిన పుండ్లు / కాలిన బొబ్బలు :** కలబంద బాగా కుమ్మి దాంట్లో ఉన్నటువంటి జిగురులాంటి పదార్థాన్ని తీసి కాలిన గాయం చోట ఉంచితే గాయం మంట తగ్గుతుంది. గాయం దగ్గర చర్మం బిగిపోకుండా కాపాడుతుంది. కాలిన బొబ్బలపైన వేసిన బొబ్బలు ఆగిపోయి పుండు తగ్గిపోతుంది.

ఆవిశ ఆకులు, తుమ్మ ఆకులు చూర్ణం చేసి ఆవుపాలలో కలిపి ప్రతీరోజు రాస్తే చర్మం సున్నితంగా ఉండి మంటరాకుండా త్వరగా తగ్గిపోతుంది. కాలిన పుండు దగ్గర చర్మం ఉండి తెల్లగా ఉంటే ప్రతీరోజు ఉదయాన్నే పట్టుతేనె పూస్తే నాలుగు వారాల్లో చర్మం నలుపు రంగు వస్తుంది.

సున్నపు నీళ్ళలో కొబ్బరి నూనె వేసి బాగా చిలికి దాని నుంచి వచ్చిన ఆ సున్నపు తేటను కాలిన గాయానికి రాస్తే పుండు, బొబ్బలు తగ్గిపోతాయి.

**కాళ్ళతీత / కాళ్ళులాగుట / గుంజుట :** కాళ్ళకు కొబ్బరినూనె రాసి కల్లు ఉప్పు మంగాలన్ని వేపి నులువెచ్చని ఉప్పు ఒక బట్టలో వేసి కాస్త కాళ్ళతీత తగ్గుతుంది.

ఇటుకపొడుం మంగళాన్ని వేసి నులువెచ్చని పొడిని బట్టలో వేసి కాళ్ళకు కాస్తే కాళ్ళు గుంజటం తగ్గుతుంది. జిల్లేడాకులు రసం తీసి దానితో శొంఠి రంగరించి పట్టువేసిన కాళ్ళతీతలు తగ్గుతాయి.

**కాళ్ళమడమలు పగులుట :** ఆముదం కాచి చల్లార్చి మడాలకు మర్ధనా చేస్తే మడమల పగులుట తగ్గుతుంది. మైనం కాచి వేడిదాంట్లో కొబ్బరినూనే వేసి లేహం చేసుకుని ప్రతిరోజు మడమలకు పూస్తే పగులుట తగ్గుతుంది. స్నానం చేసిన తరువాత గరుకుగా ఉన్న బండరాయికి వేసి తోమితే పగుళ్ళు పోతాయి. మెత్తటి గ్రీజు రాసి పగుళ్ళు తగ్గుతాయి.

**కురుపులు :** గోరువేచ్చని నీళ్ళతో కడిగి వేపనూనె పసుపు కలిపి రాస్తే కురుపులు మూడు రోజులలో మాడిపోతాయి. ఆముదంలో శొంఠిని రంగరించి కరుపులకు రాస్తే తగ్గిపోతాయి. కలబంద బాగా నలిపి జిగురు తీసి కురుపులకు అద్దితే కురుపులు మాడిపోతాయి.

**ఉబ్బసం అస్తామ / శాలి :** అరటిపండులో మిరియపు చూర్ణం కలిపి తీసుకొనిన శ్వాస రోగములు పోతాయి. చిత్రమూలం వేళ్ళ పిప్పళ్ళను చూర్ణం చేసి తేనెతో తీసుకుంటే శ్వాస వ్యాధులు తగ్గిపోతాయి. ఉత్తరేణి చూర్ణం చేసి తేనెలో కలిపి గులివింత గింజ మోతాదులో తీసుకుంటే దగ్గు ఉబ్బసం నయమౌతుంది. వేడినీళ్ళలో వెల్లుల్లి రసం 5 చుక్కలు వేసి త్రాగవలెను.

**కందిరీగలు కుడితే :** ఆముదం లేపనం చేసిన విషం క్రమేపి పోతుంది. ఉత్తరేణి ఆకు రసం తీసి దాని లేపనం (లేదా) మర్దనా చేస్తే విషం పోతుంది.

**కామెర్లు :** గుంటకలకరాకు నలిపి బట్టలో వేసి రెండు స్పూన్స్ రసం తీసి ఒక అరస్పూన్ మిరియాలపొడి కలిపి (లేదా) నూరె గెదెపాల పెరుగుతో మూడు రోజులు ఇస్తే ఫలితం వస్తుంది. చప్పిడి పత్యం చేయవలసి ఉంటుంది. ఓంటాకు రసం ఒక స్పూన్ తీసి దానితో మిరియాలు రంగరించి తగినంత మోతాదులో తీసుకుంటే రెండు వారాలలో నయమౌతుంది.

తిప్పతీగ కషాయం తీసి అరగ్లాసులో మూడు స్పూనులు తేనె కలిపి తీసుకుంటే క్రమేపి జబ్బు తగ్గుతుంది.

**చనుకుదురు / చనుచిగుళ్ళు పగులుట :** గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడిగి ఆముదంలో పసుపు కలిపి రాస్తే తగ్గిపోతుంది. కలబంద జిగురు తీసి పసుపు కలిపి రాస్తే పగుళ్ళు తగ్గుతాయి. వేపనూనెలో పసుపు కలిపి రాస్తే చనుకదురు తగ్గుతుంది.

**తామర / గజ్జి / చిడుము :** కృష్ణ తులసి ఆకులు నిమ్మరసంలో నూరి చిడుము (లేదా) తామరాకు పూస్తే వెంటనే మాడిపోతుంది. మిరియాలు, ఉప్పు, గానుగ ఆకులు, చిత్రమూలం ఆకులు సమభాగాలుగా తీసుకుని నూరి లేహంగా తయారు చేసుకుని రాస్తే రెండు వారాలలో చర్మరోగాలు తగ్గిపోతాయి.

**ఎక్కిళ్ళు :** కాచిన మేకపాలు (మహావేడి) దాంట్లో శొంఠి చూర్ణం చేసి పాలలో వేసి ఇస్తే ఎక్కిళ్ళు తగ్గుతాయి. అల్లం రసం తేనెలో కలిపి తగినంత తీసుకుంటే వెక్కిళ్ళు క్రమేపి ఆగిపోతాయి.

**బంక విరేచనాలు / రక్త విరేచనాలు :** వేడి అన్నంలో గేద పెరుగు వేసుకుని తింటే రక్త విరేచనాలు తగ్గుతాయి. ప్రత్తి ఆకు రసం రెండు స్పూనులు లోనికి తీసుకుంటే బంక, రక్త విరేచనాలు ఆగిపోతాయి.

తంగేడు చెక్క కషాయం కాచి తగినంత మోతాదులో తీసుకుంటే రక్త విరేచనాలు తగ్గిపోతాయి. నీరుల్లిపాయలు ముక్కలుగా తరిగి నూనెలో లేదా నేతిలో వేయించి పెరుగులో కలుపుకుని తింటే బంక విరోచనాలు క్రమేపి ఆగిపోతాయి. మెంతులు పెరుగులో రాత్రిపూట నానబెట్టి ఉదయాన్నే రెండు స్పూన్స్ మెంతులు మ్రింగితే వెంటనే తగ్గుతాయి.

**గొంతు బొంగుర :** మిరియాలు నలగగొట్టి పటిక బెల్లం / కలకండ కలిపి బుగ్గనుంచికుని ఊట మ్రింగుతుంటే గొంతు బొంగుర పోతుంది. మిరియాలు, శొంఠి పొడి బెల్లం పాకంలో వేసి ఉండలు చేసుకుని

బుగ్గ నుంచి ఊట మ్రింగుతుంటే బొంగుర పోతుంది. లవంగాలు దొరగా వేపి బుగ్గనుంచికుని ఊట మ్రింగుతుంటే గొంతు బొంగురపోతుంది.

**చెవిపోటు :** వెల్లుల్లిపాయ రసం తీసి కాచి చల్లార్చి చెవిలో మూడు చుక్కలు చెప్పున వేస్తే చెవిపోటు పోతుంది. ఆముదం నువ్వులనూనె కాచి చల్లార్చి మూడు చుక్కలు చెప్పున చెవిలో వేస్తే చెవి బాధ తగ్గుతుంది.

**సుఖ ప్రసవం :** పత్తి ఆకు రసం పాలలో సమపాళ్ళలో కలిపి తీసుకుంటే సుఖప్రసవం జరుగుతుంది. జీలకర్ర నూరి తగుమోతాదులో తీసుకుంటే సుఖప్రసవం జరుగుతుంది.

**కడుపులో నుసిపురుగు / నుసి క్రిములు :** వేపాకు చిగుళ్ళు తింటే కడుపులో నుసి క్రిములు పోతాయి. వేపాకు నూరి కొండు గింజంత పరిమాణంలో చేసి దాంట్లో సగభాగం ఇంగువ కలిపి మాత్రలుగా చేసుకుని తేనెలో ముంచి మ్రింగితే నుసి క్రిములు పోతాయి. కొబ్బరి నీళ్ళలో తేనె తగు మోతాదులో కలిపి లోనికి తీసుకుంటే నుసిక్రిములు పూర్తిగా పోతాయి. వాము, బెల్లంకోరి, రెండింటిని సమభాగాలుగా కలిపి రోజుకు నాలుగుసార్లు తింటే క్రిములు పోతాయి. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపులో పెరుగు వానపాములకు దానిమ్మ చెట్టు పచ్చివేరు నూరి 6 గ్లాసులు నీరు పోసి బాగా మరగ కాచి మూడు గ్లాసులు అయియిన తరువాత దాని ఒక బట్టలో వేసి ఒడగట్టి ఆ నీల్ళు అరగంటకొకసారి రెండు గుటకలు చొప్పున రోజంతా త్రాగిన వానపాములు పడిపోతాయి.

**కనుపు తట్టు :** నిమ్మకాయకు రంధ్రంచేసి వ్రేలికి తొడిగిన కనుపతట్టు అణిగిపోతుంది. సీతాఫలాకు బాగానూరి కనుపుతట్టుకు కడితే బాధ తగ్గి కనుపుతట్టు తగ్గిపోతుంది. కనుపుతట్టు చితికిన తరువాత బాధ ఎక్కువగా ఉంటే కలబంద జిగురు పసుపు బాగా కలిపి రాస్తే తగ్గిపోతుంది.

**పెట్టుమందు :** రేల / రేల్లు పచ్చడి చేసి తీసుకుంటే సుఖ విరేచనాలు అవుతాయి. (లేదా) ఆకుకూరవలె వండుకుని అన్నంలో కలుపుకుతింటే కడుపులో పెట్టుమందు లాంటి విషాహారాలు కూడా బయటపడతాయి. బూడిద గుమ్మడికాయల రసం తీసి తలపై వుంచి స్నానం చేసిన పెట్టుమందు విషం హరిస్తుంది. తరువాత రేలాకు పచ్చడి / కూర ఇవ్వడం ద్వారా విరోచనాలు అయిన తరువాత పెట్టుమందు విషం పోతుంది.

**రొంప / జలుబు :** పసుపు కొమ్మునూరి నీళ్ళలో వేసి బాగా కాచి ఆవిరి ముఖానికి పట్టిన జలుబు తగ్గుతుంది. కాచిన పాలలో శొంఠి లేదా మిరియాలు పొడి వేసుకుని త్రాగవలెను. మిరియాలు, శొంఠి కషాయం ఉదయాన్నే త్రాగితే రొంప / జలుబు పోతుంది.

**జ్వరం :** రాత్రిపూట నీళ్ళలో ధనియాలను నానబెట్టి ఉదయాన పిప్పి నలిపి బట్టలో ఒడగట్టి ఆ నీటిని తగుమోతాదులో పంచదార కలిపి తీసుకున్న ఎటువంటి జ్వరం ఉన్నా తగ్గిపోతుంది. వెల్లుల్లి రసం నువ్వులు నూనె తగిన మోతాదులో పుచ్చుకొనిన విషజ్వరం తగ్గుతుంది. తమలపాకు వెచ్చన చేసి రసం తీసి పూటకు రెండు స్పూన్స్ తీసుకుంటే జ్వరం తగ్గుతుందది. ఉత్తరేణి ఆకులు 5 మిరియాలు 3 వెల్లుల్లి రేకలు నూరి కొండు గింజంత మాత్రను తీసుకుంటే చలి, జ్వరం పోతుంది. తులం ఉత్తరేణి వేర్లు 5 గోధుమ గింజలు కలిపి నూరి తగిన మోతాదులో తీసుకుంటే జ్వరం హరిస్తుంది.

**అరిచేతులలో మంటలు / మచ్చలు :** కృష్ణ తులసీ ఆకు రసం కరక్కాయలు గ్రంథం తీసి రాస్తే తెల్లమచ్చలు మంటలు తగ్గిపోతాయి.

**ఆనికాయలు / మడమల క్రింద కాయలు :** ఆముదం మరిగించి జిల్లేడు పాలు తగినంత వేసి బాగా రంగరించి ఆనికాయలకు రాస్తే తగ్గుతుంది.

**పాము / జంతువులు :** పాము లేదా జంతువులు ఎలు, పిల్లి, కుక్క ఏదైనా కరిచినప్పుడు ఉత్తరేణి వేరుతో పళ్ళు తోమితే నుగురులాగ వస్తుంది ప్రతిరోజు 2,3 సార్లు పళ్ళు తోముకుంటే విషం హరిస్తుంది. అదే ఉత్తరేణి వేరు రంగరించి గాయం దగ్గర వుంచిన విషం పోతుంది.

**శరీరంపై కంతులు :** శరీరం పై కంతులు / గడ్డలు అవి గట్టిగా ఉంటాయి. తెల్ల జిల్లేడు ఆకులు తెచ్చి నిప్పుల సెగ చూపి నులువెచ్చని ఆకును ఆ గడ్డలపై కాస్తే గడ్డలు కరిగిపోతాయి.

**మూత్రపిండాలలో రాళ్ళు :** మూత్ర పిండాలలో రాళ్ళతో బాధపడుతుంటే తెలగపిండి ఆకు / దీనినే పాషాణభేది అంటారు. ఈ ఆకును ఆకు కూరలా వండుకు తింటే రాళ్ళు కరిగిపోతాయి. ఇప్పటికి ఈ వైద్యం మంచి ఆదరణలో ఉంది.

**చనుమాద / పాలిండ్ల వాపు :** పాలిండ్ల చివర భాగం వాపు వచ్చి తీవ్రమైన బాధ వస్తుంది. ఈ వ్యాధి చంటి బిడ్డ తల్లులకు వస్తుంది. దీని 'చనుమాద' అంటారు. పసుపు ఆముదం కలిపి పాలిండ్లకు మర్ధనా చేస్తే చనుపాలు బయటకు పిండేయాలి. ఇదే విధంగా మూడు రోజులు చేస్తే చనుమాద తగ్గిపోతుంది.

శైవులు మతం పేర బసివిరాండ్రను జన్మవిడిచిరి. బసవని పేర స్త్రీలను పెండ్లి చేయక వదలి వారిని వ్యభిచారిణులునుగా చేసిరి. వైష్ణవులు కూడా ముద్రలు వేసి దేవదాసీలణులుగా చేసిరి. కాకతీయానంతర కాలములో శైవులు చాలామంది వైష్ణవులైరి అందు ముఖ్యులు రెడ్లు (ఆంధ్రులు సాంఘిక చరిత్ర : పుట 46).

శిష్ణమతాలుగా పేర్కొన్న శైవ వైష్ణవమతాల సంప్రదాయాలలో కూడా దేవుళ్ళు నుండి శక్తులను ప్రసన్నం చేసుకోవడానికి స్త్రీలకు ఉపచ దీక్ష ఇచ్చి దేవుళ్ళకు సమర్పించడం ఆమెను భగవంత్ స్వరూపిణిగా చూడడం కన్పిస్తోంది. దేవత, దేవుళ్ళు పేరున ఉపవాసం ఉండి కొలిచే పద్ధతి దాసరులలో ఉంది.

**3. మంత్ర వైద్య :** అనాదిగా వస్తున్న సంప్రదాయాలు మత సంస్కృతులలో భాగమైపోయి మాలదాసర్లు ఉదయం విష్ణు సంకీర్తనలు పాడుకుంటూ ఉంటారు. ఇంటికి వచ్చిన రోగులకు / సమస్యలతో బాధపడేవారికి మూలికా వైద్యమేకాక దాసరులు మంత్ర వైద్యం కూడా చేస్తారు.

**1. 'సప్పి' చర్మవ్యాధి :** ఇది ఒకరకమైన చర్మవ్యాధి రోగికి క్రమేపి వొళ్లంతా వ్యాపిస్తుంది. దీని దాసరులు గరికపరకతో మంత్రం వేస్తారు. బియ్యం కడుగులో పుల్లరేగు వేరు రంగరించి పూయమని చెబుతారు. లేదా వీళ్ళ దగ్గరుంటే పూస్తారు.

**2. పంపర :** పంపర అనే చర్మవ్యాధి లాంటిది చర్మం మీద దద్దుర్లు వస్తాయి. దీనికి కత్తితో లేదా చేపముళ్ళుతో మంత్రం వేస్తారు. కత్తితో మంత్రించే ముందు 5 చిటికలు వేసి నేలపైన మూడు గీతలు గీస్తారు.

**3. ఇరుకు నొప్పి :** నొప్పి దగ్గర నూనె రాసి మంత్రించి మర్ధనా చేస్తారు.

**4**. నాగు పాముని చూసి భయపడితే పాము ఇంటికి రాకుండా మినుములు మంత్రించి ఇంట్లో చల్లమంటారు. కొన్ని తీసి మొలత్రాడుకు కట్టుకుంటారు. నాగుపామును కట్టేయడం అంటారు. దీని మంత్రం: కోటప్పకొండలో నాటి నాగన్న సీనిలు సీనిలు ... అంటే నిల్చిపోతుంది.

**5. మరల ఉదయాన్నే నాగుపాము మంత్రం విప్పేయడం :** నెమరి కుంటిమి చలో విష్ణుయోగి నా గురు ఆజ్ఞ.

**6. దయ్యంపట్టి బాధపడితే :** దయ్యం పట్టిన వ్యక్తి ప్రవర్తనలో తేడా ఉంటుంది. దానిని గమనించి దయ్యం పట్టిందని భావించి మంత్రించిన విభూతి నుదుట రాస్తారు. లేదా పసుపు మంత్రించి త్రాగిస్తారు. మినుములు లేదా మునగాకు మంత్రించి ముఖాన కొడతారు కొట్టిన వెంటనే దెయ్యం పారిపోతుందని వీరి విశ్వాసం.

**7. పిచాశులు :** మనిషిని ఆవాహించి నెలలు తరబడి మనిషి అనారోగ్యానికి గురిచేస్తుంది. అతడి ప్రవర్తనలో తేడా గమనించి భూతవైద్యం చేయిస్తారు. ఇటువంటి సమస్యలకు దేవతావశికరణ మంత్రాలు పఠించి పీచాసులను పారద్రోలతారు. ఇటువంటి భూత వైద్యం చేసేవాళ్ళు ప్రస్తుతం లేరు.[18]

**8. భూత వైద్యం :** ప్రతీ సమాజంలో కొన్ని నమ్మకాలుంటాయి. ఆ నమ్మకానికి తగిన విధంగా ప్రవర్తించడం జానపదులు చేస్తూ ఉంటారు. మనిషి మరణించిన ఆత్మ తిరుగుతుందని జానపదుల విశ్వాసం. దేవునిలో లేదా దైవంలో ఐక్యం కాని ఆత్మలు బయట సంచరిస్తాయని భావిస్తారు. భూత వైద్యం అనగా మనుషులపై ఆవాహించి ఉన్న భూతాలు, దెయ్యాలు, సైతానులు, మంత్రతంత్ర విద్యల ద్వారా పారద్రోలడమే భూత వైద్యం. వీటిని పోగొట్టడానికి దేవతా వశీకరణ మంత్రం సాధించిన మాంత్రీకులు ఉండాలని వీరి విశ్వాసం. లేదా నిష్టత భగవంతుని ధ్యానించే వ్యక్తులై ఉండాలని వీరి విశ్వాసం.

దైవం ముందు ప్రేతాలు, భూతాలు నిలువలేవు అనే సందర్భంలో కొన్ని మత గ్రంథాలలో కన్పిస్తూ ఉంటాయి. కనుక దాసరులు భక్తితో చెన్నకేశవ దేవిపూజ భక్తులుగా ఉండడం వలన వీరి పైన ప్రజలకు ఎక్కువ నమ్మకం ఉంటుంది.

సైతానులు ఆవాహించి యున్న రోగాలకు వాళ్ళు సమస్యలకు పోగొట్టడానికి కొన్ని ప్రక్రియలు చేస్తారు. రాత్రులు మాత్రమే మంత్రతంత్రాలు ఉపయోగించి సైతాన్ పోగొట్టుతారు. రాత్రి 9 గంటలు దాటిన తరువాత ఆ రోగి ఇంట్లో మాంత్రికుడు ముగ్గుతో పద్మం వేసి దాంట్లో కూర్చోబెట్టి మంత్రాలు పఠిస్తూ మధ్యలో కొన్ని క్రియలు చేశాడు. నల్లకోడి ా పెట్టను పద్మంలో ఉంచుతాడు. తరువాత పద్మంలో కుచ్చు వెంటనే మంత్రించి జట్టు శిఖన దెయ్యాన్ని కట్టుతారు. దాన్ని వెళ్ళిపోమ్మని దాన్ని వెళ్ళిపోమ్మని హెచ్చరిక యిస్తారు. వెళ్ళిన పాక్షాన మూడు మేకులు మంత్రించి ఒక కొయ్యకు నాటుతారు. దేవతకు పెట్టి బలిహారం దీపం అక్కడ కొట్టి మూడు కొబ్బరికాయలు, మూడు దిక్కుల శిరస్సు పైన కోసిన నిమ్మకాయలు ఒక బుట్టలో పెట్టి తూర్పుదిశ బయట పారేసి వెనుకకు తిరిగి చూడకుండా రావాలి.[19]

**9. బాలగ్రహః** సోకిన పిల్లలకు తాళ పత్రాల ద్వారా పిల్లల సమస్యలను నిర్ణయిస్తారు. దీనికి తాళపత్రాల పుట / కొమ్మలపై కొన్ని చిత్రాలు ఉంటాయి. రోగి తాలూకా వెళ్ళిన తరువాత వయస్సు పేరు

---

*18 ముఖాముఖి మంగం సత్యనారాయణ 61 సం॥ నగరం; గంటా అప్పలస్వామి 70 సం॥, కాకినాడ; 20.2.2009*

*19 ముఖాముఖి: గంటా ఆచార్యుడు 71 కాకినాడ;*

*ముఖాముఖి సంభాషణ : పిప్పర వెంగళయ్య 75 సం॥ దేవిపట్నం; తాళ్ళూరి వెంకటచలం 69 సం॥ వెల్లగపల్లి; పమ్మి వెంకటస్వామి 75సం॥; కొణతం కృష్ణమదాసు; హరిదాసోహం నాగభూషణం 75 సం॥; గంటా అనసుయ; బెలపు అప్పలనర్సయ్య 75 సం॥ రాజపూడి*

చెప్పి ఒక నాణెం తాళపత్రిలో ఉంచితే, మంత్రించి తెరిచిన వెంటనే వచ్చిన చిత్రం ఆధారంగా ఆ రోగి లక్షణం చెబుతాడు. దాసరులు బాలగ్రహం సోకిన పిల్లలకు తావీదులు తాళ్ళు ఇస్తారు. వారం బిడ్డనుండి ఒకవారం నుండి రెండు నెలలు, రెండు సంవత్సరాల పిల్లలకు "సుగంధి" అనే దేవత సోకుతుందని వీరు చెబుతారు. దేవి సోకిన పిల్లల లక్షణాలు ఈ విధంగా ఉంటాయి.

1. మూసిన కళ్ళు తెరవరు. 2. కాళ్ళు చేతులు ఆడిస్తారు

3. వీరోచనాలు అవుతాయి 3. సాయంత్రం కిసరపోరు పెడ్తారు. పిల్లలు నిరసపడ్తారు.

తాళ్ళ పత్రం చూసి ఈ లక్షణాలు చెప్పి దీని పరిష్కారం చెబుతాడు.

బాలగ్రహ పరిష్కారం కాలువకు వెళ్ళి మట్టి తెచ్చి స్త్రీ రూపం బొమ్మ చేసి పసుపు వస్త్రం కట్టి వంటకం పెరుగు బెల్లం కర్జకాయలు 2 టెంకాయలు ఒర గొడుగు గంధం అక్షింతలు, ధూపం, నైవేద్యం తాంబూలం కొన్ని పువ్వులు అన్ని దేవతకు వడ్డించి ఒక బుట్టలో అమర్చి సాయంత్రం 8 గంటలకు మూడు లేదా ఐదు రాత్రులు (బలిహారం) ఊరికి ఉత్తరం దిక్కున వదిలి తిరిగి చూడకుండా రావలెను.

**9. బలిమంత్రం :** ఓం నమో రావణాయ సుగంధీని దేవతా !

యహియహి బలిగృహ్ణామి ! బా ముంచ్చు ముంచ్చక స్వహః

బలిమంత్రం చదివి స్నానం చేయించి సాంబ్రాణి పొగ వేయవలెను.[20]

**10. బాలగ్రహ / బాలచిన్ను :** బాలగ్రహ నెలలు ఉన్న పిల్లలకు వారం నుండి 6 నెలలు ఉన్న పిల్లలకు బాలగ్రహ సోకుతుంది.

6వ నెల నుండి 12 నెలల పిల్లలకు బాలచిన్ను సోకుతుంది. (పట్టుకుంటుంది) ఈ బాలచిన్ను సోకిన పిల్లలకు ప్రధానంగా 1. విరోచనాలు అవుతాయి, 2. జ్వరం వస్తుంది, ఆహారం తినరు, (పాలు త్రాగరు) కాళ్ళు చేతులు ఆడించి నిద్రపోరు. దీనికి పరిష్కారం : బాలచిన్ను అనే దేవత అని కొందరు సక్రందన దేవత అంటారు. ఈ దేవత పట్టుకుంటే పిల్లల్లో చేష్టలు ఈ విధంగా ఉంటాయి దాసర్లు వీటికి కొన్ని మూలికా వైద్యాలు కూడా చేస్తారు. మంత్రించి విభూది ఇస్తారు. రక్షరకేలు యిస్తారు. సాయంత్రం వేళలో బలిహారం ఇచ్చి యింతకు ముందు పేర్కొన్న విధంగా చేయాలి.

కొందరు దాసరులు రక్షరేకులు ఇచ్చి సాయంత్రం సాంబ్రాణి పొగవేసి పిల్లలకు ఎడమవైపు మొలతాడుకు కట్టమంటారు. కట్టేముందు మూడు అరటిపండ్లు ఒక కొబ్బరికాయ, మూడు నిమ్మకాయలు వసంతం నీళ్ళు అరటి, కొబ్బరికాయ, నిమ్మకాయలు పిల్లోడు తలపై నుండి దిష్టి తీసి అవికోసి ఒక బుట్టలో పెట్టి దాంట్లో జ్యోతి వెలిగించి తూర్పుముఖాన సాయంత్రం వదిలి కాలువలో స్నానం చేసి వచ్చేయాలి.

దాసరులు వివిధ రకాలైన క్రియలు అనుసరిస్తారు. బాలగ్రహాలు, బాలచిన్ను పట్ల జానపదులకు చాలా నమ్మకం.[21]

---

20 కీ॥శే॥ పమ్మి నాథమునాచార్యులు; కీ॥శే॥ పమ్మి కృష్ణామాచార్యులు;

ముఖాముఖి : కుమార్తె నందమూరి భానుమతి వయస్సు :58, తూ.గో. వక్కలంక; కొణతం కృష్ణయ్యదాసు 75; ప.గో. జిల్లా. పమ్మి నరసింహమూర్తి 71 తూ.గో. జిల్లా

*21 ముఖాముఖి: కొణతం కృష్ణమూర్తి, వయస్సు : 75; ప.గో. ఉప్పులూరు)*

దాసరులు దగ్గర ఉన్న మంత్రాలను బయటికి ఉచ్ఛరించరు. వీరివద్దనున్న తాళ పత్రాలు ఇతరులకు ఇవ్వరు. వంశపారంపర్యంగా చేస్తున్న విద్యలు గనుక వాళ్ళ వంశస్తులకు ఇవ్వడానికే ఇష్టపడతారు. ఇటువంటి వైద్యాలు వందలకొలది చేస్తారు. అత్యాధునిక వైద్యం అందుబాటులోకి రావడంతో వీరి అవసరం మరుగున పడింది. వీరు చేసే వైద్య విధానంలో శాస్త్రీయత గుర్తిస్తే భావితరాల వారికి మేలు జరగవచ్చు.[22]

### 4.10 ఆరాధ్య దైవం

దాసరులకు చెన్నకేశవస్వామి ఆరాధ్య దైవం. విశిష్టాద్వైత మత సిద్ధాంత కర్త శ్రీ రామానుజాచార్యులను మత గురువుగా భావిస్తారు. విష్ణు సంకీర్తనలు ఆలాపనచేసి విష్ణు మూర్తిని కొలుస్తారు. ప్రధానంగా విష్ణుమూర్తి ధరించిన శంఖుచక్రాలను, తిరునామాలను పూజిస్తారు. వరహపు, గరుడ, కూర్మ పురాణాలను మొదలైన వైష్ణవ సంబంధమైన పురాణాల ఇతిహాసాలను ఆదరిస్తారు. భాగవతాన్ని పారాయణం చేస్తారు. వైష్ణవ మత సంప్రదాయాలను భక్తి శ్రద్ధలతో గౌరవిస్తారు. కుల (దేవతామూర్తి) దైవంగా, ఇలవేల్పుగా అండాల్‌గా పూజిస్తారు. వైష్ణవ మత సంప్రదాయాలను దాసర్లు వ్యవహారంలో "రామానుజం మతం" అంటారు. శంకు చక్రాలను పచ్చబొట్టు వేయించుకునే ఆచారం పూర్వం మా తాతల్లో ఉండేది.

శంఖ చక్రాలను ముద్రించుకుని రామానుజ మతం స్వీకరించేవారు. ఏ సమాజంలోనైన కులదైవతను, కుల ఆరాధ్య దైవంను కొలవడం సామాన్యంగా కన్పిస్తోంది. ఆయా కుల సమూహాలలోని వ్యక్తులు తమ కుల ఆరాధ దైవాన్ని భయభక్తులతో ఆరాధిస్తారు. అదే విధంగా దాసరులు కూడా కులదైవం పట్ల అపారమైన విశ్వాసం కల్గి పెద్ద చిన్న తిరుపతి వెంకన్నలకు మొక్కులు చెల్లించుకుంటారు.[22]

### 4.11 దాసరుల మంత్రతంత్రాలు

ప్రకృతిలో సకల ప్రాణులు జీవిస్తున్నాయి. ఒక అద్భుతమైన శక్తి ప్రకృతిలో ఉంది. అదే మానవులను నడిపిస్తున్నాయని మనిషి అనాది నుంచి నమ్ముతున్నాడు. దాంట్లో భాగంగా మానవాతీతశక్తులు మీద నమ్మకం పెరిగింది. మనిషి మానవాతీత శక్తుల్ని ఆరాధించడం వివిధ మతాల్లోనూ కులాల్లోనూ కన్పిస్తాయి. మతం వేరువేరు అయినా నమ్మకాలను వాటి స్వభావాలను మానవాతీత శక్తులను నమ్ముతుంది. "మానవుడు ప్రాథమిక దశలో ప్రకృతిని గూర్చి ప్రకృతిలోని శక్తులను గూర్చి ఎన్నో కల్పనలకు లోనై నమ్మకాలను రూపొందించుకుని ఉండవచ్చు. (ఆర్వీస్ సుందరం 204–276). ఇట్లాంటి నమ్మకాలకు సంబంధించిన ఆచారాలు మాల దాసరులలో కన్పిస్తాయి. వీళ్ళలో సాంస్కృతిక పరంగా వీళ్ళలో సాంస్కృతిక పరంగా కన్పిస్తాయి. వీరి జీవన విధానం మంత్రతంత్రాలు బాగా ఉన్నాయి. ఇంట్లో చంటి పాప ఏడ్చిందంటే దయ్యం పట్టిందని భ్రమిస్తారు. వెంటనే దాసరయ్య దగ్గరకు వెళ్ళి మంత్రించిన విభూది తీసుకువచ్చి చంటిపాపకు బొట్టు పెడితే వెంటనే కిసరపోరు తగ్గిపోతుందని విశ్వాసం మాటిమాటికి కారణం లేకుండా ఏడుస్తుంటే 'కిసరపోరు' అంటారు.

---

*22 ముఖాముఖి : నందమూరి కృష్ణ 60; పమ్మి ఏడుకొండలు 40 తుణుకు 20.9.2009*

*23 ముఖాముఖి: క్రీ.శే. భూషి రామదాసు, వయస్సు : 88; సికింద్రాబాద్, గెద్దం చంద్రమౌళిదాసు, వయస్సు:70 రాజమండ్రి)*

పసిపిల్లలు 3 నెలలనుండి 12 నెలల పసిపిల్లలు ఈ దశలో బాగా ఏడుస్తూ ఉంటారు. రాత్రులు తల్లులకు నిద్రలు ఉండనివ్వరు. పిల్లలు ఏకధాటిగా ఏడుస్తూంటే దయ్యం పట్టిందని భావిస్తారు. 'తావీదులు' కడతారు. తావీదులు కట్టే పద్ధతి ఇస్లాం మతంలో కూడా ఉంది. ఈ ప్రాంతంలో రక్షరేకులు, తాళ్ళు అంటారు. ఇవి కడితే తగ్గుతాయని వీరి నమ్మకం. బాణమతి, సిల్లంగి, చేతబడులు కట్టుమోతులు వంటి వాటిని కూడా వీరు నమ్ముతారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో రకరకాల పేర్లతో పిలుస్తారు. మన మత సంప్రదాయాలలో కూడ (కూమార స్తంభం 6-146) ఉంది. దాసరుల్లో కులదేవతను ఆ గ్రామదేవతను తలచి గురుపదేశించిన మంత్రాన్ని పఠించి విభూది, రక్షరేకులు ఇచ్చే ఆచారం ఉభయగోదావరి జిల్లాల దాసరులలో ఉంది. మాలదాసరులలో జంతుబలులు ఇచ్చే ఆచారం గోదావరి జిల్లాల్లో కన్పించదు. దీన్ని బట్టి వాళ్ళలో బ్రాహ్మణ సంస్కృతీకరణకు అనుసరులుగా కన్పిస్తారు. దేవతలు / దేవుళ్ళు మధ్య సంధానకర్తగా ఒక ఉపాచించి ఉపవాసం ఉండి ఆయా దేవత / దేవుళ్ళను ప్రార్థిస్తే ప్రసన్నమౌతారని నమ్మకం జానపదుల్లో కన్పిస్తోంది. ఉపవాసం ఉండి ఇష్ట దేవుళ్ళు ప్రార్థిస్తే పూనకం వస్తుంది. ఆ పూనకంలో భవిష్యత్ వర్తమాన సంఘటనలు చెబుతారు. ఈ పూనకంలో మాట్లాడే పద్ధతిని 'సోకులు' అంటారు. ప్రస్తుత కాలంలో సోకులు చెప్పే ఆచారం క్రమంగా కనుమరుగైపోయింది.[24]

## 4.12 మాల దాసరులు ఆచరించే అంతిమ సంస్కారాలు

జనన మరణాలు మధ్య మనుషులు ఎన్నో జరుపుకునే సంప్రదాయ కార్యక్రమాలు, ఆచారాలుంటాయి. మనిషి మరణించిన తరువాత ప్రతి మతంలోనూ కులాలలోను అంత్య సంస్కారాలు జరుపుతారు. మరణాల గూర్చి కావ్యాలలోను జానపద కథలలో ఎక్కువగా కథనాలు కన్పించవు. అశుభమైన సంఘటనలుగా భావించడం వలన ఈ వర్ణనలు తక్కువగా ఉండవచ్చుననిపిస్తోంది. "హిందువుల ధార్మిక గ్రంథాలనుబట్టి మరణం పదహార సంస్కారాలలో చివరిది. అందుకే దీన్ని అంత్య సంస్కారం అంటారు." (ఆర్వీస్ సుందరం : పుట : 252) మరణించిన వ్యక్తికి అంతిమ సంస్కారాలు దాసర్లు వారి కుల ఆచారం ప్రకారం నిర్వహిస్తారు. మాలదాసర్లు కర్మకాండలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తారు. మరణించిన వ్యక్తిని 'పద్మాసనం' వేయించి గోడకు కూర్చోపెడతారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం వైష్ణవ స్తోత్రాలు పఠించి (పార్థివ శరీరాన్ని మట్టిలో పూడుస్తారు) సమాధి చేస్తారు. బంధువులు, తోటి సన్నిహితులు సమాధిచేసే ముందు శంఖు, చక్రాలను సమాధిలోవేసి సమాధి చేస్తారు. మూడవ రోజున చిన్న దిన కార్యక్రమము, పదకొండవ రోజున పెద్ద కార్యక్రమం నిర్వహిస్తారు.

తలకొరువు పెట్టిన వ్యక్తితో సహా అందరు 11వ రోజున వెళ్ళి అచ్చట సమాధి అలికి ముగ్గు వేసి "దాసరయ్య - బ్రాహ్మణుడు" తంబూరతో విష్ణు తత్త్వాలు పాడతారు. అనంతరం మరణించిన వ్యక్తికి ఇష్టమైన పదార్థాలుంచి శ్రాద్ధ తర్పణాలు నిర్వహిస్తారు.

పితృకార్యములు శ్రాద్ధ తర్పణాదులకు దాసర్లు ప్రాధాన్యత ఇస్తారు. సంవత్సరంలో తిథి నక్షత్రం బట్టి నెలకొకసారి నిత్యకర్మలు నిర్వహిస్తారు. (లేదా) అదే రోజు 12 నెలలకు 12 చొప్పున 'పాత్రాలు)

---

*24 ముఖాముఖి: మంగం చక్రదాసు, వయస్సు : 92, తూ.గో.నగరం)*

సమర్పిస్తారు. 12 పాత్రాలు బ్రాహ్మణుడు దాసరయ్యకు సమర్పిస్తే అంతటితో దిన కార్యక్రమాలు పూర్తి అవుతాయి. మరణించిన వారికి కర్మకాండలు చేయకపోతే అష్టైశ్వర్యాలు అడుగంటి, వంశనాశనము జరుగుతుందని మనశ్శాంతి లేకుండా పోతుందని వీరు భావిస్తారు. నిత్యకర్మలు శ్రాద్ధ తర్పణాలను ఆచరించడం వలన పితృదేవతల అనుగ్రహం ఉంటుందని విశ్వాసం.

దినకార్యక్రమం పూర్తి అయిన తరువాత చెన్నకేశవస్వామి ఆలయం వద్దకు వచ్చి చెఱకు గడ తీసుకుని దేవాలయం చుట్టూ తిరుగుతూ స్వామిని ప్రార్థించి పితృదేవతల అనుగ్రహం ఉండేలా ప్రార్థిస్తారు.

దాసరులలో వైష్ణవ మత సంప్రదాయం నియమాలు, పాటించని వారు మరణిస్తే సామాన్యంగా 'పద్మాసనం' లేకుండా సమాధి చేసి కర్మకాండలు నిర్వహిస్తారు.

### 4.13 దాసరుల తత్త్వసారం

పుట్టినవాడు గిట్టక తప్పదు మానవులు జీవించినంత కాలం నాది నాది అని తాపత్రయపడతారు. భగవంతుణ్ణి సేవిస్తూ మోక్షమార్గంలో జీవించుట మంచిదని దాసరుల భావన. మనిషి ప్రాణం గాలి బుడగవంటిది. మనిషి మనిషి కోసం దుఃఖించడం మానవ సంబంధాలే కారనం చనిపోయిన వారి కోసం విచారించడం తగదు, కాలచక్రం ఆగదు. సత్యాన్ని తెలుసుకోండి అని దాసరులు ప్రబోధిస్తారు. కర్మకాండలు చేసేటప్పుడు; సమాదులు దగ్గర తాంబూరతో దాసరులు తత్త్వాలు పాడి దుఃఖంలో ఉన్న కుటుంబీకులను దుఃఖ విముక్తులను చేస్తారు. జనన మరణాలు మానవాళికి సహజమని దాని తప్పించుకొనుట నరుడివల్ల కాదని తత్త్వసారాన్ని తెలుసుకోండని ప్రబోధిస్తారు. (జ్ఞానబోధ చేస్తారు) ఈ సంప్రదాయం మాలలో కూడా ఉంది. దాసరులు ఆలాపించే తత్త్వాలలో భక్తి, వైరాగ్యం, నీతి, జ్ఞాన ప్రబోధం, లోక సంబంధమైన విషయాలు స్పష్టమౌతాయి. తాంబూర మీటుతూ అందెలు మోగిస్తూ శ్రావ్యంగా పాడతారు.

**తత్త్వాలు :** తత్త్వసారము తెలిసకోరన్నా
సద్గురునిచెంత, నిజంగనుకొని లాభమొందన్నా
మట్టివంటిది దేహమోరన్నా
జడమైనదేయది, చిత్స్వరూపము కాదు కాదన్నా
కుండవంటి మేను గాంచి
చేతనంజని తలచువాడు
సత్యమేమియో తెలియలేకనె
గొతిలో పడిపోవు తథ్యము. ॥త॥

తత్త్వసారము తెలసికోరన్నా
సద్గురునిచెంత నిజం గనుకొని లాభమొందన్నా
రక్త మాంసపు తోలు బోమ్మన్నా
కామమందున్న సారమైనది ఒకటిలేదన్నా

బంకమట్టి యిల్లువంటి
దేహమే తాననుచు మదిని
తలచుచుండుట వెట్టిగాదా
బ్రహ్మమే తానగుచునుండ[25] ॥త॥

**కర్మకాండ నిర్వహించే పద్ధతిలో దాసరులు :**

ఆచమ్య... ఏవం.... ప్రీత్యర్థం
పితుః పితౄనాం అక్షయ్య
పుణ్యలోక ఫలావాప్త్యర్థం
దర్మ ప్రయుక్త మహా పుణ్యకాలే
తిలతర్పణం కరిష్యే ఇతి సంకల్ప్య
దక్షిణాభిముఖః సవ్యం జాన్వాచ్య.

స్వధా... ఏవంత్రిః
పితామహం... దాసం గోత్రం స్వధానమస్తర్పయామి.
ప్రపితామహం దాసం గోత్రం స్వధానమస్తర్పయామి.
.... ... ... ...26

పెద్దకార్యం రోజున వచ్చిన బంధువులు, వంశస్థులు హాజరౌతారు. రక్త సంబంధికులలఖు తలకొరివి పెట్టిన వ్యక్తి కీడు బట్ట / దీన్ని దాసర్లు 'కీడుగుడ్డ' అంటారు. ఆ రక్త సంబంధికులు అతడిపై ఆ వస్త్రం కప్పి వాళ్ళ కీడు / మైల పోగొట్టుకుంటారు. వంశస్థుల అందరి పేర్లు దాసరి బ్రాహ్మణుడు అందరిపై నీళ్ళు చల్లి కీడు/మైల పోగొడతాడు. నీళ్ళను దాసర్లు "ఇదుపునీళ్ళు" అంటారు. అంతటితో దినకార్యక్రమం ముగుస్తుంది. మరణించిన వ్యక్తి కర్మకాండలకు హాజరవడం వలన ఆ యింట్లో వ్యక్తులు బంధువులు ఇతరులతో దుఃఖ భారాన్ని పాలు పంచుకోడానికి వీలౌతుంది. ఈ కర్మకాండల ద్వారా చనిపోయిన వ్యక్తికి ఆత్మశాంతి చేకూరుతుందని నమ్మడం ద్వారా కర్మకాండలు నిర్వహించిన వ్యక్తులు మానసిక తృప్తి లభిస్తుందని దాసరుల ప్రగాఢ విశ్వాసం.

### 4.14 దాసరుల నమ్మకాలు

మానవుడు ఆధునిక జీవితం అనుభవిస్తూ చంద్రమండలం అదిరోహించిన మూఢ నమ్మకాలను మాత్రం వదులుకోలేకపోతున్నాడు నమ్మకాలు అనేవి సాంఘికాచారాలలో ఒక భాగంగా పేర్కొనవచ్చును. ప్రతి మానవ సమాజంలోను నమ్మకాలుంటాయి. సమాజం నుంచి ప్రాప్తించినవే నమ్మకాలు సాంస్కృతికాంశాలలోనూ ఇమిడిపోయాయి. నమ్మకాలనేవి మనిషి నమ్మకాన్ని బట్టి ఉండవచ్చును. "మనిషి జీవిత అనుభవంలో గమనించిన సంఘటనలు, అశుభాలు నుండి మానసిక పరిస్థితి ఏర్పరుచుకుని దానినే అనుభవంలోకి తీసుకునే విషయమే నమ్మకంగా భావించవచ్చును."

---

*25 ముఖాముఖి : మంగం చక్రదాసు 92 సం॥ నగరం; 2.3.2009; ఉన్నమట్ల జనార్ధనదాసు 75 పాలగూడెం*

*26 ముఖాముఖి : మంగం సత్యనారాయణ, వయస్సు : 75, తూ.గో. నగరం, కీ.శే. పమ్మి కృష్ణమాచార్యులు తూ.గో. వక్కలంక)*

సంఘంలో పుట్టికొచ్చిన మూఢనమ్మకాల పట్ల మంచి చెడులను ఆలోచించక గుడ్డిగా నమ్మడం మూఢనమ్మకాలు భావిస్తారు. సామాన్యంగా మూఢనమ్మకాలు మానవులను భయాందోళనలకు గురిచేస్తాయి. కొన్ని నమ్మకాలు పాటించడం వలన 'భ్రాంతి' తొలగిపోయి మానసిక శాంతి విశ్వాసం కల్గిస్తాయి. ఇటువంటి నమ్మకాలు వ్యక్తి యొక్క మానసిక స్థితిని బట్టి ఉండవచ్చును. కొన్ని నమ్మకాలలో సైన్సు కూడా దాగి ఉంటుంది.

"మానవాతీత శక్తులకు సంబంధించినవి మానవజీవితానికి సంబంధించినవి, పశుపక్ష్యాదులకు సంబంధించినవి. ప్రకృతిలోని ఇతర వస్తువులకు సంబంధించినవి, కుటుంబానికి సంబంధించినవి. వైద్యానికి పౌరాణిక మూలం గల నమ్మకాలు పరిశీలించదగినవి[27] పేర్కొన్నారు.

మాల దాసర్లు కూడ ఇటువంటి నమ్మకాలకు సంబంధించిన ఆచారాలను పాటిస్తారు.

**నమ్మకాలు :**

తలస్నానం చేసి ప్రయాణం చేయకూడదు.
సాయంత్రం వేళల్లో పిల్లలను పైకి ఎగరవేయకూడదు.
తలకు స్నానం చేసి నిద్ర పోకూడదు.
జ్వరం వస్తే లంకణం ఉండాలి.
పడుకున్నప్పుడు దాటి వెళ్ళకూడదు.
దీపం ఆరిపోతే భోజనం చేయకూడదు.
రాత్రి పప్పు వంటచేయరు.
రాత్రి అయితే పొరుగు ఇంటికి సూది ఇవ్వరు [28]

రాత్రి అయితే పసుపు ఇవ్వరు
రాత్రి అయితే ఉప్పు ఇవ్వరు
మంగళవారం రోజున కోళ్ళు అమ్మరు
శుక్రవారం రోజున అప్పు ఇవ్వరు
మంగళ / శుక్రవారం మరణవార్తలు చెప్పరు
శని, బుధవారం మంచం నేయరు.
మంగళ / శుక్రవారం జుట్టు తీయించరు [29]

ఆదివారం పుట్టింటికి వెళ్ళరు.
ఆడవాళ్ళు జుట్టు వీరబోసి నీళ్ళు తీసుకెళ్ళకూడదు
ఆడవాళ్ళు నల్లచీర, రాత్రులు ధరించకూడదు
వాకిట్లోంచి నీళ్ళు ధారగా పక్కింటికి తీసుకెళ్లరాదు

---

*27 ఆర్వీస్ సుందరం : పుట : 263*

*28 గంటా అనసూయ 70; ఇసుకపూడి అంబాజీపేట మండలం తూ.గో. జిల్లా*

*29 పమ్మి రంగదాసు 80, ఇసుకపూడి అంబాజీపేట మండలం తూ.గో. జిల్లా*

చాతిపైన రొమాలు లేని వ్యక్తి వెళ్ళకిలా పడుకోకూడదు
రాత్రులు ఇంట్లో చెప్పకుండా బయటికి పోకూడదు
చీకట్లో ప్రయాణం చేసినప్పుడు వెనుకతిరిగి చూడరాదు[30]

విభూది యిచ్చే దాసరులు చాప అన్నం తినరు
సమర్త అన్నం విభూది ఇచ్చే దాసరులు తినరు
బొట్టు పెట్టుకోకుండా వీధి గుమ్మంలోకి పోకూడదు[31]

ఊళ్ళోకి దేవతలు వస్తే ఆడపడుచులు అత్తవారింటికి వెళ్ళకూడదు
ఎర్ర/నల్ల చీర, నల్లగాజులు వేసుకుని చీకటి రాత్రులు ప్రయాణం చేయరాదు
పుల్లలు/కట్టెల మోపు ఎదురొస్తే ప్రయాణం చేయరాదు[32]

గుణపం, పార వస్తువులు ఎదురొస్తే వెళ్ళకూడదు
నూనె ఎదురు తీసుకొస్తే ఎదురు ప్రయాణం చేయరు
అడ్డ వేసిన రోకలితో పైనుంచి దాటరు
పండుగ రోజులలో ఆకులో భోజనం చేయాలి[33]

తుమ్మితే పని ప్రారంభించరు
మంచంపై భోజనం చేయరాదు
వంట చేసిన తరువాత పొయ్యి అర్పివేయాలి
పురుషులు తడి బట్టలతో తిరగకూడదు[34]

తెలియనివారింట్లో భోజనం చేయకూడదు
అందరూ నిద్రిస్తుండగా మేల్కొని ఉండరాదు
పగలు నిద్రపోకూడదు
బయటపడి ఉన్న నిమ్మకాయలను త్రొక్క కూడదు
సంవత్సరానికి ఒకసారైన భిక్షాటనం చేయాలి[35]

---

*30 వీధి రామేకేశవదాసు 57; ఉప్పులూరు; వీధి ఉదయవర్లు 80సం॥, ఉప్పులూరు*

*31 వీధి కేశవస్వామి 79సం॥ ఉప్పులూరు*

*32 తోట వాణి 58 సం॥ తూ.గో. జిల్లా*

*33. వీధి రామానుజ దాసు 75 సం॥ ఉప్పులూరు*

*34 గంటా సూర్యనారాయణ 60సం॥ తుని*

ప్రతిరోజు వంటచేసుకున్న పదార్థాలు భగవంతునికి నైవేద్యం పెట్టాలి

ధనుర్మాసంలో దీక్ష తప్పనిసరిగా ఆచరించాలి[36]

ధనుర్మాసం (లేదా) సంక్రాంతి నెల అంటారు. సంక్రాంతి నెలలో భిక్షాటనం ఆచరించాలి

ధనుర్మాసంలో తప్పక విష్ణు సంకీర్తన చేయాలి[37]

### 4.15 పండుగలు

పండుగలు ఎప్పుడు పుట్టాయి ? ఎలా ప్రారంభమైయ్యాయి. అనే ప్రశ్నలకు జవాబులు వెతకడం కష్టతరమే. పండగలకు మూలం ప్రాచీన కాలానికి సంబంధించి మత, కర్మ ఆచారాలు అయి ఉండవచ్చును.

సంప్రదాయాలు లేకుండా ప్రయోగాలు లేవు ఆదిలో లేనివి అంత్యంలో లేదు. తరతరాలుగా జనసమూహంలో నిలిచి ఉన్న నమ్మకాలు, సంప్రదాయాలు క్రియారూపాన్ని దాల్చి పండుగలేర్పడ్డాయి. మొదట ప్రకృత్యారాధనగా ప్రారంభమై, వ్యవసాయ సంస్కృతికాలంలో స్పష్టరూపాన్ని పొంది తర్వాతి కాలంలో ఇంకా క్లిష్ట స్వరూపం సంపాదించి చివర ప్రాచీన ఆచారాల సూచ్యగుణాన్ని మాత్రం కలిగి ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలిగించేవిగా పండుగలు రూపొందాయి.

"సాంఘిక సంక్షేమం కోసం విశేష సందర్భాలలో జానపద విశేషాలు సంప్రదాయాల కలబోతగా ఆచరించే సంక్లిష్టమైన అంశమే పండుగ".[38]

పండుగలు అనేవి వ్యక్తి సంబంధించినవి కావు, సాంఘిక సంక్షేమం కోసమే జరుపుకునేవి పండుగలు వ్యక్తిగత కుటుంబాలలో జరుపుకున్న సామూహికంగా అందరు జరుపుకునేవి పండుగలు. సమాజంలో వివిధ మతాలవారు, కులాలవారు ఉంటారు. ఆయా మతాల వారు అందరూ పండుగలకు హాజరౌతారు. పిల్లలు బంధువులు, కొత్త కోడళ్ళు, అల్లుళ్ళు మొదలైనవారంతా పండుగ రోజున కలుసుకుని ఒకరినొకరు పలుకరించుకుని ఒకరినొకరు ఆనందాన్ని పంచుకునే సందర్భం పండుగలు మనిషి సంతోషానికి వేదికలు.

జాతరలు, మహాత్ముల జన్మదినాలు, విశిష్టమైన దినాలు, తద్దినాలు, పండుగలు మొదలైనవాటిల్లో పాల్గొంటారు. సాహసంతో అసువులుబాసిన అమరవీరులు, ఇలవేల్పులు, గ్రామదేవతలు, మహనీయుల సంస్మరణలు, మొదలైన కూడా పండుగలు రూపొందించనవి. మాలదాసరులు సామూహికంగా కొన్ని పండగలు జరుపుకుంటారు.

దాసరులు ప్రధానంగా కొన్ని పండుగలను మాత్రమే జరుపుకుంటారు. చాంద్రమానాన్ని ఆధారంగా చేసుకొనే, జరుపుకునే మొదటి పండుగ **ఉగాది.** అచ్చమైన తెలుగు పండుగలకు ఆచరించే ఆచార సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయి. ఆంధ్రదేశంలో అందరూ ఉగాది జరుపుకున్న మాలదాసరులలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి.

---

*35 ఉర్ల వెంకటరత్నం 75 సం॥ రాజమండ్రి*

*36 గెద్దం చంద్రమౌళిదాసు 61 సం॥*

*37 నమ్మకాలు తూ.గో. జిల్లా ; ప.గో. జిల్లా దాసర్ల కుటుంబాల నుండి సేకరణ*

*38 జానపద విజ్ఞానం 204 పుట:296*

ఉగాది పండుగ రాకముందు దాసరులు పంచాంగం ముందస్తుగా కొని పెట్టుకుంటారు. దాసర్లు పంచాంగ శ్రవణం చేయడం తాత ముత్తాతల నాటి నుండి వస్తున్న సంప్రదాయం. (శూద్రులకు) మాలలకు బ్రాహ్మణులుగా వ్యవహరిస్తారు. మాలదాసరులు (నిత్య వైష్ణవులు) కనుక కొత్త సంవత్సరంలో వివాహాది శు భకార్యక్రమాలకు ముహూర్తం పెట్టడం మాలదాసరుల విధి. వైష్ణవ బ్రాహ్మణులుగా మాలలు వీరిని చాలా గౌరవిస్తారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాటి (ఉగాది)తో చాంద్రమానాన్ని అనుసరించే తెలుగువారికి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది.

దాసరులు ఉదయాన్నే తిరునామం ధరించి తెల్లటి వస్త్రాలు ధరించి తలపాగ చుట్టి జోలు పట్టుకుని పంచాంగం సంకన పెట్టుకుని ఊరుబయటకు బయలుదేరుతాడు. కొన్ని గ్రామాలలో పంచాంగ శ్రవణం చేస్తారు. లేదా ఇంటింట తిరిగి  ఇంట్లో అందరికి పేరు నక్షత్రాన్ని బట్టి లేదా పుట్టిన గడియను బట్టి జ్యోతిష్యం చూస్తారు. అడిగితే ఇతర విషయాలు కూడా చెబుతాడు. వారి సంతోషం కొలది కానుకలు లేదా బియ్యం ఇస్తారు. బయట ఇంటి దగ్గర భోజనం / తినుబండారాలు ముట్టరు. భోజనం పెట్టదల్చి ఉంటే కాయకూరలు బియ్యం ఇస్తే యింటికి తెచ్చుకుని వంట చేసుకుంటారు. దీన్ని (స్వయం పాకం) అంటారు. ఉగాది రోజున సాయంత్రం దాసరుల కుటుంబాలంతా ఒక చోటికి చేరుకుని పంచాంగం శ్రవణం అయిన తరువాత రాత్రి తాంబూర పాటలు, గేయగాధలు, హాస్య కథలు, మొదలైన కార్యక్రమాలలో రాత్రంతా చలాకిగా మగవాళు ళ ఆడవేషం వేసుకుని నటిస్తారు. అందరిని ఆనందపరుస్తారు.

**శ్రీరామ నవమి :** చైత్ర శుద్ధ నవమినాడు జన్మించిన శ్రీరాముణ్ణి భక్తి శ్రద్ధలతో జన్మదినవేడుకలను పండుగలాగా జరుపుకుంటారు. దాసరులు కూడా శ్రీరామనవమి రామభక్తితో జరుపుకుంటారు. కోస్తా ప్రాంతంలో మాలపల్లిలో రామాలయలుంటాయి. రాయలసీమ / తెలంగాణ ప్రాంతాలలో చెన్నకేశవస్వామి దేవాలయాలు మాలపల్లిలో ఎక్కువగా ఉంటాయి. ఉభయగోదావరి జిల్లాల్లో మాలపల్లిలో ఉండే రామాలయాలలో ఆరాధన మరియు పూజా కార్యక్రమాలు మాల దాసరులే నిర్వహిస్తారు. శ్రీరామనవమి రోజున శ్రీరామ కళ్యాణం జరుపుతారు. ఉదయాన్నే మాలపల్లిలోని వారందరు భక్తి శ్రద్ధలతో పండ్లు ఫలాలు తీసుకుని హారతి పళ్ళెంతో గుడికి వస్తారు. గుళ్ళో భజనలు, సంకీర్తనలు పాడుతూ ఉంటారు. ఎండలు ఎక్కువగా ఉంటాయి, పానకాలు ఇస్తారు. యాలికలపొడి, మిరయాలపొడి, శొంఠిపోడి, బెల్లంలో వేసి బాగా కుమ్మి పానకం చేస్తారు. దీనినే పానకం నీళ్ళు అంటారు.

దాసరులు వచ్చిన పెద్దలకు, పిల్లలకు నామం పెట్టి పానకం పోస్తారు. పానకం కోసం పిల్లలు పోటి పడతారు. దాసరులకు ఇసునకర్రలు కట్టే ఆచారం ఉంది. కాబట్టి ఆ రోజునుండే ప్రారంభిస్తారు. ఊర్లో పెద్దలకు ఇసునకర్రలు ఇస్తారు. సాయంత్రం సీతారాముణ్ణి మాలపల్లిలో (మాత్రమే) ఊరేగిస్తారు. సాయంత్రం గుడికదగ్గర దాసరులు తాంబూర కథలు, పౌరాణిక బుర్రకథలు, నాటకాలు వేస్తారు. మగవాళ్ళు ఆడవేషాలు కూడా వేస్తారు.[39]

దాసరులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. సాయంత్రం సంకీర్తనలు, భజనలు చేస్తారు. ఈ సంస్కృతి ఉప్పుటూరులో సజీవంగా ఉంది. ఉభయగోదావరి జిల్లాలో పూర్వం పెద్దలు నిర్మించిన

*39 ముఖాముఖి : దాసోహం జనార్థనదాసు, వయస్సు : 75, ప.గో. ఖండవల్లి*

రామాలయాలు శిథిలమైపోయి మరికొన్ని శిథిలావస్థలో కొన్ని ఉన్నాయి. మాలపల్లిలో మరల వీటిని నిర్మించడం లేదు. దీనికి ప్రధాన కారణం దళితులు క్రైస్తవ మత స్వీకరించడం వలన మాలపల్లిలో నూతన చర్చిలు వెలిశాయి.

**వినాయక చవితి :** దాసరులు వినాయక చవితి పండుగను భాద్రపద శుక్ల చతుర్థినాడు అందరివలె జరుపుకుంటారు. ఈ పండుగను గణపతి నవరాత్రులుగా జరుపుతారు. చవితిరోజున దాసరులు మట్టితో బొమ్మను చేసి పూలు, ఆకులు, పండ్లు, వెలగపళ్ళు, మారెడు నేరేడు, మామిడి పత్రులతో పాలవెళ్ళి అలంకరించి ఈశాన్య భాగాన కట్టి దానికి క్రింద మట్టి బొమ్మను ప్రతిష్టించి విఘ్నములు రాకుండా వినాయకుణ్ణి ప్రార్థించి కొన్ని పాటలు పాడి వరిపిండి బెల్లంతో సలివిడి చేసి అందరికి పంచుతారు. కొందరు ఇంట్లో మూడు రాత్రులు ఉంచి మూడవ రోజున నీళ్ళలో కలిపేస్తారు. ఆ మూడు రోజులు 'గణపతి' పాటలు, భజనలు, కోలాటం చేస్తారు. మాలపల్లెలో అందరు కలసి చేసుకుంటారు.

దాసరులు ఏ శుభకార్యములు ప్రారంభించి విఘ్నేశ్వర శుభ సంకల్పంతో ప్రారంభిస్తారు. కొత్తగా బడికి వెళ్ళే పిల్లల పుస్తకాలకు పసుపు రాసి దాసరయ్యలు దీవించి పంపిస్తారు.

దాసరులు ప్రార్థనా గీతం :

1. శరణు శరణు

శరణు శరణు

విఘ్నేశ్వరా ! శరణు కుణ చూడాలి
రామా... శరణు శరణు విఘ్నేశ్వరా !
శరణు కరుణ చూడాలి.
శరణు చేసేదమయ్యా చెయ్యెత్తి మొక్కెద !

**దసరా :** ఆశ్వయుజమాసంలో పాడ్యమి నుంచి నవమి వరకు నవరాత్రులను పదవరోజు విజయదశమిని ఆంధ్రులందరు జరుపుకుంటారు. దశరా పండుగను దాసర్లు కూడా జరుపుకుంటారు. దుర్గాష్టమి, మహానవమి, విజయదశమిని ఆచరిస్తారు. పెద్దలు ధరించిన ఆయుధాలు పూజచేస్తారు. ఇంట్లో తాళ పత్రాలు కూడా పూజలు నిర్వహిస్తారు. విజయదశమి రోజున పనులు ప్రారంభిస్తే విజయం చేకూరుతుందని విశ్వాసం హోళి పండుగ దాసరులు జరుపుకోరు.

**దీపావళి :** దాసరులు దీపావళి పండుగను జరుపుకుంటారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశిని నరక చతుర్ధశి అమవాస్య దీపావళి అంటారు. దీపాలను వరుసగా వెలిగిస్తారు. టాపాకాయలను, కాకరపువొత్తులను కాలుస్తారు.

**దాసరుల్లో నోములు – వ్రతాలు :** దాసరుల్లో నోములు వ్రతాలు చేయడం ఎక్కువగా కన్పించవు. వ్రతాలు స్త్రీలు చేస్తుంటారు. 'వ్రతం' అంటే దీక్ష అనే అర్థంలో వాడబడుతుంది. కుటుంబక్షేమం కోసం కర్మ ప్రధానంగా ఆచరించేది వ్రతం చేస్తే కీడు పోతుందని మనస్సుకు శాంతి కలుగుతుందని అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పుణ్యం ప్రాప్తిస్తుందని విశ్వాసం. వరలక్ష్మీ, మంగళగౌరీ వ్రతం దాసరులు ఆచరిస్తారు.

శ్రావణమాసమంతా స్త్రీలమాసం అంటారు. ప్రతి ఇల్లు కళకళలాడుతుంది. శ్రావణ సోమ, మంగళ, శుక్ర, శనివారములు స్త్రీలకు సుఖశాంతులు లభిస్తాయని వీరి విశ్వాసం.

ఆయా కుటుంబాలలో మహిళలను మాత్రమే పిలిచి బొట్టు పెట్టి పాటలు పాడి వ్రతం ఆచరిస్తారు.

## 4.16 కులం కట్టుబాట్లు

మాలపల్లెలో మాలలు మాలదాసర్లు కలిసే జీవిస్తారు కానీ ఈ రెండు కులాలవారు భిన్నమైన సంప్రదాయాలను కలిగి ఉంటారు. మాలదాసరులు, వైష్ణవ మతాచారం ప్రకారం జీవనం సాగిస్తారు. దాసర్ల కుటుంబంలో కులపెద్ద దాసరయ్య ఉంటాడు. అతడిని దాసరయ్యగా గౌరవిస్తారు. గ్రామంలో జరిగిన సమస్యలు పరిష్కరించడంలో కీలకమైన పాత్ర వహిస్తాడు.

దాసరుల వివాహ సంబంధాలకు ఇరువైపుల బంధువులకు దాసరయ్యలు సంధాన కర్తలుగా ఉంటారు. ఇతనిని గ్రామంలో అందరు పెద్దగా ఎన్నుకుంటారు. అతని మాట జవదాటరు. దాసరులు గ్రామంలో ఇతరులతో అక్రమ సంబంధాలు పెట్టుకున్నా, ఇతర కులాలకు చెందిన అమ్మాయి, అబ్బాయిలను వివాహం చేసుకున్నా గ్రామం నుండి ఆ కుటుంబాన్ని వేలివేసే సంప్రదాయం దాసరులలో ఉంది. నేడు కాలక్రమంగా ఆ పద్ధతి అంతరించిపోయింది. దాసర్లు గ్రామంలో దొంగతనం చేసినా, వ్యభిచారం చేసినా గ్రామంనుండి వేలివేస్తారు. తప్పును అంగీరించి పెద్దల సమక్షంలో జూరుమాన కట్టితే సంఘంలో కలుపుకుంటారు. భవిష్యత్తులో తప్పు జరగకుండా జాగ్రత్తపడమని దాసరయ్య సలహా యిస్తాడు. దాసరుల కుటుంబంలో వివాహం జరిగితే తప్పనిసరిగా కుల పంక్తి భోజనాలు పెట్టవలసిందే. దాసరులలో పేదవాళ్ళు ఉంటే వాళ్ళకు వెసులుబాటు కల్పిస్తారు. దాసరయ్య తెలియకుండా ఆ కుటుంబంలో వివాహం జరిగినా, గ్రామ పంక్తి భోజనాలు పెట్టకపోయినా ఆ కుటుంబాన్ని గ్రామం నుండి బహిష్కరిస్తారు. దాసర్ల పెళ్లి విందు మాంసాహారం పెళ్ళికి తప్పనిసరిగా పంది మాంసం కూర ఉంటుంది. (1930) నేటికి గ్రామ పంక్తికి కోడిమాంసం 50-100 కేజీలు యివ్వవలసిందే. ఈ ఆచారం నేటికి కొన్ని గ్రామాలలో అమలులో ఉంది. దాసర్ల మాలపల్లెలో ఉన్న పెద్దమాలను గౌరవిస్తారు. అదే విధంగా మాలపల్లెలో మాలలచేత దాసర్ల అర్చక స్వాములుగా గౌరవించబడతారు. ధనుర్మాసంలో కొన్ని గ్రామాలలో దాసర్లు మత్స్యమాంసాలు ముట్టరు. మాలపల్లిలో మాలల కుటుంబాలతో కలిసిమేలసి ఉంటారు. కనుక మాలదాసరులు సమస్యలు వచ్చినా పరిష్కరించేది మాలలే. పెద్దమాలతో పాటు ఆరుగురు కమీటి ఉంటుంది. వారంతా చర్చించుకుని పెద్దమాల నిర్ణయం తీసుకుని జూరుమాన విధిస్తారు. పెద్దమాల తీర్పుకు తిరుగులేదు. 1920-30 ప్రాంతంలో తప్పుచేసినవాళ్ళకు తప్పును బట్టి శిక్షలు అమలు చేసేవారిని క్రీ.శే. కొంకే సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు. దాసరయ్య! పెద్దమాల తీర్పు ఇస్తే సర్వాది / సలాది అమలుపరిచేవాడు. ఈ విధానం నేడు మరుగున పడిపోయింది. దానికి అనేక సాంఘిక కారణాలు పేర్కొనవచ్చును.

వ్యభిచారం - దొంగతనం చేసిన ఆడ- మగవారికి తేడా లేకుండా శిక్షలు అమలు జరిగేవి.

1. ఆడవాళ్ళు అయితే తిరగలి నెత్తిన పెట్టుకుని గుడిబయట 'కచ్చపోసి' నేలపైన దేక్కుంటూ 6 గజాలు వెళ్ళాలి.

2. గాజులు చప్పుడు కాకుండా చేతులు నేలకి అన్చి నేలకి ముక్కును మూడుసార్లు రాయడం.

3. మగవాళ్ళు అయితే పంచెబిగించి తిరగాలి (లేదా) రాతి/రోళ్ళు నెత్తినపెట్టుకుని 6 గజాలు దెక్కుంటూ వెళ్ళాలి.

4. తప్పును బట్టి జూరుమానా విధిస్తారు. పెద్దల సమక్షంలో తప్పుకు క్షేమాపనలు అడిగితే వెసులుబాటుతో జూరుమానా స్వల్పంగా విధించే పద్ధతి ఉంది.

5. తడి బట్టలతో గుడిలో దీపం ఆర్పడం, పిల్లలతో ప్రమాణం వంటివి అంతిమ శిక్షలుగా వేసే ఆచారం ఉండేది.

దొంగతనం చేసినట్లు ఒక వ్యక్తిని అనుమానించునట్లయితే ఆ వ్యక్తి దొంగతనం చేయలేదు (నేరం చేయలేదు) అని చెప్పినా ఎక్కువ మంది దొంగతనం చేసే ఉంటాడు అని అనుమానించినప్పుడు అతడికి అంతిమ పరీక్ష స్నానం చేసి తడి బట్టలతో 'గుడి'లో దీపం ఆర్పుతావా? అని ప్రశ్నించినప్పుడు నిజం ఒప్పుకుంటే సరే! నిజంగా తప్పుచేస్తే అతడు గుడిలో దీపం ఆర్పడానికి ప్రయత్నించడు. ఈ శిక్షతో నిజానిజాలు బయటపడతాయి. పిల్లలతో ప్రమాణం చేయమనడం కూడా అంతిమ పరీక్షగా ఉంటుంది. ఈ విధమైన తీర్పులు మాలలు మాలదాసర్లు కూడా ఉభయగోదావరి జిల్లాలో 1920–30 నాడు ఉన్నట్లు కొంకే సూర్యానారాయణమూర్తి ద్వారా తెలుస్తోంది.

గ్రామంలో యువత చదువుకోవడంతో పూర్వపు తన కట్టుబాట్లను అడ్డగించి ఎదుటవ్యక్తికి స్వేచ్ఛకు భంగం కలుగకుండా సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. గ్రామంలో పరిష్కరణకాకపోతే న్యాస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు.[40]

## 4.17 దాసరి స్త్రీలు

దాసరి స్త్రీలు సామాన్యంగా కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తారు. మగవాళ్ళు ఊరు ఊరూ తిరుగుతూ భిక్షాటానం చేస్తారు. ధనుర్మాసంలో హరిదాసులుగా తిరుగుతారు. విభిన్న పరస్పర చర్యలు సమాజంలో ఉన్న సభ్యులు మధ్య ఎల్లప్పుడూ జరుగుతూ ఉంటాయి అనడానికి మాల, మాలదాసరి కులాల మధ్య గోచరిస్తాయి. తద్వారా పరస్పర ఆశ్రయులై ఉండటమే కాకుండా ఒకరినొకరు సహకారభావంతో ఉంటారు. వీళ్ళు సమాజంలో విభిన్న పరస్పర చర్యల వల్ల సాంఘిక సంబంధాలు వివిధ రూపాల్లో కన్పిస్తుంటాయి. మత సాంస్కృతిక కార్యకలాపాలలోనూ సాంఘిక సంబంధాలు అనేక రకాలుగా ముడిపడి ఉంటాయి.

దాసరి స్త్రీలు సామాన్యంగా వారి సంప్రదాయ పద్ధతలును పాటిస్తూ ఉంటారు. మాలలకు ఆశ్రయ కులంగా ఉన్న మాలదాసరులు మాలల వివాహాది శుభాకార్యములకు పౌరోహిత్యం వహిస్తారు. దాసరి మహిళలు కూడా రజస్వల. పెళ్ళి మొదలైన ఆచార సాంప్రదాయిక సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

---

*40 ఉభయ గోదావరి జిల్లాల దాసరి పెద్దల నుండి సేకరించిన సమాచారం ఉర్ల వెంకటరత్నం 75 సం॥; బెలపు నర్సయ్య 70 సం॥; శెట్టిభక్తుల రజితయ్య; గెడ్డం చంద్రమౌళి 61 సం॥*

వైష్ణవ సంప్రదాయం ప్రకారం దాసరి స్త్రీలు శంఖ చక్రాలు ముద్రించుకుని వైష్ణవ ఆచారాన్ని పాటిస్తారు. దేవునికి నైవేద్యం పెట్టాలన్నా ఇంట్లో వంట చేయాలన్న ఈ సాంప్రదాయికులే బాధ్యత తీసుకుంటారు. దాసరి పురుషులు భిక్షాటనం చేయడం, హరిదాసులుగా తిరగడం, పంచాంగం/ జ్యోతిష్యం మొదలైన వృత్తులు చేస్తుంటారు. వారు తెచ్చిన ఆదాయంతో దాసరి స్త్రీలు సంసారం నడుపుతారు.

ఉప్పుటూరు చెన్నకేశవస్వామి దేవాలయంలో స్త్రీలు పూలమాలలు కడతారు. దాసరి పురుషులు స్వామి వారిని అలంకరిస్తారు. స్వామివారికి చెల్లించు చెక్కర పొంగలి / కట్టు పొంగలి మొదలైనవి దాసరి స్త్రీలు చేస్తారు. ప్రతీరోజు శనివారం ఆధ్యాత్మిక రామాయణం, మహాభారత ఘట్టాలను ద్విపద రూపంలో పాడతారు. దాసరి స్త్రీలంతా కలసి తాళ భోజనం చేస్తారు. ఈ దేవాలయంలో నెలకు ఒక కుటుంబం చొప్పున అర్చకత్వం నిర్వహిస్తారు. ఆ సందర్భంలో దాసరి స్త్రీలు దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుతారు. ఇటువంటి సంస్కృతి ఉప్పుటూరులో మాత్రమే చూడవచ్చును.

నేడు ఈ సంస్కృతులు దెబ్బతినడంతో జీవనాధారం కోల్పోయారు. దానితో వేరొక మార్గంలేక కూలీ నాలీకి పోయి జీవనం సాగిస్తున్నారు. కొన్ని సందర్భాలలో దాసరి స్త్రీలు ధాన్యపురాసులు దగ్గరికి, పంట కళ్ళాల దగ్గరకి భిక్షాటనం కోసం భర్తతో పాటుగా వెళ్తారు. చేతి పనులు చేయడంలో దాసరి స్త్రీలదే పై చేయి. చిన్న పిల్లలకు తాటి ఆకులతో పిట్టలు, గిల్లిగిచ్చికాయలు, చిన్న చిన్న పెట్టెలు, పార్యలు, మొదలైన వాటిని తయారు చేస్తారు. వేసవికాలం వస్తే తాటాకులతో ఇసునకర్రలు తయారు చేస్తారు. ఉభయగోదావరి జిల్లాలలో మాత్రమే దాసరులు ఇసున కర్రలు తాయరు చేయడం కన్పిస్తుంది. మగవాళ్ళు తాటాకులు తెస్తే మహిళలు యింటి వద్దనే ఉండి రంగు రంగు ఇసునకర్రలు తయారు చేస్తారు.

దాసరి స్త్రీలు శ్రావ్యంగా పాడతారు ప్రధానంగా మంగళహారతి పాటలు లాలీపాటలు, పెళ్ళిపాటలు, నలుగు పాటలు, కథా గేయాలు పాడతారు. వేడుక పాటలు, శోభనపు పాటలు పాడతారు. ముఖ్యంగా మాలల ఇళ్ళలో జరిగిన రజస్వల, పెళ్ళి, బాలింత, చూలింత మొదలైన కార్యక్రమాలలో పాల్గొని మాలలకు సహకారులుగా ఉంటారు మంగళహారతి పాటలు (లేదా) శోభనపు పాటలు పాడిన తరువాత పెళ్ళి వాళ్ళు ఇచ్చే గౌరవ తాంబూలాలు తీసుకుని వెళ్తారు.

### 4.18 మాలలు - మాలదాసరుల సత్సంబంధాలు

మాలల చారిత్రక నేపథ్యం తెలుసుకోవడానికి పల్నాటి వీరచరిత్ర ఆలంబనగా నిలుస్తోంది. పల్నాటి ప్రాంతంలో వీరోత్సవాలు మాలలే నిర్వహిస్తారు. మాల అనుబంధ ఆశ్రయ కులాల వారు మరియు వారి ఉపశాఖలు సంప్రదాయబద్ధంగా పల్నాటి వీరోత్సవాలు కార్తీక మాసంలో నిర్వహిస్తారు. బ్రహ్మనాయుడి సామ్రాజ్యంలో మాల కన్నమనీడు బ్రహ్మనాయుడి పుత్రుడుగా భావించబడి మన్నన పొందాడు.

దక్షిణ భారతదేశంలో బ్రహ్మణేతరులైన కొందరు ఆళ్వారులవలె ఇతడు పూజనీయుడుగా ఉన్నాడని బ్రహ్మనాయుడు కొలువులో సర్వసైన్యాధ్యక్షుడుగా నియమించబడ్డాడు. పల్నాటి యుద్ధం 1173-1182 సం॥ మధ్య కాలంలో జరిగిందని పండిత ఉమాకాన్తంత విద్యా శేఖరులు పల్నాటి వీర చరిత్ర పీఠికలో స్పష్టం చేశారు.

పల్నాటి యుద్ధ క్షేత్రంలో మరణించిన వీరులను స్మరించుకుంటూ వీరోత్సవాలు నిర్వహిస్తారు. "కార్యంపూడి" వీరుల గుడి'లో నెలకున్న వీర విద్యావంతుల ఆచార ధర్మపీఠం నేటికి సజీవ సాక్ష్యం. ఈ చారిత్రక ఆధారాలను బట్టి మాలదాని అనుబంధ ఆశ్రయకులాలన్ని ఒకే "కుదుట్ట"కు చెందినవి భావించుట ఆక్షేపనలేదు.

బ్రహ్మనాయుడు కాలంలో మాలలో కొన్ని ఉపకులలు ఏర్పడి పల్నాటి వీరచరిత్ర పీఠిక ద్వారా తెలుస్తోంది. అలా ఏర్పడిన కులం 'దాసరి' వైష్ణవ సంప్రదాయం కొనసాగించడం వలన మాల బ్రాహ్మణుడుగా కొనసాగించడం ప్రారంభించారు. మాల దాసరులు మాలలకు బ్రాహ్మణులుగా వ్యవహరించినంత మాత్రాన బ్రాహ్మణులుగా ఎవరు గుర్తించలేదు. అది సామాజిక దౌర్భాగ్యాముగా భావించాలి. దానికి అనేక కారణాలున్నాయి. మాలల వివాహాది శుభకార్యాలు చేయడంతో మాలల్లో బ్రాహ్మణులను వలె గుర్తింపు లభించడంతో వీరి మధ్య వివాహ సంబంధాలు తెగిపోయి ఉండవచ్చు. సాంఘిక కట్టుబాట్లు మధ్య రెండు కులాలుగా విభజించబడ్డాయి.

మాల– మాలదాసరి – మాలదాసు – కులాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. మాలపల్లెలోనే అల్ప సంఖ్యాకులుగా ఉంటారు. పూర్వం మాలదాసరులదే పై చేయిగా ఉండేదని చూసి రామదాసు పేర్కొన్నారు. మాల – మాలదాసరుల మధ్య వివాహా సంబంధాలు లేదు మాలదాసర్లు సన్నిహితంగానే ఉంటారు దాసరులు వివాహం చేసుకోవాలంటే వారి సమీప అనుబంధ కులం మాలవారే అర్హులు. అయితే దానికి ముహం భావంతో దాసరులు ఇష్టపడక తమకంటే ఉన్నత కులాలలతో వివాహ సంబంధాలు పెట్టుకుంటున్నారు.

మాలదాసరులుగా చెప్పుకోవడానికి ఇష్టపడని దాసరులు దాసు, దాసరి, నిత్యవైష్ణవ, శ్రీవైష్ణవ, మిధలయ్యలుగా పిలుచుకోవాలని కుల సంఘాలలో తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. కొందరు శ్రీ వైష్ణవ బ్రాహ్మణులవలె భ్రమించి అహం ప్రదర్శించినవారు మాలదాసర్లులో లేకపోలేదు.

బ్రాహ్మణీకరణను అనుసరిస్తూ అంటరాని కులాల్లో బ్రాహ్మణులవలె సంస్కృత ఆధిపత్యంతో దాసర్లు వ్యవహరిస్తున్నారని మిగతా దళిత వర్గాల వారు ఆరోపించడం కన్పిస్తోంది. గ్రామీణ ప్రాంతపు దాసరుల్లో ఇటువంటి భావనలేదు. చాలా పెద్దరికంతో తమ కుల వృత్తిని నమ్ముకుని జీవనోపాధి సాగిస్తున్నారు.

మాల–మాలదాసర్లు సంప్రదాయంలో భిన్నతత్త్వం ఉంటుంది. మాల–మాలదాసరులు సోదరులే. మాలలు మత సంస్కరణలలో భాగంగా వైష్ణవ సంప్రదాయంలో వచ్చిన రామానుజ సిద్ధాంతాన్ని అవలంబించారు. మాలలు మలబారి తీరం నుండి వచ్చినట్లు సిద్ధాంతీకరించారు. అందుకే వైష్ణవ సంప్రదాయం వీరికి జన్మతః లభించింది.[41]

### 4.19 సంస్కృతీకర- దాసరులు

మత సంస్కరణలో భాగంగా రామానుజాచార్యులు వైష్ణవ మతాన్ని దళితులకు ప్రబోధించడంతో మాలదాసరులు వైష్ణవ సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించారు. మాలపల్లెలో చెన్నకేశస్వామి

*41 ముఖాముఖి : కారెం జనార్ధనరావు 58 ఏలూరు; దాసోహం నాగభూషణం 75 సం॥ ప.గో. జిల్లా. గెడ్డం చంద్రమౌళి దాసు 61 సం॥*

రామాలయాలలో అర్చకులుగా కొనసాగారు. దాసరులు కొన్ని మఠాలు ఏర్పరుచుకుని వైష్ణవ మత ప్రచారం చేపట్టారు. మాలలోనే ఒక ఉపకులంగా ఉన్న మాలదాసరులు మాల దాసరులకు ఒక్కసారిగా సంక్రమించిన వైష్ణవ సంప్రదాయం కాదు సంఘంలో అనేక మార్పులుతో కూడిన సాంఘిక వ్యవస్థలో వచ్చిన సామాజిక చైతన్యం వైష్ణవ సంప్రదాయం. మాల, మాలదాసర్లు పైన తమిళ సంప్రదాయం లేకపోలేదు. వైష్ణవ ప్రభావంలో దాసర్లు తమ జీవన విధానం పూర్తిగా మార్చుకున్నారు.

వైష్ణవ ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ మౌఖి లిఖిత సాహిత్యాన్ని సృష్టించుకున్నారు. బ్రాహ్మణులతో పోటీపడి పౌరోహిత్య వృత్తిని తీర్చిదిద్దుకున్నారు. వాస్తు, జ్యోతిష్యం, ప్రశ్న, పంచాంగం, వివాహాది శుభకార్యక్రమాలకు సంబంధించిన శాస్త్ర విషయాలను నేర్చుకుని బ్రహ్మణ తరహాలో సంస్కృతీకరణ చెందారు. తొలితరం అంటరాని దళితులలో తొలిదశలో విద్యను అభ్యసించింది మాలదాసరులే. వైష్ణవ సంప్రదాయకులుగా ఆచార్యులు, దాసులు నిత్యవైష్ణవులుగా సంఘంలో బహిరంగంగా తిరిగే అవకాశం తొలుత వీరికే లభించింది. స్వాతంత్ర్యోద్యమానికి ముందు సంఘంలో వెసులుబాటు మాలదాసులకు లభించింది. మాల బ్రహ్మణులుగా సంఘంలో గుర్తించడంతో వీరికి మాలపల్లెను బయట శూద్రులలోను సంఘంలోను ఆదరణ మొదలైయింది. రామానుజాచార్యుల విశిష్ఠద్వైత మత ప్రచారకులుగా మౌఖిక సాహిత్యంలో కీర్తనలు, పాటలు, పదాలు, గేయ గాథలు పాడడం ద్వారా ప్రజలలో ఆదరణ పెరిగింది. కాలక్రమంగా వచ్చిన మార్పులకు తగిన విధంగా జీవన విధానాన్ని మార్చుకుంటూ వచ్చారు. 1933 సం॥ జాతీయోద్యమంలో భాగంగా హరిజనోద్యమం రావడంతో హరిజనోద్యమంలో పాటలు గేయగాథలు పాడే కళాకారులుగా ముందుకు వచ్చారు. మాలలకంటే కులబ్రాహ్మణులుగా ఉన్న మాలదాసరులు తొలిరంగంలో నాయకత్వం వహించారు. అలా నాయకత్వం వహించిన వీరిలో మాలదాసరులు ముందున్నారు.

మాలదాసరుల వైష్ణవ ఆచార సంప్రదాయాలను గుంటూరు జిల్లా మంగళగిరి ప్రాంతంలో మాలదాసరుల చైతన్యం చూసే 1921 సం॥ ఉన్నవ లక్ష్మీనారాయణ మాలపల్లె నవలకు శ్రీకారం చుట్టారు. ఆ సాంఘిక చైతన్యానికి రామదాసు (మాలదాసరి) ఆ కుటుంబ నేపద్యాన్నే ఇతి వృత్తంగా ఉన్నవ లక్ష్మీనారాయణ స్వీకరించారు. తొలితరంలో కళాకారులుగా రచయితలు లేబరు పాఠశాలలో బడిపంతులుగా ఉన్నారు.[42]

దామోదరం సంజీవయ్య వంటివారు నాయకులుగా కొనసాగారు. తమిళ దేశపు వైష్ణవ సంప్రదాయం సాంస్కృతికంగాను, ఆర్థిక, రాజకీయ సాంఘికంగాను రాణించడానికి తోడ్పడింది.

### 4.20 జాతరలు - ఉత్సవాలు

ప్రతి ఊరికి గ్రామదేవత ఉంటుంది. ప్రతి సంవత్సరం గ్రామదేవత ఆనావాయితీగా జాతరలు జరిపిస్తారు. దేవుళ్ళ ఆచారాలను బట్టి రథోత్సవాలు, తెప్పోత్సవాలు, కళ్యాణాలు మొదలైన ఊరేగింపులు / సంబరాలు సామూహికంగానే జరుగుతాయి. గ్రామదేవతల పండుగలలో మాలదాసరులు పాల్గొంటారు. దాసరులు కొన్ని పండుగలు జరుపుకుంటారు. శ్రీరామనవమి, కృష్ణుడి గోకులాష్టమి, రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యాణోత్సవం మొదలైన ఉత్సవాలు దాసరులే స్వయంగా శాస్త్రయుక్తంగా జరుపుతారు.

42 వేములు కూర్మయ్య (1909–1969); పోలుకొండ సోదరులు (1888) భూషి సూరదాసు (1880);

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం భీమవరం తాలూకా ఉప్పులూరులో చెన్నకేశవ దేవాలయ హరిజనార్చకులు మాలదాసరులు ఈ ఉత్సవాలు జరుపుతారు. ఇచ్చటి ఈ ఆచారం నేటికీ కొనసాగుతుంది. వైష్ణవ శుద్ధ దశమి నాటి నుండి వైశాఖ బహుళ పాడ్యమి వరకు సాప్తాహ్నిక తిరుణాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలకు దేశంలో ఉన్న మాలదాసరులంతా హాజరై భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటారు. దాసరులేకాదు అన్ని కులాలవారు మతాలవారు వర్గాలవారు స్వామివారిని దర్శించుకుంటారు. స్వామివారిని దర్శించుకుంటే మనోవాక్కులు నేరవేరుతాయని సత్యమైన దేవునిగా నమ్ముతారు. ఇచ్చట రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరౌతారు. 700 సంవత్సరాలుగా మాలదాసరులు (తిరుప్పావై) పారాయణం చేస్తూ స్వామివారి అర్చకత్వం నిర్వహించడం ప్రపంచ దృష్టి ఆకర్షించింది.

**రథోత్సవం :** ఆంధ్రదేశంలో ఎక్కడాలేని మాలదాసరులలో లేని సాంప్రదాయం ఉభయగోదావరి జిల్లాల్లో కన్పిస్తోంది. ప్రధానంగా పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉప్పులూరులో చెన్నకేశవ దేవాలయ అర్చకులు రథోత్సవం జరుపుతారు. రథోత్సవానికి ఆ గ్రామ పెద్దలతో పాటు అన్ని కులాలవారు పాల్గొంటారు. వైశాఖ బహుళ పాడ్యమినాడు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తారు. దాంట్లో భాగంగా సాయంత్రం 4 గంటల ప్రాంతానికి చెన్నకేశవాలయం నుండి ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా మేళాతాళలతో మంత్రోచ్చరణలు చేస్తూ మాలదారులంతా బయలుదేరి పల్లకిలో ఉన్న ఉత్సవ మూర్తులను రథంలో ప్రతిష్టించి పూలమాలతో అలంకరించి దీపదూప నైవేద్యాలు సమర్పించి ముందుగా దాసరి అర్చకులు రథాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు. తరువాత దేవాలయ వంశకర్తలు యర్రా వారి వంశీయులు రథాన్ని ముందు నడిపిస్తారు. దేవాలయ ప్రధాన అర్చకులు కంకణధారులు రథంపైనే ఆశీనులై స్వామివారికి వింజామరలు వీస్తారు. సంప్రదాయం ప్రకారం దాసరులు తప్ప ఇతరులకు రథం ఎక్కే అర్హత లేదు. అయితే పెళ్ళిళ్ళుకానివారు రథం ఎక్కితే పెళ్ళి జరుగుతుందని అచ్చట భక్తుల విశ్వాసం. కనుక ఆ సంవత్సరం పాటపాడుకుని స్వామికి కానుకలు సమర్పించి రథం ఎక్కుతారు. ఒకరికి మాత్రం అవకాశం కల్పిస్తారు. వేలాదిమంది భక్తులు రథోత్సవంలో పాల్గొని తమ భక్తిని ప్రభక్తులు చాటుకుంటారు.

**తెప్పతిరునాళ్ళు :** కార్తీకమాసంలో గోదావరి (నీటిలో) తెప్పలు వదులుతారు. వేకువ జామునే చెఱువులు, (లేదా) కాలువలు గోదావరి ఘట్టాల వద్ద తెప్పలలో జ్యోతులు వెలిగించి నీటిలో వదులుతారు. ముక్కోటి దేవతలు, పితృదేవతలు ఆశీర్వచనాలుంటాయని వీరి నమ్మకం. ఇష్టదైవాలైన శైవ, వైష్ణవ దేవుళ్ళను ప్రార్థించిన మోక్షం లభిస్తుందని వీరి విశ్వాసం. కార్తీకమాసంలో నోములు నోస్తారు. స్త్రీలకు సంబంధించిన పండుగలు కార్తీకమాసంలో నోము (వ్రతం) చేస్తే కోరికలు సిద్ధిస్తాయని వీరి నమ్మకం.

దీనినే తెప్ప తిరునాళ్ళు అంటారు. స్త్రీ మంగళ స్నానాలు చేసి నీళ్ళల్లో తెప్పలు వదులుతారు.

పాట : రండమ్మ రండి ! రవలస్మోలతోడ
తరలిరారండి ! తెప్పతిరునాళ్ళు
చెన్నకేశవ శ్రీ దేవితో గూడి
కార్తీక జ్యోత్స్నలో కడలి కరడులపై
ఊయ్యాలలూగగా ఊరేగివచ్చెను ॥రండి॥

వెన్నెలంటా నింగి వెలిగొడుగ విప్పింది
హరి తాంకురాలతో అవనిపులకించింది
వేయిదివ్వెలతోడ వేంచేయు సామికె
హాయిగా సాగు సన్నాయి వేళము రండి

పల్లెపడు బిగువు వగలబడి నవ్వగా
తెల్లపూదెప్పపై తేలిపోవును సామి
జేజేలు నల్దిశలు చేరి మార్మోగెను. ॥రండి॥

గోకులాష్టమి రోజున పాడుకునే పాటలు

పల్లవి : చిన్న కృష్ణ వన్నె కృష్ణ వన్నెలకృష్ణా
నీ గోవులను తొలుకుని వేగమేరావా !
చెల్ ! బాగుగా రావా ॥ చిన్ని ॥

గోవర్ధన గిరిధరములు ఎత్తినవాడా
నీ సక్కుబాయి సన్నిధిలో దాగినవాడా ॥ చిన్ని ॥

ఉట్టి మీద పాల పెరుగు ఎట్లాతింటివి
ఈ మాయదారి కృష్ణుడొచ్చి మహిమచేసేనే ॥ చిన్ని ॥

రాజమండ్రి కాకినాడ కాంచెన వాడా!
నీ సక్కుబాయి సన్నిధిలో దాగిన వాడా ! ॥ చిన్ని ॥

చీరలను దోచుకునే చిన్ని కృష్ణయ్యా
రవికల మూటకట్టి రమణి కృష్ణయ్యా [43] ॥ చిన్ని ॥

### 4.21. విద్యా సాంస్కృతిక - చైతన్యం :

వందల సంవత్సరాలకు పూర్వమే ఉప్పులూరులో విద్యా సాంస్కకృతిక వాఙ్మయ చైతన్యం వెల్లువిరిసింది. 1912 – 1919 సం॥ల మద్యకాలంలో వారణాసి సూర్యనారాయణ శాస్త్రిచే సంస్కృత పాఠశాల ప్రారంభించి

43 ముఖాముఖి : ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయ అర్చకులు వీధి ఉడయవర్లు 80 సం॥; కొణతం కృష్ణమూర్తి దాసు 70 సం॥ వీధి కేశవదాసు; వీధి రామానుజాచార్యులు; తోట శేషకుమార్

నిర్వహించడం జరిగింది. 1920–25 లో గోకా సబ్బయ్య గురువులుగా అద్వైత వేదాంత పాఠశాల 1925–32 లో గంథం రామమూర్తి నిర్వహణలో సంస్కృత పాఠశాల కొనసాగింది. అనంతరం గంథం వెంకట్రామయ్య, శ్రీ యఱ్ఱా చంద్రయ్య, నిమ్మల కృష్ణమూర్తిగార్లచే ఈ పాఠశాల నిర్వహించబడింది. వీధి కృష్ణమూర్తిదాసు, తోట నారాయణదాసు ఈ కాలంలో సంస్కృతం పట్టుదలతో నేర్చుకుని సంస్కృత కావ్యాలను అవపోషణ పట్టారు.

ఉప్పులూరికి వాస్తవ్యులు గంథం శ్రీరామమూర్తి, ఇఱ్ఱింకి నరసింహమూర్తి జంటకవులుగా ప్రసిద్ధి పొందారు. వీరు వ్యాస భాగవతాన్ని ఆంధ్రీకరించారు. శతవాధానులు గానూ కీర్తిని పొందారు. గద్వాల ఆస్థానంలో జంటకవులుగా పనిచేశారు. గంథం శ్రీరామమూర్తి (1906–1978) శ్రీ చెన్నకేశవ సుప్రభాతమ్, శ్రీ చెన్నకేశవ ప్రపతిః మరియు శ్రీ చెన్నకేశవ మంగళా శాసనమ్. రచించారు. ఇవి నేటికి ఆలయంలో నిత్య పారాయణం చేస్తారు.

ప్రాకార కుడ్య వరగోపుర మండపాని
లిప్తాని కాంచనర సైరిక నూత్న దీప్త్యా
బాలాతపౌః పరివృతాని విభాంతి నమ్యక్
శ్రీ చెన్న కేశవ విభో! తవ సుప్రభాతమ్

*(శ్రీ చెన్నకేశవ సుప్రభాతం నుండి)*

శ్రీ ఉప్పులూరు పురవాస సమర్చనీయౌ
లోకద్రు మాభ్యుదయ కృత్సరిపూతతోయౌ!
నిశ్శేష దూత నిజభకత్త జనాంతరాయౌ
శ్రీ చెన్నకేశవవిభోశ్చరణౌ ప్రపద్యే"

(శ్రీ చెన్నకేశవ ప్రపత్తి నుండి)

రోలంబనికురం బాఢ్య వనమాలాత్త వక్షసే।
చెన్నకేశవ దేవాయ సర్వాధారాయ మంగళం.

*(శ్రీ చెన్నకేశవ మంగళాశాసనం నుండి)*

ఉప్పులూరు గత చరిత్రను 'జన్మభూమి' కావ్యంలో గంథం నాగేశ్వరరావుగారు ఇలా రమ్యంగా వర్ణించారు.

కసంసాలి వీధిలో గంధర్వ శిలలపై
శివరూప భంగిమల్ చెక్కునాడు
కుమ్మర్ల వీధిలో కుండల కంతాల

కంచు మ్రోతలు మ్రోగించునాడు
పంచమ బసతిలో బౌద్ధత్రి పిటకాల
గొంతెమ్మ గానాలు కూర్చునాడు
కడిమి వారిళ్ళలో నడిమి వాకిళ్ళలో
వైష్ణవ గానాలు పరుగునాటి
మూడు నూరేళ్ళ సంస్కృతి మూగవోయె
పగను విడనాడి కలము చేపట్టుదోయి
సాగిరండోయి ఐక్యతా పథమూన
స్వార్థమొక కొంత విడనాడి జన్మభూమి
సేవలందింప, స్పందింప క్షేమమయ్యా! [44]

## 4.22 ఉప్పలూరు చెన్నకేశవ దేవాలయ స్థల పురాణం

పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం, ఉప్పులూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం పురాతనమైనది. పల్నాటి యుద్ధం అనంతరం ఈ యుద్ధంలో బ్రహ్మనాయుడి సేనాపతిగా పనిచేసిన మాల కన్నమదాసు వారసులు 1280 వ సంవత్సరంలో కన్నమదాసు సంతతి వారైన తిరువీధి నారాయణ దాసు ఉప్పులూరు గ్రామం వలస వచ్చినట్లు తెలుస్తోంది. బ్రహ్మనాయుడునకు నాగమ్మకు కొన్ని విషయాల్లో బేధములు వచ్చి అవి రాను రాను పల్నాటి యుద్ధంగా మారినది. బ్రహ్మనాయుడు గొప్ప వైష్ణవ భక్తుడు. మాచర్ల గ్రామంలో వెలసియున్న శ్రీ చెన్నకేశవ స్వామిని ఆరాధించేవారు. పల్నాటి యుద్ధంలో కన్నమదాసు సేవలకు సంతోషించి బ్రహ్మనాయుడు మాచర్ల, మార్కాపురంలో చెన్నకేశవస్వామి ఆలయ నిర్వాహణాధికారం ఇచ్చినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. కన్నమదాసు సంతతి వారే దాసులుగా ప్రఖ్యాతి పొందారు. కాలక్రమంగా పల్నాడు ప్రాంతంవారు దాసులు వివిధ ప్రాంతాలకు వలస పోయారు. వలస పోయినవారిలో కన్నమదాసు సంతతికి చెందిన తిరువిధీ నారాయణ దాసు క్రీ॥శ॥ 1280లో ఉప్పులూరు గ్రామానికి చేరాడు. ఆయన సంతతి శాఖోపశాఖలైనది. అప్పటినుండి కొంతమంది దాసులు ఉప్పులూరులోనే ఉండి ఆయవారం చేసుకొనుచూ జీవించేవారు.

కన్నమదాసు సంతతికి చెందిన తిరువీధి నారాయణదాసు మాచర్ల చెన్నకేశవస్వామి రాతి విగ్రహాన్ని పల్నాటి యుద్ధ సమయంలో తీసుకొని సరాసరి సింహాచలం వెళ్ళి ఆ విగ్రహాన్ని అక్కడ ఉన్న వైష్ణవ పీఠాధిపతులకు చూపించాడట. వారు ఆ విగ్రహానికి పూజలు చేసి "అప్పలస్వామి" అను నామకరణం చేసినారట. ఆ తరువాత తిరువీధి నారాయణ దాసు ఆ విగ్రహాన్ని తీసుకొని ఉప్పులూరు గ్రామమునకు వలస వెళ్ళిన వారి సంతతి వారి వద్దకు వచ్చి ఆ విగ్రహాన్ని ఇప్పుడు గుడి దగ్గర ఉన్న రావిచెట్టు దగ్గర ఉంచి నిత్యం పూజలు చేయటం ప్రారంభించినారట. కొంతకాలంనకు వారు మరల జీవనోపాధికై ఇంకొక గ్రామం పోవుటకు నిశ్చయించి అప్పలస్వామి విగ్రహాన్ని కూడా తీసుకుపోవుటకు ప్రయత్నించగా ఆ విగ్రహం అక్కడ నుండి

*44 గంధం నాగేశ్వరం, వయస్సు : 92 ఇంటర్వ్యూ*

కదలలేదట. ఇంతకు ముందు ఉప్పులూరు వలస వచ్చిన తరువాత అక్కడి నుండి మరియొక గ్రామమునకు వెళ్ళిపోయినారట.

అప్పుడు ఆ గ్రామంలో ప్రజలందరికి జ్వరాలు వచ్చి బాధపడితే గ్రామస్థులు ఆ మాలదాసులే ఏదో చేసి వెళ్ళారని అనుమానించి వాళ్ళను వెతకగా యండగండి గ్రామ ప్రాంతంలో దొరికారట. వారిని ఉప్పులూరు తీసుకవచ్చి ఒక గదిలో పెట్టి బంధించిరి. ఆ రాత్రి చెన్నకేశస్వామి గ్రామ పెద్దలకు కలలో కనపడి "దాసులది తప్పేమీ లేదని వారే నా పూజారులుగా ఉండాలనియూ" దర్శనం కల్గింది. మరుసటి రోజు గ్రామస్థులు వారిని విడిపించి దాసులు గ్రామములోనే ఉండి దేవుని పూజలు చేసేవారు. రోజుకు ఒకరి ఇంటివద్ద స్వయం పాకం తెచ్చుకొని స్వామివారికి నైవేద్యం పెట్టేవారట. బంధించిన దాసులను వదలిపెట్టిన తరువాత గ్రామస్తులకు జ్వరాలు తగ్గిపోయాయి. గ్రామం అభివృద్ధి చెందినట్లు తెలియచున్నది. ఆ కొంతకాలంనకు 1335 సం॥లో శ్రీ కందాళ కృష్ణమాచార్యులుగారు వైష్ణవ మత ప్రచారం చేస్తూ ఉప్పులూరు గ్రామం వచ్చి అంతకు ముందు కన్నమదాసు సంతతివాడైన నారాయణ దాసు తీసుకువచ్చిన విగ్రహానికి "అప్పల స్వామి"గా నామకరణం చేసి ప్రతిషించారట. 1385 సం॥లో శ్రీ పరాశరు భట్టరు ఉప్పులూరు గ్రామం వచ్చి పన్నిద్రాళ్వర్ల పూజావిధి ప్రతిష్టించినట్లు తెలుస్తోంది. (దేవునికి కళ్యాణం మొదటిసారి చేసినట్టు తెలుస్తోంది). 1650 సం॥లో శ్రీ రాజా జూపల్లిరాగన జుజ్జూరి సంస్థానధీసులు అప్పలస్వామికి చిన్న ఆలయం నిర్మించారు.

**అప్పలస్వామి మహత్యం :** 1660 సం॥లో పుసులూరి సోమనాధ కవి వైష్ణవ మత ప్రచారం చేయుచూ చెన్నకేశవ స్వామి దేవాలయం దర్శించుటకై ఉప్పులూరు వచ్చి చెన్నకేశవస్వామి అర్చకులు హరిజనులని తెలిసి గుడిలోనికి రాకుండానే వెళ్ళిపోగా దారిలో ఆయనకు కళ్ళు కనబడలేదట. అప్పుడు ఇది చెన్నకేశవస్వామి ప్రభావమే అని తలచి ఆయన "అప్పలస్వామి" ఆలయమునకు తిరిగివచ్చి అప్పలస్వామి వారిని కొన్ని పద్యాలు చదివి స్థుతించినారట. అప్పుడు ఆయనకు మామూలు దృష్టి దచ్చినదట. 1793 వ సం॥లో శనివారపుపేట సంస్థానధీసులైన శ్రీ రాజా ధర్మ అప్పారావు బహుద్దూర్‌గారు అంతకు ముందు నిర్మింపబడిన ఆలయ స్థానంలో పెద్ద ఆలయం నిర్మించారు. 1870వ సం॥లో వైష్ణవ పిఠాధీపతియైన శ్రీ పరవస్తు రామానుజాచార్యులు వైష్ణవ ప్రచారం చేయుచూ ఉప్పులూరు గ్రామం వచ్చి దేవాలయంనకు విచ్చేసి అప్పలస్వామి పేరును "చెన్నకేశవస్వామి"గా ప్రతిష్ఠాపన చేసారు. (1895 సం॥లో శేషాబట్టరు రాఘువాచార్యులు గారు శాస్త్రీయ కళ్యాణోత్సవ ఆవిష్కరణ చేసారు. అప్పటికి చాలామంది ధర్మకర్తలు మారిపోయినారు). పూజారులు అప్పటి నుండి చెన్నకేశవస్వామికి ఎంతో భక్తి శ్రద్ధలతో నిత్యము పూజలు చేయుచున్నారు. [45]

గ్రామస్థులలో కొంతమంది మాలదాసులు పూజారులుగా ఉండటం ఇష్టంలేక వారిని తొలగించుటకు ఎన్నో ప్రయత్నములు చేసి చెన్నకేశవస్వామి ప్రభావం వలన విఫలమైనారు. పూజారులపై ఎన్నో పరీక్షలు పెట్టి ఆంక్షలు విధించేవారు.

---

*45 శ్రీ చెన్నకేశస్వామి ఆలయం హరిజనార్చుకులు : పుట : 30*

వైశాఖ పౌర్ణమి రోజున స్వామివారి రథోత్సవం జరుగును. అప్పుడు పూజార్లలో (మాలదాసుల్లో) పెద్దవారు రథంపై స్వామివారి వద్ద కూర్చుని మంత్రోచ్చాటన చేయుచూ స్వామి వారికి వింజామర వేస్తారు. గ్రామస్థులు రథం లాగుతారు. ఈ రథం లాగుట గిట్టనివారు ఒకసారి పూజారులను రథం దిగిపొమ్మని చెప్పగా వారు రథం దిగిపోయినారట వారి స్థానంలో కొంతమంది బ్రాహ్మణులను పెట్టగా స్వామివారి ప్రభావం వలన రథం కదలలేదట. మరలా మాలదాసు పూజారులనే రథం ఎక్కమని వారు ఎక్కిన తరువాత మరలా రథం లాగుట మొదలుపెట్టిన వెంటనే రథం కదిలినదట. ఇది క్షేత్ర మహాత్యం.

రెండవసారి మరలా గ్రామస్థులు పూజారులకు మరియొక పరీక్ష స్వామివారి విగ్రహాలను ఊర చెరువులో వేసి కొంతమంది బ్రాహ్మణులను దాసు పూజారులను చెరువులోకి దిగి ఆ విగ్రహాలను ఎవరు తీసుకువస్తే వారే పూజారులుగా ఉంటారని చెప్పినారట. అప్పుడు దాసు పూజారులు మరియు బ్రాహ్మణులు చెరువులో దిగి వెతకగా స్వామివారి ప్రభావం వలన ఆ విగ్రహాలు దాసు పూజారులకే దొరకటం దాసులు భక్తిభావనకు  నిదర్శనం.

మూడవ పరీక్ష మాలదాసు పూజారులు మాంసభక్షణ చేయుచు, సారా త్రాగి చేయున్నారని దాసులను పట్టుకొనుటకు ఉండి సంత నుండి మాలదాసులను కొంతమంది గ్రామస్తులు దారికాచి వారి దగ్గర ఉన్న సరుకులన్నియూ సోదా చేసినారట. స్వామి ప్రభావం వలన వారి వద్ద నున్న సారా నూనెగాను, చేపలు పంచాంగంగాను మారిపోవటం, గ్రామస్తులు విసుగు చెంది వారిని ఏమి చేయలేపోయి వారినే పూజారులుగా కొనసాగించినారట. దాసులు అంతటి భక్తిపరులు. ఆ ఊరి గ్రామస్థులు చెప్పుకునే కథనాలు.

పూర్వులు ఒక తరంలోని వారు మరియొక తరం వారికి చెప్పిన గాథలు. గ్రామస్థులు మాలదాసు పూజారులు మాకు వద్దని వారిని తొలగించమని గ్రామస్థులు ఒక అర్జా వ్రాసి నూజివీడు వెళ్ళి జమీందారుగారైన రాజా పార్థసారధి అప్పారావు బహూద్దూర్ గారికి ఇచ్చారట. అప్పుడు జమీందార్ పూజారులను తొలగించుటకు ఆమోదం తెల్పి ఆర్జీపై ముద్రవేసి గ్రామస్థులకు ఇచ్చారట.  ఆ రాత్రి చెన్నకేశవస్వామి రాజా పార్థసారధి అప్పారావు బహుద్దూర్ కలలో కనపడి వెండి బెత్తంతో కొట్టి "ఆ పూజారులను నేనే పంపించినాను వారే నాకు ఇష్టులు వాళ్ళని తొలగించినచో నీవు ఉండవు నీ రాజ్యం కూడా ఉండదు" అని దర్శనం కల్గిందట. ఆ మరుసటి రోజున జమీందారు గ్రామస్థులకి ఇచ్చిన ఆ అర్జీని వెనుకకు తీసుకున్నారట. ఆ తరువాత రాజా పార్థసారధి అప్పారావు బహుద్దూర్ 1893 వ సం॥లో ఉప్పులూరు గ్రామం విచ్చేసి చెన్నకేశవస్వామి గుడికి 40 ఎకరములు భూదానం ఇచ్చారు. ఆ 40 ఎకారలలో 13 ఎకరాలు స్వామివారి అంగరంగ వైభవంలకు తీర్థం మొదలగు వాని ఖర్చులకు మిగతా 27 ఎకరాలు పూజారులకు స్వామి వారి నైవేద్యం, దీపారాధన మొదలగు ఖర్చులకు ఇచ్చినారట. అందువలన ప్రతి సంవత్సరం జరుగు స్వామివారి కళ్యాణం రోజున వారికి చదువు బిరుదావళిలో శ్రీ రాజా బహుద్దూర్ అప్పారావు పేరుతో బిరుదావళి చదువుతారు.

**బిరుదావళి**

"మహబూబ్ సర్ ప్రాజవంతు, మహారాజశ్రీ శ్రీ రాజా పార్థ సారధి అప్పారావు, సవాయి అశ్వారావు బహుద్దూర్, జమీందార్ పాదుషా హి, మునసుబుదార్ ముస్తు పొన్నగరు సమస్తాన్, పాలవంచ భద్రాచలం అండ్ నిడదవోలు వగైరా దొరవారు సమర్పించిన మంత్రపుష్పం శ్రీ చెన్నకేశవస్వామి వారికి సమర్పయామి."

దానం యిచ్చిన 24 ఎకరాల 76 సెంట్లు పూజారులకు పంచగా ఒక్కొక్కరికి 2 ఎకరాల 76 సెంట్లు వచ్చింది. మిగతా 13 ఎకరాల 26 సెంట్లు దేవస్థాన ట్రస్టీ ఆధీనంలో ఉంది. అర్చకులు ఈ భూమిని పండించుకొనుచూ నెలకు ఒక పూజారి చొప్పున పౌర్ణమి నుండి పౌర్ణమి వరకు దేవుని వంతు చేసుకొనుచున్నారు. దేవుని ధూపదీపములతో, నైవేద్యం పెట్టుచూ పూజా కార్యక్రమాలు చేయుచున్నారు. ఈ భూమిని అర్చకులు వంశపారపర్యంగా అనుభవించవచ్చును. కాని అమ్ముకునే హక్కులేదు. ఆ తరువాత 1895వ సంగులో శ్రీ శేషభట్టరు రాఘవాచార్యులు ఉప్పులూరు విచ్చేసి చెన్నకేశవస్వామి దేవాలయంనకు వచ్చి స్వామివారికి శాస్త్రీయ కళ్యాణ మహోత్సవ ఆవిష్కరణ చేసినట్లు తెలుస్తోంది.

**దేవాలయంలో నిత్యం కార్యక్రమాలు**

ప్రతిరోజు ఉదయం గం॥ 5-30 ని॥లకు దేవాలయం లోపల శుభ్రం చేసి శతావధాని గంథం శ్రీరామమూర్తి గారిచే రచింపబడిన చెన్నకేశవ సుప్రభాతంలు పారాయణం చేస్తారు. ఉదయాన్నే గుడి శుభ్రం చేసి ముగ్గులు వేయుదురు ప్రతీ శనివారం ఉదయం గం॥ 8-00 ల ప్రాంతంలో గీతాపారాయణం జరుగును. ప్రతిరోజు ఉదయం స్వామివారికి పుష్పాలంకరణ చేయుదురు. ప్రతి నిత్యం స్వామివారికి ఉదయం గం॥ 11-00 ల ప్రాంతంన ధూపదీపాలతో నైవేద్యం సమర్పిస్తారు. వారంలో ప్రతి శనివారం, గురువారం రాత్రులు భజన చేస్తారు. ఈ భజనను వీధి వెంకట నరసింహాచార్యులు నిర్వహిస్తారు. ఈ భజనకు అగ్రకులస్తులు కూడా హాజరవుట విశేషం. సాయంకాలం 6-00 గంటల ప్రాంతంలో దేవాలయంలో గర్భ గుడిలోనూ మరియు వెలుపలి గుడిలోనూ శుభ్రం చేసి కొంతసేపు కొన్ని భక్తి పాటలు రికార్డులు వేస్తారు. రాత్రి గం॥ 6-30 ని॥లకు 7-00 గంటలకు క్రీ॥శే॥ శ్రీ గంథం శ్రీరామమూర్తి రచించిన చెన్నకేశవ సుప్రభాతం నుండి ప్రపత్తులు మరియు మంగళాశాసనములు చదువుతారు.

**దేవాలయం భూమి వివరణలు**

1893 సం॥లో శ్రీ రాజా పార్థసారధి అర్చకులకు ఇచ్చిన 27 ఎకరాల భూమిని అప్పటికి ఉన్న అర్చక పెద్దలు ఐదుగురు ఐదువాటాలుగా వేసుకుని అనుభవించారు. ఈ ఐదుగురు వాటాదారుల పేర్లు

1. తిరువీధి వెంకన్న గారు
2. తిరువీధి బులితాతాగారు సీతారామస్వామి పుత్రులు
3. తిరువీధి తెన్నరంగం
4. తిరువీధి రామస్వామి నరసింహం పుత్రులు
5. వీర్నాల తిరుపతయ్య తిరువీధి భాష్యకార్లు అల్లుడు

1901 వ సం॥రం నాటికి 5 వాటాలు, 9 వాటాలుగా చేయుట జరిగినది. దీనికి కారణములు ఈ విధంగా ఉన్నవి. 1901వ సం॥లో ఈ సమయానికి నాల్గవ వాటాదారుడైన పెంకుటింటి రామస్వామి మరణించుటచే అతని భార్య సీతమ్మకు పోషణ అవసరానికి మించిన వాటా భూమి ఉండుట చేతను వాటాదారుల్లో కొంత అసంతృప్తి కలిగినది. అప్పుడు వాటాదారులు పెద్దల సమక్షంలో మరలా రెండవసారి భాగస్వామ్యంలను ఏర్పాటు చేసిరి. ఈ రెండవసారి వాటాలు వేసినప్పుడు ప్రతి వాటాకు 2 ఎకరాల 98 సెంట్లు వచ్చినది. 1904 సం॥లో భజంత్రాల సమస్య వచ్చినప్పుడు 2 ఎకరాలు భజంత్రీలకు ఇచ్చి మిగిలిన

98 సెంట్లు సీతమ్మకు ఇచ్చిరి. 1901 సం॥లో వేసిన 9 వాటాలలో పెంకుటింటి రామాస్వామి చనిపోయినందువలన ఒక వాటా తగ్గిపోయినది. ఈ సమయానికి అప్పలయ్య ఇతని కుమారుడు వెంకటచలం ఇతని కుమారుడు రామస్వామి. ఇతడు మేజరు అయినందు వలన ఒక వాటాను చేర్చి మొత్తం 9 వాటాలుగా చేసిరి. భజంత్రీలకు, సీతమ్మకు ఇచ్చివేయగా మొత్తం భూమిలో 2 ఎకరాల 98 సెంట్లు తగ్గిపోయి 24 ఎకరాలు మాత్రమే మిగిలినది. ఈ స్థితిలో 9 వాటాలకు 2 ఎకరాల 27 సెంట్లు చొప్పున వచ్చినది. ఇది ఇలా ఉండగా కొంతకాలానికి పెంకుటింటి రామస్వామి భార్య సీతమ్మ కూడా మరణించినది. అప్పుడు సీతమ్మకు ఇచ్చిన 98 సెంట్ల భూమిని బులితాత రెండవ అల్లుని కొడుకు గుజ్జు తాతయ్య అనునతను గ్రామాంతరం నుండి వచ్చి మాతామహుల వద్ద ఉంటూ దైవ కార్యములు చూస్తూ ఉండేవాడు. అందువలన మన పెద్దలు సీతమ్మ మరణానంతరం ఆమెకు ఇచ్చిన 98 సెంట్ల భూమిని గుజ్జు తాతయ్యకు ఇచ్చి సహకరించుట జరిగినది. కాని కొంత కాలంనకు గుజ్జు తాతయ్య ఈ గ్రామం విడిచి పెట్టి వెళ్ళిపోయినందు వలన అతనికి ఇచ్చిన 98 సెంట్ల భూమిని 9 పూజారులు పంచుకున్నారు. అప్పటికి ఒక్కొక్కరికి వచ్చిన భూమి 2 ఎకరాల 76 సెంట్లు అయినది.

## ధనుర్మాస విశిష్టత

ప్రతీ సంవత్సరం ధనురాస్మం సామాన్యంగా డిసెంబర్ 16వ తేదీన ప్రారంభమగును. ఆ రోజున ధనుర్మాసం జొరబడు సమయంలో పూజారులు అందరూ దేవాలయంలో స్వామి వారికి పూజలు చేస్తారు. స్వామివారికి పిండి వంటలు మరియు అరటిపళ్ళు సమర్పిస్తారు. దీనినే "నెలపట్టుట" అని కూడా అందురు. ఈ కార్యక్రమం తరువాత తిథిని బట్టి ఉదయాన్నే తీర్థబిందె శ్రీ యర్రా నారాయణరావుగారి ఇంటి వద్ద నుండి తీసుకుని భజంత్రీలతో నంది వద్ద గల మంచినీటి చెరువు వద్దకు వెళ్ళి స్నానం చేసి నామాలు వేసుకుని బిందెకు మరియు చెంబుకు నామాలు వేసి తిరిగి భజంత్రీలతో దేవాలయంనకు వచ్చి ఆ జలంతో ఆది విరాట్టుకు మంత్రాలతో స్నానం చేయిస్తారు. ఈ లోపు గుడిలో ఉన్న స్వామి ఉత్సవ విగ్రహాలకు తిరుమంజనం చేయిస్తారు. స్వామివారికి శుభ్రపరచిన వస్త్రాలను ధరింపచేస్తారు. ఈ ధనుర్మాసంను గ్రామస్తులు చాలా పవిత్రంగా తలుస్తారు. నెల పట్టిన తరువాత స్వామివారి గ్రామ సేవలు ప్రారంభిస్తారు. ప్రతి సంవత్సరము సేవలు చేయించే వారి లిస్టు ప్రకారం సేవలు జరిపెదరు. ఈ గ్రామంలో సేవలకు చాలా విశిష్టత కలదు. ఈ సేవలు చేయించిన వారికి చెన్నకేశవస్వామి అన్ని విధములా శుభాలు కల్గునని విశ్వాసము. ఈ గ్రామంలో సేవలు జరిపినట్లుగా ఏ గ్రామంలో ఇంత వైభవంగా జరుగదని గ్రామ పెద్దలే చెపుతారు. ఎందుకనగా ప్రతి ఇంటా హారతి తీసుకొన్నప్పుడు మన పూజారులు మంగళ హారతులు అంతా కలిసి చదువుతారు. శఠగోపం కూడా హారతి ఇచ్చినవారికి మంత్రం చదువుచూ ఇచ్చెదరు. ఇతర గ్రమాలలో సేవలకు ఇరత గ్రామాలలో జరుగు సేవలకు తేడా. ధనుర్మాసంలో సేవలు మొత్తం సుమారు పగలు రాత్రి కలిపి 60 వరకు ఉండును. సంక్రాంతి, కనుమ రోజు ఉదయం వరకు ఈ సేవలు జరుగును. సేవ చేయించేవారు దేవుని వంతు పూజారికి స్వయంపాకం నూనె దక్షిణ దేవునికి ఫలహారం ఇస్తారు. భజంత్రీలకు భోజనం పెడతారు. రాత్రులు సేవకు లైట్లు ఖర్చు చాకలి ఖర్చు ఇస్తారు.

## స్వామి సేవ :

దేవుని వంతు ప్రతి నెలా ఒక పూజారి చేస్తారు. పౌర్ణమి నుండి మరలా పౌర్ణమి వరకు జరుగును. ఈ పంతులు ఒక పూజారి నుండి మరియొక పూజారికి ఒక వరుస క్రమంలో వొప్పజెప్పు పద్ధతి ఆనాడే పూర్వుఉ నిర్ణయించారు. దీని ప్రకారం వీధి కేశవస్వామి గారు, వీధి శ్రీరాములుదాసు, వీధి రామానుజదాసు, వీధి వెంకటేశ్వరరావు, వీధి నరసింహాచారి, వీధి వుదయవర్లుదాసు, కొణతం కృష్ణమూర్తిదాసు, తోట శేషయ్యదాసు, వీధి రామకేశవదాసు దేవుని వంతు దేవుని సేవలు కూడా దేవుని వంతు క్రమంగా చేస్తారు.

ప్రతి సంవత్సరం కృష్ణాష్టమికి, విజయదశమికి, దీపావళికి, కార్తీక పౌర్ణమికి స్వామివారికి విశేష పూజలు జరుగును. రాత్రులు కూడా స్వామివారికి సేవలు జరుగును. ముఖ్యంగా కార్తీక మాసంలో ఆకాశ దీపారాధన జరుగును. ఈ ఆకాశ దీపారాధనకు స్వామి వారికి భక్తులు నూనె, టెంకాయ, అగరువత్తులు, బెల్లం, హారతి కర్పూరం సమర్పిస్తారు. భక్తులు ఇచ్చిన నూనెను ధ్వజస్తభం వద్ద పూజ ఆకాశ దీపంలో వడిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులు స్వామి ఫలహారాలు బియ్యం కూడా సమర్పిస్తారు. ఆ రోజురాత్రి దేవుని సేవ జరుగును. గుడి జ్వాలాతోరణం జరుగును. కృష్ణాష్టమి రోజున గుడివద్ద పెరుగు ముంత కొట్టుట జరుగును. ఈ కార్యక్రమాలు నిమ్మల సుబ్బారావు సమక్షంలో జరగుతాయి.

## తీర్థము

ప్రతీ సం॥ వైశాఖ శుద్ధ దశమి నుండి వైశాఖ బహుళ పాడ్యమి వరకు 5 రోజులు తీర్థ మహోత్సవములు జరుగును. మొదటి రోజున ధ్వజారోహణం (అంకురార్పణం). ఆ రోజు రాత్రి ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి ధ్వజ స్తంభానికి గరుత్మంతుని జెండా ఎగురవేస్తారు. గరుడ ప్రసాదం దేవుని సమర్పిస్తారు. ఆ తరువాత రోజున స్వామి వారికి తెల్లవారు జామున 4 గంటలకు కళ్యాణం జరుగుతుంది. ఆ రోజు రాత్రి శ్రీ యర్రా చిన అప్పారావు ఇంటివద్ద నుండి పూజారులు స్వామి వారికి తలంబ్రాల బియ్యం, నూతన వస్త్రాలు, కొబ్బరికాయలు బాజాతో వెళ్ళి తీసుకువస్తారు. స్వామివారి కళ్యాణం తిలకించుటకు ధర్మకర్త గ్రామంలో పెద్దలు, స్త్రీలు దేవాలయంనకు వస్తారు. కళ్యాణం మరుసటి రోజు రాత్రికి దేవుని బలిహారం సేవ ఉండును. ఆ తరువాత రోజు ఎదురుసన్నాహం జరుగును. ఆ రోజున సంత దగ్గరున్న స్టేజి దగ్గర నాటకాలు ప్రదర్శిస్తారు. ఆ మరుసటి రోజున రాత్రికి బలిహారం జరుగును. ఆ మరుసటి రోజున సాయంకాలం 4 గంటలకు రథోత్సవం జరుగును.

రథోత్సవం నాడు ఉదయం నుండి భక్తులు దేవునికి ఫలహారాలు తీసుకువస్తారు. ప్రతీవారు దేవునికి ఒక అరటిగెల తెచ్చి ఇచ్చుట ఈ గ్రామంలో ఆచారంగా ఉన్నది. ఆ రోజు ఉదయం 12 గం॥ల వరకు గీతాపారాయణం జరుగును. మరుసటి రోజు చక్రతీర్థం జరుగును. ఉదయం పూజారులు పసుపు, ముగ్గు కలిపిన నీళ్ళతో వసతం చేసుకొనుచూ మంచి నీళ్ళ చెరువు దగ్గరకు వెళ్ళి స్నానం చేసి మరలా దేవాలయంనకు తిరిగి వచ్చెదరు. రాత్రికి చక్ర తీర్థం జరుగును. ఆ రోజు పూజారుల్లో కొంతమంది యువకులు దొంగల వేషం వేసుకుని గ్రామంలోని పెద్దవారి ఇండ్లకు వెళ్ళి దక్షిణలు (కానుకలు) తీసుకొనెదరు. ఆ రోజు రాత్రికి దేవుని ఊరేగింపులో సంత దగ్గర స్టేజీ వద్దకు తీసుకునివెళ్ళి అచ్చట తిరుమంగయాళ్వార్ కథను చోర సంవాదం అను నాటిక రూపంలో ప్రదర్శిస్తారు. ప్రస్తుతం క్రీ.శ. వీధి కృష్ణమూర్తిదాసు కుమారుడు

రామానుజదాసు రాజు క్రీ.శ. వీధి చలపతిదాసు కుమారుడు కృష్ణ కేశవదాసు చోరుడుగాను సంస్కృతంలో వ్రాయబడిన చోరసంవాదం అను కథను ప్రదర్శించి తెలుగులో కూడా తర్జుమా చేస్తారు.

ప్రతీ సంవత్సరం జరుగు ఈ తీర్థంనకు గ్రామస్తులకన్నా చుట్టాలు ఢిల్లీ, బొంబాయి, కలకత్తాలో ఉ న్నా వచ్చెదరు. పూజారులు చుట్టాలు ఎక్కడ ఉన్ననూ తప్పనిసరిగా వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు తీసుకొని స్వామి ఆశీస్సులు పొందుతారు.

కంకణ దారులుగా ప్రధాన అర్చకులు

స్వామి వారి కళ్యాణమునకు పూజారులలో పెద్దవారికి కంకణం కట్టెదరు. ఈ క్రింది వారు ఇప్పటి వరకు కంకణదారులుగా ఉన్నారు.

| | | |
|---|---|---|
| 1. శ్రీ వీధి భాష్యకార్లు దాసు | : | 1872 నుండి 1893 వరకు |
| 2. శ్రీ వీధి తెన్నరంగందాసు | : | 1893 నుండి 1910 వరకు |
| 3. శ్రీ వీధి నరసింహం దాసు | : | 1910 నుండి 1920 వరకు |
| 4. శ్రీ వీధి శ్రీరాములుదాసు | : | 1920 నుండి 1940 వరకు |
| 5. శ్రీ వీధి తెన్నరంగందాసు | : | 1941 నుండి 1960 వరకు |
| 6. శ్రీ వీధి కృష్ణమూర్తిదాసు | : | 1960 నుండి 1994 వరకు |
| 7. శ్రీ వీధి ఉడయవర్లుదాసు | : | 1994 నుండి ఇప్పటివరకు |

**పంచ సంస్కారాలు :**

పూర్వం శాక్తేయ మతాచారాలు శైవంలోనికి వైవం లోనికి ప్రవేశించాయి. వాటిలో ఒకటి మాకార పంచకం

1. ముద్ర 2. మైదునం 3. మద్య, 4. మత్స్య 5. మాంసం

అనగా అనువానిని అనుభవించుట ముద్ర, మైదునాది అయిదింటిలోను మొదటి అక్షరాలు మకారంగాన, గోప్యంగా మకార పంచకం అని వ్యవహరించిరి. అయితే మద్యమైథునాది అయిదింటిని స్పష్టంగా ప్రతి పదాన్ని ఉచ్చరింపక, ద్వయం మూడు వస్తువులు అని వ్యవహరించుటలో ఆనాడు వీటిని సేవిస్తూ ఉన్నాను. క్రమంగా సంఘంలో వీటిపే విరోధ భావం కనుబడుటచే బాహాటంగా ఈ వస్తువుల పేర్లను పేర్కొనుటకు జంకి, అలవాటును మానుకోలేక, కొంత గోప్యంగా ఈ పద్ధతి అవలభించిరి. ఆ రోజులలో ఈ పదార్థములను సేవించుట మతరీత్యా ప్రత్యేక సమయాలలో పవిత్రములైనవి.[46]

నూజివీడు సంస్థానాధీకులు, "వానమామలై" వైష్ణవ మతాచార్యులకు శిష్యులు కావున మన అర్చకులు కూడా ఆ మతాన్నే ఆదర్శంగా అంగీకరించి ఆదరింపసాగిరని అనకాపల్లి సంస్థానాధీశులు పరవస్తు శ్రీనివాస రామానుజాచార్యులు ఈ సంప్రదాయస్థులు కనుక ఉప్పులూరు అర్చకులు కూడా ఈ ఆచార సంప్రదాయాలు కొనసాగించేవారు. పెద్ద తిరుపతి, అంతర్వేది, పవిత్రస్థలాలు కూడా ఉత్సవంలో చోరస్నాం చోరత్సవం (లేదా) చోరసంవాదం పేరుతో ఈ సంప్రదాయ పద్ధతులను పాటిస్తారని గంధం నాగేశ్వరరావుగారు పేర్కొన్నారు.

*46 హరిజనార్చకులు శ్రీ చెన్నకేశవస్వామి పుట : 89*

శైవ, జైన పోరాటాలలో దక్షిణ ప్రాంతం అట్టుడికి పోయిందని తెలుస్తోంది. జైన మతం సన్నగిల్లడంతో చెన్నబసవని వీరశైవ మతం తీవ్రమైన ప్రచారం సాగిస్తున్న సమయంలో వైష్ణవ మతంగా కూడా వీరవైష్ణవంగా సిద్ధపడి ప్రచారం సాగించింది. అందుచేత వీర శైవ మతంలోని ప్రధాన సూత్రాలను అనుకరించి అనుసరించి వీరవైష్ణవులైరి గంధం శ్రీరాములు, గంధం నాగేశ్వర్లు పేర్కొన్నారు.

**వీరశైవ - వైష్ణవ సామాన్యులు**

1. కులబేధ నిర్మూలనం - కుల బేధ నిర్మూలనం
2. భక్తి ముక్తి - భక్తి ముక్తి
3. సురాపానం - సురాపానం
4. నాయినార్లు - ఆళ్వార్లు - గురువులు
5. లింగ ధారణం - చక్రాంకితులు
6. పరమత ఖండనం - పరమత ఖండనం
7. చక్రపూజ - చక్రతీర్థం
8. మకార పంచకం - మకరా పంచకం

శైవ ప్రాబల్యానికి చెన్న బసవడు ముఖ్యుడు కావున 'చెన్న' పదంను తమ వైష్ణవ దేవుడైన కేశవస్వామికి తగిలించి చెన్నకేశవస్వామి అను పేరు విగ్రహ ప్రతిష్టానలు ఆలయ నిర్మాణాలు సాగించారని గంధం నాగేశ్వరావు పేర్కొన్నారు.

వైష్ణవ సిద్ధాంతాలను పాటించే పద్ధతులలో వాదాలు బలపడ్డాయి. కాలక్రమంగా రామానుజాచార్యులు విశిష్టాద్వైత సిద్ధాంతం0పక్కకే నెట్టి వివిధ మార్గాలను అన్వేషణకై వైష్ణవులు రెబీడు తెగలుగా విడిపోయారు. ఒకరు తెంగలై సంప్రదాయ్యకులుహో కుల బేధమలలు పాటించనివారు. వీరి నామం వై దిక్షరంగా ఉంటుంది. రెండవ తెగవారఖఃజ.గళై0సాంప్రదాయ్యోలు వైష్ణవం తీసుకొన్ననల ఊవరి కులం వారిదే అనువారు వీరి నామం ల అక్షరంగా ఉంటుంది.

## ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవస్థాన పండితులు (మాలదాసురులు)

శ్రీ మాన్ పరవస్తు రామానుజాచార్యులు (1825-1900) అనకాపల్లి పెద్దాపురం (కొఠాం) సంస్థానాలు బ్రిటిష్ వారి హస్తగతం అయినవి. కుంఫినీ వారి క్రైస్తవ మత విస్తృతి పెరిగింది. రామానుజాచార్యులు క్రైస్తవ మత ప్రభావం చూసి క్రీ.శ. 1868 సం॥ వైష్ణవ మత ప్రచారానికి తీవ్రంగా కృషి చేసారు.[47]

అప్పటికే బైరాగుల పాడు, పెంటపాడు, ఉప్పులూరు వైష్ణమతాలలో ఉన్న క్రింది జాతివారిని చైతన్య పర్చాడు. తిరువీధి భాష్యకార్ల తాతలు ముగ్గురు 1. నరసింహం, జయగ్గయ్య పేటకు, 2. తిరుమలయ్య తాళ్ళూరికి వలసవెళ్ళిపోయారు. 1840 భాష్యకార్లు కుమారులు జగ్గంపేటలో ద్వారాక తిరుమలలో స్థిరపడ్డారు.

తిరువీధి జగన్నాధం పెద్దాపురం సంస్థాన వైష్ణవ పిఠానికి వైష్ణవ కార్యకర్తగా రామానుజాచార్యులు నియమించారు.

---

*47 హరిజనార్చకులు శ్రీ చెన్నకేశవస్వామి పుట : 21)*

శ్రీ మాన్ పరవస్తు రామానుజా చార్యుల వారిని తిరువీధి జగన్నాధం కూడా గ్రామస్థులందరు పూర్ణకుంభంలో స్వాగతం పల్కెవారు. లెంగలై (శాఖ) జగన్నాధం విశిష్టాద్వైత తత్త్వబోధామృతంలో బోధించడంలో ప్రఖ్యాతి గాంచారు. జగన్నాధం పినతండ్రి మనమడైన, వీధి భాష్యకార్లకు 18 గ్రామాల పై మత ప్రచార నిరీక్ష పర్యవేక్షణాధికారిగా అప్పటి ప్రభుత్వ రిజష్టరీ స్టాంపులతో సదరు అధికార పదవిని ఆచార్యులు వారు దాఖలు పరిచారు.

ది 29 (5) సెప్టెంబర్ అణవ 52 సం৷7 రభివర్తీయులకు అంగీర సనామ మార్గశిర బహుళ ద్వాదశి (12) శుక్రవారం శ్రీమత్ ద్రవిడ వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకులయిన పరవస్తు అళఘయమన వాళ్ళు జియ్యంగారి తిరువడి ఝళ్ సంబంధుడు చెన్నకేశవపురం మఠస్థుడు ఆయన తిరువీధి భాష్యకార్లుకు మంగళా శాసనములు చేసి వ్రాసి ఇచ్చిన అధికార పత్రిక.[48]

కొన్ని నియమాలతో అధికార పత్రాన్ని పెద్దాపురం ఆస్థాన పరిధిలో 1871 సం॥ 2వ ఫిబ్రవరి తేదీన నియమించబడ్డారు.[49]

శ్రీ రామానుజాచార్యులు విశిష్టాద్వైత సిద్ధాంతం ప్రకారం కులమతాలకు దళితులను కూడా వైష్ణవ మత ప్రచార కర్తలుగా నియమించి దళితులను క్రైస్తవ మతంలోకి పోకుండా సమాజంలో మూఢ విశ్వాసాలను తొలగించాలని 18వ శతాబ్దంలో కూడా ప్రయత్నం జరిగించినట్లు దీని ద్వారా తెలుస్తోంది.

## దాసరి వైష్ణవార్చకుల మనోభావాలు

- బ్రహ్మణులకు మాత్రమే పరిమితమైన ఆలయ అర్చకవిధి మాకు ప్రాప్తించడం అమూల్యమైన వరంగా భావిస్తున్నాం.
- చెన్నకేశవుని కృప తమపై ఉందని వీరి విశ్వాసం.
- ఆధునిక ప్రపంచంలో మేం ఏ మూలకు వెళ్ళినా తమ కుల దైవం, సంప్రదాయాన్ని వదలుకోమని పేర్కొంటున్నారు.
- సంస్కృతాభ్యాసం చేశాం. వేదాభ్యాసం చేయాలని మా చిరకాల కోరిక అని అర్చకులు చెబుతున్నారు.
- వేదోచ్చారణకు కావలసిన నియమనిష్టలు, స్పష్టమైన సంస్కృతభాషా ఉచ్చారణ అనే అర్హతలు మా కుటుంబీకులకున్నాయి. వేదాధ్యయనం చేయాలని పేర్కొన్నారు.
- భౌతికమైన సిరిసంపదలు, స్వార్థపరమైన ఏ ఇతర ఫలాలు ఆశించక శతాబ్దాల తమ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వస్తున్నామని చెబుతున్నారు.
- మాకు జాతీబేధాలు లేవు రామానుజ సిద్ధాంతమే మాకు ఆచరణీయం.

---

*48 హరిజనార్చకులు శ్రీ చెన్నకేశవస్వామమి పుట : 23*

*49 హరిజనార్చకులు శ్రీ చెన్నకేశవస్వామి పుట : 25*

- ధనానికీ, ప్రలోభావాలకీ, బలవంతాలకీ లోబడి వేలవేల సం॥రాల స్వధర్మాన్నీ స్వమతాన్నీ తాతముత్తాతల ధర్మవివేకాన్ని కాపాడుకుంటూ వస్తున్నాం.
- బయట అంటరానితనంనకు గురౌతున్నా వైష్ణవ అర్చకులుగా తమ సంప్రదాయం కాపాడుకుంటున్నాం.
- బయట అంటరానివారుగా చూడోచ్చు కాని భగవంతుణ్ణికి అంటరానివారం మాత్రం కాదు అంటారు.
- భగవంతుణి సేవ చేసే అదృష్టం మాకు లభించడం మాకు వరం.
- కులతత్త్వం నుండి బయటపడి మనం సంస్కరించుకుంటే విదేశీయ మతాలను ఆశ్రయించనవసరం లేదు అంటారు ఉప్పులూరు అర్చకులు.
- మత ధర్మాలలో మానవత ధర్మం దాగి ఉంది. దానిని తెలుసుకుంటే మన మధ్య అంతరాలు ఉండవంటారు.

ఐదవ అధ్యాయం

# 5. కళకారులుగా మాల దాసరులు

## 5.0 పరిచయం

మాల దాసరులు ఆయా సమాజాలలో కళాకారులుగా రాణించారు. బయట సమాజాల్లోకూడా దాసరులు ప్రథమ శ్రేణి కళాకారులుగా ఉన్నారు. దాసరులు పుట్టుకతోనే కళాకారులుగా పేర్కొనవచ్చును. సంకీర్తనలు, పాడటం, తంబూర పాటలు పాడడం పూర్వీకులు నుండి అలవోకగా సంక్రమించిన కళలే. 'కళ' అంటే ఏమిటి, 'కళ' కళకోసమా ఎవరిని కళాకారులు అంటారు. మత ప్రచారం కోసం కళలను ప్రచారం చేస్తారా? జానపద కళలు అనేవి ప్రత్యేకంగా ఉన్నాయా? అనే ప్రశ్నలకు వివరణ ఇవ్వడం సులభతరం కాదు.

మాలదాసరులు ఎటువంటి కళలను ప్రదర్శిస్తారని పరిశీలిస్తే దాదాపుగా అన్ని కళారంగాల్లో ఉన్నారు. ప్రాచీన కళల నుండి ఆధునిక కళల వరకు ప్రదర్శిస్తున్నారు.

మానవుని జీవితంలో 'కళలు' అనేవి ఆనందానుభూతులను యిస్తాయి. కళను ఆస్వాదించలేని హృదయం ఉండదు. మానవునికి ఆనందానిచ్చేదానిని కళగా పేర్కొనవచ్చును.

కోల్‌రిడ్జి దృష్టిలో కళయొక్క ప్రయోజనం సౌందర్యమార్గాన తక్షణ మనోరంజనానికి భావాలనూ ప్రేరేపించడం. "The excitement of emotion for the purpose of immediate pleasure through the medium of beauty" [1]

ఆస్కార్ వైల్డ్ "కళను ప్రకృతి అనుకరించును" అని అభిప్రాయపడ్డారు. ప్రకృతిని తీసుకొని కళాఖండ చిత్రీకరించ వచ్చును. సమాజంలో జరిగిన సన్నివేశాలను కళకు అనువర్తింపజేస్తే అది కళ అవుతుంది. సమాజ ప్రభావం కళమీద ఉంటుంది. రష్యాన్సు అభిప్రాయం ప్రకారం 'కళ' కళ కోసం కాదు ఒక సామాజిక ప్రయోజనం కోసం అంటారు ఏదిఏమైనా 'కళ' పట్ల భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

## 5.1 దాసరులు వివిధ రకాలు

వివిధ కులాలలో (శూద్రులు) దాసరులు ఉన్నారు. జానపద గేయ సాహిత్యం గ్రంథంలో ఆచార్య బిరుదురాజు రామరాజు దాసరులలో ఆరు తెగలను మాత్రం గుర్తించారు. మాలదాసరి, భాగవతదాసరి, బుట్టదాసరి, పాగదాసరి, దండె దాసరి, చిన్ని దాసరి, వారు చేసే వృత్తులను బట్టి వర్గీకరించారు.

---

*1. కళాతత్త్వ వివేచన – సాహిత్య విమర్శ పుట : 14*

దాసరులు పొట్టకూటికోసం భిక్షటానం చేసేవాళ్ళే – దాసరులు వైష్ణవ ఆచారం పాటిస్తారు. బ్రతకు దెరువు కోసం సంచారం చేస్తూ జీవనం సాగిస్తారు. 'హరిదాసులు' అనే లఘు సిద్ధాంత వ్యాసంలో (పుట : 181) ప్రభల లక్ష్మీ శారద 11 రకాల దాసరులను గుర్తించింది. వాటిలో మాలదాసరి, మాదిగదాసరి, గడగదాసర్లు కొమ్మా దాసరి, గరుడ గంభదాసరి, హోళియా దాసర్లు అళీయ దాసర్లు, చెంచుదాసరి, బుట్టదాసరి / గుడిసె దాసరులను పేర్కొన్నారు.

క్షేత్ర పర్యటనంలో చాలామంది దాసర్లు దర్శనమిస్తూ ఉంటారు. వారిని లోక వ్యవహారంలో రకరకాలుగా పిలుస్తారు. కనుక కచ్చితం ఒకే తెగలలో ఇద్దరును గుర్తించే ప్రమాదముంది. గొల్లదాసరి, బలిజదాసరి, కూడా ఉన్నారు. వీళ్ళు చేసే వృత్తులను బట్టి దాసరులుగా ఏర్పాడ్డారు. మాలదాసరులకు హరిదాసులుగా తిరిగే సంప్రదాయం ఉంది. కనుక హరిదాసులు వేరు మాల దాసరులు వేరు కాదు. ధనుర్మాసంలో మాలదాసులు హరిదాసులుగా తిరుగుతారు. వృత్తిని బట్టి దాసరులుగా పిలువబడుతున్నారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం భిక్షాటనం చేయటం ద్వారా ఏదోక వృత్తి ద్వారా జీవనం కొనసాగించడం కన్పిస్తోంది. మతాచారంలోనే జీవనోపాధి కన్పిస్తోంటుంది. దాసర్లు తమది రామానుజం మతంగా పేర్కొంటారు. ఈ దాసరులలో మాలదాసర్లుకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. దాసర్లు అందరూ దాదాపుగా వైష్ణవులుగా వుంటారు. వీరు యాచక వృత్తినే అవలంభిస్తారు. రామానుజం అన్ని వర్గముల వారికి ఆశ్రయమిచ్చారు. నిమ్న జాతులందరు వైష్ణవం స్వీకరించారు. భిక్షుకులైన వారందరు దాసరులుగా పిలువబడుతున్నారు.

### 5.2 మాల దాసరులు పోషించే కళలు :

మాల దాసరులు తొలినాళ్ళలో ఆయా సమాజాలు ఆదరించే తంబూర పాటలు, వీధి భాగవతాలు, యక్షగానాలు, ఆదరించినా కాలానుగుణ మార్పులు సహజం కనుక పౌరాణిక గాథలకు భిన్నంగా ఆధునిక పద్ధతులలో హార్మోనియం వంటి వాయిద్య సహకారాలతో సాంఘిక నాటకాలు కూడా ప్రదర్శించి మన్ననలను పొందుతున్నారు.

**కళలు**

| **దృశ్య కళలు** | **శ్రవ్య కళలు** |
|---|---|
| ఉపయోగిక (హస్త కళలు ) చేతి పనులు | శ్రవ్య/ దృశ్య కళలు (లలిత కళలు) |
| ఇసున కర్రలు | సంగీతం |
| తాటాకు గొడుగులు | సాహిత్యం |
| ఊతలు | చిత్ర లేఖనం |
| సవరాలు మొదలైనవి కట్టడం | వాయిద్యాలు |

ఈ కళలను రెండు రకాలుగా పేర్కొనవచ్చును. ఒకటి శాస్త్రీయ కళలు రెండు జానపద కళలు కొన్ని నియమ నిబంధనలతో ఖచ్చితమైన పద్ధతులను పాటించే కళలను శాస్త్రీయ కళలంటారు.

జానపద కళలకు నియమ నిబంధనలుండవు. స్వేచ్ఛగా సందర్భాన్ని బట్టి ప్రదర్శించే కళలను జానపద కళలుగా పేర్కొనవచ్చును. జానపద కళలు, శాస్త్రీయ కళలు భిన్నంగా ఉన్నా ఈ రెండింటి మధ్య

కొంత స్వరూప్యం ఉంటుంది. భారతీయ అలంకారికులు గ్రంథ సంజ్ఞా దర్పణంలో 64 కళలు వివరించారు వీటిని చతుష్షష్టి కళలుగా పేర్కొన్నారు. 64 కళల లక్షణాలను చెబుతూ వీటిని ఉపయోగిత రస ప్రధానంగా రెండు రకాలుగా విభజించారు. కాలక్రమేణా కొన్ని మార్పులు జరిగాయి. హస్తకళలను రసప్రధానమైన వాటిని లలిత కళలుగానూ విభజించారు.

హస్తకళలలో రసప్రధానం కాకపోయినా వాటి సౌందర్య (చిత్రాలు/కొయ్యబొమ్మలు) హృదయాన్ని ఆకర్షిస్తాయి. ఉపయోగిత కళలు జీవనాధరంనకు తోడ్పతాయి. కళజీవోనాపధిక కోసమా, కళ సౌందర్యం మొదలైనవి చర్చనీయాంశాలు.

మాలదాసరులు ప్రధానంగా యక్షగానాలు, బుఱ్ఱకథలు, భాగవతాలు, పౌరాణిక, సాంఘిక నాటకాలు ఆడతారు. జానపద బాణీలలో తంబూర పాటు, తత్త్వాలు పాడతారు.

### 5.3 కళలు - భక్తి - ముక్తి :

కళలను ఆరాధిస్తూ తన్మయత్వం చెందిన మహనీయులున్నారు. కళ కోసం జీవితాన్ని త్యాగం చేసినవారున్నారు. ఏ కళనైనా గౌరవించి ఆదరిస్తే పదికాలాలపాటు జీవిస్తుంది. భారతీయ కళలు ఆదరణకు నోచుకోక మరుగునపడుతున్నాయి. కొన్ని గాత్రంతోనూ వాద్యంతో కూడిన కళలు కొన్ని గుర్తింపుకు నోచుకోని ఆదరణ పొందిన మరికొన్ని వెలుగులోకి రాని కళలు ఎన్నో జానపదులలో సజీవంగా ఉన్నాయి.

కళలను సాక్షాత్తూ దైవ అనుగ్రహంగా జానపదులు భావిస్తారు. ఇదీ మన భారతీయ సంప్రదాయంలో ఒక భాగమైపోయింది. జానపదులు పిల్లనగ్రోవి, తాటాకుతో చేసిన బూర, ఉడుంతోలుతో చేసిన ఫిడేలు (వాయిలాన్) స్వయంగా పాటనికట్టి ధ్వనుల పలికిస్తారు. వీరికి భక్తి భావనతో పనిలేదు.

నాగరిక ప్రపంచంలో భారతీయ సంప్రదాయ ప్రభావం మనపై మనకు తెలియకుండా భక్తి భావన అనేది ఆవహిస్తుంది.

భగవంతుడి సాన్నిధ్యంలో వుంటూ తమ కళలన్నీ దేవునికే సమర్పించాలని దేవుని సేవలో తరించిన భక్తులు లేకపోలేదు. సహజకవి పోతనామాత్యుడు, పదకవితా పితామహుడు అన్నమాచార్యులు, శ్రీనాధుడు, ఆతుకూరి మొల్ల, తరిగొండ వెంగమాంబ సాహిత్య సేవచేసి తరించారు.

దేవాలయాలలో దేవదాసీలుగా ఉంటూ నృత్యం, గానంచేస్తూ, భగవంతుడి సేవకు తమ జీవితాలను అర్పించారు.

సంగీత కళాకారులు పురందరదాసు, త్యాగరాజు, తులసీదాసు, సూరదాసు, భక్త కబీర్‌లు భగవంతుడి సేవలో భక్తిపరవశంతో మునిగిపోయారు. భక్తిద్వారా ముక్తిని (మోక్షం) పొందవచ్చునని నిరసించారు.

మాల దాసరులు ప్రధానంగా భక్తి తత్వము ద్వారా మోక్షం లభిస్తుందని వీరి విశ్వాసం.

### 5.4 కళలు ప్రదర్శనారీతులు

#### జానపద ప్రదర్శన - కళలు

జానపద కళారూపాలు, కళా ప్రదర్శనలు తొలిదశలో జానపదుల కళారూపాలు స్వతసిద్ధంగా పరిణతి చెందాయి. జానపద కళలు శాస్త్రీయ కళల కంటే భిన్నంగా ఉంటాయి. ప్రజల జీవన విధానం నుండి

ఆటుపోట్లు, సుఖదుఃఖాల నుండి ప్రతిబింబించినవే జాపపదకళలు. అదే విధంగా మాల దాసరులలో ప్రదర్శించు కళలలో వాళ్ళ జీవిత ఆచార సంప్రదాయాలు ప్రతిఫలిస్తాయి.

దాసరులలో ప్రధానంగా పాటకు, ప్రాధాన్యత యిస్తారు. వీరు పాడేపాటకు సంగీత వాద్య సహకారం ఉంటుంది. తంబూర, (లేదా) అంజలు, (లేదా) దక్కి సహకారం ఉంటుంది. దాని సహాయంతో పాటలకు సొంత బాణాలు కట్టుకుని అలవోకగా పాడతారు.

తంబూర పాట కదా! అనుకుంటాం. తంబూర శృతికి బాగా ఉపకరిస్తుంది. దక్కి తాళంనకు సహకరిస్తుంది. ఈ రెండింటిని అనుసరించి పాటపాడతారు. శృతిలయ సహకారంతో గాత్రం సరిచూసుకుని పాటను (లేదా) సంకీర్తనం / కీర్తలు పాడతారు. దాసలు పాటలలో కూడా శాస్త్రీయత ఉంటుంది. కొన్ని సందర్భాలలో తంబూర, డక్కు, అంజలి ఒకే సందర్భాలలో వాయిస్తూ (మీటుతూ) శ్రావ్యంగా పలురకాలుగా వాద్యం వాయించి శ్రోతలను మంత్ర ముగ్ధలను చేస్తారు.

వివిధ సందర్భాలలోను పండగ దినాల్లో దాసర్లు ప్రదర్శిస్తారు.

## వైయోక్తికం / ఏకరూప కళలు

దాసర్లు సామాన్యంగా బృందాలుగా వెళ్ళి ముందు నిర్ణయించుకున్న ప్రకారం వివిధ కళలను ప్రదర్శిస్తారు. దాసర్లు బృందాలుగా వెళ్ళిన ప్రదర్శించవలసిన కళలు ఏకరూప సంబంధమైన కళలుంటాయి. వాద్య సహకారం కాకుండా హరికథ మరియు కంజరి కథ, ఒక్కరే చెబుతారు. ఇటువంటి వాటిని వైయోక్తి కళలగా భావించవచ్చును. హరికథ, కంజరి కథలు ప్రధానంగా వైయోక్తికమైనది ప్రేక్షకులను అలరించే సమర్థత నైపుణ్యం దాసర్లులో కలదు. కంజరి కథలు 1980 ప్రాంతం నుంచి ప్రాచుర్యంలోకి వచ్చాయి. హరికథను కూడా దాసర్లు వివిధ బాణీలలో పాడతారు. జానపద బాణీలలో కూడా పాడగలరు. ఇవి వైయోక్తిక కళారూపాలు. కొన్ని సందర్భాలలో వాద్య సహకారంతో వైయోక్తిక కళలు ప్రదర్శిస్తారు.

పండగ రోజులలో దేవాలయాల దగ్గర ప్రదర్శిస్తారు.

## 5.5 కళా బృందాలు

### శ్రీ షిర్డి సాయి భజనా బృందం

శ్రీ దత్తసాయి సేవా సంక్షేమ సంఘం రి.నెం. 641/2005గా ఏర్పడి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ శ్రీ షిర్డి సాయి భజనా బృందం కూడా నడుపుతున్నారు. రాజమండ్రి వాస్తవ్యులు గెడ్డ వెంకట మురళీధర్ తండ్రి చంద్రమౌళిదాసు భజనా బృందానికి నాయకత్వం వహిస్తూ 'తాళ భజన బృందంగా' తిర్చిదిద్దారు. ఈ బృందంలో 15 మంది ఉంటారు. ప్రధాన గాయకులుగా మురళీధర్, గోపాలరామ, రామసాయి, పి. శ్రీదేవి, యు. స్వామి, కె. దుర్గ, మొదలగువారు పాడగా చంద్రశేఖర్, డోలక్, నాగు, కంజరి, వాద్యసహకారం అందిస్తుంటారు. వీరు వైష్ణవ శైవ ఆధ్యాత్మిక భక్తిగీతాలను ఆలాపిస్తారు. మన రాష్ట్రంలోనే గాక ప్రక్క రాష్ట్రాలలో కూడా ఏకాహం, సప్తహంనకు వెళ్ళి షిర్డి సాయి భజనా బృందం ప్రశంసలు పొందినట్లు పేర్కొన్నారు.

విశ్వేశ్వరాయ నరకాంత తారణాయ
కర్ణామృతాయ శశిశేఖర ధారణాయ
కర్పూర కాంతి ధవళాయ జటాధరాయ

దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ॥
ఓం నమఃశ్శివాయ షిర్డి సాయిశ్వరాయ
---------------------

గౌరీ విలాస భువనాయ మహేశ్వరాయ
పంచాననాయ శరణాగత కల్పకాయ
శర్వాయ సర్వ జగతాముదిపాయ తస్మై
దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ[2] ఓం నమఃశ్శివాయ॥

**రంగదాసు కళా బృందం**

కోనసీమలో అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామంలో 30 కుటుంబాల దాసర్లు నివసిస్తున్నారు. ఆచార సంప్రదాయాలు కళల పట్ల అభిరుచికలవారు. తాతల నాటి నుండి సంక్రమించిన కళలను పోషిస్తూ వస్తున్నారు. ఇచ్చట దాసర్లు పమ్మి రంగదాసు 80, పమ్మి నరసింహదాసు 78, పమ్మి జగన్నాథం 75, పమ్మి తాతాబుచ్చియ్య 68, మొదలైన కళాకారులతో 'రంగదాసు కళాబృందంగా' ఏర్పడింది. జానపద, పౌరాణిక, చారిత్రక గేయ గాథలు, కథలు, పదాలు పాడడంలో మంచినేర్పులు. తంబూర పదాలు పాడడంలో రంగదాసు బృందం పెట్టింది పేరు. నూత్న ప్రయోగాలతో సొంత బాణీలు కట్టుకుని పాడడంలో వీరికి వీరే సాటి శరత్కాలంలో ఇంటి నుండి నెలలు తరబడి వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు యిస్తారు. దాసరి కథలు ప్రజల ఆదరణ పొందాయి.

సారంగధర, నలదమయంతి, దేశింగరాజు కథలు, మగ్గురు మరాఠీ కథలు, కాశీమజీలి (70) కథలు, చింతామణి మూడు రాత్రుల కథలు, జైమిని భారతం 5 రాత్రుల కథలు, శుకస్తశతి కంభోజరాజకథలు మొదలైనవి పాడేవారం అని రంగదాసు పేర్కొన్నారు. ఒకప్పుడు మాలపల్లెలో ఎవరైన మరణిస్తే వారి ఆత్మ శాంతి కొరకు మూడు రాత్రులు కథలు చెప్పించేవారు. ఇది ఆనవాయితిగా వస్తున్న ఆచారం ఇప్పటికి కొందరు కొనసాగిస్తున్నారు. క్రైస్తవ మత ప్రభావంతో ఈ ఆచారం మరుగైపోయింది. 'రంగదాసు బృందం' ఉభయగోదావరి లో విజయనగరం, విశాఖపట్నం మొదలైన ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానం పొందారు పల్లంకుర్రు గ్రామస్థులు తాళ్ళబత్తుల వీరాచార్యులు రంగదాసు బృందానికి మూడు కాసుల బంగారు బహుకరించి సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలు ఇప్పటికి మరిచిపోలేమని రంగదాసు గుర్తుచేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాకారులుగా గుర్తించి కళాకారుల ఫెంక్షన్ నెలకు 500 రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని పేర్కొన్నారు. జానపద బాణీలు కళలు మరుగన పడుతున్నాయి. ఈ కళలను పోషించవలసన బాధ్యత నేటి తరంపై ఉందని రంగదాసు అన్నారు. [3]

---

*2. ముఖాముఖి : మురళీధర్, రచన వశిష్ట మహర్షి సేకరణ 18/11'2010*

*3. ముఖాముఖి : రంగదాసు 81 సం॥లు 06-01-2011 (ఇసుకపూడి) తూ.గో. జిల్లా*

**జముకల బృందం**

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలుకా అయినవిల్లి గ్రామస్తులు బొండాల దాసు, దాసరులు జముకల కథలు చెప్పడంలో సిద్ధహస్తులు. జానపద కథలే ఎక్కువ పాడుతూ ఉంటారు. ఇద్దరు లేక ముగ్గురు ఉంటూ ఇద్దరు జముకలను వాయిస్తూ మూడువాడు వంతపాడుతూ కథలు చెబుతూ ఉంటారు.

బాలనాగమ్మ, సారంగదర విజయం, ముగ్గురు ముఠాలు, నాగలోకం – సాహసగాధలు, మూడు రాత్రులు చెబుతారు. మాలలు, లేదా దాసర్లు మరణించినప్పుడు దినకార్యమునకు మూడు రాత్రులు సాహసగాధలు వీరగాధలు చెబుతారు. జముకుల కథలు కోనసీమలో ప్రచారంలో ఉన్నాయి. నేడు ప్రజల ఆదరణ తగ్గిపోయింది. మా పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.[4]

**లోహిదాసు కళా బృందం**

పశ్చిమ గోదావరి జిల్లా జిలుగుమెల్లి దాసరులు కళాకారులు పేరు పొందారు. జంగారెడ్డిగూడెం పరిసరప్రాంతాలలో ఏ కార్యమం జరిగిన లోహిదాసు కళా బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవలసిందే. తిరుక్కోళూర్ లోహిదాసు బృందం పూర్వీకులు యక్షగానాలు ప్రదర్శించే వారు. యక్షగానాలు ప్రదర్శించడానికి కళాకారులు 15 మంది ఉండవలసి ఉంటుంది. కనుక బుఱ్ఱకథలు, తంబూర కథలు పాడతారు. సారంగధర విజయం, జంచులక్ష్మి కథ కాంభోజీరాజు, బొబ్బిలి కథలు పాడతారు. బుఱ్ఱకథలు పల్నాటివీర చరిత్ర, బాలచంద్రుడు, అల్లూరి సీతారామరాజు, డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి కథలు పాడతారు. మాలల యింట్లో ఎవరైన మరణిస్తే దిన కార్యం రోజున మూడు రాత్రులు వీరతత్త్వనికి చెందిన తాంబూర కథలు పాడతారు. మా తరంతోనే అంతరించే దశకు కళలు చేరుకున్నాయి. ఆదరణ కరువైయింది.[5]

**వీధి వెంకట నరసింహచార్యులు భజన బృంధం**

వీధి వెంకటనరసింహాచార్యులు ఉప్పులూరు చెన్నకేశవ స్వామి ఆలయ అర్చకులు ప్రస్తుతం ఈ దేవాలయానికి భజన గురువుగా కొనసాగుతూ దేవాలయ సాంస్కృతిక కార్యక్రమాలను చూసుకుంటారు. ప్రతి శనివారం దాసులంతా తాళ భజన చేస్తారు. డోలక్, హార్మోనియం. తాళాల సహకారంతో భక్తి శ్రద్ధలతో భజన చేస్తారు. చెన్నకేశవస్వామి పై భక్తిగీతాలు, పాడతారఋ. వైష్ణవ తత్త్వాలు సంకీర్తనలు కూడా పాడతారు. మధ్యలో తాంబూరతో వైష్ణవ తత్త్వాలు పాడతారు.

పల్లవి : మా పురమున వెలసిన కేశస్వామి
మా పిలుపును వినరావయ్యా ॥మా॥ 2

పల్లవి : తొలగునులే మా కష్టాలు
ఇక కల్గునులే సిరి సంపదలు ॥మా॥ 2

---

*4. ముఖాముఖి సంభాషణ : బొండాల ఏడుకొండలు : 25.5.211 (అయినవిల్లి) తూ.గో. జిల్లా*

5. ముఖాముఖి సంభాషణ : కార్యకూడి జనార్ధన: 25.8.2010 (ఏలూరు) ప.గో. జిల్లా

పువ్వులేనే దోసిట దూసి
చేసేనులే నీ పూజలు ॥మా॥2
హృదయంనే హారతి చేసి
వెలుగింతునులే నీ సన్నిధిలో ॥మా॥2
నిన్ను కొల్చే భక్తులందరు – సేవింతురు నీపదములనే
నిను పిల్చే పిలుపులతోనే – నీవు మాకు కన్పించావు
నీవే మా కుల దైవంగా – ద్యానింతు నామధుర భావనలో స్వామి ॥మా॥2

పల్లవి : నన్నేలవా చెన్నకేశవా
కన్నీటి పాదాలు కడిగేను స్వామి ॥2॥

వచనంఫ ఏ చోట కన్నా నీ రూపమే
ఏ నోట విన్నా నీ నామమే
మంగళకరము మార్గము చూప
మాదిలో వెలసిన శాంతి స్వరూప
॥నన్నేలవా॥ 2

తానువు మనస్సు అర్పించమన్నావు
అందుకో అందుకో అందుకో దేవా
నాలో ఏదో వేదనా నా కేల ఈ వింత సోదనా
మనసారా చేసేను ఆరాధన
ఆనందముగా చేతూ ఆత్మర్పణ[6] ॥నన్నేలవా॥ 2

## 5.5 నాటక సమాజం

### శ్రీ వేంటేశ్వర నాటక సమాజం 1930

క్రీ॥శే॥లు కారెంపూడి దేవేంద్రుడిని ఖండవల్లి గ్రామస్థులు నాటక పితామహుడుగా పేర్కొంటారు. నాటక సమాజం ఏర్చిన దేవేంద్రుడు. దేవేంద్రుడు "సీతారామ కళ్యాణం నాటకం"లో రావణ బ్రహ్మ పాత్రను పద్యగాన మాధుర్యంతో ప్రేక్షులను రంజింపచేసినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

కారెంపూడి జగన్నాధం (80) శ్రీకృష్ణ విజయం, మాయబజారు, పడకసీను, వంటి నాటకాలలో శ్రీ కృష్ణుని పాత్ర అద్భుతంగా రక్తి కట్టించుట్లు పేర్కొన్నారు. కారెంపూడి జగన్నాధం ప్రఖ్యాత రంగస్థల నటుడు షణ్ముఖ ఆంజనేయ రాజుకి ప్రియశిష్యుడు.

హరిదాసోం నాగభూషణం (73) రామాంజనేయ యుద్ద నాటకం / జాంబవంతుని పాత్ర

*6. పాడినవారు : వీధి నరసింహాచార్యులు, వీధి సింధూ, సామిత్ర, నాగవర్ష, శ్రావణి, మౌర్య,*
*ముఖాముఖి : 25.05.2010, వీధి వెంకట నరసింహాచార్యులు ఉప్పులూరు ప॥ గో॥ జిల్లా*

మాయాబజారులో లక్ష్మణుని కుమారుడు / దుర్యోధునుడు వంటి పాత్రలు పోషించి ప్రజాదరణపొందారు. రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలలో వందల గ్రామాలలోను పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు. నాగభూషణంగారి తండ్రి క్రీ।।శే।।లు కౌశికదాసు తంబూర పాటలు పాడడంలో సిద్ధహస్తులు. మాతంగస్త్రీ, కలకంటి స్త్రీ పాత్రలు ధరించి ప్రజలను ఆశ్చర్య పరిచేవారు. శశిరేఖ పరిణయం, శ్రీకృష్ణలీలలు నాటకంలో స్త్రీ పాత్ర కౌశికదాసుగారే చేయాలని పట్టుపట్టేవారంటు తన కుమారుడు నాగభూషణం పేర్కొన్నారు. కారెంపూడి లక్ష్మయ్య తంబూర పాటలు పాడడంలో మంచి ప్రవీణుడు. ప్రస్తుతం వృద్ధకళాకారుల జీవన భృతి 500/- రూ।। ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందచేస్తుంది.[7]

**వెంకటేశ్వర నాటక సమాజం 1935**

పశ్చిమగోదావరి జిల్లా ఖండవల్లి ముక్కామల గ్రామం మాల దాసులకు పెట్టింది పేరు. ఈ గ్రామంలో దాసులు వాస్తు, వెద్యం, హస్త కళాకారులు మరియు నటులు ఉండడం వలన ఈ గ్రామంలో నిమ్నకుల వారికి ఎక్కువ అవసరం ఉండేది. 1935 సం।। కారెంపూడి సుబ్బారావు వెంకటేశ్వర నాటక సమాజం ఏర్పాటుచేసి ఆధునిక నాటక రంగం వైపు దృష్టి పెట్టి నటులను తయారు చేశారు. సుబ్బారావు తమ్ముడు హార్మొనిస్టుగా వివిధ ప్రాంతాలల్లో నాటకాలు ప్రదర్శించడం ప్రారంభించారు.

కీ।।శే।।లు కార్వంపూడి వెంకటస్వామి (1936) దుర్గ నాట్య మండలి స్థాపించించారు. హార్మనిస్టు సుదర్శన్‌తో రెండు బృందాలు దాసులు విడిపోయి ఆంధ్రదేశంలో వందాలది నాటకాలు పదర్శించారు. ఖండవల్లి గ్రామంలో భూపతి ఆంజనేయరాజుగారు బొబ్బిలి యుద్ధంలో 'ఋషి' పాత్ర అద్భుతం వేసేవారు ఆంధ్రదేశంలో మంచి గుర్తుపు ఉన్న వ్యక్తి. దాసరుల నటనకు పద్యా పఠానికి ముద్దుడై వేయినూట పదహార్లు కానుకగా సమర్పించారని దాసోహం భూషణం పేర్కొన్నారు.

**తాళ్ళూరి చిన్న అప్పలస్వాయి భాగవతార్ (1920 1986)**

తూర్పుగోదావరి జిల్లా రాజాపూడి గ్రామం అప్పల స్వామిది మాలదాసుల కుటుంబం. లేబర్ స్కూల్ చదువుకుని ఉపాధ్యాయుడిగా ఎదిగాడు వృత్తిరీత్యా దాసరులు కాబట్టి తంబుర పాటలు పాడడం పట్ల అభిరుచితో విలక్షణంగా తంబూరతో హరికథలు చెప్పడం ప్రారంభించాడు. ఆయన రామయాణం, భాగవతం, మహభారతం మొదలైన కథలు ఆఖ్యానలను చెప్పడంతో ప్రభుత్వ సమాచార శాఖ గుర్తించి తి.తి.దే. తంబూర ఆస్థాన గాయకులుగా ఉన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు నెలంతా అప్పలస్వామి చేత హరికథలు చెప్పించేవారు. ద్వారాక తిరుమతి, సింహచలం వంటి దేవాలయాలలో ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ వారు అధ్యాత్మిక కార్యక్రమాలు వీరుచేత నిర్వహించేవారు.

అప్పలస్వామి గౌరవ వేతనంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు, మరియు ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ వారు గౌరవ వేతనం అందించే వారు. అప్పలస్వామి భాగవత్ చాలా శ్రవ్యంగా పండిత పామరులకు అర్థమైయేవిధంగా తంబూరతో హరికథలు చెప్పడంలో ప్రావీణ్యం సంపాధించారు.

*7. ముఖాముఖి సంభాషణ : కారెంపూడి జగన్నాధం, 80 హరిదాసోం నాగభూషణం 73 : 28.8.2010; ఖండవల్లి*

అంబేద్కర్, ఏసుక్రీస్తు జీవిత చరిత్రలను కూడా తంబూరతో వివిధ పద్దులతో స్వయంగా రచించుకుని పాడేవారు. తి.తి.దే. అప్పలస్వామి వాగ్గేయకారునిగా ప్రసంశించింది. ఈ కళ ఆయనతోనే అంతమైపోయింది.

1986 సం॥ మరణించగా ఆయన గౌరవార్థం రాజపూడి అప్పలస్వామి స్వగ్రామంనకు హరికథ కళాకారులను పంపించి ఆయన జీవిత సేవాలకు హరికథ చెప్పించారు. వైష్ణవ తత్త్వలు, వైష్ణవ సంకీర్తనలు వందాల సంఖ్య తంబూరతో గానం చేయడంతో పండితుల ప్రశంసలు అందుకున్నారు.[8]

### 5.8 హరిదాసులు - నగర సంకీర్తనలు

హరినామ సంకీర్తనం వివిధ రకాలుగా ఉంటుంది. నామ సంకీర్తనకు దేవాలయాలలోని విశిష్టత ఉంటుంది. అంగభోగాల రంగభోగాల రెండు విధాలు అర్చన జరుగుతూంది. మేలుకొలుపు (ప్రభాత సేవ) ఉప్పవడం అభ్యంజనం, అభిషేకం, నలుగు (ప్రసాదనోత్సవం), పుష్పాంజలి, తోమాలియా (మాల కైంకర్యం) ఆరగింపు నైవేద్యం, కొలువు వేం చేపు (ఆస్థానం) తిరువీధుల (ఊరేగింపు సేవ) బీడా సేవా, ఉయ్యాల సేవ (డోలోత్సవం) పవ్వళింపు (ఏకాంత సేవ) తలుపు పాటలు (సంవాద గేయాలు మొదలైన దివ్యోత్సవాలు జరుగుతుంటాయి. తిప్పతిరునాళ్ళు పల్లకీ సేవ, పారువేట.. దొంగ దోమ... మొదలైనవి దేవాలయ సంప్రదాయ, వైష్ణవ ఆచార వ్యవస్థను బట్టి రూపుదిద్దుకున్నాయి. అర్చామూర్తిని గేయ రూపాన కీర్తించడమే సంకీర్తన సేవగా పేర్కొంటారు. దేవాలయ ఆనవాయితీనిబట్టి స్వామివారి సేవ జరుగుతోంది. ఉప్పులూరు దేవాలయంలో ఇదేవిధంగా మాల దాసరులు వైభవంగా జరుపుతారు.

**సంకీర్తనలు నాలుగు రకాలుగా పేర్కొన్నారు.**

1. హరినామం నిరంతరం కీర్తించడం గుణ సంకీర్తనం.
2. నామ సంకీర్తనం. మహావిష్ణు సహస్ర అనంతకోటి నామాలు కీర్తించడమే నామ సంకీర్తనం.
3. లీలా సంకీర్తనం : శ్రీకృష్ణ బాల లీలలు అలాపించడమే లీలా సంకీర్తనం.
4. భగవంతుణ్ణి తానుగా బావించుకుని (మధుర/శృంగార...) భక్తి భావనలో కీర్తించడం బాధ సంకీర్తనం.

'నోరు నవ్వంగ హరికీర్తనుడవడేని' అంటూ హాయిగా నోరారా హరికీర్తన చేయలేనివాడు తల్లుల కడుపుచేటు యని పోతన తన భక్తి భావనను ప్రకటించాడు. ఒక బృందంవగా (లేదా) సమూలంగా హరికీర్తనలు పాడుకుంటూ వేకువజామున ఊరంతా తిరుగుతూ స్వామి సన్నిధి చేరుకుని స్వామి కీర్తించడాన్ని నగర సంకీర్తనం అంటారు.

సంకీర్తనం : 1...

సంకీర్తనం : 2...

సంకీర్తనం : 3...

---

*8. ముఖాముఖి సంభాషణ : టి. సత్యశ్రీరామ మహేష్‌బాబు: బెలపు అప్పల నర్సయ; 75 సం॥; రాజపూడి 9.3.2011 తూ.గో.*

**కీర్తనం :** నవవిధ భక్తి మార్గలలో ఆచరణలో రెండోవది. కీర్తనమంటే భగవంతుణ్ణి కీర్తిని నలు దిక్కుల వ్యాపింపచేయటం 'ఏకేన కీర్తనమ్' ఒక వ్యక్తి ఒంటరిగా గానం చేయుదానిని కీర్తనమని సామూహికంగా నలుగురు కలసి చేసే దానిని సంకీర్తనమని అంటారు. కీర్తనమ్ రాగయుక్తంగా తంబూర హార్మోనియం సహాయంతో అద్భుత లీలలను నామాలను కీర్తించిచు మనస్సును లగ్నంచేసి భక్తుడు తరించడం

ధనుర్మాసాన వేకువ ఝామునే శ్రీహరి కీర్తనాలు పాడుకుంటూ నగర సంచారం చేసే భక్తులు హరిదాసులుంటారు. ఆలయంలో వుండి స్వామి కైంకర్యం చేసే దాసులు కూడా ఉంటారు. కీర్తన సర్వలోకస్య సమారాధన సాధనమని లోకోక్తి. కీర్తనలు వివిధ రకాలుగా పేర్కొనవచ్చు. మేలకొలుపు పాటలు, హెచ్చరికలు, మంగళహారతులు, పొగడ్తలు, లాలిపాటలు మొదలనవి. దాసరులు, హరిదాసులు వంశచారంగా ఆలపిస్తారు. కీర్తన అనేప్పటికి సాధారణంగా భగవంతుని గుణగణాలను పొగడటం, నిందస్తుతిలో పాడటం, సంవాదాలు కరుణతో ఆలపించటం కన్పిస్తోంది. హరిదాసుల్లో మాలదాసర్లులో ఒక ప్రత్యేకత ఉంటుంది.

ఆరవ అధ్యాయం

# 6. మాల దాసరుల మౌఖిక లిఖిత సాహిత్యాంశాలు

## 6.0 పరిచయం

దాసర్లు సాహిత్యాన్ని రెండు రకాలుగా పేర్కొన్నారు 1. మౌఖి రూపం 2. లిఖిత రూపం మౌఖిక భాష నిత్యవ్యవహారంలో ఉంటుంది. దాసరుల సాహిత్యం మౌఖిక ప్రచారంలో ఉంది. దాసరుల అలవోకగా తంబూరను మీటుకుంటూ తత్త్వాలు స్త్రీ పాటలు, శృంగార, హాస్య, మంగళహారతి పాటలు, సంకీర్తనలు, త్రిపదలు, రగడలు వంటివి శ్రావ్యంగా పాడుకుంటారు. ఇవి మౌఖిక రూపంలో ఉన్నాయి.

దాసరులు పాడుకునే తత్త్వాలు, మంగళహారతి, సంకీర్తనలు, స్వయంగా రచించినవి. ఇతరులు రచించినవి. దాసరులు శ్రావ్యంగా పాడతారు.

మానవ సమాజానికి జానపద భాష ఆవశ్యకత ఉంది సామాజిక మార్పులను అనుసరించి లోకంలో భాషకూడ మార్పు చెందుతుంది. మానవుడికి జ్ఞాన విజ్ఞానాల సముపార్జనకు సహాయ పడుతుంది. కనుక ఆ క్రమంలో జానపదుల భాషలలో కూడ మార్పు సహజం.

జానపదుల వ్యవహారంలో ఉన్న భాషను ఉపయోగించుకుని తమ సంస్కృతిని పెంపొందించుకుంటారు. కళలను వృద్ధి చేసుకుంటారు. సౌందర్యారాధనకు భక్తి తత్త్వానికి ప్రబోధించడానికి మౌఖిక సాహిత్యం ఇతోధికంగా తోడ్పడుతుందుని చెప్పాలి. దాసర్లుల సమూహమేగాక మొత్తం సమాజాన్నే వైష్ణవ భక్తి తత్త్వం ద్వారా దాసర్ల ప్రభావితం చేయకల్గుతున్నారు.

ఆంగ్లేయులరాకతో కోస్తాలో క్రైస్తవ మిషన్ పాఠశాలలు లేబరు బడులు రావడంతో దాసరులు మొదటి తరంవారు ముందుకు వచ్చి చదువుకున్నారు. వారిలో కొంత మంది కొన్ని రచనలు చేశారు. ఆంగ్లేయుల రాక పూర్వం దాసర్లులలో విద్యాగంథం ఉన్నావారు లేక పోలేదు. అనడానికి దాసర్లు తెలుగులో రచించిన తాళ పత్రలే ఇందుకు సాక్ష్యం. ఈ తాళ్ళ పత్రాలు గ్రంథాలు కావు జ్యోతిష్య, మంత్ర, వైద్యశాస్త్రానికి సంబంధించినవి.

## 6.1 తత్త్వాలు :

పద్యం : స్త్రీల ముఖము చూసి చిత్తము
నిలుకడ చేయలేక నరుడు చెడునది
ఏటి గట్టు మ్రాను ఎందాక నిలుచురా

విశ్వదాభిరామ వినురవేమ
పాప జాతి నరుడు పరపతి కూడుట
చేప జిహ్వారుచికి చిక్కుపడుట
లేనెవంటి యీ తెగువతో నాల్గుట
చూసివిడువరిట్టి వేమా !

సీ॥ పద్యం : అరయి సద్గురుని పాదాబ్జిచే జలము
తలధరించిన సకల తీర్థములు
కణంబు స్నానము చేసిన ఫలములభించు
ఇంపలరనొసంగు పాద తీర్థపావనంబు చేసి
భవనార్ధిని దాటి పరము జేర్చు
పాప, పంకలమునెల్ల పరంగ నెట్టించు
న జ్ఞానముందు భాపు,
సుజ్ఞానము జెంది మరపు లేని తెలివి
కలిగించు తీర్థమహిమ.

సీ॥ పద్యం : అటుగాన నమబూజులు స్పర్శ వేదులు
సరిగామ విధృమోషి చెలువు
ఒప్పు గురుడైన చేష్టలుడిపి జీవశంకము
తన రూపుగాచే మొనరంగచి
ద్రూపికనుకంట చూపి మరపులేని
తెలివికలిగించు తీర్థమహిమ

**బలిచక్రవర్తి గురువుతో చెప్పిన పద్యం:**

మృత్యువు అనగా తాను వేరు దేవుడు వేరు అనక అద్వైత భ్రమ నశించుట చేసే మృత్యతత్త్వము దాని జయించిన వాడని అర్థము.

పద్యం : చనినీరిర్వురు చక్రవర్తులు
మహిచక్రంబు పాలించి ధర్మ
దిరూడునే జనినారు
పోషదష మహారాజులే
మహేంద్రు భులై చనుబోవారలు
మూటగట్టుకుని మైశ్వర్యంబు గొంపోయిరే !
యనగా రాజ్యనేలా వైభవములేల
ధర్మములేనిచో

వారి జాక్షులందు వైవాహికములందు
జకిత గోవుల రక్షణయందు
ప్రాణవిత్తమాన భంగమందు
బోంక వచ్చును నదిపా॥

శ్లోకం : సత్యమే బ్రహ్మ
తపో బ్రహ్మం
ఇంద్ర నిగ్రహం బ్రహ్మం
సర్వభూత దయా బ్రహ్మం
బ్రాహ్మణ లక్షణమే
చండాల లక్షణమే

సీ॥ పద్యం : యశ్శాంత ఇది మద్యమే నవాకరచరణము
న నామగోత్రమే న సూత్రమే నోవర్ణన
నోజాతి నో సూత్రమే పురుషాణ నపుంసమే
కచస్త్రీ, నాకారం వైవికారం, పాపంనావా
నవాజనన మరణమే నాస్తి పుణ్యమే సద్గురుమే తమేనమామి

తత్త్వ సామెతలు : ఉత్తమమే తత్త్వ చింతాచ, మధ్యమమే శాస్త్రి
చింతనమే, అధమా తీర్థయాత్ర
కృషితోనాస్తి దుర్భిక్షమే,
జపతోనాస్తి పాతకమే,
మౌననేకల మాకు సాస్తి జాగరుతో భయనాస్తి
దేశసేకంటే దేవతార్చనలేదు
సానుభూతికంటే ఎక్కువలేదు
స్వార్థ పరతకంటే చావులేదు.

నీతిపద్యం : ధనమును విద్యయు
వంశంబును దుర్మదులకు
మదంబోరించునే
సజ్జనులైనవారి కడకు నయును
వినయము నీతియెతెచ్చు

శ్లోకం : నుర్వీనాదా !! సర్వ శూన్యం
మయం రూపమే జన్మ శూన్యమే
సర్వభావతమే ! జన్మభావేనామృత్యుశ్చ
పరిపూర్ణమే స్వభావతమే

పద్యం : జగములన్నిమాయ, జన్మముల మాయ
తనవులన్నియు మాయ
రుసుమ్మి మాయకన్న వేరే మహిమలు లేవ
మాగురు వరేణ్యవలన, వరమువలయు

పద్యం : ఆశయ నేడి దానిగోసి యగలేక
మోసబుద్ధి మనమునగువారు
కాశివాసులైన గనబోరు మోక్షము
విశ్వదాభిరామ వినురవేమా !

ఈ పద్యాలు, నీతి తత్త్వాలు, మంగం చక్రదాసు 92 సం॥ తంబూర మీటుతూ పాడుతుండగా సేకరించాను.)

**తత్త్వాలు : 1**

1. ఏ జన్మము ఏమి జీవము
యీ మాయ కాయం ఎన్నాళ్ళ బ్రతుకిది
మున్నాళ్ళు ముచ్చట గురుసేవ చేయునది
ఏమి జన్మమ ఏమి జీవనము
ఏమి శాశ్వతము ఏమి సౌఖ్యము ఏమి నా ప్రారబ్ధ కర్మము స్వామినన్నిటు చేసే మరచేను
॥ఏమి జన్మము॥

2. దండిగా భూమండమున ఒందురులు కూడంగ శుక్ల శోణితము
పై బడ అండమై గర్భమున పిండ రూము దాల్చుచుండు గదా,
అందులో శ్రమతల్లి తండ్రులకైనా తెలియబడదుగా,
యీ పిండకోశము నిండు దినములు గండమేనుగదా !
కొండ గృహంలో నుండు గదిని,
గుండెలదరు చుండమదిని యుండలేనని జననమైతిని
॥ఏమి జన్మము॥

3. గర్భనకరము దాటి భూమిలో
నిర్భయముగా నిలుతయుండే
దుర్భరంబైనట్టు వ్యాధులు
గొబ్బునను కూలంగద్రోయుగదా

నిర్భాగ్యతను విధి ఆశ్చర్యంబు గర్తుగోరుగదా !
ఆబాల ప్రాయమున లాభలోభములు
తెరుగుదామె గదా తనకు ఏమి భయములేకుండగా
శుభాసంమేమి భూసురుడు జేసెను

॥ఏమి జన్మము॥

4 ఏమి చెప్పిదు యద్వసంబున
కోమలాంగులమోము చూచిన,
తామస గర్భాకుల కైన,
కావరము కనుగప్పియుండును కదా !
ఆ సమయమున పరమ భామల యెడల
మమకారమిడిను గదా మన మనస్సు
భ్రమ జెంది మరియొక, కమల నేత్రను
పెండియాడి, విమలమగు సుజ్ఞానమిడిచి
పుత్రులను గని భ్రమజెందెటి

॥ఏమి జన్మము॥

5. పుత్రమిత్రులు సందడి మాత్రమే కౌమారమున
అతి సూత్రములను పాత్రుడై యుండవలెకదా !
తాపత్రయములు తగులకొని
దిగులొందుచుండు కదా !
వటపత్ర శయనుని మరచి వుండు గదా !
గుత్తము గాలోగిండ్లు గాదెలు కట్టి వుత్తచేతులు పోవుచుండిరి

॥ఏమి జన్మము॥

6. దారువటి దదదద, వణింకెన
కోరికనెడ బాయకవుందును
రారు తన వెంట యవ్వరు
వృద్ధాప్యమునైన ధారమున
తెలియవాడెయు గదా,
యీ ఘోరమగు సంసారమే
తుదికోరు చుండుగదా,
గుర్తెరిగి యిలలో అరమరకలు

లేనట్టి యడ్ల రామదాసుగారు
రచించె విది [1] ॥ఏమి జన్మము॥

**తత్త్వము : 2**

విధికృతమొటులను, అదిగన వశమా
నుదుటును వ్రాసిన నా విధి ధాతయు
కొదువు వున్నవారికి వుండదు ఆయువు
పేదవారు నూరేండ్లు బ్రతుకుదురు
ఆదరించకలియలేదు పాపము
అమిత ధనము కల్గి భిక్షపెట్టుడు ॥విధి॥

పాడిపంటయు పశుపత్రాదులుతో
కట్టిన గృహము విడువ సేవకులు
లాశ్రిత వర్గం అడుగులకు మడుగులెక్కి
వెంతో కడమాది ధనము కలిగియుండిన
కడుపునిండ అన్నమైనతినడు ॥విధి॥

యుగమందున కడుపునిండా
అన్నము దొరకదు ఇల్లులేదు ఇల్లాలు లేదు
యింత గుడ్డ సీలకైనా లేదు కులమువారు
పంచ చెరనివ్వరు కూలీ కేగ సత్తువైనాలేదు
భరియింపజాలను భగవంతుడా నా పేదరికం
దాటు ధన్నమున్న కోరిక తెలచ్చి పెట్టికుంటిని
భార్యను చారనగలు తెమ్మనూచు తిట్టును
పరులుతోను చెప్పిపోరు
పెట్టి పుట్టింటికేగును ॥విధి॥

యింత వైభవం ఏమైపోనోయింతిరో
వినుమిక చింతకల్గెనామది
కాంత మినుమిక, మన గర్భవాసమున కల్గుక

---

*1. కీ.శే. యడ్ల రామదాసు తత్త్వాలు, మంగం చక్రదాసు 92 సం॥ పాడుతుండగా సేకరించాను. ముఖాముఖి సంభాషణ : 25.9.2010 నగరం తూ.గో. జిల్లా*

వుండెనొక పుత్రుడైనను సంతసంభు లేక
వుండే నామది సర్వధనము నాశనమైపోవును ॥విధి॥

కష్ట సుఖములు కావడి కుండలు
అష్టైశ్వర్యములు అమిత కష్టములు
సృష్టి చేసే చలమయ్య దాసుడు
సంరక్షించే దేవదేవుని కృపకై ॥విధికృత॥

**తత్త్వములు :3**

అనంత రతము శంఖరుని భజించిన ఆనందమే ఓ మనసా
హీనమైన సంసారము లోబడి యిది స్థిరమనికొనియాల్లకె మనసా
కనుగొనగ వట్టి మాయ భువనము
కర్మచేత కలుగుచుండు దేహము
వనితసుడు లుమన రుణానుభవము
వదిలి పోవుటయు వరికారెనమ్ముము ॥అనంత॥

సంపదకొరకై పరులు మాపిన
యింపు జూచుకుని, సొంపై పొంగకు
దంపదెంచి యమునిదూతలు,
దూలమునకు విరచికట్టి చెంపలు
వూడగొట్టినప్పుడు యువరువత్తురు
పడెదవామాయలో చెడదహ
శత్రువులు అడ్డు తగిలిన మన ప్రయత్నం
యెల్ల చెడ్డ త్రోవలో త్రిప్పుచుందురు
గుడ్డివాడె కూతపోకమా ॥అనంత॥

నిలువదు దేహం నీరుపై బుగ్గ
కాలము వ్యర్థము కానీయకుమా
చలంతమగు చలమయ్య
దాసును నిలువుము సంరక్షించే దేవ దేవుని
నీదు పాపము తొలిగిపోవును
ఏమి మనసా నీకేమి నిత్యము
ఎప్పుడు నోట వశింపున సత్యము
రామరామనుచు నోట బల్కవురమ్యు

మైనమాట వెన్నోవిందువు
భామలన్న ఎంత పరువు పెడుదువు
బ్రతుకు తెరవు కానకుందువు ॥అనంత॥

ధర్మమెన్న ఎంత భాదపడుదువు
ధనము చూసి ఎంత పరుగు పెడుదవు
తుదికి నీవు నరకములో పడుదువు
కాలము వ్యర్థం కానీ మాకు
మా చలరితమగు చలయ్యా
దాసుని రక్షించు దేవ దేవుని కృపకై ॥ ఏమి మనసా॥

**తత్త్వము :4**

మానవుని బండి మహి చూడండి సుజాలారా నరబండి నడకడ చూడండి తల్లిదండ్రుల మదంచేతను తయారైనది మేను బండి

తొమ్మిది నెలలు పొదల నుండి త్రోసుకొని వచ్చిందండీ ॥మాన బండి॥
ఆరు చక్రములు కల్గిన బండి అరవై ఆయువున బండి ॥మాన బండి॥
ప్రాణాత్మకుడు డ్రైవారండి, పదిలంగా నడిపించే ండి ॥మాన బండి॥
ఆరు స్టేషనులు కలిగిన బండి ఆర్గురు దొరలున్నారండీ
ఆరో స్టేషను ఎక్కి చూపితే ఎరుకైనే దొరగారున్నారండీ ॥మాన బండి॥
దొరలు చేసిన బండి కాదిది – దైవంచే నిర్మించిన బండి
స్టేషన్ దాటి వెళ్ళేటప్పుడు యవరితోను చెప్పదు బండి ॥మాన బండి॥
రాత్రింబగల్ళు అనకనెప్పుడు మిషన్లు తిరిగేవుషార్ బండి
బొగ్గు నీరు అందనప్పుడు దబ్బున ధరలో ఆగుబండి
తొంబది రెండు కీళ్ళు బండి – తోలు దీనిపై కప్పిన బండి ॥మాన బండి॥

**తత్త్వములు :5**

అనుభవింపక లేరనా ప్రారబ్ద కర్మము ॥అనుభవ॥
అరసి సృష్టించేటయు బ్రహ్మముదండి దండివేదముల
గొని సోమాకాసురుడు దొంగిలింపగ, తల్లడింపుచుక్కలు వరించదే ॥అనుభవ॥
తొల్లియేను ఈశ్వరుండు ఇంటింటపోయి – భిక్షమేత్తగా తిరగలేదా!
అష్టేశ్వర్యము కలిగియు శ్రీ మహా విష్ణువు – శేషపానుపై పవలించలేదా

దేవలోకంనుండియు శరీరమంతటఅంగయోనికాడచేతును వుల్లంభందున నిలచి వేతలు జేందలేదా. దేవేంద్రుడు యిలను ఏబది ఆరుదేశములు మేలిన నలమహారాజు కులసతిని యెడ బాసి కాననములు తిరిగి ఋతు పర్ణుని మహారాజుని కొల్వ లేదా ! ఇలను రాజ్యంపోయి సతిని, విడచి నీచకులజుండైన అట్టి వానిని కొలువలేదా! హరిశ్చంద్రుడు. పంచపాండవులు రాజ్యం విడచి కాననములు తిరిగి విరాట్రాజు నిలయలను కొలువ లేదా ॥అనుభవ॥

అనుభవింపకతీరునా యా హరి హరాదుకైన,
ప్రారబ్ద కర్మములు గరుడగంధర్వులకైనను
సురులుకైనను – నరులకైనను విధిని వ్రాసిన [2] ॥అనుభవ॥

## 6.2 స్త్రీల పాటలు

పల్లవి : మంగళామని పాడరమ్మా యీ అంగ నా
మణులెల్ల ఈతిమోదము నాధు
రంగైనా కళ్యాణ రత్నమండపము నా శృంగారము
గానున్న శ్రీరాములమ్మా

సిరులు చంద్రులు మోదమగిరులు వాలు కరియగ
మంగళాహారతులు మగువలు పాడు ॥మంగళ॥
రుద్గోద్గురి వసంత ఋతువు – ఈ పృదివిలో
చైత్ర పుష్యమినందు శుక్ల త్రయోదశి భాను
వారము పెండ్లి మిక్కిలి శుభమునా
మీనలగ్నమునా ॥మంగళ॥
సీతా దేవిని పెండ్లియాడి
రామ భూపాల అయోధ్యదాపునచేరి
పరమానందము నొందినారు కౌశల్య, సుమిత్ర కైక దశరధులు ॥పర॥
వశిజనులు పూజింపగనుడీ శ్రీరాములు
వంశసాంభవుడూ అంగనా సీతాదేవి రంగై
నా సతిగూడి దాత సమకూర్చిన దంపతులు కిపుడు [3] ॥మంగళ॥

ఈ మంగళాహారతి ఆఖరులో యవరునామాలు అనగా దంపతులు ఇరువురు నామములు కలిపి కొనవలయును.

---

*2. మంగం చక్రదాసు 92 సం॥లు తత్వాలని తంబూర మీటుతూ పాడుతుండగ సేకరించాను.*

*3. మంగం సత్యనారాయణ, 61 సం॥ గంటా అనుసూయ 73 సం॥; నగరం తూ.గో. జిల్లా*

**పరమాత్మకు మంగళహారతి:**

నిరాకార నిరంజన నీకు హారతి మాళయాళస్వామి
నీకు మనస్సు ఆ హారతి ॥నిరాకారనిరంజన॥

పంచభూతములైదును ప్రమిదిగాను చేసినాను
మించిపోయి గుణములన్నియు వంచి ఒత్తి వేసినాను
తామసమనే గుణముతీసి తరచిచమురు పోసినాను
మాయ అనే గుణము తీసి మల్లెపూలు చేసినాను
దుర్గుణములు అన్ని తీసి దూపమైన వేసినాను
హంకారమనే గుణము తీసి అక్షింతలు వేసినాను
ఇక్షయనే గుణము తీసి దక్షిణ అయిన పెట్టినాను
వరదరాజు హృదయవాస పరమ హారతి

॥నిరాకారనిరంజన॥

**తిరు మంత్రము**

హరిహరి రామానుజా మీ మతమందు నమ్మియున్న దాసుని
హరిహరి భూములందూ యీ వనమందు తిరుమంత్రము కొరకై
భూములన్నియు తిరిగితి మంత్రము కొరకు బుద్ధితో మిముగూడితి
యిమ్ముగ మీవెంటను అలసటలేక వెతకి వెతకి తిరిగితీ
గోవక్ష స్థళమందునా ఆచార్యులు దాహము తెమ్మనెనూ
అటుయిటు వెదకిచూచి జలమందక యిదియేమి చోద్యమనుచూ
ఆకాశమందు జూచి అయిదు పక్షు లంబ్రవీధిని వెళ్ళగా
యెగసిపోయేటి పక్షులా మీరెళ్ళేటి జలమున్న స్థళమేదయ్యా
వినవయ్య హరిదాసుడా మే మెళ్ళేటి నీడదప్పక రావయ్యా
పయిన పక్షులు వెళ్ళగా నీడను నిలిచి కొలను త్రావుకు వచ్చెనూ
అంత ఆచార్యులూ పరమపదము వేంచేసె కాలమందూ
ఇంతకాల మందునా యీ బిడ్డకు అంటదాయెను మంత్రమూ
తన మనసు జాలినొందీ మేదిని పయిని హస్తముంచి తుడిచి
మనమయిన తిరుమంత్రము ఆచార్యులు వినయంబుగా వ్రాసిరీ
దేహమక్కడ విడిచి ఆచార్యులు జేరిరి పరమపదము
ఈటిసాని వక్కతె తిరుమంత్రము ఆచార్యులు వినయంబుగా చదివెను
ఆకున వ్రాసుకుని హస్తముంచి ఆ బారు తుడచివెళ్ళె
జలముదెచ్చిన దాసుడూ ఆచార్యుల స్థళముదగ్గర కొచ్చెనూ
జలమారగించరయ్యా ఆ మీదట మమ్ము రక్షించరయ్యా

..............................................................

..............................................................

..............................................................

..............................................................

తనమనము దృష్టిచేతా తన గురువునకు తగినక్రియలెల్ల జేసి
అంతట పరమాత్ముడు ఆ త్రోవను పసులుగాచు చుండగా
పుసలగాచేటి బాలుడా యీత్రోవను పద్యాలెందరు వెళ్ళిరీ..

..............................................................

..............................................................

..............................................................

..............................................................

ఆయాకు తీసుకుని ధర్మరాజు హరిదాసు కివ్వగానూ
ఆకు పాఠన జేసెనూ హరిపురమందు దాసుడై నీలచుండెనూ
హరిదాసు కథలన్నియు విన్నా కన్నా వ్రాసినా చదివినాను
ఫలమైన తిరుమంత్రము దొరకును వినయంబుగా నమ్ముడి. 4

## వేడుక పాటలు

### సుభద్ర సారె

చిత్రంపు పాంకోళ్ళు రత్న బొగడల్లూ – అర్జును దొడిగెనే ఆ పడకటింట్లో
నడిమి నాలుగదిశల నవరత్న నేతా – తల్లాపుదిక్కునా తామార నేతా
కాళ్లకడ దిక్కునా కలవెండి నేతా – పట్టె మంచం పరుపు టెక్కములుపెట్టి
పాన్పుమీద పవళించె పద్మనాభూలు – ఆకిదుగొ పోకిదుగో అడకత్తెరిదిగో
సున్నంపుకాయిదుగో చుట్టియ్య వేమే – ఆ కేల పోకేల అడకత్తెరేల
సున్నంపు కాయేల చుట్టియ్యనేలా – అనగ పార్థుడు నవ్వి అతివకిట్టనెను
కుంచముతొ కుంచెడు కొలిచి ఇచ్చిరిగా – కొలత పళ్ళెరాలు పెట్రి మీవారు
మానెతో మానెండు కొలిచి ఇచ్చిరిగా – మారుకట్టు చీరలు మనకు మీవారు
తవ్వతో తవ్వెండు కొలిచి ఇచ్చిరిగా – తలంటు గిన్నెలు పెట్రి మీవారు
పున్నమ్మునాడైనా బూరెలొండుకుని – పుణ్యుడా రమ్మని పిల్చిరె మీవారు
అమాస్యనాడైన అట్టు వండుకొని – అల్లుడా రమ్మని పిల్చిరె మీవారు
కనుమునాడైనాను గారెలొండుకుని – కాముడా  రమ్మని పిల్చిరె మీవారు

---

*4. సేకరణ : కీ.శే.పమ్మి లక్ష్మమ్మ వక్కలంక, మంగం సత్యనారాయణ, 61 సం॥లు గంటా అనసుయా 73 సం॥లు, ఇసుకపూడి*

మా వాళ్ళు పేదవాళ్ళు మా కేమి గలదు – పెట్టగల పెద్దింట పెళ్ళాడితేను
అచ్చటలు ముచ్చటలు అన్నియును జరుగు – అతివ పల్కులు విని గుడ్లెర్రజేసి.....
...........................................................................................
...........................................................................................
...........................................................................................
...........................................................................................
నీ చెల్లి వచ్చింది నిద్రలేవయ్యా – నా ముద్దు చెల్లెలా యేమో సుభద్ర
నేనుగలు వుండంగ గుర్రాలు వుండ – హౌదాలు వుండగా పల్లకీలుండ
బంటూలు వుండంగ బానిసెలుండ – కాని నడకలతోను వొంటరిగ నీవు
విడిబడీ వచ్చుటకు ఒరగడ్డమేమె – నూరువేలు చెయ్యాని అన్నలుండంగ
నూరుకొను సనెకలుకి ఏవాడపోదు – పదివేలు చెయ్యన్ని అన్నలుండంగ
పసుపు కొమ్మడగంగ ఏవాడపోదు – కుంచముతొ కుంచెడు కొలిచి ఇచ్చిరిగా
కొలత పళ్ళెరాలు పెట్రి మీవారు – మానెతో మానెండు కొలిచి ఇచ్చిరిగా
మారుకట్టు చీరలు మనకు మీవారు – తవ్వతో తవ్వెంద్రు కొలిచి ఇచ్చిరిగా
తలంటు గిన్నెలు పెట్రి మీవారు పున్నమునాడైన బూరెలొండుకుని
పుణ్యాడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు – అమావాస్యనాడైన అట్లు వండుకుని
అల్లుడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు – కనుమునాడైనాను గారెలొండుకుని
తూర్పున్న వున్నాయి చూడి ఆవుల్లు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
పడమటా వున్నాయి పాడి ఆవుల్లు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
ఉత్తరాన వున్నాయి మదుపుటేనుగులు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
దక్షిణాన వున్నాయి తురుపు గుర్రాలు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
కుదురు మీదున్నాయి గుండు బిందెల్లు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
గూట్లోను వున్నాయి కంచుగిన్నెలు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
అటకమీదున్నాయి అంచు బిందెల్లు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
భరిణెల్లో వున్నాయి పతకముల పేర్లు – అవి గోనె చెల్లెలా అరణంబు నీకు
...........................................................................................
...........................................................................................
...........................................................................................
నవరత్నా భరణాలు పట్టెమంచములు – ఆవులూ అవుదాలు మేలందలములూ
కాసాలు బానిసలు కలవి అన్నియును – కానుకలుగా యిచ్చి కమాలక్షుడంపె
సిరిసంపదలుగల్గి స్థిరముగా నుండి – అర్జునుడు సూభద్ర యెలమితోనుండ
ధరణిలోగలయట్టి దంపతూలంత – పాటపాడిన విన్న ప్రబలులై యుంద్రు.[5]

5. *ముఖాముఖి : సేకరణ : గంటా అనసూయ; 73 సం॥ ఇసుకపూడి) తూ.గో. జిల్లా*

## గుమ్మడి పాట

గుమ్మడేడే గొపి దేవీ – గుమ్మడేడే కన్నతల్లీ
గుమ్మడిని పొడచూపగదవే – అమ్మగ గోపెమ్మా ॥గుమ్మడేడే॥

మ్రుచ్చు తనమున వేదములుగొని – తెచ్చి వెరచుచు జలధిలోపల
జొచ్చియున్నా వాని వెంబడి – జొచ్చి వెనుదగిలీ
మత్స్యమై సోమకుని ద్రుంచితి – మొదటి చదువులు బ్రహ్మకిచ్చితి
అక్షయాంబు గుమ్మడనియెడి – మాట నేనెరుగా ॥అమ్మా గుమ్మడేడే॥

సురులు నసురులు జలధి తఱచగ – సరగునను భూధరము కృంగగ
అల్లసురవరులెల్ల పొగడగా – వారి కిష్టముగా
గిరికి కుదురుగ కూర్మమైతిని – క్రిందిలోకమునందు గుమ్మడి
తరచుగా నొకమాటకైనను – తరుణి నే నెరుగ ॥అమ్మా గుమ్మడేడే॥

చారు భూమి చరాచరమ్ములు – చంక బెట్టుకు హైమనేత్రుడు
వారి నిధిలో జొచ్చి నంతట – వాని వెనుదగిలీ
కోరి వరాహరూపమైతిని – రక్కసుని రణభూమి జంపితి
వారి భూములలోన గుమ్మడి – పేరు నే నెరుగ ॥అమ్మా గుమ్మడేడే॥

జగములన్నియు విష్ణుమయమని – చదువు బాలుండించు గలడన
పరుగునను దట్టించి స్తంభము – పగులవేయగనూ
సగము మృగమై హేమకశ్యపు – చంపి దానవసుతుని గాచితి
మగువరో అందున్న గుమ్మడి – మాట నేనెరుగా ॥అమ్మా గుమ్మడేడే॥

వడుగు బ్రాహ్మణ వేషముననే – బలిని అడిగితి దానమిమ్మని
పుడమిలో మూడడుగులిచ్చెను – పొంగి వేడుకతో
అడుగులను బ్రహ్మండ భాండము – అంతటను నే నపుడు నిండితి
అడుగు క్రిందను గుమ్మడనియెటు – అరసి నే నెరుగ ॥అమ్మా గుమ్మడేడే॥

వరుస నెరుగక కార్తవీర్యుడు – వచ్చి యా సురధేనుకై గొని
పరగగా జమదగ్ని జంపిన – పగకు నే నపుడూ

వరుస నిరువది యొక్క మారులు – వెంటబడి భూపతుల జంపితి
వైరి భూములలోన గుమ్మడి – పేరు నే నెరుగ ॥అమ్మా గుమ్మడేడే॥
.................................................................
.................................................................
................................................................... ॥అమ్మా గుమ్మడేడే॥

## మేలు కొలుపులు

బంగారుచెంబుతో పన్నీ రుపట్టూక పణతిరుక్మిణివచ్చే మేలుకో
రంగైన పావలూ కెంగేలబూనూక రమణిసత్యాతోను మేలుకో

దంతాకాష్ఠము బూనీ తామారాసాక్షి సూదంతీ వచ్చినదయ్యా మేలుకో
అంతాకుమున్నూ రూమాలాబట్టుక జాంబావంతుని సుతవచ్చే మేలుకో

అందామైనా నిలుపుటద్దామూగొని మిత్రావిందా వచ్చినదయ్యా మేలుకో
పొందుగాకస్తూరీ బరిణాబట్టుక కాళిందీవచ్చినదయ్యా మేలుకో

నూటిగా నీ పైనీ పాటలు బాడుతూ సూభద్రా వచ్చినదయ్యా మేలుకో
వాలాయముగ తాంబూలము బట్టుకా రాధా వచ్చినదయ్యా మేలుకో

ముదముతొ వీణె వాయింపుచూ శ్రీలక్ష్మీ వచ్చినదయ్యా మేలుకొ
పదియారువేలా గోపికలెల్లా సొగటాలా పాళిదెచ్చున్నారూ మేలుకో

మేలుకో యశోదా నందాకుమారా మేలుకో శ్రీకృష్ణా మేలుకో
మేలుకో దయతోడా వేళాగావచ్చేను తెల్లవారవచ్చే మేలుకో.

## ధర్మరాజు జూదము

శ్రీమంతులై యుంద్రు శూరులై యుంద్రూ – సామంతులై యుంద్రు సరసులయియుంద్రు
సత్యమ్ముదప్పరే ధర్మనందనులు – పుత్రులుపౌత్రులు తాతలుప్రజలు
కోటివేలాయేండ్లు రాజ్యములుసేయా – మేడలు మహలులే మంచిసావిళ్ళూ
మాణిక్యమయమైన సింహాసనమునా – అచ్చోటినిలచి రే ధర్మనందనులు
తల్లికికడసారి గారాబుపట్టి – ఆవు పుట్టుకదెలియ సహదేవుడుండే
తామరకొలనిలో భమిడిగుండమునా – జలక్రీడలాడుతూ సహదేవుడుండే

పొడివస్త్రము గట్టడే తడివస్త్రమేగాని - అంతటతనయన్న గాయంగవచ్చె
విన్న పముధర్మజులు వినియవధరించూ - బింబిలికార్యముల చేయబోకయ్యా
అడకుమిజూదములు ఓడబోకయ్యా - ఓయన్న యెట్టయిన నా మాటవినుమా
పతులు చూడగమన సతిచెరలుబడుద్రు - ఈడ్చుకుబోదురు సభకు రాజుల్లూ...
..........................................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

**సుభద్రా కళ్యాణము**

శ్రీరమారమణుండు శ్రీ కృష్ణుడనగ - ద్వారకాపట్టణము తానేలుచుండె
శ్రీకాంతుకృప వెలిగి చెలగుపాండవులు - ప్రాకటంబుగను ద్రౌపదిని పెళ్ళాడి
అంతయింద్రప్రస్త మనుపట్టణమున - సంతసమ్మునవున్న సమయంబునందు
సురమునివచ్చెనని సురభిపూజించి - అరలేక మ్రొక్కించి - రపుడు ద్రౌపదిని
దీవించీలోపలికి తిరగపొమ్మనుచు - యేరుగుతోబలికె యెలమి నారదుడు
యింతులకతనమ్ము యెంతవారలును - చింతించి మనసులో చీకాకుపడిరి
సుందోపసుందులు సుందరికొరకు - పోరాడిమడసిరి పుడమిలో తొల్లి
సురభుడు సుందోప సుందులచరిత - వరుసతో యెరింగించి వారికిట్లననెను
ఒక్కొక్క యేడాది ఒక్కొక్కరనగ - మక్కువతోవుండుమని మర్యాదజేసె
అతనివరుసలో అదేవివున్న - యేతరి మీలోను యెవ్వరైనాను
యేకాంతమెరుగక యేగితిరైన - చేకొని మనస్సులో చెదరకేమైనా
తిరమొప్పు యేడాది తీర్థమ్ములన్ని - సరవి చెచయించమని సమయమ్మూజేసి
అది చేసి నారదుండరిగె నాక్షణమె - సమయమ్ముజేసి భూపతివేడ్కతోను...
..........................................................................................
..........................................................................................
..........................................................................................[6]

## 6.3 పిల్లల ఆట పాటలు

### సబ్జియార్ - ఇండియార్ (సబ్‌డోర్ - ఇండోర్)

సబ్జియార్– ఇండియార్ పిలుస్తారు. ఈ ఆటను సెలవు రోజులలో సాయంత్రం కాలంలో ఆడ, మగ పిల్లలు 12, 13 సం॥ల పిల్లలు ఆడతారు పంటల ద్వారా దొంగను ఎన్నుకుని అతడి కళ్ళు మూసుకుని మిగతవారంతా దాక్కొంటారు. ఈ వీధులలోను యిల్లు దగ్గర చాటుగా ఉన్న ప్రాంతాలను ఆడతారు. దొంగ

*6. ముఖాముఖి సంభాషణ : గంటా అనసూయ, వయస్సు 70 సం॥లు; ఇసుకపూడి;*
*మంగం సత్యనారాయణ, వయస్సు 60 ; నగరం, కోరం అమ్మాజి; రాజమండ్రి (28-8-2010)*

వెతుకుంటూ ఉన్నప్పుడు దాక్కొన్నవాడు సబ్జియార్ అని ముట్టుకుంటాడు. దొంగకు దాక్కొన్నవాడు కన్పిస్తే కనిపించినవాడి పేరుతో ఇండియార్ అంటాడు. ఉదా: లత ఇండియార్. లత దొంగ అవుతుంది.

**గూటిబిళ్ల / కర్ర బిళ్ల :** రెండు జట్లుగా ఉండి ఆడే ఆట గూటిబిళ్ల ఆటను రెండు కర్రలతో ఆడతారు. చిన్న కర్ర అర అడుగు ఉంటుంది. దీనిని బిళ్ల అంటారు. రెండడుగుల కర్ర ఉంటుంది. నాలుగు అంగుళాలు గుంత తీసి దానిపైన బిళ్ల ఉంచి గూటుతారు. మొదటి జట్లు ఆడినప్పుడు ప్రత్యర్థి జట్టు వాళ్ళు బిల్ల అందుకుంటారు. బిళ్లను అందుకున్నంటే అతడి ఆట ముగిసినట్టే. లేక ఆట పూర్తిగా ఆడి గెలిచినప్పుడు రెండు 'లాలాలు' మూడు లాలాలుకు' జట్టులో ఓడిపోయిన వారందరూ కూత కూయవలసిందే కర్ర బిళ్ల కొట్టిన గుంట (కన్యా) వరకు కూత కూస్తారు.

**బొమ్మల పెళ్లి (సంక్రాంతి పండుగ సమయంలో ఎక్కువగా పిల్లలు ఆడతారు)**

తాటాకులతో (లేదా) కొబ్బరాకులతో ఆడ, మగ, బొమ్మలను చేసా ముస్తాబు చేసి 'బొమ్మల పెళ్ళి' ఆటలాడతారు. ఆడ మగ 10 సం॥ల పిల్లలు ఆడతారు సెలవురోజులలో కూడా ఈ ఆటలాడతారు. రెండు జట్టులుగా ఆడ, మగ పెళ్ళివారుగా విడిపోతారు. ఒక పెద్ద ఉంటాడు. ఒక బ్రాహ్మణుంటాడు. మగపెళ్ళివాళ్ళు కట్నం ఎంత యిస్తారని పెద్దని అడుగుతారు. బ్రహ్మణుడు మంత్రాలు చదివి అమ్మాయి మెడలో మంగళసూత్రాన్ని కట్టించి అందరి దీవెన తీసుకోవడానికి ఊరు తిరుగుతారు. పెళ్ళివారమండి, మేం పెళ్ళివారమండి కట్న కానుకలు యిచ్చికోండి అని ఊరంతా తిరిగిన తరువాత వచ్చిన బియ్యం డబ్బుతో పిల్లలందరూ కలసి పులుహార, (లేదా) పాలున్నం వండించుకుని తింటారు. బొమ్మలను పందిరిలో ఉంచి ఇళ్లకు వెళతారు.

ఈ బృందాలు ఆడ పెళ్ళివారు మగపెళ్ళివారు పాటలు పాడుతూ తిరిగుతారు.

**పెళ్లి పాట :**

పెళ్లికూతురు బృందం : చిన్ని చిన్ని పిల్లుంది చిన్న గౌరీ పిల్లుంది
పెళ్లికొడుకు బృందం : అందాల పిల్లోడు సొట్ట బుగ్గల చిన్నోడు
పెళ్లికూతురు బృందం : చిన్ని చిన్ని గౌరీ చిన్నా గౌరీ పిల్లుంది
పెళ్లికొడుకు బృందం : మీ చిన్న గౌరీ ఏం చేస్తుంది
పెళ్లికూతురు బృందం : మీ ఇల్లు చక్క దిద్దుతుంది
పెళ్లికొడుకు బృందం : నచ్చింది మాకు మీ చిన్ని గౌరీ
పెళ్లికూతురు బృందం : కట్నమిస్తాం పెళ్లి ఒప్పుకుంటారా !
పెళ్లి అయ్యాక పాటలు పాడుకుంటారు

దబ్బ చెట్టు కింద నా బొమ్మ పెళ్ళి
నిమ్మవారబ్బాయి మా అల్లుడమ్మా
ఐదు దబ్బా పళ్ళ సారెమ్మ సారె
ఐదు నిమ్మపండ్లు సారెమ్మ సారె
సంకలో కోడి కీర క ఈర మన్నది

అంటూ రకరకాల పాటలు పాడుకుంటారు. పెద్దల పెళ్ళిలను పిల్లలు అనుకరిస్తారు.

**క్షేత్ర పర్యటన ద్వారా నగరం / అంబాజీపేట మండలాలలో సేకరించిన ఆటలు బాలల గేయాలు**

**పిల్లల ఆటలు / పాటలు**

కాకి కాకి కత్తిర కాకి
కాకిని పట్టి గంగలో ముంచి
గంగనాకు గంథం యిచ్చి
గంథం అట్టికెళ్ళి ఆవుకు రాసి
ఆవు నాకు పాలు యిచ్చి
పాలు పట్టికెళ్ళి పంతులకిచ్చి
పంతులు నాకు చదువు చెప్పి
చదువు పట్టికెళ్ళి మామకిచ్చి
మామ నాకు పిల్లనిచ్చి
పిల్లపేరు మల్లె మొగ్గ
నా పేరు జమీందార్
సాయంత్రం వేళలలో పిల్లలందరు ఇంటిముందు వీధి ఆరుగులపైన పాడతారు.[7]

**చిన్న ఉప్ప ఆట :**

ఈ ఆట 5 సంII నుండి 12 సంII మగ, ఆడ పిల్లలు ఆడతారు. ఆట స్థలంలోను ఇంటిముందు సాయంత్రం వేళలలో ఆడతారు. పంటల ద్వారా జట్టును ఎంపిక చేసుకుంటారు. ఒక గది నుండి వేరొక గదిలోకి ఉప్పు అందిస్తారు. జట్టుకు నలుగురు చొప్పున ఉంటారు దొంగ కోర్టు బద్దీ / గీత మీత ఉంటాడు. గీత దాటి గదిలోకి వెళ్ళి ఉప్పు అందించేవాడిని ముట్టుకుంటే అతడు అవుట్ అవుతాడు. వేరొకడు వచ్చి గీత దాటి ఉప్పు అందిస్తే మరల ఆలో ప్రవేశిస్తాడు. జట్టు నిబంధనలను బట్టి ఆట ఉంటుంది. కోర్డు ఆరు అడుగుల నిలువు గీతకు వాటికి అడ్డగీత మూడు అడుగులకు ఉంటుంది. మధ్యలో నాలుగు రాళ్ళు ఉంటాయి. దొంగ గీత చివరి నుండి చివరికి తిరుగు సమయంలో రాళ్ళు తీయాలి. తీసే సందర్భంలో ముట్టుకుంటే అవుట్ లేకపోతే అతడే దొంగ అవుతాడు.

**పెద్ద ఉప్ప ఆట :**

ఈ ఆటను కోససీమలో ఎక్కువగా ఆడతారు. 5 సంII నుండి 45 సంIIల వాళ్ళు ఆడే ఆట అందుకే దీనిని పెద్ద ఉప్పు ఆట అంటారు. ఈ ఆట మగాళ్ళు మాత్రమే ఆడతారు. జట్టు ఎంపిక పంటలద్వారా ఉంటుంది. జట్టుకు ఆరుగురు చెప్పున ఉంటారు. దాంట్లో ఒకడు కొర్డు అవతలికి ఉప్పు అందకుండా గీతను తొక్కుతాడు. కోర్డు అవతలివాడికి ఉప్పు అందకపోతే ఆట ఓడిపోయినట్లు లేదా ముగ్గురులో ఒక్కరైనా గీత దాటి ఉప్పు అవతలి వ్యక్తికి అందించాలి ఉప్పు అందితే ఆట గెలుస్తుంది కోర్డు ఆరు అడుగుల పొడవు ఐదడుగుల వెడల్పు ఉంటుంది.

---

*7. సేకరణ : (వక్కలంక, ఓడలరేవు, బాలబాలికల వద్దనుండి పరాంకుశ రామన్న పమ్మి శరణ్య)*

**తొక్కుడు బిల్లా / పూలు కాయలు ఆట**

5 సం॥ 15 సం॥రాల ఆడపిల్లలు ఇష్టంగా ఆడే ఆట. పూలు కాయలు ఆడే ఆట ఇది తొక్కుడు బిల్లా ఆటలాగే ఉంటుంది. కాని కోర్టు కొంచెం వేరుగా ఉంటుంది. పూలు అంటే ఒకే పాదంపూ గెంతాలి. కాయలు అంటే రెడు పాదాలను ఒకేసారి ఒకే గదిలో వేయాలి. ముందు గదిలో వేసిన బిల్లను అందుకోవాలి. గదిలో గీతలను తొక్కకుండా ఆడితే పంట అవుతారు. ఈ ఆటను ఆడపిల్లలు చాలా ఉత్సాహంగా ఆడతారు. పిల్లలకు మంచి వ్యాయమం ఈ ఆట.

## 6.4 హాస్యపు పాటలు

అత్తర సాయిబోరారా... అందాల మహరాజోరారా ॥అత్తర ॥ 2
అత్తర సాయిబోత్తాడని ఉత్తరమేస్తిని
అది నాగుల్లంక / చింతలంక లాకులుకాడ చిక్కడిపోయింది.
అదేంటి మామ – కుదేసి కొడితే కుంకుమరాలింది
కట్టుకున్న కొత్తలంగ రంగైపోయింది
మా ఆడపడుచు చూసిందంటే అల్లరిచేస్తోది
మా తొడికోడలు సాయమైతే తోటలో కొస్తాలే ॥అత్తర ॥ 2
సందెకాడ వద్దామంటే – చలేసికొచ్చింది
చుక్కలు పొడిచాకొద్దామంటే – కుక్కలు మొరిగాయి
నీ గళ్ళలుంగీ తెల్ల చొక్కా బలేగున్నదిలే
నీ చేతిలో ఉన్న లాటి నాకు సుటైపోతాదిలే
కారం కొట్లో ఉన్నదాన్ని – కంగారుపడబోకు నా
ఖాళాగుంటే కాలువగట్టుకి నేనే వస్తాలే ॥అత్తర ॥ 2
అందరి మొగుళ్ళు తీర్ధమెల్లి తిరుగొత్తుంటేను
నా మొగుడు తెల్లవార్లంతా తొముదిలేసాడే

పల్లె ఇల్లాలు మొగుడు చేత కాని తనాన్ని చమత్కారంగా పనిపాటల్లో పాడుకుంటారు.
సేకరణ : పమ్మి భాస్కరరావు 42 సం॥ వక్కలంక, మంగం వెంకటేశ్వరరావు, నగరం తూ.గో. జిల్లా; బొండాల ఏడుకొండలు 41వ సం॥ తణుకు ప॥గో॥ జిల్లా.

లాగుమో లాగుమో ఇలాలాగుమే ॥లాగుమో॥
అలాగెల్లే పిల్లని ఇలాలాగుమే
తెల్లకోక పిల్లని ఇలాలాగుమే
నల్లకోక పిల్లని ఇలాలాగువే
వారకంటి పిల్లని ఇలాలాగుమే
బంతిపూల పిల్లని ఇలాలాగుమే ॥లాగుమో॥

లాగుమో లాగుమో ఇలాలాగువే
అలాగెల్లే పిల్లోడ్ని ఇలాలాగువే
గల్ల చొక్కా పిల్లోడ్ని ఇలాలాగువే
నల్ల లుంగు పిల్లోడ్ని ఇలాలాగువే ॥లాగుమో॥
లేత మీసం పిల్లోడ్ని ఇలాలాగువే
కోలా ముఖం పిల్డోఇ్ను ఇలాలాగువే
తుంటరి పిల్లోడ్ని ఇలాలాగువే

కోతలు, కుప్పనూర్పులు చేలలో పాడే పాట పిల్ల పేరు చెప్పకుండా గుర్తులు (ఆనవాలు) చెబుతూ చమత్కారంగా పాడుకునేపాట.[8]

పల్లవి : లచ్చిమిచారమ్మలలా – లచ్చిమిచారో
లచ్చిమిచారమ్మలాల – లచ్చిమిచారో (2)
బెండకాయ ముక్కకు బొక్కలున్నాయి – లచ్చిమిచారో
దొండకాయ ముక్కకు బొక్కలున్నాయి చిచ్చిమిచారో
॥లచ్చిమిచారమ్మలాల॥
ఉల్లిపాయ ముక్కకు ఉల్లిపోగరున్నది
ముల్లంగి ముక్కకు చిరువొగ్గరున్నది
॥లచ్చిమిచారమ్మలాల॥
తాళింపు పెట్టుచూడు – లచ్చిమిచారో
దప్పికంత తీరుపోను – లచ్చిమిచారో
మొగ్గుకెసి చూడు – లచ్చిమిచారో
కూకీనీ తింటూడు – లచ్చిమిచారో [9]
॥లచ్చిమిచారమ్మలాల॥

పని పాటలలో హాస్యం పాడుకొనే పాట అయినా గ్రామీణ వంటకు సంబంధించిన (లచ్చించారు) వేసవికాలంలో చలువ చేయడానికి పల్లెల్లో గెంజెను పుల్లబెట్టి చేసే వంట. దానిని పాట రూపంలో పాడుకుంటారు.

పల్లవి : పిల్లయ్ పిల్లోయ్ ... గొల్లోల పిల్లోయ్
పిల్లయ్ పిల్లోయ్ ... గొల్లోల పిల్లోయ్ (2)

---

*8 సేకరణ : పమ్మి భాస్కరావు 42, పమ్మి భానుమతి 58 వక్కలంక*

*9. పాట సేకరణ : (కీ॥శే॥ పమ్మి చిట్టెమ్మ 70 వక్కలంక, జంగా వీరమ్మ – మాల మంగం భాగ్యవతి నగరం దొండపాటి పార్వతి 68 నగరం.*

చరణం : అయ్యెక్కెడున్నాడు... గొల్లోల పిల్లోయ్
అమ్మెక్కెడున్నది... గొల్లోల పిల్లోయ్
మీ అన్నెక్కెడున్నాడు.... గొల్లోల పిల్లోయ్ ॥పిల్లోయ్॥
మీ బావాక్కెడున్నాడు... గొల్లోల పిల్లోయ్ ॥పిల్లోయ్॥

పిల్లోడోయ్.. పిల్లోడోయ్ – పాల పిల్లడోయ్
పిల్లోడోయ్ – పిల్లోడోయ్ – పాలపిల్లడోయ్ (2)

మా అయ్య ఎక్కెడుంటే నీ కెందుకయ్యా
మా అమ్మ ఎక్కెడుంటే నీకెందుకయ్యా ॥పిల్లోడోయ్॥
మా అన్న ఎక్కడుంటే నీకెందుకయ్యా
మా బావ ఎక్కడుంటే నీకెందుకయ్యా ॥పిల్లోడోయ్॥

పిల్లయ్ పిల్లోయ్ ... గొల్లోల పిల్లోయ్
పిల్లయ్ పిల్లోయ్ ... గొల్లోల పిల్లోయ్ (2)

మీ అయ్య లేకుంటే నీకో మాట చెబుతా
మీ అమ్మ లేకుంటే నీకో మాట చెబుతా
మీ అన్న లేకుంటే నీకో మాట చెబుతా
మీ బావ లేకుంటే నీకో మాట చెబుతా ॥పిల్లోయ్॥

నేను కావాల నీకు పాల బిందులు కావాల
పాల బిందుతో నీ జతకావాలి.[10]

పల్లెల్లో గొల్లవారే పాలు పోసేవారు పాలుకొచ్చిన కొంటె పిల్లగాడు "గొల్లభామను" ఆట పట్టిస్తూ ఆమెను వసపర్చుకొనే పాట. ఈ పాటలో నిగూడ శృంగారం ఉంది.

అక్క అక్కో బాయెత్తున్నాడే – బాయకాదే బంతిపువ్వు
అక్క అక్కో మాయెత్తున్నాడే – మాయ్యకాదే మల్లెమొగ్గ
అక్క అక్కో మరిదొత్తున్నాడే – మరిదికాదే – మామిడిమొగ్గ
అక్క అక్కో మొగుడొత్తున్నాడే – మొగుడేకాదే – కందిమోడే
అక్క అక్కో కాపోత్తున్నాడే – కాపుకాదే – కందిరీగ

---

*10. పాట సేకరణం : మంగం వెంకటేశ్వరరావు – నగరం; పమ్మిరంగదాసు, ఇసుకపూడి*

అక్క అక్కో రాజోత్తున్నాడే - రాజుకాదే మొగలు రేకే
అక్క అక్కో మాలోత్తున్నాడే - మాలకాదే మల్లెతీగే

ఎవరొస్తే కోసావే కోడి పుంజును
మీ నాన్న వోస్తే కోసా కోడిపుంజును ॥ఎవరోస్తే॥
మీ అమ్మ వోస్తే కోసా కోడిపుంజును
మీ అన్న వోస్తే కోసా కోడిపుంజును ॥ఎవరోస్తే॥
మీ తమ్ముడోస్తే కోసా కోడిపుంజును
మీ బావోస్తే కోసా కోడిపుంజును ॥ఎవరోస్తే॥
నేను గంటెలే మేపనే కోడిపుంజును
అందంగా మేపానే కోడిపుంజును ॥ఎవరోస్తే॥
జట్టి పందెనాకి మేపానే కోడిపుంజును
ఎవరోస్తే కోసావే కోడిపుంజును ॥ఎవరోస్తే॥
బావా! కోడిపుంజునమ్మెసి చెవికి కొమ్మలు కొన్నాను.

## 6.5 శృంగార గేయం

లాయిరు గారు పిల్లో నీ మీద పూలు జల్లా
దీని సోకు చూడు పిల్లో-దీని మీద పూలు జల్లా
దీని నడక చూడు పిల్లో - దీని మీద పూలు జల్లా
దీని పొగరు చూడు పిల్లో- దీని మీద పూలు జల్లా ॥లాయిరు గారు॥
చల్లారో అబ్బి - మా నాన్నాతో చెబుతా
మీ నాన్న ఎవరో కాదే - మామాగారు కదా?
చల్లా రో అబ్బి - మా అన్నతో చెబుతా
మీ అన్న ఎవరో కాదే - మా బావమర్థికదా?
లాయిరుగారు పిల్లో దీని మీద పూలు చల్లా ॥లాయిరు గారు॥
చల్లారో అబ్బి- మా అమ్మతో చెబుతా
మీ అమ్మ ఎవరో కాదే - మా అత్తగారు కాదా?
లాయిరుగారు పిల్లో దీని మీద పూలు చల్లా ॥లాయిరు గారు॥
చల్లారో అబ్బి - మీ నాన్నతో చెబుతా
మా నాన్న ఎవరో కాదే - మీ మామగారు కాదా?
చల్లారో అబ్బి - మీ అమ్మతో చెబుతా
మా అమ్మ ఎవరో కాదే - మీ అత్తగారు కాదా?
లాయిరుగారు పిల్లో దీని మీద పూలు చల్లా ॥లాయిరు గారు॥

దీని సోకు చూడు పిల్లో – దీని మీద పూలు చల్లా
దీని నడక చూడ పిల్లో దీని మీద పూలు చల్లా
దీని పొగరు చూడ పిల్లో దీని మీద పూలు చల్లా ॥లాయిరు గారు॥
చల్లారో అబ్బి – మీ అన్నతో చెబుతా
మా అన్న ఎవరో కాదే – మీ బావగారు కాదా?
చల్లారో అబ్బి – మా చెల్లిలో చెబుతా ?
మా చెల్లె ఎవరో కాదే – మీ వదిగారే కాదా? ॥లాయిరు గారు॥
లాయిరు పిల్లా దీనిమీద పూలు చల్లా [11]

## శృంగార గేయం 2

పల్లెసీమలో పూర్వం ఒడ్లు దంచి బియ్యం చేసుకునేవారు. ఒడ్లు చెక్క రోళ్ళు, రాతిరోళ్ళలో ఒడ్లు పోసి ఇంటిల్లాపాది ఆడ/మగ బేధాలు లేకుండా ఆ ఒడ్లను బియ్యం అయ్యేవరకూ దంచుకునేవారు. ఆ సందర్భంలో వదిన మరిది మధ్య సాగిన సంభాషణలోని గూడార్థం శృంగారం ప్రతిఫలిస్తుంది.

దంచోదునా ........ దంచు
దంచోదునా......... దంచు
ఎడమ చేత ........ ఎత్తి పట్టి
కుడిచేత ...........కుంచి కొట్టు... ఊ.హూ. ॥దంచోదునా.. దంచు॥

రంగమెల్లిన మీ అన్న తిరిగిరాలేదే
తిరుగొత్తె మీ అన్నతో తీర్థమెళ్ళోద్దాం
దేశమెల్లిన మీ అన్న ఉండిపోతాడా ॥దంచోదునా.. దంచు॥

చెప్పిన గడవులు దాడి పోయి
రాబోయెమాయన్న రాకమానదు
ఎర్రినా ఓ మరిది వివరమెరగవోయి
దంచరా నా మరిది దావతెతుంది
దంచరా నా మరిది .... దంచు ॥దంచోదునా.. దంచు॥

ఎడమ చేత ........ ఎత్తి పట్టి
కుడిచేత ...........కుంచి కొట్టు
రంగమెల్లిన మీ అన్న వచ్చేదాకా
రంగైనా నా మరిది రంగమాడించరా

---

*11. సేకరణ : పమ్మి భాస్కరావు వయస్సు – 41*
*పమ్మి భానుమతి వయస్సు – 58 వక్కలంక) 28/9/2010 తూ.గో. జిల్లా*

చూసీ చూసీ కళ్ళు కాసెను కాయలు
దంచరా నా మరిది దంచు
రాబోయె మీ అన్న రాకమానడు ॥దంచోదునా.. దంచు॥

### 6.6 కన్నీటి పాటలు

హైలో మాలో హైలో మాలో యేసో .... ఓహో ॥2॥
కాకినాడ రేవులోన యేసో – ఓహో ॥2॥
కడవనిండ నీళ్ళ ముంచి యేసో –ఓహో ॥2॥
కళ్ళ మంతా తడిపినాను యేసో – ఓహో ॥2॥
కోటిపల్లి రేవులోనా యేసో – ఓహో ॥2॥
కోంటి గాళ్ళ పొగరు చూడు యేసో ॥2॥
కోరంగి రేవులో నా యేసో – ఓహో ॥2॥
చెక్క వచ్చి చెంపతాకే యేసో – ఓహో ॥2॥
పట్టరాని దుఃఖమెచ్చె యేసో – ఓహో ॥2॥
నిమ్మ చెట్టుకి నిచ్చెన వేసే యేసో – ఓహో ॥2॥
నిమ్మకాయ కొద్దామంటే యేసో – ఓహో ॥2॥
నిమ్మ ముళ్ళు రొమెమతాకే యేసో – ఓహో ॥2॥
పట్టరాని దుఃఖవచ్చే యేసో – ఓహో ॥2॥
ఏటు గట్టున ఎడ్ల బండి యేసో – ఓహో ॥2॥
ఎడ్లతోనే ఉండిపోయే యేసో – ఓహో ॥2॥
కూడు గుడ్డ మర్చినావో యేసో – ఓహో ॥2॥
కట్టాలన్ని యేట్టాతిరో యేసో – ఓహో ॥2॥
పట్టరాని దుఃఖమెచ్చె యేసో – ఓహో ॥2॥

కష్టసుఖాలలో కూడా భార్యభర్తల అన్యోన్యత ఈ పాటలో కన్పిస్తోంది.[12]

### 6.7 లాలీ పాటలు

పల్లవి : ఏడవకు ఏడవకు ఏమి లావ్వన్న
ఏడవకు ఏడవకు ఏమి లావ్వన్న
ఏడిస్తే నీకళ్ళు కారు నీళాలు
నీలాల కొడుకా కలువ రేకులు
మీా తాతా దశరధ వచ్చేను ఏడవకు

*12. సేకరణ : క్రీ.శే. జనపల్లి సోమయ్య / జంగా వీరమ్మ 70 సం॥లు; పమ్మి భాస్కరావు; వక్కలంక తూ.గో. జిల్లా 28.09.2010*

వచ్చేను ఏడ్వకు తెచ్చును ఏడ్వకు
పులుగోరు పథకం తెచ్చును ఏడ్వకు
పిన్నతండ్రి లక్షణ వచ్చును ఏడ్వకు
పిన్న తల్లి ఊర్మిళ వచ్చును ఏడ్వకు
పచ్చల ఉంగారం తెచ్చును ఏడ్వకు
పట్టు బట్టను కప్పెర ఏడ్వకు
మద్దుటు వేళ్ళను తెచ్చేను ముద్దుటుంగారం
ఏడ్వకు ఏడవకు ఏమి లావ్వన్న

పిల్లలకు తలస్నానం చేయించి నిద్రబుచ్చినప్పుడు, ఎడుస్తున్నప్పుడు పాడే లాలీపాట [13]

## 6.8 చెన్న పురాణం (మాలల జన్మ వృత్తాంతం)

మాలల జన్మ వృత్తాంతమును తెలుపునది చెన్న పురాణం. కోస్తా ప్రాంతాల కంటే కుల పురాణాలు చెప్పే గాయలకులు తెలంగాణ ప్రాంతాలలో ఎక్కువ కన్పిస్తారు. మాలల జన్మ వృత్తాంతం అనేక మౌఖిక కథనాలున్నాయి. కోస్తా ప్రాంతంలో కూడా మాలల జన్మ వృత్తాంతం గూర్చి వివిధ కథనాలు, వృత్తాంతం గూర్చి వివిధ కథనాలు ప్రచారంలో ఉన్నాయి. మాల పంబలు, మాలదాసర్లు, మాలమాష్టీలు, నేటికి గేయగాథలుగా పాడతారు.

సృష్టికర్తలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దేవతలు, రాక్షసులకు అధిపతులుగా ఉన్నట్లు పురాణాలు ద్వారా తెలుస్తుంది.

మహేశ్వరుడు దేవతలకు గురువుగా బృహస్పతి, రాక్షసుల గురువుగా శుక్రాచార్యుడుని నియమించారు. 56 రాజ్యాలుగా విభజించి వాటికి చక్రవర్తులను నియమించాడు. చక్రవర్తులకు కుల గురువుగా వశిష్ట మహామునిని నియమించాడు. అది మహా జాంబమునికి శాస్యమునిని గురువుగా నియమించాడు. వశిష్టుడు బ్రాహ్మణ, క్షత్రియ  వైశ్య, శూద్రులను నాలుగు విధాలుగా నిర్ణయించాడు. అంగ, వంగ, కళింగ, వంటి 56 రాజ్యాలకు పేర్లు పెట్టి పరమశివుడు ప్రణయ మంత్రం జపించి హోమగుండం సృష్టించాడు. దాని నుండి కామధేనువు జన్మించింది. దానిన దేవతలకు యిచ్చి మాయమయ్యాడు. మహా సముద్రం చిలుకునప్పుడు కామధేనువుతో పాటు అనేక వృక్ష సంపద పుట్టెను. కామధేనువును దేవేంద్రుడు స్వాధీనం చేసుకున్నాడు. ఆ తరువాత అనేక పర్వతాలు పుట్టాయి. అనంతరం అనేక జీవరాశులు సృష్టించబడ్డాయి. లోకం దేదీప్యమానంగా సాగుతుంది.

పార్వతీ పరమేశ్వరులు ఆకాశం నుండి వెలుతుండగా శంకరుడు భూమిపై చూపుతూ వాటికోసం వివరిస్తూ ఉండగా పార్వతకి మర్కటములు (వానరములు) క్రీడించుకొను సన్నివేశం కన్పించింది.

శివునకు సైగచేసి మనం కూడా రతి చేసుకుందాం అని పార్వతి పట్టుపట్టింది. శివపార్వతులు చెన్న చెట్టు క్రింద రతి చేయగా పార్వతి తృప్తి పొంది గంగస్నానానికి వెళుతూ ఆమె విడిచిన మలిన వస్త్రమును

*13. సేకరణ : గంటా అనసూయ, 70 సం॥లు గంటా సత్యవతి 51 సం॥లు 25.06.2011; తుని తూ॥గో॥ జిల్లా )*

మడ్చి చెన్నంగి చెట్ల చెంత ఉంచింది. అలసిన పరమశివుడు సూర్యోదయానికి బాగా చెమటలు పట్టాయి. ముఖం నుండి దారా కంఠమందుకు దిగున్న చెమట బిందువులను చేతితో ప్రక్కకు విదెలెను ఆ చెమట బిందువులు పార్వత మడిచి పెట్టిన మలిన బట్టలపై పడింది. చెమట బిందువులు మలిన వస్త్రంపై పడిన వెంటనే ఎర్రని కన్నులతో విశాలమైన భుజబలంతో మాల చెన్నమ పట్టాడు. మాలకాకి తిరుగుతూ ఉంది ఈ లోకంలో ఎవరు మరణించినా పిండ ప్రధానం చేస్తారు. ఆ పిండ ప్రసాదం నీవే ముందు తింటావు. పాలపంకి గంగలో విడిచిపెడితే దాని పాలపంకిడిని తింటే జీవులు కైలాసం వెళతాడు అని పరమశివుడు ఆదేశిస్తాడు.

నాయానా! మాలచెన్నయ్య మైలవస్త్రం, చెమటబిందువు ద్వారా చెన్న చెట్టు చెంతన జన్మించావు కాబట్టి మాల చెన్నయ్యగా పిలుస్తారు అని నామకరణం చేసేను. మాల చెన్నయ్యకు పంచాక్షరి మంత్రం ఉపదేశించి పంచ రుద్రాక్షమాలను కంఠ హారంగా వేసి దీవించాడు.

దేవతలు కామధేనువును మాల చెన్నయ్యకు అప్పగించారు. కామధేనువు ఎవరు నాయనా! అడగగా నేను శివుని కంఠం చెమట బిందులతో పార్వతీ మలి వస్త్రంన పంచాక్షరి మంత్ర ప్రభావంగా జన్మించిన మాల చెన్నయ్యను సెలవిచ్చెను. నేను చాలా ఆకలితో ఉన్నాను. మాల చెన్నయ్య చెప్పగా కామధేనువు నాయనా! నా పాలు త్రాగు అని ఆజ్ఞాపించగా దోసటపట్టి పాలు త్రాగి తృప్తినొందాడు.

కామధేనువు పాలు యింత రుచిగా ఉన్నాయి దీని మాంసం ఎంత రుచిగా ఉంటుందో అని అంతరంగమున అనుకున్నాడు. కామధేనువు మాలచెన్నయ్య ఆశపడిన దానిలో తప్పులేదని నా చావును కోరుతున్నాడు వీడు అనుకున్నది జరుగుతుంది. కామధేనువు సమస్త దేవతలకు ప్రార్థించి ప్రాణాలు విడిచింది. ఈ వార్తను దేవతలకు తెలియజేశాడు దేవతలంతా దుఃఖించారు. ఆ పర్వతం నుండి కామధేనువును క్రిందికి తీసుకురావడం ఎవరి వలన కాలేదు. మీవల్లకాదు జంబలగిరి పట్టణంలో జాంబముని దీనిని క్రిందికి తీసుకురాగలడని చెప్పగా మాలచెన్నయ్య వెళ్ళి పర్వతంపై తపస్సు చేస్తున్న ఆది జాంబమునిని రమ్మని "మహాదిగిరా " "మహాదిగిరా" అని కేకలు వేసాడు జాంబవుడు విషయం తెలుసుకుని ఇద్దరు కలిసి దేవతలు వద్దకు వెళతారు. జాంబవుని జపతముల శుద్ధిని మరచి మరణించిన గోవును ముట్టుకుంటున్నాడని భావించింది. అతని మెడలో ఉండుట మంచిది కాదని భావించి ప్రాణలింగం తెగి క్రిందపడింది. తపస్సు చేసుకొనేవాడు "మహా ఆది దిగి" వచ్చాడు కాబట్టి "మాదిగ" అని పిలుస్తారని దేవతలు ఆజ్ఞాపించారు.

ఆది మహా జాంబముని బలం సహాయంతో పర్వతం నుండి కామధేనువును క్రిందికి తీసుకువచ్చాడు. ఆ మాంసం వేరు చేయడానికి కొన్ని కులాలవారు వారు వస్తువులను యిచ్చారు. జాంబవంతుడు మాసంపమును వేరుచేసి బాండల నింపి గంగా స్నానం చేసి వచ్చి భక్షిందాం అని దేవతలు గంగా స్నానానికి వెళ్ళారు.

మాలచెన్నయ్య మాంసం భక్షించగా అతని మెడలో పంచ రుద్రాక్షలు తెగి కిందపడ్డాయి. దాని చూచి దుఃఖించాడు. పరమశివుడ్ని వేడుకొనగా శివుడు ప్రత్యక్షమై మంత్రజలంతో నాలుగు రుద్రాక్షలపై చల్లగా నలుగురు మాలలు పుట్టెను. నాయనా! మాల చెన్నయ్య పూర్వం శంకరుడు నీ కంఠన కట్టిన రుద్రాక్షలు నీవు మృతిచెందిన గోవును ముట్టినందుకు నీకు ఉపదేశించిన పంచాక్షరి మంత్రం మరచినందుకు ఉపమాలలు పుట్టెను. "నీవు జపము మరచినందుకు జపమాల పుట్టెను. నీ కంఠము నుండి రుద్రాక్షలు

తెగినందుకు కంఠమాల పుట్టెను. వీరిని కలియుగంన ఉపమాలలనె పంచాలవారు జపమాలనె మిత్తుల అయ్యవారు అని అందురు. యింకా మీ వంశంన అనేకమంది మాలలు పుట్టగలరు." అని పరమశివుడు ఆజ్ఞాపించి అదృశ్యం అయ్యాడు.

"పురాణ పాత్రలను ఆధారంగా తమతమ కులాల యొక్క అధిపత్యాన్ని ఉనికి తెలియజేయడానికి కుల పురాణాలు లోక వ్యవహారంలో వచ్చాయి భారతీయ సంస్కృతిలో భాగంగా పెనవేసుకున్న పురాణ పాత్రల చిత్రణ సాంఘిక వ్యవస్థ కుల పురాణాలలో ప్రతిఫలిస్తాయి.[14]

## 6.9 మునివాహనుడు (తిరుప్పాణ్వాళ్వారు)

కలియుగం అవతరించి దాదాపు 5104 అయిందటారు. కలియుగం 162 సంవత్సరాలు గడిచిన తరువాత 5 వేల సంవత్సరాల క్రితం, ధుర్మతి నామ సంవత్సరం కార్తీక మాసం, నిండు పౌర్ణమి, రోహిణి నక్షత్రము, బుధవారం రోజున, దక్షిణ భారత దేశమున గల శ్రీ రంగ క్షేత్రానికి సమీపంలోని కావేరి నదికి దక్షిణ దిశలో నిచులాపురం (ఉరైయూర్) అను గ్రామంలో దళితునకు వరి పొలంలో వరి వెన్ను (వరి పొట్ట) నుండి ఒక మగ శిశువు అవతరించెను.

"మాతా దాసు" అనే అంత్య కులజుడు ఆ పొలం మధ్యలో వున్న పసి బాలుణ్ణి చూసి పరమానందంతో ఇంటికి తీసుక వెళ్ళి భార్యకిచ్చాడు. ఆమె అపురూపంగా ఆ బాలుడిని ఎత్తుకొని ఎంతో ఆనందంగా, అనురాగంతో పెంచింది. ఆ బాలుడు చిన్నతనం నుండి భక్తి, జ్ఞాన, వైరాగ్యాలు కలిగి, మోక్షేచ్ఛ కలవాడై శ్రీ రంగనాథుని కీర్తించడమే పరమావధిగా భక్తితో సేవించాడు.

ఆ కాలంలో మిషలం (ద్రావిడ భాష) ఎక్కువ అనగా అంటు-ముట్టు ఎక్కువ. అంత్య కులజులను ఆలయంలోకి రావచ్చేవారు కాదు. కాని ఈ బాలునికి రంగనాధుని చూడాలని భక్తితో కొలవాలని కోరిక అయితే దళితుడైనందున ఆలయ సిబ్బంది గుడికి అనుమతించలేదు.

కాని ఈ బాల దాసు కావేరి నదీ తీరమున కూర్చొని కఱ్ఱకు తీగలు కట్టి, వీణలాంటి కడ్డీ (తంబూరా) పరికరాన్ని తయారు చేసుకొని, రెండు వెదురు బద్దలు రెండు చేతులా ధరించి, కడ్డీని వాయిస్తూ మధురమైన సంగీతాన్ని వాయిస్తూ అతి మధురమైన గాత్రంతో శ్రీరంగనాథుని కీర్తించేవాడు.

ఆ కీర్తనలకు సాక్షాత్తు శ్రీరంగ నాథుడు మైమరచిపోయి ముందుకువచ్చి వినేవారని ప్రతీతి. ఒకరోజు సారంగముని అనే ప్రధాన అర్చకులు రంగనాథుని తిరుమంజసం కోసం నీళ్ళు తీసుకు రావడానికి స్వయంగా శిష్యగణంతో కావేరి నదీ తీరానికి వచ్చాడు. నదీ తీరంలో, నీళ్ళకు దగ్గరలో ఈ బాల దాసుడు మైమరచి కడ్డీ వాయిద్యాన్ని (తంబూర) వాయిస్తూ శ్రీరంగ నాథుని కీర్తించేను. దారికి అడ్డు లెమ్మనిరి శిష్యగణం, అంత్య కులజుడు అయినందున కేకలు వేశారు.

---

*14. కరీంనగర్ జిల్లా రుద్రాంగి మాలదాసర్లు, ప్రకాశం జిల్లా పులికొండ దాసర్లు, కోనసీమలో దాసర్లు చెన్న పురాణం వివిధ కథనాలలో చెబుతారు.*

తను మైమరచి అనేక కీర్తనలు ఆలాపనచేసేను ఇక లాభం లేదని సారంగముని మరియు అతని బృందం రాళ్ళతో కొట్టారు. దెబ్బలు తగిలి రక్తం కారగా చటుక్కున ఇహ లోకంలోకి వచ్చి పొరపాటు జరిగినదని ఆ దాసుడు అడ్డు తొలగాడు. అర్చకులు కావేరి జలంను తీసుకొని, రంగనాథుని ఆలయంలోకి వెళ్ళే సరికి సారంగముని నిశ్చేష్టులైరి. పెరుమాండ్లకు ముఖం నిండా గాయాలు, అనేక విధాలుగా రక్తం కారుతుంది. ఆ రోజు పెరుమాండ్లు (శ్రీరంగ నాథుడు) నైవేద్యము కూడా స్వీకరించలేదు. ఆ రోజు రాత్రి శ్రీరంగ నాథుడు సారంగముని కలలో సాక్షాత్కరించి, మీరు ఆ దాసుడిని రాళ్ళతో కొట్టిన దెబ్బలే నాకు తగిలి రక్తం కారినది. దానికి ప్రాయశ్చిత్తంగా ఆ దాసుణ్ణి నీవు నీ భుజాలపై ఎత్తుకొని, నా ఆలయంనకు తీసుకొని రమ్మని దర్శనం యిచ్చెను.

వేకువజామునే సారంగముని, కడ్డీ వాయిస్తున్న దాసుని వద్దకు వెళ్ళి తన అపరాధంను మన్నించవలసిందిగా కోరి, తన వీపుపై ఎక్కించుకొని రంగనాథుని ఆలయంలోకి తీసుకొని వెళ్ళినారు. అపుడు దాసుడు పెరుమాండ్ల సాక్షాత్కారం పొంది కడ్డీ (ద్రావిడ భాషలో వకులాభరణం; తెలుగులో తంబూరా) వాయిస్తూ అనేక సంకీర్తనలు మధురంగా పాడుచూ, పెరమాండ్ల ప్రబంధం పాడి, భగవత్ సాక్షాత్కారం పొందినారు. కనుక తిరుప్పాణ్యాళ్వారులని, సారంగముని మోసుకొచ్చినందున యోగి వాహనాళ్వారులని కీర్తి వహించిరి మరియు భగవంతుఇనలో లీనమైరి. ఈయన వంశస్తులు, వారుసులే కడ్డీ వాయిద్యం చేస్తూ వైష్ణవ దాసులుగా (మిత్త అయ్యల్ వారులుగా) అంత్య కులజులు కనుక, మాల దాసులుగా ఆవిర్భవించారని కథనం.

చాలాకాలం తరువాత చోళ రాజులు, శౌవ మతాభివృద్ధి కొరకు వైష్ణవ ఆలయాలను ధ్వంసం చేయుచు, శ్రీ భగవత్ రామానుజులను నిర్భందించే ప్రయత్నం చేయుచున్న కాలంలో రామానుజులు వైష్ణవ కులజులు అందరిని పిలిచి, దేశ నలుమూలల వైష్ణవ మతాన్ని వ్యాపింప చేయాలని ఆదేశించారు. అందులో భాగంగానే దాసరులు దేశ నలుమూలల తిరిగి వైష్ణవ మత ప్రచారం చేసారు.

ఆయా ప్రాంతాలను బట్టి కొందరు వైష్ణవ దాసులుగాను, మాలదాసులగాను, తెలంగాణ ప్రాంతంలోని మిత్త అయ్యల్ వారులుగా (దాసులుగా) నేటికి పిలుస్తున్నారు. తిరుప్పాణ్యాళ్వారుని మూల పురుషునిగా దాసరులు భావిస్తారు.

### 6.10 మాల దాసరుల వీరగాథలు

జానపదులలోని ఆటపాటలు, వినోదాలు, పండుగలు, పబ్బాలు, జాతరులు, కుటుంబ జీవనం, వివాహాది శుభకార్యాలు, కర్మకాండలకు సంబంధించిన పలు క్రియలకు సంబంధించిన ప్రదర్శనలలో కథాగేయాలుగా నేటికి గానం చేస్తున్న భిక్షుక కుటుంబాలవారు ఉన్నారు. సంప్రదాయకులుగా వీరగాథలను ఆలాపించే కులాలవారు ఉన్నారు. వారు వీర విద్యావంతులు, మాలదాసరులు, మాల జంగాలు, పంబలవాళ్ళు మొదలైనవారున్నారు.

తెలుగుదేశంలో వీరగాథలు ప్రముఖమైనవి. పూర్వం వీరగాథలకు కథాగేయాలని వ్యవహరించేవారు. నేడు వీరగాథలగానే ప్రసిద్ధిపొందాయి.

జానపద గేయ రూపమున నుండి వీరరస ప్రధానమైన కథ చెప్పుచు సంచార గాయక భిక్షువులచే పాడబడు సరళ కథా గేయమే 'వీరగాధ' అని ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు[15] వీరగాధ కవిత్వం పరిశోధన గ్రంథంలో పేర్కొన్నారు. వీరులకి సంబంధించిన గాధ కాబట్టి వీరగాధ అన్న పేరు ఏర్పడింది. ఆంగ్లంలో దీనినే బాలాడ్ అంటారు. అది బాల్లెర్ అనే లాటిన్ పదం నుండి పుట్టింది. నృత్యరూపకమైన కథా గేయం అనే అర్థంలో అది ప్రయుక్తం." బొబ్బిలి రాచరిక కథలు, పల్నాటి వీరచరిత్ర యుద్ధ రంగంలో మరణించిన వీరుల చరిత్రకు సంబంధించిన ఇతి వృత్తాంతాలతో కూడినవి కాబట్టి వాటిని వీరగాధలనే వ్యవహారం లోకంలో రూఢి అయింది.

పరాక్రమ సంపద ఎంతో ఉత్కృష్టమైనదో లోకానికి బోధించడమే వీరగాధల జీవలక్షణం. వీర గాధలలో కూర్చ బడిన పెక్కు ఘట్టాలు ఈ లక్షణానికి వ్యాఖ్యాన ప్రాయాలు. వీర గాధలలో రణరంగంలో పౌరషాన్ని చూపవలసిన అవశ్యకాన్నీ, విధానాన్ని అడుగడుగునా ఎన్నో ఘట్టాలు బోధిస్తాయి.

11వ శతాబ్దంలోనే తెలుగు గడ్డపైన వీరగాధలు వెలసాయి. సమాజాన్ని ఉత్తేజపరచే మహావీరుని వీరోచితంగా ఒక ఘట్టం కానీ తన జీవిత సర్వస్వాన్ని వీరోచితంగా గడిపిన మహా పురుషుని సంఘర్షణ చరిత్రగానీ వీరగాధోత్పత్తికి ఆధారమౌతుందని గాన యోగ్యత, మౌఖిక ప్రచారం, భావవైశద్యం, పునరావృత్తి అనే లక్షణాలు జానపద గేయాలకే, వీరగాధలకే సమానాలే. దేశీయమయిన వీర పురుషుని చరిత్ర చిత్రణ, కథా ఖ్యానాత్మకత, వీరరస ప్రాధాన్యం అనేవి వీరగాధల విశిష్ట లక్షణాలుగా ఉంటాయి.

మాలదాసరులు, వీర విద్యావంతులు, పంబలు, వీరగాధలను గానం చేస్తారు. కాలక్రమంగా సాంప్రదాయక వీరగాధలు సమాజంలో శ్రోతల అభిరుచులకు తగిన విధంగా ఇతి వృత్తాంతం మార్పుకాకుండా అనుకరణలు వచ్చాయి. అవి బుఱ్ఱ కథలు, జముకల కథలు, సుద్దుల కథలు, తంధానతాన కథలు, బ్రతుకమ్మ కథలు, కంజర కథలు (ఆధునికం) ప్రసిద్ధి చెందాయి. వీటినే ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు బాలెడ్స్ ఆఫ్ ఇమిటేషన్‌గా పేర్కొన్నారు.

జానపద గాయకులు ప్రధానంగా పాడే వీరగాధలు కులాచారంగా గానం చేసేవారు మాలదాసరులు, వీర విద్యావంతులు, పల్నాటి వీరచరిత్ర ఒక వీరగాధ మాత్రమే కాదు. వీరగాధల సముదాయం కాబట్టి వీరగాధా చక్రమని పరిశీలకులు పరిగణించారు. ఆచార్య పింగళి లక్ష్మీకాంతం పరిష్కరించిన పల్నాటి వీర చరిత్రలో పదకొండు ప్రకరణాలు మాత్రమే ఉన్నాయి. ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు[16] వీరగాధ కవిత్వ పరిశోధన గ్రంథంలో ఇరువై ఐదు వీరగాథలు ఉన్నాయని పేర్కొన్నారు.

వీరగాధలను ఉభయగోదావరి జిల్లాలో మాలదాసర్లు నేటికి పాడతారు. పమ్మిరంగదాసు కుటీంబికులు (తూ॥గో॥జిల్లా) కల్లు ప్రతిష్ఠ నాయకురాలికథ, బ్రహ్మనాయుడు కథ, బ్రహ్మనాయుడు యుద్ధం – కన్నమదాసు కథ, గురిజాల యుద్ధం, పేర్నీడు యుద్ధం, పల్నాటి కోడి పోరు – గోప ఒరుగు మొదలైన పల్నాటి కథలేకాక బొబ్బిలి కథలు పాడతారు. రంగదాసు బృందం విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు పల్నాటి ప్రాంతాలలో

---

15. చూడు తెలుగు వీరగాధ కవిత్వం – పుట :

16. చూడు తెలుగు వీరగాధ కవిత్వం – పుట :

ప్రదర్శించినట్లు తెలిపారు. మా తాతలు వీరగాథలు / పదాలు పాడుతూ ఆంధ్రప్రాంతమంతా సంచారం చేసేవారు. మా తాతలు కార్యంపూడి పీఠాం దగ్గర కూడ కథలు పాడేవారు. మా దాసరి కుటుంబాలు కథలు పాడుకుంటూ వచ్చేసరికి నెలలు పట్టేది. ఇదే విషయాన్ని మంగం చక్రదాసు తెలియజేశారు. దీనిని బట్టి ఆంధ్ర దేశం అంతటా దాసర్లు వీరగాథలను ఆలపించే ఆచారం మాల దాసరులలో కన్పిస్తోంది.

ఈ పల్నాటి వీరగాథలని మాలవారు పాడుతారు. వీరిని వీరవిద్యావంతులని పల్నాటి వారు అని వ్యవహారం. వీరుల పల్నాటి వీర చరిత్రలోని కన్నమదాసు సంతతిలోని వారు కావచ్చని ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు అభిప్రాయం. కారెంపూడి వీరోత్సవాలలో పల్నాటి వీరకథలు పాడే హక్కు ఇప్పటికీ వీరికే ఉంది. పల్నాటి వీరాచార పీఠాధిపతుల అనుమతి కూడా వీరికే లభిస్తుంది.[17] పల్నాటి వీరోత్సవాల సమయంలో మాలలంతా కార్యంపూడి చేరి వీరోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సంప్రదాయ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలనుండి ఈ కార్యక్రమానికి హాజరౌతారు. వీళ్ళంతా మాల కులానికి చెందినవారు వారిలో ఉపశాఖలుగా ఉన్నాళ్ళు పాల్గొంటారు. పల్నాటి వీరోత్సవాలను 800 సం॥లగా ఆచారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి. ఆ వీరోత్సవాలలో మాల కన్నమదాసు వీర ఖడ్గాన్ని పూజిస్తారు. కార్యంపూడి పీఠానికి పిడుగు వంశం వారు పీఠాధిపతులుగా కొనసాగుతున్నాయి. 2011 నాటి పిడుగు తరుణ్‌కుమార్ కొనసాగుతున్నారు. దీనిని బట్టి ఆ పీఠానికి హక్కుదారులుగా కొనసాగుతున్నారు. మాలకన్నమదాసు మాల సంతతికి (లేదా) వంశానికి చెందినవాడుగా పేర్కొనడంలో ఎటువంటి ఆక్షేపనలేదు.

### 6.11 జానపద గేయ కథలు - కథా గేయాలు :

జానపదులు అందరూ పాడడం ఆడడం అనేది సహజంగా ఉంటుంది. అయితే జానపదగాయకులు ప్రధానంగా ఏదో ఒక కులానికి చెందిన వాళ్ళు ఉంటారు. వీరు ఆ కులానికి అనుబంధ (లేదా) ఆశ్రయకులంగా ఉంటారు. వంశచారంగా వస్తున్న వృత్తి జానపద కథా గేయాలు, గేయాలు పాడడం కన్పిస్తోంది. వీర విద్యావంతులు, పంబలు, జంగమలు, మాలదాసర్లు మొదలైనవారు.

భారతీయ సంస్కృతిలో సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సాంఘిక వ్యవస్థలోనుండి పుట్టుకొచ్చినవే మౌఖిక లిఖిత సాహిత్యాలు. సాంఘికీకరణ వలన గాయకులు, తమ బాణీలతో ఆయాకాలనికి సంబంధించిన వస్తువునే స్వీకరిస్తారు. వస్తువు కొత్తదైనా పాత బాణీలనే కట్టి కథాగేయాలని రక్తి కట్టిస్తారు.

పాల్కురి సోమనాథుని గేయ ప్రస్తుని బట్టి తెలుగు 12వ శతాబ్దమునకు పూర్వము నుండియు వీరగాథలున్నాయని తెలుస్తుంది. 13వ శతాబ్దమున పల్నాటి వీరకథలు, పరశరాముని కథలు, ఓరుగల్లు వీధులో గానము చేయబడుచుండెననుటకు క్రీఢాభిరామకర్త ప్రమాణం. 18,19 శతాబ్దములో సాంఘిక చారిత్రక వీరగాథలెన్నియో పుట్టినవి.[18]

---

*17. జానపదగేయ సాహిత్య ప్రభ పుట : 119*

*18. తెలుగు కవిత్వం – 1:124*

మత ప్రచారంలో భాగంగా వీర పుట్టాయనడంలో సందేహం లేదు. వీరశైవ, వైష్ణమతాల ప్రభావం కథాగేయాలపై లేకపోలేదు. శైవ కథలను పాలురికి సోమనాథుడు ద్విపద రూపమున నిబద్ధము చేసినాడని తెలుగున వీరగాథలు శైవ మత విజృంభణముతోనే పుట్టినపని శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు అభిప్రాయపడ్డారు. "కృష్ణాగోదావరీ మధ్య దేశానికి శైవ వైష్ణవాల సంఘర్షణ పన్నెండవ శతాబ్దమునకే దాపురించింది. పల్నాటి యుద్ధము ఆ సంఘర్షణకు తొలి ఫలము. కాకతీయులు తొలుత జైనులు, ఆ పిమ్మట వీరశైవులైరి, వీరశైవంలో విజృంభించిన ఆస్తికతతో అన్ని రకములు. ఆస్తికతలూ తలలెత్తి, మహురమకథ, మాతపురాణమూ, గౌతమపురాణము మగ్రిచెట్ట కథ, రేణుక యుద్ధమూ, కాకతమ్మ కథ అంకమ్మకథ.. మొదలైనవి వెలసినవి పరశురామ పురాణము వైష్ణవ ప్రశంస చేయునని ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు[19] పేర్కొన్నారు.

పల్నాటి సీమలో నేటికిని ఈ వీరమతము నాచరించువారున్నారు. ఆయుధములను పూజిస్తారు. వీరిని దేవుళ్ళువాళ్ళు అంటారు. ఈ కథలు పాడేది మాలలు. ఈ మాలలను వీర విద్యావంతులు అంటారు. ఈ వీరమతంనకు కారెంపూడి ఆచార్య పీఠనమున్నది. దానికి "పిడుగు" వంశస్తులు వంశపారంపర్యంగా ఆ పీఠానికి గురువులు. ఈ వీరమతస్థులు ప్రతి సంవత్సరం కారెంపూడిలో కార్తీక బహుళ అమావాస్య రోజున మొదలుకొని అయిదురోజులు పాటు పల్నాటి వీరుల ఉత్సవములు జరిపి, వీరగాథలను పాడిస్తారు. ఈ కథలు వీరా విద్యావంతులు, మాలపంబలు, మాల దాసరులు పాడతారు. తెలుగున గల వీరగాథలెక్కువగా శాక్తేయ మతం వలనను, దీరశైవ మతము వలనను జనించినవి చెప్పవచ్చును. మతాచారం నుండి పాటలు పాటనుండి కవిత్వం పుట్టినవని సాహిత్యవేత్తలు కొందరు నిర్ణయించారని[20] పేర్కొన్నారు.

మాలదాసరులు పల్నాటి ప్రాంతమేగాక ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్నారు. వీరు నేటికి. గేయ కథలు వీరగేయాలు పాడడం మానలేదు. గ్రామీణ సంచార గాయక భిక్షుకులగా తిరుగుతారు. సంక్రాంతి సమయంలో వైష్ణవ దాసులుగా భిక్షాటనంచేస్తారు. "అదే సమయంలో హరిదాసులుగా విష్ణు కీర్తనలు పాడుకుంటూ తిరుగుతారు ఈ సంప్రదాయం ఉభయగోదావరి మాలదాసర్లులకు ఉంది. (పోలుకొండ నమ్మాళస్వామి – రాజమండ్రి) పేర్కొన్నారు.[21]

## 6.12 కంజరి కథ

కంజరికథను వినూత్న ప్రక్రియగా రూపకల్పన చేసింది. కారెం మోహనరావు మాస్టర్ 1970 దశకంలో ప్రారంభించి ఆంధ్ర ప్రదేశ్‌లో విస్తృతమైన ప్రచారంలోకి తీసుకువచ్చారు.

కంజరితోపాటు వయోలిన్ డోలక్ (లేదా) తబలా వాద్యాలతో కదంబ కంజరి కథ ఉంటుంది. జానపద, పౌరాణిక సాహిత్య సమ్మేళాలతో పాడడం వలన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. కథకుడూ కంజర వాయిస్తూ జనరంజికంగా పాటలను పాడుతూ ఉంటాడు. పాటకు తగిన విధంగా హావభావాలను ప్రదర్శిస్తూ నాట్యం చేస్తూ ఉంటాడు. కథలోని పాత్రలకు తగిన విధంగా అభినయిస్తాడు. "కదంబ కంజరి'

---

*19. తెలుగు వీరగాథ కవిత్వం 1:124*

*20. తెలుగు వీరగాధా కవిత్వం – 1*

*21. ముఖాముఖి సంభాషణ : పోలుకొండ నమ్మాళస్వామి; రాజమండ్రి. 9.3.2012*

పైక్రియ కథకుడి యొక్క పాటక సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. వినోదం, హాస్యం, కరణ, వీర, రసా ప్రధానంగా కంజరి కథ ఉంటుంది.

కారెపు మోహనరావు మాష్టార్‌ది పశ్చిమగోదావరి జిల్లా మాల్టేరు. వీరి అనంతరం ఇతడి కుమారుడు శ్రీనివాస్ అంగవైకల్యం ఉన్నప్పటికీ ఈ కదంబ కంజరి కథను పాడుతూ మరింత ప్రాచుర్యంలోకి తీసుకొనివచ్చాడు.

తాతల నాటినుండి వచ్చిన వైష్ణవ సంప్రదాయం ద్వారా సంక్రమించిన కీర్తనలు, పాటలు పాడుకుంటూ ఉండడం వలన కంజరికథ రూపకల్పనకు దోహదం చేసినట్లు ఒక సందర్భంలో మోహనరావు పేర్కొన్నారు.

కదంబ కంజరికథకు ప్రాణం పోస్తున్న తన శిష్యులు మంగ సత్యనారాయణ తూర్పుగోదావరి జిల్లా నగరం గ్రామ వాస్తవ్యులు గన్నవరం వాస్తవ్యులు, ఖాదరవలీ' కంజరి కథలు చెప్పడంలో నైపుణ్యం సంపాధించారు. ఈ ప్రక్రియను ప్రాచుర్యంలోకి తీసుకువస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాలలో కంజరికథలను బాగా ఆదరిస్తారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో కంజరికథలు చెప్పేవారు వీరు ఇద్దరే ఉన్నారు.

1. శ్రీ వీరబ్రహ్మం చరిత్ర 2. క్రీస్తు చరిత్ర, అల్లూరి సీతారామరాజు చరిత్ర, 3. డా॥బి॥ ఆర్. అంబేడ్కర్ చరిత్ర, గాంధీ, ఇందిరమ్మ చరిత్రలు, పురాణగాధలు కంజరికథా రూపం చెపుతారు. దేవతల జాతరులకు, పండగలకు అంబేద్కర్ జయంతులకు కంజరికథలు ప్రజలు చెప్పించుకుంటారు.

## 6.13 బుఱ్ఱ కథ :

బుఱ్ఱ కథ ప్రక్రియ మంచి ప్రజాదరణ పొందిన ఆధునిక ప్రక్రియ అని చెప్పవచ్చును. జానపద బాణీలనుండి పుట్టుకు వచ్చి బుఱ్ఱకథగా రూపుదిద్దుకుంది. బుఱ్ఱకథ పితామహుడు నాజర్. బుఱ్ఱకథకు తమ ప్రాచీన బాణీలను ఒక సందర్భంలో మాలదాసరుల నుంచి స్వీకరించినట్లు పేర్కొన్నారు.

మాల దాసరులు పాడుకునే బాణీలు అతీ ప్రాచీనమైనవి. పాటిబండ్ల ఆనందరావు దర్శకత్వం ప్రదర్శించిబడుతున్న "అంబేడ్కర్ రాజగృహప్రవేశం" నృత్య నాటకం కూడా "పులికొండ మాలదాసరులు" ప్రాచీన యక్షగాన బాణీ స్వీకరించి అంబేడ్కర్ రాజగృహప్రవేశం నృత్య నాటికకు ఆపాదించామని పేర్కొన్నారు.[22]

వైష్ణవ, శైవ మత ప్రచారంలో ఉపయోగించిన జంగాలు, దాసరులు, పాల్కురికి సోమనాధుని కాలం నాటినుండి ప్రచారంలో బాణీలు. జంగాలు, దాసరులు, జానపద కథకులు (గాయకులు) స్థిరపడిన వీరి నోళ్ళలో ఉన్నాయి. ఆ బాణీలు తీసుకుని బుఱ్ఱకథకు ఆపాధించారు.

బుఱ్ఱకథ గాయకులు ముగ్గురు. ప్రధాన గాయకుడు (కథ రాగయుక్తం పాడతాడు) కేంద్రస్థానంగా ఉంటాడు. ఇరుప్రక్కల ఉన్నవాళ్ళు కుడి ప్రక్కన రాజకీయం కథా విశ్లేషణ చేస్తాడు. ఎడమ ప్రక్కన ఉన్నవాడు హాస్యం పండిస్తూ కథ ప్రజారంజికంగా నడిపిస్తాడు.

---

*22. ముఖాముఖి : మంగం సత్యనారాయణ*

వీర గాధలు, హాస్యగాధలు, జీవిత చరిత్రలు, (అంబేడ్కర్ / అల్లూరి సీతారామరాజు శివాజీ) చారిత్రక గాధలు మొదలైనవి బుఱ్ఱకథలు చెబుతారు.

"తందానతాన - తాని తందనాన"

"భలానోయి బాయి తమ్ముడా మేల్ భళానోయిదాదాన'

అనే మాటలు మత ప్రచారం కోసం తొలినాళ్ళలో దక్షిణ భారతదేశంలో కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలో కూడా వాడబడ్డాయి అన్ని పాలడు నాగయ్య పేర్కొన్నారు.

వినరా ఆంధ్రుడు ఆంధ్ర కేసరి వీరగాధ నేడు

దక్షిణ భారత మంత జయించు లైరమునదండెత్తి.

మగటిమిఇ జూపి మహాయోధులూ మగధానాక్రమించి

--------------------------------

--------------------------------

భళానంటి ఆంధ్ర సోదరా

మేల్ భళానంటే తమ్ముడా..... ॥సై॥

ఉక్కుకోటలాంగ్లేయులా ॥సై॥

ముక్కముక్కలు చేయగా ॥

ఆంధ్రకేసరి లేచెరా

అంతట తానై నిలిచెరా...[23] ॥

కధ, వంతలతో పండిత పామరులకు సైహిత అర్థమగు ప్రక్రియ. బుర్రకథ

## 6.14 సామెతలు

సామెతలు జన వ్యవహారంలో నుంచి పుట్టికొచ్చినవే సామెతలు. వ్యక్తి జీవితంలోను, సంఘజీవితంలోను అనుభవం చేత ఉద్భవించిన సత్యములు సామెతలలో మూర్తీభవించెను.

సామెతలు చమత్కారంగాను, జనశ్రుతముగాను లోక్తులుగాను, అను పదాలు గూడా వ్యవహారంలో ఉన్నాయి. సామెతలలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క ప్రత్యేక లక్షణం ఉంటుంది. ఒక్కొక్క అర్థ విశేషము ఉంటుంది. అయితే ఇవి జన వ్యవహారంలో ఇవి సామెతలుగా పరిగణించబడుతున్నాయి. సామెతలు తెలుగువారి ఆచార సంప్రదాయాలు, సంస్కృతులను, విశ్వాసాలను ప్రతిబింబిస్తాయి.

---

*23 తందాన తాన 1982/పుట : 17*

సామెత అనేమాట సామ్యత నుంచి వచ్చింది. వీటి ముఖ్య గుణాలలో సామ్యతను చెప్పడం కూడ ఒకటి. దృష్టాంతమనే అర్థంలో హంగరీ భాషలో పెల్దబెగెడ్, (Pelda begged) అని అరబ్బీ భాషలో మతల్ (Mathal) అని సామెత పేర్లు. ఆంగ్లంలో సామెతను ప్రోవెర్బ్ (Proverb) అంటారు. సామెతలు సంక్షిప్తంగా ఉంటాయి.[24]

సామెత జనసామాన్యానికి సంబంధించినవే అయినా అందులో కొన్ని కులాల పేర్లు కూడా రావడం గమనించవచ్చు. 'దాసరి' మాల కుల ప్రస్తావన గల సామెతలు కొన్ని ఇలా ఉన్నాయి.

దాసరయ్య తప్పు దండంతో సరి
దాసరి పాట్లు దైవానికి ఎఱుక
దాసరి తగిన పూసలు పేరు
దాసరివా జంగానివో నొసట్టే చెబుతాది
దాసరి పాటకు యీ ముద్దునే
పాడిందే పాటరా పాచిపళ్ళ దాసరి

ముడ్డి జబ్బుకి మేనమామే వైద్యుడు
పుండుకి పుల్ల మొగుడు
పుండు మీద కారం చల్లినట్లు అయింది

ఎద్దుపుండు కాకికి నొప్పా ?
పుల్లయ్య వేమారం వెళ్ళినట్లు
మొగుడు బడాయిలు పెళ్ళాం దగ్గరే
భాషకు తగిన భాష దాసరిది
వేషం తగిన భాష దాసరిది

మొగుడు చస్తే రంకు మొగుడు సరసాల
పిల్లకాకికి ఏమితెలుసు ఉండేలు దెబ్బ
అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తేవాడే ఒకడు
ఏ రేవుకు వెళ్ళిన ముళ్ళ రేవు పరిగె
డబ్బు లేనోడు దోనెక్కాడు

---

*24 ఆంధ్రుల జానపద విజ్ఞానం 173:2004*

మాట్లే మంత్రాలు చెట్లే క్రియలు
అమ్మకి అన్నం పెట్టని వాడు పిన్నమ్మకి కోక పెడతాడట !
సంకురాత్రి మబ్బులు మాలవాళ్ళ ఉబ్బులు
సగం సాలె నేత; సగం మాల నేత
సుఖం మరిగిన దాసరి పదం మరచాడంట

దాసరులింటి ధాన్యం కరువా
మనువును నమ్మకుని మంచం కొన్నట్లు ఉంది.
మధ్య వైష్ణవుడు నామములకు పెద్దదాసు
మంత్రాలకు చింతకాయలు రాలవు !

మంత్రసాని దెప్పులు అత్తగారి సాధింపులులాగుంది.
మొండోడు రాజుకంటే ఘనుడు
రోసం లేని మూతికి మీసలెందుకు
లంక మేత గోదావరి ఈత

లంజాదాని బిడ్డలు రాజ్యంమేలుతారు
సంసారికి సిగ్గు లంజకు నిగ్గు ఉండాలి
వయస్సు మళ్ళీనా ఒయ్యారం పోలేదు
వైష్ణవుని మెడలో రుద్రాక్షపేరు

బయట పులి ఇంట్లో పిల్లి
నాకులేదు నీకూలేదు ఊరుకో దాసరి
దేవుడి చిత్తం, దాసుడి భాగ్యం
అమ్మదాసరులకు అయ్య జంగాలకు

సామెతలు కుటుంబసంబంధమై, ఆచార సంబంధమైన, మతపరమైన, వృత్తి సంబంధమైన సామెతలున్నాయి. ఆయా జీవన విధానంలోంచి లోక వ్యవహారంలో వచ్చినవే సామెతలు.

### 6.15 తాళ పత్ర ప్రతులు

మాలదాసరులు తాళప్రతులలో భాషాసంబంధమైన (లేదా) కావ్యాలు, శతకాలు మొదలైన రచనలు నాకు లభించలేదు. కేవలం జ్యోతిష్య సంబంధించిన తాళప్రతులు మాత్రమే ఉన్నాయి. తాళప్రతులలో 14 లేదా 24 కమ్మలు / ఆకులు ఉంటాయి. వీటిలో ఒక వైపు మాత్రం గంటంతో వ్రాయబడిన చిన్న చిన్న వాక్యములుంటాయి. అవి జ్యోతిష్యం సంబంధించనవి భాషా విశేషాలు అంతగా లేవు.

తాటాకు పైన కొన్ని బొమ్మలు ఉంటాయి. మత్స్యం, మర్జాలం, నాగుపాము, సైతాను, నాగస్వరం, పుష్పం, కుక్క, కుభం, మొదలైన బొమ్మలు వేసి ఉంటాయి. ఆ బొమ్మలక్రింద వాటికి సంబంధించిన వివరణలు దోషాలు – విరుగుడులు / శాంతులు రాసి ఉంటాయి. ఆ తాళ ప్రతి బట్టి జ్యోతిష్యం చెబుతారు. ఆ తాళ ప్రతిలో పెట్టి సొమ్మును బట్టి తెల్చి ఆ బొమ్మ యొక్క లక్షణాలు బట్టి మనిషి ప్రవర్తనలు చెబుతారు. రోగికి తావీదులు/రక్షరేకులు యిస్తారు. పాలు యిచ్చే ఆవులు గేదెలకు కూడా తావీదుతాళ్ళు మంత్రించి ఇస్తారు. బాలలకు ఎక్కువగా మంత్రించి ఈబూది, తావీదులు యిస్తారు. వీరు యిచ్చే తావీదులు పైన జానపదులకు నమ్మకం ఎక్కువ ఈ తావీదులు పట్టంలో ఉంటున్న బాలలకు కూడా కడతారు.[25]

### 6.16 అరవ పదాలు

అన్నం = సాదము

పరమాన్నం= తిరుకణామధు

భక్ష్యాలు = తిరు పణార్యం

తిరు కట్టి సేవ = ఊడ్చుట (శుభ్రం చేయుట)

తిరుమాళిహ = తిరుమాలె ) = వైష్ణవ యిల్లుకాదు, వైష్ణవ దేవాలయంకాదు

తిరువంజనం / తిరుమజ్జనం = స్నానం

తిరు వెలుగు / తిరువళకు = దీపం

తిరువడిఘళ్ = అన పాదములు

తిరువందేరములు = భక్ష్యములు

విరులగడి = బుట్ట

వేష్టవ = ధోపతి / జింకతోలు

ఊర్ధ్వ చూర్ణకరండం = తులసి వేరు / దండ

ధవిత్రం = జింక చర్మంతో చేసిన విసనకర్ర

అడియెన్ = నమస్కారం

దాసర్లు తమిళ సంప్రదాయం ఉన్నప్పటికి తెలుగు భాషే మాట్లాడతారు. దాసర్లు వైష్ణవ సంప్రదాయకులు కాబట్టి వారి దైనందిన జీవనంలో వైష్ణవ సంబంధమైన తమిళ పదాలు కూడా వాడతారు. ఉప్పులూరు చెన్నకేశవ స్వామి దేవాలయ అర్చకులు మరియు సనాతన సంప్రదాయం అనుసరిస్తున్న ఉన్నమట్ల జనర్ధనదాసు వంటి వారు తమిళ పదాలను వాడగా వారి వద్ద నుండి సేకరించాను.

దాసరులు ప్రత్యేకమైన ఒక కోడ్ భాష మాట్లాడతారు ఆ చిహ్నాలతో కూడిన పదాలు వారికే అర్థమౌతాయి. దాసర్లు ఇంటికి ఇతరులు వచ్చినప్పుడు కోడ్ లాంగ్వేజ్ మాట్లాడుకుంటారు. అది తెలుగు భాష అయినా మనం ఊహించిన అర్థంలో ఇతరులకు అర్థ బోధ కలదు. ఉదాహరణ కొన్ని పదాలను పరిశీలిద్దాం.

---

*25. కీ॥శే॥ పమ్మి కృష్ణామాచార్యులు; 80 సం॥లు, వక్కలంక; ఉప్పులూరు కొణతం కృష్ణమూర్తిదాసు; 72 సం॥లు ఉప్పులూరు; దాసోహం భూషణం, 70 సం॥లు ఖండవల్లి*

**దాసరి భాష :**

| కుల సంబంధమైన పదాలు : | ఆహార సంబంధమైన పదాలు |
|---|---|
| కరాయి : మాలలు | పడి : బియ్యం / రంగిడు : ఒక తవ్వ / నెట్టిరంగుడు : ఒక కుంచం |
| సుర్లు : మాదిగలు | వతుకు : లేదు |
| నిట్టాత్మ : కాపులు | కరియమాద : ఏమి కూరచేసారు |
| | గుమ్మడి : పందిమాంసం |
| | కాలజ్ఞాని : కోడి / కోడిమాంసం |
| | జలపుష్పం : చేపలు |
| | తోక నిక్కిడి : పందిమాంసం |
| | ఆశినార్థం జౌరకున్నావా : అన్నం తిన్నావా |
| | జౌరకున్నావా : తిన్నావ |
| | తిర్థవడి : దినానికి పిల్చారు |
| | విడపైపోయాడు : మరణించాడు |

దాసర్లు ప్రధానంగా మాల, మాదిగ, బలిజ, కులాలవారికి పురోహిత్యం చేస్తూ ఉంటారు. తావీదులు, విభూది, మూహూర్తం కోసం వచ్చినప్పుడు ఈ కోడ్ లాంగ్వేజ్‌ను ఉపయోగించి ఎదుట వ్యక్తులకు భావం అర్థం కాకుండా జాగ్రత్త పడతారు. బ్రాహ్మణులుగా వ్యవహారించేవారు "సుర్లు / కరాయి. కట్టువాల్ పడియాగం అయినాడు. అనే వాక్య అర్థం పరిశీలిసేత దాసర్లలో కూడా మేం వైష్ణవ బ్రాహ్మణులం ఉన్నతమైన కులం మాది అనే భ్రమలలో ఉన్నారని తోస్తుంది. నేడు దాసర్ల కుల వృత్తులు తగ్గిపోవడంతో వీరు మాట్లాడే కోడ్ లాంగ్వేజ్ పోయింది.[26]

---

*26. ముఖాముఖి సంభాషణ : గంటా సూర్యనారాయణ, 62 సం॥లు తుని తూ.గో.జిల్లా*
*కారెం జనార్థనరావు, 58 సం॥లు ఏలూరు ప.గో. జిల్లా*

ఏడవ అధ్యాయం

# తెలుగు ప్రాచీన ఆధునిక సాహిత్యంలో మాలదాసరుల ప్రస్తావన

## 7.0 మాల దాసరి కథ (ఆముక్త మాల్యద)

మాలదాసరి కథ వరాహపురాణోత్తర ఖండమున 66వ సర్గలో ఉంది. దీనికి కైశిక మహాత్యం అను పేరు. ఈ కథ వైష్ణవతత్త్వంను మిక్కిలి సంతరించుకుంది. వైష్ణాలయాలలో కార్తీక శుద్ధ ద్వాదశినాడు కైశికీ పురాణంగా దీనిని పారాయణం చేస్తారు. అంతటి ప్రాచుర్యం పొందిన 'వరహారహ పురాణం' కథను స్వీకరించాడు. సాంఘిక కథ అయిన విష్ణు చిత్తీయంనకు పౌరాణికతను కల్పించి, వైష్ణవ మత ప్రమాణ గ్రంథంగా తీర్చిదిద్దుటకు ఖాండిక్య కేశి ధ్వజసంవాదం, మాలదాసరికథ ఒకే చట్రంలో ఇమడ్చబడింది.

భూదేవి వరాహస్వామి ద్వారా దాసరి కథలో కైశికీ గాన మహాత్యం ఆలాపించింది. ఆ కైశికీ గాన మహాత్యంను ఆ స్వామిని స్తుతించి తానును తరించవలెనని భూదేవే గోదాదేవిగా అవతరించిందని కవి మూలంన లేని దానిని కల్పించి ప్రధాన కథతో సంబంధం కూర్చి కథా ఔచిత్యంను కాపాడాడు.

గోదాదేవి కృష్ణునియందు అనురాగంతో మన్మధావస్థపొంది (మధురభక్తి) తన కుమార్తె ఉన్మదావస్థను భావించి వటపత్రశాయికి విన్నవించెను. పూర్వం వరహావతారంన నేను భూదేవికి తెలిపిన కైశికీ గాన మహాత్యంను విన్న భూదేవే నీ కుమార్తెగా జన్మించింది. ఆన కైంకర్యం చేస్తుందని విష్ణుచిత్తులకు చెప్పెబు. రాయలు ఈ విధంగా ప్రధాన కథతో సమన్వయం చేశాడు.

చండాలుడైన దాసరి తనగాన మాధుర్యంతో భగవంతుణ్ణి మెప్పించి అనుగ్రహం పొందాడు. ఉత్తమ బ్రాహ్మణ సంజాతుడై కర్మవశంచే రాక్షసుడైన సోమశర్మ శాపాన్ని పోగొట్టి భగవదనుగ్రహపాత్రుని చేయుట ద్వారా కులం కంటే యోగ్యతగల భక్తి ప్రధానమని మాటతప్పని చండాలుడైన దాసరి భక్తితత్త్వాన్ని నిరూపించాడు.

**మాలదాసరి కథామూలం :** తమిళనాడులోని తిరునళ్వేలి 45 కి.మీ దూరంలోని "తిరుకుఱం గుడి" అనతి క్షేత్రం ఉన్నది. దీనికి సిద్ధాశ్రమమని, వైష్ణవవామనమని నామాంతరాలున్నాయి. అక్కడ వెలసిన స్వామి పరిపూర్ణుడు (నంచి) నంచాడువానను పేరుగల ఒక పంచముడు పరమభక్తుడు. అతడు ప్రతిరోజు గుడికి వెళ్ళి దైవసన్నిధిలో దివ్యప్రబంధాలు గానం చేస్తాడు. ఒక రోజున కార్తీక శుద్ధ ద్వాదశి నాటి రాత్రి ఆ దాసరి స్వామి సేవించుటకు బయలుదేరి త్రోవ మారి అడవిలో బ్రహ్మారాక్షసుడు చిక్కుతాడు.

పది రోజులుగా ఆహారంలేక ఆకలితో ఉన్నాను. నాకు దైవం నిన్ను చూపించింది. నిన్ను భక్షిస్తాను *అంటూ దాసరి భయపడక ఈ శరీరం నీదే కానీ స్వామి సన్నిధిలో మంగళ కైశికీ గానం చేసి తిరిగి వస్తాను* రాక్షసుడు అంగీకరించక పోవడంతో దాసరి అనేక శపథాలు చేసి రాక్షసుడు నమ్మలేదు. నేను వెళ్ళి తిరిగి

రాకపోతే మహావిష్ణువును అన్య దేవతలతో సమానంగా చూచిన వాడకి ఏ దుర్గతి పట్టునో ఆ దుర్గతి సంభవిస్తుందని దాసరి శపథం చేశాడు. రాక్షసుడు చలించి విడిచిపెట్టాడు.

దాసరి స్వామి దర్శించుకుని గానం చేసి అన్నమాట ప్రకారం రాక్షసుని దగ్గరకు వెళ్ళి నన్ను భక్షించుమని కోరాడు. దాసరి నిష్టకు అబ్బురపడి నీవు సత్యమూర్తివి నీవలనే నా రూపం తొలగుతుందని భావించి రాక్షసుడు దాసరిని మంగళ కైశికీ గానఫలం యివ్వమని కోరగా మాలదాసరి అంగీకరించదు. కనీసం చివరిగా పాడిన పాట ఫలంనైన అనుగ్రహించమని వేడుకొనగా మాలదాసరి కరుణించి గాన ఫలమును అర్పిస్తాడు. రాక్షసుడు వెంటనే బ్రహ్మణుడై తన పూర్వజన్మ వృత్తాంతమును వివరిస్తాడు.

నేను చరక గోత్రంన పుట్టిన సోమశర్మను. బ్రహ్మణుడను. యజ్ఞ కర్మ పూర్తికాక శూలదోషంచే మృతి చెంది ఈ జన్మపొందాను. నీ దయవలన నా వికృతరూపం నశించిందని సోమశర్మ చెప్పి మాలదాసరికి కృతజ్ఞతలు చెప్పెను.

**ఆముక్త మాల్యదలో రాయలు మార్పులు :**

ఈ కథామూలం వరాహపురాణాంతరమైనది. శ్రీకృష్ణ దేవరాయలు వైష్ణవ సంప్రదాయ విషయాలను చేర్చి కొన్ని మార్పులతో తన దైవ శైలితో రచించాడు.

మూలంన దాసరి ఎన్ని శపథాలు చేశాడో పరిశీలిస్తే

“నారాయణ మథాన్యైస్తు దేవై స్తుల్యం కరోతియః

తస్య పాపేన తిప్యేయం యద్యహం నాగమేపునః

వ్యాసుడు వరహాపురాణం – ఉత్తరఖండం : 66

అని ప్రమాణం చేయగ రాక్షసుడు దాసరిని విడిచిపెంటాడు. కానీ అముక్త మాల్యదలో దాసరి హింస కూడవిషయమని యుక్తా యుక్త జ్ఞానము కలిగి ఉండవలెనన్న ఎన్నో ధర్మాలు బోధించి, చివరగా విష్ణువుతో నివ్వలనొక్క వేల్పు గణించిన పాతికినౌదు అ. 6.45 అని ప్రతిజ్ఞ చేశాడు.

దాసరి తిరిగి వచ్చిన తరువాత రాక్షసుడుగా ఫలంను అర్థించును. అందుకు అంగీకరించని దాసరితో రాక్షసుడు గాన ఫలంను అర్థించును అందుకు అంగీకరించని దాసరితో రాక్షసుడు వైష్ణవాచార్యుల ఉదార స్వభావంను వివరించుట మూలం అందులేదు.

అదే విధంగా సోమశర్మ జన్మ వృత్తాంతంను యజ్ఞ దీక్షలో కాకుండ యజ్ఞ సంభార సంచయన కాలమందు మాధ్యే మార్గమున తస్కరులచే హతుడై బ్రహ్మరాక్షసునిగ మారినట్లు రాయలు మార్పు చేశాడు.

తుదికి సోమశర్మ కైశికీ గాన ఫలంచే రాక్షసరూపంను వీడి యధేచ్ఛగపోవును కానీ రాయల సోమశర్మ భాగవత్ శ్రీ పొంది బదరి నాశ్రమాది దివ్య దేశాలను సేవించాడు మాలదాసరి సంవిధానం – వైష్ణవ తత్త్వం.

## 7.1 ఆముక్తమాల్యదలో మాల దాసరి వర్ణన

సీ. చమురైన తోల్కుబసంబు టెక్కియను; ని
త్తడి శంఖ చక్ర కుండలము లమర,
దివెదారికొమ్ముఁ దోల్తిత్తియు; జోడమ్ము;
మెడమీఁది మొగలాకు గొడుగుఁదనర,
మత్పాదరక్షయు; మాపు పెన్నఱకఁగు
ట్టైన యోటి తిపిరిదండెయును మెఱయ,
జిటి తాళములు సంక పుటిక నొక్కొక మాటు
తిరయంబునఁ దాకి కలసి మొరయ.

తే. వలుద వనమాల కంటెయు, మలిన తనువుఁ
బట్టె తిరుమన్ను, బెదరుఁగెంబుట్టుఁజూపుఁ
బసుపుఁబొడి తోలు వల్వంబు నెసక మెసఁగ
వచ్చు సేవింప సురయాళు వైష్ణవుండు.

మురికి శరీరాన్ని కప్పుతున్న తోలు చొక్కా, భుజాన పసుపు వన్నె ఉత్తరీయం, తలపై తోలు టోపీ (బహుశా కుళ్లాయి), చెవులకు ఇత్తడి శంఖచక్రాకారపు కమ్మలు, ఒక చంకన తోలుతిత్తి, మరొక చంకన బుట్ట, భుజాన చిటితాళాలు, మొగిలాకు గొడుగు, జోడమ్ము – చేతిలో గరుడకంబం, ఓటి దండె, నెత్తిపై స్వామి పాదరక్ష మెడలో తులసిపూసల కంటె, ముఖాన తిరుచూర్ణపు నామం, ఎఱ్ఱని బెదరు చూపులు, ఇదే ముందు పద్యంలోని "మసిపాత" వర్ణనం.[1]

## 7.2. మాలదాసరి కథ వేలూరి శివరామశాస్త్రి

ఈ మాలదాసరి కథ 1933 భారతి పత్రికలో ముద్రించబడింది. ఈ కథ వేలూరి శివరామశాస్త్రి శ్రీ కృష్ణ దేవరాయలు ఆముక్త మాల్యద దాసర కథకు కొంచెమార్పుతో వచ్చిన అనుకరణ. ఈ కథలో ఇతివృత్తాంతం. సోమశర్మ మహా పండితుడు చిన్న వయస్సులో నాలుగు వేదాలను ఔపోషన పట్టినవాడు తర్కశాస్త్ర వ్యాకరణ శాస్త్రాలలో ఘనాపాటి మాలపల్లికి ఆ నాలుగు కోసుల దూరంలో కురుంగుడి ఉంది. అచ్చట బ్రహ్మోత్సవాలు నిర్వహించి మాటు కట్టి వచ్చును.

మాలపల్లెలో దాసరి ! బ్రాహ్మణుడు కన్పిస్తే దూరం తప్పుకునేపోయేను. అతడు మసిపాత కట్టుకొనెను చెవులకు శంఖ చక్రార రెండిత్తడి కమ్మలు మెడలో గవడ తులసి పూసల తాళము, తలమీద తిరుపతి వెంకన్న పాదరక్ష ఆపై మొగలిమాక గొడుగు. భుజమున మ్రాని ఈటి తాళం చేత గుర్రపు వెంట్రుకల గట్టిన ఓటి కిన్నెర ప్రతిదినం తెల్లవారుజామున కురుంగుడికి వెళ్ళి మంగళకైశికి రాగంతో భగవంతుణ్ణి గానమ చేయును.

---

*1. ఆముక్త మాల్యద పుట : 598*

రాజదర్బారులో "భక్తి మాలనికిని స్త్రీకిని గూడ ముక్తి సులభవ" అను ప్రసంగం జరుగును. మాలవాడి జన్మకంటే పశుజన్మమేలు మనం గోవును, కుక్కనుగాని రానిత్తుముకాని వానిని రానీయం కదా? సోమశర్మ మాలముండ కొడుకులకే యివి రోజులు. వారినే ఇక్కడ పూజించండి అని మహారాజును పండితులను తూలనాడి రుసరుసలాడి బయటకు వచ్చెను.

అంతలో మాలదాసరి చుట్టూ సాతానుల గుంపు 'తకరులం తామరసాక్షా' అని కిన్నెర వాయిస్తూ తాండవిస్తూ ఉంటే అందరు పులకించిపోతున్నారు. దాసరి 'గోవిందా' అనే సరికి ఆలయం మాఱు మ్రోగుతుంటుంది. చీ చండాలుడా! ఆవలికి పో" అంటూ సోమశర్మ తొలగండి యని కేకలు వేసి రాయితీసుకుని విసిరేను మాలదాసరికి గాయమైంది. తప్పును మన్నించమని వేడుకుని అక్కడ నుండి వెళ్ళెను.

సోమశర్మ శిష్యులతో మధుర వెళ్ళి అచ్చట నుండి తిరు ప్రయాణంలో దాన ధర్మాలు ఇచ్చిన సొమ్మును తీసుకుని అవసరమైన సరుకులు తీసుకు వచ్చే దారిలో కాకి మీసాలవాడు కనిపెట్టి అతడిపై దాడిచేసి సొమ్మును దొచుకుని పారిపోయెను. వెనుక వస్తున్న సోమశర్మ బావమరిది చూచి కురుంగుడి చేర్చి నీల్ళు త్రాగడానికి పోయెను. సోమశర్మ ప్రాణం పోగానే దయ్యమై అచ్చటనే తిరుగును. బొమ్మ రాక్షసి అందరికి అదుపు చేస్తుంది. దాసరి వేకువ జామున కురుంగుడి బయలుదేరు సమయంలో దారి తప్పి బమ్మ రాక్షసికి చిక్కెను, దాసరి రాక్షసికి నమస్కరించి నన్ను వదిలితే నేను స్వామికి నిత్యవ్రతం చేసి వస్తాను. అనంతరం ఈ దేహం నీదే అని పలికెను నేను మరలా రానిచో వామన స్వామిమీద ఒట్టు బొమ్మ రాక్షసి బంధంలు విప్పిన వెంటనే ఆమెకు నమస్కరించి స్వామి సేవ ముగించుకుని తిరిగి వచ్చెను.

అచ్చట ఉన్న బాపన దెయ్యం మహాత్ముడా! నేను దొంగచేత కొట్టబడి వానిరూపే తలచి చచ్చి ఇలా అయ్యాను. పూర్వజన్మలో బ్రహ్మణుడ్ని నేడు నీవు పాడిన వామన స్తుతి ఫలం ధారాత్తం చేయి. నా దేహం నా ఇల్లు చేరుతుంది. అని పల్కెను. సగమైన ఇమ్మని ప్రార్థించెను.

అయ్యా భక్తులకు దయవలదా! పూర్ణచార్యులవారు సంతుష్టులయి రామానుజాచార్యులకు గీత పరమార్థం ఉపదేశించి అన్యులకు చెప్పడకూడదని శాసించాడు. శ్రీ రామానుజులు శ్రీ రంగని గోపురమెక్కి అందరికి నారాయణ మంత్రం చాటెను. గురువు కోపిస్తే ఈలా అన్నాడు– నేను ఒక్కడినే నరకం నుండి బయటపడుటకంటే భక్తులందరు పరమపదం లభించుట మేలు కాదా? ఆశ్చర్యంనొంది గురువు సంతోషించాడు. ఈ విషయాన్ని బోధకల్గిన పిమ్మట కృతార్థులను చేయమని ఆడిన సోమశర్మ అయ్యా దీనిఫలం నాకు తెలియదు భగవంతుణ్ణి ప్రార్థించటమే నాకు తెలుసని అంగీకరించి ఆ ఫలాన్ని దానం చేయగా ఆ రూపంనుండి బయటపడి సోమశర్మగా మారెను.

### 7.3 మాల పల్లి నవల : (1921) ఉన్నవ లక్ష్మీనారాయణ

**ఇతి వృత్తాంతం :** సంఘ సంస్కరణ పునర్వికాసానికి తెలుగు సాహిత్యాన్ని ఒక సాధనంగా వాడుకున్నాడు. తెలుగు నవలా రచన వికాసదశ ఉన్నవ లక్ష్మీనారాయణ మాలపల్లి నవలతో ప్రారంభమైందని చెప్పవచ్చును.

మాలపల్లి (సంఘ విజయం) కథనాయకుడుగా సంఘదాసుడుగా భావించిన నవలలో ప్రాధాన్యత వహించేది రామదాసు పాత్ర. మాలపల్లి నవలలో చుట్టూ తిరుగుతుంది. "రామదాసు మాలదాసరి కలుస్థుడు

పూర్వం శ్రీ రుద్రామానుజులు మహా కృపాళుడై పండిత పామరులగు మహాజనులందరికీ తరుణోపాయంగా భక్తి ప్రధానమయిన వైష్ణవ మతం స్థాపించి మత వ్యాప్తికై డెబ్బయి రెండు పీఠములు లేర్పరచి పరమపదించాడు”

రామదాసు గొప్ప సంపన్నుడు కాకపోయినా కొద్దిపాటి పొలం పశువులు ఉన్నాయి. “రామదాసు యొక్క పూర్వీకులు వైష్ణవ మత బోధకులై వారి వంశంవారు యిప్పటికీ నిలువు బొట్టు పెట్టుకుంటున్నారు. మూడు తరముల నుండీ వీరు జ్ఞాన మార్గంలో ప్రవేశించి అచల బోధనకు స్వీకరించారు.

రామదాసు రామానుజుడు ప్రచారం చేసిన వైష్ణవ దీక్షను గ్రహించి జ్ఞాన మార్గంలో ఆధ్యాత్మిక సాధన చేస్తుంటాడు. అతని భార్య మాలక్షమ్మ అతనికి ఇద్దరు కొడుకులు. ఒక కూతురు పెద్ద కొడుకు వేంకటదాసు, తండ్రికి సాయంగా పొలంపనులు చూస్తుంటాడు. రెండవవాడు సంగదాసు, సంగదాసు చౌదరి దగ్గర పాలేరుగా ఉంటాడు. చౌదరిగారికి సంఘదాసు ఎంతో నమ్మకమైన వ్యక్తి. సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోగలిగినవాడు. హరిజనుల దుస్థితిని చూసి ఎప్పుడూ పరితపిస్తూ ఉంటాడు. తనవారినందరిని శుచిశుభ్రతలు పాటించమని ప్రబోధిస్తుంటాడు. యువతకు విద్యాబోధన చేస్తూ ఉంటాడు. సంఘదాసు రామానాయుడితో కలిసి అనేక సాంఘిక సమావేశాలలో హిందూ మహాసభలలో, బ్రాహ్మణ వ్యతిరేక సభలలో పాల్గొంటాడు. సంఘదాసు అంటే హరిజనులకే గాక అగ్రవర్ణాలవారికి గౌరవమే. రామదాసు మేనల్లుడు అప్పాదాసు జ్యోతి అప్పాదాసులు ప్రేమించుకుంటారు. రామానాయుడి భార్య కమల ఆమె ఒక బలహీన క్షణంలో బిడ్డను వదిలి మోహనరావుతో లేచిపోతుంది. ధాన్య ధర పెరిగితే చౌదరయ్య రైతు కూలీలకు ధాన్యం కొలవడం మాని డబ్బులు ఇస్తానంటే ఒప్పుకోక సమ్మెకు దిగుతారు. ఆ సమ్మెకు సంగదాసు నాయకత్వం వహిస్తాడు. సంగదాసును కొట్టి చంపి ఖూనీ కేసునుండి చౌదరయ్య తప్పించుకుంటాడు. రామదాసు కుటుంబంపై పగబట్టి రామదాసు భూమిలాక్కుని జైలుకు పంపిస్తాడు. వెంకటదాసు అన్యాయాన్ని సహించలేక తక్కెళ్ళ జగ్గడిలా పేరు మార్చుకుని తిరుగుబాటు ప్రారంభిస్తాడు. రామదాసు కుటుంబాన్ని సెటిల్ మెంట్స్ పెట్టి ఇబ్బందికి గురి చేస్తాడు. చివరకు మాలక్షమ్మ జైల్లో పెట్టించాడు. జ్యోతిపై పౌల్ బలాత్కారం చేయబోతే కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. అప్పాదాసు కూడా ఆమెతో మరణిస్తాడు. తక్కెళ జగ్గడు ధర్మ దోపిడిలు చేస్తాడు. చివరికి సార్జెంట్ చిక్కితాడు కలెక్టర్ జగ్గడ్ని మెచ్చుకుంటాడు. జైళ్ళో తక్కెళ్ళ జగ్గడు, రామదాసు, మాలక్ష్మి కలుసుకుంటారు. తన బిడ్డలు మరణించిన వార్త తెలియగానే మాలక్ష్మి కన్నుమూస్తుంది. తక్కెళ్ళ జగ్గడికి ఉరిశిక్ష అమలు అవుతుంది. జగ్గడు మరణిస్తాడు.

రామదాసు సంపూర్ణంగా సన్యాసి అవుతాడు. నిర్ధోషిగా విడుదలైన రామదాసు సంగ పీఠాన్ని స్థాపించి ధర్మయోగిగా ఉంటాడు.

**నవలలో సామాజిక రాజకీయ అంశాలు :**

నవలలో ప్రధానమైనది హరిజన సమస్య. అప్పాదాసు తల్లి సుబ్బలక్ష్మీ పాత్ర ద్వారా హరిజనులను భూకాందులు ఎలా ఇబ్బంది పెట్టారో చిత్రికరించాడు. హరిజనులకు దేవాలయం ప్రవేశం లేకపోవడం ఈ నవలలో చర్చించారు. సంగదాసు తన ఉపన్యాసంలో ఆర్ష విజ్ఞానం అందరి సొమ్మ అని ప్రబోధిస్తాడు. వేద విద్య కేవలం బ్రాహ్మణులకే పరిమితం కాదని అందరికి అర్హత ఉందని హరిజనుడే ఆది ఆంధ్రుడని సంగదాసు పేర్కొంటాడు. హరిజనలు ఒకేసారి రూపాయి పెట్టి సరుకులు కొనుక్కొలేని దుస్థితిని ఆకలి బాధలను

చిత్రీకరించాడు. హరిజనుల కూలీ సమస్యలు మరియు దైనందిన జీవితంలో అంటరానితనం అవమానాలు కూడా చిత్రీకరించాడు. నేరస్థులను నిర్భందంగా అందరిచేత క్రైస్తవమంత ప్రార్థనలు చేయించేవారు. రామదాసు; తోటివారు నిర్భంద మత వ్యాపిని ఎదిరించారు. వైష్ణవ సంప్రదాయులుగాను మాలదాసరులు కూడా క్రైస్తవ మతం స్వీకరిస్తున్నారని ఉన్నత 1921 సం॥ నాడే పసికట్టాడు. చాందస్త హిందూవులు దళితులను ఆదరించకపోవడంతో సనాతన సంప్రదాయం పాటిస్తున్నా మాలదాసరులు కూడా క్రైస్తవ మత స్వీకరించక తప్పదని ఆనాడే హెచ్చరించాడు. బహుశా అందుకే సనాతన ధర్మం పాటించే వైష్ణవ సంప్రదాయక మాలదాసరుల కుటుంబనేపథ్యం స్వీకరిచినట్లు తోస్తుంది. మాలపల్లి నవలలో చివరికి 'రామదాసు'ని ధర్మ యోగిగా చిత్రీకరించాడు.

**మాలపిల్ల : సినిమా 1938**

మాల పిల్ల కథ రచయితా గుడిపాటి వెంకట చలం. ఈ కథను ఆధారంగా చేసుకుని 1938 గూడవల్లి రామబ్రహ్మం దరవ్శకత్వంలో కథలో ఉన్న సాంఘిక సమస్యలు కులాంతార వివాహాలు దేవాలయ ప్రవేశం మొదలైన సన్నివేశాలతో కథ సాగుతుంది.

మాల పిల్ల శంపాలతను సుందరామశాస్త్రి అబ్బాయి నాగరాజు ప్రేమించుకుంటారు. ఇరువర్గాలు కులస్థులు అడ్డుపడిన లేచిపోయి పెళ్ళి చేసుకుంటారు. ఇరువర్గాల వారికి చౌదరయ్య గాంధేయవాది, సంఘసంస్కర్త. సయోధ్య కుదిర్చి వారిలో మార్పు తీసుకొస్తాడు. సుందరామశాస్త్రి కరుడు గట్టిన చాందస్తవాది కొడుకును వదులుకుంటాడు కానీ కుల సంప్రదాయాన్ని వదులుకొని ఘనాపాటి దేవాలయ ధర్మకర్త ఒక రోజు సుందరరామశాస్త్రి యిల్లు తగులబడుతుంది మంటల్లో భార్య చిక్కుకుపోతుంది. ఊరు హరిజనులంతా వచ్చి భార్యను మంటలను ఆర్పి రక్షిస్తారు. సుందరామశాస్త్రి ఆలోచన అభ్యుదయ భావాలు చిగురిస్తాయి. గ్రామంలో హరిజనులందరికి దేవాలయ ప్రవేశం కల్పిస్తాడు. శాస్త్రి మీ కుటుంబం చేడిపోయింది. మమ్మల్ని మంట కల్పుతారా అని ఊరు బ్రాహ్మణులు అంటారు. బ్రాహ్మణలు హరిజనులు కలబడతారు చౌదరయ్య వచ్చి సున్నితంగా పరిష్కరించుకోండి అంటాడు. బ్రాహ్మణులు వినకపోయేసరికి పోలీసులు వచ్చి దేవాలయ ప్రవేశం అడ్డుకున్నవారిని అరెస్టు చేస్తారు. సుందరామశాస్త్రి దేవాలయ ధర్మకర్త నేను మీరు ప్రవేశించండి అని దేవుని దర్శనం కలుగచేస్తాడు.

ప్రేమించుకుని లేచిపోయిన ప్రేమికులు అదే సమయంలో వచ్చి తల్లిదండ్రులను కలుసుకుంటారు. యింతటితో కథ సుఖాంతమౌతుంది.

ఆనాటి సాంఘికోద్యమానికి ఆలంబనగాన్చింది ఈ చిత్రం. దేశోద్ధారకులు, విశ్వదాత హరిజన సేవా సంఘధ్యక్షులు శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుకి స్మృతి చిహ్నంగా సమర్పింపబడింది ఈ చిత్రం.

### 7.4 మంగిపూడి వెంటశర్మ ( 18-19)

మంగిపూడి వెంకటశర్మ నిరుద్ధ భారతంలో సాంఘిక ధర్మాన్ని పురాణ పాత్రల సహాయంతో హెచ్చుతగ్గుల కులవ్యవస్థను ఖండించాడు. మానవులంతా దేవుని దృష్టిలో సమానులే. యార్య మహాజనులార

*2. దళితకవిత్వం – 2 పుట 13 : 2003*

మీరైన చెప్పరే ! అని ప్రశ్నించాడు. అంటరాని వారి పురాణ పాత్రల మూలాలను మొట్టమొదట బయటపెట్టింది మంగిపూడి వెంకటశర్మ

తే. పంచములు మ్లేచ్ఛపుంగవుండు
వైష్ణవులు పూజసేయు నళ్వారులైరి
మంగయాళ్వారుడొక మ్లేచ్ఛ పుంగవుండు
మరి తిరుప్పాణి యళ్వారు మాలవాడు

ఆ. క్షేత్రరాజమై పవిత్ర స్థలంబై ప్ర
సిద్ధిగన్న యట్టి ఎ పెరుంబు
దూరునందు మాలవారె రామానుజ
స్వామిరథము నడుపవలయుంగాదె

తె. అల్లమైసూరు రాజ్యంబునందు వెలయు
మేలు కోటను విష్ణు దేవాలయమున
నేడు నుంగూడ సంక్రాంతి మూడునాళ్ళు
పంచములే సేయుదురు గాదె స్వామి సేవ

క. రామానుజ ధర్మస్థుడు
ధీమణిక్షక్తోపితుండు తెలియ నవాచ్య
గామణిగాడే ? యాతని
స్వామిగ ప్రేమింపలేదే వైష్ణవులెల్లన్[2]

అనిరుద్ధ భారతంలో వెంకటశర్మ దళితులను భగవత్ స్వరూపులుగా పేర్కొన్నారు. దళితుల చేత కొలవబడుతున్న మహా విష్ణువుకే లేని కులవివక్షత ఈ చాందస్తవాదులకెందుకని ప్రశ్నించారు. భగవంతుణ్ణి సేవలో దళితులు పూనీతులైయ్యారని తన రచనలో పేర్కొన్నారు. మానవుల మధ్య ఉండే హెచ్చుతగ్గులను మనుషులు విధించుకున్న నిబంధనలు భగవంతుణ్ణి దృష్టిలో అంతా సమానులేనని అనిరుద్ధ భారతంలో పురాణ పాత్రల ద్వారా సోదాహరణంగా పేర్కొన్నారు.

### 7.5 కుసుమ ధర్మన్నకవి : 1888-1946 :

కుసుమ ధర్మన్న ప్రజావైద్యుడు, దళిత ఉద్యమకారుడు స్వాతంత్ర్యోద్యమకారుడు తోలి దళితకవి. దళితుల అభ్యున్నతికి స్వయంగా 'జయభేరి' పత్రికను నడిపిన 'ఆది ఆంధ్ర కవి సార్వభౌముడు'

ఆత్మ గౌరవంబు నలరంగా చాటరా' అని ఉద్బోదించిన ధర్మన్న. భారతీయ సమాజంలో హెచ్చు తగ్గులను నిరసించిన జాతీయవాది. 'అంటూ దోషము మానరెలా? దాని విడుదలకై యింత పంతము మీకేల?' అంటూ ఉన్నత వర్గాల వారిని ప్రశ్నించాడు. ప్రత్యేకమైన 'ఆది హిందూ ధార్మిక ప్రచార సంఘం' ప్రారంభించి మేమే ఆది హిందూవులని పురాణ పాత్రలను తీసుకుని ప్రతీకులుగా వాడుకున్నారు.

మా వంశమున బుట్టి ! మహిమ గాంచిన యట్టి
మానవులను గానరేల
వేదవ్యాసుండు మావాడుగాద
వాల్మీకి గోత్రము మాదిగాద
పరాశరుని కులము మాగిగాద?
వారు మా వంటి మాలలుగార?
మా కులము తక్కువైతే గుణమే లేదంటారా?
(మాకొద్దీనల్లదొరతనం : పుట : 23 :2003
"మాకు వైష్ణవమిచ్చి మమ్ముద్దరించే
ఘనుడు యా రామానుజుండు"
ఆదరించే శ్రీ దయానందుండు
మన్నించె వివేకనందుండు
ధన్యులా జేసెగ చైతన్యుండు
కరుణ జూపె గాంధీ మహాత్ముండు
వారి బిడ్డలైన మీకి గడ్డుతనమెందుకో

"బోకా మేళా తిరుప్పణ్యాళ్వారులు
నందనాది భక్తులు మా వారండి"

సాంఘిక సంస్కరణలు మత సంస్కరణలు తీసికొచ్చిన మహనీయులకు లేని కులమతాలు మీకు యింకా ఎందుకని నిలదీశాడు. మహాభక్తులు మా కులంవారేయని చాందస్తపు నియమాలు వదలని వారిని తనుమాడాడు ధర్మన్న.

### 7.6 నంబూరి కుటుంబం : సంగీత; సాహిత్య సేవ

నంబూరి లక్ష్మమ్మ లక్ష్మయ్య దంపతులకు జన్మించిన ఈ నలుగురు పేరు గడించారు. నంబూరి లక్ష్మయ్యది స్వగ్రామం కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా బండారు గూడెం లేబర్ స్కూల్ టీచర్ పనిచేయుటకు పశ్చిమగోదావరి జిల్లాకు వలస వచ్చారు. ఆయన నాటకర్త, నటుడు మంచి గాయకుడు. మాల దాసరి వైష్ణవ సంప్రదాయం పాటించే సనాతనుడు. కృష్ణా పశ్చిమగోదారి జిల్లాలో వందలాది నాటకాలు ఆడేవాడు. వీరి కుటుంబం అంతా నాటకాలు వేయడంలో పేరుపొందారు.

లక్ష్మమ్మ లక్ష్మయ్యకు నలుగురు సంతానం.

1. నంబూరి శ్రీనివాసరావు (1914–1969)
2. నంబూరి దుర్వాస మహర్షి (1917–1972)
3. నంబూరి పరిపూర్ణ (1931– ) చూడు : 50 పుట
4. నంబూరి జనార్ధనరావు (1939–1990)

నంబూరి శ్రీనివాసరావు తండ్రి అభ్యుదయ భావాలు అబ్బి కమ్యూనిస్టు పార్టీలో చేరిపోయాడు. శ్రీనివాసరావు 1914–1969మంచి రచయిత గాయకుడు. ఉపన్యాసకుడు. తన ఉపన్యాసం ద్వారా ఎంతటి వారినైనా ఆకర్షించేవాడు. కోనసీయమలో సఖినేటిపల్లి, మల్కిపురం వద్ద రాజకీయ కార్యక్షేత్రాన్ని ఏర్పాటుచేసుకున్నారు. కానేటి మోహనరావు, అట్లూరి సత్యనారాయణ, భూపతి నారాయణమూర్తి, కందికట్ల నాగభూషణం మొదలైన వారితో సహవాసం చేసి సోషలిస్టుపార్టీలో రహస్యంగా పనిచేసి ప్రజలను చైతన్యపర్చేవాడు కమ్యూనిస్టు పార్టీపై ప్రభుత్వం నిషేధం విధించింది.

దర్శ చెంచెయ్య, పుచ్చలపల్లి సుదరయ్య, మహీధర జగన్మోహనరావు వంటి వారితో పరిచయాలు. కేంద్ర కమిటీలో పనిచేస్తూ ప్రజలను చైతన్యర్చేవాడు. "స్వతంత్ర భారత్" నిషేధ పత్రికతో పోలీసులకు పట్టుబడి బళ్ళారి జైల్లో, అక్కణ్ణించి రామ వెల్లూరు, కడలూరు, రాజమండ్రి జైళ్ళలో గడిపారు. 1946లో రెండో ప్రపంచ యుద్ధం అనంతరం రాజకీయ ఖైదీలను ప్రభుత్వం విడుదల చేయడంతో తిరిగి ప్రజల్లో కొచ్చాడు.

కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంతపరమైన విభేదాలు తలెత్తడంతో కాంగ్రెసుకు దగ్గరై 1955 ఎన్నికల్లో చింతలపూడి (ప.గో.) నుంచి ఎం.ఎల్.ఏ.గా గెలిచారు. ప్రజా ప్రతినిధిగా ఉంటూ రచనలు చేసినట్లు తెలుస్తోంది. ఆయన రచనలు లభించలేదు.[3]

### 7.7 నంబూరి దుర్వాస మహర్షి (1917-1972)

అన్న శ్రీనివాసరావు అడుగుజాడలలో నడిచి అన్నకు సహకరిస్తూ ఉండేవాడు. వైష్ణవ సంప్రదాయ కుటుంబం కాబట్టి కళల పట్ల ఆదరణ ఎక్కువగా ఉండడంతో బాల్యం నుండే మేనమామతో నాటకాలు వేసేవాడు. కృష్ణా జిల్లా నాటక సమాజంలో నటుడుగా పనిచేశాడు. అక్కినేని నాగేశ్వరరావుతో బాల్యం కొన్ని నాటకాలు ఆడినట్లు తెస్తోంది.

సాహిత్యం సంగీతంపట్ల అభిలాష కలవాడు. 1942 ఉప్పుసత్యాగ్రహ సమయంలో ఏలూరు సభలో పాటలు పాడుతుండగా అరెస్టుచేసి బళ్ళారి సెంట్రల్ జైలుకు పంపించారు.

జాషువా పద్యశైలి మార్గీయుడు దుర్వాస మహర్షి పద్యకవిగా ఆదరించబడ్డాడు. 1. నిరుపేద 1955 2. లోకాలలో కనము (1971) 3. స్వయంవరం 4. సాక్షాత్కారం 5. వైదిక వర్ణ వ్యవస్థా విమర్శ, 6. అంబేద్కరీయం రచనలు చేసి ప్రజలను దళిత అభ్యుదయ భావాలవైపు నడిపించారు. వీరి ప్రతిభను గుర్తించి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ 1977 లోకాలోకనము పద్యకావ్యమునకు "కళాప్రపూర్ణ" అనే బిరుదుతో సత్కరించింది.[4]

జనార్ధనరావు సంగీతం, సాహిత్యంపట్ల అభిరుచి ఎక్కువ ఈయన ఆర్మోనిస్టు పేరు గడించారు. తెలుగు, హిందీ ఆపటలు పాడడం అభిరుచి. మహ్మద్ రఫీ హిందీ పాటలను పాడడంలో నైపుణ్యం సంపదించారు.

---

*3. ఇంటర్వ్యూ : నందూరి పరిపూర్ణ*

*4. నంబూరి జనార్ధనరావు : (1939–90)*

మహ్మద్ రఫీ అభిమాని. లలిల గీతాలు రాశారు. వీరి అమ్మాయి నంబూరి శైలజ గాయకురాలు. తండ్రి రచించిన లలిత గీతాలను స్వయంగాపాడి 'కవ్వించే చిరుగాలికి' అనే పేరులో ఆడియోస్ రూపంలోకి తీసుకువచ్చింది.

**లలిత గీతం :**

"మనస్సు ఎందుకో నిన్ను తలచిందిలే
మల్లెలు విరిసే వేళల జ్ఞాపకాల
సందడిని – విన్నానులే కనుగొన్నాలే
కలలేమిటో మీ దిగులేమిటో..."

జనార్ధనరావుగారు రచించిన గీతానికి మంచి ఆదరణ లభించింది.

### 7.8. పోలుకొండ భద్రయ్య (1890) పోలు కొండ పెరుమాళ్ళ (1888) పోలికొండ సోదరులు

పశ్చిమగోదావరి జిల్లా 'దువ్వ' నిడదవోలు మండలం తొలితరం దళిత ఉపాధ్యాయుడు. ప్రభుత్వం శిక్షణ పొంది లెబర్ స్కూల్ టీచర్ నియమిచబడ్డారు. పోలుకొండ భద్రయ్యగారు కవి. రచయిత, దళిత ఉద్యమకారుడు మంచి గాయకుడు ఉపన్యాసకులు నటుడు తనకున్న ప్రతిభా పాఠభాలతో ప్రజలకు ఆకట్టుకునేవారు పేద దళితులును చేరదీసి చదువు చెప్పిన ఘనత భద్రయ్య గారిది ఎంతో మంది దళితులకు విద్యాదానం చేశాడు. అన్న పెరమాళ్ళ దాసుతో కలిసి నాటకాలు పాటలు పాడి దళితులను చైతన్య పరచాడు.

తొలితరం కులనిర్మూలన ఉద్యమంలో కీలకైన పాత్ర పోషించారు. పోలికొండ సోదరులు వైష్ణవ సంప్రదాయకులు కాబట్టి సంకీర్తనలు పాటలు పాడి దళితులను చైతన్య పరచడంలో పెట్టింది పేరు. పోలుకొండ సోదరులుగా పేరు ప్రఖ్యాతిగాంచారు.

పోలుకొండ భద్రయ్యగారు కుసుమ ధర్మన్న సంపాదకత్వంలో రాజమండ్రి నుంచి వెలువడిన 'జయభేరి' పత్రికకు కవితలు, కథలు, పద్యాలు, వ్యాసాలు, రాసి దళితులను చైతన్య పరచడానికి కృషి చేశారు. తొలితరం నాయకులతో కలిసి ఉండ్రు సుబ్బారావు సంపాదకత్వంలో పొన్నమండ (తూ.గో.జిల్లా) నుండి వెలువడిన హరిజన పత్రికను వ్యాసాలు, కథనాలు, వార్తలు అందించి తొలితరం దళిత జనావళి స్ఫూర్తి నిచ్చాడు. బి.ఎస్. మూర్తి మద్రాసునుండి నడిపిన "నవజీవన" పత్రికకు వార్తలు, కథలు, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విషయాల పట్ల అవగాహన కల్గించడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. భద్రయ్యగారు చివరిదశ వరకు ఆయన రచనలు చేయడం మానలేదు. కుసుమ ధర్నన్న, భోయి భీమన్న జాషువా సమకాలికులు పోలుకొండ సోదరుల రచనలు వెలుగు చూడకపోవం దురదుష్టకరం.

అంబేద్కర్ అంటే ఎవరో తెలియని రోజులులోనే మహారాష్ట్రలో జరుగుతున్న అంబేద్కర్ ఉద్యమం పోలుకొండ సోదరులు ఘాటైన ఉపన్యాసాలు యిచ్చి ప్రజలను చైతన్య పర్చారు.

పెరుమాళ్ళు దాసు మంచి గాయకుడు. ఆ రోజులలో వందాలాది తాంబూర పాటలు ప్రదర్శనలు యిచ్చారు. మొట్టమొదటి దళిత వాగ్గేయకారులుగా పేరున్నారు. పోలికొండ సోదరులు పాట కట్టి వెంటనే పాడేవాడని స్వాతంత్ర్య సమరయోధుడు కమ్యూనిస్టు నాయకుడు కానేటి మోహనరావు పేర్కొన్నారు.

1944 సం॥రం అంబేద్కర్ ఆంధ్రప్రదేశాఖి తూ.గో. జిల్లా రామచంద్రపురం వచ్చినప్పుడు పోలికొండ సోదరులు మానవత్వం పై పాడిన అంబేద్కర్‌ని సహితం కన్నీళ్ళు పెట్టించినట్లు గ్రామస్థులు కథలుగా చెప్పుకుంటారు.

పోలకొండ రచనలు.

### 7.9 మత విశ్వాసం మాలవాండ్ర పాట (1910)

మతం : మానవ సంస్కృతిలో మత విశ్వాసాలు ప్రధాన భూమిక వహించాయి. మతం అనేది ఒక్క మానవ సమాజానికి మాత్రమే వర్తించే భావనగా ఉంది. ప్రపంచంలో అన్ని జాతులలోను మత విశ్వాసాలు కన్పిస్తుంటాయి. సమాజానికి సమాజానికి వేరు వేరు పద్ధతులు సంప్రదాయాలుంటాయి. మతం పద్ధతులను మనిషి సృష్టించిన వ్యవస్థే. అయితే ఇప్పుడు మనిషి మీద అధిపత్యం చెలయిస్తోంది. మనిషి రూపొందించిన మత సిద్ధాంత గ్రంథాలను బట్టి జాతుల గుర్తింపు చోటుచేసుకుంది. మనుషుల మధ్య అంతరాలు ఏర్పడ్డాయి. అదే విధంగా హిందూ దేశంలో మత గ్రంథాలు వేదాలు పురాణాలు ఖచ్చితంగా కులవ్యవస్థ పేర్కొనకపోయిన మనుధర్మశాస్త్రం వంటివి మనుషుల మధ్య అగాంధ సృష్టి మూలమైంది. దీనితో కులాల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి.

వ్యక్తిగత సామాజిక జీవితాలను మతమే విస్తృతంగా ప్రభావితం చేస్తుందంటే అతిశయోక్తికాదు. ఇ.బి. టైలర్ ప్రకారం మతం అంటే మానవాతీత శక్తుల మీద మనకి ఉండే నమ్మకమే మతం అని అభిప్రాయపడ్డారు.[5]

భారతీయ సమాజం పరస్పర మానవ సంబంధాలను సాంఘిక నియమాలతో ముడిపెట్టడంతో మానవతా విలువలపై దృష్టి సారించలేకపోయారు. తరువాత కాలంలో తీవ్రమైన అస్పృశ్యత సమస్యగా తయారు అయ్యింది.

**మాలవాండ్ర పాట 1910**

దళితులు తరతరాలు సాంఘిక బహిష్కరణలకు గురై దుర్భర జీవితాన్ని అనుభవించారు. కులవ్యవస్థను రూపమాపుటకు ఎన్నో ఉద్యమాలు బయలుదేరాయి. అయితే జాతీయోద్యమంనకు ముందు మాలవాండ్రపాట అజ్ఞాత కర్తృత్వం భారతీ పత్రికలో వెలువడింది. ఆనాడు దళితేరుల్లోనూ మర్పు త్రోవ తీసింది.

దళితులు స్వేచ్ఛ, సామానత్వం, సౌభ్రాతృత్వంను కోరుకున్నారు. 1910 వెలువడిన మాలవాండ్ర పాటే కులవ్యవస్థ వ్యతిరేకిస్తూ వెలువడింది. ఈ పాటను దళిత సాహిత్యానికి భూమికగా పేర్కొంటారు.

అందారు పుట్టీరి హిందుమ్మాతల్లికి
అందారు ఒక్కటై ఉండాలి సక్కంగ
కష్టమ్ములోచ్చిన నిష్టూరమొచ్చిన
ఇష్టమ్ముగా నుండి కట్టూగా నుందాము
ఎట్టాగు యొక్కవ భ్యామ్మర్లు మాకంటె

5. సామాజిక మానవశాస్త్రం తెలుగు అకాడమి 167

ఎట్టాగూ యెక్కువ యేరైన మాకంటే
వర్ణాల యెక్కువ పుట్టంగ లేదయ్య
మమ్మేల క్రిందికి కుమ్మేరు మా నోరు॥
తమ్ములంమని మీరు మమ్మాల జూడండి
అమ్మోరు దీవించి అయిశ్వర్యమిచ్చును ॥

రాజకీయ పరిస్థితులతో పాటు సాంఘిక వ్యవస్థలోను మార్పు చోటుచేసుకున్నాయి. సమాజాన్ని నుంచి బహిష్కరించబడిన దళితులు కూడా జనారణ్యంలోకి వచ్చి తమ స్వరాన్ని వినిపించారు. ధిక్కార స్వరంతో గాక ప్రాదయతో మమ్మల్ని మీ తోబుట్టువులుగా ఆదరించండి యని ఈ గేయం ద్వారా వ్యక్తం చేసారు.

### 7.10 ఆది ఆంధ్ర మహాత్మ" (జాలారంగస్వామి (1885 - 1965)

జలరంగస్వామి తొలితరం ఆది ఆంధ్ర ఉద్యమకారుడు లేబర్ పాఠశాలలో ఉపాధ్యాయుడు భారంతో పాటు దళితుల స్త్రీలను చైతన్య పరిచాడు. మేం ఆది హిందూవులమే మమ్మల్ని గుర్తించండని అగ్రవర్ణాలవారికి హైందవ పురాణాలలో దళితుల స్థానాన్ని బయటపెట్టారు. రైతు పిల్ల (నవల 1920) అనాద, అహింస, వంటి రచనలు ద్వారా దళిత యువతను చైతన్య పరిచాడు.

అంటరానివారెవరు : 1930 గేయం నుండి
ఆర్యులకెల్ల అండగనుండిరి ఆదిమాంధ్రులండి
హిందూ శాస్త్రములన్నీ పైకి యికనైనను తీసి
పఠించుడే ఓ మాన్యులారా మోపరమ భక్తులారా
పురాణాలలో నుండే వీరపురుషుల మావారు
అగ్రజాతులు వీరికి యింకా మొక్కచునున్నారు
వశిష్ట వాల్మీకాది కవులు మా వంశము వారండి
వేదవ్యాసుడు పరశురుడు మా వారే నమ్మండి
హనుమంత సుగ్రీవులు మాకు అన్నదమ్ములండి
అంగవాలి కన్నమనీడు అనీ వీరులండి
రోహిదాసుడు చో కామేళుడు తిరుప్పణాళ్వారు
కనక దివాకరనందుడు గుహుడు కలిగిరిమాలోన
అనేకమంది భక్తులు మాలో అవతరించివారె[6]

కుల వివక్షత చూపుతున్న చాందస్తు హిందూవులపై తన
రచనలు ద్వారా కనువిప్పు కల్గించారు
తొలితరం దళిత నాయకులు కవులు రచయితలు

---

*6.నీలిజెండా పక్షపతిక : సంచిక : 8 ఏప్రిల్ 2011*

మమ్మల్ని మీ సోదరులుగా

గుర్తించండియని ప్రాదయపడి మేడుకున్నట్లుగా

వారి రచనలు ఉంటాయి.

దేశ స్వాతంత్ర్యానికి ముందు దళితులకు సంఘంలో గౌరవం హిందూ దేవాలయ ప్రవేశం లేకపోవడంతో అన్యమతాలను ఆశ్రయించారు. క్రైస్తవ మత సంస్థలు ద్వారా ఆదరించబడ్డారు. దళితులే స్వయంగా హిందూ దేవాలయాలను నిర్మించుకున్నారు. క్రైస్తవం స్వీకరించి చర్చీలు నిర్మించుకున్నారు. ప్రధానంగా దళితులు వారి జీవన విధానం మార్చుకున్నారు.

## 7.11 మునివాహనుడు : నాటకం

మునివాహనుడు నాటక రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్ (1.7.1939) శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కులపతిగా సేవలందించారు. ప్రముఖ రచయిత విమర్శకులు.

మునివాహనుడు నాటకం నందలి మూలకథ కథనాయుకుడు పన్నిద్దఱాళ్లారులలో ఒకడు "తిరుప్పాణ్ అళ్వార్". (పంచముడు) తిరుప్పాణి జీవిత గాథను ఇతివృత్తంగా స్వీకరించి నాటకంగా మలిచారు. ఇనాం.

ఈ నాటకం లోకి కథావస్తువు చారిత్రకమైనది. "తిరుప్పాణి" సాక్షాత్తు విష్ణుమూర్తి అవతారం వైష్ణవ భక్తులు భావిస్తారు (దైవాంశ సంభూతునిగా భావిస్తారు) తిరుప్పాణి జీవిత కథా వస్తువు. స్వీకరించి కొన్ని కల్పనలతో అస్పృశ్యతను అంతరింపజేయటానికి అసమానతలను తొలగించటానికి కాలానుగుణం రచన చేశాడు.

దీంట్లో ఐదంకాలు ఉన్నాయి. ఒక్కొక్క అంకంలో ఒక దినంలో జరిగిన వృత్తాంతం చెప్పబడింది. ప్రతి అంకంలో నాయకుడు కన్పిస్తాడు. అంకాలను రంగాలు విభజించటం గోచరిస్తుంది. ఇది పాశ్చాత్య నాటక సంప్రదాయం నాటకం మూడు నాలుగు, ఐదు అంకాలు వరుసగా రెండు రంగాలుగా విభజించటం కన్పిస్తుంది.

నాటకం ప్రారంభం నాందీ పద్యంతో మొదలవుతుంది. ప్రస్తావన సూత్రధారుడు చెప్పినట్లుగా ప్రమాథంకం తిరుప్పాణ్ పాటతో మొదలవుతుంది. ప్రవేశం విష్కంభకాల ప్రయోజనం వేదవేద్యుడు దేవదత్తుడు పాత్రల ద్వారా చేకూర్చటం జరిగింది. చివరగా భరతవాక్యంతో నాటకం ముగుస్తుంది. "ఈ తిరుప్పాణ్ ప్రకాశమే ఇలకు మిగులు... అనే లోక సారంముని దీవెన. 7

తిరుప్పాణ్ (పంచము కులస్థుడు) ఆలయ ప్రవేశం కోరితే వేదవేద్యుడు అతని కోరికను సమర్థిస్తాడు లోక సారంగముని దేవాలయ అర్చకుడు శ్రీరంగనాథుడు తిరుప్పాణ్‌కు అనుకూలంగా వాదన చేసి లోక సారంగమునిచే ఔననిపించి కథను పరిసమాప్తి చేయడం కన్పిస్తోంది.

నాటకం భక్తి భావనకు కులప్రధానం కాదు భగవంతుణ్ణి దృష్టిలో అందరు సమానులే అనే సందేశం ఇస్తుంది. భగవంతుణ్ణి సేవించేవాడ కులవివక్షతను పాటించేవారికి ఈ నాటకం కనువిప్పు కల్గించింది.

---

*7. మునివాహనుడు ఒక పరిశీలన : పుట : 60*

### 7.12 కీ.శే. తిరు వెంగళదాసు (1910)

హరిదాసోహం తిరు వెంగళదాసు పశ్చిమగోదావరి జిల్లా ఖండవల్లి గ్రామం శ్రీమాక రామానుజచార్యుల అద్వైత సిద్ధాంతం సంప్రదాయాన్ని పాటించే వైష్ణవ సంప్రదాయకుడు. నిడదవోలు లేబర్ స్కూల్‌లో 5వ తరగతి వరకు చదువుకున్నారు. వైష్ణవ సంప్రదాయ రీత్యా కుల వృత్తిని చేపట్టారు.

దళితులకు వాస్తు, జ్యోతిష్యం, వివాహా సంబంధమైన మూహూర్తాలు నిర్ణయించేవారు. శల్య వాస్తులు ప్రఖ్యాతి పొందారు. జ్యోతిష్య శాస్త్రంలో మంచి నైపుణ్యాన్ని సంపాదించారు. ఆ జన్మ బ్రహ్మచారి చివరి దశవరకు దళితులకు కుల బ్రాహ్మణుడుగా సేవలు అందించాడు. ఉభయగోదావరి జిల్లాల్లో ఆయన పేరు తెలియనివారుండరు. జ్యోతిష్య సంబంధించిన తాళ పత్ర గ్రంథాలు వీరి కుటుంబ సభ్యుల దగ్గర ఉన్నాయి. వీరు జ్యోతిష్యం, వాస్తుపైన వ్రాసిన పుస్తకాలు ఉన్నాయంటున్నారు. అవి అలభ్యం. గర్భాదానం, సీమంతం, జాతకరత్నం, నామకరణం, అన్నప్రాసనం, వివాహములు, సౌమ్యవ్రతం వంటి వాటికి సుమూహూర్తాలు నిర్ణయించడం చేసేవారని పేర్కొన్నారు.[8]

### 7.13 భూషి అన్నపూర్ణమ్మ 1925

భూషి అన్నపూర్ణమ్మ కృష్ణా జిల్లా కందలపాడులో చంద్రు వెంకటసుబ్బమ్మలకు జన్మించింది. అన్నపూర్ణ బాల్యం అంతా పశ్చిమగోదావరి జిల్లా వంగాయగూడెం మేనమామ దగ్గర గడిపింది. ఏలూరులో లేబర్ స్కూలు చదువును ప్రారంభించి సెంట్ థెరిసాలో ఇంటర్‌ను చందర్ నొబుల్ కళశాలలో బి.ఎ.ను పూర్తి చేసింది. బందర్‌లో చదువుతుండగా ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంది. ఎంప్లాయిమెంట్ ఆఫీసరుగా ఉ ద్యోగం రావడంతో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న భూషి రామదాసుతో విహాహం అయింది.

1963 సం॥ రచనలు చేయడం ప్రారంభించింది. గృహలక్ష్మి పత్రిక 'కథకుల సంసారం' అనే కథ ప్రచురించబడింది. స్త్రీల సమస్యలపైన మానవ సంబంధాలపైన కథలు రాశారు. 1999లో 'శాంతమ్మ శపథం' అనే యాన్ని రచించారు.

చదువుకున్న రోజుల్లో ఏలూరులో 1942 సం॥ 13 మంది మహిళలలో ఒకే ఒక దళిత మహిళగా గాంధీకి పరిచయం చేశారు. అలా గాంధీ భుజం తట్టిన ఆ రోజు మరువలేను. మద్రాసు సెంట్రల్ హాల్‌కి అంబేద్కర్ వచ్చినప్పుడు రామదాసు నేను ఆయన్ని కలిసాం. మద్రాసు రాష్ట్రంలో ఉండగా దామోదరం సంజీవయ్య, వేముల కూర్మయ్యగారు, సర్ధార్ నాగప్ప మొదలైనవారు ఇంటికి వచ్చేవారు. అందరితోను రామదాసుకు పరిచయాలుండేవి. రామదాసు కూడా మంచి రచనలు చేసేవారు.

శాంతమ్మ శపథం
శాంతమ్మ ! ఓ శాంతమ్మ
పలుకవేవిమటమ్మా
ఆ దీనవదనమేమిటి
శూన్యంలోనికి చూపులేమిటి?
పాతాళం వరకు ప్రవహిస్తున్న

---

*8. ముఖాముఖి : హరిదాసోహం నాగర్జునదాసు; నాగ భూషణం 14.11.2010)*

ఆ కన్నీటి ధారలెందుకు?
నేను నీ కోవకు
చెందినదాన్నేనమ్మా !
ఒక్కమాట మాట్లాడు
గుండె బరువు దించుకో
.......................
......................
స్త్రీ జనోద్ధరణ సంఘాలెన్నిలేవు
వారితో చేతులు కలిపి......
ఉద్యమం ఉరకలెత్తించు
..............................
కార్యచరణకు
కంకణం కట్టాలి
............................
చేపట్టిన శాంతమ్మ
శపదం పూనింది[9]

### 7.14 నంబూరి పరిపూర్ణ (1931)

నంబూరి పరిపూర్ణ 1931 సం॥ నంబూరి లక్ష్మమ్మ లక్ష్మయ్య దంపతులకు ఐదవ సంతానంగా కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా బండారు గూడెంలో జన్మించిన తల్లీ పుట్టిల్లు పశ్చిమగోదావరిజిల్లా ధర్మాజీ గూడెంలో బాల్యం అంతా గడించింది. ఆట పాటల్లో చురుకుగా ఉండడంతో ఐదవ తరగతి చదువుతున్నప్పుడు 1941 సం॥లో సినిమాలో చిన్న అవకాశం వచ్చింది. చిత్రపు నారాయణమూర్తిగారి దర్శకత్వంలో చిన్న ప్రహ్లాదుడు వేషంతో నటనా ప్రవేశం కల్గింది. అప్పటికే ఇమె మేనమామలు, తండ్రి అన్నయ్యలకు నాటక రంగ ప్రవేశం ఉండడంతో నటన పట్ల అభిరుచి పెరిగింది. ఈమె అన్న నంబూరి 'దుర్వాస మహర్షి' అక్కినేని నాగేశ్వరరావు గారితో గూడివాడలో నాటకాలు ఆడినట్లు ఆమె పేర్కొన్నారు.

తండ్రి లేబర్ స్కూల్ ఉపాధ్యాయుడుగా ఉండడంవలన పిల్లలకు ఆదర్శభావాలు ఎక్కువగా ఉండేవి. వీరి అన్నయ్య నంబూరి శ్రీనివాసరావు రచయిత గాయకుడు. స్వాతంత్ర్య సమరయోదుడు. బాల్యంలో అన్నతో పాటు కమ్యూనిస్టు భావాలకు ఆకర్షతురాలైన పరిపూర్ణ రహస్య సమాచార ప్రచారకర్తగా కొన్నాళ్ళు పనిచేసింది. ఆదర్శభావాలతోనే పరిపూర్ణను దర్శచించె అయ్యగారు ఇంట్లో మద్రాసులో ఉంటూ హైస్కూల్ చదివించారు. రాజమండ్రి మహీధర జగన్మోహనరావుగారి ఇంట్లో ఉంటూ ఉన్నత విద్యను పూర్తి చేసింది. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రభావితులైన తొలితరం నాయకులు వర్గ చైతన్యం కొరకు పనిచేశారు. అదే సమయంలో ఆదర్శ వివాహం దాసరి నాగభూషణంతో జరిగింది. అంటరాని వారిని బయటకు నెట్టి

*9. చూడు : నల్లపొద్దు; పుట : 60 ముఖాముఖి : భూషి అన్నపూర్ణమ్మ*

వేసే రోజుల్లో కోనసీమ బ్రహ్మణులు మహీధర జన్మోనరావు గారు మహీధర మ్మోహనరావు నన్ను ఆప్యాయత చూసి నన్ను చదివించారు. నేను వారికి వారి కుటుంబానికి ఋణపడి ఉంటానని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యయం, నవసమాజ నిర్మాణం కోసం అభ్యుదయ భావాలతో పాటుపడిన తొలితరం నాయకులు యువతను చైతన్య పరిచారు.

అన్న శ్రీనివాసుతో ఉండడం వలన కమ్యూనిస్టులతో కల పోరాట నాయకులతో రాజకీయ పరిచయాలు ఉండేవి. ప్రతి సమావేశంలోను నా పాట తప్పనిసరిగా ఉండేది. కుసుమ ధర్మన్నకవి, ఉంద్రు సుబ్బారావు, రావూరి ఏకాంబరం, పాము రామమూర్తి, కానేటి మోహనరావు వంటి వాళ్ళు పెద్ద నాయకులు ఉండేవారు. కుల నిర్మూలన కోసం ఆది ఆంధ్ర ఉద్యమాలు నడిపిన దళిత నాయకులు. (ముఖాముఖి : పరిపూర్ణ 10.07.2010.

మద్రాసులో చదువుతున్న రోజులల్లో బలాంతరపు రజినీకాంతరావు. దేవుల పల్లి వెంకటకృష్ణశాస్త్రీ, వంటి వారు రచయించిన లలిత గీతాలు మద్రాసు ఆకాశవాణి పాడే అవకాశం లభించింది. ఎన్నో రేడియో నాటకాలలో హీరో, పాత్రను పోషించింది. మద్రాసు, విజయవాడ రేడియా కేంద్రాలలో ఎన్నో నాటకలును వేశారు. ఆమెకు నటిగా, గాయినిగా మంచిగుర్తింపు లభించింది. మద్రాసులో ఉన్నప్పుడు గుణ్ణ జాషువాకి బాలగాయనిగా పరిచయం మద్రాసు నుండి చదవుకోవడం కోసం రాజమండ్రి ఉంటూ ఉండగా జాషుగా పూరిపూర్ణ రెండో ప్రపంచ యుద్ధ నిధి సేకరించుటకు ప్రచారణి నియమించారు. దానికి ప్రధానకారణం బాగా చురుకుగా ఉండి పాటలు పాడడం మాట్లాడం వల్లనే ఆకాశం దక్కింది. 1965–74ల ప్రతిభ– ప్రగతి వార పత్రికల్లో ఆంధ్రజ్యోతిదైతీ (ఆదివారం)లో స్త్రీలు, దళితుల సమస్యలపై వాస్య పరంపర కొన్న సాగించారు. 1997 నుండి నేటి వరుకూ వార్త, ఆంధ్రజ్యోతి, మొదలైన ప్రతికలలో స్త్రీల సమస్యల పై 30 వ్యాసాలు రాశారు. విజయవాడ, హైదరాబాద్ ఆకాశవాణిలలో స్త్రీల సంక్షేమం పై 70కి పైగా ప్రసగంగాలు చేశారు.

1958 సం॥లో సోషల్ ఎద్యుకేషన్ ఆర్గనైజర్గా ఉద్యోగంలో ప్రకశించి స్త్రీ సంక్షేమశాఖ హైదరాబాద్ కమ్యూనిటి డెవలప్మెంట్ ఆఫీసర్గా 1989లో పదవిరమణ పొంది హైదరాబాద్ స్థిరపడ్డారు.

ఆమె విశ్రాంతి సమయంలో రచనా వ్యాసంగాలు చేస్తూ ఉన్నారు. "ఉంటాయి మాకుషస్సులు" కథల సంపుటిని ప్రచురించారు. పరిపూర్ణ రచనలలో పరిపూర్ణత కన్పిస్తుంది. ఆమె రచనలలో వాస్తవ జీవతాలకు దగ్గర ఉంటాయి. వర్తమాన సామాజిక జీవితాలు కథల్లో ప్రతి బింబిస్తాయి. పాఠకులు లోపాలను సంస్కారించుకునే విధంగా ఉంటాయి. సమాజంలో జరిగిన వాస్తవ సంఘటనలకు కధావస్తువుగా స్వీకరించి రచనలు చేసునట్లు కన్పిస్తోంది. ప్రతికథలోను ఒక సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కథా రచనలకు శ్రీకారం చుట్టినట్లు కన్పిస్తోంది.

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను నుండి ఎలా బయట పడాలి మనల్ని మనం ఎలా సంస్కారించుకోవాలో కొన్ని సందర్భాలో పాత్రల ద్వారా సూచనలు చేయడం కన్పిస్తోంది.

ఎర్రలచ్చుప్ప : ఆమె రాసిన కథలో నిమ్మ కులంలో పుట్టినా 'స్త్రీపాత్రను తిర్చిదిద్దారు. కులం కారణంచేత జీవితంలో అడుగడుగునా ఎదురు దెబ్బలుతిని ధైర్యంగా నిలబి గ్రామీణాభివృద్ధికి పాటు పడి ఉత్తమ సర్పంచ్గా మన్ననలందుకున్న దళిత స్త్రీ కథ దళిత స్త్రీను చైతన్య పరుస్తాయి.

ప్రారబ్ధకర్మ : నేటి చిత్రసీమలో సినిమా నిర్మాణ వ్యవస్థలో మౌళిక విలువలతో సాంఘిక విలువుల కొల్లుపోయి పాతకాలపు ఉత్తమ సినిమా అనుకుని వేరొక చూచి బాధపడిన అనుభవాన్ని చిత్రించిన తీరు బాగుంటుంది. సమాజంలో నైక విలువలు ఫలానికి కొన్ని సిమాలు కారణమౌతున్నాయి. ఆ కథ ద్వారా తెలియజేసారు. పరిపూర్ణ భిన్న దృక్పథాలతో కథాల అందించారు. మానవత విలువు కాపాడుతుంటే సంఘాన్ని శ్రేయాను కరమని పరిపూర్ణ విశ్వసిస్తారు.[10]

### 7.15 దాసరి అమరేంద్ర (1953)

పశ్చిగోదావరిజిల్లా ధర్మజీగూడెంలో 1953 సం॥ మార్చి 14న పరిపూర్ణ నాగభూషణం దంపతులకు జన్మించారు. బాల్యం కృష్ణా జిల్లా బంటు మిల్లిలో సాగింది. 1969 సం॥ కాకినాడ జెయన్‌టియు ఇంజనీరింగ్ ప్రవేశం లభించింది. కాకినాడలో చదువుతుండగా సంగీతం సాహిత్యం పట్ల అభిరుచి మరింత బలడింది. మేనమాములు నంబూరి దుర్వాసమహర్షి, నంబూరి శ్రీనివాస్, జనార్ధన్‌ల, తల్లిదండ్రులు సాహిత్య అభిరుచి కలవారు కావడంతో బాల్యం నుండే చదువులో పాటు సాహిత్య అభిరుచి ఏర్పాడిందని పేర్కొన్నారు.

బాల్యంలోనే జనపద రామాయణ భారతాలు కథలు తాతయ్య దగ్గ వినడంతో కథలు చదవడానికి ఆకర్షితుడైనీ అన్నారు. చదువుతున్న రోజులల్లో సుప్రసిద్ధ కథా రచయిత్రి, నవలలు చదవడం ఇష్టపడేవాణ్ని కాకినాడలో సూర్యకళ మందిరలో సాహిత్య సదస్సులు జరిగెవి. ఆరుద్ర, శ్రీశ్రీ, సోమ సుందరం వంటి వాళ్ళు వచ్చేవారు. ఆ సాహిత్య వేత్తల ఉన్యాసాలు నాన్ను మరింత ప్రేరేపించాయి.

1975-4976 సం॥ ప్రజాతంత్రి పత్రికలలో రెండోకథ వెలుపడ్డాయి. 1983 సం॥ ఆగస్టు కథా ప్రభ శీర్షిలో యూరప్ పర్యటన "మూడనగరాలు॥ పుస్తకంగా వెలువడింది. స్కూటర్ పై "రోహతాంగ్" యాత్ర పుస్తక రూపంలో వెలువడింది. 2003న కథల సంఘటి "శేఫాలిక" పేరుతో వెలువడింది. 2008 సం॥ చిత్రాగ్రీవం, 2009 సం॥ "నేసాలీ మండూకం" అన్న అనువాద పుస్తకం నేషనల్ బుక్‌ట్రస్టు వారు ప్రచురించారు. అమరేంద్ర 50 కథలకు పైగా రాశారు. వ్యాసాలు, సమీక్షలు, హిందీ, ఇంగ్లీషు నుంచి తెలుగుకి అనువాదాలు చేశారు.

పూనే, బెంగుళూర్ నగరాలలో ప్రసిద్ధ కథా రచయితలు పెంగ్విన‌రంగారావు, తోలేటి జగన్మోహనరావు, లియోసా సంపత్ కుమార్ (హింది రచయిత) లక్ష్మీరెడ్డి (అనువాదకురాలు) వల్లం పాటి, కాళీపట్నం, సింగమనేని వంటి వారితో సాహితీ సదస్సులు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆంధ్ర ప్రదేశంలో అరుదైన కుటుంబ వీరిదని మధురాంతకం రాజారం పేర్కొన్నారు. అమ్మ పరిపూర్ణ, అక్క శీర్షి తమ్ముడు శైవేంద్ర, ఒకరితో ఒకరు పోటి పడుతూ కథాలు, వ్యాసాలు రాస్తూ ఉంటారు.

అమరేంద్ర రచనలు ఆర్థిక, రాజకీయ మానవత విలువలతో ఇతివృత్తాంలు కల్గి ఉంటాయి. మానవ సంబంధాలతో అయిన రచనలలో ప్రతి ఫలిస్తాయి. ఆయన స్వీకరించిన కథా వస్తువు ఎదో ఒక సామాజిక వర్గానికి పరిమితం కాకుండా అగ్గి వర్గాలవారిని ప్రభావితం చేస్తాయి. కథ ప్రారంభించే ఎత్తుగడ పాఠకుని ఆకట్టుకునే తీరు అద్భుతం చిత్రీకరిస్తారు. ఆయన కథలో పాత్రలు సహజంగా మాట్లాడుతున్నట్లు

*10. మూఖాముఖి : నంబూరి పరిపూర్ణ 10.07.2011 హైదరాబాద్*

ఉంటాయి. కథారచనలలో భాష చిన్నచిన్న వ్యాక్యాలలో సరళంగా ఉంటుంది. ఆయన కథాలలో వస్తువైవిధ్యం భిన్నంగా ఉంటుంది.

దాదాపుగా ప్రతీకథలోనూ నైతిక విలువలను పట్టిచూపిస్తాయి.[11]

## 7.16 భూషి హేమలత (1962)

హేమలత భూషి కృష్ణ దాసు, విమాలదేవి 1962 అనంతపురంలో జన్మించింది. ఈమె తండ్రి భూషి కృష్ణ పశ్చిగోదావరి జిల్లా చెందినాడ గ్రామం భూషికుటుంబం వారు రచయితలు కళాకారులు కారడం ఆమెకు భూషి హేమ సాహిత్యం తండ్రి ప్రోత్సహంతో చదవడం రచనలు చేయడం అభిరుచిగా మారింది. 1979 సం॥ 'ఆశాదీపక' తొలిసారి రాసింద "శిశువు" అంశంపై కవితా రాసి కాలేజీలో బహుమతి అందుకుంది. 1999 సం॥ 'నీవు' కొత్తవాకిలి. మొదలైచనలు చేశారు. నిరుద్యోగం, మానవ సంబందాలు, బాలకార్మికుల పైన కవితలు, కథానికలు రాశారు.

అగాధం

ఇద్దర ప్రక్క ప్రక్కనే నడుస్తున్నాం
అయినా ఇద్దరి మధ్యా
ఎంత పెద్ద నిశ్శబ్దం గోడ
ఒకరి మనసులు వొకరికి
కనబడ్డం లేదు
మూసుకున్న ఆకాశంలా నెలకొన్న స్తబ్దత
------------
నా గుండెల్లోని సముద్రాన్ని
ఏ బండలపై వొలక బోయను?
గుచ్చుకు నే జ్ఞాపకాలు
చేప పిల్లల్లా మెదిలే భావాలు
ఏవీ నీ కొద్దా
ఎప్పటికీ నేనొద్దాం![12]

## 7.17 భాగవతోత్తముడుగా పేరుగాంచిన ఉన్నమట్ల

నిరుపేదగా జన్మించిన ఉన్నమట్ల జనార్ధనరావు (దాసు) 75 అష్టకష్టాలు అనుభవించి పగలంతా కూలికెళ్ళి రాత్రి చదువుకుని యస్.యస్యల్.సి. పూర్తి చేశారు. రామాయణం భారత భాగవతం అభ్యసించారు. కొమండూరి కృష్ణమాచార్యుల వద్ద వ్యాకరణం, అమరం, రుగ్వేదం అభ్యాసించారు. చక్రాంకితుడై వైష్ణవ

*11 చూడు :శేషాలిక : 2003*

*12. చూడు : నల్లపొద్దు : పుట : 234*

సంప్రదాయకుడుగా నిత్య తిరువారాధన చేస్తూ, యజ్ఞయాగాదులు నిర్వహిస్తూ భాగవతోత్తముడిగా పండితుల మంగళాశాలను అందుకున్నాడు.

భద్రాచలం సింహచలం, అన్నవరం, ఉప్పుటూరు (ఉండి మండలం) చెన్నకేశస్వామి ఆలయం మొదలైన దేవస్థానాలలో నిర్వహించిన యాగాలలో రుత్విక్‌గా వ్యవహరించారు. పరివ్రాజకాచార్య త్రిదండి చినజియ్యర్ స్వామి నేతృత్వంలో నిర్వహించిన యజ్ఞాలలో పాల్గొని స్వామి మంగళశాలు పొందారు.

తమ తల్లిదండ్రులు రాఘవయ్య మంగమ్మ పేర్లు మీదుగా 'ములపర్రు' పెనుగొండ మండలం ప॥ గో॥ రామాలయం నిర్మించి ఆ వాడకు అంకితం యిచ్చారు. గేడ్‌వన్ రైల్వే శాఖలో సూపర్ వైజర్‌గా పనిచేసి పదవి విరమణ పొంది వైష్ణవ సంప్రదాయకునిగా పూర్తి శేషజీవితంను గడుపుతున్నారు.

వివాహ సంబంధాలకు సుమూహూర్తం నిర్ణయించడం వాస్తవం కూడా చూస్తారు.[13]

## 7.18 చెట్లేభక్తుల రజిత మూర్తి (10.1.1950)

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం రావిపాడు గ్రాస్థులు. తండ్రి నరసింహదాసు, పినతండ్రి జగన్నాథదాసు పేరుగాంచిన రంగస్థలనటులు. వైష్ణవమత సంప్రదాయకులు. కళాకారుల కటుంబంలో పుట్టి పెరగడం వలన బాలనటుడుగా ఉన్నప్పుడే ఆరితేరాడు. కళశాల స్థాయిలోను నటుడుగా గుర్తింపు రావడంతో రంగస్థల నటుడుగా వందకు పైగా నాటకాలు, 200 పైగా నాటికలు ఆడారు. రాష్ట్రంలోనే గాక ఇతర రాష్ట్రాలలోను బొంబాయి, మద్రాసు, ఢిల్లీ వంటి నగరాలలో ప్రదర్శనలు ఇచ్చారు.

1) నిష్కర్షాక్షారి 2) కాదుసుమా కళ 3) నరవాహనం 4) మానవ సరోవరం 5) మనసు – వయసు 6) పడమటిగాలి 7) రాజగృహ ప్రవేశం వంటి నాటకాలలో ప్రధాన పాత్రలు పోషించారు. 'పడమటిగాలి' నటించిన పాత్రకు 2003 సం॥ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డు ప్రధానం చేసింది.

1980 దశకంలో వచ్చిన 'ఏడు గుడెసల పల్లి, హింసధ్వని, శ్రీ చక్రం, ఎడారి కోయిలా' వంటి నాటికలలో నటించారు. 1995 పరుచూరి బ్రదర్స్ రచించిన 'మట్టిమనిషి' లో పాత్ర ఆదరణ లభించింది.

బుల్లితెర 'సిరియల్స్' నటుడుగా రజితమూర్తి 1) చక్రవాకం – మాజీమంత్రి 2) తీరం – గంగాతీరం దేశ్‌ముఖ్ 3) మొగలిరేకులు – హోం మంత్రిగా విలక్షణమైన పాత్రలు పోషించి నటులుగా ఆదరించబడుతున్నారు.[14]

## 7.19 భూషి రామదాసు 27.7.1923 నుండి 23.2.2011

భూషి రామదాసు 1923 సం॥లో సూరదాసు భాష్యకార్లకు పశ్చిమగోదావరి జిల్లా చెంచినాడ గ్రామంలో జన్మించారు. తండ్రి సూరదాసు లేబర్ స్కూల్ టీచర్. పిన్నతల్లి భూదూరి సాయమ్మ దగ్గర చింతలూరులో 4వ తరగతి వరకు చదివి అనంతరం 8వ తరగతి రెడ్డెన్స్ మోడల్ స్కూల్, 9వ తరగతి 1934 లో టైలర్ హైస్కూల్ నర్సాపురంలో చదివి యస్.యల్.సి. మద్రాసు కేల్లేట్ హైస్కూల్ పచ్చప్ప కళాశాల

---

*13. ముఖాముఖి : 25.05.2010 ఉన్నమట్ల జనార్ధనరావు వయస్సు : 79 ఈనాడు పత్రిక ఆదివారం 28.12.2008*

*14. ముఖాముఖి : చెట్లేభక్తుల రజితమూర్తి : హైదరాబద్ 5.9.2010*

మద్రాసులో బి.ఏ. పూర్తి చేశాడు. 1942 సంవత్సరం ఎంప్లాయిమెంట్ ఆఫిసర్‌గా జాయినై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ స్థాయికి ఎదిగారు.

మద్రాసులో చదువుకునే రోజులలోనే పరిచయం ఉన్న వ్యక్తులు బి.ఎన్.మూర్తి, సర్ధార్ నాగప్ప, దామోదరం సంజీవయ్య, వేముల కూర్మయ్య వంటివారితో మంచి పరిచయాలు ఉండడం వారితో సదస్సులో పాల్గొనేవాడ్ని తొలితరం దళిత ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. సాహిత్య అభిరుచి ఉండడం వలన 1943 సంవత్సరం గృహలక్ష్మి పత్రికలో భగ్నహృదయం, కథ ప్రచురితమయ్యింది. తరువాత అనేక కర్త, కర్మ, క్రియ కవిత మహాజన పత్రిక 1982 కథలు రాశాను. 1954 సంవత్సరం అంబేడ్కర్ మద్రాసు వచ్చినప్పుడు నా భార్య అన్నపూర్ణతో రైల్వే సెంటర్ హాల్ కలిసిపోయి పేదలకు సహాయం చేయండి. అంకిత భావంతో పనిచేయండి అన్న మాటలు యింకా గుర్తున్నాయి.

## 7.20 భూషి కృష్ణ దాసు

భూషి కృష్ణదాసు, రామదాసు తమ్ముడు బాల్యం అంతా పాలకొల్లు మొగల్తూరులో జరిగింది. టైలర్ హైస్కూల్ అనంతరం మద్రాసు కేసరి హైస్కూల్ పాఠశాలలో చదువు పూర్తిచేసి మద్రాసు గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజిలో పూర్తిచేసి రైల్వే ఉద్యోగంలో అనంతపూర్‌లో చేరారు.

నటించడం, పాడడం వంటివి పుట్టుకతో అబ్బిన అలవాట్లు కనుక చాలా చురుకుగా ఉంటూ పాఠశాల స్థాయిలోను నాటకాలు వేసేవాణ్ణి. కాలేజీ చదువుతున్న రోజులలో నా క్లాస్‌మెట్ ప్రాణస్నేహితుడు సుప్రసిద్ధ సినీనటుడు హరినాథ్ నేను కలిసి మద్రాసులో “కులంలేని పిల్ల” నాటకం ఆడితే మంచి పేరు వచ్చింది. దాని ద్వారా హరినాథ్‌కి మంచి గుర్తింపు కూడా వచ్చింది.

సాహిత్యం పట్ల అభిరుచి ఉండడంతో 1964 నుండి కవితలు, కథలు, చిన్ననాటకాలు, వ్యాసాలు వ్రాసేవాడిని ‘గీతాంజలి’ పల్లవిలేనిపాట, కవిత సంపుటాలకు మంచి పేరు వచ్చింది. కృష్ణదాసు కవితలు వివిధ పత్రికలలో ప్రచురించబడ్డాయి.

నిజమైన మానవుడి వైతే
ఆరోగ్యమైన గుండె వుంటే
నీ హృదయాంతరాంతాల్లో
ఎక్కడైనా మానవత్వమనేది
వుందేమో కాగడా వేసి వెదుక్కో
తూర్పు కణకణ మండే ఆ అగ్నేంటి?
అది దగా పడ్డ తమ్ముళ్ళ తరతరాల ఆకలి
ఉవ్వేత్తున లేచే ఆ కెరటమేంటి? విప్లవ సముద్రం

కృష్ణదాసు కవిత్వంలో మానవత్వం, దళిత, అభ్యుదయ భావాలు నిండి ఉంటాయి.

## 7.21 దాసరి శిరీ

కమ్యూనిస్టు భావజాల కుటుంబంలో నంబూరి పరిపూర్ణ నాగభూషణ సంతానం దాసరి శీర్షి వయస్సు 60సం॥లు మేనమామల వారసత్వం పునుకుపుచ్చుకుని సాహిత్య రచనల పట్ల అభిరుచి పెంచుకుంది. బాల్యం పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు గడిచిన చదువు విజయవాడలో కొనసాగింది. చదువుకొనే రోజులలోనే కథలు రాయడం ప్రారంభించింది. మేనమామల 'నంబూరి ధుర్వాసమహర్షి' జనార్ధన్‌ల ప్రోత్సహంతో సాహిత్యం పట్ల అభిరుచి పెంచుకుంది. వృత్తి రీత్యా బ్యాంకు ఉద్యోగిగా స్థిరపడినా ప్రవృత్తి రీత్యా కథా, నవలా రచయితగా ఎదిగారు. యువ మాసపత్రికలో 'సమిధలు' 1981 లో ప్రచురించబడింది. ఆ కథలకు చక్రపాణి అవార్డు లభించింది. స్వాతి మాస పత్రిక "మరపురాని మధురక్షణాలు' నవల 1982 లో ప్రచరించింది విజయ మాసపత్రికలో 'వలపు తేనే బాట నవల 1988 లో ప్రభ వారపత్రికలో 'దూరతీరాలు' 1989లో ప్రచురించబడ్డాయి. ఇండియా టూడేలో 1993లో స్మృతులు వదలవు, అపస్వరాలు, ప్రచురించబడ్డాయి. నవ్య వార పత్రికలో తరంగాలు 2008లో విపులలో మనో విధి 2009లో నూరెళ్ళ కథా సంకలనంలో 'అలకథ' ప్రచరించబడ్డాయి. స్వాతి పత్రికతో అనుబంధ నవలలు ప్రచురించబడ్డాయి. బాలలగేయాలు పాటలు రచించారు. ఆమె రచనలలో మానవ సంబంధాలు ప్రాధాన్యతతో కూడిన పాత్రలుంటాయి. మానవత విలువలకు ఒక పరిష్కారం దొరుకుతుంది.

శీర్షి 2001 లో ఉద్యోగం వదులుకుని కూకట్ పల్లి బాలాజీనగర్‌లో 'ఆలంబన' అనే స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించారు. వీది  బాలలు, అనాధ పిల్లల స్థిరమైన గూడంటూలేని వలస కూలీల పిల్లలు అభాగ్య అనాద మహిళలకు చేయుత అందిస్తున్నారు. స్నేహితుల సహాకారంతో పిల్లలకు ఉచిత విద్య, భోజనం పెట్టి విద్యా భోధనాలు నేర్పిస్తారు. ఉపాధ్యాయుల ద్వారా పిల్లలలో మానసిక ధైర్యాన్ని నింపి వారి అభివృద్ధి పాటు బడుతున్నది ఆలంబన రాజమండ్రిలో కూడా శీర్షి సేవా కార్యాలను స్నేహితుల ద్వారా విస్తరింపజేస్తుంది. సమయం దొరికితే రచనలు చేస్తు ఉంటానని పేర్కొన్నది.[15]

---

*15 శీర్షితో ముఖాముఖి 2.12.2010*

ఎనిమిదవ అధ్యాయం

# ఆధునిక వ్యవస్థలో మాలదాసరుల సాంఘిక జీవితం

## 8.1 మాల దాసరుల సాంఘిక ఆర్థిక రాజకీయం

మాల దాసరులు తొలితరంలో వైష్ణవ సంప్రదాయకులుగా ఉండడం వలన మాల కంటే సంఘంలో తిరగడానికి కొద్దిపాటి స్వేచ్ఛ పొందారు. వైష్ణవ మత అనువాయులు వైష్ణవ బిక్షాటనం చేసుకోవడం వలన వీధులలో తిరిగే వెసులుబాటు అవలంభించింది. తొలితరంలో లేబరు స్కూలు రావడంతో 61 షెడ్యూల్డు కులాలలో విద్యను అభ్యసించడానికి (1856) ముందుకువచ్చిన మొదటి కులం మాలదాసరి ఆ విధంగా విద్యావంతులు అయిన మాలదాసరులు మాలపల్లెల్లో మేనేజ్‌మెంట్ లేబర్ స్కూల్‌లో 'ఉపాధ్యాయులు' రానించారు. ఆవిధంగా సంఘంలో గౌరవస్థానం పొందారు. అటువంటివారిలో పోలుకొండ సోదరులుగా పేరుగాంచిన పోలుకొండ పెరుమాళ్ళ 1888 పోలుకొండ భద్రయ్య 1890 (పశ్చిమగోదావరిజిల్లా దువ్వ) అంతర్వేదిలో మెటాడి; గుజ్జు పరాంకుశ, కుటుంబీకులు చదువులో రాణించారు. వీధి అరుగుమీద లేబర్ స్కూల్ నడిపారు. పశ్చిమ గోదావరి జిల్లా చెంచినాడ భూషి సురదాసు (1900) లేబర్ స్కూల్ టీచర్స్ దళిత యువకులను చైతన్య పరిచారు. పశ్చిమగోదావరి జిల్లా వీధి భాష్య కార్లు (గురువు) వీధి వెన్నరంగందాసు, వీధి నరసింహందాసులు, వీధి కృష్ణమూర్తిదాసులు వృత్తి ధర్మం పాటిస్తూ చదువుకున్నారు. అందరు చదువుకుని స్థిరపడ్డారు.[1]

దాసర ఉపాద్యాయులలో చేతులలో అనేక మంది శిష్యులు చదువులో రాణించి స్వాతంత్ర్యం సిద్ధించుకాలానికి కొంతమంది ఉద్యోగాలలో స్థిరపడ్డారు.

దాసరులు చదువుకున్నారు చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారు. మిగతా వారు కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. మాలదాసరుల స్థితి పల్లెటూర్లు వీరి పరిస్థితి అధ్వనంగా ఉంది. కూలీ నాలీ చేసుకుని జీవనం సాగిస్తున్నారు.

మాలదాసరులలో రాజకీయంగా కీలకమైన పాత్ర పోషించిన వారు ప్రస్తుతం ఉభయ గోదావరి జిల్లా లేరని చెప్పాలి. నంబూరి శ్రీనివాస్ (1914–1960) పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గానికి యం.యల్.ఎ ప్రాతినిద్యం వహించాడు. రాజకీయ కార్య క్షేత్రంలో నంబూరి పరిపూర్ణ (1934) పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ తరఫున ప్రాతినిద్యం వహించారు. గ్రామ సర్పంచ్‌లు సేవలు అదించినవారు ఉభయ గోదావరి జిల్లాలో ఉన్నారు.

*1. శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం పుట : 79*

వేముల కూర్మయ్య (19011 – 1972) సాంఘిక సంక్షేమ మంత్రి దామోదరం సంజీవయ్య మాజీ ముఖ్యమంత్రి మల్లు అనంత రాములు, మల్లు భట్ట విక్రమార్కు మొదలైన వాళ్ళు రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చెందారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మాలదాసర్లు తమదైన అస్థిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**8.2 దళిత గోవిందం :**

భగవంతుని దృష్టిలో అంతా సమానమేయని తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) ఛైర్మన్ భూమా కరుణార్ రెడ్డి; హిందూ ధర్మ ప్రచార పరిషత్తు. 2007 సం॥లో దళిత గోవిందంకు శ్రీకారం చుట్టారు.

★ దళితులు తిరుపతికి వెళ్ళి స్వామివారినరి దర్శించుకోలేని దళితులకు స్వామి దర్శన భాగ్యం కలుగుతుందని

★ స్థానికంగా ఉన్న దేవాలయాలలో దళితులకు ప్రవేశంలేదు కనుక స్వామివారినే స్వయంగా దళితవాడలకు తీసుక్కెడం ద్వారా సమాజంలో మత చైతన్యం కల్గుతుందని భావించారు.

★ దళితులను హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో వారిని భాగస్వామ్యులను చేయాలని దళితులు అన్య మతాలకు తరలిపోకుండా దళితులను ఆదరించాలని శ్రీరామానుజాచార్యులు ప్రబోధించిన విశిష్టాద్వైత తత్త్వము అందించాలని ప్రధానోద్దేశం.

దళిత గోవిందం కార్యక్రమాన్ని మొదట 'తాళ్ళపాక' గ్రామం నుండి ప్రారంభించారు. రెండవసారి మెదక్ సిద్ధిపేటలో దళిత గోవిందం జరిగింది. అనంతరం ఏప్రియల్ 2007 చిత్తూరు జిల్లా "మేమూరు" దళితవాడలో దళిత గోవిందం నిర్వహించారు దళితవాడలో ఊరేగించిన ఉత్సవమూర్తులను ఆగమశాస్త్ర ప్రకారం గర్భగుడిలో పెట్టకూడదని TTD ప్రధాన అర్చకులు ఆదేశించడంతో వంటగదిలో ఒక మూలన వడసినట్లు ఆరోపణలు రావడంతో TTD పై విమర్శలు వచ్చాయి. June 23, 2008 దళిత గోవిందం విరమించుకోవాలని TTD హిందూ ధర్మ ప్రచార పరిషత్తును RPI ప్రజాఫ్రంట్ BC United Front Party, B.S.P. Party విజ్ఞాపనలు అందజేశాయి. దళితులను అవమానించినట్లు అయిందనీ, అంటరానితనం ప్రోత్సహించినట్లు అవుతుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే TTD వేద పాఠశాల వంటి విద్యా సంస్థతలలో దళితులకు అవకాశం కల్పించాలని కోరారు.

దళిత గోవిందం స్ఫూర్తితో మంగళకైశిక ద్వాదశి ఉత్సవాలను నిర్వహించాలని TTD నిర్ణయించింది.

**8.3 ద్వాదశ మంగళ కైశిక యజ్ఞం - మాల దాసర్లు విశిష్టత :**

భగవంతుడు సర్వవ్యాప్తియై సర్వప్రాణులయందు అంతర్యామిగా ఉన్నాడనీ సృష్టిలో అంతా సమానమే భగవంతుడిలో లేని అంతరాలు మానవునిలో ఎందుకని ప్రబోధించిన తత్త్వవేత్తముల మోక్ష మార్గాన్ని పొందారు.

తిరుమల తిరుపతి దేవస్థానం 'మంగళకైశిక ద్వాదశీ' మహోత్సవాలు నిర్వహించాలని తీర్మానించింది. విశిష్టాద్వైత ప్రవక్త శ్రీరామానుజాచార్యులు 'గోపుర సందేశం' సర్వ మానవాళిని భక్తపథంలో నడిపించింది. తి.తి.దే. వివక్షతలు లేని ముముక్షు సమాజాన్ని నిర్మించాలనీ భావించి, ఆచరణాత్మకమైన సాంఘిక సంస్కరణ

దిశగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టింది.

భాగవతోత్తములైన 'మాల దాసరుల' సంస్కృతీ సంప్రదాయాలను పరిపుష్టం చేసి "దాస" వ్యవస్థను పునరుజ్జీవింపజేయాలని 30-10-2009న మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలోనూ మండలాలలో 108 కేంద్రాలను క్షేత్రాలను  అష్టోత్తర శత (108) మంగళకైశిక ద్వాదశీ యజ్ఞం నిర్వహించాలని సంకల్పించింది. నేడు అట్టడుగునవున్న సరైన సామాజిక న్యాయానికి దూరం ఉండిపోతున్న మాద దాసరులలో చైతన్యాన్ని నింపి వారికి బాసటగా నిలవాలి తి.తి.దే. యాజమాన్యం భావించి కొన్ని కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. అందులో భాగమే కైశిక ద్వాదశీ వ్రతం. (మజ్గల కైశిక వ్రత కథ తి.తి. ప్రచురణ : పుట : 11)

దళిత గోవిందం స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా 108 దళితవాడలో శ్రీ వెంకటేశ్వర హోమం కైశిక ద్వాదశి ఉత్సవాలను నిర్వహించాలని నవంబరు 21 2007న టి.టి.డి. ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి. ఇ.ఓ. రమణాచారి తీర్మానించారు.

దక్షిణా పథంలో వెల్లువలా వచ్చిన 'దాస' భక్తి కళారూపాన్ని మాల దాసరలు సంప్రదాయం సంస్కృతీ వైభవానికి పునరుజ్జీం కల్పించాన్న ఉద్దేశం టి.టి.డి. ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కైశిక ద్వాదశి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి మరగున పడుతున్న మాల దాసర్లు భక్తి కళారూపాలను, మంగళహారతి గీతాలను బయటకు తీసుకురావాలని దళితవాడలను వేదికలు చేసుకు ఈ యజ్ఞాలు నిర్వహించాలని ప్రధానోద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లో ఆదరాభిమానాలు పొందిన శ్రీహరి సంకీర్తనలు సంక్రాంతి పండగ దినాలలో "హరిలో రంగ హరీ" ముంగిళ్ళలో వచ్చి నిలచేది భాగవతోత్తములే మూలదాసరుల సంస్కృతిని పరిరక్షించాలని ధర్మ హిందూ ప్రచా సమితి మాల దాసరుల భాగస్వామ్యులను చేయాలని ఉద్దేశ్యం.

**అర్చక శిక్షణా శిఖరంలో మాల దాసరుల స్పందన :**

★ దాసరి పేద కళాకారులకు, జీవనబృతి ఇవ్వాలి.

★ మా పిల్లలకు వేదం నేర్చుకునే అవకాశం కల్పించాలి.

★ మమ్మల్ని దేవాలయ పూజార్లుగా నియమించాలి.

★ శ్రీ రామానుజాచార్యులు మత సంస్కరణలకంటే ముందు నుండి మేం వైష్ణవులం.

★ మా జీవనాధారం వైష్ణవాచారం ప్రకారం భిక్షాటనం.

★ దాస సాహిత్యాన్ని - కళలను కాపాడడానికి ఒక ప్రాజెక్ట్ ప్రారంభించాలి

★ దాసర స్త్రీల సాహిత్యాన్ని హస్తకళలను  పేద స్త్రీలను ఆర్థికంగా ఆదుకోవాలి.[2]

కైశిక ద్వాదళి ఉత్సవాలను మంగళవారం ప్రకటించింది. దళితవాడలో ఉదయం 9 గంటలకు ధ్వని

*2 టి.టి.డి. తిరుపతి (శ్వేత భవనం)లో నిర్వహించిన మాలదాసర్లు అర్చకత్వ శిబిరంలో 9-3-2011 సందర్శించి ఇంటర్వ్యూ ద్వారా సేకరించిన సమాచారం. (తూ.గో., ప.గో. జిల్లా దాసరి అర్చకులు)*

నిత్యార్చయన. ఉ॥ 10 గంటల నుండి 11.30 గం॥ శ్రీ వేంకటేశ్వం హోమం. మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటలకు పూర్ణాహుతి. దాస భగవాతార్‌తో కథాగానం. మంగళకైశిక ద్వాదశి వ్రత కథ ఉంటుంది. నాటి నుండి నేటి ఈ కర్యాక్రమాలు విజయవంతం టి.టి.డి నిర్వహిస్తుంది.[3]

**అర్చకత్వం శిక్షణ శిబిరం :** టిటిడి ధర్మ హిందూ ప్రచార సమితి 2007 సం॥ అభిరుచి ఉన్న కులంతో నిమిత్తం లేకుండా అచ్చకత్వం శిక్షణ యిస్తూంది. ఇప్పటివరకు టిటిడి 12 శిక్షణా తరగతులను నిర్వహించారు. క్రింది స్థాయి వర్గాలలో ఆధ్యాత్మిక చైతన్యం కల్గించడం కోసం మత్స్య గోవిందం (తూ॥గో) గిరిజన గోవింద (తూ॥గో) దళిత గోవింద నిర్వహించాయి. రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవ మత సంప్రదాయ రాక్షసుడు దాసరిని తాను అలాపించే మంగళకైశికి రాగం యొక్క ఫలనైనా ఇవ్వని కోరగా మాలదాసరి చింతచేసి చివరికి ఆ ఫలితం యివ్వడంలో బ్రహ్మరాక్షసుడు ముక్తి పొంది బ్రాహ్మణుడుగా మారతాడు ఈ కథ వెనుక పరమార్థం భక్తి ప్రధానం.

జానపద బాణీలలో ఉండే ఈ రాగం వేకువ జామున మాలదాసరులు పాడతారు. ఈ రాగం ఇప్పటికీ ఉప్పులూరు చెన్నకేవ స్వామి దేవాలయ అర్చకులు మాల దాసర్లు పాడతారు. క్రీ॥శే॥ తోట నారాయణదాసు. వీధి చలపతిదాసు, కీ॥శే॥ వీధి కృష్ణమూర్తి దాసు పాడేవారిని తెస్లోంది. ప్రస్తుతం వీధి ఉడయివర్లు, కొణంత కృష్ణమూర్తిదాసు ఈ రాగాన్ని తంబూర మీటుతూ ఆలపిస్తారు.

ఈ రాగం శుభప్రదమైనది. ఈ మంగళకైశికి రాగాన్న ప్రభాతరాగం అంటారు. ఈ రాగానికి స్వరాలు లేవు. గాత్రంతో కూడిన రాగం క్రమేపి కనుమరుగు అవుతుంది. అలవోకగా పాడుకునే దాసర్లు ఉపయోగించే రాగాలకు స్వరాలు లేవు. ఈ రాగం వైష్ణవ భక్తులు ప్రభాతరంగంగా పాడినల్లు చెబుతుంటారు.

"శాస్త్రీయ సంగీలంలో ఈ రాగం లేదు దీనికి ప్రధాన కారణం స్వరాలు లేకపోవడమే రాగాలాపన బట్టి స్వరాలు కడతారు. మంగకైశికగారం ఒక అన్నమాచార్య హరికథలో ఒక ఆదిపట్ల నారాయణదాసు వాడినట్లు తెలుస్తోంది. (ఇంటర్వ్యూ : కొరుందూరి శేషాద్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంగీతాచార్యులు)

అన్నమాచారక్య వాడిన మంగళకైశిక రాగం

**మంగళకైశిక :**

1. "దొడ్డవాఁడైన వానికి దోసము లేదు
 వొడ్డారాలేమి వేసిన వొద్దనేవారెవ్వరే ॥పల్లవి॥
 తప్పక చూయచితేనే తన వొళ్లి నేరమెల్లా
 కప్పి పూరి వారి కెల్లాఁ గాన రాదా ॥దొడ్డ॥
 ..................................................
 (శృంగార సంకీర్తనలు సంపుటి 31 : పుట 31)
2. కందువ మీ నిచ్చ కల్యాణమునకు

---

*3. వార్త దినపత్రిక : 7 నవంబర్ 2007*

అందములాయను ఆదనలివి
కలువల సేసలు కలికికి నీకును
సొలవక చూచేటి చూపులివి
చిలుకుల మెల్లల సేసలు మీలో
నలుగగ ముసిముసి నవ్వులివి ॥కందు"

...................................

శ్రీ వేంకటేశ చెలిగలిసి
సంపదేలితి చనుమలివి ॥కందు॥ [4]

---

*4. శృంగార సంకీర్తనలు సంపుటి 30 : పుట 87, దాసర్లు జన వ్యవహారంలో ఉన్నా ఈ రాగాన్ని సేకరించి స్వరాలు సృష్టిస్తే ఉపయుక్తంగా వుంటుంది.)*

# ఉప సంహారం

నా పరిశోధన అంశమనకు క్షేత్ర పర్యటన నాకు బాగా దోహదం చేసింది. క్షేత్ర పర్యటనలో వ్యవహార్తాలు అందించిన సమాచారం/ సాక్ష్యాలు పరిశోధనకు బాగా ఉపకరించాయి. వివిధ ప్రాంతాల వ్యవహార్తలను కలవడం ద్వారా అనేక నూతన విషయాలు చర్చకి వచ్చాయి.

మన దేశంలో అన్ని రాష్ట్రాలలోను భిన్న మాతాలు కులాలు, వివిధ సంస్కృతులకు చెందినవారు నివసిస్తున్నారు. ఆంధ్రుల జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు తక్కిన భారతీయులకంటే భిన్నంగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాలవారు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. ప్రధానంగా షెడ్యూల్డు కులాల సంస్కృతి జీవన విధానంపై పరిశోధనలు జరగవలసి ఉంది. అయితే షెడ్యూల్డు తెగలపై వచ్చినంతగా పరిశోధనలు షెడ్యూల్డు కులాల జీవన విధానంపై పరిశోధనలు నాకు తెలిసిన వరకు ఎక్కువగా రాలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాలవారికి ప్రత్యేకమైన సంస్కృతి జీవన విధానం కలిగి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలలో 61 ఉపకులాలు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

61 ఉపకులాలలో మాల మాదిగలు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. మిగిలిన ఉపకులాలవారు అల్ప సంఖ్యాకులుగా ఉన్నారు. షెడ్యూల్డు ఉపకులాలలో ఒక ఉపకులానికి చెందిన (మాల దాసరి మాలదాసు) 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 56 వేల మంది ఉండవచ్చునని ఒక అంచనా. మాల/దాసరి. మాల అనగా అంటరానివాడు. (అస్పృశ్యుడు) దాసరి అంటే వైష్ణవ భక్తుడు (సేవకుడు) అనే అర్థం లోక వ్యవహారంలో ఉంది. అంటరానివారుగా పేర్కొనబడిన మాలదాసరులు ఒక విశిష్టమైన వైష్ణవ మత సంప్రదాయాన్ని కలిగి ఉండడం ఆనాటి సాంఘిక పరిస్థితులకు మత సంస్కరణలు ప్రభావమై ఉండవచ్చునని చరిత్రకారుల అభిప్రాయం.

మాల దాసరులు ప్రత్యేకమైన మత సంస్కృతి జీవన విధానం కలిగి ఉన్నారు అనడానికి తార్కాణం 700 సంవత్సరాలకు పూర్వం బ్రహ్మనాయుడు చేపట్టిన సంస్కరణలో భాగంగా మాల కన్నమదాసు అతడి వంశీయులకు మాచర్ల, మార్కాపురం పట్టణాలలోని చెన్నకేశవాలయ అర్చకత్వాన్ని అప్పగించాడని తెలుస్తోంది.

నేటికి ఉప్పులూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో వంశపారంపర్య అర్చకులుగా ఉన్నారు. స్పష్టమైన మంత్రోచ్చారణతో ఊపవీతులై వీరు అత్యంత శ్రద్ధ పురోహితులుగా వ్యవహరిస్తున్నారు. వీరికి వాస్తు, జ్యోతిష్యం తెలుసు. వైష్ణవ సనాతన ధర్మాలను ఆచరిస్తూ షెడ్యూల్డు కులాలలో మిగిలిన ఉపకులాల కంటే భిన్నమైన సంస్కృతిని కలిగి ఉన్నారు.

మాల దాసరులు మౌఖిక లిఖిత సాహిత్యాలలో నిష్ణాతులు. వీధి భాగవతాలు, బొబ్బిలి కథ, పల్నాటి వీరచరిత్రలు మొదలైనవి చెబుతారు. వైష్ణవ సంప్రదాయంలో భాగంగా నగర సంకీర్తనచేస్తూ భిక్షాటనం చేస్తారు. వీరి జీవన విధానంలో భాగమైన మాల దాసరుల సంస్కృతిని నా పరిశోధనలో అధ్యయనం చేశాను.

ఒక జాతి ఆచరించిన పద్ధతులు కాలక్రమేణా ఆ జాతి యొక్క ఆచార వ్యవహారాలుగా, సాంప్రదాయాలు కొనసాగుతాయి. ఆ సంప్రదాయాను కూడా సంస్కృతి అని అంటారు. అందువలనే జాతిపరంగా, దేశపరంగా, మతపరంగా కూడా సంస్కృతి అని వ్యవహరిస్తున్నారు. భారతీయ జీవన విధానాన్ని భారతీయ సంస్కృతి అని వ్యవహరిస్తున్నారు.

జాతిపరంగా పుట్టుక పునాదిగా కులాన్ని బట్టి మనిషి గుర్తిస్తున్న సమాజం మనది. ఆదిమ సమాజం మొట్టమొదట మతపరంగా వృత్తిపరంగా విభజింపబడిందని కొంతమంది పరిశోధకులు భావిస్తున్నారు. కాలక్రమంలో ఆ వృత్తుల విభజనే సమాజంలో కులం పుట్టుకకు పునాది అయ్యింది. కులం ప్రాదిపదికగా భారత ప్రభుత్వం షెడ్యూల్డు కులాలుగా గుర్తించింది.

మాల దాసరులు కులపరంగా ఎన్నో అసమానతలు ఎదుర్కొని సమాజంలో జీవనం సాగిస్తున్నారు. మాల దాసరుల జీవన విధానంపై ఆధునిక ప్రభావం పడడంతో మాలదాసరుల సంస్కృతి మరుగున పడింది.

ఒక జాతికి సంబంధించిన జీవన విధానాలు మౌలిక రూపాలను గుర్తించాలంటే ఆ జాతి సంస్కృతిని తప్పక పరిశీలించాలని నా అధ్యయనం ద్వారా తెలుసుకున్నాను. ఆ జాతి ఆచార వ్యవహారాలు ప్రాథమిక ఆచారాలలో పురాతన సత్యం సాక్షాత్కరిస్తుంది. మాలదాసరుల సంస్కృతి, ఆచార సంప్రదాయాలపై పరిశోధనలు చేయడం ద్వారా గత చరిత్ర, మన భవిష్యత్తు తరాలవారికి ఒక వెలుగు బాట అవుతుంది.

# అనుబంధం - 1

# అనుబంధం - 1

**బైరవిరాగం రూపక తాళం**

ఇటురార - యిది మేరా మేరానందకుమార ॥ఇటు॥
సన్నజాజిపూదండ - సవరించి సేవించెద ॥ఇటు॥
మొగమున కస్తూరి దిద్ది - సిగదువ్విసేవించెద ॥ఇటు॥
మేలైనందమును - మేనభూసి సేవించెద ॥ఇటు॥
ఆకుమడపులందిచ్చి - అడుగులొత్తి సేవించెద ॥ఇటు॥
దాసు రామకవి హృదయా వాసుదవని సేవించెద ॥ఇటు॥

**శృంగారపద్యములు కల్యాణి రాగం ఆటతాళం**

1. తత్తరపడనేల తాళుతాళు రాసామి - అత్తింటి కోడలారా
కొత్తగా నేవచ్చి కొన్ని నాళ్ళయరా - పొత్తుగడియ మర
చి పోరుమావారు చిత్తమున నేర మెంచకురా
చీకటి వేళగాదు రా - అత్తగారింటలేకున్నపుడైన రా నైతి విరాసామి ॥తత్తర॥

2. మక్కువ చెక్కిలి నొక్క రాకురసామి - నొక్కులెక్కడదాతురా
అక్కడ నున్నది యదిగో యాడబిడ్డ - యక్కథ లెరిగిన నెగి
రిపై బడు సామి - నిక్కముగనీ కెదక్కితిరా - నేటి మాపటికిరా
పోరా - పక్కని పంచాది గది వెలపల తలుపు మూయకుంచెదరా- ॥తత్తర॥

3. కౌగిటికిది వేళగాదురా - నీకింత కక్కూర్తి పనియేమిరా -
బాగు బాగు రవిక బట్టి నీ గోళ్ళతో - లాగినపికిలెనే
లాగు బొంకుదురా కాగలదు రా- నీకు కొరిన కార్యమమదియొక
జానములోపల - రాగదర మాపటికి మా లోగిటికి పడమటకిటికి దారిని ॥తత్తర॥

4. వల్లగాదుర తోట్ల పల్లూరి వేణుగోపాల - తగదుతగదురా -
చల్లని పన్నీరు చల్లియత్తరు దేహవల్లి బూసెదమూ -
యవశమావాసనలు -సల్లలిత దాసు రామునికృతి -నుల్లసల్లితివి
రామదిమనమల్ల గుంత - లెవ్వరు జూచిన నల్లరి కిమూలమగు సామి ॥తత్తరబడనేల॥

**"హిందూస్తాని కాఫీ రాగం - మద్యాదితాళము**

నీతోటి మాటలు నాకేల రా స్వామి - నాతోటి మాటలు
నీకేలరా - నేతాళదానితో ఖాతాలు నీకేల ప్రీతిగల నాతియనిపోతివిరాతిరి ॥ నీతో॥

పరువట రానాతో పనులే రాసామీ వరువటరా–
నాతో పనులేమిరా – విరిజాజి బంతులు – విసరకు
రాసామి సరసము విరసమౌ చాలుర చాలుర ॥నీతోటి॥
వొయ్యారమిది యేమి – యూరుకో రాసామి వొయ్యారమిదియే
మి యూరుకోరు – ఉయోయల మందచము నూచకు రాయదికయ్య
లగయ్యాళి – అయ్యయ్యో అయ్యయ్యో ॥నీతోటి॥
వేసమావల్లురివేణుగాపాలసామి – వేసమావలూరి
వేణుగోపాల – దాసు శ్రీరాముని భాసుర వార్యము
చేసే రావెయి వేలు సబానుసబాసు ॥నీతోటి మాటలు॥

**హిందూస్తాని భైరవి ఆదితాళము**

రామ నీకు నా మీద – రాదటరాదయా – రామనీకు నా
మీద రాదట రాదయా " ఉ॥ వేమారు నేనిన్ను
వేడిన లేదయా॥
రా కరిరాజు నీకేమి కానుకలిచ్చెరా – వరవిభీషణుదేవరు
సనుమెచ్చె రా॥ రామ, ॥ ద్రౌపది దానెంతధర్మముజేసెరా.
భూ పప్రహ్లముడెంత – పుణ్యము జేసెరా॥ రామ॥
వే సారిని న్నే కోరివిన్న వించేనురా – దాసు శ్రీరామ కవి[1]
ధన్యుని జేయ రా॥ రామ॥

**శృంగారం**

పల్లవి : మామిడి మామిడి కన్య మామిడి రాణీ... ఓహో ఓహో
రాజులు రమ్మన్నారు రాయి మామిడి – దేవ కుమారా ! రాణి (2)
రాజులు రమ్మన్నారు రాయిమామిడి – రాణీ – ఓహో ఓహో (2)
॥మామిడి మామిడి॥

రాజులన్నమాట రాత్రి విన్నారు – దేవ కుమారా – రాణీ (2)
రాజులన్నమాట రాత్రి విన్నారు – దేవ కుమారా – రాణీ (2)
॥మామిడి మామిడి॥

నాకాయ కత్తిపీట ఆవకాయ ఊట..... ఓహో ఓహో (2)
నాకాయ కత్తిపీట ఆవకాయ ఊట..... ఓహో ఓహో (2)
॥మామిడి మామిడి॥

---

*1. ముఖాముఖి సంభాషణ : మంగం సత్యనారాయణ 61 సం॥లు 25.09.2010 నగరం తూ.గో. జిల్లా*

నా గుమ్మం కోటిపల్లి కోట బుర్జుల – దేవ కుమారా – రాణీ ఓహో ఓహో (2)

నాట కోట మొగలమూరు గుంఁద్రు స్థంబాలు – దేవ కుమారా – రాణీ ఓహో ఓహో (2)[2]

చక్కని బాణీలో ఉన్న ఈ పాటలో రహస్య సందేశం ఉంది. యౌవనవతి (కన్య) రాజుకు రాయభారాన్ని మామిడి కాయకు అపాదించి జానపదులు పాడుకునే గేయం ప్రియునికి చేరేలా

**నలుగు పెళ్ళి పాట :**

పల్లవి : పచ్చ పచ్చాన్ని పందేళ్ళలోన కలదన్న ఒక మాను కల్పవృక్షం
పచ్చ పచ్చాన్ని పందేళ్ళలోన కలదన్న ఒక మాను కల్పవృక్షం (2)
కలదన ఒక మాను కల్పవృక్షము – మొదలు ముత్యాలు కల్గు రత్నాలు
॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

కాయించు రఘురామ కనక శ్రీ మేడ
కాయించు రఘురామ కనక శ్రీమేడ
॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

కనక శ్రీమేడలో కన్యలేడుగురు 2
॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

పొన్నూరు బాగున్న పోగలోటనా
నలకంతా యేరేరు పసుపు నాటేరూ 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

ఎత్తెను యాతం తోడేరు నీరూ
నలకంతా యేరేరు పసుపు నాటేరూ 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

నలకంతా యేరేరు పసుపు నాటేరూ
ఊరింది ఆ పసుపు ఊడళ్ళలోతు 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

పాకింది ఆ పసుపు పన్నీరు దాకా
ఊరుర పిల్లాలన్ని ఊర పిల్చేరు 2

ఏడేడేడు గునాపాలు పైడిపారాళ్ళు
తవ్విన ఆ పసుపు తట్టల్లో పోసే 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

---

*2. పాట సేకరణ : మంగం సీతారత్నం 50, మంగం భాగ్యవతి 51, మంగం సత్యనారాయణ 45, దొండపాటి పార్వతి 65, మంగం జనార్ధనమ్మ 70, మంగం నూర్జహాన్. నగరం తూ.గో. జిల్లా.*

కాలువాల్లో నీళ్ళేటి కడిన పసుపు
చెఱువుల్లో నీళ్ళేటి చేసిన పసుపు 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥
నూతుల్లో నీళ్ళేటి నుసిమిన్న పసుపు
వక్కలంక బన్నాళ్ళో ఉడికిన పసుపు 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

పెరట్లో ఆ పసుపు బయట పోసేను
ఏడు రోజుల ఆ పసుపు ఎండ నిచ్చెరు 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

మూడు రోజుల పసుపు ముక్క నిచ్చెరు
ఎరు విచ్చుకుంది ఏ తోముడా పసుపు 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

చేతపుచ్చుకుంది తోముడా పసుపు
ముత్యాల సెంగెళ్ళె మూట గట్టింది 2 ॥ పచ్చపచ్చన్ని పందేళ్ళ॥

పూలెల్ల సెంగెళ్ళు చీరద్దరించె
నిలువెల్లా పత్రాలు చేత పట్టింది 2 ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥

చుక్కల్లె కూర్చిని లక్కెలే నూరి
ఏమేమీ కలుపలో ఆ పసుపులోన 2 ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥

కాకినాడ కస్తూరి ఆ పసుపులోన
గుంటూరు కుంకంబు ఆ పసుపులోన 2 ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥
ఏలూరు ఎర్రంగు ఆ పసుపులోన 2 ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥
మీా అత్త మీ మామ తెచ్చిన పసుపు
నలుగాడు పెళ్ళికొడకా నలుగాడవయ్యా 2 ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥
మీా ఊరునుండి మా ఊరుకొచ్చె
నలుగాడు పెళ్ళికొడకా నలుగాడవయ్యా 2 । పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥
మీా ఊరునుండి మా ఊరుకొచ్చె
నలుగాడవే పెళ్ళి కూతురా
నలుగాడే వే పెళ్ళికూతురా[3] ॥ పచ్చపచ్చాన్ని పందేళ్ళ॥

---

*3 పాట సేకరణ : మంగం సీతారత్నం50; మంగం భాగ్యవతి 51; మంగం నూర్జహాన్ మంగం జనార్ధనమ్మ 70; దొండపాటి పార్వతి 65; నగరం తూ.గో. జిల్లా*

# క్రీస్తు మంగళ హారతులు

క్రీస్తునకు మంగళార్చన

రా–బిలహరి (చాయ : గీతములు పాడరే) తా–త్రిపుట

మంగళముఁ బాడరె– క్రీస్తునకు జయ–మంగళముఁ బాడరె – యో ప్రియులారా– మంగళముఁ బాడరె=మంగళముఁ బాడి దు–స్సంగతిని వీడి ప్రభు– సంగులను గూడి మదిఁబొంగుచుఁ జెలంగుచును ॥మంగళము॥

1. రాజులకు రాదజి – దూతల చేత – పూజఁగొనువాఁడని – తేజమున సూర్యునికి – దీప్తి నిదు సద్గుణ వి– రాజితుని సాధుజన – రక్షకుని పక్షముగ ॥మంగళము॥
2. కరుణగల వాఁడని – పాపులఁబ్రోచు – బిరుదుఁగొని నాఁడని = మరణమును దాని బరి–మార్చు ఘన శక్తి గల – పరమ గురుండితడె మన– పాలి వాఁడని శుభ ॥ మంగళము॥
3. సంగీతము పాడుచు – సువార్త ప్ర–సంగములఁ గూడుచు=నింగికిని భూమికిని నిత్యముగ నేలఃదగు – శృంగారపు రాజునకు – క్షేమ మగు ఆమే నని ॥మంగళము॥

క్రీస్తునకు మంగళార్చన

రా–తోడి తా– ఆది

మంగళమే యేసునకు – మనుజావతారునకు = శృంగార ప్రభువునకు – క్షేమాధిపతికి ॥ మంగళమే ॥

1. పరమ పవిత్రునకు – వరదివ్య తేజునకు = నిరుపమానందునకు – నిపుణ వేద్యునకు ॥మంగళము॥
2. దురిత సంహారునకు – వర సుగుణోదారునకు = కరుణా సంపన్ననకు జ్ఞానదీప్తునకు ॥మంగళము॥
3. సత్య ప్రవర్తునకు – సద్ధర్మశీలునకు = నిత్య స్వయంజీవునకు నిర్మభౌమునకు ॥మంగళము॥
4. యుక్తస్తోత్రార్హునకు భక్త రక్షామణికి = సత్యపరంజ్యోతియగు –సార్వభౌమునకు ॥మంగళము॥
5. నరఘోర కలుషముల – నురుమారంగ నిల = కరుదెంచిన మాపాలి – వర రక్షకునకు ॥మంగళము॥
6. పరమపురి వాసునకు – నరదైవ రూపునకు = పరమేశ్వర తనయునకుఁ బ్రణుతింతుము నిన్ను ॥మంగళము॥

---

* *దళితులు వివాహాది శుభకార్యములకు మంగళహారతి గీతాలు పాడే సాంప్రదాయం ఉంది. అయితే దళిత క్రైస్తవ కుటుంబాల శుభకార్యములకు కూడా క్రైస్తవ మంగళ హారతులు పాడి దాసరి స్త్రీలు కానుకలు స్వీకరిస్తారు.*

క్రీస్తు యేసుకు మంగళహారతి

రా–ఆనందభైరవి (చాయ: తెలుగు తల్లికి వందనం) తా–ఆట

క్రీస్తు యేసుకు మంగళం మా– కీర్తి రాజుకు మంగళం = క్రీస్తు యేసే దైవమంచును – కూడి పాడుదు మంగళం ॥క్రీస్తు॥

1. ప్రవచనంబులు బల్కినట్టి – ప్రాణనాధుడవీవె నీదు = స్తవము జేయుచు
   మెలగు మనుజుల – సత్ప్రభువు కిదె మంగళం ॥క్రీస్తు॥
2. జగము నేలెడు జీవనాధుడ – జపములందెడు గృపకటాక్ష = ఆగణి
   తంబగు ప్రేమ జూపిన – అమర తేజుడు మంగళం ॥క్రీస్తు॥
3. ఖలుల బ్రోచెడు కనికరాత్మ – కేంద్ర స్థానము నీ పదాబ్జము =
   కలుషమును కడమార్చినట్టి – సిలువ నాధుడ మంగళం ॥క్రీస్తు॥
4. మనము గోరెడు మా హృదీశుడ – మార్గదర్శుడు వీవెగాన = అనయము
   నినుగొల్చు జనముల – ఆది దేవుడ మంగళం ॥క్రీస్తు॥
5. జనక సుత శుద్ధాత్మ దేవుడ – గనని వినని ప్రేమ పూర్ణుడ = తనివితీరగ
   పాడుదము యీ – ధాత్రి నీకగు మంగళం ॥క్రీస్తు॥

## హిందువుల మంగళహారతులు

### ముదుంబై కృష్ణమాచార్యుల వారి మంగళ హారతి

1. మంగళము శ్రీరంగ మహితునకు విమలాంత
   రంగునకు విమల సారంగునకును
   సంగీత లొలునకు శృంగార మూర్తికిని
   అంగనా రంజితా పాంగునకునూ
   ॥జయ॥నిత్య॥ మంగళం॥
2. సరసతిరువాయిముడి సాయించియాత్మలకు
   భరమెల్ల తొలగించు పావనులకు
   గురువులకు గురువులై పరమొసగునమ్మయ
   శ్వరుల కాశ్రిత దోష హరులకిపుడు
   ॥జయ॥నిత్య॥ మంగళం॥
3. గుణదోషముల బాపు కొనపుణ్యపాపములు
   నణగ జేసియు నిష్ఫలన్నియొసగి
   ఫణివంశమున వెలయు పరమపావనలకును
   మనవాళమునులకును గుణగణులకు [4]
   ॥జయ॥నిత్య॥ మంగళం॥

*4 దళిత క్రైస్తవ వివాహాలకు దాసరి స్త్రీలు క్రైస్తవ మంగళహారతి పాటలు పాడతారు. దాసర స్త్రీలు భానుమతి 58 సం॥లు, అనసూయ 70 సం॥లు పాడగా సేకరించాను. (ఆంధ్ర క్రైస్తవ గీతాలు గ్రంథం పుట : కూడా ఈ గీతాలు కలవు*

4. శ్రీమతవిహారులకు శిష్టవందారులకు
తామరసనయనునకు దారులకును
శ్రీమత విహారులకు శ్రితమేరుధీరులకు
కామించు శ్రీభాష్యకారులకునూ

॥జయ॥నిత్య॥ మంగళం॥

5. శ్రీజగన్నాథ గురుశ్రితులకును నతులకును
పూజితుల కాశ్రిత విరాజితులకు
మోజుగలవారలకు మోక్షమార్గము జూపు
తేజుల శ్రీకృష్ణదేశికులకు

॥జయ॥నిత్య॥ మంగళం॥

## శ్రీరంగ నాంచార్ మంగళ హారతి

1. శ్రీరంగ రమణికిని శ్రితకల్పవల్లికిని
చిత్తజుని తల్లికిని శ్రీసతికిని
నారీ శిరోమణికి నమపద్మపాణికిని
మమ్మేలు శ్రీరంగ నాంచారకు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

2. అలినీలవేణికిని హరికీరవాణికిని
అలరు పూబోణికిని హరిరాణికి
కలికి చారిత్రికిని కాషాయపుత్రికిని
నలువ జననికి రంగనాంచారకు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

3. ఘుగఘుగని నెగయు కర్పూరంబు పరిమళము
ముదమునను జవ్వాది మేలునది
అగణితంబైనట్టి హారములు ధరియించి
నగుచున్న శ్రీరంగనాంచారకూ

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

4. కోటలేడును చుట్టు కోవెలలు నూటారు
నాటకుని కావేరి నడుమయున్న
నాటకుడు శ్రీరంగనాథు వక్షమునందు
నటయించు శ్రీరంగ నాంచారకూ

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

5. అమరకా ద్వారకా పురవాసుడైనట్టి
కరిరాజు వరదునకు కమలాక్షికి
విరివిగా ఉప్పులూరు పురమందు వెలసినా
సరవిగా కేశవా స్వామికిపుడు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

**శ్రీ ఆండాళ్ళమ్మకు మంగళహారతి**

1. అంగాజా జనకా శ్రీరంగా నిలయానీకు ॥మంగళం శుభమంగళం॥
అంగుగా పొంగుచూ చెంగటనున్నట్టి
రంగా నాయకిదె మంగళం శుభమంగళం

2. భవాజ కార నీ భక్తులకును నీకు ॥మంగళం శుభమంగళం॥
శ్రీవిల్లి పుత్తూరు స్థిరముగా నెలకొన్న
శ్రీచూడి కుదుతాను మంగళం శుభమంగళం

3. కిరీట కుండల కేయూర మణులకకు ॥మంగళం శుభమంగళం॥
మార్గళిలో వర తిరుప్పావు బాడినా
మాధవురాణికి మంగళం శుభమంగళం

4. శంక లేక నీదు శంఖుచక్రములకు ॥మంగళం శుభమంగళం॥
పొంకముగా తులసి వనమున బుట్టిన
బంగారు బొమ్మకు మంగళం శుభమంగళం

5. పంచాయుధములకు ప్రసన్న కోటికి ॥మంగళం శుభమంగళం॥
సంశయములదీర్చి పంచామృతముగ్రోలి
పంచిన తాయికి మంగళం శుభమంగళం

6. నారాయణాచార్య నామమంత్రమునకు ॥మంగళం శుభమంగళం॥
దారిజూపి మమ్ము దయతోడ బ్రోచిన
తల్లియాండాళ్ళకు మంగళం శుభమంగళం

7. పురుషోత్తమాచార్య తిరువడిఘళుకిదే ॥మంగళం శుభమంగళం॥
పెరియాట్టికిని పెరియ పెరుమాళ్ళకునుఘన
గురుపరం పరకును మంగళం శుభమంగళం

8. ముడిచిన విరులతో ముదమందు స్వామికి ॥మంగళం శుభమంగళం॥
ముడిచి విరుల హరికి ముదముతో పంపిన ముద్దుల రాణికి
మంగళం శుభమంగళం.

## శ్రీ భాష్యరా మంగళహారతి

1. మంగళము సతతమును మా భాష్యకారుగురు
పుంగవున కార్య జనపూచితునకు
మంగళము నిరత శ్రీమజ్జీయ్యరాళ్వార్ల
రంగఘంబోజ యుగ భృంగ పతికి

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

2. కారుణ్య చిత్తునకు కల్మష విదూరనకు
సూరిసంస్తువనైక సుచ్చరితునకు
సారతర శాస్త్రార్థ సంచారునకు భాష్య
కారాభిధాన మద్గురు వరునకు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

3. పావన శఠారి హృత్ప్రోథ హృత్తామల
ద్రావిడన్మాయ తత్వజ్ఞునకును
కోవిదాగ్రణికి సద్గుణ నిధికి మాపాలి
దేవునకు భాష్యగరు దేశికునకు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

## శ్రీరంగనాయకి మంగళ హారతి

1. మంగళము హరి ముద్దుగుమ్మకును
బంగారు బొమ్మకా కొమ్మ సుగుణమ్ములకును
ఇమ్ముగా సకలలోకములె లేడి త్రిభా
వమ్ముగల చూడికుడ తమ్మకిపుడు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

2. ఇమ్ముగల్గిన నూపురమ్ములకు మట్టెలర
వమ్ములకు ఘన పావడమ్ములకును
కమ్మలకు కరకంణమ్ములకు చంద్రహా
రమ్ములకు రవికుల పదమ్ములకును

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

3. త్రోవగానని యట్టి ద్రోహులను చేపట్టి
ఏవిధంబుననైన విధము తెలిపి
శ్రీవల్లభునకు శేష భూతునిజేసి
బ్రోచుచున్నట్టి పూబోడికిపుడు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

4. పరమపావనుడైన అరవిందలోచనుని
యురమందు వసియించి తరలాక్షికి
కరుణతో దాసులను గాచు యతి రాజసో
దరియైన యాజగద్వదితకిపుడు

॥జయ మంగళం నిత్యశుభ మంగళం॥

**దశావతారములు మంగళహారతి**

నీకిదే జయమంగళం మహానుభావా నీకిదే జయమంగళం

1. దొంగయగు సోమకుని ద్రుంచి యనంగ భ్రాతకు
శృతుల నభ్రతురంగ ముఖులు చెలంగిపొగడి యొసంగిన మత్స్యావతారా ॥నీకిదే॥

2. సురలు దానవులేకమై సాగరముదురు
వుగమూపుపై మందరము భరమని
కొండమోసిన కరుణగల కూర్మావతరా ॥నీకిదే॥

3. దిట్టయగు కనకాక్షుడీక్షితి చుట్టిచాపను
బోలె చంకను బెట్టుకుని చనుచుండ
వానిని పట్టి గూల్చిన వరాహరూపా ॥నీకిదే॥

4. స్తంభమందుదయించి సుతసంరం
భమున భాదించి ధాత్రిని
కుంభినింబడ గూల్చి మించిన
ఘోరతర నరసింహరూప ॥నీకిదే॥

5. వడుగువై బలికడకు జనిమూ
డడుగులడిగి సభాస్థలిన్
పుడమి రెండడుగులను గొలచి
భూరితర వామనరూప ॥నీకిదే॥

6. గంద్రగొడ్డలి బూని రాజుల
తీంద్రముగ వదియించి తాత
తంద్రులకు దత్తత్తమిచ్చిన భూరి
తరపరశురామా ॥నీకిదే॥

7. శుంతయగు దశకంతకంతో
ట్లంతముగ బాధించి ధాత్రి
నకుంఠితంబుగ నేలిన వై
కుంఠధామ అయోధ్య రామా ॥నీకిదే॥

8. చలముతోడుత హస్తినాపురి

జలములో గలుపుదునటంచుచు
సులువుమీరగ పెళ్ళగించియు
హలముతో నెత్తిన రామా ॥నీకిదే॥

9. కలిగియుగాంతము నందు యమనుల
బలములన్నియు పట్టిజేకొని
తలలు ద్రుంచి విశుద్ధమత సంస్థాపకుడు
వౌకలికి రూ ॥నీకిదే॥

10. సంతసంబున భక్తులను సుస్వాంత
ముగ సంరక్షజేయుచూ వింతయగు
కృపనేలినట్టి వైకుంఠధామా ॥నీకిదే॥

**శ్రీరాములుకు మంగళహారతి**

1. మంగళం మంగళం శ్రీరామునకు మంగళం మంగళం
మంగళం భక్తమాన్య పోషణునకు
మంగళం భక్త పుంగవునకు
మంగళము శశ్యమహిత ప్రకాశునకు
మంగళము జయమహిదీయపతికి మం ॥మంగళము॥

2. గాంధి నందనుని బోధచెఘనమాలి
ఖేదముల ద్రుంచి వేదూరముగ
గాది సత్పుత్రుని బాధలన్నియు
సాధుజనార్చితుడై జయమందు
శ్రీరామునకు మంగళం, మంగళం శ్రీరామం మం ॥మంగళము॥

3. హరివిల్లు విరచి సుస్థిరముగ సీతను
గరిమెతో పెండ్లాడి ఘనతజెంది
పరశురాముని భంగపరచి శ్రీసాకేత
పురిజేరినుతికెక్కు పురుషక్షత్తమునకు
మంగళం మంగళం శ్రీరామునకు మం ॥మంగళము॥

4. దిట్టముగను వార్ధిగంటిలంక జొచ్చి
నెట్టైన యుసురుల గొట్టివేసి
అట్టి విభీషనుని గట్టిగ చేపట్టి
నట్ట కౌసల్యా పట్టికినిపుడు
మంగళం మంగళం శ్రీరామునకు మం ॥మంగళము॥

5. జనుల మాటలను వినసహింపకతాను
వితిను కాననమునకు బంపి

అనవయము మరికొన్ని దినములకు జానకిని
తనయులచే కొన్నదను జాతకునకు
మంగళం మంగళం శ్రీరామునకు మం ॥మంగళము॥

వేణుగోపాలస్వామికి మంగళహారతి

1. మంగళము నీళా భుజంగాయ వరవల్ల
అంగనాసురత ప్రసంగాయతే
మంగళము భావతు సర్వాంగీన సౌందర్య
సంగాయ సతతనిస్సంగాయతే
॥మంగళంతే శుభం మంగళంతే॥

2. జారాయ నవనీత చోరాయ భక్తాను
కారాయ సులభావ తారాయతే
ధీరాయ బుధ జనోద్ధారాయ కైతవే
కిశోరాయ మోహనకారాయతే
॥మంగళంతే శుభం మంగళంతే॥

3. గోపాల కులరత్న దీపాయదీపిత
కలాపాయ మృదుకలాపాయతే
పావనోదనయాసార సచ్చిత్స్వరూపాయ
వీరప్రతాపాయతే
॥మంగళంతే శుభం మంగళంతే॥

4. నీలాల కాజాల ఫాలాయ పాలిత కుచేలాయ
తపనీయ చేలాయతే
బాలాయ సుగుణాల వాలాయ సుమనో
విశాలాయా రాజగోపాలామతే
॥మంగళంతే శుభం మంగళంతే॥

5. చేలాయ కాంచన సుచేలాయ భక్తజనలోలాయ
మునిగన జాలాయతే
బాలాయ రాజిత విశాలయ వక్షస్తలాలయ వేణుగోపాయతే
॥మంగళంతే శుభం మంగళంతే॥

**శ్రీరంగమన్నార్ మంగళహారతి**

1. మంగళము శ్రీరంగమన్నారు రాణికిని
మంగళము చూడికూడి తాంగునకును
మంగళము కోరిక లొసంగు మా తల్లికిని మంగళము నవమోహనాంగికిపుడు
జయమంగళం నిత్య శుభమంగళం

2. నీవిల్లిపురని తులసీ వనంబున, సుప్రభావమున జనియించి
పరమకృపను
జీవకోట్లను రక్షింపుచుండెడి పరమ పావనబగుకిదేః
భామకిపుడు జయమంగళం నిత్య శుభమంగళం
3. భావజుని గన్నట్టి పరమకళ్యాణికిని లావణ్యమైన పల్లవ పాణికిని
దివిమీరను తిరుప్పావు రచియించు హరిదేవి గొనియాడు
శ్రీదేవికిపుడు జయమంగళం నిత్య శుభమంగళం
4. త్రోవ గానని యట్టి ద్రోహులను చేపట్టి ఏవిధంబునైన హితవు దెలిపి
శ్రీ వల్లభునకు దగశేషభూతుని జేసి బ్రోవుచున్నట్టి
పూవుబోణికిపుడు జయమంగళం నిత్య శుభమంగళం
5. చెలువందనా విష్ణు చిత్తునకు పుత్రియై యలరారుచున్న హరికులవేణికి
తలచినంతనే మోక్షఫలమొసగి మది మదంబలరుగా జేయు
కోకిల వాణికి జయమంగళం నిత్య శుభమంగళం
6. పలుకు పలుకుకును తేనెలొలుకు చుండెడి
ముద్దు కలికిని కబురంపు
మొలికకిపుడు సలిలతంబుగా తమ్ముగొలుచు
వారలకెల్ల కలిమి బలిమైన
చక్కని లేమకు జయమంగళం నిత్య శుభమంగళం
7. కడుప్రేమతో చూడ తిరువడి గళేగతియనుచునుడివనంతనే అభయ
విడువ –మగువ కడలేని సౌఖ్యంబులు గలిగించు భువనాద్రి
కలుగుజేసెడి రాకాంతకిపుడు జయమంగళం నిత్య
శుభమంగళం
8. అమ్మకును హరిముద్దు గుమ్మకును బంగారుబొమ్మకా కొమ్మ సుగుణమ్ములకు
యిమ్ముగా సకలలోకంబు లేలెడు త్రిభువమ్ముగల
చూడికుడుతమ్మికిపుడు
జయమంగళం నిత్య శుభమంగళం
9. తమ్ములకు గెరెడు పదమ్ములకు చారు హస్తమ్ములకు
వక్షస్థలమ్ములకును నెమ్మొముగల నాశికమ్ములకు బొమలయందమ్ములకు
ఘనశిరోజములకును
జయమంగళం నిత్య శుభమంగళం
10. ఇమ్ము గల్గిన నూపురమ్ములకు, మట్టెలరవమ్ములకు ఘనపావడంబులకును
కమ్మలకు కరకంకణమ్ములకు, చంద్రహారంబులకు రవికుల పదమ్ము
లకునూ జయమంగళం నిత్య శుభమంగళం

11. పరమపావనుడైన అరవిందలోచనుని యురమందు వశియించు
తరలాక్షికి – కరుణతో దాసులను గాను యతిరాజు సోదరి
యైన యాజగద్వరితకిపుడు
జయమంగళం నిత్య శుభమంగళం.

ఉప్పులూరి చెన్నకేశవ స్వామి దేవాలయంలో మంగళ హారతులతో స్వామి సేవ ఉంటుంది. మాలదాసరులు మంగళహారతులు స్త్రీలు / పురుషులు కూడా స్వయంగా పాడతారు. శ్రీ చెన్న కేశవవస్వామి దేవాలయం ఉప్పులూరు ప॥గో॥జిల్లా వంశ వృక్షం గ్రంథం (వీధి కేశవదాసు రచయిత) నుండి మరియు ఉప్పులూరు దాసరి స్త్రీలు వద్ద నుండి సేకరించిన మంగళ హారతులు.

# మాలదాసరి - గోసంగి - కులచారిత్రక వాస్తవాలు

11వ శతాబ్దంలోనే గోసంగి అనే పదం లోక వ్యవహారంలోకి వచ్చింది. శ్రీనాధుని పల్నాటి వీర చరిత్రలో కన్పిస్తుంది. అంతకు పూర్వం నుండే గోసంగి అనే పదం వాడుకలో ఉంది.

గోహింసక : గోసంగులు అంటే గోహింసకులు గోసంగుల ఆనాడు అంటరాని కులాలకు ఈ పదం లోకవ్యవహారంలో ఉంది. పంచములు అంటే మొత్తం పంచమజాతి (అంటరాని వారికి) వర్తించినట్లే ఇదే విధంగా 11వ శతాబ్దంలో గోసంగి అనే పదం లోకవ్యవహారంలోకి వచ్చింది.

పంచములకు గోసంగులని పేరు అని 1911 లో వచ్చిన పల్నాటి వీరచరిత్ర పీఠికలో పండిత ఉమాకాన్త విద్యాశేఖరులు పేర్కొన్నారు. దీనిని బట్టి గోసంగులు అంటే మొత్తం అంటరాని వారికి వర్తిస్తుంది. జి.వో నెంబరు 8338/28/2 ప్రకారం 61 షెడ్యూల్డు కులాల్లో ఒక కులంగా 25, గోసంగి 54 పంచమకులాలుగా స్థిరపడ్డాయి. ఆనాటి విస్తృతార్ధంలో ఉన్న ఈ రెండు కులాలు పరిమితార్ధంలో నేడు స్థిరపడ్డాయి.

శ్రీ కృష్ణ దేవరాయల విరచిత ఆముక్తమాల్యద 15వ శతాబ్దంలో వచ్చింది. పల్నాటి వీరచరిత్ర 11వ శతాబ్దంలో వచ్చింది. రెండిటి కావ్యాల మధ్య మూడు శతాబ్దాలు కాల వ్యవధి ఉంది.

క్రీ.శ. 1173 సంవత్సరంలో జరిగిన పల్నాటి యుద్ధ ఆనావాళ్ళ కార్యంపూడి వీరుల గుడి “గోసంగి మాలకన్నమదాసు” వీరభైరఖండం ఇందుకు సజీవ సాక్ష్యం.

పల్నాటి వీరచరిత్ర కావ్యంలో ఈ విధంగా ఉంది.

గోసంగి కన్నమ గొలిచి యే లేర
ఆందోళికారూఢూడైమోదమంది [1]
బ్రహ్మనాయుడు మేలుకొనుచు
తిరుమంత్ర పఠనంతో తిరుమణిహత్తి [2]
పుట్టెను బ్రహ్మన భూలోకమందు
అతని దాసుడనౌదును నేను
మాలలకును బుట్టి మాలనైపోక
విష్ణు పాదము బట్టి విశ్వంబులోన
పెంపొందు శ్రీ తులసి పెదమాల
వరమున కన్నటి వరపుణ్యసుతడన్
కన్నమ నా పేరు కమలాక్షి వినవె [3]

---

*1 పుట : 108. ద్విపద :1050*

*2 పుట : 109, ద్విపద : 1180*

*3 పుట : 258 / ద్విపద : 390*

బ్రహ్మనాయుడు వీరవైష్ణవం అవలభించడంతో సర్వసైన్యధ్యక్షుడు గోసంగి మాల కన్నమనీడు వైష్ణమతం స్వీకరించి కన్నమదాసు అయ్యాడు. కన్నమనీడు దక్షిన దేశమందు బ్రహ్మణేతురులైన కొదరు ఆళ్వారువలె ఇతడు పూజనీయుడైనాడని పండిత ఉమాకాన్త విద్యాశేఖరులు పల్నాటి వీరచరిత్రలో పేర్కొన్నారు.[4]

కోస్తా, సీమాంధ్ర ప్రాంతంలో వేలాది మంది మాలల కుటుంబాల్లో గోసంగి ఇంటి పేర్లుతో పాటు వీళ్ళంతా గోసంగులుగానే ఉన్నారు. బ్రహ్మనాయుడు కాలంలో గోసంగి మాలలంతా వైష్ణవాన్ని స్వీకరించినట్లు పల్నాటి వీరచరిత్ర ద్వారా తెలుస్తుంది. (పుట సంఖ్య : 44) వీళ్ళంతా గోసంగులగానే ఉన్నారు. రేచర్ల మాలకన్నమదాసు గోత్రాన్నే కల్గి ఉన్నారు. నా క్షేత్ర పర్యట ద్వారా కుల విషయాలు తెలుసుకున్నాను) థర్‌స్టన్ రాసిన 1909). ఏడవభాగం మాలదాసర్లు వైష్ణవ సంప్రదాయాన్ని ఆచారవ్యవహారాలను పేర్కొన్నారు. మాలకన్నమనీడు వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించినట్లు పల్నాటి వీరచరిత్ర, పల్నాటి వీరోత్సవాలే ఇందుకు ఆకారాలు. మాలకన్నమనీడు మాలలంతా కుల దేవునిగా ఆదర్శమూర్తిగా మాలలు నేటికి కొలుస్తారు. కార్యంపూడిలో మాలలు జరుపుకునే వీరోత్సవాలే ఇందుకు సాక్ష్యం. (ఆంధ్రజ్యోతి ఆదివారం కవర్ స్టోరీ :21-12-2008). పదహారవ శతాబ్దిలోనే ఓరుగల్లులో పల్నాటి వీరోత్సవాలు జరిగినట్లు వినుకొండ వల్లభరాయుడు క్రీఢాభిరామంలో పేర్కొన్నాడు. వీరగాథలను ఓరుగల్లు వీధుల్లో ఆలపించడాన్ని ఆయన పద్యాల రూపంలో చిత్రీకరించాడు. (పుట : 36) మాలల మరియు మాలదాసర్లు, వీర విద్యావంతులు, పంబలు వాటి అనుబంధశాఖలు వీరోత్సవాలు కారంపూడి ఉత్సవాలలో పాల్గొని వీరగాథలను గానం చేస్తూ యుద్ధ దృశ్యాలను అవగాహన చేస్తారు.

వీరుడు గోసంగి మాలకన్నమ దాసున్ని స్మరిస్తూ మాల వీర విద్యావంతులు, మాల పంబలు, మాలదాసర్లు, వీరగాథలను ఆలపించడం నేడు ప్రత్యక్షంగా చూస్తాం. లక్షలాది మంది మాలలు కార్తీక పౌర్ణమికి ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

సాహిత్యంలో ఏ రచయితకైనా, విమర్శకుడైనా తన అభిప్రాయాలను వ్యక్తపరచడం సహజం. ఎండ్లూరి సుధాకర్ శ్రీకృష్ణదేవరాయల పంచశతి వార్షికోత్సవాల సందర్భంగా రాసిన గోసంగి దళిత ధీర్ఘ కవిత జూలై 5, 2010 న ఆంధ్రజ్యోతి దినపత్రికలో వెలువడింది. ఈ కవిత గోసంగి కావ్యంగా మే 25, 2011 పుస్తక రూపంలో వచ్చింది. ఈ కావ్యాన్ని పరిశీలిస్తే వివాద స్పదమైన అంశాలు ప్రతిఫలిస్తాయి. శ్రీకృష్ణ దేవరాయలను 'గోసంగి' కావ్యంలో నిందాస్తుతి పద్ధతిలో అధిక్షేపిస్తూ కావ్యసృష్టి చేశారు. తన కావ్యంలో రాయులు దళితులపై చూపిన ఆనాటి సాంఘిక వ్యవస్థను దుయ్యబట్టి దళిత సైద్ధాంతిక భావజాలంతో కవిత్వీకరించారు. అంతవరకు బాగానే ఉంది, కవిత్వం చివరలో నిమ్నటిప్పణి అంటూ శ్రీకృష్ణదేవరాయల తన ఆముక్తమాల్యదలో 'గోసంగి' కులాన్ని మొదట గుర్తించాడు. మహాత్మ అని సంభోధించాడు.

తమ విజయ యాత్రలో భాగంగా తెలంగాణలో విస్తృతంగా పర్యటించాడు. ఇక్కడే రాయలవారు 'గోసంగి'ని చూసి ఉంటాడు. లేదా ఆ కులం పేరు విని ఉంటాడు. మూలంలోలేని 'మాలదాసరి కథ' వేదం వెంకటరాయశాస్త్రి కల్పన. మూలంలో ఎక్కడ మాల శబ్దం లేదని సుధాకర్ అభిప్రాయం.

ఏమాత్రం కుల సాహిత్య పరిజ్ఞానం లేకుండా వేదం వెంకటరాయశాస్త్రి గోసంగి అస్థిత్వాన్ని మాలదాసరిగా మార్చేసి ఆ గోసంగి కులానికి అన్యాయం చేశాడనేది సుధాకర్ ప్రతిపాదన. ఈ కావ్యం రాయడం ప్రయోజనం

---

*4. పుట : 70*

కృష్ణదేవరాయ కాలం నాటి దళిత సాంఘీక వ్యవస్థ బహిర్గతం చేసినట్లు ఉన్నా ఈ కావ్యంలో గోసంగి పదప్రయోగాన్నే లక్ష్యంగా చేసుకున్నట్లు స్పష్టమవుతుంది.

కవిత్వంలో ధ్వని అలంకార ప్రయోగాలు చేసినప్పుడు పాఠకుడిని ఆనందసాగరంలోకి తీసుకుపోయాయి. కొన్ని సాంకేతిక పదాలను వేరొక విషయంలో ఉపయోగిస్తే కొన్ని పేచీలుకు అవకాశం లేకపోలేదు. అటువంటిదే ఈ గోసంగి ధీర్ఘకవిత. ఇటువంటి ప్రతిపాదనలు చేసే ముందు చారిత్రకాంశాలతో పాటు ఆ కులాల సంస్కృతీ సంప్రదాయాలను ఆ కులాల జాడలను తెలుసుకోవడం సబబుగా ఉంటుంది.

ఈ గోసంగి ధీర్ఘ కావ్యానికి ముందుమాట రాసిన డా. సీతారాంకుగానీ, "శతాబ్దాల దళిత గాయం" విమర్శనాత్మక వ్యాసం రాసిన పులికొండ సుబ్బాచారి గానీ, ఎక్కడ గోసంగి మాలకన్నమ దాసు ప్రస్తావన చేయకపోవడం చరిత్రను మరుగున పరిచినట్లే అయింది.

ఆచార్య ఎండ్లూరి సుధాకర్ పల్నాటి వీరచరిత్ర గోసంగి మాలకన్నమదాసు చరిత్రను దాటవేసి తన కవితా వస్తువులో బ్రహ్మనాయుడి ఛాయలు లేకుండా జాగ్రత్త పడ్డారు. వాస్తవానికి వైష్ణవ సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అది అన్ని ప్రాంతాల వారికి ఆపాదించటం చరిత్రను వక్రీకరించటం అవుతుంది. పంచమ దాసర్లు, దళిత దాసర్లు, గోసంగి దాసర్లు అంటే విస్తృతార్థంలో అర్థ బోధ కలుగుతుంది. గోసంగి వ్యాఖ్యానంలో ప్రత్యేకమైన కులాన్ని సూచించవలసి వచ్చినపుడు ఆ కులానికి సంబంధించిన ఆచార, సంప్రదాయాలు ఉన్నటువంటి కులాన్ని అన్వయించటం సహజం. ఇదే పండితులు చేసింది అక్కడ కూడాను. దళితుల్లో వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేది ప్రధానంగా మాలదాసర్లే అనేది జగమెరిగిన సత్యం.

సుధాకర్ గోసంగి ధీర్ఘకావ్యం బయటి ప్రపంచాన్ని తప్పు త్రోవ పట్టించేదిగా ఉంది. గోసంగి పురాణం పై పరిశోధన చేసిన డా.ఎమ్. రత్నం తెలంగాణా ప్రాంతపు గోసంగులకు వైష్ణవ సంప్రదాయంతో సంబంధం లేదని తెగేసి చెప్పారు. మహా ఆది జాంబపురాణాన్నే గోసంగి పురాణంగా పిలుస్తారు. దీంట్లో వృత్తాంతమంతా శైవ సంబంధమైనదిగా పేర్కొన్నారు. దీనిని బట్టి సింధు గోసంగులకు వైష్ణవ సంప్రదాయం లేదని స్పష్టమవుతుంది. శ్రీకృష్ణదేవరాయులు తెలంగాణ ప్రాంతంలో విస్తృతంగా పర్యాటన చేశాడు. గోసంగి చూశాడు. ఆ గోసంగిని ఉద్దేశించే ఆముక్తమాల్యద కావ్యం రాశాడు అనే ప్రతిపాదన పై అంశాలు పరిశీలిన ఎట్టి పరిస్థితులల్లో పొసగదు. కవి కృష్ణ దేవరాయలు ప్రధాన కుల వ్యవహార నామంతో కవి సంభోధించాడు. దాని అర్థ వివరణ చేసేటప్పుడు కథ సంబంధమైన వ్యక్తి; మత సంప్రదాయానికి సంబంధించిన కులం పేరు ప్రస్తావించవలసి వస్తుంది. విస్తృతార్థం వాడిన పద ప్రయోగాలు పరిమితార్థంలో వాడబడటం సాహితీవేత్తలకు తెలిసిన విషయమే. శ్రీకృష్ణదేవరాయలు ఆనాటి లోకవ్యవహారంలో ఉన్న పదాన్నే స్వీకరించాడు.

తెలంగాణలో పర్యటించి శ్రీ కృష్ణదేవరాయలు గోసంగిని చూచి కథ రాశాడు అనడం అవాస్తవం అలా అనుకుంటే శ్రీకృష్ణదేవరాయలు జైత్ర యాత్రల్లో బెల్లంకోండ, కేతవరం, కొండవీడు, పల్నాటి ప్రాంతంలో పర్యటించిన దాఖలాలున్నాయి. 1513 మే 2 తిరుపతి, కడప, అనంతపురం, కృష్ణా జిల్లా, శ్రీకాకులాంధ్ర దేవుని సింహాచలం, శ్రీశైలం మొదలైన దేవాలయాలు దర్శించి కానుకలు సమర్పించాడు.

పల్నాటి ప్రాంతంలో తిరిగినప్పుడు బ్రహ్మనాయుడి సర్వ సైన్యాధ్యక్షుడు గోసంగిమాల కన్నమదాసు పేరు వినలేదంటారా? ఆ ప్రాంతంలో వైష్ణవ మాలదాసర్లను చూడలేదంటారా?

బ్రహ్మనాయుని పాలన కాలంలో అత్యధికులు వైష్ణవులు, కన్నమదాసు సమూహం అంతా వైష్ణవులే. బ్రహ్మనాయుని కాలంలో మత సంస్కరణలో భాగంగా మాచర్ల, మార్కాపురం చెన్నకేశవ దేవాలయంలో అర్చకులుగా మాలదాసరులను నియమించినట్లు 'హరిజనార్చకులు చెన్నకేశవ దేవాలయాలు' గ్రంథం ద్వారా తెలుస్తోంది. ఆనాటికే మాల, మాలదాసర్లు వైష్ణవ సంప్రదాయకులుగా ఉన్నారనీ రచయిత గంధం నాగేశ్వరరావు ఈ గ్రంథంలో పేర్కొన్నారు. చెన్నకేశవ దేవాలయంలో అర్చకులుగా ఉన్న దళితులను కాలక్రమంగా వీరిని పారద్రోలి బ్రహ్మణులు ఆక్రమించినట్లు చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తుంది.

గోసంగి మాల కన్నమదాసు వారసులే ఉప్పుటూరు మాలదాసరులు. 1335 సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా ఉప్పులూరు వచ్చి స్థిరపడ్డారు. 700 సంవత్సరాలుగా ఇచ్చట చెన్నకేశవస్వామి దేవాలయ అర్చకులుగా కొనసాగుతున్నారు. ఈ దేవాలయంలో తమిళ ఆళ్వారు సంప్రదాయంలో పూజలు నిర్వహించి దివ్య ప్రబంధాలను పారాయణం చేస్తారు. ధనుర్మాసంలో హరిదాసులుగా మాలదాసర్లు తిరుగుతారు. వందలాది వైష్ణవ సంకీర్తనలు తత్త్వాలు పాడుకుంటూ వైష్ణవ ఆచారం ప్రకారం భిక్షాటనం చేస్తారు. తంబుర కథలు చెప్పటంలో నిష్ణాతులు తత్త్వాలు పాడుకుంటూ బైరాగులుగా తిరుగుతారు. రాయలసీమ, తెలంగాణ కోస్తా ప్రాంతాలలోనూ ప్రధానంగా దుర్కి, మహబూబ్ నగర్, ధర్మవరం, బేతపూడి, గుంటూరు, పొదిలి, మొదలైన చోట్లు దాసరి సంప్రదాయకులుగా ఉన్నారు. కర్నూలులో 15వ శతాబ్దంలో చింతల మునిస్వామిదాసు (యోగి) మాలదాసరి (ఆంధ్రయోగులు3) నావాబ్ 50 ఎకరాలు అరణం కానుకలు సమర్పించారు. నేటి ఆ దేవాలయంలో అన్ని ర్ణాలవారు స్వామిని పూజిస్తారు. కరీంనగర్ జిల్లా రుద్రాంగి గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో మాలదాసర్లే ప్రధాన అర్చకులుగా ఉన్నారు.

నేటి వేకువ జామున లేచి మంగళకౌశికి రాగంలో చెన్నకేశవుణ్ణి మేలుకొల్పుతారు. వీధి నారాయణ దాసు, వీధి కృష్ణమదాసు, వీధి చలపతి, పమ్మి రామదాసు, పమ్మి నారధమునిదాసు మొదలైనవారు శ్రీ మంగళకౌశికి రాగం ఆలపించటంలో సిద్ధహస్తులు.[5]

వైష్ణవ సంస్కృతీ సాహిత్యంలో పండితులుగా కీర్తి గడించిన కీ.శే. వీధి కృష్ణమూర్తి దాసుకు (1915-1999) 1996 లో రాష్ట్రపతి అవార్డును పొందారు. దాసోహం తిరు వెంగళదాసు ( 1910 -1989) వాస్తు జ్యోతిష్య పండితులు మాలదాసర్లు మౌఖిక లిఖిత వైష్ణవ సాహిత్యాన్ని బ్రతికించింది వాళ్ళే.

ఆది నుండి మంగళకౌశికి రాగం ఆలపించింది. మాలదాసర్లే ఈ రాగాన్నే ప్రభాత రాగం అంటారు. ఈ రాగానికి శాస్త్రీయ సంగీతంలో స్వరాలులేవు అన్నమాచార్య, ఆదిభట్లు నారాయణదాసు (హరికథలలో) ఉపయోగించినట్లు తెలుస్తుంది. గరుడకంబాన్ని పట్టుకునేది శంఖం పట్టేది మంగళకౌశికి రాగంతో విష్ణుతత్త్వాలు పాడుకునేది మాలదాసర్లు మాత్రమే ఈ సంప్రదాయం కన్పిస్తుంది. కర్ణాటకలో హోలిదాసరి, తమిళనాడులో నంబిదాసర్లకి సారుప్య సంప్రదాయం కనిపిస్తుంది. ఆంధ్ర దాసరి/దాసు తెలంగాణ, మిథలయ్యావార్ల, నిత్యవైష్ణవులు, శ్రీవైష్ణవులు, మాలదాసరులను పిలుస్తారు.

ధనుర్మాసంలో హరిదాసులుగా తిరిగేది వైష్ణవతత్త్వాలు ప్రచారం చేసేది మాలదాసరులే ఆంధ్రప్రదేశ్‌లో చెన్నకేశవ దేవాలయాలను రామాలయాలను స్వయంగా ఏర్పాటుచేసుకుని వారే అర్చకులుగా ఉన్నవారు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా ప్రతిగ్రామంలో కన్పిస్తారు.

---

*5 ఉప్పులూరు క్షేత్ర పర్యటన 25-05-2010*

మాలదాసర్లుకు వైష్ణవ మఠాలు ఉన్నాయి. మత సంస్కరణలో 11 శతాబ్దంలో రామానుజాచార్యుడు వివిధ కులాలకు వైష్ణవ మతం ఇచ్చినట్లు చారిత్రకాధారాలను బట్టి తెలుస్తుంది. ఆ ప్రభావంతో మాలదాసర్లు స్వయంగా పీఠాలు, మఠాలు కూడా ఏర్పరచుకున్నారు. దళితులు ఆనాటి మత సంస్కరణలో భాగంగా మతం మార్చుకున్నా వారి కులం మాత్రం మారలేదు. వైష్ణవ వాదంతో తెనగల్, వడగల్ శాఖలు విడిపోయాయి.

వరహపురాణం ఆధారంగా వచ్చిన 'ఆముక్తమాల్యద' వ్యాఖ్యానికి వేదం వెంకటరాయశాస్త్రి కృషి చాల ఉంది. పిఠాపురం రాజపోషకుల సహాయం పండితుల సకారాలు అందించారు. వేదం వారి వ్యాఖ్యానం కంటే ముందే 1914లో ఆముక్తమాల్యద ముద్రించబడింది. దీనికి మేడేపల్లి వేంకటరమణాచార్యులు (1862–1942) పరిశీలకులుగా ఉన్నారు. అప్పటికే మాలదాసరి కథ రాయబడి ఉంది. వేంకట రమణచార్యులు సంస్కృతాంధ్రఆంగ్ల భాసలలో పండితులు. విజయనగర సంస్కృత కళాశాల అధ్యాపకులు. అప్పటికే శ్రీకృష్ణవైభవ ప్రకాశికను 'ప్రాకృతం' నుండి సేత బంధ కావ్యం తెలుగులోకి అనువాదం చేశారు. వైష్ణవ సాహిత్యంలో ఘనాపాటి వేంకటరమణాచార్యులు వావిళ్ళ వారి ముద్రణశాలకు గ్రంథ పరిశోధకులుగా కూడా ఉండేవారు.

**గోసంగి :** సంగీత ఫలంబున గోసంగి సగమైన దయ పొసగనీవే (6–64) ఆముక్తమాల్యదలో ఉంటుంది. పద అన్వయంలో కాలాన్ని బట్టి అర్థ తాత్పర్యం ఉంటుంది. పద స్వరూపం పరిశీలిస్తే ఉదా, పెన్ను= పక్షి ఈక; కలము, పూర్వం లోకవ్యవహారంలో ఉన్న పద ఆరోపం.. ఈక, పక్షి ఈక, ఆనాడు పక్షి ఈకలతో రాశారు కాబట్టి ఆరోపమును బట్టి అర్థబోధకలుగుతుంది. నేడు పెన్ను – పెన్న అంటే నేటి వ్యవహారంలో అర్థం స్ఫురిస్తుంది. పద ప్రయోగాల సాధ్య సాధ్యాలను అవగాహన చేసుకోవలసి ఉంటుంది. నేడు పెన్నును పట్టుకుని ఈక అని వాదిస్తే పాఠకులకు హాస్యస్పదంగా ఉంటుంది. అప్పటికే ప్రచారంలో ఉన్న బహుజనపల్లి సీతారామాచార్యులు శబ్దరత్నాకరం నిఘంటువు (1885) లో గోసంగి పద అర్థం 'మాలగా' ఇచ్చారు.

పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడులో వైష్ణవ ప్రచార సంఘం ఉండేది. ఆ సంఘానికి మేడిపల్లి వేంకటరమణాచార్యులు సలహాదారుగా వ్యవహరించేవారు. శ్రీ వైష్ణవ పత్రిక (1920) ఆదరణ ఉండేది. వైష్ణవ సంఘం వారు ఏర్పాటు చేసిన సభలకు మాలదాసరులు కూడా హాజరైనట్లు తెలుస్తోంది. పెద్దాపురం ఆస్థానంలో ప్రచారకులుగా ఉన్న వీధి భాష్య కారులు మాలదాసరి పరమ వైష్ణవ భక్తుడు. వీధి భాష్య కారులకు దాసరి సాహిత్య సంప్రదాయాలలో నిష్ణాతుడు. పెద్దాపురం, కొటాం, ఆస్థానదీశులువారు 2–21871 సం॥ వైష్ణవ ప్రచారుకునిగా అధికార పత్రం బహుకరించింది. వైష్ణవ పీఠాధికారంతో 18 గ్రామాలకు పర్యవేక్షణాధికారి నియమించారు. [6]

మేడిపల్లి వేంకటరమణాచార్యులు ఇతర పండితులు ఆనాటికీ తమిళ ఆళ్వారుల సంప్రదాయం మాల, మాలదాసరులకు ఉన్న మాలలను గుర్తించారు. గోసంగి దాసరిని 'మాలదాసరి కథ'గా పండితులు వ్యాఖ్యానం చేయడంలో ఎటువంటి ఆక్షేపణ లేదు.

ఎండ్లూరి సుధాకర్ తాను అనుకున్న ఒక ప్రాంతపు సింధు గోసంగులకు వైష్ణవ సంప్రదాయాన్ని అంటగట్టడం అనేది ఆ ప్రాంతపు సంస్కృతిని భంగపరచినట్లే. బయట ప్రపంచానికి కుల సాంస్కృతిక విషయాలు తెలియకపోవచ్చు. వాస్తవానికి నేటి తెలంగాణ ప్రాంతపు సింధు గోసంగులు శైవ సంప్రదాయకులు.

---

*6. చెన్నకేశవస్వామి హరిజనార్చకులు పుట : 23*

క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే గానీ కుల సంస్కృతులు బయట ప్రపంచానికి అర్థం కావు. తెలంగాణ ప్రాంతపు సింధు గోసంగులతో వైష్ణవ సంప్రదాయం జల్లెడపట్టినా కన్పించదు. అయిదు సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో మాలదాసరుల జీవన విధానం వైష్ణవ సంస్కృతీ పై అధ్యయనం చేస్తున్నను నాకు తెలంగాణా ప్రాంతంలో గోసంగులకు వైష్ణవ సంప్రదాయం ఉన్నట్లు నా దృష్టికైతే రాలేదు. కులపురాణాలపై అధ్యయనం చేసిన పులికొండ సుబ్బాచారి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం (శబ్దాల దళిత గాయం వ్యాసంలో) చేశారు.

ఎస్సీ అనుబంధ, ఆశ్రమ కులాలకు అన్యాయం జరిగింది. వారు అస్థిత్వాన్ని కోల్పోతున్నారు. అనేది వర్గీకరణ భావజాలవాదం, వేదం వేంకట రాయశాస్త్రి కవి సామ్రాట్ విశ్వనాథకు ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గార్లకు ఇటువంటి భావజాలంతో విభేదాలు లేవు. కానీ పక్షపాతంగా వేరొక కులానికి అపాదించాడు అనుకోవడం అర్థ రహితం. గోసంగుల్లో వైష్ణవ సంప్రదాయం ఉన్నవారు మాలదాసరులే కనుక మాలదాసరి కథను తీర్చిదిద్దాడనుకోవచ్చును. రచయిత గోసంగులలో లేని వైష్ణవ సంప్రదాయాన్ని వారికి అపాదించి చరిత్రను వక్రీకరించారు. వైష్ణవ సంప్రదాయంలో గోసంగులు (పంచములు) ఉంటే ఉన్నవ లక్ష్మీనారాయణ (1921) రాసిన మాలపల్లి నవలలో వైష్ణవ మాలదాసరులు కుటుంబ నేపథ్యాన్నే ఇతివృత్తాంతంగా ఎందుకు స్వీకరించాడు. కానీ ఎండ్లూరి గోసంగి కావ్యంలో మాలదాసర్ల వైష్ణవ సంప్రదాయ ప్రయోగ పదజాలం స్వేచ్ఛగా వాడుకుంటూ గోసంగులల్లో లేని సంప్రదాయాన్ని అంటగట్టే ప్రయత్నం చేశారు.

వాస్తవానికి గోసంగుల జీవనవిధానం దీర్ఘ కావ్యంలో ఎక్కడ కన్పించదు. రచయిత అభిప్రాయాలకు విరుద్ధంగా ఈ కావ్యంలో వస్తువు దర్శనమిస్తుంది. జీవన సాదృశ్యం అనే శీర్షికలో 'అనేక వేషాలలో గోసంగులు' సాహిత్య ప్రస్థానం (2007) వేముల ఎల్లయ్య రాసిన వ్యాసానికి గోసంగి ధీర్ఘ కావ్యంలో చిత్రీకరించిన జీవిత విధానానికి అసలు పొంతనలేదు.

దళితులు అంతా అతి నీచంగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఉన్నారు అనుకోవడం పొరపాటు. దళిత భావజాలంతో రాసిన కవిత్వం ఎండ్లూరి అద్భుతసృష్టికి తార్కాణమే కావచ్చు. క్రీ.శ. 1515 లో పిఠాపురంలో లభించిన శాసనం పరిశీలిస్తే రాయలు సైన్యంలో దళితులు పనిచేసినట్లు మాలశెట్టి పెద్దరామలింగం మాల మాష్టికి బహుకరించిన తామ్ర శాసనం ద్వారా తెలుస్తుంది. శ్రీకృష్ణ దేవరాయలు దళితులను విస్మరించాడు అనడం అతస్య ప్రచారం. రాయల కాలంలో అంటరానివారిపై కఠినపరమైన ఆంక్షలు ఉండవచ్చు కానీ ఆముక్తమాల్యదలో మాలదాసరికథను మూల్యంకనం చేసుకుంటే దాని ప్రయోజనం దర్శనమిస్తుంది. భక్తి ప్రధానంగానే కులం ప్రధానం కాదని ఈ కావ్యం ప్రబోధిస్తుంది. నిజానికి చారిత్రక వాస్తవాలు తెలియనివారు నిజమనుకునే ప్రమాదం ఉంది కనుక ఏదైనా చారిత్రకాంశాలు ఇతివృత్తంగా రచన చేసేటప్పుడు దాని మూలాలు తెలిసి ఉంటే సాహిత్య ప్రయోజనం నెరవేరే అవకాశం ఉంది లేకపోతే సాహిత్య ప్రమాణాలు నశించి ఇటు రచయితలకు అటు పాఠకులకు వారధి అయిన సాహిత్యం తప్పుదోవ పట్టే అవకాశం ఉంది.

# క్షేత్ర పర్యటనలో విషయ సేకరణ - ప్రశ్నావళి

**ముఖాముఖి - 1**

**స్థలం : ఉప్పలూరు** **తేది : 25.05.2010**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | కొణతం కృష్ణమూర్తి దాసు, వయస్సు 75 సం॥లు |
| 2. గ్రామం | : | ఉప్పులూరు, మండలం ఉండి; పశ్చిమగోదావరి జిల్లా |
| 3. వృత్తి | : | అర్చకత్వం ( చెన్నకేశవస్వామి దేవాలయం) |
| 4. చదువు | : | ఐదవ తరగతి |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | |
| 7. పండుగలు | : | సంక్రాంతి, దీపావళి, దసరా, కృష్ణాష్టమి |
| 8. పాటలు | : | సంకీర్తనలు, భజనగీతాలు, పద్యాలు పాడతారు |
| 9. సంగీత వాయిద్యాలు | : | తంబూర, అందెలు |
| 10. కళలు / సాహిత్యం | : | నాటకాలలో ప్రవేశం ఉంది. సత్యహరిచ్చంద్ర; |
| 11. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | కళలకు ఆదరణ తగ్గింది. ఒకప్పుడు జీవనాధారంగా ఉండేది. |
| 12. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు, జాతరలకు |
| 13. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి |
| 14. మంత్ర తంత్రాలపై మీకు నమ్మకం ఉందా ? | : | ఉంది. |
| 15. ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించిందా? | : | కళాకారుల ఫెన్షన్ నెలకు 500/- ఇస్తున్నారు. |
| 16. ఏ ఏ కులాలవారికి బ్రహ్మణత్వం వహిస్తారు | : | మాలలకు |

**ముఖాముఖి - 2**

**స్థలం : ఇసుకపూడి** **తేది : 25.09.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | గంటా అనుసూయ వయస్సు : 70 సం॥లు భర్త సూర్యనారాయణ |
| 2. గ్రామం | : | ఇసుకపూడి, మండలం: అంబాజీపేట, తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | గృహిణి (పాటలు పాడడం అభిరుచి) |
| 4. చదువు | : | ఎనిమిదవ తరగతి |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | తాటాకు ఇసునకర్రలు తయారు చేయటం |
| 7. పండుగలు | : | సంక్రాంతి, దీపావళి, దసరా |
| 8. పాటలు | : | పౌరాణిక స్త్రీల పాటలు పాడతాను, కథా గేయాలు పాడతాను, స్త్రీల పాటలు పాడతాను |
| 9. సంగీత వాయిద్యాలు | : | తంబూర, అందెలు సహాయంతో పాడగలను |
| 10. కళలు / సాహిత్యం | : | జానపద కథలంటే అభిరుచి, పెళ్ళిపాట, శోభనపు పాటలు పాడతాను, కథలు చదువుతాను. |
| 11. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | పూర్వం మా తండ్రులు కథలు పాడి జీవనం సాగించేవారు. ఇప్పుడు ఇతర వృత్తులు ఆశ్రయిస్తున్నారు. |
| 12. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు, జాతరలకు ప్రదర్శిస్తాం. మాల పల్లెలో ఎవరైనా మరణిస్తే మూడు రోజులు దాసర్లు చేత వీరగాధలు పాడిస్తారు. |
| 13. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి |
| 14. మంత్ర తంత్రాలపై మీకు నమ్మకం ఉందా ? | : | ఉంది. ఎందుకంటే పిల్లలు ఏడిస్తే మంత్రించి విభూది రాస్తే ఏడ్పు మానేస్తారు. |
| 15. ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించిందా? | : | మా బావగారు జానపద కళాకారుడు రంగదాసు నెలకు 500/- ఫెన్షన్ అందుకొంటున్నారు. |
| 16. దాసర స్త్రీలకు ప్రత్యేకత ఏమైనా ఉందా? | : | మగవాళ్ళు వైష్ణవాచారం ప్రకారం భిక్షాటానానికి వెళ్తారు. ఆడవాళ్ళు ఇంటిదగ్గర ఉండి ఇసునకర్రలు కట్టి అమ్ముతారు. మాలల ఇంట్లో శుభకార్యాలు జరిగితే మమ్మల్ని పిలుస్తారు. సమర్త, పెళ్ళి, శోభనం మొదలైన కార్యక్రమాలకు వెళ్ళి మంగళహారతులు, పెళ్ళి పాటలు పాడతాం. మా ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. మమ్మల్ని గౌరవిస్తారు. ఈ సంప్రదాయం యింకా ఉందా? ఉంది. క్రైస్తవులైతే క్రైస్తవమంగళ హారతులు పాడతాం. హిందువులైతే హిందూ మంగళహారతులు పాడతాం. సాంప్రదాయబద్దంగా మమ్మల్ని పిలుస్తారు. |

**ముఖాముఖి - 3**

**స్థలం : నగరం** **తేది : 08.03.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | మంగం సత్యనారాయణ వయస్సు : 61 సం॥లు |
| 2. గ్రామం | : | నగరం, మండలం మామిడికుదురు; తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | నాటక రంగమే జీవనోపాధి |
| 4. చదువు | : | యస్.యల్.సి. |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | తాటాకు ఇసునకర్రలు తయారు చేసి అమ్మటం |
| 7. పండుగలు | : | సంక్రాంతి, శ్రీరామనవమి, దీపావళి |
| 8. సంగీత వాయిద్యాలు | : | తంబూర, అందెలు, డక్కి |
| 9. కళలు / సాహిత్యం | : | పుట్టుకతోనే కళకారులుం సాంఘిక, పౌరాణిక నాటకాలు ఆడతాం. బుఱ్ఱకధలు, కంజర కథలు చెబుతాం. |
| 10. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | కళల ద్వారానే మాకు జీవనోపాధి సమాజంలో నేడు కళలకు ఆదరణ తగ్గింది. ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజల దృష్టికి తీసుకుపోవడానికి వివిధ రకాల కళలను ప్రదర్శించి ప్రజలన చైతన్యపరుస్తాం. |
| 11. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు, జాతరలకు, నాయకుల పుట్టినరోజు వేడుకలకు |
| 12. మీ ఆరాధ దైవం | : | అన్ని మతాల దైవాలను గౌరవిస్తాను. |
| 13. ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించిందా? | : | నెలకు 500/- ఫెన్షన్ మాకు అందుతుంది. |

**ముఖాముఖి - 4**

**స్థలం : రాజమండ్రి** **తేది : 10.09.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | గెడ్డం చంద్రమౌళిదాసు వయస్సు : 65 సం॥లు |
| 2. గ్రామం | : | రాజమండ్రి; మండలం అర్బన్; తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | అధ్యాపకుడు (జీవశాస్త్రం) |
| 4. చదువు | : | యం.యస్.సి. (ఆంధ్ర విశ్వవిద్యాలయం) 1972 |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | గొడుగులు కట్టడం / తాటాకు ఇసునకర్రలు కట్టడం |
| 7. పండుగలు | : | సంక్రాంతి, కృష్ణాష్టమి |
| 8. సంగీత వాయిద్యాలు | : | |
| 9. కళలు / సాహిత్యం | : | |
| 10. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | కొందరు జీవనోపాధిగా కళ ఉంది. దాసరులు హరిదాసులుగా తిరిగేవారికి జీవనాధారమే అవుతుంది. |
| 11. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు |
| 12. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి |
| 13. ప్రస్తుతం విశ్రాంతి అధ్యాపకునిగా మీ పాత్ర | : | నేను రాష్ట్రస్థాయి మాలదాసరుల సంఘానికి ప్రెసిడెంట్‌గా ఉంటూ దాసరులను చైతన్య పరుస్తున్నాను. శ్రీశైలంలో 'మాలదాసరులు ధానం చేసే భూమిలో సత్రం కట్టించాం. దాసరులకు ఎదురౌతున్న సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తున్నాను. |

**ముఖాముఖి - 5**

**స్థలం : రాజమండ్రి** **తేది : 10.09.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | పోలుకొండ నమ్మాళ్‌స్వామి వయస్సు : 72 సం॥లు |
| 2. గ్రామం | : | రాజమండ్రి, మండలం : అర్బన్; తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | (టెలికాం శాఖ) మా తండ్రులది భిక్షాటనం |
| 4. చదువు | : | యస్.యల్.సి. |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | తాటాకు గొడుగులు /తాటాకు ఇసునకర్రలు కట్టడం |
| 7. పండుగలు | : | సంక్రాంతి, దీపావళి |
| 8. సంగీత వాయిద్యాలు | : | |
| 9. కళలు / సాహిత్యం | : | మా దాసరులలో కళాకారులు చాలామంది ఉన్నారు. కవులు, రచయితలు ఉన్నారు. పేర్లు తెలుసా? పరిపూర్ణ; కృష్ణదాసు వంటివాళ్ళు. |
| 10. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | మా బాల్యంలో మా తండ్రులు మా మేనమామలు అందరు వీధి బాగవంతులు మాలపల్లెల్లో ఆడేవారు పారితోషికం ద్వారా జీవనం సాగించేవారు. ఇప్పుడు ఆదరణ కరువైపోయింది. |
| 11. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు |
| 12. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి |
| 13. ప్రస్తుతం మీరు ఏం చేస్తున్నారు? | : | ఉద్యోగ విరమణ చేసిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా మాలదాసరులు సంస్కృతి సాహిత్యం కాపాడడం కోసం కృషి చేస్తున్నాను. ఉభయగోదావరిజిల్లాలకు "దాసరి సమాక్యకు" గౌరవ అధ్యక్షులుగా ఉన్నాను. |

**ముఖాముఖి -6**

**స్థలం : ఖండవల్లి ముక్కామల** **తేది : 06.08.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | దాసోహం నాగభూషణం, వయస్సు : 70 సం॥లు |
| 2. గ్రామం | : | ఖండవల్లి, ముక్కామల; మండలం పెరవలి; ప.గో. జిల్లా |
| 3. వృత్తి | : | పౌరోహిత్యం / మూలికావైద్యం |
| 4. చదువు | : | ఐదవ తరగతి |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం (రామానుజ సిద్ధాంతం) |
| 6. వస్తు సంస్కృతి | : | గొడుగులు కట్టడం |
| 7. పండుగలు | : | సంక్రాంతి హిందూ పండగలు అన్ని జరుపుకుంటాం. |
| 8. సంగీత వాయిద్యాలు | : | తంబూర, అందెలు, డక్కి |
| 9. కళలు / సాహిత్యం | : | నాటక రంగంలో ప్రవేశం ఉంది. వందకు పైగా నాటకాలు ఆడాను గయోపాఖ్యానం, రామాంజనేయ యుద్ధం వంటి పద్య నాటకాలలో వివిధ పాత్రలు పోషించాను. |
| 10. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | మేము 1980 వరకు కూడా నాటకాలు ఆడి జావనం సాగించేవాళ్ళం. నాటకరంగానికి ఆదరణ కరువైంది. కళలను వదిలి ఇతర వృత్తులను ఆశ్రయించాం. |
| 11. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు, జాతరలకు ప్రదర్శిస్తాం. |
| 12. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి, వేంకటేశ్వరస్వామి |
| 13. ప్రస్తుతం ఏమి చేస్తుంటారు | : | పండగ దినాల్లో భిక్షాటనం చేస్తాం. శుభకార్యాలు, దినకార్యాములు చేస్తాను. చిన్న పిల్లలకు బాలగ్రహాలు సోకితే రక్షరేకులు యిస్తాను. పంచాంగం చూస్తాను మాతండ్రి గొప్ప వాస్తు సిద్ధాంతి. |

**ముఖాముఖి - 7**

**స్థలం : తిరుపతి** **తేది : 09.03.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | తాళ్ళూరు అప్పారావు వయస్సు : 75 సంూలు |
| 2. గ్రామం | : | శీల, వయా గొల్లపాలెం; కాకినాడ తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | ఉపాధ్యాయుడు / పౌరోహిత్యం |
| 4. చదువు | : | బి.ఏ. |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం |
| 6. వస్తు సంస్కృతి | : | |
| 7. పండుగలు | : | సంక్రాంతి |
| 8. సంగీత వాయిద్యాలు | : | తంబూర, అందెలు |
| 9. కళలు / సాహిత్యం | : | మా తండ్రులు కళాకారులు |
| 10. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | ఇప్పుడైతే లేదు |
| 11. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు మాత్రమే ఇప్పుడు కళా ప్రదర్శనలు కూడా తగ్గిపోయాయి. |
| 12. మీ ఆరాధ దైవం | : | చెన్నకేశవస్వామి |
| 13. మీ గోత్రాలు గూర్చి తెలుసా? | : | రేచర్ల, రామానుజ గోత్రాలున్నాయి. |
| 14. ప్రస్తుతం ఏమి చేస్తుంటారు | : | దాసరులకు మాత్రమే వివాహా సంబంధాలు కుదిర్చి పెళ్ళిళ్ళు జరిపిస్తాను. |

**ముఖాముఖి - 8**

**స్థలం : తిరుపతి** **తేది : 09.03.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | తాళ్ళూరి సత్యశ్రీరామ మహేషుబాబు వయస్సు : 26 సం॥లు |
| 2. గ్రామం | : | రాజాపూడి, మండలం : జగ్గంపేట; తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | జ్యోతిష్యం / వాస్తు సిద్ధాంతి |
| 4. చదువు | : | ఇంటర్ 10+1 |
| 5. సంస్కృతి సంప్రదాయం | : | వైష్ణవ సాంప్రదాయం (రామానుజ సిద్ధాంతం) |
| 6. వస్తు సంస్కృతి | : | తాటాకు ఇసునకర్రలు తయారు చేసి అమ్మటం |
| 7. పండుగలు | : | సంక్రాంతి, దసరా |
| 8. పాటలు | : | సంకీర్తనలు / భజనపాటలు |
| 9. సంగీత వాయిద్యాలు | : | తాళ భజన, తంబూర |
| 10. కళలు / సాహిత్యం | : | పంచాంగం చూడడం/ మా తాతలు కళాకారులు |
| 11. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | కళలకు జీవనాధారం తగ్గిపోయింది. |
| 12. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు ప్రదర్శిస్తాం |
| 13. మంత్ర తంత్రాలపై మీకు నమ్మకం ఉందా? | : | తాళ పత్రాలను బట్టి భవిష్యత్తు చెబుతాం. విభూది మంత్రించి దెయ్యం పట్టిన వాళ్ళకిస్తాం. వాళ్ళు వెంటనే ఉపసమనం పొందుతారు. |
| 14. ఏఏ కులాలవారికి బ్రహ్మణత్వం వహిస్తారు | : | మాలలకు ఇప్పటి అన్ని కులాలవారికి వివాహాలు చేస్తున్నాం. |
| 15. మీ గోత్ర నామాలు తెలుసా? | : | మా పూర్వికులను బట్టి పెద్దలు వివిధ రకాల గోత్రాలను చెబుతారు. 1) రామానుజ, 2) అచ్యుత, 3) పెరియాళ, 4) పెరిమాళ్, 5) రేచ్చర్ల, 6) కృష్ణా, 7) శ్రీ దాస గోత్రం |
| 16. మీరు పౌరోహిత్యం / అర్చకత్వం వహిస్తున్న దేవాలయాలున్నాయా? | : | 300 సం॥ల అతి ప్రాచీనమైన దేవాలయం ఉంది. రజాపూడిలో ఉంది అయితే అది శిధిలమై పోయింది. ఒకనాటి మాల/ మాలదాసరుల మఠం కూడాను తాళ్ళూరి చొక్కాల వారి దేవాలయం అని పేరు. |

**ముఖాముఖి - 9**

**స్థలం : తిరుపతి** **తేది : 09.03.2011**

| | | |
|---|---|---|
| 1. సంవేదకుని పేరు | : | బెల్లపు అప్పలనర్సయ్య వయస్సు : 72 సం॥లు |
| 2. గ్రామం | : | నీలపల్లి; మండలం : తాళ్ళరేవు; తూ.గో జిల్లా |
| 3. వృత్తి | : | ఉపాధ్యాయుడు / పౌరోహిత్యం |
| 4. చదువు | : | ఇంటర్ 10+1 |
| 5. వస్తు సంస్కృతి | : | తాటాకు ఇసునకర్రలు తయారు చేసి అమ్మటం |
| 6. పండుగలు | : | సంక్రాంతి, దసరా, కృష్ణాష్టమి |
| 7. సంగీత వాయిద్యాలు | : | తంబూర, చిడతలు, అందెలు |
| 8. కళలు / సాహిత్యం | : | మా తాతలు వీధి భాగవతాలు ఆడేవారు. మా తండ్రులు హరికథలు చెప్పేవారు. |
| 9. కళ జీవనాధరంగా ఉందా లేదా? | : | కళను నమ్ముకుని బ్రతికిన కులం మాది. మా కులంలో తాళ్ళూరి చిన్న అప్పలస్వామి భగవాతార్ వంటివాళ్ళు ఆంధ్రదేశం పేరు గడించారు. తిరుపతి, సింహాచలం, అన్నవం వంటి దేవాలయాలకు ఆస్థాన హరికథాగాయకుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. |
| 10. కళా ప్రదర్శన సందర్భాలు | : | పండుగలకు ప్రదర్శిస్తాం |
| 11. మీకు తెలిసిన కళాకారులకు పేర్లు చెప్పండి | : | బెల్లపు అప్పల నర్సయ్య రిటైర్డ్ టీచర్ వయస్సు 60 సం॥లు (హరికథ కళాకారుడు) తాళ్ళూరి బుల్లి అప్పన్న రిటైర్డ్ టీచర్, (నాటకకర్త, గాయకదు), గంటా చెన్నకేశవస్వామి రిటైర్డ్ టీచర్, (గాయకుడు) పురోహిత్యం ఇతన ఆధ్వర్యంలో మాలదాసరులు పండితులు ఉండేవారని తెలుస్తోంది. దళిత పండితులు వైష్ణవ మతంలో 'దాసరులు' మత సంబంధమైన విషయాలు చర్చించేవారు. అందుకే 'యిజరం విద్వాత్ కుంజరం' పేరు వచ్చిందని పేర్కొన్నారు. |

***గమనిక:*** *పేజీల సంఖ్య పెరగడం వలన ముఖాముఖజ ప్రశ్నావళి పత్రాలు అన్ని జతచేయలేక కొన్నింటిని మాత్రమే ఈ అనుబంధం లో జతపరుస్తున్నాను. వివిధ ప్రాంతాల వ్యక్తులు (సంవేదకులు) వారి అనుభవాలను తీసుకున్నాను.*

# అనుబంధం - 2

## క్షేత్ర పర్యటన - ఛాయా చిత్రాలు



తిరుప్పావై చదువుతున్న
ఉప్పులూరు దాసర్లు - 5.5.2011



ఉత్సవమూర్తులతో గ్రామ సేవ
5.5.2011



రథత్సోవం ఉప్పులూరు 5.5.2011



పమ్మిరంగదాసుతో ముఖాముఖి
ఇసుకపూడి. 29.3.2010



గంటా అనసూయతో ముఖాముఖి
ఇసుకపూడి 29.3.2010



టి.టి.డి. విడుదలచేసిన
గోదపత్రిక 2008







కొమూండి శేషాద్రితో ముఖాముఖి
హైదరాబాద్ 2011



దాసర్ల రామాలయం తణుకు
9.11.2012



కారెం జనార్ధనరావుతో
ముఖాముఖి ఏలూరు 9.11.2012



ఉన్నమట్ల జనార్ధన్‌తో ముఖాముఖి
పాలగూడెం 3.3.2010



అక్షయ పాత్రతో ఉన్నమట్ల
పాలగూడెం 3.3.2010



తిరుమలలో తూ.గో. జిల్లా అర్చక
శిక్షణా బృందం 2010



తిరుమలలో రాష్ట్రస్థాయి దళిత అర్చక
శిక్షణ పొందిన బృందం 2010





దాసరి కళాకారులను
సన్మానిస్తున్న ఐ.ఎ.యస్.



మంగం సత్యనారాయణ కథా దళం
నగరం 25.7.2011



వ్రతం చేస్తున్న నాగభూషణం



మంగం సత్యనారాయణ సన్మానం



నాటక కళాకారులు
పశ్చిమ గోదావరి జిల్లా



దాసరులు ఉపయోగించిన
తంబూర, అందెలు, డక్కి



అందెలు



కళాకారులతో ముఖాముఖి



దాసరులతాళ పత్రికలు



స్త్రీలపాట సేకరణ నగరం



మంగళ కైశిక యజ్ఞం రాజమండ్రి









1



2



3



4



5



6



7




8



9



10



11



12



13



14



15


16


17



18


19


20


21


22


23


24


25


26


27


28


29


30



31



32




33



34



35



36



37



38


39


40


41


42


43


44


45


46



47



48



49



50



51



52



53



54



55



56



57



58



59



60



61

1. మంగళ కైశకి ద్వాదశి యజ్ఞమునకు హాజరైన TTD పాలకమండలి సభ్యులు రౌతు సూర్యప్రకాశ్, రాజమండ్రి.
2. రాజగృహప్రవేశ నాటకంలో నటించిన శెట్టిభక్తుల రజితమూర్తి, పాటిబండ్ల.
3. మంగళకైశకి ద్వాదశి యజ్ఞమునకు హాజరైన ఉభయగోదావరి జిల్లా మాలదాసరుల పెద్దలు. ఎడమ నుంచి కుడికి 1) నారాయణరావు 2) పోలుకొండ నమ్మాళ్ స్వామి 3) ఉర్లవెంకటరత్నం 4) గెడ్డం చంద్రమౌళిదాసు. 5) చుండ్రు సూర్యనారాయణ
4. మంగళ ద్వాదశి యజ్ఞమునకు హాజరైన ఉభయగోదావరి జిల్లా పెద్దలతో పరిశోధకుడు.
5. రాష్ట్రస్థాయి మాలదాసరుల సంఘం పెద్దలు 1) గెడ్డం చంద్రమౌళిదాసు 2) తిరుక్కోళ్ళూరు కృష్ణస్వామి 3) అరుణ్ కుమార్ 4) మునయ్య
6. షిర్డీసాయి భజన బృందం, రాజమండ్రి.
7. రాజగృహప్రవేశం నాటకంలో అంబేద్కర్ గురువుగా శెట్టిభక్తుల రజితమూర్తి.
8. మంగళకైశిక ద్వాదశి మహోత్సవంనకు TTD విడుదల చేసిన గోడపత్రిక, 2011
9. పశ్చిమగోదావరి జిల్లా ఖండవల్లి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న రామాలయం, 2010
10. సంప్రదాయకులుగా బాల దాసరులు.
11. స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కానేటి మోహనరావుతో ముఖాముఖి.
12. శ్రీ భూషి రామదాసు దంపతులతో ముఖాముఖి.
13. తిరుమల శిక్షణా శిబిరంలో దళిత అర్చకబృందం, 09.03.2011
14. స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కానేటి మోహనరావు.
15. రాజగృహప్రవేశం నటుడు శెట్టిభక్తుల, పాటిబండ్లతో పరిశోధకుడు.
16. సాంప్రదాయబద్దంగా చంటిబిడ్డకు స్నానం చేయిస్తున్న చిత్రం.
17. మహాత్మా గాంధీ ప్రశంసలందుకున్న శ్రీమతి భూషి అన్నపూర్ణ.
18. రాష్ట్రపతి అవార్డు గ్రహీత వీధికృష్ణమూర్తిదాసుతో పండిత బృందం, 05.11.1996
19. ఉప్పులూరి చెన్నకేశవ దేవాలయ ధర్మకర్తల నివాసం.

20. తిరుమలలో సంప్రదాయ దాసరితో పరిశోధకుడు, 09.03.2011

21. తిరుమలలో సంప్రదాయ దాసరి కుటంబంతో పరిశోధకుడు, 09.03.2011

22. తిరుమలలో అర్చక శిక్షణా శిబిరంలో ఉభయగోదావరిజిల్లా దాసరులు, 10.03.2011

23. తిరుమలలో అర్చక శిక్షణ పొందుతున్న దాసరులతో పరిశోధకుడు, 10.03.2011

24. మాలదాసరి సంప్రదాయాలు తెలుసుకుంటున్న పరిశోధకుడు, 10.03.2011

25. సనాతన సంప్రదాయ దాసరులు.

26. సనాతన సంప్రదాయ వేషధారణ.

27. సంప్రదాయక దాసరులనుండి వివరాలు తెలుసుకుంటున్న పరిశోధకుడు.

28. పశ్చిమగోదావరిజిల్లా, ఖండవల్లి శ్రీ దాసోహం నాగభూషణం నుండి సేకరించిన తాళపత్రం.

29. తాళపత్రం చూపుతూ జ్యోతిష్య విషయాలు తెలుపుతున్న మాలదాసరి.

30. తిరుమలలో సంప్రదాయ మాలదాసరులు.

31. ధనుర్మాసంలో హరిదాసుతో పరిశోధకుడు.

32. హరిదాసు ఉపయోగించే తంబూర.

33. ఉప్పులూరు చెన్నకేశవ దేవాలయ ధర్మకర్తల చిత్రాలు.

34. ఉప్పులూరు చెన్నకేశవ దేవాలయ అర్చకుల కుటుంబీకులనుండి సేకరిస్తున్న మంగళహారతులు.

35. ఉప్పులూరు చెన్నకేశవ దేవాలయ కంకణధారులు వీధిఉడయవర్లు వీధి వివేకానందతో పరిశోధకుడి ముఖాముఖి.

36. వీధి నరసింహాచార్యులు(భజన గురువు)తో ముఖాముఖి.

37. ఉప్పులూరు దాసరి మహిళలు.

38. ఉప్పులూరు దాసరి యువతులు.

39. ఉప్పులూరు మహిళా సంప్రదాయాలను అడిగి తెలుసుకుంటున్న పరిశోధకుడు.

40. ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయ ధర్మకర్త యర్రా మాణిక్యంతో ముఖాముఖి.

41. ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయ మాజీ ధర్మకర్త యర్రా నారాయణ స్వామితో ముఖాముఖి.

42. ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయ రథోత్సవం గూర్చి వివరిస్తున్న స్థానికులతో పరిశోధకుడు.

43. ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయ రథోత్సవంనకు ముందు ఉత్సవమూర్తులను బయటకు తీసుకువస్తున్న అర్చకబృందం.

44. ఉప్పులూరు చెన్నకేశవస్వామి దేవాలయంలో తిరుప్పావైను పఠిస్తున్న దాసరులు.

45. అర్చకత్వసేవలో తోట అరుణకుమార్, వీధి రామానుజాచార్యులు, వీధి రామకేశవదాసు.

46. రథోత్సవంలో ఉత్సవమూర్తులను ఊరేగించుటకు వేదమంత్రాలతో తీసుకువెళ్తున్న దాసరులు.

47. తిరుప్పానళ్వార్ పంచలోహ విగ్రహం.

48. 1901 లో తయారు చేయబడిన స్వామివారి రథం.

49. స్వామివారు ఊరేగే గరుడ వాహనం.

50. స్వామివారు ఊరేగే శేషవాహనం.

51. దాసరులు భిక్షాటనం చేసే అక్షయపాత్ర.

52. హరిదాసు.

53. సంప్రదాయ దాసరులు.

54. బాకా పూరిస్తున్న సంప్రదాయ దాసరులు.

55. కంజరకథ చెబుతున్న మంగం సత్యనారాయణ, తూర్పుగోదావరిజిల్లా.

56. తత్వాలను గానం చేసే మంగం చక్రదాసు, తూర్పుగోదావరిజిల్లా, ఈయనకు ఆత్మకథకూడా వ్రాసారు.

57. కీ.శే. దాసోహం యతిరాజు, వాస్తు సిద్ధాంతి, ఖండవల్లి, పశ్చిమగోదావరిజిల్లా.

58. భూషి రామదాసు

59. సంప్రదాయబద్ధంగా పసుపు పెడుతున్న మహిళ.

60. సంప్రదాయబద్ధంగా స్నానం చేయిస్తున్న మహిళ.

61. స్నానం అనంతరం సాంబ్రాణి పొగపెడుతున్న మహిళ.

1. అమరేంద్ర; 2003 : "శేఫాలిక" పరిపూర్ణ పబ్లికేషన్స్ హైదరాబాద్
2. ఆంధ్రుల సంస్కృతి – సాహిత్య చరిత్ర; 2009 : ప్రచురణ తెలుగు అకాడమి, హైదరాబాద్.
3. ఇంటర్వ్యూ : ఉర్ల వెంకటరత్నం, రాజమండ్రి
4. ఉమాకాన్త విద్యాశేఖరులు; 1997 : "పల్నాటి వీరచరిత్ర పీఠిక" పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్
5. ఉప్పులూరు; 2004 : "శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయ చరిత్ర" ప్రచురణ నిమ్మల సుబ్బారావు
6. కథా పరిపూర్ణమ్; ప్రచురణ పరిపూర్ణ పబ్లికేషన్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్
7. కృష్ణమాచార్య ఎక్కిరాల కులపతి; 1980 : "కల్యాణ సంస్కృతి" ప్రచురణ తిరుమల తిరుపతి దేవస్థానం
8. కేశవులు బి; 1993 : "జానపద విజ్ఞానంలో దాసరులు " పిహెచ్‌డి సిద్ధాంత వ్యాసం; ఉస్మానియ విశ్వవిద్యాలయం, హైదరాబాద్
9. కృష్ణదాసు భూషి; 1995 : "పల్లవిలేని పాట" చేతనా రైటర్ సర్కిల్, హైదరాబాద్
10. గౌతం ఎమ్.బి.; 2010 : "భాగ్యోదయం" ప్రచురణ సమాంతర, హైదరాబాద్
11. గొల్లపూడి వీరాస్వామి సన్స్; "ఆంధ్ర ప్రదేశ్ పురాతన దేవాలయములు వాటి ఉనికి – విశిష్టత" ప్రచురణ గొల్లపూడి వీరాస్వామి సన్స్, రాజమండ్రి.
12. గోగు శ్యామల; 2002 : "నల్లపొద్దు" సంపాదకులు దళితస్త్రీల – సాహిత్యం, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్, హైదరాబాద్
13. చక్రవర్తుల రామానుజార్యులు; 2005 : "తెలుగులో తిరువాయ్‌మొళి" తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ, తిరుపతి
14. చిలకపాటి విజయరాఘవాచార్యులు; 2009 : మఙ్గళ కైశిక ద్వాదశి వ్రతకథ" ప్రచురణ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ, తిరుపతి
15. చెన్నారెడ్డి గుర్రం; 1992 : "పల్నాటి చరిత్ర, చిట్టిప్రోలు పబ్లిషర్స్, గుంటూరు
16. జ్యోతిరావ్ ఫూలే (1829–90), హైదరాబాద్ బుక్ ట్రస్ట్, హైదరాబాద్
17. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్; 2009 : "పండిత గోష్ఠి పద్య కావ్యం" సీతానగరం, గుంటూరు
18. తూమాటి దొణప్ప; 1969 : "ఆంధ్ర సంస్థానములు – సాహిత్య పోషణం" ప్రచురణ ఆంధ్రవిశ్వ కళాపరిషత్, వాల్తేరు
19. తెలుగులో దళిత – పత్రికలు – పరిశీలన ఎం.పిల్. పరిశోధనా వ్యాసం; హైదరాబాద్ విశ్వవిద్యాయలం 2007
20. నారాయణాచార్యులు పుట్టపర్తి; "కబీర్ వచనావళి" సాహిత్య అకాడమీ ప్రచురణ
21. నాయని కృష్ణకుమారి; 2007 : "తెలుగు జానపద గేయగాథలు" తెలుగు అకాడమి, హైదరాబాద్
22. నూరేళ్ళ తెలుగు కథకు నవ్య నిరాజనం 2001
23. పరిపూర్ణ నంబూరి; "ఉంటాయి మాకుషస్సులు" ప్రచురణ పరిపూర్ణ పబ్లికేషన్స్, హైదరాబాద్
24. ప్రభాకర శాస్త్రి వేటూరి; 1928 : "శ్రీనాధుడు క్రీడాభిరామము" మేనేజరు మణిమంజరి, హైదరాబాద్

25. భూమయ్య అనుమాండ్ల; 1992 : "మాలపల్లి అభ్యుదయ మహాకావ్యం"తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్
26. భారతీయ దర్శనం తెలుగు అకాడమీ హైదరాబాద్ 1990
27. భారతీయ సంస్కృతీ వైతాళికులు సంపాదకత్వం; 1978 : భక్తకవులు – మార్మిక తత్త్వవేత్తలు మొదటి భాగం సమాచార ప్రసారమంత్రిత్వశాఖ పటియాల హౌస్ న్యూఢిల్లీ
28. యాగాటి చిన్నారామ; 2007 : ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమచరిత్ర (1900–1950)" హైదరాబాద్ బుక్ ట్రస్ట్, హైదరాబాద్
29. యెండ్లూరి డా.; 2009 : "తెలుగునాట – దళిత ఉద్యమం" సమాంతర ప్రచురణలు హైదరాబాద్
30. రంగనాధాచార్యులు కె.కె.; 1982 : "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు" ఆంధ్రసారస్వత పరిషత్తు, హైదరాబాద్
31. రాజశేఖర్ వి.టి; అనువాదం ప్రభాకర్ మందార; 2008 : "దళితులు హిందూమతాన్ని ఎందుకు ద్వేషిస్తారు?" సమాంతర ప్రచురణలు హైదరాబాద్
32. రత్నాకర్ జి.వి.; 2006 : "అట్లే అల–దీర్ఘకావ్యం" ప్రచురణ భేతాళ పబ్లికేషన్స్, హైదరాబాద్
33. రమణమూర్తి టి.వి.; 2005 "విజయ విహారం"యువతరం మాసపత్రిక; ప్రచురణ తార్నక్ విజయపురి–సికింద్రాబాద్
34. రామచంద్రారెడ్డి రాచమల్లు; (ఆంగ్లం : వి. రామకృష్ణ), "ఆంధ్రదేశంలో సంఘసంస్కరణోద్యమాలు" హైదరాబాద్ బుక్ ట్రస్ట్, హైదరాబాద్
35. రామమోహనరావు; 1997 : "విశ్వదర్శనం – భారతీయ చింతన" లిఖిత ప్రచురణలు, విజయవాడ
36. రాధాకృష్ణమూర్తి మిక్కిలినేని; "తెలుగు జానపద కళారూపాలు" ప్రచురణ
37. రజనీకాంతరావు బాలాంత్రపు; 2001 "ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము – మొదటి రెండు భాగాలు" ప్రచురణ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్
38. రామానుజాచార్యులు; 1972 : "జమదగ్ని" (అనువాదం), ఆర్. పార్ధసారధి, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా
39. రామరాజు బిరుదు; 1988 : విజ్ఞాన సర్వస్వము తెలుగు సంస్కృతి; హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం.
40. లక్ష్మీశారద ప్రభల; 2007 : "హరిదాసులు" తెలుగు విశ్వవిద్యాలయం, లఘు సిద్ధాంత వ్యాసం–2005; ప్రచురణ శ్రీ లలిత కళావాణి నిలయం, హైదరాబాద్
41. వెంకటేశ్వర్లు చిట్టు; 2006 : "తెలుగు వైతాళికులు" పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్
42. వెంకటపతిరాయలు పాటిబండ్ల; 2001 : "ఆలయాలు – అచట విశేషాలు ఆంధ్రప్రదేశ్" ప్రచురణ పాటిబండల్ల విశాలాంధ్ర; హైదరాబాద్
43. విజ్ఞాన సర్వస్వ కేంద్ర తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు సంస్కృతి –2 హైదరాబాద్; 1988
44. శ్రీకాంత్ అర్జా; 2004 : "ఆంధ్రప్రదేశ్ జానపద కళారూపాలు" సాంస్కృతిక శాఖ – ఆంధ్రప్రదేశ్; ప్రచురణ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ హైదరాబాద్

45. సుందరం ఆర్.వి.యస్.; 2004 : "ఆంధ్రుల జానపద విజ్ఞానం" పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
46. సుధాకర్ యెండ్లూరి; 2011 : "గోసంగి దళిత దీర్ఘ కావ్యం" అంబేడ్కర్ సాహితీ విభాగం బొబ్బిలి; విజయనగరం ప్రచురణ
47. సుబ్బలక్ష్మీ మర్ల ; 2003 : "తెలుగు జానపద సాహిత్యం పౌరాణిక గేయగాథలు" ప్రచురణ విఠల్ కంప్యూటర్స్, హైదరాబాద్.
48. సుబ్రహ్మణ్యశాస్త్రి గొట్టిముక్కల; 2008 : "అహోబిలం క్షేత్ర మహాత్మ్యము బ్రహ్మాండ పురాణాంతర్గతం" ఋషి ప్రచురణ, విజయవాడ.
49. సామాజిక మానవశాస్త్ర ప్రాథమిక సూత్రాలు, ప్రచురణ తెలుగు అకాడమీ హైదరాబాద్, 2004
50. హైమావతి భీమన్న; 1978 : "పాలేరు నుండి పద్మశ్రీ వరకు బోయిభీమన్న సన్మాన సంఘం" ప్రచురణ హైదరాబాద్.
51. శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం చరిత్ర; పశ్చిమగోదావరి జిల్లా, కళ్ళాకూరు
52. Imtiaz Ahmad, Shashi Bhushan upadhyaya, 2010: "Dalit Assertion in Society, Literature and History, Publication : Orient Black Swan
53. Sathisanathan Clarke, Deenabandhu Manchala Philip Vinoud peacock, " Dalit Theology" In the Twenty First Century, Publications Oxford University Press 2010
54. C. Venkataiah, "Schedule Castes of India an statistical Report states & Districts, Publications : Arise Publishers & Distributors, New Delhi
55. Christophe Jaffrelot, "Analysing and Fightin Caste Dr. Ambedkar and Untouchability" Publications : Permanent Black 2005
56. Chinna Rao yagati, "Dividing Dalits Writings on sus - scheduled castes, Publicatons : Rawat Publications - 2009
57. Mark Juergensmeyer, "Religious Rebels in the Punjab the Ad Dharm Challenge to Caste, Publications G Navayana 2009
58. Omvedt gail, Understanding Caste from Buddha to Ambedkar and Beyond, Publications : Orient Black swan - 2011
59. Kumar Raj, "Dalit Personal Naratives Reading Caste, Nation and Indentity, Publications : Orient Black Swan 2010